సమావేశము - VIII
రెండవ విడత సమాగమం
వాల్యూం - I
నెం. 6

వెల : రూ. 191-00
14 మార్చి, 2022
సోమవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి. నెం.
1. ప్రశ్నోత్తరాలు	...	01
2. సభా సమక్షంలో ఉంచే పత్రం	...	01
3. జీరో అవర్	...	34
4. వాయిదా తీర్మానాలు	...	50
5. 2022 – 2023 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్)	...	50
a) 2022 – 2023 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై నాలుగవ మరియు చివరి రోజు ఓటింగ్		
1. సాగునీరు మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ		
2. గవర్నరు మరియు మంత్రిమండలి		
3. సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు		
4. పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి మరియు ఆర్.డబ్ల్యు.ఎస్. శాఖ		
5. రహదార్లు, భవనముల శాఖ		
6. రాష్ట్రశాసనమండలి		
7. ఇంధన శాఖ		
8. న్యాయ శాఖ		
9. ఆర్థికశాఖ		
6. 2021–2022 సంవత్సరానికి గాను వ్యయపు అనుబంధ అంచనాలపై చర్చ మరియు ఓటింగ్	...	146
7. ప్రభుత్వ బిల్లులు :	...	146
i) 2022, తెలంగాణ కోశ బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు (2022 సం.పు.ఎల్.ఎ.బిల్లు నెం.1)		
ii) 2022, తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల(సవరణ) బిల్లు (2022 సం.పు.ఎల్.ఎ.బిల్లు నెం.2)		

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశము – రెండవ విడత సమాగమం – ఆరవ రోజు)

సోమవారం, మార్చి 14, 2022

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

ప్రశ్నోత్తరాలు

MR. SPEAKER :- Please resume your seats. All the papers included in the Agenda are laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

"A copy of the Annual Report of the Telangana State Power Generation Corporation Limited for the Year, 2020-21, as required under Section 394 of the Companies Act, 2013."

MR. SPEAKER:- There is an announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that the following Bills will be taken up for consideration and passing by the Assembly today i.e., 14.03.2022 and the Amendments to the Bills will be received up to 11.30 A.M., today.

GOVERNMENT BILLS

1. The Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2022 (L.A. Bill No.1 of 2022)

2. The Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022 (L.A. Bill No.2 of 2022)

Now we will take up Question Hour. పది క్వశ్చన్లు పూర్తి చేసుకోవాలి, చాలా బిజినెస్ ఉంది, సభ్యుల కోరిక మేరకు జీరో అవర్ కూడా ఈరోజు ప్రస్తావిస్తున్నాము కాబట్టి ప్రశ్నలు అడిగే సభ్యులు ప్రశ్నలకే పరిమితం కావాలి, ఉపన్యాసాలు కాదు . దానికి సమాధానంగా మంత్రులు సమాధానం ఇస్తారు. సూటిగా ప్రశ్నలు అడిగి మంత్రులతో, ప్రభుత్వంతో సమాధానాలు రాబట్టండి. రెండు, మూడు గంటలు క్వశ్చన్ అవర్‌కి తీసుకుంటే మిగతా బిజినెస్‌కి ఇబ్బంది అవుతుంది కాబట్టి, Kindly cooperate.

ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం

ప్రశ్న నెం.895(23) సర్వశ్రీ బాల్క సుమన్, సండ్ర వెంకట వీరయ్య, అంజయ్య యెల్గనయోని, గండ్ర వెంకట రమణా రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు :- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

(ఇ) దాని నిమిత్తం నర్సరీలు, ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఈ) ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు ప్రేరణను, జాగృతిని కలిగించడానికి ఏవైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదా; అయితే, ఆ వివరాలేమిటి?

(వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి) అ) అవునండీ.

ఆ) కేంద్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలో 4.36 లక్షల హెక్టార్ల (10.90 లక్షల ఎకరాలు) ప్రాంతం అనువైనదిగా సూచించింది. పంట మార్పిడి విధానంలో భాగంగా భారీ స్థాయిలో ఆయిల్ పామ్ సాగుకు తెలంగాణ ప్రభుత్వం 8 లక్షల హెక్టార్ల (20 లక్షల ఎకరాలు)కు వర్తింప చేయాలని ఉద్దేశిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ప్రతిపాదించిన పెంచిన విస్తీర్ణాన్ని ఆమోదించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఇ) నర్సరీలు, ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడం కోసం తీసుకుంటున్న చర్యలను తెలిపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ) అవునండీ, ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు ప్రేరణను, జాగృతిని కల్పించడానికి తీసుకుంటున్న చర్యల వివరాలను తెలిపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమైనది.

నర్సరీలు, ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడం కోసం తీసుకుంటున్న చర్యల వివరాలను తెలిపే పట్టికను సభా సమక్షంలో వుంచడమయింది.

<u>ప్రశ్న నెం.895లోని (సి) ఖండం "ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి</u>

సంబంధించి సభా సమక్షంలో వుంచిన వివరణ

- తెలంగాణ ప్రభుత్వం 26 జిల్లాలలో ఆయిల్ పామ్ పండించే విస్తీర్ణాన్ని విస్తరించడానికి 11 కంపెనీలకు ఫ్యాక్టరీ జోన్లను కేటాయించింది.
- రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంననుసరించి, తమకు కేటాయించిన ఫ్యాక్టరీ జోన్లలో రైతులకు సరఫరా చేయడం కోసం ఆయిల్ పామ్ విత్తనాలను పెంచడానికి కేటాయించిన కంపెనీ నర్సరీలను ఏర్పాటు చేయాలి.
- ప్రతీ సంవత్సరం 2.25 కోట్ల విత్తనాల సామర్థ్యంతో మొలకెత్తిన విత్తనాలను పెంచడానికి రాష్ట్రమంతటా కంపెనీలు ఇప్పటి వరకు (28) నర్సరీలను ఏర్పాటు చేశాయి.
- కంపెనీలు 3.25 కోట్ల మొలకెత్తిన విత్తనాలను దిగుమతి చేసుకోవడానికి ఇండెంట్లను పెట్టగా, ఇప్పటి వరకు 76.71 లక్షల మొలకెత్తిన విత్తనాలు అందాయి. 2022-23 సంవత్సరంలో 1.18 లక్షల ఎకరాలకు వర్తింపు చేయడానికి ఇది సరిపోతుంది.

ఫ్యాక్టరీలు:

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, అప్పారావు పేటల వద్ద ప్రతి ఒక్క గంటకు 30 ఎం.టీ.ల సామర్థ్యంతో మెస్సర్స్ టీఎస్ ఆయిల్ ఫెడ్ రెండు ప్రాసెసింగ్ యూనిట్లను నడుపుతున్నది.
- రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ప్రకారం, కేటాయించిన జిల్లాలో మొదటిసారి మొక్కలు నాటిన 36 నెలలలోపు ఫ్యాక్టరీ జోనులో పూర్తిస్థాయి నిర్వహణ ప్రాసెసింగ్ యూనిట్‌ను కేటాయించిన కంపెనీలు ఏర్పాటు చేసి ప్రారంభిస్తాయి. అంతేకాక, అవసరం మేరకు ఎప్పటికప్పుడు సిపిఓ యూనిట్, రిఫైనరీల సామర్థ్యాన్ని పెంచుతాయి.

ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు ప్రేరణ, జాగృతి కలిగించడానికి తీసుకున్న చర్యల వివరాలను చూపే పట్టికను సభా సమక్షంలో వుంచడమయింది.

<u>ప్రశ్న నెం.895 (డి) ఖండం "ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి"</u>

<u>సంబంధించి సభా సమక్షంలో వుంచిన వివరణ</u>

- ఆయిల్ పామ్ పంట అనేక జిల్లాలకు కొత్త పంట అయినందున, ఉత్పత్తి సాంకేతికత, ప్రాసెసింగ్‌పై అవగాహన కల్పించడానికి శాఖ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ, కొత్తగా నోటీపై చేసిన జిల్లాల రైతులకు అవగాహన సందర్శనలను భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో నిర్వహిస్తున్నది.
- కంపెనీలు కూడా స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకుంటూ రైతులకు విస్తృత గ్రామస్థాయి అవగాహన సమావేశాలను నిర్వహిస్తున్నాయి.
- ఇప్పటి వరకు, 21 జిల్లాలోని 6,871 మంది రైతులకు అవగాహన సందర్శనలను నిర్వహించింది. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం సూచించిన జిల్లాలలో జిల్లా స్థాయిలో ప్రతీ మండలంలో అవగాహన సమావేశాలను శిక్షణలను నిర్వహించడం జరిగింది.
- రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు కొత్తగూడెంలోని మొక్కలు నాటిన ప్రాంతాలను, టీఎస్ ఆయిల్ ఫెడ్ నిర్వహించే ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లును సందర్శించి, ఆయిల్ పామ్ రైతులతో ప్రత్యక్షంగా సంప్రదింపులు జరుపుతున్నారు.

- ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లా, పెద్దవేగిలోని భారతీయ ఆయిల్ పామ్ పరిశోధన సంస్థ (ఐఐఓపీఆర్) మద్దతుతో శాఖాధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలను శాఖ నిర్వహిస్తున్నది.

కొత్త జిల్లాలో డెమో ప్లాట్లు:

- స్థానికంగా ఆయిల్ పామ్ పంటపై అవగాహన కల్పించడానికి, 38.50 ఎకరాలను వర్తింప చేస్తూ, రాష్ట్రంలోని 6 ఉద్యానవన క్షేత్రాల వద్ద టేకు, చందనం చెట్లను చుట్టూతా నాటడంతో పాటు సూక్ష్మసాగుతో డెమో ప్లాట్లను ఏర్పాటు చేయడం జరిగింది.

- రైతులకు సాగు సాంకేతికతను చూపడమనేది డెమో ప్లాట్ల ప్రధాన లక్ష్యం.

శ్రీ బాల్క సుమన్:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారి సమాధానం విన్న తరువాత మూడు నాలుగు అంశాలు తమరి ద్వారా గౌరవ మంత్రిగారి నుండి నేను సమాధానం ఆశిస్తున్నాను. ఒకటి ఆయిల్‌పామ్ సాగుకి సంబంధించి రైతుల్లో మొదటి మూడు నాలుగు సంవత్సరాలు క్రాప్ రాదు ఎలా అనే ఒక అపోహ ఉంది. దానికి సంబంధించి మేము గతంలో మంత్రిగారి దృష్టికి తీసుకుపోయి అవగాహన సదస్సులు విసృత స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సంబంధించి పెట్టాలని కోరాము. అది అంత సీరియస్‌గా జరగడం లేదు. కొంత సీరియస్‌గా అగ్రికల్చర్ శాఖ, హార్టికల్చర్ శాఖ – రాష్ట్ర వ్యాప్తంగా 2,600 పైచిలుకు రైతు వేదికలు ఉన్నాయి, సహకరించడానికి ప్రజాప్రతినిధులమంతా సిద్ధంగా ఉన్నాము. విస్తృత స్థాయిలో ఆయిల్‌పామ్ సాగుకి సంబంధించి ఎకరానికి యాభైఏడు మొక్కలు మాత్రమే వస్తాయి. మిగతా వరి తప్ప అన్ని అంతర పంటలు వేసుకోవచ్చనే స్పష్టమైన అవగాహన కల్పించేటట్లుగా అవగాహన సదస్సులు పెట్టాలని కోరుతున్నాము. దానికి సంబంధించి ఒక క్యాలెండరు విడుదల చేసి ఏ ఏ గ్రామాలలో, ఏ ఏ అగ్రికల్చర్ క్లస్టర్లలలో ఎప్పుడెప్పుడు చేస్తారో, అది చేసే విధంగా మంత్రిగారు చొరవ తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. రెండవది శాఖల మధ్య సమన్వయం – మా మంచిర్యాల జిల్లా తీసుకుంటే ఉద్యాన శాఖకు సంబంధించిన అధికారులు కొద్దిగా తక్కువ ఉన్నారు. చెన్నూరు నియోజకవర్గం పైలట్ ప్రాజెక్టుగా ఉంది. అక్కడ కూడా హార్టికల్చర్ శాఖాధికారులు తక్కువ ఉన్నారు, ఎక్కువగా కేటాయించాలని కోరుతున్నాను. అగ్రికల్చర్‌శాఖ, హార్టికల్చర్‌శాఖ వారు సమన్వయం చేసుకోవాలి. ఉద్యానశాఖకు సంబంధించిన పని మా వ్యవసాయ శాఖకు సంబంధించినది కాదనే ధోరణితో వ్యవసాయ విస్తరణాధికారులు, అధికారులు ఆ విధంగా ప్రవర్తించవద్దు. శాఖల మధ్య సమన్వయం జరగాలి. చెన్నూరు నియోజకవర్గంలో 55వేల ఎకరాలలో పత్తి పంట పండుతుంది, వారందరిని పంట మార్పిడిలో భాగంగా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన పిలుపు మేరకు, వారి ఆదేశాల మేరకు మేము ఆయిల్ పామ్ పంట సాగువైపు రైతులను డైవర్ట్ చేస్తున్నాం. పత్తి పంటసాగుకు పెద్దగా విద్యుత్తు అవసరం లేదు కాబట్టి ఇన్నిరోజులు విద్యుత్తు సౌకర్యం లేదు. ఇప్పుడు ఆయిల్ పామ్ పంట వైపు పోవాలంటే డ్రిప్ ఇరిగేషన్ అవసరం దానికోసం కరెంటు సౌకర్యం కావాలి, విద్యుత్తు అధికారులు క్షేత్రస్థాయిలో సహకరించడంలేదని కొంత సమాచారం ఉంది. కాబట్టి వ్యవసాయ, ఉద్యానశాఖ, విద్యుత్తు శాఖల సమన్వయం అవసరం. దానికి సంబంధించి తమరి ద్వారా మంత్రిగారి నుండి నేను సమాధానాన్ని ఆశిస్తున్నాను. డ్రిప్ ఇరిగేషన్ గురించి గౌరవ ఆర్థిక మంత్రిగారిని బడ్జెట్ సందర్భంగా చర్చలో అడగడం జరిగింది. మా దగ్గర 286 ఎకరాలు ఖరీఫ్ సీజన్, 450 ఎకరాల రబీ సీజన్‌లో తోటలు పెడుతున్నారు, నెక్స్ట్ ఖరీఫ్ సీజన్‌లో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా చేయడానికి 3000 ఎకరాలకు సిద్ధంగా ఉన్నాము. డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టే మేజర్ చాలెంజ్. డ్రిప్ ఇరిగేషన్‌కి సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి తీసుకుంటున్న చర్యల గురించి గౌరవ మంత్రిగారు తెలియజేయాలని కోరుతూ, RoFR భూములలో ఆయిల్ పామ్ సాగు చేసుకుంటామని ముందుకు వస్తున్న రైతులకు ఫారెస్టు డిపార్టుమెంట్ వారు ఒప్పుకోవడం లేదు. RoFR భూముల్లో ఆయిల్‌పామ్ సాగు చేయడం వల్ల ఫారెస్టేషన్ అవుతుంది తప్ప, డిఫారెస్టేషన్ కాదు. అది మనకు లాభమే తప్ప నష్టమేమి లేదు. ఆ విషయంలో అటవీ అధికారులు ఎందుకు ఒప్పుకోవడం లేదనేది చాలా ఇబ్బంది కలిగించే విషయం. క్షేత్ర స్థాయిలో రైతుల నుంచి

కొంత ఆందోళన కనబడుతోంది కాబట్టి, RoFR భూములల్లో కూడా ఆయిల్ పామ్ సాగును కొనసాగించే విధంగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలపాలని కోరుతున్నాను.

మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలు గతంలో ఆయిల్‌ఫెడ్ వాళ్లకి కేటాయించబడ్డాయి. దాని తదనంతరం రీ-అలాట్మెంట్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 25జిల్లాల్లో ఆయిల్‌పామ్ పంటలను సాగు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన దరిమిలా కొంత మంది ప్రైవేటు ప్లేయర్స్ కూడా వచ్చారు. దానిలో భాగంగా మాది మ్యాట్రిక్స్ కంపెనీకి వచ్చింది. అయితే, దానికి సంబంధించి వారు ఒక మెగా నర్సరీ పెట్టడానికి, ప్రాసెసింగ్ యూనిట్ పెట్టడానికి ఉద్యానశాఖవారి స్థలం కోరుతున్నారు. గతంలో ఆయిల్ ఫెడ్‌కి కేటాయించినపుడు 50 ఎకరాల స్థలం ఇప్పుడు వారి దగ్గరే ఉంది. ఆ రెండు జిల్లాలు అప్పుడు వారికి ఉండేవి కాబట్టి అప్పుడు వారికి ఇచ్చారు.ఇప్పుడు వారిది క్యాన్సిల్ అయి మ్యాట్రిక్స్ వారికి వచ్చింది కాబట్టి వారికి ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ చేయాలి. రెండు నెలల నుంచి మంత్రిగారిని సంబంధిత శాఖ వారిని అడుగుతున్నాను, కొంత ఆలస్యం అవుతుంది, వీలైనంత తొందరగా చేయించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

10.10 ఉ. చివరగా ప్రైవేటు ప్లేయర్లకు ఎక్కడెక్కడైతే ఆయిల్‌ఫెడ్‌కే కాకుండా ఆ జిల్లాల్లో ఇంకా చాలా మందికి ఇచ్చారు. ఆ జిల్లాలలో నర్సరీల ఏర్పాట్లు గాని, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాట్లు గాని, రైతులకు సంబంధించి అవగాహన సదస్సులు కల్పించడంలో గాని, ఆ ప్రైవేటు యాజమాన్యాలు ఎంతవరకు పనిచేస్తున్నాయి, ఏదైనా జిల్లాలో వాళ్లు రానటువంటి వాళ్లు ఉన్నారా, నర్సరీలు ఏర్పాటు చేయనివారు ఉన్నారా అనేది తెలియజేయాలని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వమేమో చాలా ప్రతిష్టాత్మకంగా ఎనిమిది, తొమ్మిది ఎకరాలలో ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని నిర్ణయించింది. గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్దేశకత్వం అలా ఉన్నది. వ్యవసాయ శాఖ మంత్రిగారు కూడా జిల్లాలు తిరుగుతూ చేస్తున్నారు కానీ ప్రైవేటు నర్సరీలు ఎక్కడెక్కడ పెట్టారు, ప్రాసెసింగ్ యూనిట్లు ఎక్కడెక్కడ పెట్టారు, ఎక్కడెక్కడ ఏం చేస్తున్నారనేది తెలుసుకునేందుకు మానిటరింగ్ జరుగుతున్నదా లేదా అనేది చెప్పాలని కోరుతున్నాను. ఇందాక మా మిత్రులు కిషోర్ గారు చెప్పినట్లుగా సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు సంబంధించి ఏదో కంపెనీకి ఇస్తే వాళ్లు అసలు నర్సరీనే ఏర్పాటు చేయలేదని చెబుతున్నారు. అలా వారు ముందుకు రాకుండా, చేయకుండా కొంత ఆలస్యం చేస్తున్న వారిని క్యాన్సిల్ చేసి జిల్లాలో ఇంకెవరికైనా ఇచ్చే ఆలోచన ఉన్నదా అనేది తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య:- అధ్యక్షా, తెలంగాణ వ్యాప్తంగా 46వేల ఎకరాలు ఆయిల్‌పామ్ సాగు అవుతుంటే మా ఉమ్మడి ఖమ్మం, భద్రాచలం కలిపి 36వేల ఎకరాలు ఉన్నది. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులను దృష్టిపెట్టాలని చెబుతున్న సమయంలో ప్రధానంగా ఈ మొక్కల కొరత తీవ్రంగా వేధిస్తున్నది. రెండున్నర లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్‌ను సాగు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నాం, ఇది కావాలంటే సుమారు 14 కోట్ల మొక్కలు కావాలి. కానీ ఈరోజు 20 లక్షలకు మించి మొక్కలు లేవు. ఈరోజు కోస్టారికా, థాయిలాండ్ నుంచే మనం విత్తనాలను దిగుమతి చేసుకుంటున్నాము. ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్న ఈ స్థితిలో మనం అనుకుంటున్న విస్తీర్ణం మొక్కలకు సంబంధించి పెంచడానికి మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు, ఈ ఉద్యాన పంటలు ఎక్కువ ఉన్నచోట వ్యవసాయ శాఖకు అనుసంధానం చేసి ఏ.ఓలు, ఏ.ఇలు ఉన్నారు కానీ మా సత్తుపల్లిలో మాత్రం ఒకరే ఉన్నారు కాబట్టి దానిమీద అవగాహన లేక హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ అంటే సెపరేట్ అనే ఒక భావన ఉన్నది. వ్యవసాయ శాఖలో ఉన్న ఏ.ఓలు, ఏ.ఇలు, ఎండిలు ఏ రకంగా దీనిని అధిగమించడం కోసం చర్యలు తీసుకుంటారు. ఎందుకంటే ఆరోజు పది, ఇరవై వేల ఎకరాలకు సరిపోయే సిబ్బందినే మనం నియమించుకున్నాం, కానీ ఇప్పుడు ఈ విధంగా పెంచుతున్న ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ఈ రకమైన పరిస్థితి ఉన్నది. దానిని ఏ రకంగా అధిగమిస్తారనేది తెలియజేయాలని

కోరుతున్నాను. మూడవది గతంలో పామాయిల్ సాగు రైతులకు ఎరువులు ఇచ్చేవారనేది మీకు కూడా తెలుసు. కానీ ఇప్పుడు ఆ విధంగా ఇవ్వకుండా కేవలం డబ్బులు వేస్తామని చెబుతున్నారు కానీ ఆ విధంగా జరగడం లేదు కాబట్టి పాత పద్ధతిలో ఈ ఎరువులను ఇచ్చే విధానాన్ని పునరుద్ధరించే ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి ఏడెనిమిది సంవత్సరాల క్రితం వేసిన వారికి ఎలుకలు కొట్టి ఇబ్బందిగా తయారైంది. దానికి సంబంధించి కూడా ఒక్కొక్క రైతు పదెకరాలలోపు వేయాలనే సీలింగ్ పెట్టడం జరిగింది. కానీ ఇప్పుడు దానిని ముప్పై ఎకరాలకు పెంచాలనే డిమాండ్ రైతులు చేస్తున్నారు. ఈరోజు ఆయిల్‌పామ్ సాగు కోసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించుకున్నాం, కేంద్ర ప్రభుత్వం కూడా పదకొండు వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లుగా మనం పత్రికలలో చూశాం, మరి కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగానే ఈ యొక్క ఆయిల్ కొరతను అధిగమించేందుకు వాళ్లు కూడా దీనిని ప్రోత్సహిస్తున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వమిచ్చే ప్రోత్సాహకం మన రాష్ట్రానికి ఇస్తున్నదా లేదా అనేది తెలియజేయాలి. కేంద్రం చెప్పింది కేవలం ప్రకటన వరకే పరిమితమైందా లేదంటే తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రకటించిన ఆ పదకొండు వేల కోట్ల రూపాయలలో మనం ఏమైనా ఉపయోగించుకుంటున్నామా A ¯þ¨ ^þ´ ëµí . అదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెదవేగిలోనే ఒక పరిశోధనా కేంద్రం ఉన్నది. రాష్ట్రాలు పరిశోధనా కేంద్రాలు పెట్టుకునే అవకాశం, అనుమతి మనకు లేదు. ఇంత పెద్దఎత్తున సాగుచేస్తున్న ఈ క్రమంలో ఒకటి మన రాష్ట్రానికి తీసుకొచ్చుకునేందుకు కేంద్రం మీద మనం ఒత్తిడి తీసుకొచ్చి మనం సాధించుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నామో చెప్పాల్సిన అవసరమున్నది.

అదే విధంగా మా ఖమ్మం జిల్లాలో పెద్దఎత్తున ఆయిల్‌పామ్ సాగుకు అవకాశమిచ్చారు. కానీ మాకు మొక్కలైతే ఇవ్వలేదు. తీవ్రమైన పరిస్థితి ఉన్నది. మా దగ్గర ఈ మొక్కలు మార్చి నెల తరువాత వచ్చే అవకాశమున్నది. ఖమ్మం జిల్లాకు ఈ మొక్కల పంపిణీ కోటాను పెంచే విషయం పరిశీలన చేయాలని కోరుతున్నాను. ఇప్పటికే మనకు రెండు ప్రభుత్వ రంగ సంస్థలు అప్పారావుపేట, అశ్వరావు పేటల్లో ఉన్నాయి. మా సత్తుపల్లికి సంబంధించి కూడా అటవీ శాఖ ఆధీనంలో ఉన్న 65 ఎకరాలను దానికి ప్రత్యామ్నాయంగా ఇప్పటికే రెవెన్యూ సిబ్బంది వేరే భూములను అటవీ శాఖకు కేటాయిస్తున్నారు. కాబట్టి మా సత్తుపల్లి నియోజకవర్గంలో పామాయిల్ ఫ్యాక్టరీ పెట్టేందుకు ఇప్పటికే భూసేకరణ చేసి ఆయిల్‌ఫెడ్ అధికారులకు చూపించడం జరిగింది. సంబంధిత ఛైర్మన్ గారు కూడా చూశారు. కాబట్టి దాని మీద కూడా ఈ ఆర్థిక సంవత్సరంలోనే మా సత్తుపల్లి నియోజకవర్గానికి ఒక పామాయిల్ ఫ్యాక్టరీని కేటాయించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వై. అంజయ్య :- అధ్యక్షా, ఆయిల్‌పామ్ తోటలు లేబర్ ప్రాబ్లమ్ లేకుండా మంచి లాభదాయకంగా ఉన్నందున మరీ ముఖ్యంగా ఈ ఆయిల్‌పామ్ తోటలకు నీటి వసతి ఎక్కువ ఉండాలని అంటున్నారు. కాబట్టి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పండించే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అనేది తెలియజేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా ఆయిల్‌పామ్ సాగుకు కేంద్రం ఇచ్చే డబ్బులు ఎంత, మన రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఇస్తున్నదనేది చెప్పాలని కోరుతున్నాను. ముఖ్యంగా మొన్న 11వ తేదీనాడు మా దగ్గర కొండన్నగూడెం గ్రామంలో జరిగిన సెరికల్చర్, అంటే పట్టు పరిశ్రమ రెయిలింగ్ సెంటర్‌కు గౌరవ మంత్రిగారు వచ్చేది ఉన్నప్పటికీ పద్దులపై చర్చ ఉన్నందున వారు రాలేకపోయారు. ముఖ్యమంత్రి గారు రైతులకు ఇబ్బంది లేకుండా పెట్టుబడి కోసం రైతుబంధు ఇస్తున్నారు, రైతుబీమా ఇస్తున్నారు, ఇంకా ఎన్నో రకాల కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ కిలోకు డెబ్బై రూపాయల ఇన్‌సెంటివ్ ఇస్తామని చెప్పి ఇవ్వనందుకు చాలా మంది రైతులు బాధపడ్డారు. మన ప్రభుత్వం ఇన్ని వేల కోట్ల రూపాయలను రైతుల సంక్షేమానికి సంబంధించి ఇస్తున్నది కాబట్టి ఈ ఏడున్నర కోట్ల రూపాయల ఇన్‌సెంటివ్‌ను కూడా రైతులకు ఇచ్చినట్లైతే వాళ్ల బాధ తప్పుతుంది. ప్రతి జిల్లా నుంచి సదరు రైతులు

సమావేశానికి వచ్చి వారి బాధలను వ్యక్తం చేశారు. కాబట్టి గౌరవ మంత్రిగారు దీని గురించి ఆలోచన చేసి గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి:- అధ్యక్షా, ఆయిల్‌పామ్ సాగు గురించి రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం చాలా మంచిది. ఎందుకంటే ఈ మధ్య కాలంలో కాటన్ క్రాప్ గాని, మిర్చి క్రాప్‌కు గాని కొత్త రకమైన వైరస్‌లు రావడం వలన రైతులు చాలా నష్టపోతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని రైతులు పంట మార్పిడి చేయాలని, ప్యాడీని కూడా తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకున్నది. అదే సందర్భంలో క్షేత్ర స్థాయిలో ఉన్న ఇబ్బందులేమిటంటే ఎలక్ట్రిసిటీ లైన్‌లు వేసుకోవడంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటుకు విస్తృతంగా ఆదేశాలిచ్చి ఎవరైతే రైతులు ఎలక్ట్రిసిటీ కనెక్షన్ కావాలని దరఖాస్తు పెట్టుకుంటారో వాళ్లకు టాప్ ప్రియారిటీలో కనెక్షన్‌లు ఇవ్వాలి. అదే విధంగా ఈ డ్రిప్పుల విషయంలో పెద్ద మొత్తంలో ఈ స్కీమును సక్సెస్ చేయాలంటే డ్రిప్పుల అంశాన్ని కలెక్టర్ గారి దగ్గర పెట్టారు. కానీ చూస్తుంటే నిన్ననే ఆర్థిక శాఖ మంత్రిగారు రేట్లు పెంచినట్లుగా చెప్పడం జరిగింది. రేట్లు పెంచడమే కాకుండా వారికి సకాలంలో పేమెంట్లు కూడా అందాలి. ఒకవేళ పేమెంట్లు గనుక అందలేకపోతే సదరు స్కీం అనుకున్న స్థాయిలో ల్యాండ్ అయ్యే అవకాశం లేదు. అంతే కాకుండా ఇంటర్ క్రాప్ కింద శ్రీ గంధం, కోకోను కూడా ఇంటర్ క్రాప్ కింద పెడితే రైతుకు అదనపు ఆదాయం వచ్చే అవకాశముంటుంది. ఇప్పటివరకు కేవలం పామాయిల్ పంటకు సంబంధించి మొక్కలు పంపిణీ చేస్తామని చెబుతున్నాము. అలాగే శ్రీ గంధం, కోకోకు కూడా ఇదే నర్సరీలలో పెంచి రైతులకు సబ్సిడీ రేట్లకు ఇచ్చినట్లైతే రైతుకు అదనపు ఆదాయం వస్తుంది. ఈ నాలుగు సంవత్సరాలు ఆదాయం ఉండదు కాబట్టి వారికి ఉన్న ఒక రకమైన అపోహ ఏమిటంటే ఆదాయం రాకపోతే ఎలా అనేది ఆలోచిస్తున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి రైతుకు ఆదాయాన్ని కాంపెన్సేట్ చేయడానికి డబ్బులు ఇస్తామని చెబుతున్నారు. అది ఏ పద్ధతిలో ఇస్తారనేది తెలియజేయాలని కోరుతున్నాను.

అదే విధంగా నా ప్రాంతంలో కూడా అటవీ భూములున్నాయి. గతంలో వంద మందికి RoFR పట్టాలిచ్చారు కానీ అక్కడ బోరు వేయడానికి అవకాశమివ్వడం లేదు, ఎలక్ట్రిసిటీ లైన్ గుంజడానికి అవకాశం కల్పించడం లేదు, కొన్ని పట్టాలు ఇచ్చిన దగ్గర కూడా ఫారెస్టు, రెవెన్యూ అధికారుల మధ్య వైరుధ్యం ఉండటం వలన ఇష్యూస్ ఉన్నాయి.

10.20 ఉ. అధ్యక్షా, ఇలాంటి విషయాల్లో కూడ రాష్ట్రప్రభుత్వం నుండి నిర్దిష్టమైన ఆదేశాలిచ్చి ఈ పామాయిల్‌ను పెద్దమొత్తంలో సాగు చేసినట్లయితే విదేశీ మాదక ద్రవ్యాన్ని తగ్గించుకోవచ్చు. ఒక పక్క ప్యాడీ అమ్ముకోలేక అలాగే మిర్చి పంటల నష్టంతో ఈమధ్య కాలంలో రైతులు చాలా విసిగి వేసారిపోతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఉదారంగా పెద్దమొత్తంలో నిధులను కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ యమ్‌. నాగేశ్వరరావు :- అధ్యక్షా, నా అశ్వరావ్‌పేట నియోజకవర్గంలో రెండు పామాయిల్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. చాలామంది రైతులు పామాయిల్ సాగు చేయడం జరుగుతోంది. డ్రిప్ విషయంలో కొంత జాప్యం జరుగుతోంది. దాని విషయం కూడా ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే మా దగ్గర ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ఎక్కువ మంది రైతులకు పాస్‌బుక్‌లు లేవు. పాస్‌బుక్‌లు ఉంటేనే డ్రిప్ వేయడానికి, పామాయిల్ సాగు చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఆలోచించి గిరిజన ప్రాంతాల్లో ట్రైబల్స్‌కి పాస్‌బుక్‌లు అందజేసే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బాల్క సుమన్, శ్రీ సండ్ర వెంకటవీరయ్య, శ్రీ వై.అంజయ్య, శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి మరియు శ్రీ యమ్. నాగేశ్వర రావు గారులు మాట్లాడారు. అధ్యక్షా, ఇప్పటికే ఉద్యాన శాఖ వైపు నుండి చాలా విస్తృతంగా

అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నాం. దాదాపు 11,000 పైచిలుకు ఔత్సాహికులైన రైతుల్ని భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల్లో గానీ, సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే ఎక్కడెక్కడైతే ఆయిల్‌పామ్ తోటలు ఉన్నాయో, వాటి సందర్శన కొరకు తీసుకువెళ్లడంతోపాటు మొక్కల పెంపకం, తోటల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వచ్చే ఈల్డ్, ఆదాయం తదితర అన్ని అంశాల మీద రైతులకు అవగాహన కల్పిస్తూ వస్తున్నాం. ఇది ఒక కంటిన్యూయస్ ప్రాసెస్ అధ్యక్షా. ప్రతి మాసం ఈ కార్యక్రమాలు నిరవధికంగా జరుగుతూనే ఉంటాయి. గౌరవ శాసనసభ్యులకు, శాసన పరిషత్తు సభ్యులకు, మంత్రులకు అదేవిధంగా పార్లమెంట్ సభ్యులకు కూడా నేను గతంలో ఒక్కొక్కరికీ విడివిడిగా లేఖలు కూడా వ్రాయడం జరిగింది. చాలామంది శాసనసభ్యులు, మంత్రులతో సమావేశాలు కూడా నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించి ఈ కార్యక్రమాన్ని ఎట్లా ముందుకు తీసుకుపోవాలో వాళ్లతో షేర్ చేసుకోవడం జరిగింది. ఇంకా దానిని కొనసాగిస్తాం. ఎవ్వరికీ, ఏ అపోహ ఉండాల్సిన అవసరం లేదు.

అధ్యక్షా, ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు మరియు రాష్ట్ర రైతాంగానికి విశదీకరిస్తున్నాను. దీంట్లో నాలుగవ సంవత్సరం నుండి మనకు పంట వస్తుంది. ఒక్క వరి మినహాయిస్తే, ఇతర ఏ రకమైన అంతర్ పంటలైనా సరే ఆయిల్‌పామ్ తోటల్లో మొదటి మూడు సంవత్సరాలు అంతర్‌పంటలుగా వేసుకోవచ్చు. నాలుగవ సంవత్సరం నుండి వచ్చే ఈల్డ్‌కు buy back guarantee ఉంటుంది. రాష్ట్రం మొత్తం ఇప్పుడు మనం ఒక 11 కంపెనీలకు అందులో ఆయిల్‌ఫెడ్ మన రాష్ట్రప్రభుత్వ సంస్థనే కాకుండా ఇతర ప్రైవేట్ స్టేక్‌హోల్డర్స్‌కి కూడా నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అప్పుడు వారు దరఖాస్తు చేసుకోగా వారి ఫైనాన్షియల్ కెపాసిటీస్‌ని అన్నింటిని కూడా రాష్ట్రప్రభుత్వం ఎవాల్యుయేట్ చేసి, వాళ్లను అధీకృతం చేసి వారి jurisdictions ని ఇవ్వడం జరిగింది.

ఏ, ఏ కంపెనీలకు ఏ, ఏ ప్రాంతాలు వచ్చినాయో, వాళ్లకు వచ్చినటువంటి ప్రాంతాల్లో రైతుల్ని మోటివేట్ చేసుకోవడం, వారికి మొక్కల్ని సరఫరా చేయడం, డ్రిప్‌కు సరఫరా చేయడం ఇదంతా కూడా హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ మరియు సంబంధిత ఆయిల్ కంపెనీ కలిపి అన్నీ చేసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే మనం కేటాయించినటువంటి కంపెనీలన్నీ కూడా వాటి, వాటి కార్యక్రమాలను ప్రారంభించాయి. దాదాపు 1100 ఎకరాలల్లో ఇప్పటికే నర్సరీల ఏర్పాటు జరిగింది. దీనికి ఒక మొక్క రైతు పొలంలో నాటాలంటే అంతకంటే ముందు దాదాపు 16 మాసాల ప్రక్రియ ఉంటుంది. కోస్టారికా, థాయ్‌లాండ్ అదేవిధంగా మలేషియా లాంటి దేశాల నుండి మాత్రమే మొలకెత్తినటువంటి విత్తనాన్ని దిగుమతి చేసుకొని ఇక్కడి ప్రత్యేకమైనటువంటి వాతావరణం ఉన్నటువంటి నర్సరీల్లో వాటిని పెంచాలి. పెంచిన తరువాత ఎదిగినటువంటి మొక్కను రైతు పొలంలో నాటేవరకు కనీసం 14 నుండి 16 మాసాల వయస్సు ఉండాలి. రైతు అది మాత్రమే నాటాలి. అందుకని ఏడాదిన్నర ముందు ఈ ప్రక్రియ ప్రారంభం అవుతుంది.

ఇప్పుడు రాష్ట్రంలో వివిధ నర్సరీలు పెంచుతున్నటువంటి మొత్తం మొక్కలు రేపు వచ్చేటువంటి వానాకాలంలో మనం నిర్దేశించుకున్నటువంటి గడువుకు కనీసం రెండున్నర లక్షల ఎకరాలకు పోవాలని. అయితే కొవిడ్ కారణాల చేత, international Exim Policy కారణాల చేత, customs duty ని కేంద్రం అనుకోకుండా పెంచితే మళ్లీ దానిని తగ్గించమని కోరి వాళ్ల చేత నిర్ణయం తీసుకోవడం. ఇటువంటి కారణాల చేత కొంత సమయం జాప్యం అయింది. అందుకోసమే ఆ కంపెనీలు మనం అనుకున్నటువంటి రెండున్నర లక్షల ఎకరాలకు గాను. ఇప్పుడు గత వారం, పది రోజుల క్రితం వాళ్లు ఇచ్చినటువంటి ఫిగర్స్ ప్రకారంగా నర్సరీలల్లో దాదాపు 2,20,000 ఎకరాలకు సరిపోను మొక్కలు ఇప్పటికే పెరిగి సిద్ధంగా ఉన్నాయని చెబుతున్నారు. ఇంకా ఈ క్యాలెండర్ కొనసాగుతూనే ఉంటుంది. ముందుకు వచ్చినటువంటి రైతులకు మొక్కల యొక్క లభ్యతమీద ఎటువంటి ఇబ్బంది లేకుండా వచ్చే వానకాలంలో వేసేందుకు మనం అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. దీంట్లో డ్రిప్ ప్రధానమైనటువంటిది, డ్రిప్ లేకుండా ఆయిల్‌పామ్ సాగు సాధ్యం కాదు. ప్లాంటేషన్ కోసం, డ్రిప్ కోసం రెండింటి కోసం

కలిపి ఇచ్చేది – మొక్కల కోసం ఎకరాకు రూ.11,600/–, ఎరువులు మరియు అంతర్ పంటల కోసం సంవత్సరానికి ఎకరానికి రూ.4,200/–. నాలుగు సంవత్సరాల వరకు ఈ రకమైన రాయితీ అందుతుంది. దీంతోపాటు డ్రిప్ ఇరిగేషన్ కోసం ఒక ఎకరాకి రూ.20,317/– అందించబడుతుంది. ఈ డ్రిప్‌లో కేవలం రూ.6,000/– మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. డ్రిప్ యొక్క కాస్ట్ పెరిగింది. ప్లాస్టిక్ కాస్ట్ పెరిగింది. పైపుల కాస్ట్ పెరిగింది. అయితే, ఈ అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. కానీ, కేంద్ర ప్రభుత్వం భరించడానికి సుముఖంగా లేదు. కేంద్ర ప్రభుత్వం వారు ఎకరానికి గరిష్టంగా రూ.6,000/– కంటే ఎక్కువ ఇవ్వలేమని చెప్పారు. మిగతా దాదాపు రూ.14,000/– భారం మొత్తం మనమీద పడుతుంది. అయినా సరే తెలంగాణ రాష్ట్రరైతాంగం కోసం పెరిగినటువంటి ధరలను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఇవ్వవలసిన దాంట్లో మాత్రం మనం వెనకడుగు వేయవద్దని గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్రం ఎంత ఇచ్చినా సరే, మనది మనం ఇచ్చి మనం పెంచుకుందామని ఆదేశించారు. ఆ రకంగా రూ.4,200/– అంతర్ పంటల కోసం ఇచ్చేటువంటిది. దానిని డిబిటి ద్వారా నేరుగా రైతులకు వాళ్ల ఖాతాల్లోకి వేయాలనేటువంటి ఆలోచన. అంతర్‌పంటల కోసం వేసే ఎరువుల కోసం గానీ, అదేవిధంగా మందుల కోసం ఇచ్చేటువంటిది. మొక్కలు నేరుగా రైతులకు సరఫరా చేయబడతాయి. మొక్క కాస్ట్ మీద రైతులు ఎంత కట్టాలో మనం నిర్దేశిస్తాం. ఇప్పుడు ఉన్నటువంటి రేటు ప్రకారంగా కేవలం రూ.17/– మాత్రమే ఒక మొక్కకు రైతు కట్టవలసి ఉంటుంది. మిగతా మొత్తం కూడా సబ్సిడీ మీద వస్తుంది. అదేవిధంగా నేను ఇంతకుముందు చెప్పినట్లు డ్రిప్ మీద కేంద్ర ప్రభుత్వం రూ.6,000/– మాత్రమే ఇస్తుంది. దాదాపు రూ.14,317/– రాష్ట్రప్రభుత్వం ఇస్తుంది. ఈ రకంగా ఒక ఎకరా మీద అయ్యేటువంటి ఖర్చులో రైతుకు చాలా స్వల్పంగా భారం పడుతుంది. దీనిని ఈరోజు రెండున్నర లక్షల ఎకరాలకు తీసుకుపోవడం కోసం అన్ని ఏర్పాట్లు కూడా చేసుకున్నాం మొదటి సంవత్సరానికి. రాబోయే 2023–24 సంవత్సరానికల్లా ఇది బ్రహ్మాండంగా ఊపందుకోవాలనే ఆశతో మనం ఉన్నాం. దీనికి ఒకే ఒక ప్రతిబంధకం ఏమిటంటే, ఎక్కడపడితే అక్కడ ఈ విత్తనాలు దొరకవు. ఎప్పుడు పడితే అప్పుడు దానిని సాగు చేయడానికి ఆస్కారం లేదు. అదొక్కటే ప్రతిబంధకం. ఈ విత్తనాలకు సంబంధించినటువంటి సాంకేతికత, sprouts వేసి బయటకు ఇచ్చేటువంటి సాంకేతికత అది కేవలం ఆ దేశాలకు సంబంధించినటువంటి వాటికే పేటెంట్ హక్కు ఉంది. కాబట్టి, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరగడం లేదు. అక్కడ ఉండేటువంటి విత్తనం sprout అయిన తరువాత అప్పుడు మనం గానీ, ఈ కంపెనీలు ఇండెంట్ పెడితే అప్పుడు వారు మనకు దిగుమతి ఇస్తారు. వీళ్లు ఇక్కడ నర్సరీల్లో పెంచి రైతులకు ఇవ్వవలసి ఉంటుంది. ఈ ప్రక్రియలో మాత్రమే ఆలస్యం తప్ప, ప్రభుత్వ చిత్తశుద్ధిలో గానీ, ప్రభుత్వం అమలు చేసుకోవాలని అనుకునేదాంట్లో మాత్రం ఎటువంటి ఇబ్బంది లేదు.

10.30 ఉ. వివిధ శాఖలకు సంబంధించిన వారి మధ్య ఒక సమన్వయం అవసరమని సభ్యులు అన్నారు. ఈ పని ఉద్యానవనశాఖకు సంబంధించినదని వ్యవసాయశాఖ వారు నిర్లిప్తంగా ఉంటున్నారని కొంతమంది సభ్యులు అన్నారు. అంతటా కాదు కానీ, అక్కడక్కడా ఇలా జరుగుతుందనే విషయం మా దృష్టికి కూడా వచ్చింది. దీనిపై మేము సమీక్ష చేశాము. వ్యవసాయం, ఉద్యానవనం ఈ రెండూ ఒకే గొడుకు క్రింద ఉండే శాఖలు. కాబట్టి పంటల మార్పిడిలో భాగంగా వ్యవసాయశాఖ అధికారులు, ఒక రైతు ఫలాన పంట వేయాలి అనుకున్నప్పుడు ఆ పంట హార్టీకల్చర్ అయితే తప్పకుండా ఉద్యానవన శాఖ వారితో సంప్రదింపులు జరిపి రైతులకు అందజేయాలి. అది వారి బాధ్యత. తప్పకుండా ఆదేశాలు పాటించి అమలు జరిగేలా చూసుకుంటాము.

విద్యుత్‌కు సంబంధించి కరెంటు సరఫరా, సప్లై కోసం వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చే విషయం. రాష్ట్రప్రభుత్వం ఈ అంశాన్ని ఒక టాప్ ప్రయారిటీగా పెట్టుకుంది. విద్యుత్ శాఖా మంత్రిగారిని కూడా వారి అధికారులకు ఆదేశాలను ఇవ్వమని కోరతాము. ఇదికాకుండ ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ మంత్రిగారిని కూడా కోరి ఆర్.ఒ.ఎఫ్.ఆర్ (రికగ్నిషన్ ఆఫ్

ఫారెస్ట్ రైట్స్) భూముల్లో ఈ పంట పచ్చదనాన్ని పెంచడం అవుతుంది. అడవులను నరికివేయడం కాదు, అడవులను పెంచడం అవుతుంది. కాబట్టి దీనిని ప్రత్యేక అంశంగా తీసుకుని ఆయిల్ పామ్ తోటలు పెంచే ప్రదేశాల్లో బోర్లు వేయడాలు కానీ, చెట్లు పెంచడానికి కానీ అటవీశాఖ అధికారులు ఎటువంటి అభ్యంతరాలు తెలుపకుండా వారు సహకరించేటట్లుగా ఆదేశాలు ఇవ్వమని సంబంధిత మంత్రిగారిని, అధికారులను మేము కోరుతామని నేను మనవి చేస్తున్నాను.

గతంలో మంచిర్యాల జిల్లాలో వ్యవసాయశాఖకు సంబంధించిన భూమిని అక్కడ వుండేటి ఆయిల్ ఫెడ్ కంపెనీకి నర్సరీని పెట్టుకోవడానికి లీజుకు ఇచ్చాము. ఇప్పుడు జిల్లాలు, మండలాలు మారాయి కాబట్టి, ఆ భూమి ఉన్న కంపెనీ వేరే జిల్లాలోకి వచ్చింది. దానిని మార్చమంటున్నారు. అందులో కొత్తగా కోరేది ఏమీ లేదు. దీనికి సంబంధించిన ఫైలు సర్క్యులేషన్‌లో ఉంది. ఈ వారం పదిరోజుల్లో అది క్లియర్ చేపిస్తానని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

Lands availability గురించి శాసనసభ్యులు వీరయ్య గారు కోరారు. ఈ సంవత్సరం ఈ సీజన్‌కు మనకు ఇబ్బంది ఉన్న మాట వాస్తవమే. వచ్చే వానాకాలం నుంచీ మీకు ఏ రకమైన ఇబ్బంది లేకుండా వాటన్నిటినీ కూడా available గా ఉంచుతామని తెలియజేస్తున్నాను.

సీలింగ్‌కు సంబంధించి – ఆయిల్‌పామ్ తోటలో పన్నెండున్నర ఎకరాలకు సీలింగ్ ఉంది. ఒక రైతు పన్నెండు ఎకరాలలోపున ఆయిల్‌పామ్‌తోట పెట్టుకుంటే దానికి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీని వర్తింప చేస్తాము. అలా కాకుండా భూగరిష్ట పరిమితిలోపు 54 ఎకరాలలో మొత్తం పెట్టుకున్నప్పుడు సబ్సిడీ మాత్రం రాదు, కానీ మొక్కలు ఇవ్వడానికి ఏమీ ఇబ్బంది ఉండదు. దానిని కూడా సమీక్షించి, అడవిని పెంచడానికి crop diversity కోసం ముందుకు పోతున్నాము కాబట్టి అవసరమైతే ఇతరత్రా ఏమీ సమస్యలు లేవు అనుకుంటే ఆ నిబంధనలను సడలించడానికి సమీక్ష చేసి దానిమీద కూడా ఒక నిర్ణయం తీసుకుంటాము.

ఆయిల్ పామ్ రీసెర్చ్ స్టేషన్ – పశ్చిమ గోదావరి జిల్లాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రీసెర్చ్ స్టేషన్ అది. ఇప్పుడు రాష్ట్రం విడిపోయింది, ఆయిల్ పామ్ సాగును మన రాష్ట్రంలో పెద్దఎత్తున టేకప్ చేయాలనుకుంటున్నాము. future cultivation, future agriculture, future horticulture, future crops, రైతాంగం అంతా కూడా ఆయిల్ పామ్ మీద ఆధారపడే పరిస్థితి ఉంది. భారతదేశానికి అవసరమైనటువంటి వంటనూనెను అత్యధిక శాతం ఇవ్వగలిగే పరిస్థితి రాబోయే రోజుల్లో తెలంగాణకు ఉంటుంది కాబట్టి తెలంగాణ ప్రాంతంలో ఎక్కడైనా అనువైన చోట ఆయిల్ పామ్ రీసెర్చ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయమని లేఖ రాసే విషయమై ఇప్పుడే, ఈ సభలోకి వచ్చే ముందే అధికారులకు ఆదేశాలు ఇచ్చి వచ్చాను. వీలైనంత త్వరగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడంతోపాటూ ఒకటికి రెండు సార్లు దాన్ని పరిశీలించి 150 నుంచి 200 ఎకరాలకు సాగునీరు అందుబాటులో ఉండే ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఒక ప్రతిష్టాత్మకమైన పరిశోధనా కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయించడం కోసం సర్వశక్తులా ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను.

సత్తుపల్లి నియోజకవర్గంలో పర్యటనకు పోయినపుడు అక్కడ వున్న ప్రజలు మరొక ఆయిల్‌ఫెడ్ ఫ్యాక్టరీ ఆ ప్రాంతంలో కావాలని కోరారు. వాస్తవానికి అక్కడ చాలా డిమాండ్ కూడా ఉంది. సంబంధిత ప్రతిపాదనలు పంపించమని ఆయిల్‌ఫెడ్ వారికి చెప్పాము. ఒకసారి ప్రతిపాదనలు వస్తే క్లియర్ చేస్తాము. రాబోయే రోజుల్లో సత్తుపల్లి ప్రాంతంలో ఆయిల్‌ఫెడ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకుపోయాము. సూత్రప్రాయంగా వారుకూడా అంగీకరించారు. కాబట్టి ప్రతిపాదనలు రావడమే తరువాయి, వీలైనంత త్వరగా దాన్ని ఎస్టాబ్లిష్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. డ్రిప్‌కు సంబంధించి వచ్చే సీజన్ నుంచి డ్రిప్‌కు ఏ రకమైన ఇబ్బంది ఉండదు అని నేను మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు, మంత్రివర్య సహచరులకు నా మనవి – రైతువేదికలు అన్నిటికీ ఒక సిలబస్‌ను తయారు చేశాము.

విశ్వవిద్యాలయ అధికారులతోపాటూ, శాస్త్రవేత్తలను, సీనియర్ వ్యవసాయశాఖ అధికారులను, అనుభవం కలిగిన ఫీల్డు స్థాయి అధికారులతోపాటూ కొంతమంది అభ్యుదయ రైతులు, వీరందరితో సమావేశాలను ఏర్పాటు చేశాము. తెలంగాణా రైతాంగానికి ప్రస్తుతం ఉన్న దశలో పంట మార్పిడి కానీ ఇతరత్రా వ్యవసాయానికి సంబంధించిన చర్యలు, వారు అవలంభించాల్సిన అంశాల మీద మొత్తం రైతాంగానికి శిక్షణ ఇవ్వడం కోసం ఏ రకమైన సిలబస్ ఉండాలి అని సమీక్షలు చేశాము. ఈ సిలబస్‌ను frame చేయడానికే మూడు నెలలు కసరత్తు చేసి, ఒక అద్భుతమైన సిలబస్‌ను తయారుచేశాము. ఒక బ్యూటిఫుల్ ఫార్మ్‌లో పుస్తకాలను ప్రింటు చేశాము. రైతు వేదికలలో ఒక్కొక్క రైతు వేదికకు 600,700 సిలబస్ పుస్తకాలను, 1000 చిన్నపుస్తకాలు, 1000 కరపత్రాలు సప్లై అయ్యేట్లు ప్రింటు చేసి ఒక దశ ఇప్పటికే అందరికీ పంపించాము. అందరూ కూడా అవి చదవాలి. అవన్నీ self explanatory గా ఉన్నాయి. ఒక్కసారి మీరు చదువుకుంటే మీ ప్రాంతంలో ఉండేటువంటి రైతులకు, రైతు వేదికలలో నిరంతరం ఇచ్చేటువంటి శిక్షణ, ఒక్క ఆయిల్ పామ్ పంటనే కాక, విత్తనాల సెలక్షన్ నుంచి భూమి ఆరోగ్యం నుంచి సాయిల్ నుంచీ క్రాప్ వరకు, క్రాప్ నుంచి కల్టివేషన్ వరకు కల్టివేషన్ నుంచి హార్వెస్టు వరకు, హార్వెస్టు నుంచి మార్కెటింగ్ వరకు వ్యవసాయంలో చేయవలసినటువంటి మొత్తం పనులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రదర్శించవలసిన నైపుణ్యం వీటన్నిటిని అద్భుతమైన రీతిలో ఆ లిటరేచర్‌లో ప్రింటు చేసి పెట్టాము. దాన్ని సద్వినియోగం చేసుకుని ముందుగా మనవాళ్ళందరూ ఒకసారి చదువుకుంటే రైతులకు విడమర్చి చెప్పడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి చూడమంటున్నాను. గౌరవ సభ్యులందరూ ఒకసారి చూడండి. ఒకవేళ పుస్తకాలు ఏమైనా తక్కువైనాయి అని మీరు కోరితే ఏ క్షణం కావాలంటే ఆ క్షణం మళ్ళీ పంపిస్తాము. ఇప్పుడే సభలో తమరి అనుమతితో కొన్ని పుస్తకాలను కొద్దిసేపట్లో సభ్యులకు అందజేస్తారు. వాటిని చూడమని నేను మనవిచేస్తున్నాను.

క్షేత్రస్థాయి పరిశీలనలో ఇప్పటిదాకా దాదాపు ఒక 79 టూర్స్ పెట్టాము. 79 ప్రదర్శనలు రైతాంగం చేత చేపించాము. చాలా పెద్దఎత్తున ఈ కార్యక్రమం జరుగుతోంది. వచ్చే సీజన్‌కు అవసరమైన లబ్ధిదారుల ఎంపిక కొరకు ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు 1,60,000 మొక్కలు ఈరోజుకు సిద్ధంగా ఉన్నాయి. మళ్ళీ జూన్ వరకు ఇప్పుడు పెరుగుతున్నటువంటి మొక్కలను కూడా కలిపితే 2,20,000 ఎకరాలకు సరిపోను మొక్కలు ఉన్నాయని ఆయిల్‌పామ్ నర్సరీలు, కంపెనీలు చెపుతున్నారు. మేము నర్సరీల inspection కూడా పెట్టుకున్నాము. ఎందుకంటే ఒకసారి మొక్కను నాటిన తరువాత yield వచ్చినపుడు అది ఫెయిల్ అయితే రైతుకు నష్టం జరుగుతుంది. కాబట్టి వీటన్నిటి మీద అత్యంత జాగ్రత్తగా కార్యాచరణ రూపొందించుకుని పురోగమిస్తున్నాము. అందరూ మీమీ రైతాంగాన్ని జాగ్రత్త పరిచి పెద్దఎత్తున ఈ పంటను ప్రోత్సహిస్తే పంటల వైవిధ్యీకరణలో, పంట మార్పిడిలో చాలా అద్భుతమైన కార్యక్రమంగా చేయవచ్చని మనవి చేస్తూ ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ :- ఒక చిన్న సూచన. గౌరవ సభ్యులు బాల్క సుమన్‌గారు అడిగిన ఆర్.ఒ.ఎఫ్.ఆర్ అంశానికి తమరు సమాధానం ఇచ్చారు. అది మంచి సూచన. తమరు సమాధానం ఇచ్చారు. ఫారెస్టు అధికారులతో కోఆర్డినేట్ చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి :- తప్పకుండా అధ్యక్షా. తమరి సూచనలను, సభ సూచనలను నేను రికార్డు చేసుకుని ఆ శాఖల సంయుక్త సమావేశం త్వరలోనే ఏర్పాటు చేసి తీసుకున్న చర్యలను కూడా తమరికి తెలియజేస్తాను.

మిస్టర్ స్పీకర్ :- ఈరోజు మన గౌరవ శాసన సభ వ్యవహారాలు, రోడ్లు, భవనాలు శాఖామాత్యులు శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డిగారి జన్మదినం కాబట్టి వారికి నా తరఫున, మీ అందరి తరఫున జన్మదిన శుభాకాంక్షలు. ఇప్పుడు హోం మినిస్టరుగారు కౌన్సిల్‌కు వెళ్ళాలి కాబట్టి I am taking 3rd question. Question No.1005, Minister for Home.

పోలీసు శాఖ ఆధునీకీకరణ

ప్రశ్న సంఖ్య. 1005 (25) సర్వ శ్రీ క్రాంతికిరణ్ చంటి,ఎస్.రాజేందర్ రెడ్డి, బాలకిషన్ రసమయి, రవి శంకర్ సుంకె, ఎం.ఎల్.ఎలు:- గౌరవ నీయులైన హోంశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పోలీసు శాఖను ఆధునీకరించడానికి తీసుకున్న చర్యలేమిటి;

ఆ) ఆధునీకరించినట్టి పోలీసు స్టేషన్ల సంఖ్య ఎంత;

ఇ) పోలీసు స్టేషన్లను నిర్వహించడానికి ప్రభుత్వం నిధులను సమకూర్చుతున్న విషయం వాస్తవమేనా;

ఈ) నిర్వహణకు అనుగుణంగా పోలీసు స్టేషన్లకు ర్యాంక్‌లను ఇవ్వడమవుతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఉ) అయితే, ఆ వివరాలేమిటి?

హోం శాఖ మంత్రిగారు (శ్రీ మహమూద్ అలీ) అ) పోలీసు కమీషనర్/పోలీసు సూపరింటెండెంట్/సబ్–డివిజనల్ పోలీసు కార్యాలయం/ఇన్స్‌పెక్టర్‌లతోపాటూ పోలీసు స్టేషన్లు, ఇతర కార్యాలయాల కోసం ఆధునిక భవనాలను నిర్మించి, ఆధునిక టెక్నాలజీ చర్యలను అమలు చేయడమవుతున్నది.

ఆ) పోలీస్ స్టేషన్లన్నింటినీ ఆధునీకరించడమవుతున్నది.

ఇ) అవునండీ.

ఈ) అవునండీ.

ఉ) నిర్వహణ ప్రాతిపదికన సిబ్బందికి బహుమతులను ఇవ్వడమవుతుంది.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి సభ్యులందరూ ప్రశ్నకి సంబంధించిన అంశాలే అడగండి. 11 గంటలలోపు క్వశ్చన్ అవర్ ముగించాలి కాబట్టి దయచేసి సభ్యులందరూ సహకరించాలి. క్రాంతికిరణ్ గారూ.

శ్రీ చంటి క్రాంతి కిరణ్ :- అధ్యక్షా, ఇప్పటివరకు మన పోలీస్‌శాఖ టెక్నికల్‌గా గానీ, మౌలిక వసతుల కల్పనలోగానీ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నది. పోలీసు వ్యవస్థలో ఇంకా మౌలిక వసతులను పెంచాలి. ఎందుకంటే కొత్తగా ఏర్పడిన మండలాలలో కొన్ని ప్రాంతాలలో సిబ్బంది నియామకాలు జరిపినప్పటికీ భవనాలు లేవు.

10.40 ఉ. చాలా ప్రాంతాల్లో, ముఖ్యంగా కమీషనరేట్ల పరిధిలో వాహనాలకు స్పీడ్ లాక్ పెట్టారు. దీని వలన పోలీసులు నేరం జరిగిన ప్రాంతాలకు వేగంగా చేరుకోవడానికి సాధ్యం కావడం లేదు. సో దాని గురించి కూడా పరిశీలించాలని తమరి ద్వారా కోరుతున్నాను. అలాగే మాదక ద్రవ్యాలను అరికట్టడానికి తీవ్రమైన చర్యలు తీసుకుంటామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదనేది కూడా చెబితే బాగుంటుంది. అలాగే చాల ప్రాంతాల్లో సర్కిల్ ఇనస్పెక్టర్ కార్యాలయాలకు ఆఫీసు భవనాలు లేవు. వాటికి కూడా కొత్తగా ఏమైనా నిధులిచ్చే ఆలోచన ఉందా? మా అల్లాదుర్గంలో చాలా కాలంగా సిఐ కార్యాలయానికి భవనం లేదు. ఇటువంటివి ఇంకా చాలా ఉన్నాయి. వీటికి సంబంధించి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా చెప్పవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఫైర్ సర్వీసెస్ కూడా హోం శాఖ క్రిందకు వస్తుంది కనుక, ఈ అగ్ని మాపక కేంద్రాలు నియోజకవర్గాల కేంద్రంలో ఉన్నాయి తప్పించి, మండల కేంద్రాల్లో ఫైర్ స్టేషన్లు లేవు. ఎక్కడైనా ప్రమాదం జరిగితే, అగ్నిమాపక శాఖ వాళ్లు వస్తేనే మనం మంటల్ని అదుపులోకి తీసుకువచ్చే అవకాశం ఉంటుంది కనుక, ప్రతి మండలానికి ఒక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని మీ ద్వారా నేను హోం మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. పోలీసు డిపార్టమెంట్ అనేది లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడానికి, ప్రజల భద్రత కొరకు అనేది అందరికి తెలిసినదే. అయితే, ఈ పోలీసు స్టేషన్ల ఆధునీకరణ, స్మార్ట్ పోలీసు స్టేషన్లు అనే కార్యక్రమం క్రింద ప్రతి పోలీసు స్టేషన్‌ని కూడా మనం ఆధునీకరించడం జరిగింది. అలాగే ప్రతి పోలీసు స్టేషన్‌కి రెండు ఫోర్ వీలర్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు కూడా సమకూర్చడం జరిగింది. కొత్తగా విధుల్లో చేరిన పోలీసు సిబ్బందికి nine months induction

programme క్రింద శిక్షణను ఇస్తున్నారు. చాలా సంతోషం. అయితే, ఈ పోలీసు వ్యవస్థని ఒకసారి చూసుకుంటే తెలంగాణ వచ్చిన తరువాత పది నుండి 20 పోలీసు డిస్ట్రిక్ట్స్‌ను తయారుచేసి, రెండు నుండి తొమ్మిది పోలీసు కమీషనరేట్లను కూడా మనం తీసుకురావడం జరిగింది. అలాగే 103 కొత్త పోలీసు స్టేషన్లు, 29 పోలీసు సర్కిల్స్, సబ్ డివిజన్లు 24, అలాగే డిస్ట్రిక్ట్ పోలీసు ఆఫీసులు 15 తీసుకురావడం జరిగిందని సమాచారం ఇచ్చారు.

అయితే, ఈ సీసీటివిల విషయంలో మొన్ననే ఒక రిపోర్టు వచ్చింది. దేశంలో మొత్తం సీసీటివిల్లో 61.3 శాతం మన తెలంగాణ రాష్ట్రంలోనే ఏర్పాటయి ఉన్నాయని చెబుతూ, మెచ్చుకోవడం జరిగింది. అయితే, కొత్తగా ఏదైతే సాఫ్ట్‌వేర్‌ను తీసుకొచ్చారో అవి ఐదు లక్షల డౌన్‌లోడ్స్ మన గూగుల్ ప్లే స్టోర్ ద్వారా చేసుకున్నారని చెప్పారు. అయితే, పాస్‌పోర్టు కొరకు తీసుకొచ్చిన యాప్ ఏదైతే ఉందో, అది డిస్ట్రిక్ట్ లెవెల్లో కూడా తీసుకువస్తే బాగుంటుందని మీ ద్వారా నేను గౌరవ మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. అలాగే కొత్తగా ఏదైతే కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని రూ.650 కోట్లతో చేపట్టామో, దానిని త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను.

అలాగే మా నియోజకవర్గంలో ధన్వాడలో కొత్తగా పోలీసు స్టేషన్ శాంక్షన్ చేశారు. అది పాత మండలమే. దానికి కొత్త బిల్డింగ్ కావాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను. అలాగే నారాయణపేట కొత్త జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయబడింది. ఇప్పటికి మూడు సంవత్సరాలు అవుతున్నది. మా దగ్గర ట్రాఫిక్ రద్దీ చాలా ఉంది. కాబట్టి నారాయణపేటకు ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను శాంక్షన్ చేయాలని మీ ద్వారా గౌరవ హోం మంత్రిగారిని కోరుతున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ پچھلے چھ سال سے سعید آباد پولیس اسٹیشن کی عمارت زیر تعمیر ہے۔وہ کام چل رہا ہے، لیکن ختم نہیں ہو رہا ہے۔اس پولیس اسٹیشن کو سعید آباد اے کالونی میں منتقل کردیا گیا ہے جو ایک منی اور سیمی گیٹیڈ کمیونٹی ہے۔ یہ ایک بہت بڑی کالونی ہے۔اس کالونی کے لوگوں کو اس پولیس اسٹیشن کی وجہ سے بہت تکلیف ہو رہی ہے۔ چھ سال ہونے کے باوجود وہ کام ابھی تک ختم نہیں ہوا۔ کنٹراکٹر کو 80 لاکھ روپئے دینا ہے۔ آپ وہ پیسے کنٹراکٹر کو دے کر اس کام کو ختم کروائیے اور اس رہائشی کالونی میں سے اس پولیس اسٹیشن کو نکال کر کسی اور جگہ منتقل کیجئے۔ سعید آباد چوراستہ پر اے سی پی آفس سڑک کی توسیع میں منہدم کردیا گیا۔ وہاں congested ہو رہا ہے۔ سعید آباد پولیس اسٹیشن کے بالکل پیچھے محکمہ جیل کی 321 گز زمین ہے۔ محکمہ جیل بھی آپ ہی کے تحت آتا ہے۔ سڑک کی توسیع میں اے سی پی آفس کو منہدم کردیا گیا۔ زمینات پر قبضہ کرنے والے جعلی دستاویزات بنا کر اس زمین پر ناجائز قبضہ کرنے کی کوشش کررہے ہیں۔ میں آپ کے ذریعہ ہوم منسٹر سے یہی گزارش کروں گا کہ آپ سعید آباد پولیس اسٹیشن کی تعمیر کا کام جلد مکمل کروائیں، وہاں سے اس پولیس اسٹیشن کو منتقل کریں اور اے سی پی آفس کے لئے اس زمین کو الاٹ کریں۔ شکریہ۔

శ్రీ పోడెం వీరయ్య :- అధ్యక్షా, మా నియోజకవర్గం గోదావరి పరివాహక ప్రాంతంలో దాదాపు 150 కిలోమీటర్ల మేరకు విస్తరించి ఉంటుంది. వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం వంటి ప్రాంతాలు ఉంటాయి. కాబట్టి మాకు రెండు అగ్ని మాపక కేంద్రాలు మంజూరు చేస్తే బాగుంటుంది. ఒకటి-వెంకటాపురం, రెండు-చర్లలో అగ్ని మాపక కేంద్రాలు మంజూరు చేయాలని తమరి ద్వారా గౌరవ హోం మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను.

جناب محمد محمود علی (JANAB MOHAMMED MAHMOOD ALI): اسپیکر صاحب! تلنگانہ بننے کے بعد محترم سی ایم صاحب نے 102 نئے پولیس اسٹیشنس کا اضافہ کیا۔ ماضی میں 739 پولیس اسٹیشنس تھے اور اب 841 پولیس اسٹیشنس کام کر رہے ہیں۔ اسی طرح 29 نئے سرکلس کو 132 سے بڑھا کر 161 کیا گیا۔ محکمہ پولیس میں 24 نئے ڈی ایس پی آفسس کو 86 سے بڑھا کر 110 کیا گیا۔ 7 کمشنریٹس میں اضافہ کیا گیا۔ پہلے دو کمشنریٹ تھے جبکہ آج نو کمشنریٹس کام کررہے ہیں۔ ہمارے کرانتھی کرن صاحب، ہمارے راجیندر ریڈی صاحب، ہمارے ویریا صاحب اور ہمارے بلعلہ صاحب نے کہا کہ یقیناً نئے پولیس اسٹیشنس نئے منڈلس میں بھی قائم کئے گئے ہیں۔ جہاں تک ہوسکے زیادہ سے زیادہ پولیس اسٹیشنس بنائے جارہے ہیں۔ سی ایم صاحب نے ایک کمیٹی کی تشکیل دی ہے۔ جہاں بھی پولیس اسٹیشن کی ضرورت ہے، اگر ایم ایل ایز درخواست دیں گے تو ضرور اس پر غور کیا جائے گا۔ اسی طرح ہمارے کرانتھی کرن صاحب نے فائر اسٹیشنس کے بارے میں کہا کہ وہ منڈل وائس ہونے چاہئیں۔ پہلے فائر اسٹیشنس constituency-wise بھی نہیں تھے۔ ہمارے سی ایم صاحب نے تمام اسمبلی حلقوں میں فائر اسٹیشن قائم کیا اور آج وہ بہت اچھے طریقہ سے کام کررہے ہیں۔ اس میں کئی اصلاحات لائی گئی ہیں۔ نئے پولیس اسٹیشنس کے علاوہ نئے فائر اسٹیشنس بھی ضرور قائم کئے جائیں گے۔ جہاں بھی ضرورت ہو اور آبادی زیادہ ہو، وہاں پر اگر فائر اسٹیشن کی ضرورت ہے تو وہ ضرور قائم کیا جائے گا۔ راجیندر ریڈی صاحب نے محکمہ پولیس کو modernize کرنے، نئے پولیس اسٹیشنس بنانے اور سی سی ٹی وی کیمرے لگانے کی بات کی۔ جہاں بھی ضرورت ہو، کمیٹی میں غور کرتے ہوئے سی سی ٹی وی کیمرے لگائے جائیں گے۔ ملک میں اگر کہیں سی سی ٹی وی کیمرے زیادہ ہیں تو وہ ہماری ریاست میں ہیں۔ پورے ملک کے 68% کیمرے ہمارے پاس ہیں جن کی تعداد 9,09,000 ہے۔ جہاں پر بھی مزید ضرورت ہوں، ہم وہاں پر ضرور کیمرے لگائیں گے۔ ہمارے بلعلہ صاحب نے سعید آباد پولیس اسٹیشن کے بارے میں کہا۔ وہ بہت جلد شروع کیا جائے گا۔ آپ نے کہا کہ کالونی کے اندرون میں وہ پولیس اسٹیشن ہونے کی وجہ سے وہاں کی عوام کو بہت تکلیف ہو رہی ہے۔ نئے پولیس اسٹیشن کا کام تقریباً مکمل ہوچکا ہے۔ آپ بتا رہے ہیں کہ کچھ کام باقی ہے۔ آپ جانتے ہیں کہ اس سال ہمارے سی ایم صاحب نے محکمہ پولیس کو بہت اچھا بجٹ دیا ہے۔ جہاں پر بھی کام باقی ہیں، انہیں ضرور مکمل کیا جائے گا۔ وہ پولیس اسٹیشن تقریباً بن چکا ہے، ضرور جلد

اسے شروع کیا جائے گا۔آپ نے اے سی پی آفس کے بارے میں بھی بتایا کہ محکمہ جیل کی جگہ موجود ہے۔ محکمہ جیل کے ڈی جی صاحب یہیں موجود ہیں۔ہم ان سے بات کریں گے اور ضرور اس کے لئے جگہ الاٹ کر کے اے سی پی آفس بنایا جائے گا۔ہمارے وریا صاحب نے بھی اظہارِ خیال کیا۔یقیناً تلنگانہ بننے کے بعد سی ایم صاحب نے محکمہ پولیس کو بہت اہمیت دی ہے اور بجٹ میں بھی بہت زیادہ اضافہ کیا ۔اس سال کا ہمارا جو بجٹ ہے،وہ پچھلے سال کے مقابلہ میں بہت زیادہ ہے۔2021-22 میں ہمارا بجٹ 6,465,43,47,000 تھا جبکہ اس مرتبہ 2022-23 میں جو بجٹ دیا گیا وہ 9,315,46,28,000 ہے جو بہت اچھا بجٹ ہے۔میں ہمارے وریا صاحب سے کہنا چاہتا ہوں کہ جہاں بھی پولیس اسٹیشن یا پولیس عملہ کی ضرورت ہو،اس ضرورت کو پورا کیا جائے گا۔سی ایم صاحب نے محکمہ پولیس میں تقریباً 18,000 نئے عملہ کی بھرتی کا اعلان کیا ہے۔ جہاں جہاں پولیس آفسرس کی ضرورت ہے،وہاں ضرور بھرتی کی جائے گی۔شکریہ۔

10.50 ఉ. **మిస్టర్ స్పీకర్** :- దయచేసి సభ్యులందరికి మనవి. క్వశ్చన్ అవర్‌లో అవకాశం రానివారికి జీరోఅవర్ కూడా ఉన్నది అందులో మీరు ప్రస్తావించవచ్చు. దయచేసి సహకరించండి.

రాష్ట్రంలో విద్యుత్తు రంగం

ప్రశ్న నెం.905(26) సర్వశ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి, కోరుకంటి చందర్, సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ప్రస్తుతం తలసరి విద్యుత్తు వినియోగం ఎంత;

ఆ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో విద్యుత్తు రంగాన్ని పటిష్టపరిచేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఇ) వాటి వివరాలు తెలపండి;

ఈ) రాష్ట్రంలో విద్యుత్తు రంగం సాధించిన విజయాలు ఏమిటి?

ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి.జగదీష్‌రెడ్డి) అ) తెలంగాణ రాష్ట్రంలో 2020-21లో తలసరి వినియోగం 2012 యూనిట్లు.

ఆ & ఇ) రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత, రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రంగాన్ని పటిష్టపరచేందుకు వివిధ రకాల చర్యలను తీసుకోవడమైంది. సవివరమైన వివరాల పట్టికను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఈ) రాష్ట్రంలో విద్యుత్తు రంగం సాధించిన విజయాల వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

తెలంగాణ ప్రభుత్వం

ఇంధన (విద్యుత్తు-I) శాఖ

రాష్ట్రంలో ఇంధన రంగానికి సంబంధించి శాసనసభ ప్రశ్న నెం.905 (బి), (సి) మరియు (డి) ఖండాలకు వివరణ

రాష్ట్రంలో విద్యుత్తు రంగాన్ని బలోపేతం చేయడానికి తీసుకున్న చర్యలు

రాష్ట్ర విభజన జరిగిన ఆరు నెలల లోపలనే విద్యుత్తు సంస్థలు ఈ క్రింద పేర్కొన్న అనేక చర్యలను చేపట్టాయి ;

- ఒక రోజులో 24 గంటలు "విడతల వారీగా" లోడులు సరఫరా
- టి.ఎస్. జెన్కో ప్లాంటులలో ఉత్పత్తి పెరుగుదల
- స్వల్పకాలిక విద్యుచ్ఛక్తి కొనుగోలు ఒప్పందాలపై సంతకాలు
- ఎక్స్చేంజి నుండి కొనుగోలు
- టి & డి నష్టాల తగ్గింపు
- కెటిపిఎస్ 800 మెగావాట్ (7వ దశ), 1080 మెగావాట్ భద్రాద్రి టిపిఎస్ మరియు 4000 మెగావాట్ యాదాద్రి టిపిఎస్ వంటి టిఎస్ జెన్కో నూతన ప్లాంటుకు ఏర్పాటు.

రాష్ట్రంలో 34,970 కోట్ల రూపాయల పెట్టుబడితో అవసరమైన ట్రాన్స్‌మిషన్ మరియు పంపిణీ లైన్‌లతో (17) పదిహేడు 400 కె.వి. సబ్‌స్టేషన్లు, (46) 220 కెవి సబ్‌స్టేషన్లు, (68) 132 కెవి సబ్‌స్టేషన్లు మరియు (1007) 33/11 కెవి సబ్‌స్టేషన్లతో ట్రాన్స్‌మిషన్ మరియు పంపిణీ వ్యవస్థను పటిష్టపరచడం జరుగుతోంది.

01-01-2018 తేదీ నుంచి వ్యవసాయ వినియోగదారులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరాతో పాటు అన్ని వర్గాల వినియోగదారులకు 24 గంటల భరోసాతో విద్యుత్ సరఫరా అందించడం జరుగుతోంది.

రాష్ట్రంలో విద్యుత్ రంగం సాధించిన విజయాలు :

- 26 లక్షల 24 వేల మంది వ్యవసాయదారులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణానే. వ్యవసాయ రంగంలో ఉచిత విద్యుచ్ఛక్తి అందించేందుకు 2014-15 నుంచి 2020-21 వరకు 25467 కోట్ల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం అందించింది.
- తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టెడ్ సామర్థ్యం 7,778 మెగావాట్ల నుంచి (కొత్త రాష్ట్రం ఏర్పడే నాటికి) ఇప్పుడు 17182 మెగావాట్ల (అంటే రెట్టింపుకి పైగా అన్నమాట)కు పెరిగింది.

- 26-3-2021 తేదీ నాడు తెలంగాణా రాష్ట్ర గ్రిడ్ 13,688 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌కు చేరుకొని, 3-4-2021 తేదీన 283.38 మిలియన్ యూనిట్‌ల రికార్డు వినియోగాన్ని నమోదు చేసింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 23-3-2014 తేదీ నాటికి 13162 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను అధిగమించింది.

- 2.47 శాతం ఉన్న తెలంగాణ ట్రాన్స్‌మిషన్ నష్టాలు దేశంలోనే అతి తక్కువ నష్టాల్లో ఒక్కటిగా ఉంది. 99.98 శాతం అత్యధిక ట్రాన్స్‌మిషన్ లభ్యతను నిర్వహిస్తున్నది.

- రాష్ట్రం ఏర్పడిన తర్వాత ట్రాన్స్‌మిషన్ మరియు పంపిణి నెట్‌వర్క్‌ను పటిష్టపరచేందుకు రాష్ట్రంలో 34,970 కోట్ల రూపాయల మొత్తాన్ని ఖర్చు చేయడమైనది.

- రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇహెచ్‌టి స్థాయిలో 131 సబ్‌స్టేషన్లు, 10791 సికెఎం లైన్‌లను ఏర్పాటు చేసి 22,984 ఎంవిఎ ట్రాన్స్‌మిషన్ సామర్ధ్యాన్ని పెంచడమైనది.

- రాష్ట్రం ఏర్పడిన తర్వాత 1007-33/11 కెవి సబ్‌స్టేషన్లు, 1.66 లక్షల కెఎమ్ డిస్ట్రిబ్యూషన్ లైన్‌లను వేయడం జరిగింది. 3,33,123ల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు పని ప్రారంభించాయి.

- మొత్తం 4727 మెగావాట్ల పునరుత్పత్తి చేయదగ్గ విద్యుత్ సామర్థ్యంతో దేశంలో 4307 మెగావాట్ల (2-6-2014 తేదీ నాటికి కేవలం 74 మెగావాట్లు మాత్రమే) అత్యధిక సౌరశక్తి ఉత్పత్తి సామర్థ్యం గల రాష్ట్రాలలో తెలంగాణ ఒకటి.

- గత 7 సంవత్సరాలలో 600 మెగావాట్ల కాకతీయ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు, దిగువ జూరాల హెచ్ఇఎస్ వద్ద 240 మెగావాట్లు, పులిచింతల వద్ద 120 మెగావాట్లు, కెటిపిఎస్ (7వ దశ) వద్ద 800 మెగావాట్లు, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం వద్ద 1080 మెగావాట్ల కేంద్రాలను టిఎస్ జెన్కో ప్రారంభించింది. తదుపరి దామరచర్ల వద్ద 4వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు పురోగతిలో ఉంది.

- ప్రభుత్వ రంగంలో 48 నెలల రికార్డు సమయంలో కెటిపిఎస్ వద్ద 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని టిఎస్ జెన్కో ప్రారంభించింది.

- నాగార్జున సాగర్, శ్రీశైలం ఎడమ కాలువ జల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం వద్ద టిఎస్ జెన్కో రివర్సబుల్ పంపింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల రద్దీ సమయంలో డిస్కమ్‌లు అధిక ధర కొనుగోళ్ళను తగ్గించగలగడం సులభతరమయింది.

- తెలంగాణ రాష్ట్ర టి & డి నష్టాలు 16.06 శాతం (కొత్త రాష్ట్రంగా ఏర్పడిన నాటికి) నుంచి 11.46 శాతానికి (ఆర్థిక సంవత్సరం 2020-21) తగ్గాయి.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి :- అధ్యక్షా, విద్యుత్తు విషయంలో ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత విద్యుత్తు సరఫరాలో........

మిస్టర్ స్పీకర్ :- మీరు ప్రశ్నను అడగండి. ఇది ప్రశ్నోత్తరాల సమయం. దయచేసి స్పీచ్‌లు ఇవ్వకండి. మీరు ఏమి అడగదలచుకున్నారో ప్రశ్న రూపంలో మంత్రిగారికి తెలియజేయండి.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి :- అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. రాష్ట్రంలో తలసరి విద్యుత్తు వినియోగం జాతీయస్థాయి కంటే ఎక్కువగా ఉన్నదా, తక్కువగా ఉన్నదా అని అడుగుతున్నాను. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నష్టాలలో ఉన్నదా, లాభాల్లో ఉన్నదా అనే విషయాన్ని తెలియజేయాలి. లాభాలు పెరిగాయా, తగ్గాయా అని అడుగుతున్నాను. తెలంగాణ వచ్చిన తర్వాత ఎన్ని కొత్త సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఎన్ని 133 కెవి సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారని అడుగుతున్నాను. రైతుకు సంబంధించి కొన్ని లోఓల్టేజ్ విద్యుత్తు సమస్యలున్నాయి. ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటి పెంచడానికి నిర్దిష్టంగా మీరు ఏమైనా ఆదేశాలు ఇస్తున్నారా అని అడుగుతున్నాను. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలో ముఖ్యంగా ఎస్.సి,ఎస్.టి వాడల్లో ఇండ్లకు సంబంధించి తరచుగా ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్ అవుతున్నాయి. ఎందుకంటే వాళ్లు బిల్లు కట్టడం లేదని అధికారులు చెబుతున్నారు. అలాంటి దగ్గర కొంత మానవతా కోణంతో ట్రాన్స్‌ఫార్మర్స్ కెపాసిటి పెంచినట్లయితే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం ఉండదు కాబట్టి దాని విషయంలో కూడా గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- వెంకటరమణారెడ్డిగారూ మీకు ధన్యవాదాలు. చాలా చక్కగా ప్రశ్నలు అడిగారు. మిగతా సభ్యులు కూడా ఆ విధంగా సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ కోరుకంటి చందర్ :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నేతృత్వంలో

విద్యుత్ రంగంలో ఒక విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. ప్రత్యేకంగా రామగుండం నియోజకవర్గంలో A థర్మల్, B థర్మల్ పవర్‌స్టేషన్లు నిజామ్ కాలం నుండి ఉన్నాయి. అక్కడ నీళ్లు, బొగ్గు మాకు అందుబాటులో ఉంటాయి కాబట్టి గోదావరి ప్రక్కనే ఇవి ఉన్నందున విద్యుత్తు రంగానికి సంబంధించి మొదటి నుండి నిజామ్‌కాలం నుండి అక్కడ అన్ని ఏరియాలకు విద్యుత్తు సరఫరా అయ్యేది. A పవర్ హౌస్‌ను గతంలో సమైక్యపాలనలో బంద్ చేశారు. B పవర్ హౌస్‌కు సంబంధించి ఈ మధ్య కాలంలోనే CEA (Central Electricity Authority) కి సంబంధించిన వాళ్లు వంద యూనిట్ల కంటే 62.5మెగావాట్లకు సంబంధించిన ప్రాజెక్టు రామగుండంకు సంబంధించినది ఉండడం మూలంగా పొల్యూషన్ ఎక్కువగా ఉన్నది దాన్ని బంద్ చేయాలంటే గౌరవ మంత్రివర్యులు కేటీఆర్‌గారు ప్రత్యేకంగా ఢిల్లీ అధికారులతో మాట్లాడినప్పుడు నేను, మా వెంకటేష్ నేతగారు వెళ్లి ప్రత్యేకంగా వాళ్లను రిక్వెస్ట్ చేస్తే ఐదేళ్లవరకు దానిని పొడిగించారు. కానీ ఇప్పుడు బిపిఎల్ వాళ్లు అక్కడ 350 మెగావాట్లకు సంబంధించినది పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. మా దగ్గర బొగ్గు, నీళ్లు అధికంగా ఉన్నాయి కాబట్టి ఖచ్చితంగా పవర్‌ప్లాంట్‌ను A పవర్ హౌస్, B పవర్ హౌస్‌ను మూసివేయబోతున్నారు కాబట్టి దానికి సంబంధించి బిపిఎల్ వాళ్లతో అక్కడ ఏర్పాటు చేయడానికి అవకాశం లేదు కాబట్టి బిహెచ్ఇఎల్ నుండి అయినా 350 మెగావాట్లతో ఏర్పాటు చేపించినట్లయితే అక్కడున్నటువంటి దానికి అస్థిత్వం ఉంటుంది. ఎందుకంటే రామగుండంపేరు వచ్చిందే పవర్‌ప్లాంట్లతోనే అని తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా అక్కడ ఉన్న నిరుద్యోగులు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరగడంతోపాటు ఏళ్ల తరబడి ఉన్న ఆ అస్థిత్వాన్ని కాపాడిన వాళ్లవుతారు కాబట్టి తప్పకుండా ఈ నిర్ణయాన్ని బిహెచ్ఇఎల్ ద్వారా 350 మెగావాట్ల యూనిట్లతో మళ్లీ ప్రారంభం చేయాలని ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య :- అధ్యక్షా, తెలంగాణ ఏర్పడిన తర్వాత విద్యుత్తు రంగం గురించి మనం ఎంత చెప్పినా తక్కువే. గౌరవ ముఖ్యమంత్రిగారు దూరదృష్టితో ఆలోచించి రైతాంగానికి 24గంటల విద్యుత్తు ఇస్తున్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్ల కోసమే ధర్నాలు చేసే స్థితి నుంచి నేడు అడిగిన వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చే స్థితికి రాష్ట్రప్రభుత్వాన్ని తీసుకెళ్లినందుకు యావత్ రైతాంగం తరఫున ముఖ్యమంత్రిగారికి , మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు 24గంటల విద్యుత్తును తెలంగాణ ప్రభుత్వ రైతాంగానికి పెడుతున్న ఖర్చు ఎంత? భారతదేశంలో ఏ రాష్ట్రప్రభుత్వాలైనా 24గంటల విద్యుత్తును అమలు చేస్తున్నారా ? లేదా? ఒకవేళ అమలు చేస్తే మన తెలంగాణలో చేస్తున్న విధంగా చేస్తున్నారా లేదా చెప్పాలి. దేశవ్యాప్తంగా ఉత్పత్తి సగటు వినియోగంలో మన తెలంగాణ రాష్ట్రం ఏ స్థానంలో ఉన్నదో తెలియజేయాలి. గ్రామపంచాయతీల్లో సర్పంచులు నేరుగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు కాకుండా టర్న్-కీ బేసిస్‌లో కానీ వాళ్లే నేరుగా మిడిల్ పోల్స్ కానీ, ఇతర పోల్స్ కొనుక్కోవాలనే ఆలోచన వస్తున్నది. ఎమ్‌డిఓలు లెటర్లు ఇచ్చినా కూడా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌వారు కొంత అభ్యంతరం పెడుతున్నారు. ఈ విషయాన్ని పరిశీలిస్తే బాగుంటుంది. ఎందుకంటే తక్కువ ఖర్చుతో డిపార్ట్‌మెంట్ వేయాలంటే అన్ని రకాల ఇబ్బందులు ఉన్నాయి. వివిధ గ్రామపంచాయతీల్లో మిడిల్ పోల్స్ కానీ, ఎక్స్‌టెన్షన్ పోల్స్ వేసేటప్పుడు గ్రామపంచాయతీల ఆర్థిక స్థితిని బట్టి నేరుగా వారు కొనుక్కుని వేసుకునే అవకాశం కల్పిస్తారా? ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. ఇంత మంచి పనులు చేస్తున్న విద్యుత్తు శాఖ మన ఊరు – మనపల్లె ప్రగతిలో కూడా మిడిల్ పోల్స్ పెద్దఎత్తున వేస్తున్న విజయగాథ ఎంతో విద్యుత్తుశాఖకు ఉన్నది. ఇండ్ల మీద ఉన్న వైర్లను తీయడం కోసం రాష్ట్రప్రభుత్వం వన్‌టైమ్ క్లియర్ చేస్తే భవిష్యత్తులో వెంచర్లు వచ్చినా, ఏది వచ్చినా మా బాధ్యత కాదు, ఇది చేద్దామని ముఖ్యమంత్రిగారు ఆలోచించి సభలో ప్రకటించడం జరిగింది. ఈ ఇండ్ల మీద వెళ్లే లైన్లను తొలగించేందుకు అసలు తీసుకుంటున్న చర్యలేమిటి, ఎప్పటిలోగా ఆ చర్య ప్రారంభిస్తారో తెలియజేయాలి. హెచ్‌డి లైన్లు , ఇతర లైన్లు ఇండ్ల మీదకి వెళ్లి ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిని మార్చేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.జగదీష్‌రెడ్డి :- అధ్యక్షా, విద్యుత్తురంగ విజయాల గురించి రాష్ట్రం ఎన్ని విజయాలు సాధించి విధి, విధానాలు ఏ విధంగా ఉన్నదనే విషయాన్ని, దేశం, ప్రపంచమంతా చూస్తున్నది. గౌరవ సభ్యులు కొన్ని ప్రాథమికమైన ప్రశ్నలు అడిగారు. ప్రధానంగా జాతీయ తలసరి వినియోగం, మన రాష్ట్రంతో పోలిక అదే విధంగా నష్టాలకు సంబంధించి గతంలో ఉన్న వాటికంటే ఎక్కువ ఉన్నాయా, పెరిగాయా,తగ్గాయా అని గౌరవ సభ్యులు అడిగారు. జాతీయ తలసరి వినియోగం చూస్తే 1161యూనిట్లుగా ఉన్నది. మన తలసరి విద్యుత్తు వినియోగం 2012 యూనిట్లతో ఉన్నది. జాతీయ తలసరి విద్యుత్తు వినియోగం కంటే మన రాష్ట్ర తలసరి విద్యుత్తు వినియోగం 73శాతం ఎక్కువగా ఉన్నది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సాధించిన విజయాల గురించి మాట్లాడుకోవాలంటే అర్థం చేసుకోవడానికి ఈ విద్యుత్తు రంగం ఒక్కటి చాలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న చర్యల గురించి మిత్రులందరూ అడిగారు. ఇందులో ప్రధానంగా మొట్టమొదటగా ముఖ్యమంత్రిగారి దార్శనికత్వంలో వారు ఇస్తున్న సూచనల మేరకు విద్యుత్తు రంగాన్ని ఏ విధంగా ఒక దారిలోకి తీసుకొని రావాలని చెప్పి వారికి ముందే ఒక అవగాహన ఉంది కాబట్టి ఉన్న విద్యుత్తును ఏ విధంగా వినియోగించాలని అన్ని రంగాల వినియోగదారులకు ఏ రకంగా ఎట్లా ఇవ్వాలన్న విషయంలో ముఖ్యమంత్రిగారు చేసిన సూచన మేరకు మొదటి ఆరు నెలల్లోనే అద్భుతమైన విజయాన్ని సాధించడం జరిగింది.

11.00 ఉ. అన్ని రంగాల వినియోగదారులకు 24 గంటల విద్యుత్తు ఇవ్వడానికి ఏమి చర్యలు తీసుకోవాలనే విషయంలో ముందుగా ఎక్స్‌చేంజ్‌లో విద్యుత్తును కొనడానికి, షార్ట్ టర్మ్ ఒప్పందాలు చేసుకోవడానికి ముఖ్యమంత్రి గారు ఇచ్చిన సూచనలు, అనుమతులతో దేశంలో అందుబాటులో ఉన్న విద్యుత్తును, సదరన్ గ్రిడ్ వద్ద అందుబాటులో ఉన్న విద్యుత్తును మొత్తం తీసుకొని వ్యవసాయ రంగం తప్ప మిగతా అన్ని రంగాలలో ఉండే వినియోగదారులకు 24 గంటల విద్యుత్తును అందించడం జరిగింది. విద్యుత్తు అందించాలంటే అందులో ప్రధానమైనది ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లైన్ల ఏర్పాటు కాబట్టి దాని గురించి కూడా గౌరవ సభ్యులు అడిగారు. 2014 సంవత్సరంలో మన విద్యుత్తు యొక్క ఇన్‌స్టాల్డ్ కెపాసిటి 7778 మెగావాట్లు ఉంటే, ఇవ్వాళ 17305 మెగావాట్లకు చేరుకుంది. దాదాపు తొమ్మిదిన్నర వేలకు పైగా విద్యుత్తు ఉత్పత్తిని మనం యాడ్ చేసుకోవడం జరిగింది.

సోలార్ విద్యుత్తు రంగంలో ఆ రోజు తెలంగాణలో 74 మెగావాట్లు విద్యుదుత్పత్తి చేసే స్థితి ఉంటే, 4430 మెగావాట్లకి పైగా విద్యుదుత్పత్తిని నేడు మనం చేసుకోగలిగాం. తెలంగాణ ఏర్పడే నాటికి 5661 మెగావాట్లు పీక్ డిమాండ్ ఉంటే 26.03.2021 నాడు 13688 మెగావాట్లకి పీక్ డిమాండును కూడా తట్టుకొని ఎక్కడా చిన్న ఆటంకం లేకుండా మనం విద్యుత్తు సరఫరా చేయగలిగాము. ఈ రకంగా మనం విజయాలు సాధించడం జరిగింది. ఈ 8 సంవత్సరాల కాలంలో దాదాపుగా విద్యుత్తు రంగానికి దాదాపు 35,000 కోట్ల వరకు ఖర్చుపెట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 400కెవి సబ్‌స్టేషన్లు ఆరు ఉండగా, నేడు కొత్తగా 17 సబ్‌స్టేషన్లు యాడ్ చేసుకొని, ఇవ్వాళ మొత్తం 23 400కెవి సబ్‌స్టేషన్లతో అద్భుతంగా మన ట్రాన్స్‌మిషన్లని పెంచుకున్నాం. అదేవిధంగా 220కెవి సబ్‌స్టేషన్లు 46 ఉండగా, ఇవ్వాళ వాటి సంఖ్యను 97కు పెంచుకున్నాం. కొత్తగా మరొక 132కెవి సబ్‌స్టేషన్లు 68 అదనంగా ఏర్పాటు చేసుకుని, తద్వారా వాటి సంఖ్యను ఈరోజుకి 244కి పెంచుకోగలిగాము. EHT సబ్‌స్టేషన్లలో అదనంగా 364 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకున్నాము. దాదాపుగా 10,798 సర్క్యూట్ కిలోమీటర్ల వరకు EHT లైన్లను ఏర్పాటు చేసుకున్నాం.

గతంలో 14973mva ట్రాన్స్‌ఫర్మేషన్ కెపాసిటి ఉంటే, ఇవ్వాళ దానికి 23092mvaను దానికి కలపడం వలన, మొత్తం 38065mva సామర్థ్యంతో బ్రహ్మాండమైన ట్రాన్స్‌మిషన్ల వ్యవస్థను ఈరోజు మనం ఏర్పాటు చేసుకున్నాం. డిస్కమ్స్‌లో కూడా కొత్తగా 33కెవి సబ్‌స్టేషన్లు 1021 ఏర్పాటు చేసుకున్నాం. దాదాపు లక్ష 41 వేల సర్క్యూట్ కిలోమీటర్ల వరకు 33కెవి, 11కెవి, ఎల్‌టి లైన్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కొత్తగా 2326 PTRలతోపాటు, 3,34,000

DTR లను కూడా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏర్పాటు చేసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటికి వ్యవసాయ వినియోగదారులకు 19 లక్షల విద్యుత్తు కనెక్షన్స్ ఉంటే, ఇవ్వాళ దాదాపు 7 లక్షల 33 వేల కొత్త విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేసి, అధికారికంగా మొత్తం 26 లక్షల 36 వేల విద్యుత్తు కనెక్షన్లతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం జరిగింది. మొత్తంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఒక కోటి 11 లక్షల మంది వినియోగదారులు ఉంటే, ఇవ్వాళ ఒక కోటి 70 లక్షల మంది వినియోగదారులకు అన్ని రకాల సేవలను తెలంగాణ విద్యుత్తు సంస్థలు విజయవంతంగా అందించడం జరుగుతున్నది. అంటే దాదాపుగా 53 శాతం అధికంగా ప్రజలకు సేవలను విస్తరించడం జరిగింది. ఈ రకంగా రూ.35,000 కోట్లు ఖర్చు పెట్టి, మొత్తం ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా, తొమ్మిదిన్నర మెగావాట్లు అదనంగా జత చేసుకున్నాం. దానిద్వారా మనం ఈ విజయాలన్నింటినీ సాధించడం జరిగింది.

ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ రంగాలలో నష్టాలకు సంబంధించి గౌరవ మిత్రులు కొన్ని ప్రశ్నలు అడిగారు. ట్రాన్స్‌మిషన్లకు సంబంధించి 2.46 శాతంతో ఉన్నాం. జాతీయ నష్టాలతో పోల్చుకున్నప్పుడు అక్కడ 2.08 శాతం నష్టాల్లో నడుస్తుంటే మనం 2.46 శాతంతో ఉన్నాం. T&D నష్టాలలో కూడా మనం చాలా తగ్గించుకోగలిగాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి T&D పదహారున్నర శాతం నష్టాల్లో ఉంటే, ఇవ్వాళ ఆ నష్టాన్ని 11 శాతానికి తగ్గించగలిగాము. దాని ద్వారా కూడా మనం విద్యుత్తుని దుబారా చేయకుండా ఆదా చేసుకుని, ఖర్చుని తగ్గించుకొని వినియోగదారులకు సేవలందించగలుగుతున్నాం. ప్రత్యేకించి జూరాల, పులిచింతల దగ్గర కొత్తగా Hydel Power Project ని ప్రారంభం చేసుకుని దాదాపుగా 300 పైచిలుకు మెగావాట్లను అక్కడి నుంచి తీసుకున్నాం. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో కూడా reversible pump turbines ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసుకుని, పీక్ అవర్‌లో అత్యంత ఎక్కువ ధర పెట్టి విద్యుత్తును కొనవలసి వస్తుందో, అటువంటి సందర్భంలో reversible pump turbines ద్వారా మనకు ఉన్న అవకాశాన్ని వినియోగించుకుని, వీలైనంత ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి చేయడం ద్వారా నష్టాలు తగ్గించుకొని, తక్కువ ధరలోనే వినియోగదారులందికీ విద్యుత్తును అందించే ప్రయత్నం చేస్తున్నాం.

గ్రామ పంచాయతీలకు సంబంధించి వారే సొంతంగా విద్యుత్తు సరఫరా కొరకు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశమిస్తారా అని మిత్రులు వెంకటవీరయ్య గారు అడిగారు. వారి ప్రాంతంలో NPDCL కావచ్చు, ఇక్కడ SPDCL కావచ్చు అది ప్రమాదంతో కూడుకున్న విషయం కాబట్టి మా సిబ్బంది లేకుండా మీకు మీరే ఏర్పాటు చేసుకోవడమనేది సాధ్యం కాదు. తప్పకుండా శాఖ అనుమతితో చేసుకోవాల్సి వస్తుంది. ఎట్లాగో అవసరమైన చోట కొత్త వినియోగదారులు వచ్చినప్పుడు ఇప్పుడు ఉన్న విద్యుత్తు సరఫరా వ్యవస్థ నుంచి దూరంగా ఉన్న ప్రాంతాల వారికి వాళ్లనే పోల్స్ మరియు ఇతర మెటీరియల్‌ను తెచ్చుకోమని చెబుతున్నాము. కాని మన సంస్థ అధికారుల అనుమతితో, సహకారంతో చేసుకోవచ్చు. దానికి అవకాశమిస్తున్నాం. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆదేశమిచ్చి ఉన్నారు. రాష్ట్రంలో ఇండ్ల పై నుంచి లైన్‌లు ఉన్నాయి. వాస్తవానికి ఇండ్లపై నుంచి లైన్‌లు వేయలేదు, ముందు లైన్‌లు వేసిన తరువాతనే వాటి క్రింద ఇండ్లు కట్టుకున్నారు. లైన్‌లు ఎప్పుడూ ఇండ్ల మీది నుంచి వేయరు. తెలిసో, తెలియకో, అక్కడి దాకా మనం వెళతామా అనే ఉద్దేశ్యంతో మొదలు చిన్న చిన్న ఇండ్లు కట్టుకోవడం, ఆ తర్వాత పెరిగిన ఆర్థిక పరిస్థితిని బట్టి పైన ఇంకో ఫ్లోర్ వేసుకోవడం వల్ల ఆటంకాలు వస్తున్నాయి. చాలా చోట్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. గౌరవ శాసన సభ్యులందరూ కూడా వారి ప్రాంతాల్లో ఎదురవుతున్న సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నింటినీ కూడా మారుద్దామని ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. దానికి కావలసిన ప్రణాళిక కూడా NPDCL, SPDCL, ట్రాన్స్‌మిషన్ల ద్వారా సిద్ధం చేస్తున్నాం.

11.10 ఉ. ఇప్పటికే చాలా చేశాము, ఇంకా చేయాల్సినవి ఉన్నాయి తప్పకుండా అన్ని కూడా చేస్తాము,

అందులో సందేహం లేదు. గౌరవ సభ్యులు చందర్‌గారు బిహెచ్‌ఇఎల్‌తో ఏర్పాటు చేయాలని అడుగుతున్నారు. దానికి సంబంధించి 300, 200 మెగావాట్ల యూనిట్లు పెట్టడానికి అవకాశం లేదు. అంతా కూడా 200 మెగావాట్ల యూనిట్లకు పైన మాత్రమే పెట్టాల్సి ఉంటుంది ఇప్పుడు వచ్చి న చట్టాల ప్రకారం. అక్కడ అంతా పెట్టడానికి అవకాశం ఉందా లేదా, ఆల్రెడీ ఎన్టీపీసీ ద్వారా దాదాపు 1600 మెగావాట్లు వారు ఏర్పాటు చేశారు, త్వరలోనే ప్రారంభమవబోతుంది. మిగతాది మరొక 2400, 2000 మెగావాట్ల యూనిట్లు పెట్టడానికి ఏర్పాటు చేస్తున్నారు. మనం సహకరిస్తున్నాం, మనకు రావాల్సిన దాని ప్రకారం. కాబట్టి అక్కడ ఏమి ఇబ్బంది కూడా ఉండదు. కాబట్టి అక్కడ ఉన్న అవకాశాలను బట్టి కొత్త యూనిట్లు తప్పకుండా వస్తాయి. కాబట్టి టెక్నికల్ విషయాలను కూడా తరువాత అధికారులతో చర్చ చేద్దామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటు

ప్రశ్న నెం.898(24) సర్వశ్రీ కోరుకంటి చందర్, మర్రి జనార్ధన్ రెడ్డి, ఎం. సంజయ్ డాక్టర్, బానోతు శంకర్ నాయక్, గాదరి కిషోర్ కుమార్, ఎం.ఎల్.ఏ.లు:- గౌరవనీయులైన ఆర్థిక, వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య ఎంత ;

ఆ) ఇప్పటి వరకు సదరు కళాశాలలలో ఏర్పాటు పూర్తయిన వైద్య కళాశాలల సంఖ్య ఎంత;

ఇ) మిగిలిన వైద్య కళాశాలల ఏర్పాటు ప్రక్రియ ప్రస్తుతం ఏ దశలో ఉంది;

ఈ) రాష్ట్రంలో ప్రస్తుతం లభ్యంగా ఉన్న యు.జి. వైద్య సీట్లు, పి.జి. వైద్య సీట్ల సంఖ్య ఎంత;

ఉ) రాష్ట్రంలో వైద్య విద్యను పటిష్టపరచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

(ఆర్థిక, వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ టి. హరీష్‌రావు) అ) రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ప్రభుత్వం 12 కొత్త వైద్య కళాశాలలను క్రింది ప్రదేశాల వద్ద మంజూరు చేసింది.

1. మహబూబ్‌నగర్ 2. సిద్ధిపేట 3. సూర్యాపేట 4. నల్గొండ 5. సంగారెడ్డి 6. మహబూబాబాద్ 7. మంచిర్యాల 8. వనపర్తి 9. భద్రాద్రి కొత్తగూడెం 10. జగిత్యాల 11. నాగర్ కర్నూల్ 12. రామగుండం

అంతేకాక, ప్రభుత్వం కొత్తగా వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని 2022 సంవత్సరంలో క్రింది 8 ప్రదేశాలలో అనుబంధంగా వున్న ఆసుపత్రులను ఉన్నతీకరించాలని నిర్ణయించింది.

1. ఆసిఫాబాద్ 2. భూపాలపల్లి 3. వికారాబాద్ 4. సిరిసిల్ల 5.జనగాం 6. కామారెడ్డి 7. కరీంనగర్ 8. ఖమ్మం

ఆ) మహబూబ్‌నగర్, సిద్ధిపేట, సూర్యాపేట, నల్గొండ వద్ద 4 వైద్య కళాశాలలు ఏర్పాటు చేసి నిర్వహణలోనికి తీసుకురావడమయింది.

ఇ) మిగిలిన 8 వైద్య కళాశాలలో, 2022–23 విద్యా సంవత్సరం నుండి ప్రవేశాలు ప్రారంభించాలని ప్రతిపాదించడమయింది. ఎన్ఎంసి దరఖాస్తు ప్రక్రియ పూర్తయింది. మౌలిక సదుపాయ పనులు పురోగతిలో ఉన్నాయి.

ఈ) యు.జి. వైద్య సీట్లు : 1640, పి.జి. వైద్య సీట్లు : 934 (నిమ్స్‌తో కలిపి)

ఉ) వివరాలను అనుబంధం రూపంలో సభా సమక్షంలో వుంచడమయింది.

అనుబంధం

ప్రశ్న నెం.898లోని (ఉ) ఖండానికి సమాధానం

రాష్ట్రంలో వైద్య విద్యను పటిష్టపరచడానికి క్రింది చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

1. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ముందు మొత్తం 700 ఎంబిబిఎస్ సీట్లతో రాష్ట్రంలో 5 వైద్య కళాశాలలు వున్నాయి.

2. ప్రస్తుతం 9 వైద్య కళాశాలలు, 1640 ఎంబిబిఎస్ సీట్లు లభ్యంగా వున్నాయి.

3. ప్రస్తుతం నిమ్స్‌తోపాటు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 934 పి.జి. సీట్లు లభ్యంగా వున్నాయి.

4. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాథమికంగా కొత్తగా 4 వైద్య కళాశాలలను మహబూబ్‌నగర్, సిద్ధిపేట, సూర్యాపేట, నల్గొండ వద్ద, ప్రతి వైద్య కళాశాలలో 150 వైద్య సీట్ల సామర్థ్యంతో ప్రారంభించడం జరిగింది.

5. ఇఎస్ఐసి క్రింద రాష్ట్రంలో 100 ఎంబిబిఎస్ సీట్ల వార్షిక ఇన్‌టేక్‌తో ఒక వైద్య కళాశాల కొనసాగుతున్నది.

6. బిబి నగర్ వద్ద ఎయిమ్స్ ప్రారంభమయింది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం 200 ఎకరాల భూమిని కేటాయించింది. 6 నెలల కాలంలో ఎంబిబిఎస్ విద్యార్థుల మొదటి బ్యాచ్ ప్రస్తుత భవనంలో ప్రవేశాలు పొందుతున్నందున, ఈ స్థలంలో నిమ్స్ భవనాన్ని కూడా మంజూరు చేయడం జరిగింది.

7. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను పటిష్టపరచడానికి, మారుమూల జిల్లాల్లో తృతీయ సంరక్షణ వైద్య సౌకర్యాలు కల్పించడానికి కొత్త వైద్య కళాశాలలను ప్రారంభించడం జరిగింది. కొత్తగా వైద్య కళాశాల ప్రారంభించినప్పుడు, 650 పడకల స్పెషాలిటీ ఆసుపత్రిని అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఈ ఆసుపత్రులలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఓబిజి, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిస్, ఇఎన్‌టి, ఆప్తమాలజీ, అనస్థీషియా వంటి ప్రాథమిక స్పెషాలిటీలు వుంటాయి. కొత్త వైద్య కళాశాలలో సూపర్ స్పెషాలిటీ డిపార్ట్‌మెంట్లను కూడా ప్రతిపాదించడమైనది.

8. మహబూబ్‌నగర్‌లో బోధన ఆసుపత్రి పనిచేస్తున్నది. కొత్త ఆసుపత్రిని కూడా యోచించడమయింది. ఇది త్వరలోనే ప్రారంభమౌతుంది.

9. మహబూబ్‌నగర్, సిద్ధిపేట, సూర్యాపేటల వద్ద కళాశాలల భవనాలు సిద్ధంగా వున్నాయి, నల్గొండలో నిర్మాణంలో వుంది.

10. వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబాబాద్, రామగుండం, జగిత్యాల, మంచిర్యాల, కొత్తగూడెం, ఆసుపత్రుల పునర్ వ్యవస్థీకరణను చేపట్టడం జరిగింది. కళాశాల భవనాల నిర్మాణం పురోగతిలో వున్నాయి.

11. 2022-23 విద్యా సంవత్సరం నుంచి ఎంబిబిఎస్ ప్రవేశాలు ప్రారంభించడానికి అన్ని అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

12. అంతేకాక, ప్రభుత్వం కొత్తగా వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని 2022 సంవత్సరంలో క్రింది 8 ప్రదేశాలలో అనుబంధంగా వున్న ఆసుపత్రులను ఉన్నతీకరించాలని నిర్ణయించింది.

(1) ఆసిఫాబాద్ (2) భూపాలపల్లి (3) వికారాబాద్

(4) సిరిసిల్ల (5) జనగాం (6) కామారెడ్డి

(7) కరీంనగర్ (8) ఖమ్మం

13. అంతేకాక, 2023వ సంవత్సరంలో మిగిలిన 8 జిల్లాల్లో క్రింది ప్రదేశాల వద్ద వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని, ఆసుపత్రులను ఉన్నతీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

(1) మెదక్, (2) మేడ్చల్ (3) రంగారెడ్డి

(4) ములుగు (5) వరంగల్ (6) నారాయణ్‌పేట

(7) గద్వాల (8) యాదాద్రి భువనగిరి

శ్రీ కోరుకంటి చందర్ :- అధ్యక్షా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కోసమే జన్మించిన కారణజన్ముడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దడం కోసం భారతదేశంలో దిక్సూచిగా ఉండే విధంగా తెలంగాణ ప్రాంతంలో మెడికల్ కాలేజీలను ప్రారంభిస్తున్న శుభసందర్భంగా మా రామగుండంలో మెడికల్ కాలేజీ సింగరేణి ద్వారా ఏర్పాటు చేయడం, రామగుండంలో ఉన్న ఎన్టీపీసీ, సింగరేణి వివిధ రకాలుగా కాలుష్యంతో అనేక రోగాలతో ఇబ్బంది పడే ప్రజలకు అక్కడి నుంచి హాస్పిటల్‌కు వెళ్లాలంటే హైదరాబాదు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. రామగుండంలో సింగరేణి కార్మికులు రిఫరల్ చేసి హైదరాబాదుకు వెళుతుంటే మార్గం మధ్యలోనే చనిపోయిన కార్మికులను చూశాము. ఇదంతా చూసిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అక్కడి ప్రజల దశాబ్దాల కల అయినటువంటి మెడికల్ కాలేజీను మంజూరు చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి రామగుండం నియోజకవర్గ ప్రజల పక్షాన, పెద్దపల్లి ప్రజల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రామగుండం నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ మరియు పన్నెండు మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే కేంద్ర ప్రభుత్వం మాత్రం 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి ఒక్క కాలేజీ కూడా తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వకపోవడమంటే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న వివక్ష అర్థమవుతోంది. మెడికల్ కాలేజీలు ఆగస్టు మాసంలో ప్రారంభవుతున్న సందర్భంగా మనకు రాబోయే కాంట్రాక్టర్లను, అక్కడి ఏర్పాట్లను తొందరగా చేయించాలని ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మర్రి జనార్థన్ రెడ్డి :- అధ్యక్షా, సమైక్యాంధ్ర రాష్ట్రంలో అన్యాయం అన్ని రంగాలకు జరిగిన విధంగానే వైద్య రంగానికి కూడా జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వైద్య

రంగాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. కొత్తగా మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వచ్చింది. ఈ మధ్యనే 20 మెడికల్ కాలేజీలు మంజూరు చేసినట్లుగా సమాచారం ఉంది కాబట్టి, వాటి నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని తమరి ద్వారా కోరుతున్నాను. అనుకోకుండా మొన్న కరోన కావచ్చు, ఉక్రెయిన్‌లో జరిగిన సంఘటనలు కావచ్చు వీటన్నింటి బారినుంచి తప్పించుకోవడానికి ఆ విపత్తులను ఎదుర్కోవడానికి ఏ విధంగా ఆలోచన చేస్తుందో తెలపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఏమైనా బడ్జెట్‌లో తెలంగాణకు ఆర్థికంగా సహాయం చేసిందా, కేంద్ర ప్రభుత్వ సహకారం ఉందా ప్రజలకు తెలియజేయాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు మంజూరు చేసిన మెడికల్ కాలేజీలలో ఆ రాష్ట్రాలకు బడ్జెట్‌లో సహకారం చేసిందా, తెలంగాణ రాష్ట్రానికి ఎంత సహకారం చేసిందో తెలియజేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతూ, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదవాలంటే చాలా ఖరీదైన విద్యగా ప్రజలు భావిస్తున్నారు. డాక్టరు విద్య చదవాలని కోరిక ఉంటుంది కానీ ఫీజులను చూసి భయపడుతారు. అందుకే ఈరోజు 20 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం వల్ల గవర్నమెంటు ఫీజు సంవత్సరానికి ఎంత చెల్లించాలో తెలియజేయాలని కోరుతూ, మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం వల్ల ప్రైవేటు కాలేజీలో ఫీజు ఎంత ఉంటుంది, ప్రభుత్వ కాలేజీలో ఫీజు ఎంత ఉంటుంది, ప్రభుత్వ కాలేజీలో వైద్య విద్య చదివే పేద విద్యార్థులకి ఎంత వరకు లబ్ధి జరుగుతుందో తెలపాలని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం రాకముందు సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఎన్ని మెడికల్ కాలేజీలు ఉండేవి, ఇప్పుడు ఎన్ని మెడికల్ కాలేజీలైనాయో తెలపాలని కోరుతూ, సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఎన్ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వచ్చాయి, ప్రస్తుతం మన రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వానికి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించే ఆలోచన ఏమైనా ఉందా, ఉంటే ఎక్కడెక్కడ చేస్తారు, ఎప్పటిలోగా చేస్తారు, తెలపాలని కోరుతూ, కొత్తగా ఏర్పడిన మెడికల్ కాలేజీలో ఏ విధమైన సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయో తెలపాలని కోరుతూ, ప్రధానంగా కొత్తగా ఏర్పాటు చేయబోతున్న మెడికల్ కాలేజీలలో టీచింగ్ ఫ్యాకల్టీ అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్స్ మరియు సీనియర్ రెసిడెంట్స్ భర్తీ చేస్తారా, భర్తీ చేస్తే ఎన్ని ఖాళీలున్నాయి, ఈ సంవత్సరం ప్రారంభమయ్యే మెడికల్ కాలేజీలకు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

ప్రధానంగా మెడికల్ కాలేజీలో ప్రాక్టికల్ చేయడానికి డెడ్‌బాడీలు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో అందుబాటులో ఉంటున్నాయి, జిల్లా కేంద్రాల్లోని మెడికల్ కాలేజీల్లో డెడ్‌బాడీలను ఏ విధంగా సమకూరుస్తారో తెలపాలని మంత్రిగారిని కోరుతున్నాను. మా నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రస్తుతం మా నియోజకవర్గంలో ఉన్న ఆసుపత్రిని 330 పడకల ఆసుపత్రిగా అప్‌డేట్ చేస్తున్నారు. దానిలో ఉన్న మొదటి మరియు రెండవ అంతస్థులు శిధిలావస్థ స్థితిలో ఉన్నాయి కావునా, రెండు మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసి పునర్నిర్మాణం చేయాలని కోరుతున్నాను. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ మంజూరు చేశారు, కాలేజీ ప్రారంభమైంది కానీ ఆసుపత్రిని ఎప్పటిలోగా శంకుస్థాపన చేస్తారనే అంశాలను తెలపాలని తమరి ద్వారా కోరుతున్నాను.

డా. ఎం. సంజయ్ కుమార్ :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమ కాలం నుంచి ఏ ఏ వాగ్దానాలు ఇచ్చారో అవన్నీ కూడా తీర్చుకుంటూ వస్తున్నారు. 2018వ సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ మంజూరు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం జగిత్యాలకు మెడికల్ కాలేజీ ఇచ్చినందుకు ఈ సభ ద్వారా జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన గౌరవ ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిరంతరం శ్రమించే వైద్యశాఖామంత్రిగారి నేతృత్వంలో హాస్పిటల్ బిల్డింగ్ 320 బెడ్స్ పూర్తయింది. దీనిలో కొన్ని విషయాలు తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి

తీసుకువస్తున్నాను. దాదాపు 650 బెడ్స్ పూర్తి కావాల్సి ఉంటుంది, మిగతా హాస్పిటల్ బిల్డింగ్ ఎప్పటిలోగా పూర్తి చేస్తారు, ఏ విధంగా పూర్తి చేసారనేది ఒక ప్రశ్న, ఎందుకంటే జగిత్యాల హాస్పిటల్ స్థలం చాలా సెంటర్‌లో ఉన్నది. కాబట్టి అది అత్యంత ప్రాధాన్యత. రెండవది కాలేజీ బిల్డింగ్ ఇప్పటికే ఎన్‌యమ్‌సి తనిఖీ అయింది. నేను డాక్టరునే కాబట్టి అక్కడ రెగ్యూలర్‌గా టచ్‌లో ఉంటున్నాను. స్టాఫ్ విషయంలో సంతృప్తికరంగా ఉన్నదని వారు కూడా చెప్పడం జరిగింది.

11.20 ఉ. మెడికల్ కళాశాల మరియు ఆసుపత్రి రావడంతో బీద బడుగు, బలహీన వర్గాలకు చాలా లాభం అవుతున్నందున దయచేసి ఈ సభ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరేది ఏమిటంటే జగిత్యాల నియోజకవర్గం పూర్తిగా అన్ని జాతీయ రహదారులకు సెంటర్‌లో ఉన్నది. కళాశాల ఆసుపత్రిని కూడా అక్కడే ఏర్పాటు చేస్తున్నందున దాంట్లోనే ట్రామా సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

నేనొక ఆప్తమాలజిస్టును కాబట్టి నాకున్న అభిప్రాయం ప్రకారం ఎక్కువ మంది ఆప్తమాలజిస్టులను నియమించాలి. ఎందుకంటే "కంటి వెలుగు" కార్యక్రమం అనేది మన ముఖ్యమంత్రి గారికి చాలా ఇష్టమైన కార్యక్రమం. ప్రపంచంలో ఉన్న అంధులలో సగం మంది భారతదేశంలోనే ఉన్నారు. కాబట్టి ఎక్కువ మంది ఆప్తమాలజిస్టులను నియమించాలని కోరుతున్నాను. అదే విధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఇచ్చారు దాంట్లో పీడియాట్రిక్ సర్జరీని కూడా ఇంక్లూడ్ చేయాలని ఈ సందర్భంగా కోరుతూ మన ఆసుపత్రులన్నీ చాలా బ్రహ్మాండంగా పని చేస్తుండటంతో అన్ని ఆసుపత్రులు ఎప్పుడూ ఫుల్‌గా ఉంటున్నాయి. కానీ ఓ.పి విషయంలో ఇప్పటికి కూడా పేషెంట్లకు నమ్మకం కుదరడం లేదు. ఉదాహరణకు మా జగిత్యాలలోని ఒక ఆసుపత్రిలో అరవై, డెబ్బై మంది డాక్టర్లు ఉన్నారు. కానీ ఓ.పి చూస్తే మాత్రం ఆరు వందలు దాటడం లేదు. చాలా ఆసుపత్రులలో ఇదే విధంగా ఉంటున్నది. ఓ.పి అనేది కొంత ఖర్చుతో కూడుకున్నదే కావచ్చు గాని బీదవాడు ఒక ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ఏ పరీక్ష చేయించుకున్నా ఫీజు, మందులు అన్నీ కలిపి వెయ్యి, పదిహేను వందల రూపాయలు అవుతున్నాయి. కాబట్టి అవుట్ పేషెంట్లను పెంచే విధంగా చూడాలి.

అదే విధంగా మెడికల్ కళాశాల ఆసుపత్రులలో పిఆర్‌ఓ పోస్టులను తప్పకుండా పెట్టాలి. ఎందుకంటే చాలా మందికి అక్కడికి వెళ్లిన తరువాత ఎవరిని కలవాలి, ఏం చేయాలనే దాని గురించి తెలుసుకునేందుకు తప్పనిసరిగా హెల్ప్‌డెస్కును ఏర్పాటు చేయాలి. వాస్తవానికి గ్రామీణ స్థాయిలో MBBS డాక్టర్ల సేవలు సరిపోతాయి. ఎందుకంటే ప్రజలకు స్పెషాలిటీ డాక్టర్ల దగ్గరికి వెళ్లాలనే ఆకాంక్ష ఎక్కువైనందున ఎక్కువ పి.జి సీట్లు వచ్చే విధంగా మన కళాశాలల నిర్మాణాలు పూర్తయితే వస్తాయి కాబట్టి ఎంత త్వరగా పూర్తి చేస్తారనేది తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ గాదరి కిషోర్ కుమార్ :- అధ్యక్షా, అద్భుతమైన ప్రగతిలో భాగంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకొని తెలంగాణ పురోగమిస్తున్న సందర్భంలో భాగంగానే ఒకటి, రెండు ప్రశ్నలను గౌరవ మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఈ మెడికల్ కళాశాలల సీట్లలో స్పోర్ట్స్ కోటాకు సంబంధించిన అవకాశం ఉన్నదా, ఉంటే ఇప్పటివరకు దాంట్లో భాగంగా ఎంతమందికి అవకాశం కల్పించారు? ఎంత పర్సెంటేజి ఇస్తున్నారనేది తెలియజేయాలని కోరుతున్నాను. ప్రధానంగా మా నల్గొండకు సంబంధించి నల్గొండ, సూర్యాపేటలలో నూతనంగా మెడికల్ కళాశాలలు ప్రారంభించబడ్డాయి. నల్గొండ, సూర్యాపేటలలో ఉన్నటువంటి SRT, GRT జూనియర్ డాక్టర్లు, సీనియర్ రెసిడెంట్లకు సంబంధించిన రిక్రూట్‌మెంటును కాంట్రాక్టు బేసిస్‌లో తీసుకోవడానికి అవకాశమిచ్చారు కానీ జి.ఓ.నెం.77, 78 ప్రకారంగా దాని ర్యాటిఫికేషన్ పూర్తయి ఫైనాన్స్ డిపార్ట్‌మెంటులో పెండింగు ఉన్నది. ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు దానిని క్లియర్ చేయనందున మిగతా అన్ని మెడికల్ కళాశాలల్లో దాదాపు ఎనభై ఆరు వేల నుంచి తొంభై వేల రూపాయల జీతం వస్తుంటే ఈ రెండు మెడికల్ కళాశాలల్లో

మాత్రం కేవలం నలభై ఆరు వేల రూపాయల జీతం వస్తున్నది. రిక్రూట్‌మెంటు నోటిఫికేషన్ ఒకవేళ వేసినా ఎవరూ ఈ రెండు మెడికల్ కళాశాలలో అప్లై చేసుకోవడానికి రావడం లేదు. కాబట్టి వెంటనే జి.ఓ.నెం.77, 78లకు సంబంధించి పరిశీలించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రధానంగా హైదరాబాదులో పనిచేస్తున్న డాక్టర్లందరికీ HRA 30శాతం ఇస్తున్నారు. ఇతర ప్రాంతాలలో పనిచేస్తున్న వారికి మాత్రం కేవలం 8శాతమే ఇస్తున్నారు. ప్రతి ఒక్క డాక్టరు హైదరాబాదులోనే పనిచేయాలనే ఉద్దేశంతో ఇక్కడే ఆగిపోయే పరిస్థితి కనబడుతున్నది. హైదరాబాదులో పనిచేస్తున్న వారికి ఇక్కడ ఉండే వెసులుబాటు దొరుకుతున్నందున నిజానికి ఇతర ప్రాంతాలలో పనిచేస్తున్న డాక్టర్లకు ఎక్కువ HRA చెల్లిస్తే బాగుంటుంది. కాబట్టి 30శాతం, 8శాతంగా ఉన్న HRA వేరియేషన్‌ను పరిశీలించే అవకాశమున్నదా అని అడుగుతున్నాను.

మెడికల్ కళాశాలల్లో అన్ని రకాల పరికరాలు లేకపోవడంచేత డాక్టరు టెస్టులు రాస్తే ఆ టెస్టుల గురించి ప్రైవేటు ఆసుపత్రులకు పంపించే సంఘటనలు చాలా సందర్భాలలో కనిపిస్తున్నాయి. అలా కాకుండా తప్పనిసరిగా పూర్తి స్థాయిలో మన మెడికల్ కళాశాల పరిధిలోనే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేటట్లుగా ఎక్విప్‌మెంటును అభివృద్ధి చేసుకుంటే బాగుంటుంది. ఇప్పటికే చాలా రకాలుగా అబివృద్ధి చేస్తున్నారు కాబట్టి మిగిలిన వాటిని కూడా పరిశీలించి పూర్తి చేస్తే బాగుంటుదని విజ్ఞప్తి చేస్తున్నాను.

మెడికల్ కళాశాలలకు రెగ్యులర్‌గా రావలసిన జర్నల్స్ గాని లైబ్రరీలు గాని ఏవైతే ఉంటాయో వాటికి సంబంధించిన బడ్జెట్ విషయంలో కొద్దిగా అవాంతరాలు ఏర్పడుతున్నాయి. ఆర్థిక శాఖ మంత్రిగా పెద్దలు హరీష్‌రావు గారు ఉన్నారు కాబట్టి మెడికల్‌పైన ప్రత్యేకమైన దృష్టిపెట్టి బడ్జెట్ ఫ్లో ఎక్కడా ఆగకుండా రెగ్యులర్‌గా వాళ్లకు చెల్లింపులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఇప్పుడున్న మెడికల్ కళాశాలలు చాలావరకు రెంటెడ్ బిల్డింగులలోనే ఉన్నాయి. వాటికి రెగ్యులర్‌గా రెంటు చెల్లించకపోవడంచేత సదరు ఓనర్లు కొద్దిగా ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి ఎప్పటికప్పుడు రెగ్యులర్‌గా చెల్లింపులు చేస్తే బాగుంటుంది. ఈ మధ్యనే నల్గొండలో కూడా కొన్ని రకాల ఇబ్బందులు తలెత్తి ధర్నాలు చేయడం వంటివి చేస్తున్నారు. నల్గొండ మెడికల్ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ గారు కొంచెం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే కంప్లైంట్లు వస్తున్నాయి. ప్రత్యేకమైన దృష్టిపెట్టి ఎంక్వైరీ చేసైనా సరే అలాంటి పొరపాట్లు ఏవైనా జరిగితే చర్యలు తీసుకోవాల్సిందిగా మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అవుట్ సోర్సింగు రిక్రూట్‌మెంటు విషయంలో చాలా అవకతవకలు జరిగాయనే కంప్లైంట్లు వస్తున్నాయి, దానిని ప్రత్యేకంగా గమనించాలి.

మెడికల్ ఆసుపత్రికి సంబంధించేమో ఆల్‌రెడీ సెక్యూరిటీ, శానిటైజేషన్ వాళ్లు ఉంటున్నారు. కానీ మెడికల్ కళాశాలలకు సంబంధించి సెక్యూరిటీ, శానిటైజేషన్ విషయంలో మంజూరు లేనందున కొంచెం ఇబ్బంది పడుతున్నందున వాళ్లకు ప్రత్యేకమైన సెక్యూరిటీ, శానిటేషన్‌కు సంబంధించి ప్రత్యేకంగా మంజూరు ఇవ్వడంతోబాటు ఫైనాన్స్ కంకరెన్స్ ఇచ్చినట్లైతే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలియజేస్తున్నాను.

అసిస్టెంటు ప్రొఫెసర్లు దాదాపుగా 1300 మంది ఉండగా మిగతా ప్రొఫెసర్ పోస్టులు దాదాపుగా 1600 ఖాళీలు ఉన్నట్లుగా వార్తా పత్రికలలో చూశాము. కాబట్టి ఈ రిక్రూట్‌మెంటును కూడా త్వరగా పూర్తిచేస్తే బాగుంటుందని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీమతి బానోతు హరిప్రియ :- అధ్యక్షా, ఇల్లెందు నియోజకవర్గం మూడు జిల్లాలలో అంటే కొత్తగూడెం, ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లాలలో ఉన్నది. ఈ మూడు జిల్లాల్లోనూ మెడికల్ కళాశాలలను మంజూరు చేయడం జరిగింది. ఈ మూడు జిల్లాలలో ఏజెన్సీ ప్రాంత వాసులు ఎక్కువగా ఉంటారు. మరి మెడికల్ కళాశాలను మంజూరు చేసినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మహబూబాబాద్ అలాగే కొత్తగూడెం జిల్లాలలో మెడికల్ కళాశాలలను మంజూరు చేశారు. కాబట్టి అక్కడ రాబోయే సంవత్సర కాలంలో క్లాసులేమైనా ప్రారంభించే అవకాశం ఉన్నదా ఒకవేళ గనుక ఉంటే ఎన్ని మంజూరైన మెడికల్ కళాశాలల్లో రానున్న అకాడమిక్ ఇయర్‌లో క్లాసులు

ప్రారంభిస్తారనేది తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరుకంటి చందర్ గారు, మర్రి జనార్ధన్‌రెడ్డి గారు, డా.సంజయ్ గారు, గాదరి కిషోర్ గారు, హరిప్రియ గార్లు చాలా ప్రశ్నలు వేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం సభ్యులందరికీ తెలుసు. సమైక్య రాష్ట్రంలో గత పాలకుల హయాంలో తెలంగాణకు అనేక రంగాలలో తీవ్రమైన అన్యాయం జరుగగా అందులో ఒకటి వైద్య, ఆరోగ్య రంగం. ఇదే శాసనసభలో మేము అప్పటి ప్రభుత్వాన్ని అనేకసార్లు మెడికల్ కళాశాలల ఏర్పాటు గురించి ప్రశ్నలు వేశాము, బయట కూడా మేం పోరాటం చేశాము. అరవై సంవత్సరాల ఉమ్మడి రాష్ట్రంలో కేవలం తెలంగాణ ప్రాంతంలో వచ్చిన మెడికల్ కళాశాలలు మూడంటే మూడు మాత్రమే. ఆ మూడులో కూడా ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన మెడికల్ కళాశాలను తెలంగాణ ఉద్యమం ప్రశ్నిస్తే ఆ ఉద్యమంలో నుంచి వచ్చిన కళాశాల ఆదిలాబాద్ మెడికల్ కళాశాల. అంటే ఎంత తీవ్రమైన నిర్లక్ష్యాన్ని తెలంగాణ మీద అప్పటి సమైక్యాంధ్ర పాలకులు చూపించారనేది మనకు అర్థమవుతున్నది. అందువల్ల గత పాలకులు అరవై సంవత్సరాలలో మూడు మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తే మన గౌరవ ముఖ్యమంత్రి గారు గడచిన ఆరు సంవత్సరాలలోనే 33 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. అరవై ఏళ్లలో మూడు కళాశాలలు ఎక్కడ కేవలం ఆరు సంవత్సరాలలోనే 33కు ఆ సంఖ్యను పెంచడం ఎలా అనేది ఒకసారి ఆలోచించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. దేశంలో ఇంత గొప్పగా, ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసిన ఒకే ఒక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం.

11.30 ఉ. అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మర్రి జనార్థన్ రెడ్డి గారు అడిగినట్లు, కేంద్ర ప్రభుత్వం కూడా మన తెలంగాణ మీద తీవ్ర నిర్లక్ష్యం చూపింది. వాస్తవానికి భారతదేశంలో 171 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు మంజూరు ఇస్తే, తెలంగాణకు ఒక్క కళాశాల కూడా ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం చేసింది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. కేంద్రం ఇతర రాష్ట్రాల్లో మంజూరు చేస్తే ఒక్కొక్క కళాశాలకు ఎన్ని నిధులు కేటాయించారని గౌరవ సభ్యులు జనార్థన్ రెడ్డి గారు అడిగారు. ఒక్కొక్క కళాశాలకు కేంద్ర ప్రభుత్వం రూ.200కోట్లు సహాయం చేస్తుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లో గానీ, ఇతర రాష్ట్రాల్లో ఎక్కడైతే మెడికల్ కళాశాలలు కేంద్రం మంజూరు చేసిందో అందులో ఒక్కొక్క కళాశాలకు రూ.200కోట్లు గ్రాంట్‌గా ఇవ్వడం జరుగుతోంది. మనం 33 కళాశాలలకు పెంచుకున్నాం. నిజంగా మనకు కూడా మంజూరు చేసి ఉంటే, కొంత వెసులుబాటుతో కళాశాలకు రూ.200కోట్లు వచ్చేది. రాష్ట్రం నుండి ప్రతిపాదనలు పంపినా కూడా కేంద్రం మన రాష్ట్రం మీద చిన్న చూపు చూపుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీవ్ర మైనటువంటి అన్యాయం చేయడం జరిగింది.

అదేవిధంగా కళాశాలల సీట్ల సంఖ్య కూడా ఒకసారి మనం గమనిస్తే, కళాశాలలు పెరగడంతోపాటు రాష్ట్రం ఏర్పడిన నాడు మన తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ కళాశాలల్లో కేవలం 700 సీట్లు మాత్రమే ఉండేవి. కానీ, ఈరోజు ఆ 700 సంఖ్యను వచ్చే విద్యా సంవత్సరానికి గాను 2750 సీట్లకు పెంచుకోవడం జరుగుతోంది. అంటే, నాలుగురెట్లు ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య పెంచిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. 700లను 2750కి తీసుకుపోయాం. మిగతా కళాశాలలు వస్తే ఇంకా బాగా పెరిగిపోతాయి సీట్లు. ప్రతి సంవత్సరం ఇంకా ఎనిమిది కళాశాలల చొప్పున రాబోయే రెండు విద్యా సంవత్సరాల్లో తేవాలని చెప్పి ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే గౌరవ సభ్యులు శ్రీ మర్రి జనార్థన్ రెడ్డి గారు కొవిడ్‌ను ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఎలా పనిచేసిందని అడిగారు. రాష్ట్రంలో మొత్తం 27,000 పడకలను ఆక్సిజన్ పడకలుగా మార్చుకోవడం జరిగింది. అదేవిధంగా Liquid Oxygen Tanks (LOT) ను 26 ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 133 మెట్రిక్ టన్నుల నుండి 500 మెట్రిక్ టన్నులకు

పెంచుకోవడం జరిగింది. అంతేగాక, ఫీవర్ సర్వే ద్వారా బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు, పిహెచ్‌సిలు, ఏఎన్ఎం సబ్ సెంటర్ల ద్వారా ఇంటింటికి జ్వరం సర్వే చేసి పరీక్షకు అవసరమైనటువంటి ఒక కోటి మెడికల్ కిట్స్‌ను, రెండు కోట్ల టెస్టింగ్ కిట్స్‌ను అందుబాటులో పెట్టుకొని పరీక్షలు కూడా చేయడం జరిగింది. భవిష్యత్తులో ఈ కరోనా లాంటి ప్రత్యేకమైన పరిస్థితులు ఏవి వచ్చినా ఎదుర్కొనే విధంగా ఐదంచెల వ్యవస్థను మనం తయారు చేసుకున్నాం. ఇంతకుముందు రాష్ట్రంలో మూడంచెల వ్యవస్థనే ఉండేది. పిహెచ్‌సి, ఏరియా ఆసుపత్రి, టీచింగ్ ఆసుపత్రి మాత్రమే ఉండేవి. ఇప్పుడు ఆ మూడును ఐదంచెలుగా చేశాం. కింద అంటే – పిహెచ్‌సి కింద పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు అని తీసుకురావడం జరిగింది. పైన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు తీసుకురావడం జరిగింది. ఇందాక గౌరవ సభ్యులు జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఏమైనా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయా అని అడిగారు. నిజాం కాలంలో ఏర్పాటు చేసిన ఒకే ఒక్కటి నిమ్స్ ఉన్నది. ఉమ్మడి రాష్ట్రంలో కొత్తగా ఒక్కటి కూడా చేయలేదు. ఆనాటి నిజాం గారు ఆలోచించి నిమ్స్‌ను ప్రారంభిస్తే, గా నిమ్స్ మాత్రమే ఉంది తప్ప, కొత్తగా సూపర్ స్పెషాలిటీ రాలేదు.

ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు నిమ్స్‌తోపాటు మరో ఐదు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను కొత్తగా తీసుకురాబోతున్నారు. వరంగల్‌లో హెల్త్ సిటీ రూపంలో 2,000 పడకలు. హైదరాబాద్ నలుమూలల నాలుగు ఒక్కొక్కటి 1,000 పడకలతో తెస్తున్నాం. నిమ్స్‌లోకి వెళ్లినప్పుడు అక్కడ బెడ్స్ దొరకడం లేదని గౌరవ సభ్యులు ఎప్పుడూ అడుగుతుంటారు. అందుకే నిమ్స్‌లో ఇప్పుడు ఉన్నవాటికి అదనంగా ఐసియు బెడ్స్‌ను విత్ వెంటిలేటర్స్‌తో ఈమధ్యనే 200 పడకలని మంజూరు చేసుకోవడం జరిగింది. అందులో 100 పడకలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి, ఇంకో 100 పడకలను మరో నెల రోజుల్లో అందుబాటులోకి తీసుకువస్తాం. కానీ, నిమ్స్‌లో ఇప్పుడున్న పడకలు మొత్తం 1450. గౌరవ ముఖ్యమంత్రి గారు నిమ్స్‌లో ప్రస్తుతమున్నటువంటి 1450 పడకలకు అదనంగా మరో 2000 పడకలకు పెంచుకొని మొత్తం 3,450 పడకలకు పెంచుకోవాలని మమ్మల్ని ఆదేశించడం జరిగింది.

అలాగే ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతోంది. సాధారణంగా ముందు ఈ పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేస్తాం. ప్రమోషన్స్ ఇచ్చి వారందరికీ ప్లేస్‌మెంట్స్ ఇచ్చాం. మిగతా ఖాళీల భర్తీ కోసం మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో ప్రకటన చేయడం జరిగింది. దానికి అనుగుణంగా వైద్య, ఆరోగ్య శాఖలో దాదాపు 20,000 ఖాళీలను గుర్తించడం జరిగింది. వీటన్నింటికి త్వరితగతిన నియామక ప్రక్రియ చేసి ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి గారు డాక్టర్ కాకపోయినా, డాక్టర్ లాంటి ప్రశ్నలైతే వేశారు. చాలా కీలకమైన ప్రశ్న. ప్రభుత్వ మెడికల్ కళాశాలల విద్యార్థుల ప్రాక్టికల్స్ కొరకు dead bodies ని ఎలా ఏర్పాటు చేస్తున్నారని అడిగారు. Infact, department review లో నేను కూడా ఈ విషయంలో చాలా లోతుగా చర్చించడం జరిగింది. Dead bodies లేవు. టీచింగ్ ఆసుపత్రుల సంఖ్య పెరిగింది. పిల్లలు శరీర అవయవాల గురించి నేర్చుకోవాలంటే డెడ్ బాడీస్ కావాలి. ఈమధ్యనే మా డిపార్ట్‌మెంట్‌లో శ్రీ రమేష్ రెడ్డి, డిఎంఈ గారు ఈ అంశాన్ని నా దృష్టికి తీసుకురావడం జరిగింది. సార్, దీనికి హోం డిపార్ట్‌మెంట్‌లో చిన్న చట్ట సవరణ చేయాల్సి ఉంది, లేదంటే డెడ్ బాడీస్ లేక పిల్లలకు శిక్షణను ఇవ్వడంలో కొంత ఇబ్బంది అవుతుందని చెప్పడం జరిగింది. హోం డిపార్ట్‌మెంట్‌తో ఒక జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి చిన్న చట్ట సవరణ చేసినట్లయితే జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసుకునే ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో డెడ్ బాడీస్‌ని సమకూర్చేటువంటి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. ఎందుకంటే, చాలా un-known dead bodies దొరుకుతున్నాయి. కానీ, వాటిని ప్రభుత్వం preserve చేసి మెడికల్ కళాశాలలకు ఇచ్చే వెసులుబాటు లేదు. కాబట్టి, ఆ చిన్నపాటి చట్టసవరణ చేయాల్సి ఉంది. త్వరలోనే ఆ చట్ట సవరణ తీసుకువస్తాం. కొత్తగా ఏర్పడే ఈ

కళాశాలలకు, భవిష్యత్తులో ఏర్పడబోయే కళాశాలలకు కూడా ఈ డెడ్ బాడీస్‌ని అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా నాగర్ కర్నూల్‌లో 330 పడకల ఆసుపత్రి ఉంది. దాని మరమ్మత్తులకు కొన్ని నిధులు కావాలని జనార్ధన్ రెడ్డి గారు అడిగారు. తప్పకుండా, దానికి రెండు కోట్లు అవసరమైతాయా, మూడు కోట్లు అవసరమైతాయా మా టిఎస్ఎంఐడిసి ఇంజనీర్లను పంపించి ఇంకేదైనా బ్యాలన్స్ పనులకు renovation, restoration గానీ పెండింగ్ ఉంటే వెంటనే మంజూరు చేస్తామని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఆసుపత్రుల భవన నిర్మాణాలకు ఎప్పుడు టెండర్స్ పిలుస్తారని అడిగారు. ఎందుకంటే, మనకు మొదటి సంవత్సరం 330 పడకలకే అవసరం ఉంది. కానీ, ఆ తరువాత రెండవ సంవత్సరానికి, మూడవ సంవత్సరానికి ఎన్ని పడకలు అవసరం ఉందో చూసుకొని దానికి అనుగుణంగా వెంటనే ఆసుపత్రుల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

గౌరవ సభ్యులు గమనించాల్సింది ఏమిటంటే, ఉక్రెయిన్‌లో యుద్ధం జరుగుతా ఉంటే, రోజూ మనం టివిలల్లో చూస్తున్నాం. మన పిల్లలు ఎంబిబిఎస్ చదవడానికి ఉక్రెయిన్‌కి వెళ్లి వెనక్కి రావడానికి వారు పడ్డ బాధలు వర్ణణాతీతం. ఆ పరిస్థితి ఎందుకు వచ్చింది. గతంలో ఉన్నటువంటి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు పట్టించుకోకపోవడం వల్ల ఆ పరిస్థితి వచ్చింది. నిజంగా వాళ్లకు గనుక ముందుచూపు ఉండి ఉంటే మన పిల్లలు చైనాకు పోయి, చైనా భాష నేర్చుకొని అక్కడ ఎంబిబిఎస్ చదివేవారు కాదు. ఫిలిప్పైన్స్‌కు పోయి ఎంబిబిఎస్ చదువుతున్నారు, ఉక్రెయిన్‌కు పోయి ఎంబిబిఎస్ చదువుతున్నారు. అటువంటి పరిస్థితి రావద్దు, మన పిల్లలు మనదగ్గరే చదువుకోవాలని ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు 33 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ఒక విప్లవాత్మకమైనటువంటి, ఎవరి ఊహకు అందని విధంగా ఈరోజు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. యుద్ధ ప్రాతిపదికన దాని ఇంప్లిమెంటేషన్ ప్రక్రియ కూడా చేపట్టడం జరుగుతోంది.

గౌరవనీయులు డా. సంజయ్ గారు కూడా కొన్ని ప్రశ్నలు వేశారు. జగిత్యాలలో Ophthalmology, trama care centers ని ఇంప్రూవ్ చేయాలని అడిగారు. తప్పకుండా పరిశీలిస్తుంది. పిఆర్ఒ పోస్ట్ గురించి అడిగారు. మంచి సలహా ఇచ్చారు. పిఆర్ఒ పోస్టులు కొన్ని చోట్ల ఉన్నాయి. కానీ, లేని చోట్ల కూడా పిఆర్ఒ పోస్టులు పెట్టి ఆసుపత్రులకు వచ్చేటువంటి ప్రజలకు మంచి సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు మంచిగా రిసీవ్ చేసుకునే విధంగా కార్పొరేట్ ఆసుపత్రుల తరహాలో మన దగ్గర కూడా ఆ ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా వారు పీజి సీట్ల గురించి కూడా అడిగారు. పీజి సీట్లు ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్నాక వస్తాయి. మహబూబ్‌నగర్, నల్లగొండ, సూర్యాపేట, సిద్ధిపేట కళాశాలల పీజి సీట్ల కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది, మంజూరు కూడా అయ్యాయి. ఈ నాలుగు కళాశాలల్లో ఎంబిబిఎస్‌తోపాటు పిజి సీట్లను కూడా కొత్తగా తెచ్చాం, అక్కడ పిల్లలు చదువుకుంటున్నారు.

డా. సంజయ్ గారు జగిత్యాలలో పీజి సీట్లు కావాలని అడిగారు. ఇంకా మొదటి సంవత్సరం అడ్మీషన్స్ కూడా పూర్తి కాలేదు. కానీ, మా సంజయ్ గారు పీజి సీట్ల గురించి ఆలోచించారు. మొదటి సంవత్సరం ఈ ఎనిమిది కళాశాలల్లో అడ్మీషన్స్ తీసుకొని, మూడవ సంవత్సరం, నాలుగవ సంవత్సరం వరకు జగిత్యాలలో కూడా పీజి సీట్లు పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రం ఏర్పడినప్పుడు 531 పీజి సీట్లు ఉంటే, వాటిని 938కి పెంచుకోవడం జరిగింది. అంటే, దాదాపు రెట్టింపు చేసుకోవడం జరిగింది. సూపర్ స్పెషాలిటీ సీట్లను 82 నుండి 150కి పెంచుకోవడం జరిగింది.

ప్రభుత్వం ఎంత ముందు చూపుతో ఉందంటే, హైదరాబాద్ నగరం నలుమూలల తీసుకువస్తున్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో కూడా భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ సీట్లను పెంచుకోవడానికి అవసరమైన ప్రొవిజన్స్ అన్నింటినీ కూడా ఇప్పుడే పెట్టాం. ఎందుకంటే ఆసుపత్రుల

నిర్మాణం ఒక్కటే కాదు. పిల్లలు చదువుకునేటువంటి వెసులుబాటుకు అవసరమైనటువంటి Accommodation గానీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు కావాల్సినటువంటి National Medical Council Guidelines కి అనుగుణంగా 1000 పడకలతోపాటు సూపర్ స్పెషాలిటీ చదువులు చదువుకొనే ఆ అవకాశాన్ని కల్పించేవిధంగా కొత్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు శ్రీ గాదరి కిషోర్ గారు స్పోర్ట్స్ కోటా ఉందా అని అడిగారు. ఇంతకుముందు స్పోర్ట్స్ కోటాకు 0.5శాతం ఉండేది. 2019లో హైకోర్టు ఒక డైరెక్షన్ ఇచ్చిన తరువాత ఆ స్పోర్ట్స్ కోటాను తొలగించడం జరిగింది. అదేవిధంగా జి.ఓ.78, 79కు సవరణ చేసి నల్లగొండ, సూర్యాపేట కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలు పెంచాలని అన్నారు. ఇది న్యాయమైనటువంటి ప్రశ్న. ఒక జెన్యూన్ అంశాన్ని మా దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ జి.ఓ.ను సవరించి అన్ని మెడికల్ కళాశాలల తరహాలో నల్లగొండ, సూర్యాపేట సిబ్బందికి వేతనాలు పెంచేందుకు ప్రయత్నం చేస్తాం.

11.40 ఉ. అదేకాకుండా అద్దె భవనాలు, అవుట్ సోర్సింగ్ రిక్రూట్‌మెంట్, వివిధ శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీచేసే విషయంలో గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. తప్పకుండా వాటిమీద తగిన విచారణ జరిపించి, తగిన నిర్ణయాలను తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యురాలు హరిప్రియ గారు మెడికల్ కాలేజీలలో క్లాసులు ఎప్పటినుంచి ప్రారంభం అవుతాయి అని అడిగారు. ఈ విద్యాసంవత్సరమే ఎందుకంటే జూన్, జూలై మాసాలలో National Medical Council అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. మన కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ద్వారా ఈ అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుంది. ఇప్పుడు ప్రారంభించే ఈ 8 కొత్త మెడికల్ కాలేజీలు – మంచిర్యాల, రామగుండం, జగిత్యాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, కొత్తగూడెం, సంగారెడ్డిలలో ఈ విద్యాసంవత్సరం నుంచే అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందని మీ ద్వారా హరిప్రియ గారికి తెలియజేస్తున్నాను.

MR.SPEAKER :- Question No.969, Minister for Finance and Medical & Health.

జిహెచ్ఎంసి ప్రాంతంలో బస్తీ దవాఖానాలు

ప్రశ్న సంఖ్య. 969 (27) సర్వశ్రీ కె.పి.వివేకానంద్, మాధవరం కృష్ణారావు, బిగాల గణేష్, ఆరూరి రమేష్, కోరుకంటి చందర్ ఎం.ఎల్.ఎలు గౌరవనీయులైన ఆర్థిక, వైద్య & ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) హైదరాబాద్ మహానగర మునిసిపల్ కార్పోరేషన్ ప్రాంతంలోని ప్రజలు ఆరోగ్య అవసరాలను తీర్చడానికి బస్తీ దవాఖానాలను ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇప్పటివరకు ప్రారంభించిన అట్టి ఆసుపత్రుల సంఖ్య ఎంత;

ఇ) ఇంకా ప్రారంభించవలసిన ఆసుపత్రుల సంఖ్య ఎంత;

ఈ) రోగుల సౌకర్యార్థం సదరు ఆసుపత్రులలో అందుస్తున్న సౌకర్యాలు ఏమిటి;

ఉ) రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలలో అట్టి ఆసుపత్రులను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఊ) అయితే, ఆ వివరాలేమిటి?

ఆర్థిక, వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్‌రావు) అ) అవునండీ.

ఆ) 259

ఇ) 91

ఈ) ఓపిడి కన్సల్టేషన్
టెలి– కన్సల్టేషన్
బేసిక్ ల్యాబ్ డయాగ్నసిస్
ఉచిత మందులు
ఇమ్యూనైజేషన్ సర్వీసులు

ప్రసవ పూర్వక సంరక్షణ

ఫ్యామిలీ ప్లానింగ్-కౌన్సిలింగ్ – కాంట్రాసెప్షన్ సర్వీసులు

రక్తహీనత పరీక్ష

బిపి, బ్లడ్ షుగర్, క్యాన్సర్ వంటి అంటువ్యాధులు కాని రోగాల పరీక్ష, ఆరోగ్య అభ్యున్నతి కార్యకలాపాలు.

ఉ) ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉంది

ఊ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.పి.వివేకానంద్ :- అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదులో ఉన్న అన్ని డివిజన్లలో 259 బస్తీ దవాఖానాలను ఏర్పాటుచేయడం జరిగింది. అయితే మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బస్తీ దవాఖానాల్లో మౌలిక సదుపాయాలుతోపాటు సిబ్బంది కొరత కూడా ఉంది. దీనిని లిఖిత పూర్వకంగా మంత్రిగారికి పంపిస్తున్నాను. 150 డివిజన్లలో ఏర్పాటు చేసిన 259 బస్తీ దవాఖానాల్లో, జనాభా ఎక్కువ ఉన్న ప్రాంతాలలో అదనంగా రెండు నుంచి నాలుగు దవాఖానాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట డివిజన్ లో, స్థలం/పరిసరాలు సరిగా లేక వాటిని స్థాపించలేకపోయారు. ఇప్పుడు దానికి కావలసిన కమ్యూనిటీ హాల్స్‌ని ఐడెంటిఫై చేశాము. తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లయితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.

అదేకాకుండా ఇంకా 91 బస్తీ దవాఖానాలు అవసరం ఉన్నాయని మంత్రిగారు సమాధానంలో, బడ్జెట్ ప్రసంగంలో కూడా చెప్పారు. జీ.హెచ్.ఎం.సి ప్రాంతంతోపాటూ, రింగురోడ్డుతో కూడిన అన్ని అర్బన్ లోకల్ బాడీలకు, కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీలలో/కార్పోరేషన్లలో బస్తీదవాఖానాలు ఏర్పాటు చేస్తాము అని చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన బస్తీదవాఖానాలను ఏర్పాటు చేశారు. కానీ ఇప్పుడు మా నియోజకవర్గంలో ఓటర్లే దగ్గర దగ్గర 6,50,000మంది, జనాభా 10 లక్షలు ఉన్నారు. నిజాంపేట మునిసిపల్ కార్పోరేషన్లో 2011 లెక్కల ప్రకారం 50,000 జనాభా, కానీ ఇప్పుడు దగ్గరదగ్గర 2 లక్షలకు చేరుకుంది. కాబట్టి, నిజాంపేట్ మునిసిపల్ కార్పోరేషన్, దుండిగల్, కొంపల్లి ప్రాంతాలలో అక్కడ ఉన్న జనాభాని దృష్టిలో పెట్టుకుని అదనంగా బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

నిజాంపేట, బాచుపల్లి, కొంపల్లిలలో లక్షల జనాభా అయ్యారు. పరిసర ప్రాంతాలనుంచి కూడా పరీక్షల కొరకు వస్తుంటారు కాబట్టి ఆ ప్రాంతాలలో Urban Primary Health Centers (UPHC) ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరిగి ఇప్పుడు ఎక్కువ మంది డెలివరీలకు ప్రభుత్వ ఆసుపత్రులకే వెళ్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో షాపూర్‌నగర్ ప్రక్కన 1000 గజాల స్థలం identify చేశాము, దాన్ని expansion చేయవలసిందిగా రిక్వెస్టు పెట్టడం జరిగింది. Expansion చేసి ఒక హెల్త్ సెంటర్‌ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. గాజులరామారంలో బస్తీ దవాఖానాల ఏర్పాటుకై 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు నిధులను మంజూరు చేసినందుకు ధన్యవాదాలు. అందుకోసం స్థలం కూడా ఐడెంటిఫై చేశాము. సూరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒక హెల్త్ సెంటర్ నడుస్తుంది. అక్కడ వేరే చాలా పాఠశాలలు కూడా ఉన్నాయి కాబట్టి విద్యాశాఖ వారితో మాట్లాడి ఆ భవనం మొత్తం వైద్యశాఖకు కేటాయిస్తే అక్కడ సేవలు అందించడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ బిగాల గణేష్ :- అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసినందుకు బస్తీవాసుల తరపున గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి, ఆరోగ్యశాఖ మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ బస్తీదవాఖానాల్లో ఎంత మంది డాక్టర్లు ఉంటారు, ఏఏ సమయాల్లో వైద్య సేవలను అందిస్తారు? ఒకవేళ వైద్య సేవల వేళలు నిర్ణీత సమయాల్లోనే ఉంటే వాటిని 24 గంటలు అందుబాటులోకి తెస్తే బాగుంటుంది. బస్తీదవాఖానాలలో ఉచితంగా మందులేమైనా ఇస్తున్నారా? ఉచిత పరీక్షలేమైనా చేస్తున్నారా? ఈ బస్తీదవాఖానాలను హైదరాబాదు నగరంతో పాటూ ఇతర నగరాలలో కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. హైదరాబాదు,

వరంగల్ తరువాత పెద్ద పట్టణం నిజామాబాద్. నిజామాబాద్ పట్టణంలో బస్తీ దవాఖానాల అవసరం ఉంది. అక్కడ చాలా స్లమ్స్ ఉన్నాయి. బస్తీవాసులు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి ఇదే కాన్సెప్ట్‌ని తీసుకుని నిజామాబాద్‌లో వాటిని ఏర్పాటుచేసి 24 గంటల సర్వీసునిస్తూ, వీలైతే ఉచిత మందులు ఇచ్చి పరీక్షలు కూడా చేస్తే బాగుంటుంది. నిజామాబాద్ పట్టణంలోని బస్తీలలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది అధ్యక్షా.

శ్రీ ఆరూరి రమేష్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారు రాష్ట్ర ఏర్పాటు తరువాత వైద్యానికి పెద్దపీట వేసి, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా, ఆరోగ్యవంతమైన తెలంగాణ దిశగా తీసుకుపోయే క్రమంలో ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాల గురించి గౌరవ మంత్రిగారు చెప్పారు. వర్ధన్నపేట శాసనసభ్యునిగా, వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నేను చాలా గర్వపడుతున్నాను. ఎందుకంటే రూ.1100 కోట్లు ఖర్చు చేసి 2000 పడకలతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు పునాది వేసినందుకు ఈ వేదిక నుండి గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

ఈ బస్తీ దవాఖానాల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని అనేక సందర్భాలలో మేము పేపర్లో, టివిలలో చూశాము. గ్రేటర్ వరంగల్‌లో 66 డివిజన్లు ఉన్నాయి. వాటిలో విలీనమైన గ్రామాల్లో 15 డివిజన్లు మావి ఉన్నాయి. వర్ధన్నపేట నియోజకవర్గంలో13 డివిజన్లు ఉన్నాయి. మూడు, నాలుగు, రెండు గ్రామాలు కలిస్తే ఒక డివిజన్ అవుతుంది. పెద్ద గ్రామాలు, పేద గ్రామాలు, దళితులు ఎక్కువ ఉన్న గ్రామాలు మా డివిజన్లలో ఉన్నాయి కాబట్టి మాకు బస్తీ దవాఖానాలలో పెద్దపీట వేయాలని కోరుతున్నాను. ఉదాహరణకు పూరిగుట్ట దగ్గర ఉన్న ఒక భవనాన్ని స్వచ్ఛంద సంస్థ వారు ఇస్తామన్నారు. గౌరవ మంత్రిగారి దృష్టికి, డి.ఎం అండ్ హెచ్.ఒ దృష్టికి, కలెక్టరుగారి దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగింది. విలీన గ్రామాలైన ఈ డివిజన్లలో కూడా పెద్దఎత్తున బస్తీ దవాఖానాలను ప్రారంభం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. వర్ధన్నపేట నియోజకవర్గం హన్మకొండ, వరంగల్ జిల్లాలలో ఉంటుంది. వర్ధన్నపేట నియోజకవర్గంలో 30 పడకల ఆసుపత్రి ఉన్నది. దానిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలనే విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళాము. హన్మకొండలో 100 పడకల ఆసుపత్రి లేదు. మరి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేస్తున్న ఈ క్రమంలో, హన్మకొండ జిల్లాలోని హసన్‌పర్తి హెడ్‌క్వార్టర్‌లో బ్రహ్మాండమైన 30 పడకల ఆసుపత్రి ఉంది. కాబట్టి బస్తీ దవాఖానాలతోపాటూ హసన్‌పర్తి హెడ్‌క్వార్టర్‌లో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం పై మంత్రిగారు వారి సమాధానంలో స్పష్టత ఇస్తారని మీద్వారా వారిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

11.50 ఉ. **శ్రీ కోరుకంటి చందర్** :- అధ్యక్షా, మా రామగుండం నియోజకవర్గం కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్నది. అందుకోసమే ప్రత్యేకంగా జెన్‌కోగాని, ఎన్‌టిపిసి సంస్థలు కాలుష్యం వెదజల్లుతున్నాయి కాబట్టి, మా దగ్గర బస్తీ దవాఖానాలు మూడు మాత్రమే మంజూరు చేసి ఉన్నారు. మా దగ్గర ఉన్న స్లమ్ ఏరియాల్లో నిరుపేదలైనటువంటి వారికి ఉచితంగా వైద్యం కోసం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు తీసుకున్న గొప్ప నిర్ణయం ఈ బస్తీ దవాఖానాలు. మా దగ్గర కనీసం ఒక పది దవాఖానాలైనా ఉంటే బాగుంటుంది. మా దగ్గర విఠల్‌నగర్‌గాని, రామగుండంగాని, మల్యాలపల్లిగాని, ఎలకలపల్లిగాని ఈ విధంగా ఒక పది బస్తీ దవాఖానాలు మా రామగుండం నియోజకవర్గానికి మంజూరు చేయాలని తమరి ద్వారా గౌరవ ఆరోగ్య శాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ کہ آپ نے مجھے بستی دواخانوں کے بارے میں بات کرنے کا موقع دیا۔ حکومت نے جو بستی دواخانے شروع کئے ہیں، وہ ایک بہترین چیز ہے۔ اس کے لئے میں حکومت کو مبارکباد دینا چاہتا ہوں۔ ہر کارپوریٹر ڈیوژن میں دو بستی دواخانے قائم کرنے کی بات کی گئی تھی۔ یہ 259 بستی دواخانے کئی جگہوں پر شروع ہو چکے ہیں اور کئی جگہوں پر شروع ہونے باقی ہیں۔ میں منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں کہ کیا ان 259 بستی دواخانوں میں ڈاکٹرس، نرسنگ اسٹاف اور دوائیں پوری طرح سے موجود ہیں یا نہیں۔ ان کے علاوہ جن 91 بستی دواخانوں کی بات کی جارہی ہے، وہ کب شروع کئے جارہے ہیں، اس پر بھی منسٹر صاحب روشنی ڈالیں تو بہتر ہوگا۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ جو ڈاکٹرس اور نرسس عارضی طور پر کام کررہے ہیں، اگر ان کو باقاعدہ کردیا جائے تو بہتر ہوگا۔ آج کئی دواخانوں میں

ڈاکٹرس موجود نہیں ہیں۔اسی طرح کئی دواخانوں میں فرنیچر برابر نہیں ہے۔تو میری منسٹر صاحب سے خواہش ہے کہ آپ ان دواخانوں کو اپ گریڈ کریں اور بیماروں کو پوری دوائیں دیں۔بی پی،شوگر،تھائرائڈ،یہ سب عام بیماریاں ہیں،ان کے علاج کے لئے بھی دوائیں دی جانی ضروری ہیں۔اگر کوئی بیار شخص نازک حالت میں ہو تو اس کو گورنمنٹ سوپر اسپیشیالٹی ہاسپٹل منتقل کرنے کے لئے بھی سہولت رکھی جانی چاہئے۔بہت بہت شکریہ۔

శ్రీ పోడెం వీరయ్య :- అధ్యక్షా, మా భద్రాచలం ఏరియా ఆసుపత్రి సరిహద్దు ప్రాంతంలో ఉంటుంది. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు ఛత్తీస్‌ఘడ్, ఒడిసా నుండి కూడా చాలామంది పేషెంట్లు వస్తుంటారు. దయచేసి నేను మంత్రిగారిని కోరేది ఒకటే. అక్కడ అవసరమైన స్టాఫ్ లేరు. ప్రసవాలు చేయడానికి కావలసిన డాక్టర్లు కూడా లేరు. గర్భిణీ స్త్రీలను కొత్తగూడెం ఆసుపత్రికి పంపించవలసి వస్తున్నది. కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు తక్షణమే చర్యలు తీసుకుని, డాక్టర్లను నియమించవలసిందిగా కోరుతూ, ఇతర సిబ్బంది కొరత కూడా ఉంది కాబట్టి, వెంటనే ఆ ఖాళీలను కూడా భర్తీ చేయాలని కోరుతున్నాను. మా ఏరియా ఆసుపత్రి గురించి గతంలో కూడా అనేక సార్లు నేను చెప్పడం జరిగింది. ఇప్పటివరకు చర్య తీసుకోలేదు. మాదంతా ఏజెన్సీ ప్రాంతం, మారుములా ప్రాంతం. ఎక్కువ ఫ్లోటింగ్ ఉంటుంది. కాబట్టి, గౌరవ ఆరోగ్య శాఖా మంత్రిగారు వెంటనే చర్య తీసుకోవాలని కోరుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, రాష్ట్రంలో పట్టణ జనాభా రోజురోజుకు పెరుగుతా ఉంది. పట్టణాల్లో బస్తీల్లో ఉండే ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని ఆలోచించిన గౌరవ ముఖ్యమంత్రిగారు దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ బస్తీ దవాఖానాలను మన హైదరాబాద్ నగరంలో ప్రారంభించడం జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ ప్రయత్నాన్ని 15వ ఆర్థిక సంఘం కూడా అభినందించి, దేశవ్యాప్తంగా ఇతర నగరాల్లో కూడా ఈ పద్ధతి చేయాలని దేశం మొత్తానికి సూచించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేసింది. ఇది మనందరికి కూడా గర్వకారణం అని చెప్పి, మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

బస్తీ దవాఖానాలు నిజంగానే బస్తీ ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించాయి. బస్తీల్లో ఉండే సుస్తీని బస్తీ దవాఖానాలు దూరం చేయగలిగాయి. ఇంతకుముందు చీటికిమాటికి ఆర్ఎంపి డాక్టర్లు, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి, బస్తీల ప్రజలు అనేక వ్యయప్రయాసలకు గురి కావడమే కాకుండా, చాలా డబ్బు ఖర్చుపెట్టుకునే పరిస్థితి ఉండేది. అందువల్ల ఈరోజు హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించడం, అందులో ఇప్పటికే దాదాపు 259 బస్తీ దవాఖానాలు పనిచేస్తున్నాయి. మిగతా 91 కూడా అతి త్వరలోనే హైదరాబాద్ చుట్టూ ఉండే మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో వాటిని కూడా ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఈ బస్తీ దవాఖానాలు ఇప్పటివరకు 81 లక్షల మంది ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ బస్తీ దవాఖానాల నుండి మేము టెలీ మెడిసిన్ సేవలు కూడా అందిస్తున్నాము. అంటే ఈ బస్తీ దవాఖానాలకు వచ్చిన పేషెంట్లకు ఏదన్నా సూపర్ స్పెషాలిటీ డాక్టర్లతో కన్సల్ట్ చేయాల్సి వస్తే, అక్కడినుంచే నేరుగా గాంధీ, ఉస్మానియా, నిమ్స్ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రులతో టెలీ కాన్ఫరెన్సు ద్వారా సూపర్ స్పెషాలిటీ సేవలను, కన్సల్టెన్సీ సర్వీసెస్‌ని కూడా వారికి అందించడం జరుగుతా ఉంది.

గౌరవనీయులు వివేకానంద్‌గారు మాట్లాడుతూ జగద్గిరి గుట్టలో ఒకటి, రెండు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని కోరారు. తప్పకుండా దానిని పరిశీలించి, ఏర్పాటు చేస్తాము. అదే విధంగా వారు నిజాంపేట, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల్లో కూడా బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంది. అతి తొందరలోనే మీ మున్సిపాలిటిల్లో కూడా వీటిని ఏర్పాటు చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారు ఇంకా కొన్ని విషయాలు చెప్పినారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ గురించి, గాజుల రామారం, సూరారం గురించి చెబుతూ, అక్కడ స్కూల్ ఒకటి ఉందనే విషయం కూడా చెప్పారు. వీటన్నిటిని కూడా ప్రభుత్వం

పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటుందని తెలియజేసుకుంటున్నాను.

గౌరవ శాసనసభ్యులు గణేష్ బిగాల గారు సూటిగా కొన్ని ప్రశ్నలు వేశారు. ఎంతమంది డాక్టర్లు ఉంటారన్నారు. ఒక్కొక్క బస్తీ దవాఖానాకు నెలకు 75 వేల రూపాయలను ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. ఇందులో ఒక డాక్టరు, ఒక స్టాఫ్ నర్సు, ఒక హెల్పరు. ముగ్గురూ ఈ బస్తీ దవాఖానాలో పనిచేయడం జరుగుతుంది. సమయం గురించి కూడా వారు అడిగారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు ఈ బస్తీ దవాఖానాలు పనిచేయడం జరుగుతుంది. అదే విధంగా కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఏం జరుగుతుందంటే సీజనల్ వ్యాధులు ఉన్నప్పుడు, కరోనా ఉన్నప్పుడు ఈ దవాఖానాలు ఆదివారం కూడా పనిచేసినాయి. రాత్రి వేళల్లో కూడా అవి పనిచేయడం జరిగింది. వారు అవసరాన్ని బట్టి పని చేస్తుంటారు. అలాగే సేవల గురించి కూడా వారు అడిగినారు. ఇందులో ఉచిత క్వాలిటీ మందులు, ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు ఉచితంగా అందించడం జరుగుతుంది. దానితోపాటు పరీక్షల కొరకు టి-డయాగ్నస్టిక్స్ ద్వారా 57 రకాల పరీక్షలు పేద ప్రజలకు ఉచితంగా చేస్తున్నాము. ఇంతకుముందు రక్త పరీక్షలుగాని, మరే పరీక్షలు కావాలన్నా ప్రైవేట్ డయాగ్నసిక్స్ సెంటర్స్‌కి వెళ్లి, పాపం వేల రూపాయల ఖర్చుతో, పేద ప్రజల మీద భారం పడేది. ఈవేళ రాష్ట్ర ప్రభుత్వం టి-డయాగ్నసిక్స్ సర్వీసెస్‌ను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసినం. ఈ టి-డయాగ్నసిక్స్ సెంటర్ల ద్వారా బస్తీ దవాఖానాలకు వచ్చే ప్రజల రక్త నమూనాలను స్వీకరించి, వాటికి పరీక్షలు జరిపి, వాళ్ల సెల్‌ఫోన్‌కు 24 గంటల్లోగా పరీక్షా ఫలితాలను అటు డాక్టర్‌గారికి, ఇటు రక్తమిచ్చిన పేషెంట్‌కి కూడా పంపించడం జరుగుతా ఉన్నది.

ఈ రకంగా పరీక్షలు చేస్తున్నాం. అదే విధంగా రేడియాలజీ సేవలు కూడా అందిస్తున్నాము. ఈరోజు హైదరాబాద్‌లో 2-డి ఎకోగాని, అల్ట్రా సౌండ్‌గాని వారికి ఏ రకమైన పరీక్షలు కావాలన్నా, ప్రైవేటు కేంద్రాలకు వెళ్లకుండా, బస్తీ దవాఖానాలకు వచ్చే ప్రజలకు డాక్టర్లు అవసరాన్ని బట్టి, ఆయా పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరుగుతుంది.

సో గణేష్ బిగాల గారు అడిగిన దానికి సమాధానం ఉచితంగా మందులిస్తున్నాం, ఉచితంగా పరీక్షలు చేస్తున్నాం, 9 నుండి సాయంత్రం 4 వరకు బస్తీ దవాఖానాలు పని చేస్తున్నాయి. ప్రతి ఆసుపత్రిలో మంచి క్వాలిఫైడ్ ఎంబిబిఎస్ డాక్టర్‌ని కూడా పెట్టడం జరిగింది. మరి మా నిజామాబాద్‌లో కూడా ఏర్పాటుచేయాలని వారు కోరారు. నిజామాబాద్ చాలా పెద్ద పట్టణం. మీరు ప్రతిపాదనలు ఇవ్వండి. మీరు కోరిన విధంగా నిజామాబాద్ పట్టణానికి బస్తీ దవాఖానాలు మంజూరు చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే మా ఆరూరు రమేష్‌గారు కొంచెం సిలబస్‌లో లేని కొశ్చెన్స్ అడిగారు. చర్చనేమో బస్తీ దవాఖానాలు. వారేమో సిలబస్‌లో లేని ప్రశ్నలు అడిగితే, సమాధానాలు చెప్పుడు కొంచెం కష్టమయితది. అయినా అధ్యక్షా, వారు అడిగింది ఏమిటంటే ఒకటేమో వరంగల్‌లో ఏర్పాటు చేయండి. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో 13 డివిజన్లు ఉంటాయని చెప్పారు. వారి డివిజన్లలో ఎస్సీ ప్రజలు ఎక్కువగా ఉన్నారని చెప్పారు కనుక అక్కడ బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తాం.

12.00 మ. హసన్‌పర్తి ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయాలని చెప్పారు. అక్కడ రెండు,మూడు ప్రతిపాదనలు ఉన్నాయి. పక్కనే ఉన్న బీమారంలో టి.బి. ఆసుపత్రి ఉన్నది. దానిని ఏమైనా అప్‌గ్రేడ్ చేద్దామా లేదా హసన్‌పర్తి ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేద్దామా అనే విషయాన్ని మీ అందరితో మాట్లాడి అవసరాన్ని బట్టి ఎందుకంటే మీ జిల్లా పక్కనే రెండు వేల పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వస్తున్నప్పటికీ వంద పడకల ఆసుపత్రి అవసరమా, ఉపయోగంలోకి వస్తుందా అనే అంశంపై మీఅందరితో చర్చించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది. సభ్యులు కోరుకంటి చందర్ మాట్లాడుతూ రామగుండంలో మూడు బస్తీ దవాఖానాలు ఇచ్చినప్పటికి అవి చాలడం లేదు ఇంకా కావాలని అడుగుతున్నారు. చందర్‌గారూ, మీరు మూడు బస్తీ దవాఖానాలను మొదలు ఓపెన్ చేయండి. మీ నియోజకవర్గంలో 550పడకల మెడికల్ కళాశాల వస్తున్నది, సింగరేణి ఆసుపత్రి కూడా ఉన్నది కాబట్టి ఇంకా అవసరమైతే తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

గౌరవనీయులు జాఫర్ హుస్సేన్‌గారు మాట్లాడుతూ,

جعفر حسین صاحب نے پوچھا کہ ڈاکٹرس ہیں یا نہیں۔ ہر جگہ نہ صرف ڈاکٹرس اور اسٹاف نرسس ہیں بلکہ تمام دوائیں بھی موجود ہیں ۔مریضوں کا مفت میں ٹیسٹ بھی کیا جا رہا ہے اور انہیں دوائیں بھی دی جا رہی ہیں۔ اس میں کچھ شبہ کی ضرورت نہیں ہے۔ اگر لوگوں کو کچھ تکلیف ہو تو 108 ایمبولینس کے ذریعہ سوپر اسپیشالٹی ہاسپٹل منتقل کر کے ان کا علاج بھی کیا جا رہا ہے۔ آپ نے 91 بستی دواخانوں کے بارے میں جو پوچھا، جلد سے جلد دو تین مہینوں میں ہم ان کو کھولیں گے۔

భద్రాచలం శాసనసభ్యులు గౌరవనీయులు పోడెం వీరయ్యగారు భద్రాచలం ఆసుపత్రి గురించి అడగడం జరిగింది. భద్రాచలంలో గిరిజనులు ఎక్కువగా ఉంటారు కాబట్టి రాష్ట్రప్రభుత్వం అక్కడ గిరిజనులకు సేవలందించాలని భద్రాచలంకు ఒక ఎమ్‌సిహెచ్ ఆసుపత్రిని ప్రత్యేకంగా మంజూరు చేయడం జరిగింది. ఎమ్‌సిహెచ్ ఆసుపత్రి త్వరలోనే పూర్తిగా అభివృద్ధి చేస్తాము. అక్కడ డయాలసిస్, ఐసియూ సేవలను కూడా అందిస్తున్నాము. అక్కడ డాక్టర్లు రావడం లేదని వారు చెప్పినందున ఈ మధ్య మిడ్‌వైఫరీ నర్సులను ప్రత్యేకంగా రాష్ట్రప్రభుత్వం కొంత మంది నర్సులకు శిక్షణ ఇచ్చింది. యూరప్ లాంటి దేశాలలో వీళ్లే డెలివరీలు చేస్తారు. భద్రాచలంలో మంచి నర్సులు ఉన్నారు. నేను ఇటీవల కొత్తగూడెం వెళ్లినప్పుడు భద్రాచలం స్టాఫ్ నర్సులను డాక్టర్లను పిలిచి రెవ్యూ చేశాను. మిడ్‌వైఫరీ నర్సులు భద్రాచలంలో డెలివరీలు కూడా చేస్తున్నారు. వారు చెప్పిన విధంగా మిగతా ఖాళీలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఆ ఏజెన్సీ ఏరియాలో డాక్టర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ రమావత్ రవీంద్రకుమార్ :- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చెప్పిన సమాధానంలో గ్రేటర్ హైదరాబాద్‌లోని మున్సిపాలిటీలలో మాత్రమే బస్తీదవాఖానాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. మిగతా మున్సిపాలిటీలలో మా దేవరకొండలో కూడా 20వార్డుల ఒక మున్సిపాలిటీ ఉన్నది. ఎస్.సి జనాభా కలిగిన అత్యధికమైన వార్డులు కూడా ఉన్నాయి. అక్కడ కూడా బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలి. డిండి నేషనల్ హైవే శ్రీశైలం వద్ద ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉన్నది. యాక్సిడెంట్స్ అయితే అక్కడ ఉన్న రోగులకు చికిత్స అందించడానికి ఇబ్బందిగా ఉంది కాబట్టి దానిని కమ్యూనిటి హెల్త్ సెంటర్ మార్చాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తూర్పు జయప్రకాష్‌రెడ్డి :- అధ్యక్షా, మంత్రి హరీష్‌రావుగారు చెప్పినట్లుగా మా నియోజకవర్గంలో మెడికల్ కళాశాల ఉన్నా కూడా ఒక డిమాండ్‌ను వారి నోటీసుకు తీసుకొస్తున్నాను. సంగారెడ్డి మున్సిపాలిటీలో దాదాపు 31స్లమ్స్ ఉన్నాయి. సదాశివపేట మున్సిపాలిటీలో మరో 20 స్లమ్స్ ఉన్నాయి. అక్కడ పరిస్థితులను బట్టి వీలైనన్ని సంగారెడ్డి నియోజకవర్గానికి బస్తీ దవాఖానాలను ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు :- అధ్యక్షా, గౌరవనీయులు రవీంద్రనాయక్‌గారు అడిగినట్లు రాష్ట్రంలోని మిగతా పట్టణాలలో కూడా సేవలు విస్తరించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. ఇప్పటికే అన్ని పట్టణాలలో 60 బస్తీదవాఖానాలను మంజూరు చేయడం జరిగింది. ఇంకా ఎక్కడైనా అవసరాన్ని బట్టి డిమాండ్ ఉంటే తప్పకుండా చేస్తాము. రవీంద్రనాయక్‌గారు వారి పట్టణం గురించి చెబుతూ అక్కడ 20 వార్డ్‌లు ఉన్నాయన్నారు. తప్పకుండా అక్కడ ఇప్పటికే ఒక ఆసుపత్రి ఉండి ఉంటుంది. దానికి సేవలు అందడం లేదు అక్కడ యుపిహెచ్‌సి లేదనుకుంటే అవసరాన్ని బట్టి దేవరకొండకు కూడా మంజూరు చేస్తాము. గౌరవనీయులు జయప్రకాష్ రెడ్డిగారు కోరినట్లు సంగారెడ్డి సదాశివపేటలో చాలా స్లమ్స్ ఉన్నాయి. ముస్లీం జనాభా కూడా చాలా ఎక్కువగా ఉంటున్నందున వారు కోరినట్లు సంగారెడ్డి, సదాశివపేట పట్టణాలలో బస్తీ దవాఖానాలను మంజూరు చేస్తాము.

MR.SPEAKER:- Question No.906 is postponed at the request of the Hon'ble Member. సమయభావం వల్ల చాలా చర్చించాల్సి ఉంది. All the remaining questions are deemed to have been answered.

LOANS FROM VARIOUS AGENCIES

L.A.Q.No.980 (Starred) (29) Notice Given by Sri Duddilla Sridhar Babu, Sri Bhatti Vikramarka Mallu, Sri Komatireddy Rajgopal Reddy, Smt. Dansari Anasuya, Sri Turupu Jayaprakash Reddy, Sri Podem Veeraiah, M.L.As Will the Minister for Finance be pleased to state:

a. The total amount of loans taken by the Government since the formation of the Telangana State;

b. The details of the financial agencies from which the loans are availed and the extent of amount borrowed from each agency;

c. Under which schemes and projects the said amounts are utilized;

d. The details of mode of loan repayments; and

e. The details thereof?

SRI T. HARISH RAO (HON'BLE MINISTER FOR FINANCE):

a. The amount of loans taken by the Government since the formation of the Telangana State to February 2022 is Rs. 2,41,395 crore.

b. The details of agencies and the extent of amount borrowed from each agency are shown at annexure-I.

c. Loans from the open market and small savings are untied loans, Government utilized these amounts on various developmental activities.

Further the following loans are tied loans and being utilized for specific purpose for which they have taken:

i) NABARD loans – Mission Kakatiya, Check dams, Mission Bhagiratha, Lift irrigations and construction of Bridges.

ii) NCDC loans – Sheep and Goat Development Co-op Federation.

iii)HUDCO – Telangana State Housing Corporation Limited.

iv)Power Bonds/UDAY – DISCOMS

v) EAP Loans – Hussain Sagar Lake and Catchment Area Improvement Projects, Hyderabad Outer Ring Road Phase I and Phase II, Telangana commune based Tank Management Project, Telangana Road Sector Project and Water Sector Improvement Project.

d. As these loans are borrowed in pursuance of Article 293(3) of Constitution of India, amounts will be charged to the Consolidated Fund of the State of Telangana as per loan tenure and payment schedule.

e. As per the RBI repayment schedule, Government will repay as per the schedule shown in Annexure –II.

ANNEXURE - I

Answer to the clause (b) of the starred LAQ.No.980

(Rs.in crore)

S No	Item	2014-15	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	2020-21	2021-22 upto Feb-2022	Total
1	Loans from Open Market	8,201	13,848	21,861	24,600	26,742	# 37,109	* 43,784	$ 42,687	2,18,832
2	NABARD	498	1,041	880	1,000	1,362	966	677	959	7,383
3	NCDC	10	3	102	4	2	3	6	2	133
4	HUDCO	1	11							11
5	Power Bonds/UDAY			8,932	-9					8,923
6	Small Savings	784	1,062							1,845
7	Others		500			600				1,100
8	EAP & Non-Plan Loans	86	921	956	637	433	207	-73	0	3,168
	Total Public Debt	**9,580**	**17,385**	**32,731**	**26,232**	**29,139**	**38,286**	**44,394**	**43,648**	**2,41,395**

The Government of India has allowed additional borrowings of Rs.1,435.00 crores in 2019-20 for relief to State on account of lower tax devolution as a one-time special dispensation, beyond the State's eligibility and also provided additional borrowings of 0.25% of GSDP i.e., Rs.2,459 crore as per Finance Commission recommendation during 2019-20.

* The unprecedented COVID-19 pandemic has had a serious negative impact on the resources of State Governments, GOI allowed additional borrowing of 2 per cent of GSDP during 2020-21 with partly unconditional and partly conditional and allowed as follows:

a) Additional borrowing of 0.5% (Untied) - Rs.5,017 crs.

b) Additional borrowing of 0.25% (for implementation of One Nation One Ration Card System) - Rs.2,508 crs.

c) Additional borrowing of 0.5% (Tied/agreed Option-1) - Rs.5,017 crs.

d) Ease of doing business reform (0.25%) - Rs.2,508 crs.

e) Urban Local body / utility reforms (0.25%) - Rs.2,508 crs.

Total additional borrowing allowed (1.75% out of 2%)-Rs.17,558 crs.

$ During 2021-22 also Govt. of India has allowed additional borrowing of 1% of GSDP i.e. Rs.10,784 crore (0.5% of GSDP against incremental capital expenditure)

ANNEXURE - II

Answer to the clause (e) of the starred LAQ. No.980

Sl. No.	Year of Loan Repayment	Amount (Rs. in Crore)
1	2024	5,600.00
2	2025	17,950.00
3	2026	20,000.00
4	2027	18,585.98
5	2028	5,211.20
6	2030	4,949.02
7	2031	2,461.00
8	2032	9,600.00
9	2033	3,187.00
10	2034	4,000.00
11	2035	4,235.00
12	2036	3,500.00
13	2037	16,900.00
14	2038	10,250.00
15	2039	2,750.00
16	2040	7,000.00
17	2041	9,700.00
18	2042	2,000.00
19	2043	17,218.00
20	2044	3,000.00
21	2045	1,500.00
22	2049	3,022.00
23	2050	18,572.80
24	2051	15,550.00
25	2054	3,000.00
26	2055	3,000.00
27	2059	324.00
28	2060	5,765.00

COLD STORAGE PLANT AT NAKREKAL FOR LEMON STORAGE

L. A. Q. No. 896 (starred) (30) Notice Given by Sri Chirumarthi Lingaiah, M.L.A. Will the Minister for Agriculture, Cooperation and Marketing be pleased to state:

a.Whether it has been brought to the notice of the Government that there is a need for setting up of Cold Storage Plant to store Lemon at Nakrekal Constituency, which is famous for Lime Orchards;

b. If so, the measures taken in this matter?

SRI SINGIREDDY NIRANJAN REDDY (HON'BLE MINISTER FOR AGRICUTURE, COOPERATION & MARKETING) :

a. Yes Sir.

b. The proposal for establishment of Cold Storage Plant for Lemon commodity is under examination.

REPAIRS TO ROAD DAMAGES IN NARSAMPET CONSTITUENCY

L.A.Q.No. 1006 (starred) (31) Notice Given by Sri Peddi Sudarshan Reddy, M.L.A., Will the Minister for Panchayat Raj and Rural Development be pleased to state:

a. Whether it has been brought to the notice of the Government that the internal roads of villages in six mandals of Narsampet Constituency were damaged due to recent hailstorm, occurred in the month of January, 2022;

b. If so, whether the District Collector has submitted any report to the Government in this regard;

c. If so, the time by which, funds will be sanctioned to carry out repairs to the said roads; and

d. The time by which, the said works will be completed; the details thereof?

SRI ERRABELLI DAYAKAR RAO: (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT):

a. Yes Sir.

b. Yes, Sir.

c. Detailed report is called from the Superintending Engineer. Soon after receipt of report the proposals will be examined for sanction.

d. After sanction is accorded necessary action will be taken to complete the same.

ESTABLISHMENT OF JUNIOR COLLEGE AND I.T.I IN JULURUPADU MANDAL OF WYRA CONSTITUENCY

L.A.Q.No.987 (starred) (32) Notice Given by: Sri Lavudya Ramulu, M.L.A. Will the Minister for Education be pleased to state:

a. Whether the Government will consider to provide funds in the current budget for the establishment of Government Junior college and Agricultural I.T.I., in Julurupadu Mandal of Wyra Constituency;

b. If so, the time by which the funds will be released and the said institution will be established?

SMT. P.SABITHA INDRA REDDY: (HON'BLE MINISTER FOR EDUCATION)

a. No Sir.

b. Does not arise.

ZERO HOUR

جناب محمد معظم خاں(JANAB MOHD. MOAZAM KHAN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر بلدیہ سے کہنا چاہتا ہوں کہ آج شہر حیدرآباد میں چاہے وہ حلقہ اسمبلی بہادر پورہ یا کاروان یا نامپلی وغیرہ ہوں، پانی میں آلودگی دیکھنے میں آرہی ہے۔ یہ آلودگی کا بہت بڑا مسئلہ ہے۔ اس سے صحت پر بھی اثر پڑتا ہے۔ خاص طور پر آپ کو سن کر تعجب ہوگا کہ میرے حلقہ اسمبلی میں ہفتہ میں صرف ایک دن پانی سپلائی کیا جارہا ہے۔ میں نے کئی مرتبہ اسمبلی میں کھڑے ہوکر اس بارے میں کہا ہے۔ وزیر بلدیہ کے سامنے بھی اس بات کو رکھا گیا ہے۔ اسی طرح واٹر ورکس کے ایم ڈی کے سامنے بھی اس بات کو رکھا گیا ہے کہ اس کام کو کیا جانا چاہئے۔ ہر چار پانچ دن میں ایک مرتبہ واٹر سپلائی ہونے سے کیسا ہوگا؟ میرا حلقہ اسمبلی قلب شہر میں واقع ہے۔ ایک علاقہ ہے جس کا نام آزا پہاڑ ہے جہاں ایک ذخیرۂ آب کے لئے ہم نے حکومت کو تجویز دی ہے۔ جب تک وہاں اس کی تعمیر نہیں ہوگی، میرے حلقہ میں یہ مسئلہ برقرار رہے گا۔ میں آپ کے ذریعہ وزیر بلدیہ سے گزارش کرنا چاہتا ہوں کہ جو تجاویز ہم نے حکومت کو دی ہیں جس میں پانی کے لائنس کو ترقی دینا ہے، ذخیرۂ آب کی تعمیر کرنا ہے، آلودگی کو دور کرنا ہے اور جتنے بھی مسائل ہیں، یہ نہ صرف میرے حلقہ اسمبلی بلکہ تمام حلقوں میں ہیں۔ میں آپ سے گزارش کروں گا کہ آپ فوری ان تمام کاموں کو کروائیے۔ اب موسم گرما شروع ہورہا ہے۔ آپ اضافی واٹر ٹینکرس کا انتظام کیجئے۔ اسی طرح ایک علاقہ ہے جس کا نام گنذا شاہ بابا ہے جہاں پر اوپر کے علاقہ کا نام آزا پہاڑ ہے، وہاں پر پانچ سو مکانات ہیں جبکہ وہاں پر ایک بھی پانی کی لائن نہیں ہے۔ وہاں پر اضافی ٹینکرس کا بھی انتظام نہیں کیا جارہا ہے۔ میں نے جو بھی کہا ہے، میں گزارش کرتا ہوں کہ آپ فوری ان تمام چیزوں پر عمل آوری کیجئے۔ شکریہ۔

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, సభలో హరీష్‌రావుగారు ఉంటే బాగుంటుంది ఎందుకంటే వారి శాఖకు సంబంధించిన అంశాన్ని నేను మాట్లాడబోతున్నాను. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి అనేక సందర్భాలలో ఈ వేదిక ద్వారా మేము కోరుతూ డిమాండ్ చేయడం జరిగింది. చిన్న కాళేశ్వరం పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ప్రభుత్వం ప్రధానమైన కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో కంప్లీట్ చేసినప్పటికీ మా ప్రాంతానికి సంబంధించిన భూములు, వనరులన్నీ పోయాయి. మా ప్రాంతానికి సంబంధించిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఎందుకు చిన్న చూపు చూస్తున్నారు? మా ప్రాంత ప్రజలందరూ ఆవేదనకు గురవుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం గౌరవ మంత్రి హరీష్‌రావుగారి చొరవతో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో రెవ్యూ పెట్టడం జరిగింది. ఆరు నెలలలోపు పూర్తి చేయమని మంత్రిగారు కచ్చితంగా నిర్దేశం ఇచ్చారు. కానీ నేటి వరకు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉంది. అనేక సందర్భాలలో చెబుతూ ఉన్నప్పటికీ నా ప్రాంతానికి సంబంధించి ప్రభుత్వం మొదలు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాలైన నాలుగు మండలాలకు సంబంధించిన నీళ్లను ఇవ్వలేకపోతున్నారన్న బాధను వ్యక్తం చేస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. ఎందుకంటే మరో మూడు నెలల్లో వర్షాకాలం రాబోతున్నది. అనేక చెరువులకు సంబంధించిన పనులు యథావిధంగా ఎక్కడి వేసిన గొంగళి అన్నట్లుగా అక్కడే ఉన్నాయి. ప్రాజెక్టుకు సంబంధించిన కాంట్రాక్టర్లు పనులు చేపట్టడం లేదు. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున రెవ్యూ చేపట్టి, అదేశాలు ఇవ్వండి. చిన్న కాళేశ్వరం పనులను పూర్తి స్థాయిలో పూర్తి చేసే కార్యక్రమం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

12.10 మ. రెండవది, మేడిగడ్డ అన్నారం బ్యారేజికి సంబంధించి లిఫ్ట్ చేసే కార్యక్రమంలో అనేక గ్రామాలు

ముంపుకు గురవుతున్నాయి. సుమన్ గారికి కూడా తెలుసు. వారి గ్రామాలకు సంబంధించి అనేక మంది రైతులు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో చూస్తున్నారు. మా గ్రామాలు సూరారం, బెగ్లూరు, బ్రాహ్మణపల్లి, మహదేవ్‌పూర్, అన్నారం, దామరకుంట, విలాసాగర్‌కు సంబంధించి గంగారం, ఇటువైపు అన్నారం బ్యారేజీలు నిండినప్పుడల్లా ఆరెండ, వెంకటాపూర్, మల్లారం గ్రామాలకు సంబంధించిన రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఆ భూసేకరణ చేసి వారిని ఆదుకునే కార్యక్రమం చేసి, కంపెన్సేషన్ ఇవ్వమని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, ప్రభుత్వం ఏ ప్రాజెక్టును కూడా చిన్న చూపు చూడదు. ఇన్‌ఫ్యాక్ట్ చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనుమతులు రాలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పర్యావరణ అనుమతులు, అటవీ అనుమతులన్నీ తీసుకురావడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అక్కడ ఏదైనా డిలే ఉంటే, కచ్చితంగా ఈరోజు ఇరిగేషన్ మీద పద్దు ఉంది, రెవ్యూ కూడా ఉంది. అధికారులందరూ కూడా వస్తారు. టీ బ్రేక్‌లో మీరిచ్చిన టైంలో కచ్చితంగా గౌరవ సభ్యులను పిలిచి, అధికారులకు తగిన ఆదేశాలిచ్చి దాన్ని పూర్తి ఇస్తాం.

శ్రీ పెద్ది సుదర్శన్‌రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. RMP, PMP డాక్టర్లు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు నిత్యం వైద్యం వెంటనే అందించడంలో ముందు వరుసలో ఉన్నారు. గతంలో వారికి విడతల వారీగా శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్‌లు ఇష్యూ చేయడం జరిగింది. ఆ తర్వాత ప్రత్యేక కారణాల వల్ల అది వాయిదా పడినట్లు వార్తా పత్రికల్లో చూడటం జరిగింది. ఇటీవల కాలంలో వాళ్ల యూనియన్ వాళ్లంతా రెప్రజంట్ చేస్తున్నారు. గౌరవ ఆరోగ్య శాఖ కూడా ఇక్కడే ఉన్నారు. ప్రభుత్వం ఇప్పుడు వేలాది పోస్టులను భర్తీ చేస్తుంది కాబట్టి అందులో కొంతమంది అర్హత కలిగిన వారు, సీనియారిటీ ఉన్నవాళ్లు ఉంటారు లేదా వైద్య సేవల్లో ఇతరత్రా పద్దతుల్లో ఉపయోగపడిన వాళ్లు ఉంటారు. తెలంగాణ రాష్ట్రంలో వైద్య సేవల్లో అనేక సంస్కరణలు వస్తున్నాయి కాబట్టి ఏదో ఒక పద్ధతిలో వారికి ప్రత్యేకమైన గుర్తింపు ఇచ్చి, శిక్షణ ఇచ్చి, ప్రోత్సాహకం ఇచ్చి వారి సేవలను సద్వినియోగపరచుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

శ్రీ టి. హరీష్ రావు :- గౌరవ సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి గారు చెప్పిన RMP, PMP డాక్టర్ల ఇష్యూ ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే గౌరవ సభ్యులను పిలిచి మీటింగ్ పెట్టి, దానికి ఒక పరిష్కారం తేవడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ :- అధ్యక్షా, గౌరవ మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్ గారికి సంబంధించిన ఇష్యూ ఇది. మరిపెడ ఇప్పుడు మున్సిపల్ కేంద్రం, మండల కేంద్రంగా ఉన్నది. గతంలో పంచాయతీ సమితీ కేంద్రం, తాలుకా కేంద్రంగా ఉండేది. సుమారు 30 వేల జనాభా ఉన్న పట్టణం NH-563, NH-365 పట్టణం గుండా పోతుంది. కాని ఇప్పుడు అక్కడ ఒక PHC మాత్రమే ఉంది. దీనికి సంబంధించి ఎన్నో సార్లు కూడా గౌరవ మంత్రి గారిని అడిగాను. ఈ PHC ని వంద పడకల ఆసుపత్రి చేయాలి. ఎంతో మంది ప్రమాదాలకు గురైనప్పుడు అటు ఖమ్మం, మహబూబాబాద్ పోవాలంటే ప్రాణ రక్షణ చేయలేక పోతున్నాం. ప్రాణాలు పోతున్నాయి. కాబట్టి ఇక్కడ వంద పడకల ఆసుపత్రి ఉన్నట్లయితే ఎంతో మందికి మేలు జరిగే అవకాశముంటుంది. కాబట్టి ఆ PHCని వందల పడకల ఆసుపత్రిగా చేయవలసిన అవసరముంది.

ఇదేకాకుండా నర్సింహులపేట మండలంలో PHC లేదు, అక్కడ హెడ్‌క్వార్టర్‌లో కూడా లేదు. కాబట్టి అక్కడ PHC అడుగుతున్నారు. అదేవిధంగా బల్లాల PHC ఎప్పుడో 1964లో మంజూరైంది. అప్పుడు కట్టిన బిల్డింగు శిధిలా వస్థలో ఉన్నది కాబట్టి PHC నడవడం లేదు. ప్రస్తుతం వేరే మామూలు కిరాయి ఇంట్లో నడుస్తున్నది. అక్కడ బిల్డింగ్ కట్టవలసిన అవసరముంది. అదేవిధంగా డోర్నకల్‌లో 30 పడకల ఆసుపత్రి ఎప్పుడో 1991లో మంజూరైంది. దాంట్లో కావలసిన సిబ్బంది గాని, మౌలిక సదుపాయాలు గాని ఇవ్వలేదు. ఈ నాలుగు విషయాల గురించి ఇప్పటికే గౌరవ

ముఖ్యమంత్రి గారికి మరియు గౌరవ మంత్రి హరీష్ రావు గారికి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. తప్పని సరిగా వాటిని ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, సీనియర్ శాసనసభ్యులు, పెద్దలు రెడ్యానాయక్‌గారు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాం. వారు గతంలో కూడా నా దృష్టికి తీసుకువచ్చారు. ఈ డోర్నకల్ ఆసుపత్రి స్థాయిని పెంచేది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అదేవిధంగా బల్వాల PHC బిల్డింగ్ గురించి కూడా ప్రభుత్వం పాజిటివ్‌గా కన్సిడరేషన్‌లో ఉందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ బిగాల గణేష్‌గుప్తా :- అధ్యక్షా, మొన్న ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ పట్టణంలో విశేష సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించినప్పుడు వారు ఒక విషయాన్ని ప్రభుత్వానికి తమరి ద్వారా చెప్పాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కావచ్చు, వాలంటరీ రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కావచ్చు. వాళ్లకు కూడా రావాలని కోరుతున్నారు. ఒకవేళ ఆరోగ్యరీత్యా గాని, ఇతరత్రా సమస్యల వల్ల వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నట్లయితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నారు.

అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో విశేష సేవలందించిన నర్సులు, డాక్టర్లకు సన్మానం చేసిన రోజు స్టాఫ్ నర్సులు, కాంట్రాక్ట్ బేసిస్‌లో చేస్తున్న వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని అడిగారు. కాని ఇప్పటికే ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకున్నది. వారి తరపున గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు గణేష్ గుప్తా గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాం.

శ్రీ దుర్గం చిన్నయ్య :- ధన్యవాదాలు అధ్యక్షా. నా నియోజకవర్గం బెల్లంపల్లిలో ఒక పాలిటెక్నిక్ కాలేజీ ఉంది. మా ప్రాంతంలోగాని ఆసిఫాబాద్ మరియు మంచిర్యాల జిల్లాల్లో ఎక్కడా కూడా ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ లేదు. ఇంజనీరింగ్ చదువుకోవాలంటే వరంగల్ గాని, హైదరాబాద్ గాని రావలసిన పరిస్థితి ఉంది. మా బెల్లంపల్లి పరిస్థితి ఏమిటంటే, సింగరేణికి సంబంధించిన భవనాలు గాని, గతంలో మెడికల్ కాలేజీ మంజూరై అది ఏదో కారణం చేత క్యాన్సిల్ అయింది. అక్కడ కన్‌స్ట్రక్షన్ జరిగిన భవనాలు ఉన్నాయి. ఫ్యాకల్టీ ఉంది. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అక్కడ ఉన్న భవనాలు గాని, ఫ్యాకల్టీ గాని ఉన్నది కాబట్టి దయచేసి అక్కడున్న పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కాలేజీగా అప్‌గ్రేడ్ చేయవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రి గారిని మరియు గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాం.

جناب سید احمد پاشاہ قادری(JANAB SYED AHMED PASHA QUADRI): اسپیکر صاحب! رمضان کا مقدس مہینہ آنے والا ہے۔ میری آپ کے ذریعہ وزیر بلدیہ سے گزارش ہے کہ ساؤتھ زون میں اور خصوصاً حلقہ اسمبلی یاقوت پورہ میں روزانہ شٹ ڈاؤن ہوتا ہے اور دو دو، تین تین گھنٹے لائٹ بند ہوتی ہے۔ رمضان سے پہلے کچھ ایسا کام کیا جائے کہ رمضان میں بلا وقفہ برقی کی سربراہی کو یقینی بنایا جائے اور خصوصی انتظامات کے لئے محکمہ برقی کو ہدایت دی جائے۔ اسی طرح صاف صفائی کا مسئلہ بھی ہے کہ وہ ساؤتھ زون اور خصوصاً یاقوت پورہ میں برابر نہیں ہے کیونکہ وہاں پر اسٹاف برابر نہیں ہے۔ کئی برسوں سے وہاں پر تکلیف ہے۔ آپ اس مسئلہ کو حل کیجئے کیونکہ وہاں پر صفائی اور کچرے کی نکاسی برابر نہیں ہوتی ہے۔ لوگوں کو روزانہ گندگی میں رہنا پڑتا ہے۔ اس کے لئے ایک میٹنگ طلب کرتے ہوئے اسٹاف کو بڑھانا چاہئے اور صاف صفائی کا بہتر سے بہتر انتظام کیا جانا چاہئے۔ اگر یہ کام رمضان سے پہلے ہو جائے تو رمضان کے مہینہ میں تمام لوگوں کو سہولت ہوگی۔ شکریہ۔

جناب اے اندرا کرن ریڈی(JANAB ALLOLLA INDRA KARAN REDDY): احمد پاشاہ قادری صاحب نے جو کہا اس کو نوٹ کرلیا گیا ہے۔ وہ متعلقہ منسٹر کو بھیج دیا جائے گا۔

12.20 మ. **శ్రీ చెన్నమనేని రమేష్** :- అధ్యక్షా, భారతదేశం మొత్తంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో సహకార సంఘంలో విద్యుచ్ఛక్తి సంస్థ చాలా గొప్పగ నడుస్తోంది. మూడు లక్షల మంది వినియోగదారులు గల సంస్థ అది. వినియోగదారులకు అన్ని సేవలను Cooperative Electric Supply Society (CESS) ద్వారా గొప్పగా జరుపుకుంటున్నాము. 1971వ సంవత్సరంలో అప్పటి శాసన సభ్యులు చెన్నమనేని రాజేశ్వరరావు గారు సెస్ సంస్థను స్థాపించారు. ఇప్పుడు దానికి సంబంధించిన ఆస్తులను కాపాడడం, కొత్త ప్రణాళిక వేయడం మరియు వాటిని పునరుద్ధరించే విధంగా మూడు వందల నుండి నాలుగు వందల కోట్ల రూపాయలు బకాయిలు ప్రభుత్వం సెస్ సంస్థకు ఇవ్వాల్సిన అవసరం ఉంది. సెస్ యొక్క గొప్ప సేవలను రాజన్న సిరిసిల్ల జిల్లాలో పటిష్టం చేసి ముందుకు తీసుకువెళ్లే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలోని రెండు మండలాలు జగిత్యాల జిల్లాలో ఉన్నాయి అవి బోర్డు పరిధిలో ఉన్నాయి. అక్కడికి వెళ్లితే ఉన్న వ్యత్యాసం కళ్లకు కట్టినట్లు కనబడుతోంది. కాబట్టి, ఈ సెస్ సంస్థ యాభైవ సంవత్సరం పండుగ జరుపుకుంటున్న సందర్భంలో మరొక యాభై సంవత్సరాలు సెస్‌ను కాపాడుకునే విధంగా చూడాలని కోరుతున్నాను. భారతదేశంలో ఎక్కడా కూడా లేదు. కేవలం మన రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న ఈ సెస్ సంస్థ బకాయిలు చెల్లించి, కొత్తగా ప్రణాళికలు వేసి, పునరుద్ధరించి పటిష్టం చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు :- అధ్యక్షా, మధిర శాసనసభ నియోజకవర్గంలో మున్నేరు నదిపైనఆనకట్టని 2013-14వ సంవత్సరంలో ముదిగొండ మండలం పండేగుపల్లి దగ్గర మొదలు పెట్టడం జరిగింది. మున్నేరు జలాలు కృష్ణానదిలో వృధాగా పోతున్నాయి. ఆనకట్ట నిర్మించి లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ ద్వారా ఇటు ముదిగొండ మండలానికి, చింతకాని మండలానికి నీళ్లు ఇచ్చేటట్లుగా మొదలు పెట్టిన ఆ ప్రాజెక్టుని గత ఎనిమిది సంవత్సరాలుగా పూర్తి చేయకుండా వదిలివేయడం వల్ల పెద్ద ఎత్తున నష్టం జరుగుతోంది. కేవలం చెక్ డ్యాముల వరకే పరిమితం కాకుండా ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇంటర్- స్టేట్ పర్మిషన్ కూడా తీసుకోవడం జరిగింది. అలాగే హైడ్రలాజికల్ క్లియరెన్స్ కూడా ఉంది. జనరల్‌గా హైడ్రలాజికల్ క్లియరెన్స్ పొంది, ఇంటర్‌స్టేట్ పర్మిషన్ పొంది ఉన్న ఈ ప్రాజెక్టును వదిలివేయడం వల్ల తెలంగాణ ప్రజలకు చాలా నష్టం జరుగుతుంది కాబట్టి, దయచేసి ఈ ప్రాజెక్టును వెంటనే చేపట్టవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

అలాగే ఇంకొక విషయం తమరి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. సాధారణంగా జీరో అవర్‌లో చేపట్టిన ప్రశ్నలకి తరువాతనైనా సమాధానాలు గౌరవ సభ్యులకు వ్రాసి పంపించాలని తమరు ఇప్పటికే చాలాసార్లు ప్రభుత్వానికి చెప్పారు. కానీ ఇంతవరకు అటువంటి సమాధానాలు రావడం లేదు. తప్పనిసరిగా వ్రాతపూర్వకంగా సమాధానాలు పంపించవల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని సంబంధిత అధికారులు, మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ జి. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25వేల మంది వీఆర్ఏలుగా పని చేస్తున్నారు. వారికి పే స్కేలు ఇంతవరకు ఇవ్వలేదు. పే స్కేలు ఇవ్వకపోవడం వల్ల వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వారు రాత్రింబవళ్లు పనిచేస్తుంటారు. వారికి పే స్కేలు ఇవ్వడం అవసరం. వీఆర్ఏలుగా పని చేస్తున్న వారిలో ఎవరైనా వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుంటే, వారి స్థానంలో తగిన అర్హతలు కలిగి ఉన్న వారి వారసులకు సదరు పోస్టు ఇవ్వాలని కోరుతున్నాను. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఇది వీఆర్ఏలకు కూడా వర్తింప చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రివర్యుల దృష్టికి సదరు విషయాన్ని తీసుకువెళతాము.

శ్రీ జి. సాయన్న :- అధ్యక్షా, సికింద్రాబాదు కంటోన్మెంట్ జోన్‌లోని రహదారుల మూసివేత గురించి ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. ప్రతిరోజు స్కూల్ పిల్లలు, ఉద్యోగులు మరియు ఇతరమైన వ్యక్తులు బయటికి వెళ్లాలన్నా, రావాలన్నా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అల్వాల్, మల్కాజ్‌గిరి మరియు చుట్టు ప్రక్కలగల ప్రాంతాలకు వెళ్లాలన్నా నడి మధ్యలో ఉన్న కంటోన్మెంట్‌ను దాటుకుని వెళ్లాలి. అక్కడి మిలిటరీ అధికారులు మనం భారతదేశ భూభాగంలో లేనట్లుగా వ్యవహరిస్తూ మన సివిలియన్స్‌ను చాలా బాధపెడుతున్నారని గౌరవ మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకంటే మేము ఇంతకు ముందు చాలా సంఘటనలు చూశాము. ప్రసవానికి వెళ్లిన మహిళలకు కూడా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇదే బాధతో మన మంత్రిగారు మనమందరం చెప్పిన మీదట గౌరవ కేంద్ర మంత్రిగారు కాస్త వివరణ ఇచ్చారు. మన ప్రభుత్వానికి మిలిటరీ అంటే చాలా గౌరవం ఉంది. చైనా మరియు భారతదేశ బార్డర్‌లో కల్నల్ సంతోష్‌బాబు చనిపోయిన తరువాత ఆయన కుటుంబానికి మూడు కోట్ల రూపాయలు, అలాగే అతని భార్యకి డెప్యూటి కలెక్టర్ పోస్టు ఇవ్వడం జరిగింది. అలాగే ఉత్తరాఖండ్ రాష్ట్రంలో చనిపోయిన భారత జవాన్లకు స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారే వెళ్లి మనిషికి పది లక్షల రూపాయలు ఇవ్వడం జరింది. రక్షణ శాఖ మంత్రివర్యులు రహదారులు మూసివేయవద్దని చెప్పినా కుడా లోకల్ అధికారులు ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తూ మూసివేయడం జరిగింది. చర్చికి కూడా పోనివ్వకపోవడం లాంటివి చేస్తున్నారు. లాల్‌బజార్‌లోని గుడి కరోన సమయంలో మూసివేయడం జరిగింది. ఆ గుడికి పోనివ్వాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నాగాని ప్రజలను పోనివ్వడం లేదు. కాందిశీకులను చూసినట్లు, వేరే దేశం నుంచి వచ్చిన వారిని చూసినట్లుగా మనల్ని ఎందుకు చూడాలని నేను కోరుతున్నాను. మనం మిలిటరీ అధికారులను చాలా గౌరవిస్తాం. వారు మన దేశ రక్షణకు చాలా అవసరం. కొంత మంది విపక్షాల వారు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. పౌర, సైనిక అనుసంధాన కమిటీ ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వారిని పిలిపించి మాట్లాడాలని, ఇక ముందు అలా జరగకుండా చూడాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని సంబంధిత అధికారులు మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళతాము.

శ్రీ శానంపూడి సైదిరెడ్డి :- అధ్యక్షా, మా నియోజకవర్గంలో పులిచింతల ప్రాజెక్టు నిర్మించి చాలా సంవత్సరాలైనా, అప్పటి ఆంధ్ర ప్రభుత్వ హయాంలో వివక్షకు గురైంది. ఈ ప్రాజెక్టు కింద ముంపు గ్రామాలన్ని మా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోనివే. మొన్న పులిచింతల ప్రాజెక్టు ఫుల్ ట్యాంక్ లెవల్‌కి వచ్చినప్పుడు దాదాపు 1118 ఎకరాలు అదనంగా మునిగాయి. దాని గురించి రెండు మూడు పర్యాయాలు విన్నవించాము, దాని గురించి ఇంకా ఎలాంటి సమాచారం లేదు. అప్పటిలో భూ సేకరణ విషయంలో మరియు పరిహారం విషయంలో ఆంధ్రవారు వివక్షకు గురి చేశారు. ఆ తరువాత శాసన సభ్యులుగా ఎన్నికైన వారు మునగని వాటికి డబ్బులిచ్చారు, మునిగే వాటికి డబ్బులివ్వలేదు. ఇంకొక్క ముఖ్యమైన విషయమేమంటే బుగ్గమాదారం, వజినేపల్లి అనే గ్రామాలు పులిచింతల ప్రాజెక్టుకి దిగువనఉన్నాయి. అయితే వాటిని ముంపు గ్రామాల కింద తీసుకోలేదు. ప్రాజెక్టు ఫుల్ ట్యాంక్ లెవల్‌కి వచ్చి వరద నీటిని వదులుతున్న సందర్భంలో దాదాపు గత మూడు సంవత్సరాలుగా ఏడు వందల ఎకరాలు మొత్తం కొట్టుకుపోతున్నాయి. దానిని మంత్రిగారికి చూపించడం జరిగింది. ఒక్కొక రైతు ఎకరానికి సంవత్సరానికి లక్ష రూపాయలు నష్టపోతున్నారు. కొంత మందికి పులిచింతల ప్రాజెక్టులో అసలు భూమి లేకుండా పోయింది. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు, ఇంకా రావాల్సిన ప్యాకేజీలు చాలా ఉన్నాయి. కాబట్టి పులిచింతల ప్రాజెక్టు గురించి గౌరవ మంత్రి వర్యులు సమీక్ష నిర్వహించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని సంబంధిత అధికారులు మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళతారు.

12.30 మ. **శ్రీమతి బానోతు హరిప్రియ** :- అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు అందరూ కలిసే ఉంటున్నారు. 1970వ సంవత్సరం కంటే ముందు నుంచి ఉన్న వారి భూములకు సంబంధించి పట్టాలున్నాయి. గత అయిదారు తరాల నుంచి వారు అక్కడే నివసిస్తున్నప్పటికీ వారు ఇండ్ల నిర్మాణాలు చేసుకుంటుంటే ఇంటి నంబర్లు, కరెంటు మీటర్లు ఇవ్వడం లేదు. కాబట్టి వారికి ఇంటి నంబర్లతోబాటు కరెంటు మీటర్లు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న వారు గౌరవ ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేసిన డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతోబాటు గిరిజనేతరులు కూడా నివసిస్తున్నందున ఏజెన్సీ ప్రాంతాలకు కేటాయించే డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించి గిరిజనేతరులకు కూడా కేటాయించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, గౌరవ ఇల్లందు శాసనసభ్యురాలు హరిప్రియ గారు ఏజెన్సీ ప్రాంతం గురించి ప్రస్తావించిన అంశాలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

డా.మెతుకు ఆనంద్:-అధ్యక్షా, నా ప్రశ్న సంక్షేమ శాఖల మంత్రులకు సంబంధించినది. గౌరవ ముఖ్యమంత్రిగారు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం వలన ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ గురుకులాలకు సంబంధించిన విద్యార్థులు భారతదేశంలోని చాలా ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలలో సీట్లు సంపాదించడం జరిగింది. అలాగే ఢిల్లీ యూనివర్సిటీలో కూడా చాలా మంది గురుకుల విద్యార్థులు సీట్లు సంపాదించారు. తెలంగాణ ప్రభుత్వం వారికి చక్కగా అకామడేషన్ ప్రొవైడ్ చేసిన తరువాత వారందరూ చక్కగా చదువుకునేవారు. కానీ కరోనా మహమ్మారి సందర్భంలో విద్యాసంస్థలన్నీ మూతపడటంతో విద్యార్థులందరూ వారి వారి ఇండ్లకు వెళ్లడం జరిగింది. ఇప్పుడు కరోనా తగ్గిన నేపథ్యంలో విద్యా సంస్థలన్నింటిని తెరిచినప్పటికీ అకామడేషన్ సౌకర్యాన్ని కల్పించనందున పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ విద్యార్థులకు అకామడేషన్ సౌకర్యం వీలైనంత త్వరగా కల్పించాలని విద్యార్థులు కోరుకుంటున్నారనే విషయాన్ని నేను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగినందున వీలైనంత తొందరగా ఆ పేద విద్యార్థులకు అకామడేషన్ సౌకర్యాన్ని మళ్లీ తిరిగి పునరుద్ధరించాలని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఆనంద్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ నోముల భగత్:- అధ్యక్షా, మా దగ్గర తిరుమలగిరి ప్రాంతలో గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్నారు. అక్కడ నూతనంగా పిహెచ్‌సిని ఏర్పాటు చేయాలని గతంలో కూడా ఆరోగ్య శాఖామాత్యులను కోరడం జరిగినందున వెంటనే నూతన పిహెచ్‌సిని ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే హాలియా దాదాపు నాలుగు మండలాలకు సెంటర్‌గా ఉంటుంది. మా దగ్గరి నుంచి పోస్టుమార్టం కోసం పక్క నియోజకవర్గంలోని హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లాల్సి వస్తున్నది. దీనికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా హామీ ఇచ్చారు. కాబట్టి మా దగ్గర ఉండే కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 30 బెడెడ్ చేయడంతోబాటు పోస్టుమార్టం సౌకర్యం కూడా కల్పించాలి. వీటి ఏర్పాటుకు భవనాలు కూడా సిద్ధంగా ఉన్నందున కేవలం సిబ్బందిని మాత్రమే నియమించాల్సి ఉన్నది. అలాగే పెద్దవూరులోని పిహెచ్‌సి సెంటర్ చాలా పురాతనమైనది కాబట్టి దానికి రిపేర్లు చేయించాల్సిందిగా ఆరోగ్య శాఖామాత్యులను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు నోముల భగత్‌గారు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి:-అధ్యక్షా, నా ప్రశ్న వ్యవసాయ శాఖామాత్యులకు సంబంధించినది. ఇందాక వ్యవసాయ శాఖ మంత్రిగారు మాట్లాడుతూ ఎక్కడైనా వంద ఎకరాల భూమి అందుబాటులో ఉన్నట్లైతే అక్కడ రీసర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలనే యోచనలో ప్రభుత్వమున్నదని చెప్పారు. నా నియోజకవర్గంలోని తరిగొప్పుల మండలంలో వందెకరాల భూమి నాలుగు జిల్లాలకు సరిహద్దులైన జనగామతోబాటు పాత కరీంనగర్, సిరిసిల్ల, సిద్ధిపేట, హన్మకొండ మధ్యలో వంద ఎకరాల భూమి సిద్ధంగా ఉన్నది. అక్కడ అగ్రికల్చరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తారా లేదంటే ఆయిల్ పామ్ రీసర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారా అనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే మేం స్వాగతిస్తామని తెలియజేసుకుంటూ అక్కడ ఏమైనా సమస్యలుంటే కూడా దగ్గరుండి పరిష్కరించి ప్రభుత్వానికి హ్యాండోవర్ చేస్తానని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి :- అధ్యక్షా, సదరు ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. కేంద్రం నుంచి ఆయిల్‌పామ్ రీసర్చ్ సెంటర్ ఏర్పాటుకు మంజూరు వస్తే తప్పనిసరిగా పరిశీలిస్తాము. సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ రమావత్ రవీంద్ర కుమార్ :- అధ్యక్షా, నా ప్రశ్న రవాణా శాఖ మంత్రి గారికి సంబంధించినది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలోని లారీల ఓనర్లు ఎవరైతే ఉన్నారో వారందరూ వివిధ బ్యాంకులలో, ప్రైవేటు ఫైనాన్సు సంస్థలలో అప్పులు తెచ్చి లారీలు కొనుగోలు చేసుకొని నడుపుకుంటున్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక సంవత్సర కాలంపాటు వారికి ఎలాంటి బార్డర్ పర్మిట్ లేకుండా లారీలు నడిచేవి. కానీ ఈ మధ్య కాలంలో కౌంటర్ సిగ్నేచర్ లేకపోవడం వలన సింగిల్ పర్మిట్ రాకపోవడం వలన మన లారీలు ఆంధ్ర రాష్ట్రంలోకి వెళ్లినప్పుడు ఒకొక్క ట్రిప్పుకు రూ.1600 చెల్లించాల్సి రావడంతోబాటు గంటల తరబడి వెయిట్ చేయాల్సి వస్తున్నది. కాబట్టి లారీల ఓనర్లకు ఈ భారం చాలా అత్యధికంగా ఉన్నది. సంవత్సరానికి అయిదు వేల రూపాయలు పర్మిట్ కోసం చెల్లిస్తే మన లారీలన్నీ ఆంధ్ర రాష్ట్రంలోకి ప్రవేశించేటట్లుగా అనుమతులు ఇవ్వాలి. దీంతోబాటు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, దేవరకొండలు బార్డర్ ప్రాంతాలు కాబట్టి లారీ ఓనర్లందరూ ఇబ్బంది పడుతున్నందున వెంటనే సదరు పర్మిషన్ ఇప్పించడానికి గౌరవ మంత్రిగారు ప్రయత్నం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ గారు లారీ ఓనర్లకు సంబంధించిన సింగిల్ పర్మిట్ గురించి అడిగారు, నోట్ చేసుకున్నాము.

శ్రీ జి. జైపాల్ యాదవ్:-అధ్యక్షా, నా ప్రశ్న గిరిజన శాఖకు సంబంధించిన ప్రశ్న. మా కల్వకుర్తి నియోజకవర్గంలో ఏడు మండలాలు, రెండు మునిసిపల్ పట్టణాలున్నాయి. 212 ఎస్.టి లంబాడా తండాలున్నాయి. అందులో 54 కొత్త ఎస్.టి గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. ఇక్కడ సుమారు 50వేల నుంచి 60వేల జనాభా ఉంటుంది. ఈ తండాలు సుదూర ప్రాంతంలో ఉన్నందున మౌలిక సదుపాయలు గాని కనీస అవసరాలైన రవాణా, రోడ్లు, ఎడ్యుకేషన్, వాటర్, ఎలక్ట్రిసిటీ, అంగన్‌వాడీలకు భవనాల వంటివి కొత్తగా ఏర్పాటైన గ్రామపంచాయతీలలో లేవు. దీనికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారికి, సంబంధిత శాఖ మంత్రి గారికి ఒక రెప్రజెంటేషన్‌ను ఇవ్వడం జరిగింది. శాసనసభలో సబ్‌ప్లాన్ కింద ప్రతిపాదించిన 12వేల750 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మా కల్వకుర్తి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఒక పైలట్ ప్రాజెక్టుగా గిరిజనుల అభివృద్ధి కొరకు ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంటు పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. తప్పకుండా ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు జైపాల్ యాదవ్‌గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారికి అందజేయడం జరుగుతుంది.

శ్రీ బాపూరావు రాథోడ్:- అధ్యక్షా, నా నియోజకవర్గంలో తొమ్మిది మండలాలు ఉన్నప్పటికీ ఏ ఒక్క మండలంలో కూడా డిగ్రీ కళాశాల లేదు. మేం గతంలో బోథ్ నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం పదెకరాల భూమిని అప్పగించాము. కాబట్టి అక్కడి ఆడబిడ్డలకు డిగ్రీ చదువుకునేందుకు వీలుగా డిగ్రీ కళాశాలతోబాటు ఒక ఫైర్ స్టేషన్‌ను కూడా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు బాపూరావు గారు ప్రస్తావించిన అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ కాలె యాదయ్య :- అధ్యక్షా, మా చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్, శంకర్‌పల్లిలోని రైతులు బ్రతకడానికి ప్రభుత్వం అసైన్‌మెంటు భూమి ఇచ్చినా దానిని HMDA వాళ్లు తీసుకున్నారు. రైతులు కాస్తు చేసుకుంటున్న భూమిని వాళ్లకే తిరిగి ఇవ్వాలని కోరుతున్నారు. ఎందుకంటే సదరు రైతులందరూ ఆ భూమి మీద ఆధాపడి జీవనం కొనసాగిస్తుంటారు. చిలుకూరులోని సర్వే నెం. 632లో 58 ఎకరాల భూమి ఉన్నది. కాబట్టి వారికి న్యాయం చేయాలి. అదే విధంగా మోఖిలా గ్రామంలోని రైతులకు కేటాయించిన అసైన్‌మెంటు భూమిని HMDA స్వాధీనం చేసుకోవడానికి చూస్తున్నది. అదే విధంగా అజీజ్‌నగర్‌లో ఆరెకరాల భూమిని నాలుగు గ్రామాలకు పౌల్ట్రీఫాముల ఏర్పాటు కోసం ఇవ్వడం జరిగింది. వీరితోపాటు అసైన్‌మెంటు భూమి ఇచ్చిన గ్రామాల రైతులు లబ్ధిదారులే అయినందున లబ్ధి పొందుతున్నారు కాబట్టి మిగతా రైతులు కూడా అదే మాదిరిగా లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలి. నవాబ్‌పేట మండలంలో దాదాపు 450 ఎకరాల భూమికి సంబంధించి గతంలో పాత పాస్ పుస్తకాలు ఉన్నప్పటికీ కొత్త పాస్ పుస్తకాలను సుమారు 200 మందికి ఇవ్వలేదు. వీరికి కూడా వీలైనంత తొందరగా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు కాలె యాదయ్య గారు ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

12.40 మ.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ آنے والا مہینہ رمضان کا ہے۔ مسلمانوں کی سال میں تین جاگنے کی راتیں ہوتی ہیں، ایک شب معراج، ایک شب براءت اور ایک شب قدر۔ ان راتوں میں مسلمان نہ صرف عبادت کرتے ہیں بلکہ اس کے بعد کے دن روزہ بھی رکھتے ہیں۔ ابھی کچھ دن پہلے شب معراج منائی گئی۔ میں آپ سے کہنا چاہتا ہوں کہ خاص طور پر میرا حلقہ اسمبلی نامپلی ویسٹ زون میں آتا ہے۔ ہر سال شب معراج میں ہوٹلس رات بھر کھلی رکھی جاتی ہیں لیکن اس مرتبہ نہ صرف ہوٹل والوں کو لے جا کر چالان کیا گیا بلکہ کئی ہوٹل مالکین کے ساتھ تھرڈ ڈگری کی بھی اذیت دی گئی۔ میں آپ سے کہنا چاہتا ہوں کہ کچھ دن بعد شب براءت ہے۔ آپ اس مبارک رات میں ہوٹلس وغیرہ کو رات بھر کھلی رکھنے کے احکامات جاری کیجئے۔ آخر میں میں یہ کہنا چاہتا ہوں کہ ہر سال رمضان میں تلنگانہ میں جہاں جہاں مسلم آبادی ہے، بازار رات بھر کھلے رہتے ہیں۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ اس سال بھی رمضان میں رات بھر بازار اور ہوٹلس کھلے رکھنے کے احکامات جاری کیجئے۔ مسلمان روزہ رکھتے ہیں، ان کو سحری کرنے کا موقع دیجئے۔ آخر میں میں یہ کہنا چاہتا ہوں کہ پولیس والے رات بارہ بجے ہوٹلس بند کروادے رہے ہیں جس سے لوگوں کو تکلیف ہو رہی ہے۔ یہ بڑی اچھی بات ہے۔ لیکن اگر بارہ کے بجائے رات ایک بجے تک ہوٹلس کھلے رکھنے کی اجازت دی جائے تو شہر حیدرآباد میں کوئی بھی ایک بجے کے بعد ہوٹل کھلی نہ رکھے گا۔ آپ اس چیز کو نہ صرف نوٹ کیجئے بلکہ اس کا پورہ پورہ جواب دیجئے۔ آپ کا بہت بہت شکریہ۔

جناب پواڈا اجے کمار(JANAB PUVVADA AJAY KUMAR): جناب جعفر حسین صاحب نے رمضان میں تاجروں کی تکلیف کے بارے میں بتایا ہے۔ ہم نے اس کو نوٹ کرلیا ہے۔ رمضان کے وقت اس مسئلہ کو حل کرنے کے لئے ہم ہوم منسٹر صاحب کو بتادیں گے۔

శ్రీ కె. మాణిక్ రావు :- అధ్యక్షా, నా నియోజకవర్గంలో నారింజ అనే చెరువు ఉంది. దానిని 1972లో నిర్మించడం జరిగింది. వర్షాకాలంలో ఈ చెరువుకి నీరు ఎక్కువ రావడం వల్ల కొంత నీరు చెరువు లీకేజీ కావడం వల్ల, మరికొంత నీరు చెరువు ఓవర్‌ఫ్లో కావడం వల్ల నీరంతా కింద ఉన్నటువంటి కర్ణాటక రాష్ట్రానికి వెళ్లిపోతోంది. ఒకవేళ down stream లో గనుక నాలుగు చెక్‌డ్యాంలు నిర్మిస్తే రైతులకు మేలు అవుతుంది. జహీరాబాద్–బీదర్ హైవే మీద ఉంది. పక్కనే సిద్ధి వినాయక దేవాలయం ఉంది. ఈ దేవాలయాన్ని అంగర్కి

సంకష్టి చతుర్థి నాడు లక్షలాది మంది జహీరాబాద్, బీదర్ నుండి కాలి నడకన వచ్చి సందర్శిస్తుంటారు. కాబట్టి, పక్కనే ఉన్నటువంటి ఈ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌లాగా చేస్తే, అక్కడికి వచ్చే భక్తులకు ఆహ్లాదకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, జహీరాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి అజ్మీరా రేఖా నాయక్ :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. నేను ఒక మహిళా శాసన సభ్యురాలిగా ఉన్నప్పటికీ నా నియోజకవర్గంలో మహిళా డిగ్రీ కళాశాల లేదు. ఖానాపూర్, కడెం, జన్నారం, ఉట్నూర్, పెంబి, దస్రాబాద్ ప్రాంతాల్లో ఎక్కడైనా మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అలాగే 2017లో జన్నారంలో ఐటిఐ కళాశాల మంజూరు అయినప్పటికీ, దానికి నిధులు మంజూరు చేయక పోవడంతో దాని నిర్మాణమే ప్రారంభం కాలేదు. కాబట్టి, వెంటనే ఐటిఐ కళాశాలకు కూడా నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని నా నియోజకవర్గ ప్రజల తరఫున, మహిళల తరఫున తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, నా నియోజకవర్గమైన చెన్నూర్‌లోని మందమర్రిలో డిగ్రీ కళాశాల కావాలనే డిమాండ్ ఎప్పటినుండో ఉంది. నేను ఆ నియోజకవర్గ శాసనసభ్యుడిని అయినప్పటి నుండి దాని గురించి అడుగుతున్నాను. కాబట్టి, వెంటనే దానిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే చెన్నూర్ నియోజకవర్గంలో ఒక పి.జి. కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. చెన్నూర్ దగ్గర సింగరేణివి 70 ఖాళీ క్వార్టర్స్ ఉన్నాయి. అవి దాదాపు 44 ఎకరాల స్థలంలో ఉంటాయి.

మంచిర్యాల, ఆసిఫాబాద్ రెండు జిల్లాల్లో ఎస్సీ/ ఎస్టీల పాపులేషన్ ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతంలో ప్రభుత్వ పి.జి. కళాశాలలు లేవు. ఇక్కడి పిల్లలంతా వరంగల్‌కు గానీ, కరీంనగర్‌కు గానీ, హైదరాబాద్‌కు గానీ వెళ్లి చదువుకోవాల్సి వస్తుంది. అంత దూరం వెళ్లి చదువుకోవాలంటే ఎస్సీ/ఎస్టీలు మరీ ముఖ్యంగా అమ్మాయిలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒక చెన్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 434 విద్యార్థులు చదువుతున్నారు. అందులో అమ్మాయిలే ఎక్కువగా ఉన్నారు. చెన్నూర్‌లోని 44 ఎకరాల ఖాళీ స్థలంలో పి.జి. కళాశాల ఏర్పాటు చేసినట్లయితే ఆసిఫాబాద్, మంచిర్యాల, కాగజ్‌నగర్, చెన్నూర్, మంచిర్యాల నియోజకవర్గాల పేద ఎస్సీ/ఎస్టీ, బిసి అమ్మాయిలకు ఎక్కువ లాభం కలుగుతుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు డిగ్రీ మరియు పి.జి. కళాశాలల ఏర్పాటుకు సంబంధించి ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ గువ్వల బాలరాజు :- అధ్యక్షా, ఈమధ్య కాలంలో ప్రభుత్వం హైదరాబాద్ జిహెచ్ఎంసి ప్రాంతాల్లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడం జరిగింది. అదే మాదిరిగా పేద ప్రజలు నివసిస్తున్నటువంటి గ్రామీణ ప్రాంతాల్లో బస్తీ దవాఖానాల మాదిరిగా పల్లె దవాఖాన లేదా ఏఎన్ఎం సబ్ సెంటర్ల కింద అవకాశం ఉంటే పెద్ద మొత్తంలో మంజూరు చేసి పల్లె దవాఖానాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేమాదిరిగా అచ్చంపేట నియోజకవర్గంలో Mother & Child Health Center మంజూరు అయితే దానిని ఇతర నియోజకవర్గానికి తరలించడం జరిగింది. కాబట్టి వెంటనే, మాకు మరొక Mother & Child Health Center మంజూరు చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఇప్పలపల్లి గ్రామంలో ఈమధ్య కాలంలో ఒకటే కుటుంబంలో ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. అది చాలా వెనుకబడిన

గ్రామీణ ప్రాంతం, కనీసం అక్కడ కమ్యూనికేషన్ కూడా ఉండదు.

అదేవిధంగా, కొండనాగుల, బొమ్మనపల్లి, సిద్ధాపూర్, అచ్చంపేట, అయినోల్, అంబటిపల్లి, తిరుమాలాపూర్, ఇప్పలపల్లి, ఉడిమిల్ల, లక్ష్మాపూర్, చిట్లంకుంట, కుమ్మరోనిపల్లి, అమ్రాబాద్, ఈగలపెంట, రంగాపూర్, గాజర వంటి గ్రామాల్లో పల్లె దావాఖానాలు ఇక్కడ ఏర్పాటు చేసినట్లయితే మా పేద ప్రజలకు న్యాయం జరగడానికి ఆస్కారం ఉంటుంది. పల్లె దవాఖాన అంటారా, సబ్ సెంటర్ అంటారా లేదా పిహెచ్‌సి కింద అవకాశం ఉన్నచోట ఈ దవాఖానాలు మంజూరు చేసినట్లయితే నా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వెనుకబడిన ఎస్సీ/ఎస్టీలను కాపాడటానికి ఆస్కారం ఉంటుంది. ఇదే ఆనవాయితీని రాష్ట్రవ్యాప్తంగా కూడా చేసినట్లయితే బస్తీ దవాఖానాల ఏర్పాటులో ప్రభుత్వానికి ఎలాగైతే మంచిపేరు వచ్చిందో ఈ పల్లె దవాఖానాల ఏర్పాటులో కూడా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది కాబట్టి, వెంటనే ఈ పల్లె దవాఖానాల ఏర్పాటులో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు పల్లె దవాఖానాల ఏర్పాటుకు సంబంధించిన అంశాన్ని ప్రస్తావించారు. ఈ అంశాన్ని సంబంధిత మంత్రి వర్యుల దృష్టికి తీసుకువెళతాను.

శ్రీమతి గొంగిడి సునీత :- అధ్యక్షా, రష్యా మరియు ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం సందర్భంలో ఉక్రెయిన్‌లో వైద్య విద్యను అభ్యసిస్తున్న మన రాష్ట్ర విద్యార్థులను సురక్షితంగా తీసుకువచ్చినందుకు విద్యార్థుల పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఆ విద్యార్థులు తమ చదువుల్ని కొనసాగించాలని అనుకుంటున్నారు. కాబట్టి, ప్రభుత్వం తరఫున ఇక్కడి వైద్య కళాశాలల్లో వారి చదువులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ తూరుపు జయప్రకాశ్ రెడ్డి :- అధ్యక్షా, సంగారెడ్డి నియోజకవర్గానికి హజ్ హౌస్ మంజూరు చేయడం జరిగింది. దానికి ఫౌండేషన్ కూడా వేయడం జరిగింది. ఫౌండేషన్ వేసిన చోట అక్కడి భూమి కొంత డిస్‌ప్యూట్‌లో ఉన్నట్లు తేలింది. తదుపరి దానిని పంచాయతీరాజ్ మరియు వక్ఫ్‌బోర్డ్‌కు సంబంధించిన అధికారులందరూ కలిసి నాల్‌సాబ్ గడ్డ అనే ప్రాంతంలో ఉన్నటువంటి వక్ఫ్‌బోర్డ్ ప్రాంతానికి తరలించడం జరిగింది. ఈ వక్ఫ్‌బోర్డ్ భూమి నాల్‌సాబ్ గడ్డ ప్రాంతంలోని పెద్ద గ్రౌండ్‌లో ఉంటుంది. ఈ నాల్‌సాబ్ గడ్డ ప్రాంతంలో ఇరవై, ముప్పై వేల మంది మైనారిటీ ప్రజలు నివసిస్తుంటారు. ఈ హజ్ హౌస్‌ని దీన్‌దార్ ఫంక్షన్ హాల్‌ను ఆనుకొని ఉన్న ప్రాంతంలో నిర్మించాలని, గ్రౌండ్ మధ్య ప్రాంతంలో నిర్మించకుండా ఆదేశాలివ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే ఈద్గాకు కూడా ప్రహరీ గోడ నిర్మిస్తామని గౌరవ మంత్రివర్యులు శ్రీ టి. హరీష్ రావు గారు మాట ఇచ్చారు. దానికి కూడా రూ.2కోట్లు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు వారి నియోజకవర్గంలోని హజ్ హౌస్ మరియు ఈద్గాకు సంబంధించిన అంశాలను ప్రస్తావించడం జరిగింది. వాటిని నోట్ చేసుకోవడం జరిగింది.

12.50 మ. **శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి** :- అధ్యక్షా, ఇది హోంశాఖకు సంబంధించిన అంశం. నా నియోజకవర్గం భూపాలపల్లి ఈరోజు జిల్లా కేంద్రం అయింది. అక్కడ ఉన్న పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడానికి ఒక రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా ఆ ప్రాంతంలో ట్రాఫిక్ కూడా విపరీతంగా పెరిగిపోయింది. ట్రాఫిక్‌ను నియంత్రించడం కొరకు ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ని కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ములుగు, భూపాలపల్లి జిల్లాల బైఫర్‌కేషన్‌లో ఒక ఐదు గ్రామాలను భూపాలపల్లి మండలంలో కలపడం జరిగింది. ఆ ఐదు గ్రామాలను భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కలపాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి గారు అడిగిన ప్రశ్నని నోట్ చేసుకున్నాను. సంబంధిత హోంశాఖ మంత్రి గారికి తగు చర్యల నిమిత్తం పంపిస్తాము.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! گزشتہ دنوں میں ایچ ایم ڈی اے اور جی ایچ ایم سی کے جو ڈیویژنس تھے،ان کو re-organize کر کے ان میں اضافہ کیا گیا۔ پہلے ایک ڈیویژن میں دو تین حلقہ جات اسمبلی آتے تھے اور اب ہر حلقہ اسمبلی کے لئے ایک ڈیویژن بنا دیا گیا ہے۔ یہ تو بہت اچھا ہے اور نگرانی کرنے میں آسانی ہو رہی ہے۔ لیکن اس کے حساب سے بڑی ایرٹیک مشینیں نہیں دی گئی ہیں۔ لیبر کی بھی کمی کی وجہ سے آلودگی آرہی ہے۔ بارش کا موسم بہت ہی قریب ہے۔ لیکن آج تک نہ جی ایچ ایم سی والوں نے اور نہ ہی واٹر ورکس والوں نے de-silting شروع کی ہے۔ رمضان قریب ہونے کے باوجود جگہ جگہ آلودگی نظر آرہی ہے۔ میں آپ کے ذریعہ حکومت سے کہوں گا کہ ہر حلقہ اسمبلی کو بڑی ایرٹیک مشینیں دی جائیں، چھوٹی ایرٹیک مشینیں بڑھائی جائیں اور لیبر میں اضافہ کیا جائے۔ لیبر کی قلت کی وجہ سے بھی بہت تکلیف ہو رہی ہے۔ سیوریج کی اگر ایک شکایت آئے تو اس کو حل کرنے کے لئے ایک ایک مہینہ لگ رہا ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہی کہوں گا کہ آپ ایرٹیک مشینیں دیجئے، de-silting کے لئے فوری ہدایت دیجئے اور ساتھ ہی ساتھ لیبر میں اضافہ کیجئے۔ شکریہ۔

جناب پواڑا اجے کمار (JANAB PUVVADA AJAY KUMAR): اسپیکر صاحب! جناب بلعلہ صاحب نے اپنے حلقہ اسمبلی میں de-silting کے تعلق سے جو مسئلہ اٹھایا ہے، وہ وزیر بلدیہ کو بتایا جائے گا۔

శ్రీ పి. రోహిత్ రెడ్డి :- అధ్యక్షా, మా తాండూరు నియోజకవర్గంలో నాపరాయి గనులు, సుద్ద గనులు వందల సంఖ్యలో ఉన్నాయి. అ గనుల మీద వేల మంది కార్మికులు ఆధారపడి ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలనుంచీ మైనింగ్ లీజ్ రెన్యువల్స్‌గానీ, మైనింగ్ లీజెస్‌గానీ ప్రభుత్వం నుంచి రాలేదు. దానివల్ల ఈ గనుల మీద ఆధారపడ్డ పరిశ్రమలు కూడా మూతపడే పరిస్థితికి వచ్చాయి. పెండింగులో ఉన్న మైనింగ్ లీజ్ రెన్యువల్స్, అలాగే మైనింగ్ లీజెస్ చేయడానికి చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రోహిత్ రెడ్డి గారు అడిగిన ప్రశ్నని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తాము.

శ్రీ కోరుకంటి చందర్ :- అధ్యక్షా, రామగుండం నియోజకవర్గంలో ఒక పదివేల ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూమిని ఎన్.టి.పి.సి తీసుకుంది. ఆ ప్రాంతంలో ఉన్న యాష్‌పాండ్ల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని గ్రామాలు బూడిదమయం అవుతున్నాయి. ఈ మధ్య కాలంలోనే కుందనపల్లి అలాగే యాష్‌పాండ్ ప్రభావిత గ్రామాలకు సంబంధించి వారందరూ 45, 50 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ఎన్.టి.పి.సి యాజమాన్యం అక్కడ కాంట్రాక్టు కార్మికుల విషయంలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నది. అనేక వ్యాధులతో ఇప్పటికే సుమారు 40 మంది చచ్చిపోవడం జరిగింది. ఆ ఎన్.టి.పి.సి ప్రభావిత గ్రామాలని వేరే ప్రాంతాలకి తరలించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా ఎన్.టి.పి.సి యాజమాన్యం పట్టించుకోకపోతే మొన్న 25 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. వారితోపాటూ నేను కూడా జిల్లా కేంద్రంగా పాదయాత్ర చేయడం జరిగింది. దయచేసి ఈ విషయంలో ఎన్.టి.పి.సి యాజమాన్యంతో చర్చలు జరిపి ఆ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, రామగుండం శాసనసభ్యులు కోరుకొండ చందర్‌గారు ఎన్.టి.పి.సి యాష్‌పాండ్‌కి సంబంధించిన సమస్యలను ప్రస్తావించారు. ఎనర్జీ మినిస్టరుగారి దృష్టికి తీసుకువెళ్తాను.

جناب محمد معظم خاں (JANAB MOHD. MOAZAM KHAN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر بلدیہ سے کہنا چاہتا ہوں کہ آج شہر حیدرآباد میں چاہے وہ حلقہ اسمبلی بہادر پورہ یا کاروان یا نامپلی وغیرہ ہوں، پانی میں آلودگی دیکھنے میں آرہی ہے۔ یہ آلودگی کا بہت بڑا مسئلہ ہے۔ اس سے صحت پر بھی اثر پڑتا ہے۔ خاص طور پر آپ کو سن کر تعجب ہوگا کہ میرے حلقہ اسمبلی میں ہفتہ میں صرف ایک دن پانی سپلائی کیا جارہا ہے۔ میں نے کئی مرتبہ اسمبلی میں کھڑے ہو کر اس بارے میں کہا ہے۔ وزیر بلدیہ کے سامنے بھی اس بات کو رکھا گیا ہے۔ اسی طرح واٹر ورکس کے ایم ڈی کے سامنے بھی اس بات کو رکھا گیا ہے کہ اس کام کو کیا جانا چاہئے۔ ہر چار پانچ دن میں ایک مرتبہ واٹر سپلائی ہونے سے کیسا ہوگا؟ میرا حلقہ اسمبلی قلب شہر میں واقع ہے۔ ایک علاقہ ہے جس کا نام آزا پہاڑ ہے جہاں ایک ذخیرۂ آب کے لئے ہم نے حکومت کو تجویز دی ہے۔ جب تک وہاں اس کی تعمیر نہیں ہوگی، میرے حلقہ میں یہ مسئلہ برقرار رہے گا۔ میں آپ کے ذریعہ وزیر بلدیہ سے گزارش کرنا چاہتا ہوں کہ جو تجاویز ہم نے حکومت کو دی ہیں جس میں پانی کے لائنس کو ترقی دینا ہے، ذخیرۂ آب کی تعمیر کرنا ہے، آلودگی کو دور کرنا ہے اور جتنے بھی مسائل ہیں، یہ نہ صرف میرے حلقہ اسمبلی بلکہ تمام حلقوں میں ہیں۔ میں آپ سے گزارش کروں گا کہ آپ فوری ان تمام کاموں کو کروائیے۔ اب موسم گرما شروع ہو رہا ہے۔ آپ اضافی واٹر ٹینکرس کا انتظام کیجئے۔ اسی طرح ایک علاقہ ہے جس کا نام گنڈا اسٹاد بابا ہے جہاں پر اوپر کے علاقہ کا نام آزا پہاڑ ہے، وہاں پر پانچ سو مکانات ہیں جبکہ وہاں پر ایک بھی پانی کی لائن نہیں ہے۔ وہاں پر اضافی ٹینکرس کا بھی انتظام نہیں کیا جارہا ہے۔ میں نے جو بھی کہا ہے، میں گزارش کرتا ہوں کہ آپ فوری ان تمام چیزوں پر عمل آوری کیجئے۔ شکریہ۔

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ బేతి సుభాష్‌రెడ్డి :- అధ్యక్షా, నా ప్రశ్న ఆర్ & బి శాఖకు సంబంధించినది. చర్లపల్లి రైల్వే టన్నెల్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది చివరకు అవి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. కాచిగూడ, సికింద్రాబాద్ మాదిరిగా చర్లపల్లి ప్రాంతంలో అభివృద్ధితోబాటు వాహన రద్దీ కూడా పెరుగుతోంది. హిందుస్థాన్ కేబుల్స్ నుంచి రాంపల్లి రహదారి సింగిల్ లైనులో ఉంది. రహదారి విస్తరణ చేయడం చాలా అవసరం. ఓఆర్ఆర్ నుంచి నేరుగా చర్లపల్లి, మల్లాపూర్, నాచారం, ఉప్పల్ పారిశ్రామిక వాడకు వచ్చే భారీ వాహనాల సంఖ్య రోజుకు వేలకు పైగా ఉంటుంది. ఈ రహదారి విస్తరణచేస్తే ఈ.సి.ఐ.ఎల్ నుంచి ఘట్‌కేసర్‌కు వెళ్ళే ప్రజలకు 10 కిలోమీటర్లు దూరం తగ్గుతుంది. అంతేగాకుండా కీసర వైపు వెళ్లే దారిలో కూడా రద్దీ తగ్గుతుంది. కాబట్టి వెంటనే రోడ్ల విస్తరణ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, గౌరవ ఉప్పల్ శాసన సభ్యులు శ్రీ బేతి సుభాష్ రెడ్డి గారు వారి నియోజకవర్గంలోని రోడ్డు సమస్యని ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر سیاحت سے یہ کہنا چاہتا ہوں کہ میرے حلقہ اسمبلی کاروان میں کئی سیاحتی مراکز ہیں اور خاص طور سے گولکنڈہ میں کٹورہ حوض ہے۔ عوام قلعہ گولکنڈہ دیکھنے کے لئے ہزاروں کی تعداد میں آتے ہیں۔ کٹورہ حوض کی ترقی کے لئے میں نے دو تین مرتبہ ہمارے وزیر بلدیہ اور وزیر سیاحت سے نمائندگی کی تھی۔ ساتھ ہی ساتھ قلعہ گولکنڈہ کے سامنے نظام ٹرسٹ کی ایک زمین ہے۔ وہاں پر دکانات بنوانے کے لئے بھی میں نے نمائندگی کی تھی جو آج تک زیر التوا ہے۔ یہ میں آپ کے ذریعہ وزیر سیاحت سے کہنا چاہتا ہوں۔

جناب پوواڈا اجے کمار(JANAB PUVVADA AJAY KUMAR): اسپیکر صاحب! محترم رکن اسمبلی کوثر محی الدین صاحب نے سیاحت کا جو مسئلہ اٹھایا ہے، وہ نوٹ کرلیا گیا ہے اور متعلقہ منسٹر صاحب کو بتادیا جائے گا۔

1.00 మ. **శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి**:-అధ్యక్షా, పోచంపల్లి పి.హెచ్.సి. బిల్డింగ్ చాలా శిథిలావస్థలో ఉన్నది. గతంలో సంబంధిత శాఖకు ఎస్టిమేషన్స్ పంపించడం జరిగింది. త్వరగా దానిని మంజూరు చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే భువనగిరి జిల్లాకు డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసినందుకు చాలా సంతోషం. త్వరలో వాటికి సంబంధించిన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే ఏరియా ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయవలసిందిగా కోరుకుంటున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:- గౌరవ సభ్యులు శ్రీ శేఖర్ రెడ్డిగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి :- అధ్యక్షా, ఇది విద్యా శాఖకు సంబంధించినటువంటి అంశం. కాని మేడం గారు ఇప్పుడే వెళ్లిపోయారు. గత మూడు, నాలుగు సభల నుండి నేను రిక్వెస్ట్ చేస్తూ ఉన్నాను. మా నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉన్నాయి. ఈ ఏడు మండలాల్లో కూడా ఒక్క డిగ్రీ కాలేజీ లేదు. మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని ప్రతి సభలో కూడా రిక్వెస్టు చేస్తూ ఉన్నాం. కొత్తకోట, మదనాపూర్ నుండి వనపర్తికి వెళ్లి చదువుతున్నారు. భూత్‌పూర్, అడ్డాకుల, మూసాపేట్, చిన్నచింతకుంట నుండి వెళ్లి మహబూబ్ నగర్‌లో చదువుకుంటున్నారు. దేవరకద్ర హెడ్‌క్వార్టర్స్‌లో డిగ్రీ కాలేజీ, అదే విధంగా కొత్తకోటలో జనాభా ఎక్కువగా ఉంటుంది కాబట్టి అక్కడ కూడా ఒక డిగ్రీ కాలేజీ మంజూరు చేయాలని, చిన్నచింతకుంటలో జూనియర్ కాలేజీ మంజూరు చేయాలని కోరుతున్నాను. మంత్రిగారు నోట్ చేసుకున్నామని చెప్పకుండా, తప్పనిసరిగా సంబంధిత మంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, ఈ బడ్జెట్‌లో డిగ్రీ కాలేజీలను మంజూరు చేయించాలని, మా జిల్లా మంత్రి నిరంజన్ రెడ్డిగారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి బాధ్యత తీసుకుని, తప్పకుండా ఇస్తామనే విధంగా మాట ఇవ్వాలని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో సాగునీటి విషయమై ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నది. మాకు కాకతీయ కాల్వ ద్వారా సాగునీరు వస్తుంటుంది. కాని మా చివరికి వచ్చేసరికి పైన ఉన్నటువంటి ప్రాంతం వాళ్లే నీళ్లు తీసుకుపోతున్నారు. మాకు డి.86 కాలువ ద్వారా మా నియోజకవర్గ రైతులకు నీళ్లు అందుతాయి. కాని ఎప్పుడూ కూడా పూర్తి స్థాయిలో నీళ్లు రావడం లేదు. దాని గురించి గతంలో కూడా చాలాసార్లు చెప్పినాను. ఇటువంటి పరిస్థితిని అధిగమించడానికి ఫ్లడ్ ఫ్లో కెనాల్ నుండి కాకతీయ కెనాల్‌కు ఒక లింక్ కెనాల్ ఏర్పాటు చేయడం జరిగింది. దాని ద్వారా నీరు ఇచ్చినట్లయితే కొంతవరకు మాకు ఉపశమనం కలిగే అవకాశం ఉంటుంది. తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని మా నియోజకవర్గానికి సాగునీటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:- అధ్యక్ష గౌరవ సభ్యులు సాగు నీటికి సంబంధించినటువంటి అంశాన్ని ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాము.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది హోం శాఖకు సంబంధించిన అంశం. 2009లో హైదరాబాద్ రేంజిలో దాదాపు 431 మంది ఎస్.ఐ.లుగా నియమింపబడడం జరిగింది. ఆ తరువాత కేవలం 210 మందికి మాత్రమే ప్రమోషన్లు దక్కడం జరిగింది. 2018లో ఈ ప్రమోషన్లు వారికి లభించాయి. మిగిలిన 200 మందికి పైబడిన ఎస్.ఐ.లు అర్హత కలిగి ఉన్నప్పటికీ, వారికి ప్రమోషన్లు రాలేదు. ఆరు సంవత్సరాలకే ప్రమోషన్ అర్హత ఉంటుంది. వారి నియామకం జరిగి ఇప్పటికి 12 సంవత్సరాలు పూర్తవుతున్నది. అదే వరంగల్ రేంజిలో 2009వ సంవత్సరపు అభ్యర్థులకు ప్రమోషన్లు రావడమే కాక, 2012 బ్యాచ్‌కి సంబంధించి కూడా సర్కిల్ ఇనస్పెక్టర్లుగా ప్రమోషన్లు లభించాయి. కాని 2009 బ్యాచ్‌కి చెందిన ఈ 210 మందికి మాత్రం ఇప్పటివరకు ప్రమోషన్లు రాక, కొన్ని సందర్భాల్లో వాళ్ల జూనియర్ల క్రింద పనిచేయాల్సి వస్తున్నది. కాబట్టి వీళ్లని ఎస్.హెచ్.ఓ.లుగా ప్రమోట్ చేయ్యాని తమరి ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే తెలంగాణలో జిల్లాల సంఖ్య పెరిగింది కాబట్టి హైదరాబాద్‌తో పాటు మిగతా జిల్లాల్లో కూడా అప్‌గ్రేడ్ చేసి, వెంటనే ప్రమోషన్లు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన ఎస్.ఐ.ల ప్రమోషన్ల విషయం నోట్ చేసుకున్నాము.

శ్రీ ఎస్. రాజేందర్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది మున్సిపల్ శాఖామాత్యులకు సంబంధించిన అంశం. ప్రతి మున్సిపల్ హెడ్‌క్వార్టర్సులో మెకనైజ్డ్ లాండ్రీ ఇస్తామని చెప్పారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో రజకులు చాలామంది ఉన్నారు. మేము అందుకు తగిన స్థలం కూడా ఎంపిక చేసి, వారికి అప్పచెప్పడం జరిగింది. మొదటి విడతలోనే ఒక మెకనైజ్డ్ లాండ్రి నారాయణపేట రజక సంఘానికి ఇవ్వాలని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే మిగిలిన మున్సిపాలిటీల్లో కూడా ఈ మెకనైజ్డ్ లాండ్రీలు త్వరగా ఇప్పిస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ జాజల సురేందర్:- అధ్యక్షా, మా ఎల్లారెడ్డి మండలానికి జూనియర్ కళాశాల మంజూరీ ఇచ్చారు. తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ఈ సంవత్సరం నుండి క్లాసులు మొదలవుతాయా? చెప్పవలసిందిగా కోరుతున్నాను. దీనికి సంబంధించి వెంటనే జీ.ఓ. ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ నన్నపనేని నరేందర్:-రెవెన్యూకి సంబంధించిన మూడు విషయాలను నేను ప్రస్తావించదలచుకున్నాను. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో SRT, TRT అని లేబర్ కాలనీ ఉంది. గత 25 సంవత్సరాల నుండి వారు అక్కడ

నివాసం ఉంటున్నారు కాని ఇప్పటివరకు వారికి ఓనర్‌షిప్ ఇవ్వలేని పరిస్థితి. కాని మున్సిపాలిటీ నుండి వారికి డోర్ నెంబర్ వారి పేరు మీదుగా ఇవ్వడం జరిగింది. ఇతర వసతులు కూడా వారికి ఏర్పాటు చేశారు. దీనిని కార్మికశాఖ నుండి క్లియర్ చేయవలసిందిగా గతంలో ఎన్నోసార్లు దరఖాస్తులు పెట్టుకున్నాము. కాని అది కావడం లేదు.

అలాగే రాంకీ అనే పేరు మీద ఒక గేటెడ్ కమ్యూనిటీ ఏర్పాటుచేయడం జరిగింది. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చాలా మంది ఇళ్లు కొనుక్కున్నారు. అది పెద్ద కాలనీగా వెలసింది. అయితే వారికి ఇప్పటివరకు రిజిస్ట్రేషన్లు కావడం లేదు. దానిని కూడా ప్రభుత్వం పరిశీలించి వారి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నాను.

అదే విధంగా సాయినగర్, బృందావన్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, సంతోషిమాత కాలనీ ఈ నాలుగు కాలనీల్లో దాదాపు వెయ్యికి పైచిలుకు గృహాలు ఉంటాయి. దీనిని ఎఫ్.టి.ఎల్. రూపంలో వక్రీకరించి ఎటువంటి ఇళ్ల పర్మిషన్లుగాని, ఓనర్‌షిప్పులుగాని రావడం లేదు. శ్రీ అర్విండ్ కుమార్‌గారే గతంలో ఇక్కడ మున్సిపల్ కమీషనర్‌గా ఉన్నప్పుడు వీటన్నిటికి వెసులుబాటు ఇవ్వడం జరిగింది. ఎఫ్.టి.ఎల్.కి సంబంధించి జిల్లా కమిటీకి ఈ అంశాన్ని మేము పంపించడం కూడా జరిగింది.

నేను పైన ప్రస్తావించిన మూడు ప్రధానమైన సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ బి. కృష్ణమోహన్ రెడ్డి:- అధ్యక్షా, మా దగ్గర వాల్మీకులు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. నేను దీని గురించి గత సెషన్‌లో కూడా రిక్వెస్ట్ చేశాను. జీరో అవర్ మరియు ప్రశ్నోత్తరాల సమయంలో నేను ఈ అంశాన్ని ప్రస్తావించడం జరిగింది. ఇంతవరకు దాని పైన ప్రభుత్వం నుండి సరైన సమాధానం రాలేదు. ఈ జీరో అవర్‌లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు రాత పూర్వక సమాధానం ఇచ్చినట్లయితే మేము కూడా మా నియోజక వర్గాల్లో చెప్పడానికి అవకాశం ఉంటుంది. పరిస్థితి ఎట్లా ఉందంటే మేము అడుగుతున్నాము కాని, ఏమీ చేయడం లేదని మమ్మల్ని ప్రజలు నిలదీస్తున్నారు. మా సమస్యలను పరిష్కరించే విధంగా లిఖితపూర్వక రూపంలో పంపాలని కోరుకుంటున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:- గౌరవ సభ్యులు ప్రస్తావించినటువంటి అంశాన్ని నోట్ చేసుకున్నాము.

1.10 మ. **శ్రీ సండ్ర వెంకటవీరయ్య** :- అధ్యక్షా, విద్యాశాఖకు సంబంధించిన ప్రశ్నను అడుగుతున్నాను. ప్రతి మండల కేంద్రంలో జూనియల్ కళాశాల ఇవ్వాలని ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకున్నది. నా నియోజకవర్గంలో తల్లాడ, వేంసూరు, మండల కేంద్రాలలో జూనియర్ కళాశాలలు లేవు. ఈ రెండు మండల కేంద్రాలలో జూనియర్ కళాశాలు ఇవ్వాలని కోరుతున్నాను. సత్తుపల్లి కేంద్రంలో రేకుల షెడ్లల్లో జూనియర్ కళాశాల నడుస్తున్నది. మన ఊరు–మనబడి ప్రణాళికలో హైస్కూళ్లను మాత్రమే తీసుకోవడం జరిగింది. ఇలాంటి జూనియర్ కళాశాలకు కూడా ప్రత్యేకంగా విద్యాశాఖ నుంచి నిధులు ఇచ్చి పర్మినెంట్ బిల్డింగ్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, గౌరవ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యగారు తల్లాడ, వేంసూరు, సత్తుపల్లి జూనియర్ కళాశాల అంశాన్ని ప్రస్తావించారు. సంబంధిత అంశాన్ని విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి తీసుకెళుతాము.

శ్రీ ఎమ్.భూపాల్‌రెడ్డి :- అధ్యక్షా, నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వడం కోసం ల్యాండ్ అక్వైర్ చేయడం జరిగింది. ఆ ల్యాండ్ ఇప్పటివరకు పేదలకు ఇవ్వకపోగా అన్యాక్రాంతమై వేరే వాళ్లంతా కబ్జా చేసుకుంటున్నారు. ఆ ల్యాండ్‌ను వెంటనే ఇండ్లు లేని పేదలకు పట్టా సర్టిఫికేట్లు ఇష్యూ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నారాయణ్‌ఖేడ్‌లో అసైన్డ్ భూములకు ఇంతముందు

పాసుబుక్‌లు ఇష్యూ చేశారు. భూప్రక్షాళన అయిన తర్వాత పాసుబుక్‌లు రాని రైతులు ఎంతో మంది ఉన్నారు. వాళ్లందరికి ముఖ్యంగా కళ్యాణ మండలంలో కొత్తపాసుబుక్‌లు ఇష్యూ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, గౌరవశాసనసభ్యులు భూపాల్‌రెడ్డి ప్రస్తావించిన భూఅంశాలను నోట్ చేసుకున్నాను.

మిస్టర్ స్పీకర్ :- జీరోఅవర్‌లో గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలకు సంబంధించి గౌరవ చీఫ్ సెక్రటరీగారితో మాట్లాడి చాలా వరకు జవాబులు తెప్పిస్తున్నాము. ఇంకా మిగిలినవి ఉంటే వాటికి కూడా సమాధానాలు తెప్పించి గౌరవ సభ్యులకు పంపిస్తాము.

శ్రీమతి డి.అనసూయ :- అధ్యక్షా, ములుగు నియోజకవర్గంలోని గోవిందరావుపేట మండలంలోని చలువాయ గ్రామంలో 5వ బెటాలియన్ నిర్మాణం కోసం దాదాపుగా అక్కడున్న పేదల భూములన్నీ కూడా పోలీసుశాఖ స్వాధీనం చేసుకోవడం జరిగింది. అక్కడున్న వాళ్లంతా చాలా పేదవారు వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదు. ప్రభుత్వం అదేవిధంగా పోలీసుశాఖ ఆలోచించి ఆ పేదవారికి ఇంటికి ఒక ఉద్యోగంతోపాటు వాళ్ల భూములకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గోవిందరావుపేట మండలంలోని చలువాయ గ్రామం లక్నవరంకు వెళ్లేదారిలో ఉన్న దాదాపు 500 ఎకరాలలో సుమారు 200ఎకరాలు ప్రజల భూములే ఉన్నాయి మిగతా గుట్టలు,పుట్టలను కూడా తీసుకోవడం జరిగింది. ప్రజల భూములు ఏవైతే తీసుకున్నారో వాటికి కచ్చితంగా నష్టపరిహారం, ఉద్యోగాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, ములుగు శాసనసభ్యురాలు అనసూయగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ పి.నరేందర్‌రెడ్డి :- అధ్యక్షా, పంచాయతీ రాజ్‌శాఖకు సంబంధించిన అంశాన్ని మాట్లాడుతున్నాను. నా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గత వర్షాకాలం భారీ వర్షాలు కురిసి కాజ్‌వే నిర్మాణం కొట్టుకొని పోయింది. ఆ తర్వాత ఆరు,ఏడు గ్రామాలకు లింకు తెగిపోయి బస్సులు కూడా బంద్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. అక్కడున్న భూనీడు, ఎక్మెంవేడు,దుప్పటిగట్టు, కిషన్ నగర్, గోకుల్‌నగర్, నందిగామ, నందిగామ తండా వంటి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం బంద్ కావడం వల్ల చాలా ఇబ్బందికర పరిస్థితి ఉన్నది. దయచేసి వెంటనే ఈ బడ్జెట్‌లోనే ఆ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు నరేందర్‌రెడ్డిగారు ప్రస్తావించిన బ్రిడ్జ్ అంశాన్ని నోట్ చేసుకున్నాను.

جناب سید احمد پاشاہ قادری(JANAB SYED AHMED PASHA QUADRI): اسپیکر صاحب! پندرہ دن کے بعد رمضان کا آغاز ہونے والا ہے۔مکہ مسجد،شاہی مسجد باغ عام اور افضل گنج کی مسجد،ان سب مساجد میں تعمیراتی کاموں کو جلد از جلد مکمل کرنا چاہئے۔افضل گنج کی مسجد کا کام تو ابھی processمیں ہے۔منسٹر صاحب توجہ دے کر جلد سے جلد وہ کام شروع کروائیں کیونکہ وہ عمارت انتہائی مخدوش حالت میں ہے۔اس کی تعمیر بے حد ضروری ہے۔اسی طرح جامع مسجد ٹولی چوکی، مسجد کلثوم پورہ اور مسجد عنبر پیٹ،ان تمام مساجد کے تعمیراتی کاموں کی جلد سے جلد تکمیل کریں تو نہ صرف رمضان میں مسلمانوں کو سہولت ہوگی بلکہ حکومت کی نیک نامی میں بھی اضافہ ہوگا۔شکریہ۔

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, అహ్మద్ పాషా ఖాద్రీ గారు వారి నియోజకవర్గంలో ఉన్న మసీదులకు సంబంధించిన సమస్యలను ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను.

శ్రీ హనుమంత్ షిండే :- అధ్యక్షా, జుక్కల్ మండలంలో ఉన్న మాదాపూర్ హంగర్గా మధ్యలో ఉన్న పంచాయతీరాజ్ రోడ్డు మీద ఇటీవల కురిసిన వర్షాలకు కల్వర్టు వాష్‌అవుట్ అయింది. రాబోవు వర్షాకాలంలోపు ఆ కల్వర్టు నిర్మించకపోతే ప్రయాణికులకు చాలా ఇబ్బందివుతుంది. రెండు ఊర్లు డిస్కక్ట్ అవుతాయి. ఈ కల్వర్టు వెంటనే నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దయచేసి మీ ద్వారా మంత్రిగారికి నేను కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, గౌరవ జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే గారు వారి నియోజకవర్గంలోని కల్వర్టు సంబంధించిన అంశాన్ని ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను.

శ్రీ పోడెం వీరయ్య :- అధ్యక్షా, భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం, చర్ల మండలాలకు సంబంధించి సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి ల్యాండ్ అక్విజిషన్ జరుగుతున్నది. కొన్ని ప్రాంతాలలో నిర్మాణం కూడా చేస్తున్నారు. కాశీనగరం అనే గ్రామంలో మొత్తం ఎస్.సి. కమ్యూనిటీ ప్రజలే ఉంటారు. దాదాపుగా అక్కడ సుమారు 150 సంవత్సరాల నుంచి జీవనం కొనసాగిస్తున్నారు. వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. వారికి సుమారు 60సెంట్లు ఉన్నందున వారందరికి ఎక్స్‌గ్రేషియా, నివాస సదుపాయం కల్పించిన తర్వాతనే ప్రభుత్వం వారిని అక్కడ నుంచి కదిలించే ప్రయత్నం చేయాలి. కాంట్రాక్టర్లు పనులు మొదలుపెడుతున్నందున అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాళ్లంతా నిరుపేదలు కనుక ఎమ్.కాశీనగరం గురించి మంత్రిగారికి కూడా తెలుసు. ఎందుకంటే వారికి సదరు ప్రాంతం మీద సంపూర్ణ అవగాహన ఉన్నది. తప్పకుండా ఆ ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరుకుంటున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, గౌరవ భద్రాచలం శాసనసభ్యులు పోడెం వీరయ్యగారు దుమ్ముగూడెం మండలంలోని కాశీనగరంలోని సీతారామ ప్రాజెక్టు క్రింద భూములకు సంబంధించిన నష్టపరిహారం అంశాన్ని ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను.

డా.వి.ఎమ్.అబ్రహాం:- అధ్యక్షా, అలంపూర్ నియోజకవర్గం రిజర్డ్వ్ నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో లిటరసీ రేటు కూడా ఉన్నది. అక్కడ మహిళలు పదవతరగతి మరియు ఇంటర్మీడియట్ చదివిన తర్వాత పైచదువులు చదవలేకపోతున్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ మహిళల కోసం ఒక డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలను ఏర్పాటు చేయాలి. మొత్తం ఏడు మండలాలలో ఉన్న మహిళలు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదవడం లేదు. ఒకవేళ రాయలసీమలోని కర్నూలు జిల్లాకు వెళ్లి చదివితే వాళ్లు లోకల్ విద్యార్థుల క్రిందకు రారు. అదే విధంగా రీయింబర్స్‌మెంట్ కూడా రాదు. మా జిల్లా మంత్రి గౌరవనీయులు నిరంజన్‌రెడ్డిగారు సభలో ఉన్నారు. వారు ఈ విషయంలో ముఖ్యమంత్రిగారితో, విద్యాశాఖమంత్రిగారితో చర్చించి ఆ మహిళలకు న్యాయం జరిగే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఒక మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను అలంపూర్‌లో ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, అలంపూర్ శాసనసభ్యులు డా.అబ్రహాంగారు వారి నియోజకవర్గంలో మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కావాలని కోరారు. నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎస్.రాజేందర్‌రెడ్డి :- అధ్యక్షా, విద్యాశాఖ గురించి అడుగుతున్నాను. నారాయణ్‌పేట డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్‌లో ఒకే ఒక డిగ్రీ కళాశాల ఉన్నది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే అత్యధికంగా 1827 మంది విద్యార్థులు అందులో చదువుతున్నారు. దానికి సంబంధించిన భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. దాని కోసం నాబార్డ్‌కు నాలుగు కోట్ల ఇరవై ఏడు లక్షల రూపాయలకు సంబంధించిన ప్రతిపాదనలను పంపించాము. ఆ డబ్బును మంజూరు చేయించినట్లయితే ఆ భవనాలన్నీ బాగుపడి విద్యార్థులు బాగా చదువుకోవడానికి ఆస్కారం ఉంటుంది.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, నారాయణ్‌పేట్ శాసనసభ్యుడు రాజేందర్‌రెడ్డిగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

1.20 మ. **శ్రీ ఆరూరి రమేష్:** ధన్యవాదాలు అధ్యక్షా. గ్రేటర్ వరంగల్‌లో మా నియోజకవర్గంలోని 31 గ్రామాలు కలిసి ఉన్నాయి. ఆ గ్రామాలలో వ్యవసాయంపై ఇంకా జీవనం సాగించే రైతాంగం ఉన్నది. గొర్రెల పెంపకందారులు, గొర్రెల సంఘందారులు ఉన్నారు. నేను ఆ గ్రామాలకు వెళ్లినప్పుడు సాదాబైనామా ద్వారా రెగ్యులరైజేషన్ చేయమని అక్కడి రైతులు అనేకసార్లు వేడుకొనడం జరిగింది. మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేస్తున్నాను. గ్రామాల్లో ఉన్న మా రైతులకు సాదాబైనామా ద్వారా రెగ్యులరైజేషన్ చేయాలని నా యొక్క మనవి.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆరూరి రమేష్ గారి నియోజకవర్గంలో సాదాబైనామాల సమస్య గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. నా నియోజకవర్గంలో హవేలీఘన్‌పూర్ మండలంలో సర్దన గ్రామం దగ్గర గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో ఒక చెక్ డ్యామ్‌ను నిర్మించడం జరుగుతోంది. దాని పక్కనే ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సర్దన గ్రామానికి సంబంధించి కూడా ఇంకొక చెక్ డ్యామ్ మంజూరైంది. ఆ చెక్ డ్యామ్ కన్‌స్ట్రక్షన్ లెవల్లో ఉంది కాబట్టి దాన్ని రోడ్డు కమ్ డ్యామ్ లాగా చేయాలి. ఎందుకంటే సర్దన గ్రామస్తులు, చుట్టుప్రక్కల ఉన్న 3, 4 గ్రామాల వారి పొలాలు కూడా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మాల్‌తుమ్మెద దగ్గర ఉంది కాబట్టి వాళ్లు ఇటు రావాలన్నా గాని, వీళ్లు అటు పోవాలన్నా గాని ఒక రహదారి అనేది అవసరముంటుంది. వాళ్లు 15 కిలోమీటర్లు చుట్టూ తిరిగి పోవలసిన పరిస్థితి వస్తోంది. కాబట్టి అక్కడ చెక్ డ్యామ్‌ను రోడ్డు కమ్ డ్యామ్ లాగా నిర్మించినట్లయితే అక్కడున్న ప్రజలకు ఉపయోగపడుతుందని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి గారు వారి నియోజకవర్గంలో చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి సంబంధించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం.

మిస్టర్ స్పీకర్ :-

వాయిదా ప్రతిపాదన

యాసంగిలో వరి పంట కొనుగోలుపై చర్చించుట గురించి కోరుతూ శ్రీ మల్లు భట్టివిక్రమార్క మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది. Now tea break.

(Then the House adjourned at the time of 1.22 pm)

(After Tea-Break the House Re-assembled at 02.13 P.M.)

2.10 మ.

(Hon'ble Speaker in the Chair)

2021-2022 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

MR. SPEAKER :- Resume your seats. Now, moving of Demands for Grants. I request the Minister for Finance, Health, Medical and Family Welfare on behalf of Chief Minister to move the Demand No.XXXIII (33) – Irrigation and Command Area Development, Demand No.II (2) – Governor and Council of Ministers and Demand No.IV (4) – General Administration and Elections.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE, HEALTH, MEDICAL AND FAMILY WELFARE) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.22,637,82,35,000/- under Demand No.XXXIII (33) – Irrigation and Command Area Development."

Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.27,56,03,000/- under Demand No.II (2) – Governor and Council of Ministers."

Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.287,31,74,000/- under Demand No.IV (4) – General Administration and Elections."

MR. SPEAKER :- I request the Minister for Panchayat Raj and Rural Development to move the Demand No.XXXI (31) – Panchayat Raj and Demand No.XXXII (32) – Rural Development.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.12,811,92,11,000/- under Demand No.XXXI (31) – Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs.12,286,63,44,000/- under Demand No.XXXII (32) – Rural Development."

MR. SPEAKER:- I request the Minister for Roads and Buildings and Legislative Affairs to move the Demand No.XI (11) – Roads and Buildings and Demand No.I (1) – State Legislature.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR ROADS AND BUILDINGS, LEGISLATIVE AFFAIRS AND HOUSING):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.17,599,11,05,000/- under Demand No.XI (11) – Roads and Buildings."

Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.151,30,03,000/- under Demand No.I (1) – State Legislature."

MR. SPEAKER:- I request the Minister for Energy to move the Demand No.XXXV (35) – Energy.

SRI GUNTAKANDLA JAGADISH REDDY (MINISTER FOR ENERGY):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.9,374,86,29,000/- under Demand No.XXXV (35) – Energy."

MR. SPEAKER: I request the Minister for Law to move the Demand No.III (3) – Administration of Justice.

SRI ALLOLLA INDRA KARAN REDDY (MINISTER FOR FOREST AND ENVIRONMENT AND SCIENCE AND TECHNOLOGY, ENDOWMENTS AND LAW):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1,186,14,33,000/- under Demand No.III (3) – Administration of Justice."

MR. SPEAKER:- I request the Minister for Finance to move the Demand No.IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE, HEALTH, MEDICAL AND FAMILY WELFARE):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.14,918,96,80,000/- under Demand No.IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

DEMANDS NO. XXXI - PANCHAYAT RAJ

MR. SPEAKER :- The question is :

130. To reduce the allotment of Rs. 12,811,92,11,000/- for Panchayat Raj by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించనందుకు.

131. To reduce the allotment of Rs. 12,811,92,11,000/- for Panchayat Raj by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయతీలలో రహదారుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైనప్పటికి చర్యలను తీసుకోనందుకు.

132. To reduce the allotment of Rs. 12,811,92,11,000/- for Panchayat Raj by Rs. 100/-

అనేక పంచాయితీల్లో కల్వర్టుల నర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నందుకు.

133. To reduce the allotment of Rs. 12,811,92,11,000/- for Panchayat Raj by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నందుకు.

134. To reduce the allotment of Rs. 12,811,92,11,000/- for Panchayat Raj by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీల్లో గ్రంధాలయాల స్థాపనను చేయనందుకు.

DEMANDS NO. XXXII- RURAL DEVELOPMENT

135. To reduce the allotment of Rs. 12,286,63,44,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో రహదారుల అస్తవ్యస్తంగా అయినప్పటికి చర్యలను తీసుకోనందుకు.

136. To reduce the allotment of Rs. 12,286,63,44,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైనప్పటికి సరైన చర్యలు తీసుకోనందుకు.

137. To reduce the allotment of Rs. 12,286,63,44,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో సురక్షిత త్రాగునీరు సరఫరా చేయలేకపోతున్నందుకు.

138. To reduce the allotment of Rs. 12,286,63,44,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు లేనందుకు.

139. To reduce the allotment of Rs. 12,286,63,44,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో గ్రామ పరిపాలనా కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించనందుకు.

DEMAND NO. XI- ROADS AND BUILDINGS

140. To reduce the allotment of Rs. 17,599,11,05,000/- for Roads and Buildings by Rs. 100/-

Several accidents are occouring on National Highways and State Highways. No proper measures taken by the Government.

141. To reduce the allotment of Rs. 17,599,11,05,000/- for Roads and Buildings by Rs. 100/-

Widening of the several State Highways are not taken up causing great hardships to the general public.

142. To reduce the allotment of Rs. 17,599,11,05,000/- for Roads and Buildings by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక చోట్ల జిల్లా కేంద్రాలకు గ్రామీణ ప్రాంతాల నుండి రహదారి సౌకర్యాలను విస్తరించనందుకు.

143. To reduce the allotment of Rs. 17,599,11,05,000/- for Roads and Buildings by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నప్పటికి చర్యలను తీసుకోనందుకు.

144. To reduce the allotment of Rs. 17,599,11,05,000/- for Roads and Buildings by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక మారుమూల గిరిజన గ్రామాలకు సరైన రహదారి సౌకర్యాలను కల్పించనందుకు.

DEMAND NO. XXXIII- IRRIGATION AND COMMAND AREA DEVELOPMENT

145. To reduce the allotment of Rs. 22,637,82,35,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-.

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ముంపు ప్రాంతాలను పరిరక్షించలేక పోతున్నందుకు.

146. To reduce the allotment of Rs. 22,637,82,35,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-.

శ్రీరాంసాగర్, జగన్నాధపూర్, మత్తడి వాగు, భీమా ప్రాజెక్టులకు తగినన్ని నిధులు కేటాయించనందుకు.

147. To reduce the allotment of Rs. 22,637,82,35,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-.

రాష్ట్రంలోని పటు చిన్న నీటి తరహా ప్రాజెక్టుల నిర్మాణం నత్తనడకన సాగుతున్నందుకు.

148. To reduce the allotment of Rs. 22,637,82,35,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-.

పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నందుకు.

149. To reduce the allotment of Rs. 22,637,82,35,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-.

రాష్ట్రంలో అనేక చోట్ల కరకట్టల పటిష్టతకు చర్యలు తీసుకోనందుకు.

DEMAND NO. XXXV- ENERGY

150. To reduce the allotment of Rs. 9,374,86,29,000/- for Energy by Rs. 100/-.

Regarding State Government is contemplating to increase the power tariff of Domestic users.

151. To reduce the allotment of Rs. 9,374,86,29,000/- for Energy by Rs. 100/-.

State Discoms are in huge Debts and are put in losses. The Government failed to protect the Discoms.

152. To reduce the allotment of Rs. 9,374,86,29,000/- for Energy by Rs. 100/-.

Compensation is not being paid to the family members of the Line Men who lost their lives on poles.

153. To reduce the allotment of Rs. 9,374,86,29,000/- for Energy by Rs. 100/-.

Government failed to sanction the subsidy to TRANSCO & DISCOMS, causing huge burden on them.

DEMAND NO. III- ADMINISTRATION OF JUSTICE

154. To reduce the allotment of Rs. 1,186,14,33,000/- for Administration of Justice by Rs. 100/-.

రాష్ట్రంలోని వివిధ స్థాయి కోర్టులలో లక్షలాది కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు.

155. To reduce the allotment of Rs. 1,186,14,33,000/- for Administration of Justice by Rs. 100/-.

డిమాండ్ మేరకు వివిధ కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయుటలో విఫలం అవుతున్నందుకు.

156. To reduce the allotment of Rs. 1,186,14,33,000/- for Administration of Justice by Rs. 100/-.

రాష్ట్రంలోని ఫీడర్ గుమస్తా కుటుంబాలకు గృహ, వైద్య వసతులను కల్పించడంలో నిర్లక్ష్యం చూపుతున్నందుకు.

157. To reduce the allotment of Rs. 1,186,14,33,000/- for Administration of Justice by Rs. 100/-.

రాష్ట్రంలో అన్ని చోట్ల గ్రామ న్యాయాలయాల ఏర్పాటుకై నిర్లక్ష్య ధోరణిని చూపుతున్నందుకు.

158. To reduce the allotment of Rs. 1,186,14,33,000/- for Administration of Justice by Rs. 100/-.

రాష్ట్రంలోని వివిధ స్థాయిలలో ఉన్న న్యాయ స్థానాలలో మాతృ బాషలోనే వాద ప్రతిపాదనలకు సరైన చర్యలను తీసుకొనందుకు.

DEMANDS NO. 000- GENERAL ADMINISTRATION AND ELECTIONS

159. To reduce the allotment of Rs. 287,31,74,000/- for General Administration and Elections by Rs. 100/-.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుకై వినతులు వస్తున్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు.

160. To reduce the allotment of Rs. 287,31,74,000/- for General Administration and Elections by Rs. 100/-.

కీలకమైన పలు కమీషనర్ స్థాయి పోస్టులలో Non-IAS కేడర్ వారిని నియమిస్తున్నందుకు.

161. To reduce the allotment of Rs. 287,31,74,000/- for General Administration and Elections by Rs. 100/-.

సచివాలయ భవన నిర్మాణ విషయంలో పర్యావరణ నిబంధనలను పాటించనందుకు.

162. To reduce the allotment of Rs. 287,31,74,000/- for General Administration and Elections by Rs. 100/-.

రాష్ట్రప్రభుత్వ వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలను వెల్లడించడంలో జరుగుతున్న జాప్యానికి.

163. To reduce the allotment of Rs. 287,31,74,000/- for General Administration and Elections by Rs. 100/-.

వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు విషయంలో ప్రతిపక్షాలకు చెందిన ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ నిబంధనలు వర్తింపు విషయంలో వివక్షతను చూపుతున్నందుకు.

DEMAND NO. IX - FISCAL ADMINISTRATION, PLANNING, SURVEYS AND STATISTICS

164. To reduce the allotment of Rs. 14,918,96,80,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by Rs. 100/-.

రాష్ట్ర ఖజానాపై ఋణ భారం పెరుగుతున్నందుకు.

165. To reduce the allotment of Rs. 14,918,96,80,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by Rs. 100/-.

వివిధ ప్రభుత్వ శాఖలకు నిధుల కేటాయింపు, ఖర్చు విషయంలో వ్యత్యాసాలు చోటు చేసుకుంటున్నందుకు.

166. To reduce the allotment of Rs. 14,918,96,80,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by Rs. 100/-.

రాష్ట్రఆదాయంలో ఎక్కువ మొత్తం మిత్తీలు కట్టేందుకే ఖర్చవుతునందుకు.

167. To reduce the allotment of Rs. 14,918,96,80,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక కార్పోరేషన్లను అప్పులమయం చేస్తున్నందుకు.

168. To reduce the allotment of Rs. 14,918,96,80,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by Rs. 100/-.

C.P.S. స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించనందుకు.

MR. SPEAKER:- Demands are moved. Cut Motions No. 130 to 168 are deemed to have been moved. Now, discussion on Demands for Grants. Janab Kausar Mohiuddin saheb.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! آج کے جو ڈیمانڈس ہیں، وہ پنچایت راج، رورل ڈیولپمنٹ، روڈس اینڈ بلڈنگس، آبپاشی، انرجی، اسٹیٹ لیجسلیچر، جنرل اڈمنسٹریشن، الیکشنس اور پلاننگ اینڈ سروے ہیں۔

پنچایت راج کے تحت حکومت نے اس مالیاتی سال 23-2022 میں آسرا پنشن کے لئے 11,728 کروڑ روپے مختص کئے ہیں۔ میں آپ کے ذریعہ بتانا چاہتا ہوں کہ ریاست تلنگانہ میں تقریباً 38 لاکھ لوگوں کو آسرا پنشن کے ذریعہ بہت فائدہ حاصل ہورہا ہے۔ میں ساتھ ہی ساتھ یہ بھی بتانا چاہتا ہوں کہ 22-2021 کے درمیان آسرا پنشن کے لئے جن لوگوں نے درخواست دی، ان کی تعداد تقریباً تین لاکھ ہے۔ ان تین لاکھ درخواستوں میں بیواؤں کی تقریباً 1,70,000 درخواستیں زیر التواء ہیں۔ ایسے ہی معمرین کی 75,000 درخواستیں زیر التواء ہیں۔ اسی طرح سے معذورین کی تقریباً 55,000 ہزار درخواستیں زیر التواء ہیں۔ میں آپ کے ذریعہ یہ بھی بتانا چاہتا ہوں کہ 21-2020 کے درمیان جن خواتین کے شوہروں کا انتقال ہوا، ایسی کئی بیوائیں ہیں جو آسرا پنشن کے لئے درخواست دے چکی ہیں۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ 21-2020 کے درمیان آسرا پنشن کے لئے جن لوگوں نے درخواست دی ہے، ان کی تعداد 36,850 ہے، جن کو منظوری دی جاچکی ہے، اور جو مسترد کئے گئے ان کی تعداد 1,50,894 ہے۔ میں آپ کے ذریعہ یہ بھی بتانا چاہتا ہوں کہ 22-2021 میں 4,00,268 درخواستیں منظور کی گئیں، اور جو مسترد کئے گئے ان کی تعداد 1,15,013 ہے۔ میں آپ کے ذریعہ یہ بھی بتانا چاہتا ہوں کہ اب تک 46,650 کروڑ روپے کے پنشنس ریلیز ہوچکے ہیں۔ میں حکومت سے گزارش کرتا ہوں کہ محکمہ پنچایت رج میں زونل ٹرانسفرس کے تحت آؤٹ سورسنگ کے 390 پنچایت سکریٹریز کو نکال دیا گیا۔ میں آپ کے ذریعہ حکومت سے گزارش کرتا ہوں کہ ان 390 ملازمین کو دوبارہ ملازمت پر بحال کیا جائے۔

اسپیکر صاحب! رورل ڈیولپمنٹ کے بارے میں میں آپ کے ذریعہ بتانا چاہتا ہوں کہ ریاست تلنگانہ کے 33 اضلاع میں گھر گھر پانی پہنچانے کے لئے جو مشن بھگی رتھا اسکیم لائی گئی تھی، وہ اسکیم کامیاب ہوچکی ہے۔ اس کے لئے میں حکومت کو مبارکباد دیتا ہوں۔ 33 اضلاع کے تمام تعلقات، منڈلوں اور گرام پنچایتوں میں مشن بھگی رتھا کے تحت گھر گھر پانی پہنچایا جارہا ہے۔

روڈس اینڈ بلڈنگس کے بارے میں میں آپ کے ذریعہ یہ بتانا چاہتا ہوں کہ آر اینڈ بی کے ذریعہ پولیس کمانڈ اینڈ کنٹرول سنٹر بنایا جارہا ہے۔ ایسے ہی ریاست تلنگانہ میں انٹی گریٹیڈ کلکٹریٹ کامپلیکس کو بھی آر اینڈ بی کے ذریعہ بنایا جارہا ہے۔ میں آپ کے ذریعہ یہ بھی بتانا چاہتا ہوں کہ ریاست تلنگانہ میں ڈبل بیڈروم اسکیم کے تحت 2,91,000 ڈبل بیڈروم مکانات تعمیر کئے جارہے ہیں جن میں 1,70,000 مکانات مکمل ہوچکے ہیں۔ آپ کو ان مکمل کئے گئے مکانات جو جلد سے جلد غریب عوام کو الاٹ کرنے کی ضرورت ہے۔ حکومت تلنگانہ اس سال ایک نئی اسکیم لائی ہے کہ جن کے پاس مکان کے لئے ذاتی زمین ہوگی، ان کو مکان کی تعمیر کے لئے تین لاکھ روپے دئے جائیں گے۔ اس اسکیم کے ذریعہ ہر حلقہ میں لوگوں کو جو فائدہ پہنچایا جائے گا، وہ کب سے شروع ہوگا؟ یہ میں حکومت سے پوچھنا چاہتا ہوں۔

اسپیکر صاحب! میں انرجی کے تعلق سے کہنا چاہتا ہوں کہ حکومت کی جانب سے چوبیس گھنٹے جو پاور سپلائی ہورہی ہے، جس میں domestic اور industries کے لئے سہولت ہے، شہر حیدرآباد میں کئی مقامات پر خاص طور سے حیدرآباد کے ساؤتھ زون میں پاور کٹ کا زیادہ مسئلہ درپیش ہے۔ مقامی اعلیٰ عہدیداروں کے سامنے بھی تمام تفصیلات کو رکھا گیا ہے۔ خاص طور سے یاقوت پورہ، چارمینار، راجندر نگر وغیرہ حلقوں میں پاور کٹ کا مسئلہ چل رہا ہے۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بھی بتانا چاہ رہا ہوں کہ آنے والا مہینہ رمضان کا مہینہ ہے۔ آپ کو ابھی سے رمضان کے پیش نظر تمام درکار کاموں کو کروانے کی ضرورت ہے۔ حیدرآباد کے کئی مقامات پر چاہے وہ چندرائن گٹہ ہو، کاروان ہو، بہادر پورہ ہو، گوشہ محل ہو، یاقوت پورہ ہو، یا دیگر حلقے ہوں، ان میں سب اسٹیشن کی ضرورت ہے۔ آج برقی کے 33 کے وی لائنس، 11 کے وی لائنس، ایچ ٹی لائنس اور ایل ٹی لائنس کئی گھروں کے اوپر سے گزرتے ہیں جس کی وجہ سے کئی جانیں جاچکی ہیں۔ میں آپ کے ذریعہ یہ بتانا چاہتا ہوں کہ ان لائنس کو فوری منتقل کرنے کی ضرورت ہے۔ انڈر گراؤنڈ کیبلس اور ٹرانسفارمرس کی کیپاسٹی کو بڑھانے کی ضرورت ہے۔ کئی مقامات پر تھری فیز لائنس اور انٹر پولس اور بیچ کیبلس منظور کرنے کی ضرورت ہے۔ 2020ء میں حیدرآباد میں طوفان آیا تھا، 2020ء جا کر آج 2022ء آگیا۔ کئی مقامات پر جیسے چندرائن گٹہ، کاروان، نامپلی، بہادر پورہ وغیرہ میں آئرن پولس گل چکے ہیں۔ جب بھی تیز ہوا چلتی ہے تو وہ پولس مکانات پر گر جاتے ہیں جس کی وجہ سے کافی نقصانات کا سامنا کرنا پڑتا ہے۔ ایسے پولس کو فوری تبدیل کرنے کی ضرورت ہے۔ اوور لوڈ ہونے کی وجہ سے حیدرآباد کے نو سرکلس میں 21-2020 میں 1,331 ٹرانسفارمرس جل گئے تھے جن کو تبدیل بھی نہیں کیا گیا۔ اسی طرح 22-2021 میں

2,057 ٹرانسفارمرس جل گئے تھے جن کی مرمت نہیں کی گئی۔ آج فلک نماء ڈیوژن کے تحت چار مینار ڈیوژن بھی آتا ہے۔ چونکہ لوڈ زیادہ ہو چکا ہے، اس لئے اس کو ایک سب ڈیوژن بنانے کی ضرورت ہے۔ فلک نماء کے علاوہ چار مینار کو ایک ڈیوژن بنانے کی ضرورت ہے تا کہ وہاں بھی علحدہ آفیسرس ہوں۔ آج ساؤتھ زون کے کئی حلقوں کو bifurcate کرنے کی ضرورت ہے، جس سے آفسرس پر بوجھ کم ہو سکتا ہے۔ ایک اے ای کے تحت تقریباً 25-30 ہزار کنکشنس ہوتے ہیں۔ Bifurcation کی وجہ سے ایک اے ای کے تحت سب انجینئرس اور 12-15 لائن مین ہوں گے۔ لاک ڈاؤن کے دوران پچھلے دو سال سے غریب عوام کرنٹ بلز نہ بھرنے کی بناء پر آفیسرس آ کر ان کے کنکشن کو ڈس کنکٹ کر رہے ہیں۔ ایسے ہی ویجلنس آفیسرس ساؤتھ زون اور خیریت آباد زون میں غریب عوام جو آٹو چلاتے ہیں، ترکاری اور فروٹ وغیرہ بیچتے ہیں، ان کے گھروں پر جا کر 50,000-70,000 روپئے فائن کر رہے ہیں۔ ان غریب عوام کے لئے آج جینا مشکل ہے، جبکہ ویجلنس کے اعلیٰ عہدیداران کے گھروں پر دھاوے ڈال کر کیس بک کر رہے ہیں۔

اسپیکر صاحب! جنرل اڈمنسٹریشن ڈپارٹمنٹ کے تحت اینٹی کرپشن بیورو، ویجلنس اور انفورسمنٹ ڈپارٹمنٹس رشوت کو روکنے والے محکمے ہوتے ہیں۔ اے سی بی کی جانب سے 2019ء میں 194 کیس بک کئے گئے تھے، 2020ء میں 94 کیس بک کئے گئے تھے اور 2021ء میں 98 کیس بک کئے گئے تھے۔ پچھلے دو سال میں زیادہ کیس بک کئے گئے ہیں۔ ان کی انکوائری کس مرحلہ تک پہنچی، یہ اس ہاؤز کو بتانے کی ضرورت ہے۔ تلنگانہ ویجلنس کمیشن کی جانب سے جو کام کئے گئے، اس تعلق سے ہمیں مطلع کئے جانے کی ضرورت ہے۔

اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ ان ایجنسیز یعنی لوک آیوکتا، ویجلنس، انفورسمنٹ، اے سی بی وغیرہ کے کام کی جو تفصیلات ہیں، وہ اس ہاؤز کو بتانے کی ضرورت ہے۔ شکریہ۔

2.30 మ. **శ్రీ సండ్ర వెంకటవీరయ్య(సత్తుపల్లి)** :- అధ్యక్షా, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖపై మాట్లాడాలనుకుంటున్నాను. గతంలో తెలంగాణ ఏర్పడక ముందు మన గ్రామాల యొక్క పరిస్థితి, తెలంగాణ ఏర్పడిన తరువాత కేసిఆర్ గారి నాయకత్వంలో ఈరోజు గ్రామల పరిస్థితి ఏవిధంగా ఆదర్శ గ్రామాలు కావడం జరిగిందో యావత్ తెలంగాణ సమాజం గుర్తించుకోవడం జరుగుతున్నది. ఆ శాఖ నిర్వహిస్తున్న శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు చాలా అదృష్టవంతులు. గతంలో వీధి దీపాలు వెలుగక, పారిశుద్ధ్యం సక్రమంగా లేక గ్రామాలు మురికి కూపాలుగా ఉండేవి. ఆరోజు గెలిచిన సర్పంచులు ప్రజల చేత రాళ్లు తినే పరిస్థితి ఉండేది. కానీ, ఈరోజు కేసిఆర్ గారి నాయకత్వంలో ఈయొక్క శాఖని మహాత్మాగాంధీ గారు కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని అక్షరాల నిరూపించిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ గారికి మనం ధన్యవాదాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది.

ఈరోజు గ్రామాల్లో ప్రత్యేకంగా ప్రతినెల గ్రామాలకు నిధులు ఇవ్వడం, నిధులు ఇవ్వడమే కాకుండా బాధ్యతాయుతంగా ఆ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్ని పర్యవేక్షించే విధంగా చూడటం. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేయడం. జవాబుదారితనం కలిగిన ఒక నమ్మకమైన వ్యవస్థని ఈరోజు గ్రామాల్లో వేయడం జరిగింది. ఏ గ్రామం వెళ్లినా ఈరోజు పచ్చని చెట్లతో కళకళలాడే విధంగా ఉన్నది. ప్రతి గ్రామంలో కూడా పల్లె ప్రకృతి వనం కానివ్వండీ, ఒక ట్రాక్టర్ కానివ్వండీ, ఒక డంపింగ్ యార్డ్ కానివ్వండీ, ఒక వైకుంఠధామం కానివ్వండీ. నాకు తెలిసినంతవరకు 12,000లకు పైగా ఉన్నటువంటి తెలంగాణలోని గ్రామాల్లో ట్రాక్టర్ లేని గ్రామం లేదంటే, దానికి దూరదృష్టితో మన కేసిఆర్ గారు చేసిన కృషి ఎంత ఉందో దీనిని బట్టి మనం అర్థం చేసుకోవాలి. గ్రామాల్లో ఎటు వెళ్లినా కూడా సీసీ రోడ్ల నిర్మాణం. ఆరోగ్యకరమైన తెలంగాణ, ఆరోగ్యకరమైన గ్రామాల్ని రూపు దిద్దడంలో కేసిఆర్ గారు చేస్తున్న కృషిని యావత్ తెలంగాణ సమాజం గుర్తిస్తోంది. కాబట్టి, అన్ని జిల్లా పరిషత్ ఎన్నికల్లో ప్రజలు వారికి పట్టం కట్టడం జరిగింది.

గతంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామ సీమల్ని, పచ్చదనంతో ఒక కళ సంతరించుకునే విధంగా వారు చేయడం జరిగింది. గతంలో ఒక మొక్క పెట్టాలంటే మనం ఎక్కడో కడియంకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చేది. కానీ, ఈరోజు ప్రతి గ్రామంలో ఒక నర్సరీని ఏర్పాటు చేసి మనకు కావల్సిన అన్ని రకాల మొక్కల్ని కూడా ఆ గ్రామ నర్సరీలో ఏర్పాటయ్యే విధంగా చూడటం జరిగింది. ఈరోజు నా నియోజకవర్గాన్ని గమనిస్తే, అందులో అందమైన పల్లె ప్రకృతి వనాలు. కొన్ని షార్ట్ ఫిలింస్ కూడా షూటింగ్ జరిగే విధంగా ఆ యొక్క గ్రామాలను పల్లె ప్రకృతి వనాలుగా తీర్చిదిద్దడం జరిగింది.

గ్రామంలోని ప్రజలు ఆ ప్రకృతి వనాల్లో సేదదీరే విధంగా గొప్పగా తయారు చేయడం జరిగింది. గతంలో ఒక మనిషి చనిపోతే అతన్ని మనం ఎక్కడ పెట్టాలో తెలిసేది కాదు. ఒక కులం వారు చనిపోతే మా ఇంటి ముంగిట నుండి తీసుకువెళ్లొద్దని చెప్పి రాజకీయ ఘర్షణలు జరిగిన

విధానాలను మనం గతంలో చూశాం. కానీ మనిషి పుట్టుక ఎంత గొప్పదో అంతిమ వీడ్కోలును కూడా అంతే గొప్పగా పంపాలని చెప్పి పెద్దలు కెసిఆర్ గారి దూరదృష్టితో ప్రతి గ్రామంలో ఈరోజు వైకుంఠధామాలు నిర్మాణం చేయడం జరిగింది. దానివల్ల ఈరోజు ఏ కులం లేదు, ఏ మతం లేదు అన్ని వర్గాల ప్రజలు దురదృష్టవశాత్తు చనిపోతే అంతిమ వీడ్కోలుని అంతే ఘనంగా తయారు చేసే విధంగా పల్లెల్ని రూపుదిద్దడం జరిగింది.

నూటికి అరవై శాతం జనాభా ఈరోజు గ్రామాల్లో నివసిస్తున్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు ఎక్కువగా వలస వచ్చేవారు. ఎనభై శాతంగా ఉన్న గ్రామీణ జనాభా ఈరోజు అరవై శాతానికి పడిపోయింది. కారణం, గ్రామాల్లో పనులు లేక, గ్రామాల యొక్క పారిశుధ్యం సక్రమంగా లేక, గ్రామాల్లో సరైన వనరులకు అవసరమైన పరిస్థితి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండేది కాదు. కానీ, ఈరోజు తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రతి పౌరుడు కూడా పట్టణాల నుండి గ్రామాలకు వచ్చేవిధంగా, ఆ గ్రామాల జీవకళ ఉట్టిపడే విధంగా పెద్దలు కేసిఆర్ గారి నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు గానీ, క్రింద స్థాయి సిబ్బంది అందురూ చేసిన కృషిఫలితంగా, మంత్రిగారు ప్రత్యేకపర్యవేక్షణ చేయటం ఫలితంగా ఈరోజు తిరిగి పట్టణాలకు వలస వచ్చే విధానం నుండి తిరిగి గ్రామాలకు వచ్చే ఒక గొప్ప విధానాన్ని పల్లెలు సంతరించుకున్నాయి.

పంచాయతీరాజ్ వ్యవస్థలో, ప్రధానంగా గ్రామ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒక జవాబుదారీ తనం ఉండే విధంగా, జనన-మరణ ధృవపత్రాలతోపాటుగా ప్రతి గ్రామంలో కూడా అన్ని రకాల సర్టిఫికెట్లు వచ్చే విధంగా పట్టణాల్లోని మున్సిపాలిటీల్లో ఏవిధంగానైతే అన్ని రకాల సర్టిఫికెట్స్ దొరుకుతున్నాయో, గ్రామాల్లో కూడా అదేవిధంగా అన్ని రకాల సర్టిఫికెట్లు లభ్యమయ్యే విధంగా చేయడం జరుగుతున్నది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈరోజు గ్రామ పంచాయతీ వ్యవస్థలో సెక్రెటరీలను ఏర్పాటు చేయడం జరిగింది. వారు జవాబుదారీ తనంతో ఉండే విధంగా ట్రాక్టర్ల నిర్వహణ గానీ, పారిశుధ్య నిర్వహణ గానీ, వచ్చే నిధులను సక్రమంగా ఖర్చు చేసే ఒక గొప్ప వ్యవస్థను రూపకల్పన చేయడం వల్ల నూతన పంచాయతీరాజ్ చట్టం జవాబుదారీ తనంతో ఉండడం వల్ల ఈరోజు గ్రామాల్లో ఇంత అభివృద్ధికి కారణం అయింది. అందుకే ఇలాంటి పల్లె -ప్రకృతి అదేవిధంగా గ్రామాలకు సంబంధించిన ఈ పర్యవేక్షణ చూసి భారతదేశంలోనే ఇరవై అవార్డ్స్ ఉంటే, మొట్టమొదటి పది అవార్డ్స్‌లో ఏడు మన తెలంగాణ గ్రామాలున్నాయంటే దానికి మనందరం గర్వకారణంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నది. దాని వెనక అధికారుల కృషి, ముఖ్యమంత్రి గారి పర్యవేక్షణ ఏవిధంగా ఉన్నదో మనం గమనించవచ్చు. దీనిని బట్టి మన తెలంగాణ గ్రామాలు ఏవిధంగా ఉన్నాయో మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.

ఉపాధి హామీ పథకం కానివ్వండీ, లేదంటే గ్రామాలకు సంబంధించిన అనేక కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా మనయొక్క వనరులను ఉపయోగించుకొని పెద్దఎత్తున ఈవిధమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయడం వల్ల దేశ వ్యాప్తంగా 10 గ్రామ పంచాయతీలను ఉత్తమ గ్రామాలుగా ప్రకటిస్తే, అందులో 7 గ్రామ పంచాయతీలు మన తెలంగాణవి కావడం. దానికి కారణం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం వారు మన పథకాలని పొగడమే తప్ప, ప్రశంసించడమే తప్ప, మిషన్ భగీరథకు ప్రత్యేకమైన నిధులివ్వడం గానీ, పల్లె ప్రగతికి ప్రత్యేకమైన నిధులివ్వడం గానీ, గ్రామల అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు కేటాయించకపోయినా తెలంగాణ స్వంత వనరులను సమీకరించుకొని ఈరోజు ఇట్లాంటి కార్యక్రమాలకు రూపకల్పన చేయడం జరిగింది.

ఈరోజు తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగింది. తండాలో మా రాజ్యమే రావాలి, మా స్వయం పాలన రావాలని ఏదైతే నినదించడం జరిగిందో ఆయొక్క కలను నెరవేర్చిన గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గ్రామ పంచాయతీలను విభజించడమే కాదు. ఆ యొక్క తండాలకు కూడా ప్రత్యేకంగా రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయొక్క గిరిజన,

ఆదివాసి గూడాలకు ప్రత్యేకంగా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఆ గ్రామాల అభివృద్ధి మీద దృష్టి పెట్టిన ప్రభుత్వం కేసీఆర్ గారి ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. పంచాయతీలను విభజించడమే కాకుండా విభజించిన పంచాయతీలకు కూడా అన్ని గ్రామ పంచాయతీలతో సమానమైన అభివృద్ధి రావాలని, ఆ గ్రామ పంచాయతీలకు మౌలిక వసతుల కల్పన జరగాలని దూరదృష్టితో ఈ బడ్జెట్‌లో ప్రత్యేకమైన నిధులు కేటాయించి ఆయొక్క తండాలను, ఆదివాసి గూడాలను జనజీవన స్రవంతిలో కలిపే విధంగా చేసిన తెలంగాణ ప్రభుత్వం, వాటి అభివృద్ధికి కూడా కట్టుబడి ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉన్నది.

గ్రామ పంచాయతీలకు ఏ రకంగా నిధులు ఇవ్వడం జరిగిందో, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు వేతనం ఇవ్వడమే కాకుండా, ఉప సర్పంచ్‌లకు వేతనం ఇవ్వడమే కాకుండా స్థానిక సంస్థలైన ఎంపిటిసి సభ్యులకు కూడా బాధ్యతలు అప్పజెప్పి, ఆ ఎంపిటిసిలు ఉత్సవ విగ్రహాలుగా మారకుండా వారిని కూడా అభివృద్ధిలో భాగస్వాములుగా చేయాలని ఈరోజు జిల్లా మరియు మండల ప్రజా పరిషత్తుల ద్వారా ప్రత్యేకమైన నిధులిచ్చి ఎంపిటిసిలను కూడా గౌరవించే విధంగా చేస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. గతంలో సర్పంచ్‌లు పెద్దఎత్తున రోడ్లు ఎక్కేవారు. ఎంపిటిసిలు మాకు బాధ్యతలు లేవని రోడ్లు ఎక్కేవారు. కానీ, ఈరోజు వారి యొక్క అన్ని సమస్యలను తీర్చి గ్రామల్లో సర్పంచ్‌లు తల ఎత్తుకొని తిరిగే విధంగా చేసిన ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని స్థానిక సంస్థలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. అంటే ఈరోజు గ్రామ పంచాయతీలుగా చేయడం, తగిన సిబ్బందిని ఇవ్వడం పైన కలెక్టర్ గారే పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని, ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని లోకల్ బాడీస్ కోసం పెట్టి గ్రామాలను పర్యవేక్షించడం జరుగుతుందంటే ఎంత చిత్తశుద్ధితో పరిపాలనలో అన్ని వర్గాలని భాగస్వాములుగా చేయడం జరుగుతుందో దీనినిబట్టే మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.

అదేవిధంగా ట్రాక్టర్లు అందజేసి, గ్రామాల్లో చెత్తని సక్రమంగా తీసుకొనిపోయే విధంగా చేయడం ద్వారా గ్రామాల పరిసరాలని పరిశుభ్రంగా చేయడంతోపాటుగా వారికి భారం పడకుండా అనేక వసతులు గ్రామ పంచాయతీల్లో కల్పించడం జరిగింది.

2.40 మ. హరితహారం ద్వారా వచ్చిన ప్రతి మొక్క బ్రతికించే విధంగా, గతంలో ఎన్ని మొక్కలు నాటాము అన్నది ముఖ్యం కాదు, ఎన్ని మొక్కలు బ్రతికాయన్నదే ముఖ్యం, ఈరోజు నాటిన ప్రతి మొక్కను బ్రతికించడానికి పెద్దఎత్తున శ్రీకారం చుట్టారు. ట్రాక్టర్ల ద్వారా గ్రామాలలోని మొక్కలను బ్రతికించడం వల్ల రహదారి వెంట - అశోకుడు చెట్లు నాటించెను అని మనం చిన్నప్పుడు చదువుకున్నట్లుగా ఈరోజు మళ్ళీ కనిపిస్తుంది. కేసీఆర్‌గారి దూరదృష్టితో గ్రామసీమలలో నాటిన ప్రతి మొక్క బ్రతికించడం వల్ల ఆ మొక్కలు వనాలుగా మారిపోయాయి.

కోతుల బెడద - అడవులు అంతరించిపోవడం వల్ల అడవుల్లో ఉండాల్సిన కోతులు గ్రామాల్లోకి వస్తున్నాయి. దానికి విరుగుడుగా వానరాలు అడవుల్లోకి వెళ్ళాలనే ముఖ్యమంత్రిగారి సంకల్పంతో పంచాయితీరాజ్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన గ్రామ ప్రకృతి వనం, మండలానికి బృహత్ ప్రకృతి వనం, రోడ్లవెంట చెట్లునాటే కార్యక్రమం ద్వారా అడవులను పెంచుకుంటేకోతుల బెడద కొంతవరకు తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఒక సమగ్రమైన ప్రణాళికతో కేసీఆర్‌గారు ఈ కార్యక్రమాలను రూపొందించారు.

ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసి అక్కడ గ్రామపంచాయితీలకు కొంత ఆదాయం వచ్చే విధంగా తెలంగాణ ప్రభుత్వం చూడటం జరుగుతుంది. దానితోపాటుగా ప్రతి గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేయడం ద్వారా ఆయా గ్రామాలకు కావలసిన మొక్కలను, పండ్లతోటలు, ఔషధ మొక్కలు పెంచే విధంగా ప్రణాళికలను గ్రామాలలోనే రూపకల్పన చేయడం జరిగింది.

ఎంతోకాలంగా గ్రామాలలో కరెంటు స్తంభాలకు సంబంధించిన సమస్య ఉండేది. కరెంటు వైర్లు వేలాడుతూ ఉండేవి. పల్లెప్రగతి కార్యక్రమంద్వారా పెద్దఎత్తున మిడిల్‌పోల్స్ సమస్యను, వేలాడే వైర్ల సమస్యను పరిష్కరించారు. ఆయా గ్రామపంచాయితీలకు కావలసిన అనేక సౌకర్యాల కొరకు తెలంగాణ ప్రభుత్వమే ప్రత్యేకమైన నిధులు ఇచ్చి గ్రామపంచాయితీలపై భారం పడకుండా చేసింది.

ఈ సందర్భంగా మంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమిటంటే గ్రామాలు కొన్ని విస్తరించాయి కాబట్టి ఆ ప్రాంతాలకు కూడా కరెంటు స్తంభాలను వేసి, కరెంటు సరఫరా అయ్యేలా చేసి, గ్రామ పంచాయితీల మీద భారం పడకుండా చూడాలని కోరుతున్నాను. గతంలో కొన్ని సందర్భాలలో గ్రామాలలో కొంతమంది కరెంటు పోల్స్ షాకుతో ప్రమాదాలకు గురైన వారు, చనిపోయినవారు కూడా ఉన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం మానవతాదృక్పదంతో, ప్రత్యేకమైన శ్రద్ధతో రూ.330కోట్ల పైచిలుకు ఖర్చుచేసి గ్రామ పంచాయితీల మీద భారం పడకుండా శాశ్వతంగా కరెంటుకు సంబంధించిన, వీధిదీపాల సమస్యలను పరిష్కరించడం జరిగింది.

గ్రామాలలో మంచినీటి సమస్య ఉండేది. ఫ్లోరైడ్ సమస్య మనకు తెలియంది కాదు. నల్గొండలాంటి జిల్లాల్లో ఫ్లోరైడ్ సమస్య చాలా తీవ్రంగా ఉండేది. మంచినీటి కొరకు కిలోమీటర్లు వెళ్ళి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేది. కరెంటు లేక, నీళ్ళట్యాంకుల్లో నీళ్ళు లేక ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. కానీ దేశానికే ఒక ఆదర్శవంతంగా పరిశుభ్రమైన మంచినీరు అందించాలి, గ్రామీణ ప్రాంత ప్రజలు అనారోగ్యం పాలు కావద్దని కేసీఆర్‌గారు దూరదృష్టితో రూ.36,000 కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని ఏర్పాటు చేసి ఇంటింటికీ నల్లా ఇచ్చే కార్యక్రమం ఎంతో అద్భుతమైనది. కేంద్రమంత్రులు, అనేక రాష్ట్రాలకు సంబంధించిన మంత్రులు వచ్చి మిషన్ భగీరథ పథకాన్ని ఏరకంగా చేస్తున్నామో పరిశీలించి, వారి రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాన్ని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నారు. భారతదేశంలో తెలంగాణరాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా నిలిచేట్లు చేసిన మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగస్వాములైన అధికారులందరికీ నేను ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గ్రామాలలో పరిశుభ్రమైన మంచినీరు లేక ఎన్నో రోగాలు వచ్చేవి. వర్షాకాలం వస్తే పరిస్థితి ఏ రకంగా ఉండేది. ఈరోజు ఒక్క కరోనా మహమ్మారి తప్ప సీజనల్ వ్యాధులు తగ్గడానికి కారణం పల్లెప్రగతి, మిషన్ భగీరథ కార్యక్రమాలు. ఈ కార్యక్రమాల వల్ల గ్రామాల్లో సీజనల్ వ్యాధులు తగ్గిపోయి ప్రజలు ఆసుపత్రుల పాలు కాకుండా ప్రజలలో గొప్ప మనోధైర్యాన్ని కలిగించాయి. పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా చెత్తను తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా, సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటున్నారు.

పంచాయితీరాజ్ శాఖ మంత్రులు ప్రత్యేకమైన శ్రద్ధతో వందలకోట్ల రూపాయలు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి కేటాయించడం, అలాగే పి.ఎం.జి.ఎస్.వై పథకంద్వారా కొన్ని రోడ్లు మంజూరు చేయడం జరిగింది. సీసి రోడ్ల నిర్మాణంతో గ్రామాలు అందంగా కనిపిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం రోడ్ల విషయంలో ఆర్ అండ్ బి శాఖకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందో పంచాయితీరాజ్‌శాఖకు కూడా అదే ప్రాధాన్యత ఇచ్చి ప్రతిఒక్క రోడ్డును రెన్యువల్ చేయడం జరిగింది. దానితో గ్రామాలలో కొత్త రోడ్ల నిర్మాణాలతోపాటూ, గ్రామాలలో రైతులు తిరిగే డొంక రోడ్లను కూడా వేస్తున్నది. ఇంకా ఈ కార్యక్రమాలను కొనసాగించవలసిన అవసరం ఉంది.

రైతు వేదికలను వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసినా దానికి మూలం పంచాయితీరాజ్ శాఖనే. ఆత్మగౌరవంతో రైతు తన పంటలకు సంబంధించిన గిట్టుబాటు ధర గురించి కానీ, క్లస్టర్‌లో ఏ పంట వేయాలో రైతులే నిర్ణయించుకునే ఒకస్వేచ్ఛని భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రైతువేదికలను ఏర్పాటుచేసుకోగలిగాము. ఈరోజు ఎన్నో కార్యక్రమాలు పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా జరుగుతున్నాయి. ఇన్ని మంచి కార్యక్రమాలు చేసింది మన తెలంగాణ ప్రభుత్వం. అయితే రెండు, మూడు డిమాండ్లను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. గ్రామీణ ప్రాంతాలలో మిషన్ భగీరథ కార్యక్రమం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. పెద్ద గ్రామాలకు సక్రమంగా నీటిపారుదల జరగడం

లేదు. అక్కడ గ్రామ పంచాయితీలే నీళ్ళ కొరకు మోటర్లు వేయాల్సిన పరిస్థితి వస్తుంది. దీనితో కరెంటు బిల్లుల సమస్య వస్తుంది. ఇంత పెద్ద ఎత్తున మిషన్ భగీరథ చేపట్టిన మనం ఈ చిన్న సాంకేతిక కారణాలను, అవరోధాలను తొలగించి గ్రామపంచాయితీల మీద భారం పడకుండా చూడాలని కోరుతున్నాను.

మిషన్ భగీరథ కార్యక్రమం రాకముందు Protected Water Schemes లో చాలా మంది వర్కర్లు పనిచేశారు. వారిని పర్మినెంటు చేయకపోయినా కనీసం ఒక పే స్కేలు నిర్ణయించి, ఎందుకంటే వారికి ఆరునెలలకు ఒకసారి కూడా వేతనాలు రాని పరిస్థితి ఉంది. కాబట్టి ఈ సమస్యను కూడా పరిష్కరించాలని కోరుతున్నాను.

కంప్యూటరు ఆపరేటర్లు మండల స్థాయిలో పనిచేస్తున్నారు. గ్రామాలలో అన్ని పౌరసేవలను అందిస్తున్న ఈ సందర్భంలో వారికి ఉద్యోగ భద్రతకు సంబంధించి ట్రెజరీనుంచి జీతాలు ఇవ్వాలి. అలాగే గ్రామదీపికలకు సంబంధించి రెండుమూడు సమస్యలు ఉన్నాయి. వాటిమీద కూడా దృష్టి పెట్టాలి.

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న కొత్తవిడో పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, ఒంటరి మహిళ పెన్షన్లు వీటిమీద క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. మేము ఏ గ్రామం వెళ్ళినా కూడా భర్తను కోల్పోయిన వాళ్ళు మాదగ్గరకు వచ్చి పెన్షన్ల గురించి అడుగుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం రాకముందు రూ.200 ఉన్న పెన్షనును ఇప్పుడు రూ.3000 చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంచి ఈరోజు కేసీఆర్‌గారిని ఒక పెద్ద కొడుకుగా తెలంగాణ ప్రజలు భావిస్తున్న సందర్భంలో ఈ చిన్న సమస్యను కూడా పరిష్కరించినట్లయితే బాగుంటుంది. అదేకాకుండా 57 సం.నుంచి పెన్షన్లు ఇచ్చే కార్యక్రమంపై - ఏప్రిల్ మాసం నుంచి కొత్త పెన్షన్లను అందిస్తారు అనే వార్తను పేపర్లలో చూసిన తరువాత అప్లికేషన్లు పెట్టుకోవడం ప్రారంభించారు కానీ ఆన్‌లైన్‌లో అప్లికేషన్లను తీసుకోవడం లేదు. ఆ సాంకేతిక కారణాలను కూడా అధిగమించి, దానికి సంబంధించిన శుభవార్తను తక్షణమే చెప్పాలని కోరుకుంటున్నాను.

ఈరోజు తెలంగాణ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్ళుగా నడిపిస్తుంది. గ్రామాలను సుందరమైన గ్రామాలుగా చేసి, పల్లె ప్రకృతి వనాలు చేసి, ఊరికి ట్రాక్టర్లు ఇచ్చి ఒక జవాబుదారీతనాన్ని పెంచింది. నగరాలకు మించి పట్టణాలు ఉండే విధంగా, పట్టణాలనుంచి తిరిగి గ్రామాలకు వలసలు వస్తున్న ఈ క్రమంలో అన్నీ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం మనకు ఉంది. పెన్షను విషయంలో కూడా తగు దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన స్పీకరు గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

2.50 మ. **శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (మునుగోడు)** - ధన్యవాదాలు అధ్యక్షా. ఇందులో పది అంశాలున్నాయి. అదే నాకు అర్థం కావడం లేదు. ఒక్కొక్క సబ్జెక్టు మీద రెండు నిమిషాలు మాట్లాడినా ఇరవై నిమిషాలవుతుంది. గతంలో బడ్జెట్ సమావేశాలు దాదాపు నెల రోజులు మినిమం నిర్వహించేవారు.

(అంతరాయం)

సార్, దయచేసి రన్నింగ్ కామెంటరీ లేకుండా చూడండి. ఏదో అవకాశం వచ్చింది. నన్ను మాట్లాడనివ్వండి. అధ్యక్షా, గతంలో ఎక్కువ రోజులు పద్దుల మీద కూలంకషంగా చర్చించేవాళ్లు. ఇప్పుడు పది సబ్జెక్టులున్నాయి. వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ని ఒక పది నిమిషాలు, ఇరవై నిమిషాలు అంటే, సబ్జెక్టుకి రెండు,మూడు నిమిషాలు అంటే సరిపోదు.

నేను ఈ రోజు మొట్టమొదటగా పంచాయత్ రాజ్ అంశం గురించి మాట్లాడతాను. ఎందుకంటే ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్టు. మన సోదరులు, మంత్రివర్యులు కూడా ఇక్కడే ఉన్నారు. మనందరితో పాటు, గాంధీజీగారు కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలని కోరుకుంటున్నాము. కాని, హైదరాబాద్‌తో కూడిన....

మిస్టర్ స్పీకర్ :- రాజగోపాల్‌రెడ్డిగారు, తమరు అన్నట్లుగానే ఆరు సబ్జెక్టులున్నాయి. అంటే ఆరుగురు మినిస్టర్లు, పది సబ్జెక్టులు. మీరు రెండు నిమిషాలు అనుకుని, ఇరవై నిమిషాల్లో పూర్తి చేసుకోవచ్చు. సబ్జెక్టుకి రెండు నిమిషాలు అని మీరే అన్నారు. Please go ahead.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి:- ముప్పై నిమిషాలైతే అలాట్‌మెంట్ ఉంది కదా సార్. ఆ సమయాన్ని కట్ చేయకండి. మీతో కమిట్ అయితే కష్టం సార్. మినిమం థర్టీ మినిట్స్ అయితే ఇస్తున్నారు కదా?

గ్రామాలు బాగుపడాలని మనందరం అనుకుంటున్నాము. మెజారిటీ ప్రజానీకం ఇప్పటికి కూడా గ్రామాల్లోనే ఉంటున్నారు. మనం మన రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత సర్‌ప్లస్ బడ్జెట్‌తో మన రాష్ట్రం ఏర్పాటయింది. అప్పుడు మనం ఏమనుకున్నామంటే తెలంగాణ వస్తే మన గ్రామాలు అభివృద్ధి చెందుతాయనుకున్నాము. అయితే ఎనిమిదేళ్లు అయిన తరువాత కూడా మన అప్పులు పెరుగుతున్నాయని ప్రభుత్వం చెబుతున్నది. ఈ సంవత్సరం ఇంతున్నాయి, వచ్చే సంవత్సరం ఇంత చేస్తాం అని చెప్పి, చెబుతున్నది. సరే, అవసరముంటే అప్పులు చేయమని గతంలో కూడా చెప్పాము. కరోనా పరిస్థితుల వల్ల, మనకు అనుకున్న ఆదాయం రాకపోవడం వల్ల ప్రభుత్వం కొన్ని తప్పని సరి ఖర్చులు, ఫిక్స్‌డ్ పేమెంట్లు ఉంటాయి కాబట్టి అప్పులు చేసింది. ఎమర్జెన్సి సిచ్యుయేషన్ వచ్చింది కాబట్టి.

కాని ఎనిమిదేళ్ల తరువాత కూడా గ్రామాల్లో కొత్తగా ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీల్లో బిల్డింగులు కట్టుకోకపోవడం, అంతర్గత రోడ్లుగాని, మురికి కాల్వలుగాని ఇటువంటి చిన్నచిన్నవి కూడా ఇంకా ఉన్నాయి. నేను ఎమ్మెల్యే అయిన తరువాత ఏ గ్రామానికి వెళ్లినాగాని పాపం వాళ్లు ఏమడుగుతారు అధ్యక్షా? మాకు వెయ్యి కోట్లు కావాలి, లక్ష కోట్లు కావాలి అని గొంతెమ్మ కోర్కెలు కోరరు. గ్రామాల్లో ప్రజలు ఏ ఊరికి పోయినా అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, మా గ్రామానికి ఒక మంచి పంచాయతీ బిల్డింగు, ఇలా చిన్నచిన్న కోర్కెలు అధ్యక్షా. ప్రభుత్వం అనుకుంటే నిజంగా గ్రామాల్లో ఈ పనులు చేయగలదు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నది. పల్లె ప్రగతిలో భాగంగా వైకుంఠధామం, ప్రకృతి వనం ఇలా మంచి కార్యక్రమాలు చేస్తున్నది. కాదనడం లేదు.

కాని దానికి తోడు కొన్ని నిధులను కూడా ఇచ్చి, గ్రామాలను అభివృద్ధి చేస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- భాస్కర్‌రావుగారూ, కూర్చోండి. మినిస్టర్‌గారు రిప్లై ఇస్తారు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి :- అధ్యక్షా వాళ్లు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. దానికి వాళ్ల దగ్గర ఆన్సర్ లేదుగాని పల్లె ప్రగతిలో భాగంగా చేసిన దానికంటే సర్పంచ్‌ల విషయంలో మాత్రం ప్రభుత్వం అధికారుల చేత వాళ్లు నిర్దేశించిన సమయంలోనే పనులు చేయాలని సర్పంచ్‌ల మీద భారం వేసి, కంప్లీట్ చేయడానికి వారు ఒత్తిడి భరించలేక, సర్పంచ్‌లు అప్పులు చేసి, పనులు చేశారు. ప్రభుత్వం సరైన సమయంలో వెంటనే బిల్లులు చెల్లించకపోవడం వలన దాదాపుగా తెలంగాణ వ్యాప్తంగా, ఒక్క నియోజకవర్గం అని కాదు, చాలామంది సర్పంచులు అప్పులపాలైనారు. మిత్తీలు కట్టి, కట్టి అప్పులపాలైనారు కొందరు సర్పంచులైతే ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. చాలా సంఘటనలున్నాయి. ఈ రాష్ట్రంలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు జరిగినాయి. రంగారెడ్డి జిల్లాలో ఒక గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన.......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- దయచేసి ఆయన్ని పూర్తి చేయనివ్వండి. మినిస్టర్‌గారు సమాధానం చెబుతారు. Go ahead.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో 2014 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అప్పుడు ప్రభుత్వం పది లక్షల రూపాయలు, సిడిఏఫ్ ఫండ్ నుండి ఐదు లక్షల రూపాయలు ప్రోత్సాహం క్రింద ఇస్తామని చెప్పారు. అది కూడా ఇంతవరకు రిలీజ్ కాలేదు. మూడేళ్లయినా. ఆ విషయంలో కూడా కొంతమంది సర్పంచ్‌లు, వారికి ఎదురవుతున్న ఒత్తిడి మేరకు, పదిహేను లక్షలు వస్తాయి కదా అని చెప్పి, అప్పులు తీసుకువచ్చి పనులు చేశారు అధ్యక్షా, చాలామంది. తరువాత ఆ పదిహేను లక్షల రూపాయలు ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీలకు ఇస్తామని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

ఏమిటిది అధ్యక్షా? గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు చిన్నచిన్న ఊర్లకు నలబై వేల రూపాయలు వస్తాయి అధ్యక్షా. నలబై వేల రూపాయలు వస్తే, బలవంతంగా ట్రాక్టర్ కొనిపించారు. వారికి ఆ ఊరిలో అవసరమే లేదు. నాలుగొందలో, ఐదొందలో జనాభా ఉంది. కరెంటు బిల్లు కట్టాలి. సిబ్బంది జీతాలు, ట్రాక్టర్ ఇన్‌స్టాల్‌మెంట్, ఎక్కడికెల్లి వస్తుంది అధ్యక్షా? సర్పంచ్ జేబులో నుండి నలబై వేల రూపాయలు వేసుకుంటే, గ్రామంలో సర్పంచ్ ఏ విధంగా ముందుకుపోతాడు? ఇది వాస్తవం అధ్యక్షా. చిన్నచిన్న గ్రామాలు, కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలో ఈ పరిస్థితి ఉంది. చాలామంది సర్పంచ్‌లు ఇలాగే ఉన్నారు. ఈ విషయం అందరికీ తెలుసు. దయచేసి ఆత్మవంచన చేసుకోవద్దు. సర్పంచ్‌లకు వాళ్లకిచ్చే నిధులకు, ప్రభుత్వం పెట్టిన కండిషన్స్ ప్రకారం పని చేయాలంటే వారికి సరిపోవడం లేదు అధ్యక్షా.

ఇక ఎంపీటీసీల విషయానికి వస్తే పాపం వారిది దయనీయమైన పరిస్థితి. వాళ్లకు నిధులు లేవు, నిధులు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో శిలాఫలకాల్లో వాళ్ల పేర్లు కూడా లేదు. అలా కూడా మమ్మల్ని అవమాన పరుస్తున్నారని వాళ్లంటున్నారు. మాకు కూర్చోవడానికి కుర్చీ లేదంటున్నారు. అందుకే రాష్ట్రప్రభుత్వాన్ని మీ ద్వారా కోరేది ఏమిటంటే కొన్ని ఫండ్స్ మండల పరిషత్తులకు కూడా ఇస్తే, ఆ ఎంపీటీసీలను కూడా అభివృద్ధిలో భాగస్వాములను చేస్తే వాళ్లకు కూడా సంతోషంగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :- రాజగోపాల్‌రెడ్డిగారూ, మైక్ కట్ చేస్తేనేమో చేశారని బాధపడతారు. ఒకటే సబ్జెక్టుకి పది నిమిషాలయింది. అంటే మీరు పది సబ్జెక్టులంటారు. మీరు చెప్పాల్సిందేదో సూక్ష్మంగా చెప్పండి. క్లుప్తంగా చెప్పండి. మీరు అడిగినట్లుగా పది సబ్జెక్టులు మాట్లాడటానికి అవకాశం ఇస్తానని చెప్పాను.

3.00 మ. **శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి** :- అధ్యక్షా, మీ మీద గౌరవంతో మీరు ఎంత సమయం ఇచ్చినా సరే నేను మాట్లాడుతాను. రూరల్ డెవలప్‌మెంట్ విషయానికి వస్తే అభయహస్తం పథకం క్రింద మహిళా సంఘాలు కట్టిన డబ్బుల గురించి ఈ మధ్యనే మంత్రి హరీష్‌రావు గారు రెవ్యూ చేశారు. ఆ నిధులు ప్రభుత్వ కాంట్రిబ్యూషన్‌తో కలిపి మిత్తితో సహా వెయ్యి కోట్ల రూపాయాలు గతంలో అభయహస్తం పథకం క్రింద మహిళలు ఇచ్చిన డబ్బును ప్రభుత్వం మళ్లీ చెల్లిస్తుందని చెప్పారు. కాబట్టి అది ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిషన్ భగీరథ గురించి గత శాసనసభ సమావేశాల సందర్భంలో కూడా నేను మాట్లాడాను. ఇప్పుడు కూడా మాట్లాడుతున్నాను. మిషన్ భగీరథ పనులు పూర్తి అయినా సరే operation and maintenance విషయంలో ఇప్పటివరకు మార్గదర్శకాలను డిసైడ్ చేయలేదు. లీకేజీలు ఉన్నవాటికి మరమత్తులు చేయాలి. రెగ్యులర్ మెయింటెనెన్స్ ఉంటుంది. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు వచ్చి మెయిన్ గ్రిడ్ పనులన్నీ పూర్తి చేశారు. ఇన్‌ట్రావర్క్‌ను చిన్న చిన్న కాంట్రాక్టర్లు తెలంగాణ నుంచి చేశారు. వాళ్లకు ఇంత వరకు బిల్లులు రాలేదు. ఊర్లలో ఇన్‌ట్రా పైపులని చిన్న చిన్న పనులు చేశారు. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు వేల కోట్ల రూపాయలు దోచుకొని వెళ్లిపోయారు. దానికి గైడ్‌లైన్లు లేవు, వాళ్ల సిబ్బంది లేరు, వాళ్ల మెయింటెనెన్స్ లేదు, లీకేజీ మరమత్తులు చేయడం లేదు. ఊర్లలో తెలంగాణ కాంట్రాక్టర్లతో చేపిస్తే వాళ్లకు బిల్లులు చెల్లించని పరిస్థితి ఉన్నది. మరొక సమస్య ఏమంటే ఒకటే ఓవర్‌హెడ్ ట్యాంకు ఉన్న గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్ల, బోరు నీళ్ల రెండూ ఒకే ట్యాంకులోకి వెళుతున్నాయి. కామన్ ట్యాంకు పైపులైను ఉన్న చోట మంచి నీళ్ల ఎక్కడ ఉంటాయి, రెండు రకాల నీళ్ల కలిసిపోతున్నాయి. అనేక గ్రామాలలో ఇదే పరిస్థితి ఉంది. మిషన్ భగీరథ నీళ్ల ఇంటింటికి సరఫరా చేస్తున్నామని అంటున్నారు కానీ ఒకసారి మీరు ఆలోచన చేయండి, ఒకటే ఓవర్‌హెడ్ ట్యాంకు ఉండి సెపరేట్ పైపులైను లేకుండా ఉన్న చోట మిషన్ భగీరథ వాటర్ ప్యూర్ వాటర్ ఏ విధంగా అవుతుంది. నిజంగా మిషన్ భగీరథ ద్వారా మంచి నీళ్ల త్రాగిస్తున్నామనే పర్పస్ సర్వ్ అయిందా అంటే కాలేదు. మా నియోజకవర్గానికి వస్తే తీసుకెళ్లి చూపిస్తాను. మా నియోజకవర్గంలో ఒకటే ఓవర్‌హెడ్ ట్యాంకు ఉన్న

గ్రామపంచాయతీలు ఉన్నవి కాబట్టే చెబుతున్నాను. అందులో దాచిపెట్టేదేమున్నది. ఉన్న నిజం మాట్లాడుతున్నాను.

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, మిషన్ భగీరథ ప్రాజెక్టు వరకు అప్పు తెచ్చిన డబ్బులు తెలంగాణ రాష్ట్రంలో సీమాంధ్ర కాంట్రాక్టర్లకు 99శాతం చెల్లింపులు చేసిన మాట వాస్తవం కాదా. ఇందులో రాసి ఉంది. తెలంగాణ కాంట్రాక్టర్లు చేసిన చిన్న చిన్న పనులకు బిల్లులు రాలేదు. వాళ్లు వేల కోట్లు దోచుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి కోసం వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :- రాజగోపాల్‌రెడ్డి గారూ, ఈ కామెంట్ మీరు చేసేటప్పుడు దయచేసి ఆలోచన చేయండి. టెండర్ విధానంలో ఈ కాంట్రాక్టరు, ఆ కాంట్రాక్టరు అని ఏమి ఉండదు కదా. అనవసరంగా ఆరోపణ చేసి మీ హుందాతనాన్ని పోగొట్టుకోకండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి :- అధ్యక్షా, నేను వాస్తవం మాట్లాడుతున్నాను. అన్నింటికంటే ముఖ్యమైనది ఏమంటే ప్రభుత్వం 2020సంవత్సరంలో కోవిడ్ సమయంలో కూడా క్షేత్రస్థాయిలో సివిల్ ఇంజనీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా 700మంది మిషన్ భగీరథ పథకం గురించి ఉద్యోగంలో పని చేశారు. వారిని ఆకస్మికంగా నోటీసు ఇవ్వకుండా ఆ 700మందిని తీసివేశారు. ఇంత పెద్ద మొత్తంలో బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో 700మంది సివిల్ ఇంజనీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా క్షేత్రస్థాయిలో మిషన్‌భగీరథ పథకం అమలు చేయడానికి చాలా కష్టపడి పనిచేశారు. 700మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లను తీసివేయడం జరిగింది. ఎన్నో రోజుల నుంచి వాళ్లు అడుగుతున్నారు. వేల కోట్లు, లక్షల కోట్లు బడ్జెట్ ఉన్నా మేమే ఈ ప్రభుత్వానికి భారమయ్యామా, మేము కష్టపడ్డాము. తెలంగాణ బిడ్డలము, తెలంగాణ ఉద్యమంలో ఉన్నామని చెప్పి వాళ్లు అడుగుతున్నారు, వాళ్లను తీసుకోమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఉపాధిహామీ పథకం విషయంలో అధిక శాతం ఎస్.సి, ఎస్.టి, బి.సిలు ఉన్నారు. 7,600మంది .....

మిస్టర్ స్పీకర్ :- మీరు ముప్పై నిమిషాల సమయం అడిగారు. అందులో ఇరవై నిమిషాల సమయం పూర్తి అయింది. You have to utilize your time properly.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి :- అధ్యక్షా, 7,600మంది ఫీల్డ్ అసిస్టెంట్లను అన్యాయంగా తీసివేశారు. ప్రభుత్వం వెంటనే వీళ్లను విధుల్లోకి తీసుకుని న్యాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారు సభలో ఉన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారు కూడా సభలో ఉన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ ఫండ్స్ స్థానిక ప్రజాప్రతినిధులకు సంబంధించి ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉన్న చోట ఇవ్వడం లేదు. అవి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు. అందరికి సమానంగా న్యాయం ఉండాలి కానీ నిధుల విషయంలో ఈ పార్టీ ఆ పార్టీ అని ఏమి ఉండదు కదా. కేంద్ర ప్రభుత్వ విషయంలో ఎన్ఆర్ఇజిఎస్ ఫండ్స్ ఎమ్మెల్యేల ద్వారా స్థానిక ప్రజాప్రతినిధులకు జెడ్‌పిటిసి, ఎమ్‌పిటిసిలకు ఇవ్వాలని మేము దయాకర్‌గారిని అడుక్కోవలసి వస్తున్నది.

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, ఈజీఎస్ నిధులకు సంబంధించి ఒక నియోజకవర్గానికి ఇచ్చి మరొక నియోజకవర్గానికి ఇవ్వకపోవడమనేది ఉండదు. నాకు తెలిసినంతవరకు వారి నియోజకవర్గానికి కూడా నాలుగుకోట్ల రూపాయలకు పైగా వచ్చాయి. అయినా వారు సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారు. ఆ విధంగా మాట్లాడవద్దని వారికి చెబుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారిని కూడా మేము కోరడం జరిగింది. ఇవి శాసనసభసభ్యులకు గానీ, పార్లమెంటు సభ్యులకు గానీ ఇచ్చే నిధులు కావు. ఎక్కడ అవసరాలు ఉంటే ఆ అవసరాలను దృష్టిలోపెట్టుకొని ఇవ్వాల్సిన నిధులు. టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు ఎక్కడ ఉన్నారో అక్కడే నిధులు ఇచ్చారు. ఇంకా మిగతా ప్రాంతాలలో ఇవ్వలేదు. ఇది అప్రజాస్వామికమని చెబుతున్నాము.

శ్రీ జి.జగదీష్‌రెడ్డి :- అధ్యక్షా, శ్రీధర్‌బాబుగారు మాట్లాడే ముందు చెక్ చేసుకొని మాట్లాడితే మంచిది. నా జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నారు. ఆ నియోజకవర్గానికి ఇచ్చిన నిధుల సంఖ్యను ఇప్పుడే మంత్రిగారు చెబుతారు. అక్కడ కూడా నిధులు ఇచ్చాము. మీరు మాట్లాడేది నిజం కాదు. ఇటువంటివి మాట్లాడకూడదు. ఒక సభ్యుడు సభను తప్పుదోవ పట్టిస్తే మీరు సరిచేయాలి కానీ మీరు కూడా అసత్యాలకు సపోర్ట్ చేయకూడదు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి :- అధ్యక్షా, మా దృష్టిలో ఉన్నది నూటికి నూరు శాతం నిజమే అని అనుకున్నదే మేము చెబుతున్నాము. కాదు అంటే మేము ఏమి చెప్పలేము. ఆర్ అండ్ బి శాఖమంత్రిగారు సభలో ఉన్నారు. వారికి సభాముఖంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నిండు నూరేళ్ల ఆరోగ్యంగా భగవంతుని ఆశీస్సులతో మంచిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సేవచేస్తూ, ఇంకా పైకి ఎదగాలని కోరుకుంటున్నాను. గత శాసనసభ సమావేశంలో కూడా నేను వారికి చౌటుప్పల్ నుంచి నారాయణ్‌పూర్‌కు వెళ్లే రోడ్డు చాలా భయంకరంగా ఉన్నదని చెప్పాను. మా నియోజకవర్గానికి వెళ్లే మెయిన్‌రోడ్డు. ఆ రోడ్డును వందశాతం రిపేర్ చేయిస్తామని సభాసాక్షిగా చెప్పారు. ఇప్పటివరకు పూర్తి చేయలేదు. మోటర్‌సైకిళ్ల మీద నుంచి క్రిందకు పడిపోతున్నారు. మీ పుట్టినరోజు మాకు కానుకగా చౌటుప్పల్ నుంచి నారాయణ్‌పూర్‌కు మధ్య రోడ్డు పూర్తి చేయాలని కోరుతున్నాను. నియోజకవర్గంలో కూడా..........

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ప్రతిపక్ష సభ్యులు మాట్లాడకపోతే ప్రభుత్వానికి ప్రజల సమస్యల గురించి ఏవిధంగా తెలుస్తుంది. మేము ఏమైనా అంటే అధికారపక్ష సభ్యులు బాధపడుతారు.

3.10 మ. నాకు ఉన్న పరిజ్ఞానం ప్రకారం ఒక్కసిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌లో ఉన్న రోడ్లు తెలంగాణలోని ఏ నియోజకవర్గంలో లేవు. మునుగోడులో రోడ్లు అయితే చాలా ఘోరంగా ఉన్నాయి. మీరు ఔనన్నా, కాదన్నా ఇది వాస్తవం. అవసరం లేకున్నా గజ్వేల్, సిద్దిపేట సిటీలలో పెద్ద పెద్ద రోడ్లు ఫోర్ లేన్, సిక్స్ లేన్. మా దగ్గర చిన్న చిన్న రోడ్లు కూడా గుంతల రోడ్లు. మా మునుగోడు నుంచి నల్గొండ పోయే ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డులో పెద్ద పెద్ద గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. మునుగోడు నుంచి నార్కెట్‌పల్లి వచ్చే రోడ్డు కూడా బాగలేదు. చండూరు పట్టణంలో ఆర్ అండ్ బి రోడ్డు బిల్లులు రాక మూడేళ్ల నుంచి అడుగుతున్నాం. ఆ రోడ్డును కాంట్రాక్టర్ వదిలి వేసి పోయాడు. చండూరు టౌన్‌లో డివైడర్లు పెట్టి చేస్తామని, టెండర్ పిలిస్తే, కాంట్రాక్టర్ ఒక రెండు సంవత్సరాలు బిల్లు కోసం ఎదురు చూసి, వదిలేసి వెళ్లిపోయాడు. మునుగోడు టౌన్‌లో వర్షం వస్తే మెయిన్ రోడ్డు నుంచి ఇళ్లకు, షాపులకు నీళ్లు వస్తున్నాయి. లోకల్‌గా అక్కడి అధికారులకు, సంబంధిత మంత్రి గారికి, ENC గారికి రెగ్యులర్‌గా నేను ఫాలో అప్ చేస్తున్నా కానీ పనులు కావడం లేదు. ఇది నిజం. ప్రతిపక్షంలో ఉన్న నియోజకవర్గాల్లో కూడా పార్టీలకు అతీతంగా కొన్ని నిధులిచ్చి మెయిన్ రోడ్లను టెండర్‌కి పిలిచి, పూర్తి చేయించాలని దయచేసి మీద్వారా మంత్రిగారిని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, సమయం తక్కువగా ఉంది, తొందరగా పూర్తి చేయమన్నారు. నేను ఆర్ అండ్ బి గురించి రెండు నిమిషాల్లోనే మాట్లాడాను. రాష్ట్రం మొత్తం గురించి మాట్లాడలేదు. మీ ప్రెషర్ పెట్టడం వల్ల నేను ఎక్కువ సేపు మాట్లాడలేకపోతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- నా ప్రెషర్ అని కాదు, మీరు చెప్పిన మాటలనే మళ్లీ రిపీట్ చేస్తున్నారు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- 30 రోజులు సమావేశాలు పెట్టి, ఇదే రెండు సబ్జెక్టులు వివరంగా చర్చించి ఉంటే బాగుండేది. ఇరిగేషన్ విషయంలో మొన్న మాట్లాడిన సభలో మన భట్టి విక్రమార్కగారు మాట్లాడారు, హరీష్‌రావు గారు రిప్లై ఇచ్చారు, నేను కూడా చెప్పాను. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు కాబట్టి మన ముఖ్యమంత్రి గారికి ఎప్పటికీ చిరస్థాయిలో పేరు ఉంటుంది. ఎందుకంటే,

ఉద్యమం చేసి తెలంగాణను సాధించుకున్నాం కాబట్టి. గతంలో అభివృద్ధి పనులను చేసిన ప్రభుత్వాల పేర్లే ఉండొద్దు తెలంగాణలో మా పేరే ఉండాలనే ధోరణిలో ఇరిగేషన్ ప్రాజెక్టులో గతంలో చేసిన పనులను, గతంలో చేపట్టిన ప్రాజెక్టుల పేర్లను సైతం మార్చారు. ఉదాహరణకు ప్రాణహిత–చేవెళ్ల ఉన్నది, ఆ ప్రాజెక్టు పేరు మార్చారు. అలాగే అంబేద్కర్ గారి మీద ఉన్న ప్రాజెక్టు పేరు కూడా మార్చి బ్యారేజి కట్టాల్సిన ప్లేస్ని, రిజర్వాయర్ గ్రావిటీ మీద రావలసిన కాలువని లిఫ్ట్‌ల ద్వారా ఎల్లంపల్లి వరకు తీసుకువచ్చి, కాళేశ్వరం అని పేరు పెట్టారు. ప్రాణహిత–చేవళ్ల ప్రాజెక్టులున్నాయి. శ్రీపాద సాగర్ ప్రాజెక్టు ఎప్పుడో ముందు కట్టింది. మిడ్‌మానేరు కూడా ఎప్పుడో స్టార్ట్ చేసింది. అలాగే శ్రీరామ్‌సాగర్ ఇవన్నీ గతంలో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ కలిపేసి ఏదో రెండు రిజర్వాయర్లు కొత్తగా కట్టి, కాంట్రాక్టర్ల కోసం ఓ మూడు లిఫ్టులు పెట్టి కాళేశ్వరం అని ప్రాజెక్టు పేరు పెట్టారు. ఇది ఎంతవరకు కరెక్ట్ అధ్యక్షా? అంటే, అభివృద్ధి గతంలో ఏమి జరగలేదా? వ్యవసాయం చేయలేదా? ప్రాజెక్టులు కట్టలేదా? మన తెలంగాణలో నీళ్లు లేవా? ఉన్నాయి. మీరు మంచి పనులు చేసి పేరు తెచ్చుకోండి. గతంలో కూడా కొన్ని ప్రభుత్వాలు మంచి పనులు చేస్తే రాజ్యాంగం నిర్మించిన అంబేద్కర్ గారి పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు అని పెట్టడమనేది ఎంత బాధాకరం. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ పేర్లు తీసేసి సీతారామ సాగర్, సీతమ్మ సాగర్ అని పేర్లు పెట్టారు. ఆ ప్రాజెక్టుల కోసం వేల కోట్ల రూపాయలు పెట్టి ఇందిరా సాగర్ కట్టిన బ్యారేజ్ పనులను ప్లేస్ మార్చి మరో దగ్గర కట్టారు. దానివల్ల ఏమవుతుంది, ఇందిరాసాగర్ బ్యారేజీ కడితే గోదావరిలో ఆంధ్రా నుంచి వచ్చే శబరి వాటర్‌ను మనం వాడుకునే అవకాశం ఉండేది. అది మార్చడం వల్ల కట్టిన డబ్బులు వృథా అయిపోయాయి. మళ్లీ రూ.25,000కోట్ల రూపాయలు....

(మైక్ కట్)

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ (ఖమ్మం) :- సార్, వారు చెబుతున్నా ఏదైతే శబరి ప్రాజెక్ట్ ఉంది కదా సార్, అది మా సొంత ఊరు సార్. ఆ మండలంతో పాటు మొత్తం ఏడు మండలాలను తీసుకొని పోయి ఆంధ్రాలో కలిపారు. అది పోలవరం ప్రాజెక్టు క్రింద మునిగిపోయే ప్రాజెక్టు సార్. వారు అంత అన్యాయంగా మాట్లాడుతున్నారు. అట్లాంటిది తీసి, మా ప్రాంతంలో సీతారామ చంద్ర స్వామి పేరు మీద ప్రజలందరికీ కూడా అపారమైన నమ్మకం, భక్తి ఉంటే మా ముఖ్యమంత్రి గారు సీతారామ ప్రాజెక్టు అని పేరు పెడితే దానికేమి తప్పు వచ్చింది. అంటే, సీతమ్మ గారు, రామచంద్ర స్వామి రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ గార్ల కన్నా గొప్పవారు కాదా? ఇవేం మాటలు సార్ నాకు అర్థం కాదు. నేను ఒకటి చెబుతాను సార్. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులు ఒక్క బొట్టు నీళ్లు రాల్చలేదు. రూ.2,400 కోట్లు దుమ్ము కొట్టుకు పోయినవి. ప్రజా సొమ్ము అక్రమంగా దుమ్ము కొట్టుకు పోయింది. ఒక్క చుక్క నీళ్లు పారలేదు. ఇవ్వాళ వారు సీతారామ ప్రాజెక్టు క్రింద మాట్లాడటం కరెక్ట్ కాదు. అది మా జిల్లా సెంటిమెంట్‌కు సంబంధించిన విషయం. దయచేసి సభ్యులు ఆ ప్రాజెక్టు గురించి అట్లా మాట్లాడకూడదు. ఇవ్వాళ ఆ ప్రాజెక్టు తీసుకురావడం వల్లనే, మా ఖమ్మం జిల్లా ప్రాజెక్టుకి, మా రైతాంగానికి దన్నొచ్చింది. 180 కిలోమీటర్లు గోదావరి ఒరుసుకొని పోతా ఉంటే 70 ఏళ్లు పరిపాలించిన పార్టీలు ఒక్క చుక్క గోదావరి నీళ్లను త్రాగునీరు, సాగునీటి కోసం ఖమ్మం జిల్లా కోసం వాడలేదు. ఇవ్వాళ సీతమ్మ ప్రాజెక్టు కడతా ఉంటే ఇందిరా సాగర్‌కు, రాజీవ్ సాగర్‌కి పోలిక ఏంటీ సార్. మా సీతమ్మ సాగర్ నాగలోకమైతే, ఇది నక్క. నక్కకి నాగలోకానికి తేడా ఉన్న ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. పోలవరంలో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టును పట్టుకొని వచ్చి, అది కట్టి ఉంటే శబరి నీళ్లు వాడేవాళ్లం అని చెబుతున్నారు. అసలు కట్టే ప్రాజెక్టే గోదావరిలో మునిగిపోయి ఆంధ్రాకు అప్పజెప్పుతున్న పోలవరం ప్రాజెక్టు కింద పోయేదానికి, మరి మన దగ్గర ఎక్కడ ఉంది అధ్యక్షా? ఇవ్వాళ నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. ఆరోజు రుద్రంకోట అనే గ్రామంలో కట్టిన హెడ్ వర్క్స్ వల్ల ఇవ్వాళ ఏడు మండలాలు ఆ పోలవరం క్రింద మునుగుతున్నాయా, లేవా? వెరిఫై చేసుకొని మాట్లాడాలి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర):- సార్, నేను కూడా ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న వ్యక్తినే సార్. గౌరవ మంత్రి అజయ్‌కుమార్ గారు మాట్లాడిన విషయాన్ని నేను ఏకీభవించను. ఆనాడు డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోదావరి, శబరి రెండు నదులు కోనవరం దగ్గర కలుస్తాయి. 365 రోజులు నేరేడుమెట్ ద్వారా 400 టిఎంసి వాటర్ శబరిలో ప్రవహిస్తూ ఉంటుంది. ఆ నీళ్లను తీసుకొని ఖమ్మం జిల్లాకు ఇవ్వడం కోసం అక్కడ ప్రాజెక్టు డిజైన్ చేశారు. దానివల్ల రెండు లక్షల ఎకరాలకు.. ఇప్పుడు మనం రీడిజైన్ చేసి స్టార్ట్ చేస్తున్నామని చెబుతున్న సీతారామ ప్రాజెక్టు దగ్గర ఇందిరాసాగర్ పెట్టారు. దానికి 2 లక్షల ఎకరాలు, దీనికి 2 లక్షల ఎకరాలు మొత్తం 4 లక్షల ఎకరాలు, ఆ రెండు ప్రాజెక్టులు దాదాపు 50 శాతం పూర్తయి ఉన్నాయి. కేవలం రూ1500కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి ఉంటే మొదటి రెండు సంవత్సరాల్లోనే 4 లక్షల ఎకరాలు గోదావరి నీళ్లు ఖమ్మం జిల్లాలో పారేవి. ఇప్పటికీ 5 సంవత్సరాల నుంచి ఖమ్మం జిల్లా గోదావరి నీళ్లతో అనుభవిస్తూ ఉండేది. దాన్ని వదిలేసి రీడిజైన్ చేయడం వలన రూ.1500కోట్లతో అయ్యే ప్రాజెక్టు ఇవ్వాళ దాకా సీతారామ సాగర్, సీతమ్మ సాగర్ రెండూ కలిపి దాదాపు రూ.25,000కోట్ల దాకా దాన్ని escalate చేసి, కొన్ని వేల కోట్లు ఆ గోదావరి నీళ్ల కోసం ఖర్చు పెట్టారు గాని ఇప్పటివరకు ఒక్క చుక్క నీళ్లు కూడా ఖమ్మం జిల్లాకు రాలేదు. కేవలం రీడిజైన్ చేసి abandon చేయడం వల్ల ఈరోజు ఒక నదిని కోల్పోయాం. ఆ ప్రాంతాలు బైఫర్‌కేషన్ యాక్టు వల్ల మొత్తం ఆంధ్రాలో కలిసినప్పటికీ కూడా బైఫర్‌కేషన్ యాక్టు ప్రకారం అప్పటికే మొదలుపెట్టిన ప్రాజెక్టులు ఏవైనా ఉంటే కొనసాగించడానికి మనకు హక్కును కూడా బైఫర్‌కేషన్ యాక్టులో పొందు......

(మైక్ కట్)

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ :- అధ్యక్షా, భట్టి గారు చెప్పేది ***[1] ఆరోజున జలయజ్ఞం పేరుతో, ధన యజ్ఞంగా దోచుకుంటానికి పెట్టిన ప్రాజెక్టులే ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ తప్పితే, ఎవరూ ఆ పనులను పూర్తి చేయొద్దని అన్నారు? వాళ్ల హయాంలో ఎక్కడ చేశారు? ఇవ్వాళ నాతో వస్తే చూపిస్తాను అధ్యక్షా, ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ కోసం చేసిన పైపులు అక్కడ అడవుల్లో పడి ఉన్నాయి. ఆ పైపులన్నీ తెచ్చుకొని, దాని కింద బిల్లులెత్తారు, ప్రాజెక్టులు మాత్రం పూర్తి చేయలేదు. ఎవరైనా వాళ్లను చేయొద్దని అన్నారా? ఎందుకు చేయలేదు? ఎప్పుడు స్టార్ట్ చేశారు? ఇవ్వాళ ఆ నిరర్థకమైన ప్రాజెక్టులను మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల ద్వారా డబ్బులు దొబ్బి, ఒక్కసారే బొర్రలు పూడ్చుకున్నారు తప్పితే మా ఖమ్మం జిల్లాకు దానివల్ల ఏమి న్యాయం జరగలేదు అధ్యక్షా. ఇప్పుడు జరుగుతుంది. కచ్చితంగా మాకు నమ్మకం ఉంది. సీతారామ ప్రాజెక్టు గాని సీతమ్మ సాగర్ ద్వారా అక్కడ బ్యారేజీ కట్టడం ద్వారా 40 నుంచి 50 టిఎంసిల నీళ్లను నిలబెట్టుకోవచ్చు. 90 రోజుల పాటు కంటిన్యూగా ఎత్తి పోసుకొని, పాలేరులో కూడా పోసి, స్థిరీకరణ చేసి అటు నాగార్జునసాగర్ ఆయకట్టుని, ఇటు కొత్తగా 4 లక్షల ఎకరాల ఆయకట్టుని మొత్తం ఏడున్నర ఎకరాల ఆయకట్టుని స్థిరీకరించే ప్రాజెక్టు సీతారామ ప్రాజెక్టు అధ్యక్షా.

3.20 ను. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క**:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు నేను చెప్పిన దానిని శుద్ధ అబద్ధం అని అన్నారు. నేను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాను. ఇది ఈపీసీ కాంట్రాక్టుతో ఇచ్చిన ప్రాజెక్టు. ఈ అగ్రిమెంటు కాంట్రాక్టుకి, గవర్నమెంటుకి మధ్య జరిగినటువంటిది. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ కూడా ఒక నిమిషం I am not yielding Sir, Legislative Affairs Minister Sir please......

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :-అధ్యక్షా, ఈ ఆర్గ్యుమెంటు (ఒక్క నిమిషం వినండి సార్, వినండి అని గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిని ఉద్దేశించి) ఇవాళ మంత్రి హరీష్‌రావు గారు ముఖ్యమంత్రిగారి తరపున శాసన సభ వ్యవహారాలు చూస్తున్నారు. వారు క్లారిఫికేషన్స్‌లో ఉన్నప్పుడు మీరు అడగండి. వినండి సార్, వినండి సార్, అటు నుంచి అనుకుని ఇటు నుంచి అనుకుని ఏం లాభం లేదు. ఒక అథారిటీగా ఇరిగేషన్‌పై మంత్రిగారు సమాధానం

1*** *Expunged from the records as per the Orders of Hon'ble Speaker*

ఇచ్చేటప్పుడు గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డిగారు స్టార్ట్ చేశారు. వారు ప్రాజెక్టుల పేర్లు మారుస్తున్నారనే మాట మాట్లాడారు. దానిపై మంత్రిగారు క్లారిఫికేషన్స్ ఇస్తారు. అప్పుడు సభ్యులు భట్టిగారు ఏమైనా ఉంటే అడగమనండి. మళ్లీ మంత్రిగారు చెబుతారు. కాబట్టి సభ్యులు రాజగోపాల్‌రెడ్డిగారికి తమరు మాట్లాడే అవకాశం ఇస్తే ఇవ్వండి.

MR SPEAKER :- మంత్రిగారు చెప్పారు కదా, if you want any clarification please ask after reply by the Hon'ble Minister, సమయం ఇస్తాను.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, మంచి సబ్జెక్ట్ మాట్లాడేటప్పుడు ఈ డిస్టర్బెన్స్‌తో మాట్లాడలేకపోతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో, అధ్యక్ష నేను మళ్లీ చెబుతున్నా ప్రాజెక్టుల పేరు మీద రిడిజైన్ల పేరు మీద లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు దోచి పెట్టిన మాట వాస్తవము.

మిస్టర్ స్పీకర్ :- పద్మా దేవేందర్ రెడ్డి గారూ మీరు మాట్లాడండి. I am sorry, this is not the time. మీరు ఒక ప్రతిపక్ష పార్టీ సభ్యులుగా మంచి సలహాలు ఇవ్వాలి గానీ, ప్రతిసారి విమర్శలు చేస్తున్నారు. నేను హౌజింగ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారు హౌజ్‌లోనే ఈ ప్రాజెక్టుల గురించి సవివరమైన వివరణ ఇచ్చారు. వారు ఇప్పటికే అన్ని క్లారిఫికేషన్లు ఇచ్చారు. You are going on repeating the same subject, please conclude.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, అంతకు ముందు జరిగిన చర్చే కావచ్చు కానీ రెండు టీయంసీలతో కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసి, పని చేసిన తరువాత మళ్లీ అప్పు తెచ్చి మూడవ టీయంసీకి కూడా వాళ్లు అనుకున్న కాంట్రాక్టర్లకు ఇచ్చేసి, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం వల్ల రాష్ట్రం అప్పుల పాలవుతుందని బాధ అనిపిస్తుంది.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్):- అధ్యక్షా, శాసన సభ హుందాగా జరగాలని వారు ఆరు మంది ఉన్నప్పటికీ, ఇక్కడ నలుగురు ఉన్నప్పటికీ మీరు అవకాశం ఇస్తున్నారు. బయటనేమో బ్లేమ్ చేస్తారు. పద్దుల మీద మాట్లాడమంటే అయన డీవియేట్ అవుతూ, అసలు విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. నేను లాస్ట్ టైమ్ కూడా చెప్పాను, వారు కాంట్రాక్టర్ కాబట్టి కాంట్రాక్టుల గురించి తప్ప, అసలు సబ్జెక్ట్ గురించి మాట్లాడే పరిస్థితి లేదు. బయటికెళ్లి సభాపతిగారు మాకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు, మా గొంతు నొక్కుతున్నారని రకరకాలుగా మాట్లాడింది మనం చూశాము. ఇప్పుడు వారు మాట్లాడుతుంటే వారికి అవకాశం ఇచ్చారు. గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతామంటే వారికి అవకాశం ఇచ్చారు. తరువాత సభ్యులు భట్టిగారు మాట్లాడుతామంటే వారికి కూడా అవకాశం ఇచ్చారు. వారిని మాట్లాడే అవకాశం ఇచ్చి పద్దు మీద మాట్లాడమంటే అసలు విషయాన్ని పక్కనబెట్టి, నేను ఎలాగో కాంట్రాక్టర్‌ని కాబట్టి కాంట్రాక్టర్ల గురించి మాట్లాడుతామంటే, ఇక్కడ కాదు కదా అధ్యక్షా, బయట మాట్లాడుకోవచ్చు. మీరు ఈ శాసన సభలో గడచిన నలభై సంవత్సరాల నుంచి ఉన్నారు. ఎప్పుడూ కూడా చరిత్రలో ఐదు కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇచ్చిన చరిత్రలేదు. ఆ అభివృద్ధి నిధులతో మీ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఈరోజు పట్టణ ప్రగతి అనే కార్యక్రమంలో అన్ని నియోజకవర్గాలలో అభివృద్ధి జరుగుతుంది. వైకుంఠదామాలు, హరితహారం, ప్రతిగ్రామానికి ట్రాక్టర్లు ఇచ్చారని వారే చెప్పారు. ప్రక్కన గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబుగారు లేచి జిల్లా మంత్రిగారు ఆ నియోజకవర్గాలను నిర్లక్ష్యం చేసి ప్రతిపక్షాలకు అసలు అవకాశమే లేకుండా వారికి రూపాయి కూడా ఇవ్వడం లేదని వారు మాట్లాడుతున్నారు. ఇది బాధ్యతారాహిత్యం కదా అధ్యక్షా, దయచేసి వారిని మాట్లాడనివ్వండి, మీరు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగ చేసుకోకుండా, బయటికెళ్లిన తరువాత తమరిని బ్లేమ్ చేసి, ఈ విధంగా చేయడం అనేది బాధ్యతారాహిత్యం. దయచేసి ఇప్పటికైనా పద్దుల మీద మాట్లాడే అవకాశం ఇచ్చారు. మాట్లాడవచ్చు. దయచేసి సీఎల్పీ లీడరు గారు మీరు కూడా దయచేసి, మీ సభ్యులని మీరు మాట్లాడేటప్పుడు కూడా అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయకండి.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ కన్‌క్లుడ్ చేయండి, సుమన్ ప్లీజ్ కో-ఆపరేట్.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, నన్ను కాంట్రాక్టరు అన్నారు బాధలేదు. ఎందుకంటే గతంలో నేను కాంట్రాక్టర్‌గా ఉన్న కాబట్టి, ఇప్పుడు నాకున్న నాలెడ్జ్‌ని ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో మన రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే నాకున్న అనుభవాన్ని నాలెడ్జ్‌ని రాష్ట్రం కోసం వాడుతున్నాను. కాంట్రాక్టరు అన్నా బాధలేదు. ***2 ఒక సభ్యుని పట్టుకుని కాంట్రాక్టరు......

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

(సభలో శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు అధికారపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం)

మిస్టర్ స్పీకర్ :- పద్మాదేవేందర్ రెడ్డిగారు, please I am not allowing, మినిస్టర్‌గారు, మినిస్టర్‌గారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, సభ్యులు రాజగోపాల్ రెడ్డిగారు చాలా జుగుప్సాకరంగా మాట్లాడుతున్నారు. ఆ భాష వారు ఈ సభలో మాట్లాడకూడని భాష వారు మాట్లాడుతున్నారు. వారికి అది భావ్యం కాదు. ఒక సభ్యుడి గురించి అలా పదం వాడుతూ మాట్లాడం భావ్యం కాదు, వారు సీనియర్ సభ్యులు, వారు మంత్రివర్యులు (శ్రీనివాస్ యాదవ్‌గారిని ఉద్దేశించి), దయచేసి వారు వాడినటువంటి భాష, మాటల్ని రికార్డ్స్‌ల నుంచి తక్షణమే తొలగించాలి సార్, వారు కూడా వాపస్ తీసుకోవాలి, క్షమాపణలు చెప్పాలని తమరి ద్వారా వారిని నేను డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- సభ్యులు రాజగోపాల్ రెడ్డిగారు, శ్రీనివాస్ యాదవ్ గురించి మాట్లాడిన మాటలు రికార్డుల నుంచి తొలగించబడుతుంది.

మిస్టర్ స్పీకర్:- పద్మాదేవేందర్ రెడ్డిగారు ప్లీజ్, పద్మాదేవేందర్ రెడ్డిగారు

(సభలో శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు అధికారపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం ఇంకనూ కొనసాగుతోంది)

శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి :- అధ్యక్షా, సభను ఆర్డర్‌లో ఉంచండి. వారిని కూర్చోమనండి అధ్యక్ష.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ :- అధక్షా, శ్రీనివాస్ యాదవ్‌గారు సీనియర్ మంత్రి, ఒక బలహీన వర్గాలకి చెందిన మంత్రి. ***3 బలహీన వర్గాలకి చెందిన మంత్రిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా సార్? బలహీన వర్గాల వారంటే లెక్క లేదా సార్? సీనియర్ మంత్రి, శాసన సభ్యుడిగా పనిచేశారు, ఉమ్మడి రాష్ట్రంలో సర్వీస్ చేసిన వ్యక్తి, బలహీన వర్గాలకి చెందిన మంత్రిని ఇష్టం వచ్చినట్లు నోటికి వచ్చినట్లు మాట్లాడుతారా? సార్. మీ (శ్రీకోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి) దగ్గర ఎలాంటి ప్రూఫ్ ఉందని మాట్లాడుతున్నారు.

(గౌరవ సభ్యులు శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డిగారు క్షమాపణలు చెప్పాలని అధికార పార్టీ సభ్యులు డిమాండ్ చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ :- మినిస్టర్‌గారు

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- ఇది చాలా అన్యాయం సార్

శ్రీ బాల్క సుమన్ (మైక్ లేకుండా) :- ఆయన క్షమాపణలు చెప్పాలి సార్, ఎస్సీ, బీసీలు అంటే అంత చిన్న చూపా?

మిస్టర్ స్పీకర్ :- సుమన్ మీరు కూర్చోండి, మినిష్టర్‌గారు మాట్లాడుతున్నారు.

(అధికార పక్ష సభ్యుల డిమాండ్ కొనసాగింపు)

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్(మైక్ లేకుండా):- సార్ ఎస్సీ, బీసీలు అంటే అంత చిన్న చూపా?

మిస్టర్ స్పీకర్ :- సుమన్, I am sorry, మినిస్టర్‌గారు మాట్లాడుతున్నారు కదా. ప్లీజ్ మీరు కూర్చోండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డిగారు పార్లమెంటు సభ్యుడిగా పనిచేశారు. శాసన మండలి సభ్యుడిగా పనిచేశారు. ఇవ్వాళ శాసన సభ్యుడిగా ఇక్కడి వచ్చారు. ఏంటిది సార్ అది? ఆయన (శ్రీ తలసాని శ్రీనివాస్‌యాదవ్) ఒక సీనియర్ శాసన సభ్యుడు సార్. ఆరు పర్యాయాలుగా శాసన సభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు సార్. అటువంటి వ్యక్తిని ఆ మాట మాట్లాడడం

***2&3 *Expunged from the records as per the Orders of Hon'ble Speaker*

భావ్యం కాదు సార్. సభ అంతా కూడా ఒక్కటే మూడ్ ఉన్నది సార్. దయచేసి వారి సిఎల్పీ నాయకులకు కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నా, ఆయన అన్న మాటలు విరమించుకోవాలని సీఎల్పీ నాయకులు వారికి చెప్పాలని నేను సీఎల్పీ నాయకునికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. సభ మూడ్ అంతా అలాగే ఉంది సార్. మొత్తం సభా అంతా ఆయన క్షమాపణలు చెప్పి విరమించుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

3.30 మ. **మిస్టర్ స్పీకర్:-** భట్టి గారూ మీరు మీ సభ్యుడికి సలహా ఇవ్వండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ముందుగా సభ ఆర్డర్‌లో పెట్టండి.

MR.SPEAKER:- You go and take your seats. Dharma Reddy Garu please sit down. భట్టి విక్రమార్క గారూ మీరు మాట్లాడండి. మీ సభ్యుడికి సలహా ఇవ్వండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను సలహానే చెబుతాను. చర్చ డిమాండ్ల మీద నడుస్తున్నది. ఇరిగేషన్ గురించి మా సభ్యుడు మాట్లాడుతున్న సందర్భంలో తన అభిప్రాయాలను వ్యక్తపరిచే క్రమంలో జరగాల్సిన చర్చ పక్కదారి పట్టింది. చర్చ పక్కదారి పట్టే క్రమంలో సభ్యులు ఎవరు ఎవరి గురించి అన్‌పార్లమెంటరీ ల్యాంగ్వేజీ మాట్లాడినా, సంబంధం లేని అంశాల గురించి ఎవరు మాట్లాడినా మేం హర్షిస్తామని ఎవరైనా భావిస్తే అది తప్పు. దానిని మేం కూడా ఒప్పుకోము. సభ సజావుగా నడవాలనే కోరుకుంటాము. మేం ఏమంటున్నామంటే మా సభ్యుడు ఇరిగేషన్‌కు సంబంధించిన లెక్కలు చెబుతున్నప్పుడు గౌరవ మంత్రి గారు లేచి మా సభ్యుడిని కాంట్రాక్టర్ అని సంబోధించడం కూడా కరెక్టు కాదు. గతంలో కాంట్రాక్టరుగా చేశారు కాబట్టి కాంట్రాక్టరు అన్నానని చెప్పడం కూడా కరెక్టు కాదు. అట్లాగే గౌరవ సభ్యుడు కూడా మంత్రి గారి వ్యక్తిగతం గురించి మాట్లాడటం కరెక్టు కాదు. కాబట్టి రెండింటిని రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను.

(గౌరవ అధికారపక్ష సభ్యులు శ్రీ కె.పి.వివేకానంద్ నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: - వివేకానంద గారూ మీరు మీ స్థానానికి వెళ్లి కూర్చోండి.

(గౌరవ అధికారపక్ష సభ్యులు శ్రీ జోగు రామన్న గారి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: - జోగు రామన్న గారూ మీరు కూర్చోండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, సభలో ఉండే సభ్యులు గాని మంత్రులు గాని ఏ పక్షానికి సంబంధించిన వారైనా వ్యక్తిగత దూషణలకు పోకుండా సబ్జెక్టుకు మాత్రమే పరిమితం కావాలని నేను కోరుతున్నాను. అట్లాగే ఇద్దరు గౌరవ సభ్యులు కూడా ....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, భట్టి గారు ఇద్దరు సభ్యులు మాట్లాడిన మాటలను విరమించుకోవాలని చెప్పడం కరెక్టు కాదు. నేను ఒక ఇంజనీర్‌ను. ఇంజనీర్ అనేది నా ప్రొఫెషన్ కాబట్టి నన్ను ఇంజనీర్ అంటారు. లాయర్ వృత్తి అయితే లాయర్ అంటారు. అలాగే కాంట్రాక్టరు అనేది కూడా ఒక ప్రొఫెషనే. మంత్రిగారు కాంట్రాక్టరు అనడంలో ఏ మాత్రం తప్పు లేదు. ఇది అన్‌పార్లమెంటరీ అసలే కాదు. కానీ సభ్యుడు ఒక మంత్రిగారి గురించి పొద్దుట్నుంచి పేకాట ఆడుతాడు అని అనడం మాత్రం తప్పు. ఆ మాట మాట్లాడటానికి వీలు లేదు. భట్టి గారు ఇద్దరి మాటలను రికార్డుల నుంచి తొలగించాలని చెప్పడం కరెక్టు కాదు. సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడిన మాటలను రికార్డుల నుంచి తొలగించాలి. సీనియర్ శాసనసభ్యుడైన తలసాని శ్రీనివాస్ గారి గురించి ఆ విధంగా మాట్లాడినందుకు వారు సభకు క్షమాపణ చెప్పాలని మా పార్టీ పక్షాన నేను డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, మీరు మాట్లాడండి తప్పు అనవసరమైన డిస్కషన్‌కు పోకండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను డిస్కషన్‌కు పోదల్చుకోలేదు. నేను ఏమంటున్నానంటే ఇదేదీ మంచి సాంప్రదాయం కాదు. నేను మా సభ్యుడిని కూడా కోరుతున్నాను. దయచేసి వారు చెప్పినటువంటి మాటలను

ఉపసంహరించుకోవాలని చెబుతున్నాను. భవిష్యత్తులో కూడా ఇలాంటివి చేయొద్దని చెబుతున్నాను. అట్లాగే గౌరవ మంత్రి గారిని కూడా నేను కోరేదేమంటే వారు మాట్లాడిన మాటలను కూడా విత్‌డ్రా చేసుకోమనండి. Let us run the House in a decent way.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, రాజగోపాల్‌రెడ్డి గారు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ రెండు TMCలకు అప్పు తెచ్చారు, ఇప్పుడు మళ్లీ ఆంధ్ర కాంట్రాక్టర్ల గురించి 3వ TMCకి అప్పు తేవడానికి పోతున్నారని అన్నారు. మొన్న కూడా సింగరేణి కాలరీస్ గురించి మాట్లాడుతూ అప్పుడు కూడా కాంట్రాక్టు అనే మాట మాట్లాడారు. నేను వారిని కాంట్రాక్టరు అని అనడం ఏమైనా తప్పుడు పదమా లేదంటే అన్‌పార్లమెంటా? వారు కాంట్రాక్టరు కాబట్టి ఎప్పుడు మాట్లాడినా కాంట్రాక్టు సబ్జెక్టే మాట్లాడుతారని చెప్పాను, అందులో తప్పేముంది? ఆయన చేసే వ్యాపారమే కాంట్రాక్టు వ్యాపారం కాబట్టే చెప్పాను. అందులో తప్పేమున్నది. నేనేమైనా అన్‌పార్లమెంటరీ మాట్లాడానా లేదంటే వారిని ఉద్దేశించి వేరే విధంగా మాట్లాడానా? నేను హుందాగానే చెప్పాను. వారు సభ నుంచి బయటికి వెళ్లి స్పీకర్ గారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదని చెబుతున్నారనే విషయాన్ని కూడా చెప్పాను. కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు సభ్యులుంటే నలుగురికి అవకాశమిచ్చారనే విషయాన్ని కూడా చెప్పాను. నేను ఏమన్నానంటే పద్దు మీద చర్చ జరుగుతున్నప్పుడు పద్దుల గురించే మాట్లాడమని చెప్పాను. గౌరవ సభ్యుడు ఎప్పుడు మాట్లాడినా కాంట్రాక్టు గురించే మాట్లాడతారు తప్ప వేరే సబ్జెక్టు వారు మాట్లాడరనేది వాస్తవం కావాలంటే పాత రికార్డులు తీసి చూడండి. నేనేమైనా వారిని అన్‌పార్లమెంటరీ మాట్లాడితే తప్పకుండా విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. కాని నేను అలా మాట్లాడకుండానే సభ్యుడు ఇష్టమొచ్చినట్లుగా నా గురించి మాట్లాడతానంటే అది వాళ్ల ఖర్మ, మనమేం చేయలేము. అందుకే వాళ్ల పరిస్థితి ప్రతిపక్షంగానే ఉన్నది.

మిస్టర్ స్పీకర్ :- రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడిన అంశాన్ని ఆల్‌రెడీ రికార్డుల నుంచి తొలగించడం జరిగింది.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, శ్రీనివాస్ యాదవ్ గారు నేను అన్న మాటలకు బాధ పడ్డారు. నేను ఆ మాటలను విత్‌డ్రా చేసుకుంటూనే సోదరునికి ఒక మాట చెప్పదల్చుకున్నాను.

(గౌరవ అధికారపక్ష సభ్యులు శ్రీ కె.పి.వివేకానంద నుంచి అంతరాయం)

నేను విత్‌డ్రా చేసుకుంటున్నానని చెప్పాను కదా. నేను మాట్లాడుతుంటే నన్నెందుకు డిస్టర్బ్ చేస్తావు? నేను గడచిన పదమూడు సంవత్సరాల నుంచి ఒక పార్లమెంటు సభ్యుడిగా ఉండి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడాను. ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా ఉన్న నన్ను ఉద్దేశించి గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ నేను పదమూడు సంవత్సరాల కిందట కాంట్రాక్టరుగా ఉన్నానని చెప్పి నేను ఏ సబ్జెక్టు మాట్లాడినా నన్ను కాంట్రాక్టరని ముద్ర వేయడం ఎంత వరకు కరెక్టనేది ఆలోచించండి.

మిస్టర్ స్పీకర్ :- రాజగోపాల్‌రెడ్డి గారూ, మీరు శాసనసభలో మాట్లాడుతూ ఒక గౌరవ మంత్రి గారి గురించి ఏం మాట్లాడారో అది ఎవరూ మాట్లాడవద్దు. కాంట్రాక్టరు అనేది ఒక వృత్తి తప్ప అది చెడు పదం కాదని ఆల్‌రెడీ శాసనసభ వ్యవహారాల మంత్రి గారు ఒక క్లారిఫికేషన్ ఇచ్చారు. మేం కూడా ఒకప్పుడు కాంట్రాక్టు చేసుకున్నాం.

3.40 ను. మేము కూడా ఒకప్పుడు కాంట్రాక్టర్‌గా చేశాం, అది వృత్తి. కాంట్రాక్టరుగా పని చేయడం తప్పు కాదండి, that is not unparliament. రాజగోపాల్ రెడ్డి గారు ఒక్క నిమిషం వినండి. మీరు వినిపించుకోరు ఏంటండి. మీరు సభ్యుల యొక్క హౌజ్ మూడ్‌ను గమనించే ఉంటారు. మీరు కూడా సీనియర్ సభ్యులు. పార్లమెంట్‌లో పనిచేశారు. మీరు అన్నటువంటి పదాన్ని ఉపసంహరించుకొంటూ, దానికి క్షమాపణ చెప్పండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- నాకు ఆయన అన్న మాటలతో ఒక శాసన సభ్యుడిగా, ప్రజాప్రతినిధిగా

ఇప్పుడు నా ప్రజెంట్ స్టేటస్ ఏమిటంటే. . ఒక ఎమ్మెల్యేని, ప్రజాప్రతినిధిని, ప్రజలు నన్ను ఎన్నుకొన్నారు. ఇప్పుడు నేను కాంట్రాక్టరును కాదు. ఒకప్పుడు కాంట్రాక్టరుని. ఆ తరువాత 13 సంవత్సరాలు Member of Parliament గా పార్లమెంట్‌లో పని చేశాను. ఎమ్మెల్సీగా పనిచేశాను. రాజకీయంగా నేను మాట్లాడుతుంటే, దానికి సమాధానం చెప్పలేక కాంట్రాక్టర్ అని అనడమేంటి సార్. నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పమనండి. ఎక్కడ కుంభకోణం జరగలేదో తెలియజేయాలని కోరుతున్నాను. సింగరేణిలో జరగలేదా, ఇరిగేషన్‌లో జరగలేదా అనే దానిమీద మాట్లాడుతున్నాను కదా. దానికి సమాధానం చెప్పమనండి. క్షమాపణ కాదు, కాళ్లు మొక్కి వాళ్ల నీళ్లను నెత్తిన పోసుకుంటా. ఒకవేళ నేను మాట్లాడింది తప్పయితే క్షమాపణ కాదు, నేను చెప్పినదాంట్లో, నేను మాట్లాడినదాంట్లో ఏమాత్రం తప్పున్నా సరే, నా పదవికి రాజీనామా చేయడం కాదు, శ్రీనివాస్ యాదవ్ కాదు, ఏ మంత్రి అయినా వారి కాళ్లు కడిగి నెత్తిన పోసుకుంటా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- రాజగోపాల్ రెడ్డి గారు, మీరు మళ్లీ చర్చలోకి పోతున్నారు. వినండి, వినండి ఒక్క నిమిషం. మీరన్నటువంటి..........

శ్రీ కె. తారక రామారావు(సిరిసిల్ల) :- అధ్యక్షా, గత నాలుగు రోజులుగా చాలా చక్కగా, పద్దులో చర్చ చాలా పద్ధతిగా జరుగుతోంది. గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డి, వారి పార్టీ frustration ఏందో చాలా విచిత్రంగా ఉంది. ఎంత బాధ్యతారహితంగా, ఎంత కుసంస్కారంగా మాట్లాడుతున్నారంటే, ఇక్కడ లోపల, బయట కూడా.. బయటనేమో వారి పార్టీ అధ్యక్షుడి నోటికి హద్దు, అదుపూ లేదు. మా గౌరవ ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి, గౌరవ ముఖ్యమంత్రి సభా నాయకుడు, తెలంగాణ సాధించిన నాయకుడు.. ఆయనను పట్టుకొని, ఆయన జన్మదినం సందర్భంగా మా పార్టీవారు ఏదో సంబరాలు చేసుకుంటుంటే, మూడు రోజుల సంతాప దినాలు చేసుకోండని అడ్డంగా వారి పార్టీ మాట్లాడుతది. నిన్నగాక మొన్న ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయ్యాయి. ఎక్కడా కాంగ్రెస్ అడ్రస్ లేదు. 98 స్థానాల్లో డిపాజిట్‌లు కోల్పోయారు. frustrationలో ఉన్నారు. కానీ, చాలా విచిత్రం అధ్యక్షా. ఎంత విచిత్రం అంటే, కేసీఆర్ గారికి ఏదో ఆరోగ్యపరమైన సమస్య వచ్చింది. ఆయనకు 68, 69 ఏండ్లు ఉన్నాయి. ఆరోగ్య పరమైన సమస్య వచ్చింది, ఆసుపత్రికి వెళ్లారు. ఆసుపత్రికి వెళితే ఆ ఎన్నికల ఫలితాలు చూసి, బిజెపి పార్టీ వారికి వచ్చిన ఫలితాలు చూసి.. రాజగోపాల్ రెడ్డి గారు ఎందుకు సంకలు గుద్దుకుంటున్నాడో నాకు తెలియదు, రాజగోపాల్ రెడ్డి గారు ఏమంటారంటే, ఆ ఎన్నికల ఫలితాలను చూసి కేసీఆర్ గారు ఆసుపత్రికి వెళ్లారని అంటారు. ఇదా అధ్యక్షా, వారి సంస్కారం. అధ్యక్షా, నేను ఒక మాట అంటున్నాను. కుసంస్కారంగా మాట్లాడుతున్నారు బయట, ఇక్కడ. పద్దుల మీద మాట్లాడేటప్పుడు పద్ధతిగా మాట్లాడండి. ఆయన ఇప్పుడు మళ్లీ అవినీతి, అవినీతి అని గొంతు చించుకుంటున్నాడు. ఏ పార్టీ అధ్యక్షా వీళ్లది. A for ADARSH, B for Boforce. C for Common Wealth. A to Z దాకా ఆకాశంలో ఎగిరే హెలికాప్టర్ల నుండి పాతాళంలో ఉండే బొగ్గు దాకా కుంభకోణంలో కూరుకుపోయిన దౌర్భాగ్యులు, దౌర్భాగ్య పార్టీ వాళ్లది. వాళ్లు మాట్లాడుతారేంటి అధ్యక్షా, అవినీతి గురించి. అవినీతి మీద ఏవైనా ఆధారాలుంటే ఇక్కడ గొంతు చించుకోవడం కాదు. అవినీతి మీద ఆధారాలుంటే, సివిసి(సెంట్రల్ విజిలెన్స్ కమిషన్) ఉంది, ఏసిబి ఉంది, కోర్టులున్నాయి. ఇక్కడ గొంతులు చించుకోవడం, బట్టలు చింపుకోవడం కాదు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- (మైకు లేకుండా) ఇక్కడ మాట్లాడుతాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, మాట్లాడటం అంటే, గాలి మాటలు మాట్లాడటం కాదు. ఒక మంత్రి గారిని పట్టుకొని, ఒక బలహీన వర్గాల మంత్రి గారిని పట్టుకొని పేకాట ఆడుతారని ఎట్లా అంటడు నాకు అర్థం కాదు. ఈవిధంగా వ్యక్తిత్వ హననం చేయడం ఏంటండి? నోటికి ఎంత వస్తే అంతేనా, హద్దు అదుపూ లేదా? నోటికి హద్దు, అదుపు లేదా? దయచేసి అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. సభ్యుడు బేషరతుగా క్షమాపణ చెప్పాలి మా మంత్రి గారికి. బేషరతుగా

క్షమాపణ చెప్పాలి. లేదా దయచేసి మీరు యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మైకు మీకు(శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ సభ్యుడిని ఉద్దేశించి) ఇస్తే.. మీరు సభ్యులు/ హౌజ్ మూడ్ గ్రహించారు. మీరు సారీ చెబితేనే మీకు మాట్లాడే అవకాశం ఇస్తాను, లేదంటే మీకు మాట్లాడే అవకాశం ఇవ్వను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, ఆయన ఇప్పుడు బేషజాలకు పోయే పాయింట్ కూడా కాదు. ఆయన ఎందుకు అట్ల భేషజాలకు పోతుండో అర్థం అవడం లేదు. టంగ్‌స్లిప్ అయి ఏదైనా జరిగి ఉంటే సారీ చెప్పవచ్చు. వెంటనే సారీ చెప్పవచ్చు. ఆయన ఎందుకు అట్ల పోతున్నాడో నాకు అర్థం అవడం లేదు. మరీ ఇంటెన్షనల్‌గా అంటున్నాడా ఏమిటీ అనే అనుమానం వస్తుంది. ఆయన భేషజాలకు పోకుండా హుందాగా, ఏదో అట్ల వెళ్లింది, నోరు జారాను అని సారీ చెప్పడంలో పెద్ద విషయం ఏమీ లేదు. ఆయన అనవసరంగా పాసింగ్ రిమార్క్స్ చేస్తూ, దీంట్లో అవినీతి జరిగింది, దాంట్లో అవినీతి జరిగింది, కుంభకోణం అని పాసింగ్ రిమార్క్స్ చేస్తూ పోతున్నాడు. ఆ సందర్భంలో నీకు ఇది తప్ప వేరేది లేదా అని మాట్లాడారు. ఇప్పుడే మా మంత్రివర్యులు కెటిఆర్ గారు అన్నారు. నిజంగానే వారి దగ్గర ఏమైనా ఆధారాలుంటే కోర్టు ఉంది. ఏసీబి ఉంది, విజిలెన్స్ ఉంది, వారికి ఇష్టం వచ్చిన చోట కంప్లెయింట్ ఇచ్చుకోవచ్చు.

రోజూ ఆయన మైకు పట్టుకుంటే చాలు. నిజంగా కూడా నేను ఇప్పుడు అంటున్నాను. ఆయన మైకు పట్టుకుంటే చాలు, ఇష్టం వచ్చినోళ్లకు కాంట్రాక్టులు ఇప్పించుకున్నారని అంటారు. ఆ గొడవ తప్ప, వేరేది మాట్లాడలేదు ఆయన ఇప్పటివరకు. సార్, ఎవరు ఇప్పించుకుంటారు, ఎందుకు ఇప్పించుకుంటారు. సిస్టమ్ ఎలా ఉంటే, అట్ల పోతది. టెండర్స్ ఉంటాయి, ఆన్‌లైన్ ఉంటుంది, సిస్టమ్ ఎట్లా ఉంటే అట్లా పోతది. ఆ సిస్టమ్ మీద ఏమైనా అభ్యంతరాలుంటే కోర్టుకు వెళ్లవచ్చు. అంతే గానీ, రోజు అదే పని. ఏ పద్దుమీద మాట్లాడినా, ఏ అంశం మీద మాట్లాడినా, ఏ ప్రశ్న మీద మాట్లాడినా, ప్రజా సమస్యల మీద ప్రస్తావించిన సందర్భాలుండవు. దేనిమీద మాట్లాడినా ఇదే. ఈ కాంట్రాక్టుల విషయమే తప్ప, వేరే విషయం మాట్లాడరు సార్ ఆయన. నేను ఆయనకంటే అనుభవంలో తక్కువే. ఇప్పటికైనా మునిగిపోయింది ఏమీ లేదు. ప్రజలు అక్కడ గమనిస్తున్నారు. బలహీనవర్గాల ప్రజలు గమనిస్తున్నారు. వారి నియోజకవర్గంలో కూడా ఉంటారు. ఏదో నోటిమాట జారాను అన్నా అనమనండి. జారిపోయింది ఇట్లా, మీరు ఏమనుకోవద్దు అన్న మాట మాట్లాడితే, అందులో భేషజాలకు పోయేది ఏముంది సార్. ఆయనకే మంచిది అది. ఒక బ్రదర్ లాగా ఆయనకే ఒక సలహా ఇస్తున్నా. మంత్రి గారు ఆయనకంటే వయసులో, అనుభవంలో పెద్దవారు. ఆరుసార్లు శాసనసభ్యుడిగా చేశారు ఆయన. ఆయనకంటే మంత్రిగారు అన్నింట్లో పెద్దవారే. అన్నా, సారీ అన్న అని చెబితే పెద్దగా పోయేది ఏముంది అందులో. ఎందుకు అంత భేషజాలకు పోవాలి. ఆయన కొరకే, ఆయన మంచికే నేను సలహా ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మీరు సారీ చెబుతానంటేనే మీకు మైకు ఇస్తాను. లేకపోతే నేను ఏది మాట్లాడనీయను. మీరు ఆయనను అన్న మాటల్ని ఇప్పటికే రికార్డుల్లోంచి తొలగించాను. ఒక మాట సారీ చెప్పండి, let us continue....

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారంటే నాకు గౌరవమే ఉన్నది. మేము రోజు మాట్లాడుకుంటాం. తాను అన్న మాటలకు నేను కూడా బాధపడ్డాను. 13 సంవత్సరాల నుండి ప్రజా సేవలో ఉన్న నన్ను అనడం బాధ కల్పించింది. అందుకనే ఆ మాటలు అనాలనిపించింది. అందుకనే ఆ మాటలు విత్‌డ్రా చేసుకుంటున్నా అని చెప్పి మీకు చెప్పాను. నేను బాధ పడ్డప్పుడే ఆవేశంతోని నేను.. ఇరవై నాలుగు గంటలు ప్రజా సేవలో ఉన్న నేను నిజాయితీగా పని చేసే మనిషిని ఒక కాంట్రాక్టర్ అంటడా, అన్నీ వదులుకొని ప్రజా సేవలో ఉన్న మనిషిని నన్ను పట్టుకొని అంతపెద్ద మాట అంటడా అని చెప్పి నేను బాధపడ్డా. కాబట్టి, ఆయనను అన్నాను. ఆ మాటలు విత్‌డ్రా చేసుకుంటున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :- విత్‌డ్రా కాదండీ.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, ఆయనకు ఎంత చెప్పినా విషయం అర్థం కావడం లేదు. పెద్ద పోయేదేమి లేకుండే, కానీ ఆయన పెద్దాయనకి సారీ చెప్పడంలో పెద్దగా పోయేదేమి లేదు. అంత భేషజాలకు పోవద్దు ఆయన. సరే అధ్యక్షా, ఆయన విజ్ఞతకే వదిలివేస్తాం. ప్రజలు నిర్ణయిస్తారు సార్, దయచేసి తమరు హౌజ్ నడిపించండి.

శ్రీమతి ఎమ్.పద్మా దేవేందర్ రెడ్డి (మెదక్) :- అధ్యక్షా, విద్యుత్, రోడ్లు & భవనాల మరియు హౌసింగ్ శాఖల పద్దుల మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మొదటగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆధునిక సామాజిక అభివృద్ధిలో విద్యుత్‌ది కీలక పాత్ర. విద్యుత్ అనేదే లేకుంటే ప్రపంచమంతా అతలాకుతలం అయిపోయి కుప్పకూలి పోతుంది. పుట్టిన బిడ్డ నుండి చనిపోయేంతవరకు కూడా ప్రతిరోజు మనకు విద్యుత్ చాలా అవసరం. Infant babiesని incubationలో పెట్టినప్పటి నుండి స్మశానవాటికలో కాల్చేంతవరకు కూడా కరెంట్‌తో మనకు అవసరం ఉంటుంది. కరెంట్ సమృద్ధిగా ఉన్న దేశాలు చాలా అభివృద్ధి దశలో దూసుకుపోయాయి. ఎక్కడైతే కరెంట్‌కు ఇబ్బందికరమైన పరిస్థితి ఉందో అక్కడి ప్రాంతాలు వెనకబాటుతనానికి గురైపోయాయి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కరెంట్ ఒక కీలక భూమిక పోషించింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కరెంట్ కష్టాల నుండే ఉద్భవించింది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఒకప్పుడు 2014 కంటే ముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టకముందు కరెంట్ మీద ఎన్నో సవాళ్లు! వాటన్నింటినీ అధిగమించడం కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి గౌరవ కేసీఆర్ గారు. అప్పుడు రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. అసలు అసెంబ్లీలో కరెంట్ మీద వాయిదా తీర్మానం లేకుండా ఏ సమావేశం కూడా జరగలేదు. ఎండిపోయిన వడ్లగొలకలతోటి, కందిళ్లతోటి ప్రదర్శనలు చేశాం. చాలా రకాల ధర్నాలు, మహా ధర్నాలు, విద్యుత్ సౌధ, కరెంట్ కార్యాలయాల ముట్టడీలు. రాత్రిపూట కరెంట్ ఇస్తే రైతులు తేళ్లు, పాములు కుట్టి చనిపోయిన సంఘటనలు కూడా కన్నీళ్లు పెట్టించే సంఘటనలే.

3.50 మ. బావుల్లో, బోర్లల్లో నీళ్ళు ఉన్నా, మోటార్లు వేయాలంటే కరెంటు లేక పొలంపారే పరిస్థితి లేకుండేది. కళ్ళల్లో నీళ్ళు కుక్కుకుని ఎంతోమంది రైతులు అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకున్న ఎన్నో సంఘటనలు ఇంకా మన కళ్ళముందు కదలాడుతూనే ఉన్నాయి.

కరెంటు కోతలు, బిల్లుల మోతలు, పరిశ్రమల మూతలు ఇదేంటని అడిగితే పోలీసుల లాఠీ వాతలు, బషీర్‌బాగ్‌లో కాల్పులు...ఇవన్నీ కూడా మనందరం సాక్షులుగా పోరాటం చేసిన ప్రత్యక్ష సంఘటనలు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. చాలా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్నారు తెలంగాణ రాష్ట్రరైతాంగం. గ్రామాల్లో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాల తరువాత స్నానాలు చేయడానికి నీళ్ళకోసం మోటారు వేయాలంటే కరెంటు లేని పరిస్థితి. అలాంటి సందర్భాలలో ప్రజా ప్రతినిధులుగా ఉన్న మనం ఎ.ఈ గారికి ఫోను చేసిన ఒక 15 నిమిషాలు కరెంటు ఇవ్వండి అన్న సందర్భాలను కూడా ఎదుర్కొనడం జరిగింది.

రైతులైతే కన్వర్టర్లు, ఇన్వర్టర్లు, జనరేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు పేలుడు, కరెంటు మోటర్లు కాలుడు ఇలాంటి చాలా దయనీయమైన పరిస్థితుల నుంచి అనేక కష్టాలను ఎదుర్కొన్న సంఘటనలు చూశాము. అనేక అవమానాలు, అవహేళనలు, ఇబ్బందులు, అనుమానాలు, కష్టాల్లో ఆనాటి రైతులు ఉండేవారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు అవసరం ఎక్కువ ఉంటుంది. గతంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని తెలంగాణాలో ఏర్పాటు చేయలేదు. తెలంగాణలో బొగ్గు, విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకు మనకు ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పకుండా, ఆంధ్రాప్రాంతంలో ఈ కేంద్రాలను నెలకొల్పి రవాణా ఖర్చులను పెంచారు. తెలంగాణాలో పంపుసెట్లకు కరెంటు ఇవ్వాలని గత ప్రభుత్వాలు ఎన్నడూ అనుకోలేదు. అప్పట్లో ఉన్న 23,40,000 పంపు సెట్లకు మూడుగంటలు, నాలుగు గంటలైనా కరెంటు ఇచ్చిన పాపాన పోలేదు. సమైక్య

పాలనలో అలాంటి పరిస్థితులను మన రైతులు చూశారు, మనం కూడా వారికోసం పోరాటం చేశాము.

తెలంగాణ రాష్ట్రం విడిపోయే సందర్భంలో విభజన చట్టం ప్రకారం ఉభయ రాష్ట్రాలలో ఉన్న ఉత్పత్తి కేంద్రాల నుంచి రాష్ట్రానికి వాటా రావలసి ఉన్నప్పటికీ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్నడూ కూడా మనకు సహకరించలేదు. కేంద్రప్రభుత్వం కుట్రతో ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం వల్ల సీలేరు లాంటి విద్యుత్ ప్రాజెక్టు కూడా మన రాష్ట్రానికి రాకుండా పోయింది. దానివల్ల కూడా మనకు రావలసినంత విద్యుత్ రాలేదు. 2014 సం.నికి ముందు గౌరవ కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా పట్టాలు చేపట్టక ముందు కరెంటు పరిస్థితి ఈ విధంగా ఉంది.

తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చాక మన ముందున్న అతిపెద్ద సమస్య కరెంటు. నాకు కొంచెం సమయం ఇస్తే ఈ కరెంటు సమస్యను అధిగమిస్తాను అని రైతులకు, తెలంగాణ ప్రజలకు ఒక భరోసా ఇచ్చి ఆ సంక్షోభం నుంచి గట్టెక్కిచ్చింది మన గౌరవ కేసీఆర్‌గారు. 60 సంవత్సరాల చీకటిని అంతం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సూర్యునిలా వెలిగింపచేసిన ఘనత గౌరవ కేసీఆర్ గారిది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 2001 సం.నుంచి 2014 దాకా చావునోట్లో తలకాయ పెట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే సమయంలో, కొంతమంది తెలంగాణా వస్తదా అని అవహేళన చేస్తూ, ఇబ్బందులు పెట్టి, అడ్డంకులు సృష్టించారు. అయినా కానీ పట్టువదలకుండా తెలంగాణా రాష్ట్రాన్ని సాధించారు మన గౌరవ ముఖ్యమంత్రిగారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు వస్తుందా, నీళ్ళు వస్తాయా నీళ్ళు ఏడనుంచి వస్తాయని కొంతమంది అవహేళన చేశారు. గౌరవ కేసీఆర్‌గారు పట్టువదలని విక్రమార్కుడిలా నీళ్ళను సాధించి, కాళేశ్వరం ప్రాజెక్టును కట్టించి, మల్లన్న సాగర్‌లోకి గోదావరి నీళ్ళను తీసుకువచ్చి ఆ నీళ్ళతో కొమరవెల్లి మల్లన్నకు అభిషేకం చేసి తెలంగాణ రాష్ట్రరైతాంగం కాళ్ళవద్దకు నీళ్ళను తీసుకువచ్చిన ఘనత గౌరవ కేసీఆర్ గారిది.

అదేవిధంగా కరెంటు వస్తదా, వస్తే ఏడికెల్లి వస్తది, కరెంటు ఇస్తే మేము చూస్తాము అని ప్రతిపక్షాలు చాలా రకాల అవహేళన చేసి చీకట్లో ఉంటారు, అంధకారంలో మగ్గుతారని శాపనార్థాలు పెట్టారు. ఇప్పుడు ఆ శాపనార్థాలు పెట్టిన వాళ్ళు చీకట్లో కలిసిపోయారు, తెలంగాణ రాష్ట్రం వెలుగులతో విరజిల్లుతోంది. వీటన్నిటికీ కారణం గౌరవనీయ కేసీఆర్‌గారని మేము గర్వంగా చెపుతున్నాము.

ఉద్యోగాలు వస్తాయా అని కూడా అవహేళన చేశారు. నిన్నటికి నిన్న ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఈ సభలో 91,000 ఉద్యోగాలను మేము నిరుద్యోగ యువతకు అందజేస్తున్నాం, ఖాళీ ఉన్న ప్రతి పోస్టును నింపుతామని ప్రకటించారు. నీళ్ళు, నిధులు, నియామకాలు అన్న తెలంగాణ రాష్ట్ర అజెండాను సంపూర్ణం చేసేవిధంగా సభలో చేసిన ప్రకటనకు ఈరోజు నిరుద్యోగ యువతతోపాటూ యావత్ తెలంగాణ అంతా సంతోషం వ్యక్తం చేస్తుంది. తెలంగాణ రాష్ట్రఉద్యమంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు గౌరవ కేసీఆర్ గారు.

తెలంగాణాలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ని, రైతులకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నాము. భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ విధంగా విద్యుత్‌ను ఇవ్వడం లేదు. ఇది కలా, నిజమా అనే విధంగా మన ముఖ్యమంత్రిగారు జఠిలమైన సమస్యను సులభంగా పరిష్కరించి మనకు 24 గంటల కరెంటును ఇస్తున్నారు. ఇది చాలా గొప్ప విషయంగా మేము భావిస్తున్నాము. ఇంతపెద్ద సమస్యను గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా పట్టించుకోలేదు. ప్రజలకు కనీస అవసరం ఈ కరెంటు అనికూడా ఆలోచించలేదు. తెలంగాణ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న కరెంటు సమస్యను పరిష్కరించడం కోసం ముఖ్యమంత్రిగారితోపాటూ, అధికారులు, సిబ్బంది అహర్నిశలు కష్టపడి ఈ సమస్యను పారద్రోలడం జరిగింది.

రాష్ట్రం ఏర్పడిన నాటికి ఉన్న స్థాపిత విద్యుత్ కేవలం 7,778 మెగావాట్లు. తెలంగాణ ఏర్పడిన తరువాత ఈ విద్యుత్ సామర్థ్యాన్ని, సాంద్రతను పెంచడానికి చర్యలను చేపట్టారు. కరెంటు వినియోగం, పంపిణీ, జరుగుతున్న నష్టాలను పూడ్చుకుని, నత్తనడక నడుస్తున్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పూర్తి చేశారు. వీటిలో ఏదైనా సమస్యలు వస్తే వాటిని పరిష్కరిస్తూ చేసిన కృషిఫలితంగా ఈ రోజు మన రాష్ట్రం

స్థాపిత విద్యుత్ 17,182 మెగావాట్లు, అంటే సుమారు 10,000 మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తిని ఏడున్నర సంవత్సరాలలోనే తెలంగాణా రాష్ట్రం సాధించింది. ఇది గౌరవ కేసీఆర్‌గారు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన కానుకగా మేము అభివర్ణించడం జరుగుతుంది.

తలసరి విద్యుత్ వినియోగం వృద్ధిలో తెలంగాణా దేశంలోనే మొదటిస్థానంలో ఉంది. 2014 నాటికి తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం కేవలం 1110 యూనిట్లు మాత్రమే. 2020-21 నాటికి 2017 యూనిట్లకు చేరుకుంది. ఇంతగొప్ప విప్లవాత్మకమైన మార్పును తీసుకువచ్చింది గౌరవ కేసీఆర్ గారు. జాతీయ సగటు తలసరి వినియోగం కన్నా తెలంగాణా తలసరి వినియోగం 73 శాతం అధికంగా ఉంది. రాష్ట్రఅభివృద్ధికి ఇంతకుమించిన తార్కాణం ఇంకేదైనా ఉందా అని నేను ప్రతిపక్షాల వారిని అడుగుతున్నాను. తెలంగాణా రాష్ట్రం ఏర్పడినపుడు కేవలం 74 మెగావాట్ల సోలార్ పవర్ మాత్రమే ఉండేది. ఇప్పుడు మన రాష్ట్రంలో సోలార్ విద్యుత్ 4,307 మెగావాట్లు. గత మార్చినెలలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా 13688 మెగావాట్లకు చేరింది. అంతపెద్ద డిమాండును కూడా తెలంగాణ రాష్ట్రం అధిగమించగలిగింది. కనెక్షన్లు, వినియోగం, డిమాండు ఎంత పెరిగినప్పటికీ కూడా కరెంటు సరఫరా చేసే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యుత్ రంగాన్ని బలోపేతం చేశారు. భద్రాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణం పూర్తయిపోయింది. యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కూడా పూర్తయిపోతే తెలంగాణ రాష్ట్రంలో మిగులు విద్యుత్ కూడా ఉంటుంది. కరెంటు కష్టాలు పోయి మిగులు విద్యుత్ మన రాష్టానికి రాబోతావుంది. కన్ను ఆర్పినంత సమయం కూడా కరెంటు పోయే పరిస్థితి ఉండదు. ఇపుడు అసలు కరెంటు పోదు అనే ఒక భరోసా తెలంగాణ ప్రజలలో వచ్చింది. కరెంటు కోతలు అనే పదాన్ని జనాలు మరిచిపోయారు. పవర్ హాలిడేస్ పాతబడిపోయాయి. గౌరవ కేటీఆర్‌గారి సమక్షంలో టి.ఎస్.ఐపాస్ కూడా సమర్ధవంతంగా నడిపిస్తున్నారు. దానిద్వారా పరిశ్రమలు వస్తున్నాయి. దానికి కరెంటును కూడా జోడించడం వల్ల పరిశ్రమలు ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో రావడం జరుగుతావుంది.

4.00 సా. అంతకుముందు పరిశ్రమలు అంటే కరెంటు రాక మూతపడ్డ, పవర్ హాలిడేగా ప్రకటించిన గత ప్రభుత్వాలు ఈరోజు ఉన్న పరిస్థితిని గమనించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు రావడం వలన చాలామందికి ఉపాధి అవకాశాలు లభ్యమవుతున్నాయి. మన రాష్ట్రంలో కేసీఆర్‌గారి కృషి వలన కరెంటు కష్టాలు పోయినాయి. అన్ని రకాల వినియోగదారులకు నిరంతరాయంగా కరెంటుని అందించాలని భావించడమే కాకుండా, పేద వర్గాల వారికి సబ్సిడీలు ఇవ్వడంలో భాగంగానే తెలంగాణలో ఉన్న పేదవారికి సెలూన్‌లకుగాని, లాండ్రీలకుగాని,ధోబీ ఘాట్‌లకు గాని ఉచితంగా విద్యుత్తును అందించడం జరుగుతున్నది. అదే విధంగా దళితులకు, గిరిజనులకు, ఆదివాసీలకు వంద యూనిట్ల వరకు మనం ఉచితంగా కరెంటు ఇస్తున్నాము. అది కూడా ఎంతో హర్షించదగిన విషయం.

అలాగే గిరిజన తండాలకు కూడా త్రీ ఫేజ్ లైన్లు వేసి, నాణ్యమైన కరెంటును ఇవ్వడం జరుగుతున్నది. కొన్ని చోట్ల ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా త్వరగా పూర్తి చేయించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కష్టాలు లేవు అనే ఒక భరోసాతో రైతాంగం కావచ్చు, సామాన్య ప్రజలు కావచ్చు అందరూ సంతోషంగా ఉన్నారు. అదే విధంగా పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పోల్స్ సరిచేసుకోవడం, రస్టెడ్ పోల్స్‌ని రిప్లేస్ చేయడం, కొత్త కాలనీలకు కూడా విద్యుత్తు అందే విధంగా చర్యలు తీసుకుంటూ, లూజ్ వైర్లని తొలగించడం వంటి కార్యక్రమాల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించడం జరిగింది. అయినప్పటికి కూడా కొన్ని గ్రామాల్లో కొత్తగా డబుల్ బెడ్రూం ఇళ్లు రావడం వల్ల కావచ్చు, లేదంటే కొన్ని చోట్ల కొత్తగా కాలనీలు పెరగడం వల్ల కావచ్చు, ఇంకా కొత్తగా ఇళ్లు రావడం వలన కావచ్చు, ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటిని కూడా అధిగమించే విధంగా చర్యలు చేపట్టాలని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరడం జరుగుతా ఉంది అధ్యక్షా.

స్మశాన వాటికలు ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎందుకంటే ఒకప్పుడు చనిపోతే స్మశానాల దగ్గర స్నానాలు చేయడానికి ఇబ్బందిగా ఉండేది. బోరు వేయడానికి కరెంటు కూడా ఉండేది కాదు. కాని ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి ఊరిలో కూడా వైకుంఠధామాలు ఏర్పాటుచేయడం వలన, అక్కడే దహనం చేయడము, స్నానాదికాలు ముగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు. కాని కొన్ని చోట్ల ఊరికి దూరంగా ఉండడం వలన అక్కడ కరెంటు సౌకర్యం అందించే పరిస్థితి ఉండడం లేదు. వాటిని కూడా గౌరవ మంత్రిగారు దృష్టిలో పెట్టుకుని, సమస్య పరిష్కరించాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

మంత్రిగారికి నా మరొక స్పెషల్ రిక్వెస్టు ఏమిటంటే ఇళ్ల మీద నుండి కరెంటు వైర్లు పోతున్నాయి. వాస్తవానికి లైన్లు ఎప్పటినుండో వేయడం జరిగింది. ఆ తరువాత కొత్తగా ఇళ్లు కట్టుకోవడం మొదలయింది. కోళ్ల ఫారాలు పెట్టుకున్నారు. కొత్తగా పరిశ్రమలు కూడా వస్తున్నాయి. అటువంటి సందర్భంలో పైనుండి కరెంటు వైర్లు ఉండడం వలన ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తున్నాయి కాబట్టి దయచేసి వాటిని ఒక పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి, ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా నేను కోరుతున్నాను. ఇరవై నాలుగు గంటల నాణ్యమైన విద్యుత్తును మనం ఇస్తూ, తెలంగాణ రైతాంగానికి ఉచిత విద్యుత్తును అందిస్తున్న ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారికి తెలంగాణ రైతాంగం రుణపడి ఉంటుందని కూడా తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే వ్యవసాయ బావులకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు దూసుకువెళుతున్నది, కరెంటు విషయంలో విజయం సాధించింది, 24 గంటల విద్యుత్తును రైతాంగానికి ఉచితంగా అందిస్తున్నది కాబట్టి, అది చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం కుట్రతో ఈ మోటర్లు పెట్టే ఆలోచన చేస్తున్నదని నేను భావిస్తున్నాను. అనేక సంస్థలను ప్రైవేటీకరిస్తున్న కేంద్ర బీజేపి ప్రభుత్వం తెలంగాణలో ఉన్న రైతాంగాన్ని కూడా మోటార్ల కాడ మీటర్లు పెట్టి, ఇబ్బందులు సృష్టించాలని చూస్తున్నది. కుట్రపూరితమైన, మోసపూరితమైన ఒక జీ.ఓ.ను కూడా తీసుకురావడమే కాకుండా, తెలంగాణలో కూడా దీనిని అమలుచేయాలని ఒత్తిడి తీసుకురావడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దానిని అమలు చేయించడానికి లంచం రూపంలో కూడా ఏదో ఇవ్వాలని చూస్తున్నది. ఎఫ్ఆర్‌బిఎం రుణ పరిమితిని పెంచుతాం, ఏడాదికి ఐదువేల కోట్ల రూపాయలిస్తాం, ఐదు సంవత్సరాలకు ఇరవై ఐదు వేల కోట్ల రూపాయలిస్తాం, మీరు రైతులకు మోటర్ల కాడ మీటర్లు పెట్టండి, మీ రైతులకు ఇబ్బంది వచ్చినా సరే ఏమొచ్చినా సరే, మీకు పైసలిస్తున్నాం కదా, మీరు దీనిని అమలు చెయ్యండని చెప్పి, బాగా ఒత్తిడి తీసుకురావడం జరిగింది అధ్యక్షా.

కాని, మన ముఖ్యమంత్రిగారు తెలంగాణ రైతాంగం కష్టాలు తెలిసిన వ్యక్తిగా, తెలంగాణ రైతాంగాన్ని ఆదుకుంటున్న వ్యక్తిగా, రైతు పక్షపాతిగా, కేంద్రం ప్రతిపాదనని వ్యతిరేకిస్తూ, అటువంటి వాటికి నేను ఒప్పుకోను, మా రైతుల బావులకాడ మోటర్లు పెట్టడానికి ఒప్పుకునే ప్రసక్తే లేదని చెప్పి, దాన్ని తిప్పి, పంపించిన ఘనత గౌరవ కేసీఆర్‌గారిదని మనవి చేసుకుంటున్నాను. అందుకు నేను యావత్తు తెలంగాణ పక్షాన, మా శాసనసభ పరంగా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో మన గౌరవ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిగారు నలభై మందిని వెంటబెట్టుకుని శ్రీకాకుళం వెళ్లడం జరిగింది. వారు అక్కడ పలాస నియోజకవర్గాన్ని సందర్శించినప్పుడు (సభకు ఒక ఛాయాచిత్రాన్ని ప్రదర్శించి చూపుతూ) ఈ ఫొటోలో కనిపిస్తున్నట్లు రైతుల బావుల కాడ మోటార్లకు మీటర్లు పెట్టారు. ఆ ప్రభుత్వాలు ఒప్పుకున్నాయి కాబట్టి, మీటర్లు పెట్టి, బిల్లులు వసూలు చేస్తున్నాయి అధ్యక్షా. కాని మన గౌరవ ముఖ్యమంత్రిగారు మాత్రం కేంద్ర ప్రభుత్వం ఏ రకంగా ఇబ్బంది పెట్టినా, ప్రలోభాలకు గురి చేసినా, లొంగకుండా, ఎదుర్కొంటాం కాని, మా తెలంగాణ రైతాంగం మోటర్ల దగ్గర మీటర్లు పెట్టేది లేదని కేసీఆర్‌గారు ఖరాఖండిగా చెప్పారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల్ని కాపాడుకునే ఒక గౌరవ

కేసీఆర్‌గారి పట్టుదల. తెలంగాణ ప్రజానీకాన్ని ఒక మానవత్వంతో, రాజకీయ స్వార్థంతో కాకుండా, మానవత్వంతో కాపాడుకునే వ్యక్తిత్వం గౌరవ కేసీఆర్‌గారిదని మనవి చేసుకుంటున్నాను. ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రిగారికి మనస్ఫూరిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఈ విద్యుత్తు పద్దుని బలపరుస్తూ, ఆర్ అండ్ బి శాఖ పద్దుమీద మాట్లాడ్డం జరుగుతుంది. మెరుగైన రహదారులు దేశ అభివృద్ధిలో మరియు రాష్ట్రప్రగతిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. గతంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన తెలంగాణలో సరైన రహదారులు లేక, ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కోవడం జరిగింది. రోడ్డు వ్యవస్థ సరిగా లేకపోవడం వలన తెలంగాణ ప్రజలు, తెలంగాణ రాష్ట్రం చాలా ఇబ్బందులకు గురి కావడం జరిగింది. కాని గౌరవ కేసీఆర్‌గారు వచ్చిన తరువాత ఈ రోడ్డు రవాణ వ్యవస్థను మెరుగుపరచడం కోసం నిధులు కేటాయించి, ఆర్ అండ్ బీ శాఖను బాగుచేసి, జాతీయ రోడ్ల కోసం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి, అనేక జాతీయ రోడ్లను కూడా సాధించడం జరిగింది. అందువల్ల ఇప్పుడు మెరుగైన రోడ్లు మన తెలంగాణ రాష్ట్రంలో మనకు కనబడుతున్నాయి. కాని ఎంత అభివృద్ధి చేసినాగాని, ప్రతిపక్షాలు ఓర్వలేక, విమర్శలు చేస్తూ, అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారు. రోడ్ల విస్తరణ విషయంలో ప్రభుత్వం చొరవ చూపెడుతూ, తెలంగాణ వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక ప్రాంతాలకు ఫోర్‌లేన్ రోడ్లను విస్తరిస్తున్నారు. ముఖ్యంగా నేను ముఖ్యమంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాది కొత్తగా జిల్లా ఏర్పడింది. తెలంగాణలో ముప్పై మూడు జిల్లాలను ఏర్పాటుచేసిన గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను చేసే మనవి ఏమిటంటే రాజధాని నుండి ముప్పై మూడు జిల్లాలకు ఫోర్‌లేన్ రోడ్లను వేసి, జిల్లాలకు వెళ్లే దారులన్నిటినీ సుగమం చేయాలని కోరుకుంటున్నాను. జిల్లా కేంద్రాల నుండి మండలాలకు వెళ్లడానికి డబుల్ లేన్ రోడ్లను వేసుకోవడం జరిగింది. మండలాల నుండి జిల్లాలకు పక్కా రోడ్లను మంజూరు చేయడం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో రోడ్డు,రవాణా వ్యవస్థ ఎంతో మెరుగు పడిందని తెలియజేసుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మన నిధులు మనకే వస్తున్నాయి కాబట్టి వాటితో మన రాష్ట్రంలో ప్రతి డిపార్టుమెంటుకి కూడా నిధులు కేటాయిస్తూ, మన రాష్ట్రాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకు తీసుకువెళుతున్నారు.

4.10 మ. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండానే అనేక చోట్ల వంతెనలు నిర్మించడం జరిగింది. రికార్డు స్థాయిలో చాలా చోట్ల వంతెనలను పూర్తి చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత హైదరాబాదు విస్తరణ రోజురోజుకు పెరుగుతున్నది, హైదరాబాద్ అవసరాలు కూడా పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో ఔటర్ రింగ్‌రోడ్డుకి మించి అభివృద్ధి జరుగుతున్నది. పరిశ్రమలు, వ్యాపారాలు వస్తున్నాయి. వైశాల్యం పెరుగుతున్నది. విస్తరణ జరుగుతున్నది కాబట్టి సిటీ విస్తరణ జరగాలంటే మరింత రవాణా వ్యవస్థను మెరుగుపరచాలనే ఉద్దేశంతో RRRఅంటే రీజనల్ రింగ్ రోడ్డును మంజూరు చేయడమైంది. 344 గ్రామాలను చుట్టుకొని వలయాకారంలో రీజనల్ రింగ్‌రోడ్డును మంజూరు చేసినందుకు దాని ద్వారా ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది కాబట్టి నేను ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

హౌసింగ్‌ను కూడా మంత్రిగారే చూస్తారు కాబట్టి డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిన చోట వాటిలో ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను మంజూరు చేయవల్సిందిగా గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. మా దగ్గర హైదరాబాద్ నుండి రామాయంపేట మీదగా నిర్మల్‌కు వెళ్లే సమయంలో తూప్రాన్, చేగుంట అన్ని కూడా బైపాస్ రోడ్లుగా రావడం వల్ల బైపాస్ రోడ్డు మాత్రమే మెరుగైంది. ఇటీవలే గౌరవ మంత్రిగారిని అడిగితే చేగుంట రోడ్డును బాగు చేపించడం జరిగింది. తూప్రాన్ రోడ్డుకు నిధులు మంజూరైయ్యాయి. రామాయణపేట రోడ్డు బైపాస్ లోపల ఇంతకు ముందు పాత రోడ్డు ఉన్నదో ఆ రోడ్డును దయచేసి విస్తరణ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఎక్కడైతే నది, వాగులు ఉన్నప్పుడు దాని మీద వంతెనలు కట్టుకున్నప్పుడు దాని క్రింద స్థలాన్ని చెక్ డ్యామ్‌లుగా చేసుకున్నట్లయితే బాగుంటుందనే సూచన చేస్తున్నాను. ఎందుకంటే నా నియోజవర్గంలో హల్దీ దగ్గర పస్పేరు ఉన్నది. ఆ పస్పేరు పైన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆశీస్సులతో వంతెనలు కట్టుకున్నాము. దాని క్రింద చెక్‌డ్యామ్ నిర్మిస్తే నీళ్లు ఆగి మంజీరా మీద ఘనపురం ఆనకట్టు నుండి నీళ్లు పోయి నిజాంసాగర్ కి నీళ్లు పోయే దగ్గర నీళ్లు ఆగితే ప్రజలందరికి ఉపయోగపడేలా ఉంటుంది. ఈ రాష్ట్రమంతటా వంతెనల క్రింద చెక్‌డ్యామ్‌లు నిర్మించినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

నా నియోజకవర్గంలోనే మరొక సమస్య ఉన్నది. సందర్భం వచ్చింది కాబట్టి మా మెదక్ ప్రజల తరఫున మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కలెక్టరేట్ ఇంకా పూర్తి కాలేదు. కొద్ది నిధులు ఇస్తే అది పూర్తి అయిపోతుంది. ఆ నిధులను మంజూరు చేసి పూర్తి చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మా ఎమ్మెల్యేలకు కూడా ప్రతి నియోజకవర్గంలో ఆఫీసును ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రిగారికి ఈ సభావేదికగా మా ఎమ్మెల్యేల తరఫున నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ బిల్డింగులకు కరెంటు బిల్లులు ప్రభుత్వమే చెల్లించమని మా పెద్దిసుదర్శన్‌రెడ్డిగారు అడుగుతున్నారు. ఈ విషయాన్ని పరిశీలించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మంత్రిగారికి ఒక చిన్న రిక్వెస్ట్. హైదరాబాద్ నుండి నర్సాపూర్ మీదగా మెదక్‌కు హైవే మంజూరైంది. అది పూర్తి అయిపోయినందుకు మంత్రిగారికి ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. ఇప్పుడు మెదక్ నుండి బోధన్‌కు ఒక రోడ్డు మంజూరైంది. కానీ మధ్యలో ఒక బిట్ వదిలేశారు. ఏదైతే టౌన్ పార్ట్ ఉందో దాన్ని వదిలేశారు కాబట్టి ఆ టౌన్ పార్ట్‌ను ఇంటర్నల్‌గా అంటే టౌన్‌లో నుండి కాకుండా బయట నుండి వలయాకారంగా తీసుకుంటే రాబోయే కాలంలో మెదక్‌కు రింగ్‌రోడ్డులాగా ఉపయోగపడుతుంది. దీన్ని కూడా పరిశీలించి గౌరవ మంత్రిగారు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి మంజూరయ్యేలా చూసేట్లు ప్రత్యేక చొరవ చూపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకించి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ , జై కేసీఆర్.

శ్రీ పెద్ది సుదర్శన్‌రెడ్డి (నర్సంపేట) :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు పితృసమానులు. స్వయంగా వారి వద్ద ఉన్న సాగునీటి శాఖ పద్దు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత ఒకసారి తెలంగాణ ప్రాంత పల్లెసీమలను, పచ్చటి పొలాలను బేరీజు వేసుకునే ప్రత్యేక సందర్భాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా సాగునీటి పద్దుకి 2022-23కి గానూ ఇరవై రెండు వేల, ఆరు వందల ముప్పై ఏడు కోట్ల, ఎనభై రెండు లక్షల ముప్పై అయిదు వేల రూపాయలు కేటాయించినందుకు, ఇప్పుడు ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి కావడంతోపాటుగా మరిన్ని ప్రాజెక్టులు చేపట్టేందుకు ప్రత్యేక కేటాయింపులు ఇచ్చినట్లుగా నేను భావిస్తున్నాను. ఇంత మంచి పద్దును కేటాయించి ఒక విజనరీ డెవలప్‌మెంట్‌లో సాగునీటి శాఖ అత్యంత ప్రధానమైనదిగా తెలంగాణ ప్రభుత్వం, టిఆర్ఎస్ ప్రభుత్వం మరొక్కసారి ప్రాధాన్యత ఇచ్చిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అసలు విషయానికి వెళ్లే ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన ఒక ప్రాజెక్టును గుర్తు చేయాలి. మనకు పోచంపాడు ప్రాజెక్టు తదనంతరం ఎస్ఆర్ఎస్పీగా మనం చూస్తున్నాము. స్వయంగా మీరు ఆరుసార్లు శాసనసభ్యులు అయ్యారు. మీరు ఛైర్‌లో కూర్చున్న సందర్భంగా నేను సాగునీటి గురించి మాట్లాడుతున్నందుకు ఈ రోజు నా అదృష్టంగా భావిస్తున్నాను. ఎందుకంటే మీ దగ్గర వరకు ఎస్ఆర్ఎస్పీకి గోదావరిపై కట్టిన నీళ్లు రావాలంటే ఇప్పటివరకు నాకు తెలిసి మీ నియోజకవర్గానికి చిట్టచివరి తండాకు, చిట్టచివరి గ్రామానికి రెండో ఫేజ్ ఎస్ఆర్ఎస్పీకి సంబంధించి ఇటీవలి కాలంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు వచ్చిన తర్వాత కాళేశ్వర ప్రాజెక్టు కట్టిన తర్వాతే ఎస్ఆర్ఎస్పీ కాలువలో సజీవంగా

నిండు కుండలా నీళ్లు మనకు వస్తున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

సాగు నీటి పద్దు మీద మాట్లాడాలంటే ఇప్పటిదాక కొంత మంది పెద్దలు చాలా ఇబ్బందికరమైన, విలువలు లేని మాటలు మాట్లాడారు. సూటిగా మాట్లాడాలంటే ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు ఇప్పుడిప్పుడు పూర్తైంది. అది తెలంగాణ వచ్చింది కాబట్టి, కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి అది సాధ్యమైంది. గతంలో దానికి యాభై ఏళ్ల సమయం పట్టింది. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రణాళిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు 2016వ సంవత్సరంలో ప్రారంభమైతే 2019వ సంవత్సరంలో తెలంగాణ రైతులకు, సమాజానికి గోదావరి జలాలను ఇచ్చిన ఘనత మన తెలంగాణ ప్రభుత్వానిది తెలంగాణ ఫలితం, తెలంగాణ ఫలం అని ఘంటాపదంగా చెప్పదలచుకున్నాను. తెలంగాణే రాకుండా ఉంటే ఇప్పటివరకు కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు చూసే అవకాశం కానీ, ఆలోచించే అవకాశం లేదని సభ ద్వారా తెలంగాణ రైతుల దృష్టికి తీసుకెళుతున్నాను. తెలంగాణలో ఏడు సంవత్సరాలలో అనేక ప్రాజెక్టులను వ్యూహాత్మకంగా, సామరస్యపూర్వకంగా, ఎక్కడ ఘర్షణ వాతావరణం లేకుండా ఎగువ రాష్ట్రాల నుంచి దిగువ రాష్ట్రాల వరకు ఎవ్వరికి కాళ్లల్లో కట్టెలు పెట్టే ప్రయత్నం చేయకుండా సాగునీటిని అందించారు. మనం 60ఏండ్లుగా కోల్పోయిన తెలంగాణ హక్కులను నీటి హక్కులను, గోదావరి, కృష్ణా నదులపై గతంలో మనకున్న నికర జలాలను సద్వినియోగపరచుకునే దానిపైనే మన ముఖ్యమంత్రిగారు సుదూర స్వభావి, చాలా గొప్ప ఆలోచనపరుడు కాబట్టి వారు వ్యూహాత్మకంగా ప్లాన్ చేశారు కాబట్టే అనతి కాలంలో ఏడేళ్ల కాలంలో దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఏ రాష్ట్ర ప్రభుత్వమే కాదు చివరకు దేశంలో ఒక టర్మ్‌లో కేంద్రప్రభుత్వం మొత్తం కూడా నిర్మించలేనన్ని ప్రాజెక్టులను నిర్మించి వాటన్నింటిని లైవ్‌లోకి తీసుకొచ్చి ప్రారంభించి రైతుల పాదాలు కడిగిన చరిత్ర కేసీఆర్‌గారిది, టిఆర్ఎస్‌పార్టీదని చెప్పదలచుకున్నాను. ఎందోమంది ప్రతిఘాతక శక్తులు తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు ఆ మాట అనాల్సి వస్తున్నది. జనరల్‌గా నేను ఎవర్ని విమర్శించను. కానీ నేను ఉద్యమకారున్ని, ఆనాడు ఉద్యమాల్లో నీళ్ల కోసం కొట్లాట జరిగిన సందర్భంగా అనేక దెబ్బలు తిన్న తెలంగాణ బిడ్డను కాబట్టి నేడు సభలో నేను మాట్లాడదలచుకున్నాను. ఆనాడు దేనికోసమైతే పోరాటాలు చేశామో ఆ ఫలాలు వచ్చిన సందర్భంగా ఇంకా కుట్రలు ఏడేళ్ల బట్టి జరిగాయి. ఇంకా జరుగుతున్నాయి. ప్రక్కరాష్ట్రమని, చెప్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని చెప్పి, ఒక పేరు మీద కేంద్ర ప్రభుత్వమని చెప్పి మరొక పేరు మీద చిట్టచివరికి తెలంగాణ రాష్ట్రంలోనే వివిధ పార్టీలకు అధ్యక్షులుగా ఉన్న రెండు పార్టీల అధ్యక్షులు జాతీయ పార్టీ అని చెప్పుకునే అధ్యక్షులు మాట్లాడిన మాట. వారు ప్రకటించే ప్రతి ప్రకటన వాళ్లు చేసే ప్రతి కంప్లైంట్ పూర్తిగా అభ్యంతకరమని మీకు తెలియజేస్తున్నాను.

4.20 సా. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన ఏడేండ్ల కాలంలో నెర్రెలు వాలిన నేలల్లో ఈరోజు రెండు పంటలు సమృద్ధిగా పండించుకుంటూ, మూడో పంట వైపు ఆలోచించే లక్షలాది మంది ఆదర్శ రైతులు తెలంగాణ ప్రాంతంలో ఉన్నారు. కష్టపడే దళిత, గిరిజన రైతులు ఉన్నారు. దేశంలో వ్యవసాయమే జీవనాధారంగా గడిపే అత్యంత ఎక్కువ భూములు కలిగిన బలహీనవర్గాలు, చిన్న కమతాలు ఎక్కువ ఉన్న వాళ్లు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారు. ఇవ్వాళ వాళ్లందరూ సంతోషంగా ఉన్నారు. గ్రామాలు పచ్చబడ్డాయి. ఇవ్వాళ గ్రామీణ ఆర్థిక పరిస్థితి బలపడింది. ఈ ఏడేండ్ల కాలంలో జరిగిన ప్రాజెక్టుల నిర్మాణం వల్ల భూముల్లోకి నీరు రావడమే కాదు, మత్స్య పరిశ్రమ, జంతువుల వృద్ధితో పాటు పాడి అభివృద్ధి వల్ల ఇవ్వాళ గ్రామాల్లో ఉన్న కుల వృత్తులు బలపడ్డాయని మీ ద్వారా తెలియజేస్తున్నాను. రాష్ట్ర జిడిపిలో వ్యవసాయం నుంచి 20 శాతం పైబడి ఆదాయం వస్తుందంటే ఈ దేశంలో నెంబర్‌వన్‌గా వ్యవసాయ ఉత్పత్తులు మన రాష్ట్రంలో ఉన్నాయని మీద్వారా తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా కృష్ణా, గోదావరి మన తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన నదులు. గతంలో చాలా మంది మాట్లాడారు. చాలా ప్రభుత్వాలు వచ్చాయి పత్తా లేకుండా పోయాయి. ఇవ్వాళ చరిత్రలో నిలబడాలి, చెప్పిన మాటను నిలబెట్టుకునే వారే నిజమైన ప్రజా నాయకుడవుతారు. వారే మన కల్వకుంట్ల

చంద్రశేఖర్ రావు గారు అని మీద్వారా తెలియజేస్తున్నాను. ఈనాడు ప్రజలు మరియు రైతుల గుండెల్లో నిలిచిన వ్యక్తి కేవలం మన కేసీఆర్ గారే. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్ర పోరాట సమయంలో వారి నోటి నుంచి వెలువడ్డ ప్రతి మాట ఇవ్వాళ వాస్తవ రూపం దాల్చింది. తెలంగాణ రాష్ట్రం తీసుకువచ్చి, వారి స్వహస్తాలతో జి.ఓ.లు ఇచ్చి వారే స్వయంగా గొప్ప ఇంజనీర్‌గా అవతారమెత్తి, రోజుకు 18 నుండి 20 గంటలు కష్టపడి పని చేసి ఇవ్వాళ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడం జరిగింది. ఇవ్వాళ తెలంగాణ నీళ్లు అంటే కాళేశ్వరం అనేది ఒక చరిత్ర. మన ప్రభుత్వం, కేసీఆర్ గారితో పాటు ఆనాడు సాగునీటి శాఖామాత్యులు హరీష్‌రావు గారు మరియు అనేక మంది ఇంజనీర్లు, తదితర ఉద్యోగులు, శ్రామికులు ఈ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములయ్యారు. అందులో వారి కష్టం ఉంది. ఆనాడు ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించుకున్న శుభవేళ ఎన్నడూ కూడా చరిత్రలో చూడలేము. ఈ దేశంలో రెండు, మూడు రాష్ట్రాల పొత్తులో ఉన్న నదిపై కట్టిన భారీ ప్రాజెక్టు ఇనాగ్యురేషన్‌కు ఎగువ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, దిగువ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి కుడి, ఎడమ నిలబడి పూజలో భాగస్వాములై ప్రాజెక్టును ప్రారంభించడమంటేనే తెలంగాణ ప్రభుత్వ ఆలోచన విధానం ఏమిటో దేశం మొత్తానికి తెలిసిపోయింది. అప్పటి వరకు అంతా బాగానే ఉంది. కాని తర్వాత కుట్రలు మొదలైనాయి. కంప్లైంట్స్ మీద కంప్లైంట్స్. పార్టీల కోసమే మాట్లాడే ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. ఇక కంప్లైంట్స్. కోర్టులలో కేసులు వేయడాలు, తప్పుడు ప్రకటనలు చేయడాలు, అవినీతి జరిగిందని చెప్పి అబద్ధపు, బూటకపు మాటలు మాట్లాడటం, తద్వారా కేంద్ర జల శక్తి శాఖకు కూడా రాతపూర్వక ఫిర్యాదులు చేసిన నీచమైన రాజకీయాలు తెలంగాణలో ఇంకా ఉండటం దురదృష్టకరం అధ్యక్షా.

ఇప్పటికే 70 ఏళ్ల కాలం నుంచి కోల్పోయిన నీళ్లను ఈ ఏడేండ్ల కాలంలో మనం మళ్లించుకోగలిగాము. ఇవ్వాళ రెండు పంటలు వస్తున్నాయి. గతంలో దాదాపు 60 సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంత రైతాంగం రెండు పంటలను కోల్పోయింది. 60 ఏళ్లకు ముందే కేసీఆర్ గారు తెలంగాణ గడ్డపై జన్మించి ఉంటే, మన తెలంగాణ రాష్ట్రం 1969లోనే వచ్చి ఉంటే, ప్రాజెక్టులు ఆనాడే పూర్తయి ఉండేవి. ఇవ్వాళ తెలంగాణ ప్రాంతం ఏ విధంగా విలసిల్లేదో, ఏ రకంగా అగ్రరాష్ట్రంగా, నెంబర్‌వన్ రాష్ట్రంగా ఈ దేశంలో పైపైకి వచ్చేదో తెలంగాణ ప్రజలు ఒకసారి ఆలోచించాలని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో కృష్ణా, గోదావరి నదులపై ఉన్న కేటాయింపులను పరిగణనలోకి తీసుకుని మన ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన ప్రాజెక్టులను తప్పుడు పద్ధతిలో, వ్యక్తిగత స్వలాభం కోసం, కాంట్రాక్టర్ల జేబులు నింపే ప్రయత్నం చేశారు. ఆనాడు జలయజ్ఞంలో ఉన్న తప్పులను ఇవ్వాళ కేసీఆర్ గారు వెలికి తీసి ఆ ప్రాజెక్టులను ఇవ్వాళ రీడిజైన్ చేయడం జరిగింది. ఇవ్వాళ రీడిజైన్ ప్రాజెక్టులు చేస్తే ఏ ఒక్క కోర్టు తప్పు పట్టలేదు. హైకోర్టు, సుప్రీం కోర్టులలో అనేక మంది కుట్రపూరితంగా తప్పుడు కేసులు వేసినా కూడా ఏ కోర్టు కూడా తప్పు పట్టలేదు. స్వయంగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సెంట్రల్ వాటర్ కమీషన్ కూడా ఏ ఒక్క ప్రాజెక్టును కూడా ఇప్పటి వరకు తప్పు పట్టలేదు. ఎప్పుడైతే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభమైందో, అప్పటి నుంచే మనకు చిక్కులు మొదలైనాయి. ఆనాడు కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించుకున్న తర్వాత ఈ రాష్ట్రానికి... నేను మాట్లాడాలో లేదో నాకు తెలియదు, నేను మీలాగా ఆరు సార్లు శాసన సభ్యుడిని కాదు అధ్యక్షా. మొట్టమొదటిసారి వచ్చాను. నేను ఏమైనా తప్పుడు మాట్లాడితే కొద్దిగా పెద్ద మనసుతో మీరందరూ కూడా స్వీకరించాలని కోరుతున్నాను. ఉద్యమాలు చేసిన అనుభవం ఉంది కాబట్టి కొన్ని విషయాలు నిర్మొహమాటంగా చెప్పే అలవాటు ఉంది. తెలంగాణ ప్రాంతంలో గోదావరి నదిపై అక్రమ ప్రాజెక్టులు కడుతున్నారు, వాటిని ఆపాలని ఈ రాష్ట్రానికి భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు అయిన బండి సంజయ్‌కుమార్ గారు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ గారికి స్వయంగా వారి పేరుతో 20.10.2020 నాడు ఉత్తరం రాశారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గారు ఇచ్చే అన్ని రకాల అనుమతులైన

తర్వాతనే పర్యావరణ అనుమతులు గాని మిగతా అనుమతులు గాని ఇవ్వాలని ఉత్తరం రాశారు. మొట్టమొదటి కంప్లైంట్ అధ్యక్షా. ఒక జాతీయ పార్టీ, కేంద్రంలో ప్రభుత్వాన్ని నడిపే పార్టీ, రాష్ట్రానికి న్యాయం చేయవలసిన బాధ్యత ఉన్న పార్టీ, తెలంగాణ ప్రజలు 60 ఏళ్లుగా కోల్పోయిన హక్కులను కాపాడటంలో బాధ్యత వహించాల్సిన కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పార్టీ. కాని వాళ్ల రాష్ట్ర అధ్యక్షుడు చేసిన నీచమైన కంప్లైంట్‌ను తలుచుకుంటే కడుపు కాలుతుంది. ఉద్యమాల సమయంలో ఇట్లా మాట్లాడే వాళ్లం కాదు అధ్యక్షా. దాని ప్రశ్నలు, సమాధానాలు వేరే ఉండేది. ఇవ్వాళ తప్పకుండా అన్ని రూల్స్ ప్రకారంగా ఉండాలి కాబట్టే మీ దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. 03.07.2021లో ఇదే బండి సంజయ్‌కుమార్ గారు మరొక్కసారి దరఖాస్తు పెట్టారు. ఇవన్నీ సభ ముందు ఉంచడం జరుగుతోంది. మీ ద్వారా తెలంగాణ ప్రాంత ప్రజలకు, రైతులకు ఇవ్వాళ స్పష్టంగా ఈ వివరాలన్నీ వారి ముందు పెట్టడం జరుగుతున్నది. టిఆర్ఎస్ పార్టీ ఆలోచన ఎట్లా ఉంది, కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రతి నిమిషం, ప్రతి అడుగు జలాల కోసం చేసే ప్రతి ప్రయత్నం ఎట్లుందని మీద్వారా తెలియపరిచే ప్రయత్నం చేస్తున్నాను.

దానికి రెస్పాండైనా రెండవ కంప్లైంట్ ఏమిటంటే, కృష్ణా జలాలకు సంబంధించి కృష్ణా నది పైన మిగతా జలాల హక్కులు ఇంకా మనకు పెరగాల్సిన అవసరమున్నది. గతంలో ఉన్న కేటాయింపులు సరిపోవు. మనకు అన్యాయం జరిగింది, మనకు కావాలని ప్రభుత్వం కొట్లాడింది. కృష్ణా జలాల్లో మాకు వాటా పెరగాలి, మా హక్కులు తగ్గుతున్నాయి, మా రైతులు గోస పడుతున్నారు, మహబూబ్‌నగర్, నల్గొండ లాంటి ఎండిపోయిన కరవు ప్రాంతాలకు నష్టం జరుగుతున్నది. కచ్చితంగా నీటి కేటాయింపులు పెరగాలని సుప్రీం కోర్టులో ప్రభుత్వం కేసు వేసింది. స్వయంగా కేంద్ర జల శక్తిశాఖ మంత్రి గారి ఆధ్వర్యంలో జరిగిన మీటింగులో ఆనాడు ఇచ్చిన మాట ఏమిటంటే, సుప్రీం కోర్టులో కేసు మీరు విత్‌డ్రా చేసుకోండి, ట్రిబ్యునల్ వెంటనే అపాయింట్ చేస్తాం, కృష్ణా నదిలో తెలంగాణ కోల్పోయిన జలాల యొక్క హక్కులను, వాటాలను పెంచుతామని చెప్పారు. కేసు విత్‌డ్రా చేసుకుని 7 నెలలు గడిచినా ట్రిబ్యునల్ అతీ గతీ లేదు కదా ఉల్టా నోటీసులు ఇస్తున్నారు. గజేంద్రసింగ్ షెకావత్ గారి పేరు తప్పకుండా సభలో చెప్పాలి. ఈ రాష్ట్రం పుట్టినప్పటి నుంచి ఇక్కడ కేసీఆర్ గారు 7 ఏండ్ల నుంచి ముఖ్యమంత్రిగా ఉన్నారు. 7 సంవత్సరాలు దాటి పోయి 8వ సంవత్సరాలు దగ్గర పడుతున్నాయి. ఒకే సమయంలో నరేంద్ర మోదీ గారు కూడా దేశంలో రెండవసారి కేంద్రంలో ప్రధానమంత్రిగా ఉన్నారు. కాని కేంద్ర ప్రభుత్వం మనకు ఇచ్చిన బహుమతి ఏమిటంటే, 60 ఏళ్లు కోల్పోయిన నీటి హక్కులకు సంబంధించి ఇటు గోదావరి నదిపైన ఉన్న ప్రాజెక్టులు గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ పరిధిలోకి తీసుకొస్తూ, అటు కృష్ణా నది పైన నిర్మించిన, నిర్మిస్తున్న ప్రాజెక్టులను కూడా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ పరిధిలోకి తీసుకొస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది.

4.30 సా. అంటే నీటి విడుదల కానీ, ప్రాజెక్టుల నిర్మాణం కానీ, ప్రాజెక్టుల సమీక్షగానీ, నియంత్రణ గానీ, కేటాయింపులు గానీ, అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం తమ గుత్తాధిపత్యంలో తీసుకునే కుట్రలకు ఆ నోటిఫికేషన్ ద్వారా తెరలేపారు. ఇది ముమ్మాటికి రాష్ట్ర ప్రజలపై కక్ష తీర్చుకునే ప్రయత్నం, ఈ రాష్ట్రంలోని రైతుల గోస, ఉసురు పోసుకునే ప్రయత్నం.. దీనిని తీవ్రంగా ఈ సభ ఖండించాల్సిన అవసరం ఉంది. గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రధానమైన ప్రాజెక్టులలో మా ప్రాంతం, మన ప్రాంతం కూడా ఉంది. మీరు కూడా ఉన్నారు, పాకాల, మున్నేరుకు సంబంధించిన చిట్టచివరి రైతులు మీ నియోజకవర్గంలో కూడా ఉన్నారు. పాకాలకు నీళ్లు రావాలని, గోదావరి జలాల మళ్లింపు జరగాలని డెబ్బై సంవత్సరాల కాలం నుంచి పోరాటం జరిగింది. ఈరోజు కేసీఆర్‌గారి పుణ్యాన దేవాదుల ద్వారా రామప్ప దగ్గర బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటు చేసి, రామప్ప ద్వారా పాకాలకు వాటర్ లిఫ్ట్ చేసే పథకం రూపకల్పన చేశారు. దానిపైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు తెలియజేసిందని చెప్పి బీజేపీ పార్టీ, కేంద్ర ప్రభుత్వం చేయాల్సిందంతా చేసి ఆ లింకు కలవడానికి లేదని, కృష్ణాబేసిన్‌లో ఉన్న రామప్పలో గోదావరి నీళ్లు ముప్పై కిలోమీటర్లు దాటి పాకాల చెరువుకు ఎలా వస్తాయని అభ్యంతరం చెబుతున్నారు. గోదావరి మా హక్కు

అరవై సంవత్సరాలు కోల్పోయిన హక్కులను కేసీఆర్‌గారి పుణ్యాన సాధించుకుంటుంటే గోదావరి నీళ్లు పాకాలలో వేయడానికి బేసిన్‌ల భేషజం అడ్డు వస్తే గోదావరి, కావేరి అనుసంధానం ఒప్పుకున్నది ఎవరని అడుగుతున్నాను. ఎవరి అనుమతులున్నాయి? తెలంగాణ ప్రభుత్వం ఆబ్జెక్షన్ చేసింది. స్వయంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఆ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. ఇది గోదావరి నదిపై ఆధారపడ్డ ప్రాంతాన్ని ఎండబెట్టుడే, అణచి వేసుడే, ఇది ముమ్మాటికి తప్పే అని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నా కూడా గోదావరి, కావేరి నదుల యొక్క అనుసంధానం ఏ ప్రాతిపదికన చేస్తారో తెలపాలి. దేశంలో అంతర్భాగమై స్వయం పాలన చేసుకునే సర్వ హక్కులు రాజ్యాంగబద్ధంగా పొందిన తెలంగాణ రాష్ట్ర ప్రజల యొక్క హక్కులను ఇది కాలరాయడమా, కాదా ఒకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అదేకాకుండా మిత్రులు శ్రీధర్‌బాబుగారు చిన్నకాళేశ్వరం గురించి ఇప్పటివరకు మాట్లాడారు, ప్రస్తుతం వారు సభలో లేరు. చిన్న కాళేశ్వరం కూడా ఆబ్జెక్షన్ చేసిన వాటిల్లో ఉంది. సమక్కసాగర్, కాళేశ్వరం, చనాక-కొరాట, చిన్నకాళేశ్వరం మొదలైన ప్రాజెక్టులన్ని అనధికార ప్రాజెక్టులంటూ, అనధికార ప్రాజెక్టుల జాబితాలో చేర్చడం జరిగింది. మన తెలంగాణ రైతులు, ప్రజల కోసం నిర్మించుకున్న, ఆత్మగౌరవ ప్రతీకలైన ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం అనధికార ప్రాజెక్టుల జాబితాలో పెట్టడం అంటే తెలంగాణ ప్రాంత రైతులను అవమాన పరచడమే, బ్లాక్‌మెయిల్ చేయడమే, రైతులను అణగదొక్కడమే అని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

సమక్కసారలమ్మ తల్లుల పాదాలు కడిగే ప్రయత్నం గౌరవ ముఖ్యమంత్రిగారు చేశారు. గోదావరినది పై నిర్మించిన దేవాదుల ద్వారా రామప్ప బ్యాలెన్సింగ్‌లో నీళ్లు నింపి, లక్నవరం చెరువు నింపి, భక్తులు స్నానాలు చేసే జంపన్న వాగుద్వారా నీటిని కిందికి పంపే ప్రయత్నం గౌరవ ముఖ్యమంత్రిగారు చేశారు. దానిని కూడా అడ్డుకునే ప్రయత్నం బీజేపీ పార్టీ చేస్తుంది. దీనిని అతి తీవ్రంగా తప్పు పడుతున్నాము. ఇప్పటివరకు ప్రతిపక్ష పార్టీల వారు మాట్లాడారు, మీరు చూశారు కూడా. ఇంకా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అడ్డుకుని, మన కష్టం, మన చెమట చుక్క నుంచి వచ్చిన బడ్జెట్ ద్వారా ఖర్చు పెట్టి నిర్మించిన ప్రాజెక్టులు అక్రమమనే విధంగా మాట్లాడి వాటిని ఆపాలని మన రాష్ట్ర ప్రభుత్వానికే లేఖ రాస్తున్నారు, కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌గారు. మేము మొత్తం తెలంగాణకు లక్ష కోట్లు ఇచ్చాము అన్నట్లు, ప్రాజెక్టులు అక్రమం, మా అనుమతులు లేకుండా ముందుకు పోవద్దు అని 07.08.2020న ఒకసారి లేఖ పంపించారు. పైసా ఇవ్వలేదు, పైసా ఇవ్వకపోగా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దానిని నేను తీవ్రంగా ఈ సభ ద్వారా తప్పు పడుతున్నాను. అదే విధంగా మన ప్రాజెక్టులను అనధికార ప్రాజెక్టులన్నారు. నేను తమరి ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను. కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌గారి నుండి గత తొమ్మిది నెలల క్రితం ఈ లేఖ వచ్చినప్పుడే వరంగల్ జిల్లాలోని నర్సంపేట ప్రాంతంలోగల రెండు లక్షల మంది రైతులు ఉత్తర యుద్ధం చేశారు. ఉత్తరాలను పోస్టుబాక్సుదగ్గర లైన్లో నిలబడి కేంద్ర జలశక్తి శాఖకి ఉత్తరాలు వేయడం జరిగింది. మీ నిర్ణయాన్ని వెనిక్కి తీసుకోండి, మీరు చేసేది తప్పు, మేము కొట్లాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాము, మా కాళ్లల్లో కట్టెలు పెట్టోదు. మమ్ములను ఇబ్బందులకు గురి చేయవద్దని నెర్రెలు బారిన నేలలు ఇటీవలనే పచ్చటి పొలాలుగా మారాయి. మా తరంలో మేము చూస్తామని అనుకోలేదు. ఈరోజు చూడగలిగాము, సంతోషంగా ఉన్నాము. కాబట్టి మీరు దీవించండి సహకరించండి అంటే, ఈ ప్రాజెక్టులన్ని అనధికార ప్రాజెక్టులు, మా రాష్ట్రబీజేపీ శాఖ వ్యతిరేకిస్తున్నది, మేము అనుమతులు ఇవ్వమని నోటిపై చేయడమనే దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము, ఖండిస్తున్నాము. ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు, తుపాకులగూడెం బ్యారేజ్, చిన్నకాళేశ్వరం, రామప్ప పాకాల లింకు, మొండి కుంటవాగు, చౌటుప్పల్ హన్మంత్‌రెడ్డి లిఫ్ట్‌ఇరిగేషన్ స్కీమ్‌లను కేంద్ర ప్రభుత్వం అనధికార ప్రాజెక్టులుగా పేర్కొంటున్నది. తమరి ద్వారా మరొక విషయాన్ని గుర్తు చేస్తున్నాను అధ్యక్షా, కృష్ణానదిపై న్యాయమైన హక్కుల సాధన కోసం మాటిచ్చి తప్పింది కేంద్ర

ప్రభుత్వం. పచ్చి మోసం చేసింది. సుప్రీంకోర్టుకి వెళితే న్యాయం జరుగునేమో, కోర్టుకేసు విత్‌డ్రా చేసుకోండి మేము మీకు న్యాయం చేస్తామని అంటే ఈరోజు కేసు విత్‌డ్రా చేసుకుని ఏడు నెలలు గడిచి ఒక సీజన్ కూడా అయిపోయింది. మరొక మూడు నెలలైతే ప్రాజెక్టులు నిర్మించుకునే సమయం అయిపోతుంది. సమయాన్ని వృధా చేయడం వల్ల మనల్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. చాలా మంది రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి దుష్ప్రచారం చేశారు. ఇప్పటి వరకు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు, వారి అధ్యక్షులు ఏది పడితే అదే మాట్లాడుతారు. హద్దు, అదుపు లేదు. మొత్తం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు మన రాష్ట్రమే, మన ముఖ్యమంత్రిగారే అనుమతులు ఇచ్చారు మాట్లాడడం లేదని దుష్ప్రచారం చేశారు. తెలంగాణ ప్రజల కోసం నిర్మించుకునే ప్రాజెక్టుల పట్ల రాష్ట్ర కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు కోర్టుకి పోతున్నారు, బీజేపీ పార్టీ అధ్యక్షులు వ్రాతపూర్వకంగా స్వయంగా ఫిర్యాదు చేస్తున్నారు నిస్సిగ్గుగా. అదే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై ఈ రెండు పార్టీలు కోర్టుకి ఎందుకు పోలేదని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి ఇదే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఆపాలి తెలంగాణ రైతులకు మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు నష్టం జరుగుతుందని స్టే కూడా విధించడం జరిగింది.

కాళేశ్వరం గురించి మేడిగడ్డ దగ్గర 100 మీటర్ల FRL నుంచి కొండపోచమ్మ సాగర్‌కి 618 మీటర్ల ఎత్తుకు FRL తీసుకువచ్చిన ఘనత ముమ్మాటికి కేసీఆర్‌గారిదే తప్ప మరొకరికి సాధ్యం కాదు. మరొకరికి సాధ్యం కాని, సాహసం చేయని అంశం ఇది. కాళేశ్వరం ద్వారా నీటి మళ్లింపు చేసి, SRSP, LMD ద్వారా మాకు, వరంగల్, నల్గొండ జిల్లా వరకు కుడా ఈరోజు సంపూర్ణంగా నీళ్లు వస్తున్నాయంటే కాళేశ్వరం పుణ్యమే. దానితోపాటు ఒక ఉదాహరణను తమరి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. చాలా మంది ఇప్పటివరకు మాట్లాడారు. BHEL పూర్తిగా వందశాతం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రభుత్వ రంగ సంస్థ. ఇవాళ రాష్ట్రంలోని కాళేశ్వరంతోపాటు ఇతర లిఫ్టులు, ప్రాజెక్టులలో వాడే మోటార్లు, పంపులు, భారీ మోటార్ల యొక్క ఆర్డరు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ యొక్క BHELకి ఇచ్చిన ఘనత దేశం మొత్తంలో కేసీఆర్‌గారిది, తెలంగాణ ప్రభుత్వానిది తప్ప మరొకరిది కాదు.

4.40 సా. సభ్యులు చాలా మాట్లాడారు. ఎంత నిస్వార్థమైన ఆలోచన ఉంటే బిహెచ్ఇఎల్ సంస్థ బ్రతకాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకు ఇవ్వడం ద్వారా క్వాలిటీ ఉంటుంది అదే విధంగా తప్పు ఎక్కడా జరగదని గొప్ప ఆలోచనతో చేసిన నిర్ణయం. కాళేశ్వరం గురించి మాట్లాడే వాళ్లకు రెండు ఉదాహరణలు చెప్పదల్చుకున్నాను. గుజరాత్ రాష్ట్రంలో గతంలో నరేంద్ర మోడీగారు పదేళ్లు ముఖ్యమంత్రిగా పని చేశారు. గుజరాత్ రాష్ట్రంలో నర్మదా నదిపై నిర్మించిన సర్దార్ సరోవర్ ప్రాజెక్టు 1961వ సంవత్సరంలో ఆనాడు జాతీయపార్టీ అయిన కాంగ్రెస్‌పార్టీ పునాది వేస్తే 2017వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. అంటే పది సంవత్సరాలు నరేంద్ర మోడీ గారు ముఖ్యమంత్రిగా ఉండి అప్పటికి కూడా పూర్తి కాకుంటే కేంద్రంలో వారు ప్రధానమంత్రి అయిన ఒక టర్మ్ తరువాత 2017వ సంవత్సరంలో సర్దార్ సరోవర్ ప్రాజెక్టును ప్రారంభించారు. అంటే మన రాష్ట్ర ఆలోచనకు, సభా నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి పట్టుదలకు, వారి విజన్‌కు, ఇతరులకు పోలిక ఏమిటో ఒకసారి గుర్తు చేస్తున్నాను. అంటే ఆ ప్రాజెక్టు ప్రారంభించడానికి 56 సంవత్సరాలు పట్టింది. మధ్యప్రదేశ్‌లో కూడా నర్మదా నదిపైనే 1984వ సంవత్సరంలో ఇందిరాసాగర్ ప్రాజెక్టు ప్రారంభమైనది. ఈ ప్రాజెక్టు పూర్తికావడానికి 21సంవత్సరాలు పట్టింది. తెలంగాణ రాష్ట్రంలో 2014వ సంవత్సరంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్న తరువాత 2016వ సంవత్సరంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. 2019వ సంవత్సరంలో కేసీఆర్‌గారి చేతుల మీదుగా ప్రాజెక్టు పూర్తి చేసుకొని రాష్ట్ర రైతాంగానికి అంకితమివ్వడం జరిగింది. ఇటీవల జి.ఓ.నెం.8ని విడుదల చేశారు. బ్రహ్మాండంగా 4th నుంచి 8th ఆర్డర్‌లో ఉన్న వాగులపైన అతి భారీ చెక్‌డ్యామ్‌లను నిర్మాణం చేయడం ద్వారా గ్రౌండ్

వాటర్ లెవల్స్‌తోపాటు వాగులన్నీ సజీవంగా ఉంటాయి. పశుపక్ష్యాదులు మొత్తం పూర్తిగా గ్రామీణ ప్రాంతంలో బ్రహ్మాండంగా ఉండడానికి ఉపయోగపడుతాయి. మంచి క్లైమాటికల్ కండీషన్‌ను మళ్లీ మనం చిన్నప్పుడు చూసిన పరిస్థితులు వస్తాయని మనకు చెక్‌డ్యామ్‌లు మంజూరు చేయడం జరిగింది. ఆ పనులన్నీ కొన్ని పూర్తి అయ్యాయి. మరికొన్ని పూర్తి కాబోతున్నాయి. ఈ సందర్భంగా జి.ఓ.నెం.9ని గుర్తు చేసుకోవాలి. జి.ఓ.నెం.8ని మన ప్రభుత్వం విడుదల చేసింది. జి.ఓ.నెం.8ద్వారా వీలైనన్ని చోట్ల నీటి నిలువల సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని మన రాష్ట్రంలోని వాగులపైన ఎవరి అనుమతులు లేకుండా కేవలం సి.ఇ లెవల్ పర్యవేక్షణలో అనుమతులు ఇచ్చుకుని అవసరం ఉన్నచోట్ల చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేసుకోవచ్చు. దానికంటే ముందు ఉమ్మడి రాష్ట్రంలో జి.ఓ.నెం.9 ఉండేది. ఆ జి.ఓ. పూర్తిగా కుట్రపూరితమైనది. ఆనాడు తెలంగాణ ప్రాంతం నుంచి ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాతినిథ్యం వహించిన నేతలు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన జి.ఓ. అది. ఆ జి.ఓ.నెం.9 ఏమి చెబుతుందంటే ఆరుకిలోమీటర్ల నిడివి దూరం ఉండాలి, మీటరు ఎత్తు మాత్రమే ఉండటంతోబాటు స్వయంగా సి.ఇగారి పర్యవేక్షణలో నిర్మాణం జరగాలి. ఇంటర్ స్టేట్ పర్మిషన్ ఉండాలి, హైడ్రాలజికల్ పర్మిషన్ ఉండాలి. అంటే తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కట్టొద్దు, తెలంగాణ నుంచి పార్లిపోయే వాగులు మొత్తం వెళ్లి గోదావరి, క్రిష్ణాలో కలవాలి, అవి క్రిందకు పోవాలని ఆ జి.ఓ. ఉద్దేశం. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు బ్రహ్మాండంగా అన్ని ఆలోచించి 4th నుంచి 8th ఆర్డర్‌లో ఉన్న వాగులపైన దాదాపుగా 1500 చెక్‌డ్యామ్‌లకు అనుమతులిచ్చారు. ఈసారి సుమారు 500పైచిలుకు చెక్‌డ్యామ్‌లకు కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

గతంలో ఉన్న కాలువల పరిస్థితి కూడా మీ దృష్టికి తీసుకొని రావాలి. కొన్ని ప్రాజెక్టులు, కొన్ని చెరువులు నిండి ఉన్నా కాలువల నిర్వహణ సరిగా లేకుండా ఉండేది. నేడు రాష్ట్రంలో కాలువల నిర్వహణ పట్ల గాని, జంగల్ కటింగ్ పట్ల గాని, డీ సిల్టింగ్ పట్ల బ్రహ్మాండమైన ముందు చూపుతో ఇరిగేషన్ శాఖ ముందుకు పోవడాన్ని మనందరం చూస్తున్నాము. ప్రత్యేకంగా మా వరంగల్ జిల్లాకు సంబంధించి సమక్క, సారక్క బ్యారేజ్ నిర్మాణం పూర్తయింది. తద్వారా వరంగల్ జిల్లా సస్యశ్యామలం కావడానికి అవకాశం ఉన్నందున వరంగల్ జిల్లాలో వీలైనచోట బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను ఒకటి నిర్మాణం చేయాల్సిన అవసరం ఉన్నదని మీ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి, గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొస్తున్నాను. దయచేసి ఈ విషయాన్ని పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రీ - ఆర్గనైజేషన్ సాగునీటి శాఖ పునర్వ్యవస్థీకరణ అనేది చాలా గొప్ప ఆలోచన, బ్రహ్మాండమైన ఆలోచన. మొత్తం రాష్ట్రాన్ని 19 యూనిట్లుగా చేసి కుంటలు, చెరువులు, వాగులు, వంకలు, కెనాల్స్, ప్రాజెక్టులు అది ఏదైనా ఆ సి.ఇ గారి అధికార పరిధిలోకి తీసుకొచ్చి బ్రహ్మాండంగా పర్యవేక్షణకు సులువైన, అనుకూలమైన ప్రజాప్రతినిధులు రేపు సమీక్షించడానికి అత్యంత సులభతరమైన విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకరావడమనేది చాలా గొప్ప ఆలోచన, అందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

భూసేకరణకు సంబంధించి మా విజ్ఞప్తి ఏమంటే, గతంలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూసేకరణ కోసం కాన్సెంట్ అవార్డు కోసం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు పెద్ద మనస్సుతో అవకాశం ఇచ్చారు. కాబట్టి కాన్సెంట్ అవార్డులో కొన్ని ప్రాంతాల్లో కొన్ని ప్రాజెక్టుల కింద అంటే నా ప్రాంతంలో కూడా ఆనాడు భూసేకరణ జరిగింది. సుమారు 80నుంచి 90శాతం భూసేకరణ జరిగిన తర్వాత ఇటీవలి కాలంలో ప్రభుత్వం జనరల్ అవార్డుకు పోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు కలెక్టర్లు చెబుతున్నారు. కాబట్టి అదే రైతులు, అదే ప్రాజెక్టులు, అదే గ్రామంలో ఆనాడు కాన్సెంట్ అవార్డు ద్వారా ఎక్కువ లబ్ధిపొందిన రైతులు ఈనాడు జనరల్ అవార్డు ద్వారా వారికి లబ్ధి తక్కువ రావడంతో ఆందోళనగా ఉన్నారు. ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద మనసు చేసుకుని అదే కాన్సెంట్ అవార్డు పాత రేటు ప్రకారమే ఇచ్చినట్లైతే

రైతులు వరంగల్ జిల్లా కలెక్టర్‌గారికి కోర్టుకు వెళ్లమని రాసిచ్చారు.

ముఖ్యంగా నేను చెప్పే అంశం వరంగల్ జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల పరిధిలోనిది. పాత కాన్‌సెంట్ రేటు ప్రకారమే మళ్లీ కాన్‌సెంట్ అవార్డ్ పాస్ చేయడానికి పెద్ద మనసుతో గౌరవ ముఖ్యమంత్రి గారిని ఒప్పించాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. రంగాచెరువు ప్రాజెక్టు పూర్తయింది. పాకాలకు నీళ్లు ఇచ్చారు. పూర్వీకుల పుణ్యాన గతంలో ఇప్పటిదాక మాట్లాడిన ఒక కాంట్రాక్టర్ ఎవరైతే ఎమ్మెల్యేగా ఉన్నారో మా దగ్గర కూడా వారి పుణ్యాన కాలువలన్నీ పూర్తిగా అనాడు వెడల్పుగా పారాల్సిన కాలువలు ఆ రకంగా పారకుండా నిర్మాణం చేశారు. తద్వారా ఆ కాలువ కెపాసిటి తగ్గిపోయి డిశ్చార్జ్ కెపాసిటి తగ్గిపోవడం వల్ల నిండు కుండలా పాకాల చెరువు ఉన్నప్పటికీ కింద కాలువలకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. దాని మాడ్రనైజేషన్ పనులకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఫైల్ పెండింగులో ఉన్నది. దాన్ని ఈ సంవత్సరమే మంజూరు చేసి , టెండర్లు పిలిచి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

చెక్ డ్యాముల నిర్మాణంలో నేను ఒకసూచన చేస్తున్నాను. గతంలో బాగా ఇచ్చారు. కొన్ని చెక్‌డ్యామ్ కమ్ బ్రిడ్జీలకు సంబంధించిన ప్రపోజల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. అవి ఎప్పటికైనా అవసరమే. అయితే పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్‌బి శాఖ చేత కోఆర్డినేషన్ చేసైనా సరే, చెక్‌డ్యామ్ కమ్ బ్రిడ్జీల డిమాండ్ ఉన్న చోట కొత్త చెక్ డ్యాముల ప్రతిపాదనలో అలాంటివి కన్సిడర్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మా నియోజకవర్గంలో మున్నేరుపైన ఒక ప్రతిపాదన ఉన్నది. చెన్నారావుపేట, ఖానాపూర్ మండలాలను కలుపుతూ, అదేవిధంగా నాగారం, ఇంటికన్నె గ్రామాలను కలుపుతూ నెకొండమన్‌లో వట్టెవాగుపైన ఒక ప్రతిపాదన మూడు సంవత్సరాల నుంచి పెండింగులో ఉన్నది. దాన్ని పెద్ద మనసుతో పరిశీలించాలని నేను కోరుతూ ఈ అవకాశం కల్పించిన మీకు, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

4.50 సా. **శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి)** :- అధ్యక్షా, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేయడం నాకు ఎంతో గర్వకారణం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ప్రణాళికను తు.చ. తప్పకుండా పాటిస్తున్నాను. పల్లె ప్రగతి కార్యక్రమం దేశంలో ఒక ఆదర్శ కార్యక్రమంగా నిలిచింది. పల్లెల్లోకి నూతన గ్రామీణ విధానం తీసుకురావడం జరిగింది. కేసీఆర్ గారు గొప్పగా రూపొందించిన ఈ పల్లెప్రగతి కార్యక్రమం 2018 నుండి నాలుగు విడుతలుగా చాలా బ్రహ్మాండంగా జరిగింది. ప్రతి గ్రామంలో డంపింగ్‌యార్డ్స్, వైకుంఠధామాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు ఎన్నో ఏర్పాటు చేసుకున్నాం. వీటన్నింటి గురించి ఆలోచిస్తే ముఖ్యమంత్రి గారు ఒక మంచి కార్యక్రమాన్ని ఏ రూపకంగా తీసుకున్నారో నాకంటే మీకే ఎక్కువ తెలుసు అధ్యక్షా. 14 ఏండ్ల సుదీర్ఘ శాంతియుత పోరాటంలో తెలంగాణను సాధించుకున్నాం. సాధించుకునే క్రమంలో గ్రామాలు, పట్టణాలు తిరిగినప్పుడు చూసిన కష్టాలను గుర్తుపెట్టుకొని ఏ రూపకంగా మన తెలంగాణను తీర్చిదిద్దితే మన కష్టాలు దూరమవుతాయనే దూరదృష్టితో ఆలోచించి బంగారు తెలంగాణగా తయారు చేసే క్రమంలో 60శాతంగా ఉన్నటువంటి గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమం తీసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంతో రాష్ట్రాభివృద్ధి గానీ, దేశాభివృద్ధి గానీ జరుగుతుందని మనలో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఈరోజు పల్లెల రూపురేఖలు మారిపోయాయి. గతంలో గ్రామాల్లో నిధులు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారు గ్రామీణ ప్రజలు. ఎమ్మెల్యేల ద్వారా గానీ, ఎంపిల ద్వారా గానీ, వివిధ సంస్థల ద్వారా గానీ గ్రామాలకు వచ్చిన నిధులన్నీ కూడా మంచినీటిలాగానే ఖర్చు చేసేవారు. కానీ, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారికి వీటన్నింటినీ ఆలోచించి ఒక మంచి ఆలోచనతో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అనే కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తంగా ఒక గంగదేవి పల్లె గ్రామం గురించే చర్చించేవారు. ఆ గంగదేవిపల్లె గ్రామానికి ఇతర దేశాలనుండి గానీ, ఇతర రాష్ట్రాలనుండి మరియు మన రాష్ట్రంలోని ఇతర గ్రామాల నుండి వచ్చిన సర్పంచ్‌లను అక్కడికి

తీసుకువెళ్లి చూపించేవారు. కానీ, ఈరోజు గంగదేవి పల్లె గ్రామం కంటే మించి మన రాష్ట్రంలోని ఇతర గ్రామాలు తయారయ్యాయని చెప్పడానికి నేను ఎంతో గర్వపడుతున్నాను.

పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఒక ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో 8690 గ్రామ పంచాయతీలు ఉంటే వాటిని 12,769కి పెంచుకోవడం జరిగింది. ఆదివాసీలు, గిరిజన తండాలు, కోయ, గొండు, లంబాడి సోదరులు మా గూడెం, మా రాజ్యం కావాలని ఏండ్ల తరబడి పోరాటం చేశారు. గత ప్రభుత్వాలు ఎన్నికల ముందు చాలా హామీలు ఇచ్చేది, ఎన్నికలు పూర్తి కాగానే అన్ని మరచిపోయేది. కానీ, మన ముఖ్యమంత్రి గారు ఒక మంచి ఆలోచనతో గ్రామ పంచాయతీలుగా చేయడం జరిగింది. 3146 తండాలను, ఆదివాసి గూడాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఏకైక రాష్ట్రం, ఆ ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గతంలో 3396 గ్రామ కార్యదర్శులు ఉంటే, కొత్తగా 955 మందిని అదనంగా గ్రామ కార్యదర్శులుగా నియమించుకోవడం జరిగింది. ఈ గ్రామ కార్యదర్శుల గురించి ఒకసారి మనం పరిశీలిస్తే, ఒక్కొక్క కార్యదర్శి గతంలో ఐదారు గ్రామాలకు ఇన్‌ఛార్జ్‌లుగా ఉండేవారు. వారు ఏ గ్రామానికి పోయినా, పోకున్నా ఏం జరుగుతుందీ గ్రామాల్లో అనే సమాచారం ఎక్కడా ఉండేది కాదు. కానీ, ఈరోజు చిన్న గ్రామానికి, 100 మంది జనాభా ఉన్న గ్రామం మొదలుకొని ప్రతి గ్రామానికి ఒక కార్యదర్శిని ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ గారిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గ్రామ కార్యదర్శులకు వేతనాలు పెంచి, రెగ్యులర్ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గత మూడు సంవత్సరాల క్రితం తెలియజేయడం జరిగింది. మూడు సంవత్సరాల తరువాత గ్రామాల అభివృద్ధిని చూసి గౌరవ ముఖ్యమంత్రి గారు కార్యదర్శుల వేతనాలు ఒకటేసారి రూ.15,000/- నుండి రూ.28,710/-లకు పెంచడం జరిగింది. అలాగే గతంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి రూ.1,000/-, రూ.1500/- వేతనాలు ఉండేది. ఈ వేయి, పదిహేను వందలు నెలంతా సరిపోక ఒక గంటనో, రెండు గంటల్లో గ్రామ పంచాయతీలో పనిచేసి మిగతా రోజంతా ఇతర పనులకు వెళ్తుండేడివారు. కానీ, ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు, మనసున్న మహారాజు కాబట్టి, వారందరికీ ఒకటేసారి రూ.8,500/-లకు పెంచడం జరిగింది. 9 మంది జిల్లా పంచాయతీరాజ్ అధికారులుంటే, ఇప్పుడు 32కు పెంచుకోవడం జరిగింది. Divisional Panchayat Officers(DLPO) 28 నుండి 69కి పెంచుకోవడం జరిగింది. 438 మండల పంచాయతీరాజ్ అధికారులుంటే, 539కి పెంచుకోవడం జరిగింది. అన్ని క్యాడర్లలో ప్రమోషన్స్ ఇచ్చాం. ఎక్కడ లేని రీతిగా గ్రామ వ్యవస్థను బాగు చేసేందుకు ఒక ఐఏఎస్ అధికారిని లోకల్ బాడీలకు అడిషనల్ కలెక్టర్లుగా నియమించడం జరిగింది. ఈ జిల్లా పరిషత్ ఛైర్మన్లు, ఎంపిపిలు అలాగే సర్పంచ్‌ల గౌరవ వేతనాలు గతంలో అధ్వాన పరిస్థితిలో ఉండేవి.

ఈరోజు చాలా మంది చాలా మాట్లాడారు. సర్పంచ్‌ల అవస్థల గురించి చెప్పారు. కానీ, వారి అవస్థల గురించి పట్టించుకున్న వారెవరు అనేది కూడా ఒకసారి విశ్లేషణ చేసుకోవాలి. జిల్లా పరిషత్ ఛైర్మన్లకు రూ.7,500/-లు ఉంటే, రూ.1,00,000/-కు పెంచుకోవడం జరిగింది. అదేవిధంగా జెడ్‌పిటిసిలకు రూ.2,500/-లు ఉంటే, రూ.13,000/-లకు పెంచుకోవడం జరిగింది. ఎంపిపిలకు రూ.1500/-లు ఉంటే, రూ.13,000/-లకు పెంచుకోవడం జరిగింది. ఎంపిటిసిలకు రూ.750/-లు ఉంటే, రూ.6,500/-లకు పెంచుకోవడం జరిగింది. సర్పంచ్‌లకు రూ.1,000/-లు ఉంటే, రూ.6,500/-లకు పెంచుకోవడం జరిగింది. ఇలా ఈరోజు కేసీఆర్ గారు వారి గౌరవ వేతనాలు కూడా పెంచడం జరిగింది.

అదేవిధంగా బీజెపి పరిపాలించే రాష్ట్రాల్లోని సర్పంచ్‌లకు ఇచ్చే గౌరవ వేతనాలను పరిశీలిస్తే, ఒక్కోదగ్గర కేవలం రూ.1,000/- మాత్రమే ఉన్నది. మధ్యప్రదేశ్‌లో రూ.1,750/- ఇస్తున్నారు. కర్ణాటకలో రూ.3,000/-లు ఇస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో రూ.3,500/- ఇస్తున్నారు.

అక్కడ సమితీలు అని పిలుస్తారు. మన దగ్గర కూడా వెనుకటికి సమితీలు అని ఉండేటివి. ఎంపిపిలకు మధ్యప్రదేశ్‌లో రూ.7,000/–లు ఇస్తున్నారు. కర్ణాటకలో రూ.6,000/–లు, ఉత్తరప్రదేశ్‌లో రూ.9,500/– ఇస్తున్నారు. అక్కడ పెద్ద జిల్లా పరిషత్ ఛైర్మన్లకు మధ్యప్రదేశ్‌లో కేవలం రూ.11,000/– మాత్రమే ఇస్తున్నారు. కానీ, మనదగ్గర రూ.1,00,000/–లు ఇస్తున్నాం. కర్ణాటకలో రూ.35,000/–లు. ఉత్తరప్రదేశ్‌లో రూ.14,500/–లు ఇస్తున్నారు.

ఈ ఉపన్యాసం చెప్పేవాళ్లందరికీ నేను రెక్వెస్ట్ చేస్తున్నాను. ఇవన్నీ వివరాలు తెలుసుకోవాలి. అదేవిధంగా బీజెపి పరిపాలించే రాష్ట్రాల్లో పరిశీలిస్తే, ఎంత ఘోరమండీ, బిజెపి నాయకులు పెద్ద, పెద్ద ఉపన్యాసాలు ఇస్తారు. వారు పరిపాలించే రాష్ట్రాల్లో ఉదాహరణకు మధ్యప్రదేశ్‌లో సఫాయి కార్మికులకు రూ.3,000/– ఇస్తున్నారు. కర్ణాటకలో రూ.4,000/– ఇస్తున్నారు. కానీ, మన దగ్గర రూ.8,500/–లకు ఒకటేసారి పెంచుకోవడం జరిగింది. మేము గ్రామ గ్రామానికి ట్రాక్టర్లు కొనుగోలు చేశాం. ట్రాక్టర్ల మీద భారం అవుతుందని సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు, గతంలో కూడా చాలామంది ఎమ్మెల్యేలు మాట్లాడారు. శాసన పరిషత్తులో శ్రీ జీవన్‌రెడ్డి గారు మాట్లాడారు. మనం ఏదో విమర్శ చేయాలని విమర్శించడం కాదు. అందరూ ప్రాక్టికల్‌గా తెలుసుకొని మాట్లాడాలని నేను అభ్యర్థిస్తున్నాను.

5.00 సా. గతంలో 87 ట్రాక్టర్లే ఉండేవి. 12769 గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లు, ట్రాలీలు ఇచ్చాము. మీరందరూ ఒక్కసారి ఆలోచించండి. అప్పట్లో నరేగా (NREGA -National Rural Employment Guarantee Act) ఫండ్స్ క్రింద అప్పట్లో ట్రాక్టర్లను రూ.600/– లకు ఒక ట్రిప్పు చొప్పున బయట నుంచి అద్దెకు తెచ్చేవాళ్లు. దానివల్ల ఇతరులు బాగుపడ్డారు, కానీ గ్రామ పంచాయితీలకు ఏ విధమైన ప్రయోజనం కలుగలేదు.

కానీ ఈరోజు, అదే ట్రాక్టర్లను ట్రిప్పుకు రూ.600/–లకు అద్దెకు నడపడం ద్వారా దాదాపు రూ.180 కోట్లు గ్రామపంచాయితీలకు వచ్చాయి. దానితో పాటు, ఆ ట్రాక్టరును ఇతర పనులకు కూడా అన్ని విధాలుగా ఉపయోగించుకొని గ్రామాలు బాగుపడుతుంటే, గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డి, భట్టి విక్రమార్కగార్లేమో ట్రాక్టర్ల మీద భారం పడుతుంది, కిస్తీలు కట్టలేక చస్తున్నారు అని మాట్లాడారు. బ్యాంకులకు కిస్తీలు కట్టిన తరువాత ట్రాక్టర్ల ద్వారా గ్రామ పంచాయితీలకు వచ్చిన నిధులు ఉదాహరణకు కొన్ని చెబుతున్నాను.

ఈ ట్రాక్టర్లు ట్రాలీలు అద్దెకు ఇవ్వడంవల్ల పెద్దపల్లి మంథని మండలం గోపాలపురం గ్రామ పంచాయితీలో రూ.20 లక్షలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పొల్కంపల్లి గ్రామ పంచాయితీలో రూ.19 లక్షలు, మెదక్‌జిల్లా నర్సింగ గ్రామ పంచాయితీలో రూ.16,20,000. నల్గొండ జిల్లా చందంపేట గ్రామపంచాయితీ 14,50,000 చొప్పున సంపాందించుకోగలిగారు. భట్టిగారు, మీరన్నా కొద్దిగా రాజగోపాల్‌గారికి చెప్పండి. తొందరపడి మాట్లాడకుండా కాస్త వాస్తవాలు మాట్లాడమని. ఇదే రాజగోపాల్‌గారి నియోజకవర్గం మునుగోడు నియోజకవర్గంలో 349 జనాభా ఉన్న ఒక చిన్న వాత్యా తండాలో, బ్యాంకుకు కిస్తీ కట్టిన తరువాత 77 వేలరూపాయలు పొదుపు చేసుకున్నారు. ప్రస్తుతం ఆ గ్రామపంచాయితీలో 79 వేలు నిలువ ఉన్నాయి. తుంబారి తండా, 339 జనాభా ఉన్న కొత్త గ్రామపంచాయితీ, కిస్తీ చెల్లించిన తరువాత ఇక్కడ 1,74,999 రూపాయలు పొదుపుచేసుకోగా, ప్రస్తుతం రూ.2,21,000లు అక్కడ నిలువ ఉన్నాయి. 332 జనాభా ఉన్న రాచకొండ గ్రామపంచాయితీలో రూ.1,92,000లు. గౌరవసభ్యులు రాథోడ్ భాస్కర్, రేగా కాంతారావుగారల నియోజకవర్గాలలోనే కాకుండా, చల్లా ధర్మారెడ్డి గారి నియోజకవర్గంలోని దామెర గ్రామపంచాయితీలో రూ.5,09,000 లు గ్రామపంచాయితీకి సమకూరాయి. విద్యాసాగర్‌గారి నియోజకవర్గం కోరుట్లలో, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గారి జనగాం నియోజకవర్గంలోని బచ్చన్నపేట గ్రామ పంచాయితీలో ఒక్క ట్రాక్టరు ద్వారా రూ.8,03,000లు. గండ్ర వెంకటరమణారెడ్డి గారి నియోజకవర్గంలోని పోనుగొండ గ్రామ పంచాయితీలో రూ.8,40,000లు, ఇక్కడ గుంపుల సుమలత అనే ఒక మహిళ సర్పంచుగా ఉన్నారు. కుర్రమ్మ అనే మరో మహిళా సర్పంచ్‌గా

ఉన్న గ్రామంలో రూ.9 లక్షలు, గంపగోవర్ధన్ నియోజకవర్గంలోని రత్నగిరి గ్రామంలో రూ.10 లక్షలు, అదే విధంగా మానకొండూరు గుట్టదేవునిపల్లిలో దావ సతీష్ అనే వ్యక్తి సర్పంచ్‌గా ఉన్నాడు. అక్కడ గ్రామపంచాయితీ రూ.10 లక్షలను సంపాదించారు. భట్టి గారు మీరు ఒకసారి సండ్ర వెంకటవీరయ్యగారి సత్తుపల్లి నియోజకవర్గాన్ని చూసిరండి. ఎంతబాగా చేస్తున్నారో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దామాలు - ఒక్కొక్క గ్రామంలో ఎంత అభివృద్ధి చేశారో ట్రాక్టర్ ట్రాలీద్వారా ఎంత సంపాదించారో ఒక్కసారి చూసిరండి, మీకు అర్థం అవుతుంది.

గౌరవ సభ్యులు శ్రీ ఆత్రం సక్కుగారి నియోజకవరంలో రూ.5,00,000/-. బానోతు శంకర్ నాయక్‌గారి నియోజకవర్గంలోని తారాసింగ్ తండాలో రూ.7,15,000/-. లక్ష్మారెడ్డిగారి నియోజకవర్గంలో జంగయ్య అనే సర్పంచ్ రూ.6,00,000/-, దుర్గం చిన్నయ్యగారి నియోజకవర్గంలో మధుకర్ అనే సర్పంచ్ రూ.9,35,000/-, దుబ్బాక నియోజకవర్గంలో రూ.16,00,000/-, భద్రాచలం శాసనసభ్యులు పోడెం వీరయ్యగారు సభలో ఉన్నారో లేరో, అక్కడ రూ.8,00,000/-. శ్రీధర్‌బాబు గారి నియోజకవర్గంలోని గోపాల్‌పురం గ్రామపంచాయితీలో సునీత అనే సర్పంచ్ నరేగా ఫండ్స్ క్రింద ట్రాక్టర్‌ను నీళ్లపోయడానికి ఉపయోగించి రూ.20,14,000/-సంపాదించారు. జయప్రకాష్‌రెడ్డిగారి నియోజకవర్గంలో రూ.6,00,000/-. ఇక హరీష్‌రావుగారి నియోజకవర్గం అయితే చెప్పనవసరంలేదు. అన్నీ 10లక్షలు,15 లక్షలే. పెద్ది సుదర్శన్ రెడ్డి గారి నియోజకవర్గంలోని అప్పారావుపేట గ్రామపంచాయితీవారు కూడా బాగా సంపాదించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిగారి నియోజకవర్గంలోని మల్కాపూర్ గ్రామపంచాయితీలలో రూ.7,00,000/- మరికొన్ని గ్రామపంచాయితీలలో 20 లక్షల వరకు కూడా సంపాదిస్తున్నారు. అందువల్ల ట్రాక్టర్లవల్ల గ్రామ పంచాయితీలకు భారం అవుతుందనడం సరికాదు. ముఖ్యమంత్రిగారు ఒక మంచి నిర్ణయంతీసుకొని ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్‌ను ట్రాలీని ఇవ్వడం వల్ల ఇంత పురోగతి వచ్చింది. దాని గురించి ప్రతిపక్ష సభ్యులు ఒక మంచిమాట కూడా మాట్లాడకపోవడం చాలా బాధాకరం. ఇ.జి.ఎస్ కార్యక్రమం ద్వారా ట్రాక్టర్లు/ట్యాంకర్లను ట్రిప్పుకు 600 రూపాయలు కిరాయి తీసుకుని, రోడ్లమీద చెట్లకు నీళ్ళు పోసి వాటి కిస్తీ కట్టిన తరువాత మిగిలిన డబ్బులు ఇవి. ఇవన్నీ చిన్న చిన్న గ్రామాలు. లాభాల్లో ఉన్న గ్రామాలు. ప్రతిపక్ష నాయకులు కొంతమంది ట్రాక్టర్ల వల్ల భారం అవుతుందని లేనిపోని మాటలతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈడ రాజగోపాల్‌రెడ్డిగారు, ఆడ జీవన్‌రెడ్డిగారు ట్రాక్టర్లమీద భారం అవుతుంది, బ్యాంకులకు కిస్తీలు కట్టలేకపోతున్నారు అన్నారు. కానీ వాస్తవానికి బ్యాంకులకు కిస్తీ కట్టిన తరువాత కూడా డబ్బులు మిగులుతున్నాయి.

ఈరోజు గ్రామాలలో వైకుంఠధామాలు ఏర్పాటు చేశారు. అది మంచి కార్యక్రమమా? కాదా. వీటివల్ల ఎంతమంది పేదవారికి లాభం జరుగుతున్నది. వైకుంఠధామాలు లేకపోతే గ్రామస్థులు ఎంత ఇబ్బందిపడుతున్నారో నేను చూశాను, మీరందరూ కూడా చూశారు. ఎవరన్నా పేదవారు చనిపోతే స్నానాలు చేయడానికి వారిని బావుల దగ్గరకు రానియ్యరు, ఎక్కడ కాల్చాలో తెలవదు, కట్టె దొరకదు, ఎంత అవస్థ ఉండేది. ఈ కార్యక్రమాన్నైనా పొగడండి. మా వీరయ్య గారి నియోజకవర్గంలో ఎంతబాగా దానిని కట్టారో మీకు ఫోటోలు చూపిస్తాను.

డంపింగ్ యార్డు - ఎంతమంచి ఆలోచన చేశారు ముఖ్యమంత్రిగారు. కనీసం పొగడరా మీరు. మీరు పొగడకున్నా పరవాలేదు కానీ ఆ తిట్టుడును బందు చేయించండి. గ్రామపంచాయితీల గురించి ఎట్లాపడితే అట్లా మాట్లాడుతున్నారు. ఈరోజు ట్రాక్టర్ల ద్వారా చెత్తను తీసుకుపోయి డంపింగు యార్డులల్లో వేసి, తడి, పొడి చెత్తలతో ఎరువులు తయారు చేసి వాటిని గ్రామాలలోని నర్సరీలకు వాడుతున్నారు. ఈ రకంగా డంపింగు యార్డులలోని చెత్తను అమ్మడం ద్వారా కూడా గ్రామాలు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయి. అదిలాబాద్ జిల్లాలోని ముకురం గ్రామంలో చెత్తను అమ్మడం ద్వారా 3 లక్షలు సంపాదించారు. ప్రతి గ్రామంలో పొడిచెత్త, తడి చెత్తని వేరువేరుగా చేసి ప్రతి

దిక్కునా ఆదాయం సంపాదించుకుంటునారు, దానితో గ్రామపంచాయితీలకు లాభం జరుగుతున్నది. అదేవిధంగా, హరితహారం, నర్సరీ కార్యక్రమాలను ముఖ్యమంత్రిగారు ఎంత పట్టుదలతో చేపట్టడం వల్ల గ్రామాలు ఎలా బాగుపడుతున్నాయో విశ్లేషణ చేసుకోండి. ఇంతకు ముందు మనకు చెట్లు కావాలంటే కడియం పోయేవాళ్ళు. నేను కూడా చాలా సార్లు కడియం పోయాను. ఈరోజు కడియం పోయే పరిస్థితి లేదు. ఎవరి గ్రామాలలో వారికి నర్సరీలు, హరితహారాలు ఏర్పాటు చేశాము. గ్రామాలను అందంగా తయారు చేశాము. నాటిన మొక్కలను 96 శాతం బ్రతికించుకున్నాము

5.10 సా. ఇవ్వాళ మీ పుణ్యాన అడవులన్నీ కొట్టేశారు. చెట్లు కొట్టేశారు, గుట్టలు కొట్టేశారు. మొత్తం కోతులన్నీ వచ్చి ఊళ్ల మీద పడ్డాయి. (కాంగ్రెస్ పార్టీ సభ్యులను ఉద్దేశిస్తూ) నాయనా ఆ కోతులు మీ పుణ్యమే. మీ రూపంగా వచ్చి, రైతులను నాశనం చేస్తున్నాయి.

ఇవ్వాళ మేము నర్సరీలు పెట్టి, ఆ కోతులు తినే ఆహారాన్ని పెట్టి, వాటిని కూడా చూసుకుంటున్నాము. చెట్లను కాపాడుతున్నాము. నేను ఒక్కటే చెబుతున్నాను. గ్రీన్ బడ్జెట్. ఇంతకుముందే హరీష్‌రావుగారు మీటింగ్ పెట్టి, ప్రతి డిపార్టుమెంటు నుండి 10 శాతం కేటాయించాలి, ప్రతి ఎమ్మెల్యే ఇంత ఇవ్వాలి, ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉండాలని హరీష్‌రావుగారు, ముఖ్యమంత్రిగారి ఆదేశానుసారం మీటింగ్ పెట్టి, ఒక మంచి కార్యక్రమం తీసుకున్నారు. మీకు (కాంగ్రెస్ పార్టీ సభ్యులను ఉద్దేశించి) కూడా బాధ్యత ఉంటుంది. మీ జీతం నుండి కూడా కొంత ఇవ్వాలి. మీరు ఇయ్యనంటే ఊకునేది లేదు. గ్రీన్ బడ్జెట్ ఏర్పాటు చేసి, రూ.369 కోట్లు దీని కొరకు పెట్టాము. 7 శాతం గ్రీన్ కవరేజీ కొరకు కృషి చేస్తున్నాం. మనం కాదు మెచ్చుకునేది. కేంద్ర ప్రభుత్వ అటవీ శాఖవాళ్లు చెప్పారు- మన తెలంగాణ రాష్ట్రంలో చాలా బాగా చేస్తున్నారు, చెట్లను కాపాడారని వాళ్లు పొగిడారు. మన మీద ఈర్ష్య ఉన్నా, తప్పనిసరి పరిస్థితుల్లో పొగడవలసి వచ్చింది.

నాకు కొంతమంది లారీ డ్రైవర్లు తారసపడి చెబుతుంటారు- సార్, తెలంగాణ ప్రాంతంలోకి వచ్చామని చెప్పడానికి మాకు ఒకటే గుర్తు-చెట్లు. బాగా పెరిగిన ఆ చెట్లని చూసి, అబ్బ తెలంగాణలోకి వచ్చామని అనుకుంటారు. మాకు ఆ బోర్డులతో కూడా పని లేదు. రాష్ట్రం దాటి వెళ్లేటప్పుడు కూడా చెట్లు కనిపించకుండా, ఎడారిలాగా ఉంటే, తెలంగాణ దాటిపోయామని గుర్తుపెట్టుకుంటాం అని చెబుతంటారు. ప్రతి ఒక్కరికీ ఈ పరిస్థితి అనుభవమవుతుంది. మీరు కూడా కార్లలో అటు,ఇటు తిరుగుతుంటారు కాబట్టి, మీకు కూడా అర్థమవుతుంది. నేను ఒకటే చెబుతున్నాను. హరిత హారం బ్రహ్మాండంగా చేశాం. అదే తీరుగా మన కేంద్రం అవార్డుల మీద అవార్డులు ఇచ్చింది మనకు. పని లేక ఇస్తున్నారా? ఎన్ని అవార్డులంటే, నేనే మొయ్యలేక చస్తున్నా. రాష్ట్రం ఏర్పడిన తరువాత 2018 నుండి 2022 వరకు నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రానికి 7 అవార్డులు వచ్చాయి. మూడు అవార్డులు జిల్లా స్థాయిలో మనకు వచ్చాయి.

సంసద్ ఆదర్శ గ్రామ యోజన్ అవార్డు జాతీయ స్థాయిలో నెంబర్ వన్ అవార్డు వచ్చింది.

రూర్బన్ మిషన్ క్రింద తెలంగాణాకు రెండు అవార్డులు వచ్చాయి. ఇ-పురస్కారం, ఇ- పంచాయతీ పోటీలో తెలంగాణాని నెంబర్ వన్‌గా గుర్తించారు. కరీంనగర్ జిల్లా నెంబర్ వన్, సిద్దిపేట జిల్లా ఉత్తమ ప్రదర్శన, స్వచ్ఛ సుందర్ శౌచాలయ్- తెలంగాణకి రెండవ స్థానం, పెద్దపల్లికి జిల్లా స్థాయిలో నెంబర్ వన్‌గా అవార్డు, స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ విభాగంలో తెలంగాణకి రెండవ స్థానం, రూర్బన్ మిషన్-తెలంగాణకి రెండవ స్థానం. ఇక గ్రామ పంచాయతీలకు కూడా ఎన్నో అవార్డులు వచ్చినాయి. మానకొండూరు నియోజకవర్గం పర్వపల్లి సర్పంచి మాదాటి భారతి. ఇది మా రసమయి బాలకిషన్‌గారి నియోజకవర్గం. సిరిసిల్ల, ఎల్లారెడ్డి మండలం, గ్రామం అద్దాస్‌నగర్, సహజ వనరుల నిర్వహణ కొరకు అవార్డు వచ్చింది. మిట్టపల్లి, సిద్దిపేట అర్బన్, ఇది మా హరీష్‌రావు గారి నియోజక వర్గం.

గ్రామ సర్పంచి శ్రీమతి వి. లక్ష్మిగారు. పారిశుధ్య నిర్వహణలో నెంబర్ వన్ అవార్డు, అలాగే మల్యాల గ్రామానికి కూడా పారిశుధ్యం విషయంలో అవార్డు వచ్చింది. బోధన్ నియోజకవర్గంలో రుయ్యాడ గ్రామం, సర్పంచి శ్రీ పోతిరెడ్డిగారు. ఇక్కడ కూడా పారిశుధ్యం విషయంలో అవార్డు వచ్చింది. దేవరకద్ర నియోజకవర్గంలో చౌక్కాపూర్ గ్రామం, అక్కడ జనరల్ అవార్డు, అంటే అన్ని విధాలుగా బాగుందని అవార్డు వచ్చింది. మా ఆళ్ల వెంకటేశ్వర రెడ్డిగారి నియోజకవర్గం.

నేను కూడా కోరేది ఏమిటంటే గ్రామ పంచాయతీల పేర్లు కొన్నింటినైనా చెబితే, బాగా పనులు చేసిన వాటి గురించి చెప్పాలని చెబుతున్నా. మంథని నియోజకవర్గంలో సుందెళ్లి గ్రామం, అక్కడ సర్పంచి లక్ష్మి అనే అమ్మాయి చాలా బాగా కష్టపడింది. అది శ్రీధర్‌బాబుగారి నియోజక వర్గం. అక్కడ నానాజీ దేశ్‌ముఖ్ గ్రామ పురస్కారం, తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ వన్ మాత్రమే కాదు, ఇండియాలోనే నెంబర్ వన్‌గా అవార్డు వచ్చింది. సిరిసిల్ల నియోజకవర్గం, మోయిన్‌కుంట గ్రామం, అక్కడ వనజ అనే అమ్మాయి బాగా కష్టపడ్డది. ఇది మా కేటీఆర్‌గారి నియోజకవర్గం.

ఈ సందర్భంగా నేను ఒక్కటే మీ అందరినీ కోరేది. మన రాష్ట్రానికి దేశంలో ఎక్కడా లేని అవార్డులు మన రాష్ట్రానికి వస్తున్నాయి. కోరుట్ల నియోజకవర్గంలో ధర్మారం మండలానికి అవార్డు రావడం జరిగింది. ఇది మన కొప్పుల ఈశ్వర్‌గారి నియోజకవర్గం. భారతీయ జనతా పార్టీ విధి లేని పరిస్థితుల్లో, మన మీద ఇష్టం లేకున్నా, అన్నిట్లో నెంబర్ వన్‌గా ఉన్నామని చెబుతూ, అవార్డుల మీద అవార్డులు ఇవ్వడం జరిగింది. ప్రకృతి వనాలు కూడా ఏ విధంగా అభివృద్ధి చేశామో మీ అందరికి కూడా తెలుసు. ఇవ్వాళ ఒక్కొక్క గ్రామానికి పోతే ప్రతి గ్రామంలో కూడా ఈ ప్రకృతి వనం ఉంది. ఇది వరకు పట్టణాలలో ఉంటే మహా ఎక్కువ.

భట్టిగారి ఖమ్మం జిల్లాలో కూడా వీటిని ఏర్పాటుచేశాము. ట్రాక్టర్లు, ట్యాంకర్ల ద్వారానే ఈ ప్రకృతి వనాలను పెంచడం జరిగింది. ఒక్కొక్క దానికి ఆరు లక్షల రూపాయలు ఖర్చు పెట్టాం. ఎకరం తగ్గకుండా చేశాం. ఈ రోజు రూ.67.45కోట్లు ఖర్చు పెట్టి, 13,655 ఎకరాల విస్తీర్ణంతో పల్లె ప్రకృతి వనాలను తయారు చేశాము. వాటి వలన గ్రామాలు ఎంత బాగుపడ్డాయో ఒక్కసారి చూడండి. ఈ పల్లె ప్రకృతి వనాలలో ఓపెన్ జిమ్స్, వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల కొరకు ఆట స్థలాలు, పెద్దలు సాయంకాల సమయాల్లో వచ్చి, కూర్చుని సేద దీరడం కొరకు అవసరమైన సౌకర్యాలు, ఇలా వీటన్నిటినీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

ముఖ్యమంత్రిగారు ప్రతి మండలానికి ఒకటి, రెండు, మూడు బృహత్ ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఒక్కొక్కటి పది ఎకరాలతో ఉండేటట్లు చాలా పెద్దగా ఏర్పాటు చేశాము. అందులో అన్ని రకాలైన వసతులు కల్పించడం జరిగింది. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే గ్రామ సీమలన్నీ కూడా మారిపోయినయి. విద్యుత్తు విషయంలో కూడా అనేక రకాలైన చర్యలు తీసుకున్నాము. ఎలక్ట్రిసిటీ విభాగం వారు ఎంతగానో మాకు సహకరించారు. వారు కూడా ఈ నాలుగు విడతలలో రూ.330 కోట్లు ఖర్చుపెట్టి, 2,33,135 కొత్త విద్యుత్ స్తంభాలు కూడా సమకూర్చారు.

5.20 సా. అందులో అన్ని రకాల వసతులు కల్పించాము. నేను ఎందుకు చెబుతున్నానంటే, గ్రామసీమలన్నీ కూడా మారిపోయాయి. విద్యుత్తు విషయంలో కూడా చాలా చర్యలు తీసుకున్నాము. విద్యుత్తు శాఖవారు సహకరించారు. వాళ్లు కూడా నాలుగు విడుతల లోపు రూ.330కోట్లు ఖర్చు పెట్టి రెండు లక్షల ముప్పై మూడు వేల నూట ముప్పై అయిదు కొత్త విద్యుత్తు స్తంభాలు సమకూర్చారు. గ్రామాల్లో వదులుగా ఉన్న కరెంటు తీగలన్నీ మార్చాము. గిరిజన తండాలు, దళితవాడల్లో ఉన్న పోల్స్, వైర్లు అన్ని తీసివేయడం జరిగింది. నిధుల విషయంలో కూడా ఒకసారి చెప్పాలి. చాలామంది అంటారు. మా కేంద్రం సహకారం కూడా బాగా చేసిందని గొప్పగా చెబుతుంటారు. కేంద్రం ప్రతి రాష్ట్రానికి చేస్తున్నది. గతంలో కూడా చేసింది. కానీ కేంద్రం ఇచ్చిన ఆర్థిక కమిషన్‌కు మనం కూడా అందుకు సమానంగా ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో ఇస్తున్నాము. ఏ రాష్ట్రంలో కూడా

ఈ విధంగా ఇవ్వడం లేదు. మన రాష్ట్రంలో సమానంగా ప్రతి నెల రెండు వందల ఇరవై రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు ఇస్తున్నాము. ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదు. మన రాష్ట్రంలోనే ఇస్తున్నాము. 2004 నుంచి 2014 పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం గ్రామపంచాయతీకి సమకూర్చిన నిధులు భట్టిగారూ మీరు ఒకసారి వినండి. మీరు పదేళ్లల్లో గ్రామానికి ఇచ్చిన నిధులు నాలుగు వేల యాభై ఏడు కోట్ల రూపాయలు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు సమకూర్చిన నిధులు పదిహేను వేల కోట్ల రూపాయలు గతం కంటే మూడు రెట్లు ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇచ్చాము. నేను మరో విషయం కూడా చెబుతాను. వారు పది సంవత్సరాల్లో గ్రామీణ అభివృద్ధికి ,గ్రామీణ ప్రాంతానికి నీళ్ల కోసం, రోడ్ల కోసం, ఇతర అభివృద్ధి కోసం ఖర్చు పెట్టినవి రూ.12,173 కోట్లు ఖర్చుపెట్టారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు సంవత్సరాల్లో ఖర్చు చేసింది భట్టిగారూ..... ఈ విషయాన్ని రాసుకోండి. గతంలో రూ.12,173కోట్లు ఖర్చు పెడితే , మేము రూ.58,303కోట్లు ఖర్చుపెట్టాము. మిషన్ భగీరథవి కాకుండా రూ.58,303 కోట్లు మేము గ్రామపంచాయతీలకు ఖర్చు పెట్టాము.

మీరు జెడ్పిటిసిలకు, ఎంపిటిసీలకు ఏమి ఇవ్వడం లేదు అని ఇంతకు ముందు రాజగోపాల్‌రెడ్డిగారు మాట్లాడారు. ఏ రాష్ట్రప్రభుత్వంలో కూడా ఇవ్వడం లేదు. దాన్ని నాశనం చేసింది వారే. వారే చట్టం తీసుకొచ్చి జెడ్పిటిసిలకు, ఎంపిటిసీలకు అధికారాలు లేకుండా చేశారు. వారి పిరియడ్‌లో మార్చాలని కాంగ్రెస్ పార్టీలో కూడా చాలా మంది అడిగారు. కాదు,కాదు రాజీవ్‌గాంధీగారు పేరు పెట్టిపోయారు, దాన్ని తీసివేస్తే ఇబ్బందవుతుంది. ఆయన చనిపోయారు కాబట్టి ఆ చట్టం తీసేస్తే ఆయనకు ద్రోహం చేసినట్లు అవుతుందని మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చర్చ జరిపి ఆ చట్టాన్ని అలాగే ఉంచారు. దాన్ని ద్వారానే జెడ్పిటిసిలకు, ఎంపిటిసిలకు అధికారాలు లేకుండా పోయాయి. అది వారి పాపం. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎంతో కొంత అధికారాలు ఇచ్చి వారి గౌరవవేతనాలు పెంచి ముఖ్యమంత్రిగారు రూ.500కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. నేను సభ్యులందరిని కోరేదేమంటే ఈ విషయాలన్నింటిని కావాలంటే ఒక బుక్‌లెట్ రూపంలో పంపిస్తాను. ఒక్కసారి చదువుకోండి. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆసరా పెన్షన్లు గతంలో ఏంత ఇచ్చారో ఒకసారి ఆలోచన చేయాలి. చేనేతకార్మికులకు, బీడీకార్మికులకు, కల్లుగీతకార్మికులకు, హెచ్ఐవి, బోధకాలు, ఒంటరిమహిళలకు గతంలో పెన్షన్లు ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వారందరికి పెన్షన్లు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వంలో రూ.200లు పెన్షన్ ఇచ్చేవారు. వృద్ధుకు రూ.200లు ఇస్తే ఆ ముసలమ్మ దగ్గరకి మనవడు కానీ కుటుంబసభ్యులు ఎవరూ వచ్చేవారు కాదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రూ.2,000లు ఇచ్చిన తర్వాత అమ్మమా, నాయనమ్మా అని పిల్లలు వస్తున్నారు. గత ప్రభుత్వంలో 28లక్షల మందికి పెన్షన్లు ఇస్తే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం 36,05,362 మందికి ఇస్తున్నది. ఆ సంఖ్య ఇంకా పెరుగుతుంది. సుమారు యాభై లక్షల వరకు వెళుతుంది. ఇంత మంచిగా పెన్షన్లు దేశంలోనే ఏకైక రాష్ట్రం ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఇస్తున్నాము. ఆసరా పెన్షన్ల కోసం పదకొండువేల ఏడువందల ఇరవై తొమ్మిది కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఏటా రూ. 800 కోట్లు ఇచ్చేవారు. గత ప్రభుత్వాలు సంవత్సరానికి ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో నెలకు రూ.900కోట్లు ఇస్తున్నాము. ఈ విషయాన్ని ఒకసారి గుర్తు పెట్టుకోవాలి. గత ప్రభుత్వాలు సంవత్సరానికి రూ.800 కోట్లు ఇస్తే మేము నెలకు రూ.900 కోట్లు ఆ విధంగా మొత్తంగా పదకొండు వేల ఏడువందల ఇరవై తొమ్మిది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. ఈ పెన్షన్ల విషయంలో మనసున్న మహారాజు ముఖ్యమంత్రిగారు 60 ఏండ్లు ఉన్న వయోపరిమితిని 57 ఏండ్లకు తగ్గించడం జరిగింది. అదే విధంగా ఏడు లక్షల మందికి కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నాము. ఇంకా అవసరముంటే దరఖాస్తులు తీసుకునే ఏర్పాటు చేస్తాము. కొంతమంది దరఖాస్తు పెట్టుకోలేదన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా అర్హులైనవారందరికి పెన్షన్లు ఇవ్వాలని ఆలోచన చేస్తున్నారు.

ఈ పెన్షన్‌లో కూడా కేంద్రప్రభుత్వం వాటా ఉన్నదని చాలా మంది అంటున్నారు. బీజేపీ పార్టీసభ్యులు సభలో లేరు. వంద రూపాయల్లో రూపాయి ఇరవై పైసలు మాత్రమే ఇస్తున్నారు. వాళ్లు ఆరు లక్షల మందికి మాత్రమే ఇస్తున్నారు. అందరికి పెన్షన్లు రావడం లేదు. అన్ని పెన్షన్‌లలో వాళ్లకు వాటా లేదు. వాళ్లు కొన్ని నిబంధనలు పెట్టడం వల్ల రావడం లేదు. వాళ్లు ఆరు లక్షల అరవై ఆరు మందికి మాత్రమే రూ. 215 కోట్లు ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం పదకొండువేల ఏడువందల ఇరవైతొమ్మిది కోట్ల రూపాయలు, ముప్పై ఆరు లక్షల మందికి ఇస్తున్నది. ఆ లెక్క సభ్యులకు తెలియాలని చెబుతున్నాను. కొత్త పెన్షన్లు ఎంతవరకు పోతాయో తెలియదు అవన్నీ కలిపితే యాభై లక్షల వరకు వెళుతాయా లేకపోతే ఇంకా పెరుగుతాయా అనేది తెలియదు. కేంద్రం వాటా ఉన్నదని గొప్పగా చెబుతుంటారు. వాళ్లు పరిపాలిస్తున్న రాష్ట్రాలు కూడా ఉన్నాయి అక్కడ కూడా ఒకసారి పరిశీలించాలి. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నారు. మణిపూర్‌లోరూ.200లు, అస్సాంలో రూ250లు, నాగాలాండ్‌లో రూ. 300లు పెన్షన్‌ను ఇస్తున్నారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తే పెంచే ఏర్పాటు చేస్తామని అంటారు. కానీ పెంచకుండా తగ్గించే ఏర్పాటు చేస్తున్నారు. వారు పరిపాలిస్తున్న రాష్ట్రంలో ఇవ్వడం లేదు కానీ మన రాష్ట్రంలో ఇంకా ఎక్కువగా ఇస్తామని చెబుతారు. మిజోరంలో రూ.350లు , ఎంతో గొప్పగా చెప్పుకునే ఉత్తరప్రదేశ్‌లో రూ.500లు ఇస్తున్నారు. మోడీగారు, అమిత్‌షాగారు వీళ్లందరి స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో రూ.750లు అక్కడొక్కటే కొంచెం ఎక్కువగా ఇస్తున్నారు. మన రాష్ట్రం కంటే ఎక్కువకాదు. వికలాంగుల విషయంలో గుజరాత్ రూ.750లు మాత్రమే ఇస్తున్నారు. మన రాష్ట్రంలో వికలాంగులకు సుమారు మూడువేల రూపాయలు పైచిలుకు ఇస్తున్నాము. భట్టిగారూ నేను చెప్పే విషయాన్ని రాసుకోండి. కాంగ్రెస్ పరిపాలించే చతీస్‌గడ్‌లో రూ.350లు మాత్రమే ఇస్తున్నారు. అక్కడ వారి అధ్యక్షుడు మేము గెలిస్తే పెన్షన్లను పెంచుతామని చెబుతున్నారు. ఎక్కడ పెంచుతారు? ఉన్నది తగ్గించకుండా ఉంటే చాలు. వారు పరిపాలించే రాష్ట్రాలలో పెన్షన్లను పెంచి ఇక్కడ మాట్లాడండి. కేరళలో సిపిఐ, సిపిఎం వాళ్లు రూ.14,00లు ఇస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంలో రూ.1,000లు కొద్దిగా నయంగా ఇస్తున్నారు. అంటే కాంగ్రెస్, బిజేపి పరిపాలిస్తున్న రాష్ట్రాలు రూ.300నుంచి, రూ.350లు మాత్రమే ఇస్తున్నారు. ఇక్కడ వచ్చి గప్పాలు కొడుతుంటారు. మొదలు ఆ రాష్ట్రాలలో విశ్లేషణ చేసుకోండి.

5.30 సా. బీజేపి పరిపాలిస్తున్న బీహార్ మరియు గుజరాత్ రాష్ట్రాల్లో వికలాంగులకు రూ.400/- మరియు రూ.600/- పింఛన్ అందజేయడం జరుగుతోంది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలించే రాష్ట్రాల్లో వికలాంగులకు రూ.500/-లు ఇస్తున్నారు, ఇది కూడా ఎనభై సంవత్సరాలు పైబడిన వారికి మాత్రమే. సాధారణ పింఛన్ రూ.350/-. ఎందుకు అంటున్నానంటే, అదే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇక్కడ మాట్లాడుతున్నారు. కానీ, వారి పార్టీ పరిపాలించే రాష్ట్రాల్లో కూడా చేసి చూపించాలని మీద్వారా వారిని కోరుతున్నాను. అక్కడ చేసి చూపెడితే ప్రజలు నమ్ముతారు. అక్కడొకటి చేసుకుంటా, ఇక్కడొకటి మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదు. కాబట్టి, అబద్ధపు మాటలు మాట్లాడి మోసం చేయవద్దని వారికి తెలియజేస్తున్నాను. మనందరికీ తెలుసు, కేసీఆర్ గారు ప్రాణాలకు తెగించి తెలంగాణను సాధించుకున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ ప్రజల్నీ, తెలంగాణ బిడ్డల్ని బాగు చేయాలని ఆయన అనేక మంచి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ఉపాధి హామీ పథకాన్ని విజయవంతం చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఈ విషయాన్ని మనం చెప్పడం లేదు, కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. కేంద్ర ప్రభుత్వం నుండి కార్యదర్శులు, అదనపు కార్యదర్శులు మన రాష్ట్రానికి వచ్చి మనకు తెలియకుండా మన రాష్ట్రంలోని గ్రామ, గ్రామాన పర్యటించారు. వారు వచ్చే విషయం ఒకవేళ మనకు తెలిస్తే మనకు నచ్చిన ప్రాంతానికే తీసుకువెళ్తామని మన కార్యదర్శులకు గానీ, మన కమీషనర్లకు గానీ తెలియనివ్వలేదు. ఇక్కడున్నటువంటి బీజెపి ఎంపీలతో కొంత సమాచారం తెప్పించుకొని వారు ఇక్కడి ప్రాంతాలను సందర్శించడం జరిగింది. ఎక్కడికి వెళ్లినా వారికి ఏమీ దొరకలేదు.

దొరకకపోయే సరికి మళ్లీ మన కార్యదర్శులకు ఫోన్ చేసి ఎంత తిప్పలుపడ్డా మీదగ్గర తప్పులేమీ దొరకడం లేదని చెప్పడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చెరువులలో పూడికలు తీసేది. వాటిని చూస్తే గ్రామాల్లో ఘోరమైన పరిస్థితులు ఉండేవి. కానీ, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకాన్ని ఒక పద్ధతిగా నిర్వహిస్తున్నాం. ఉపాధిహామీ పథకం కింద పని చేసే వారికి కూడా అధిక కూలీ ధరలు ఇచ్చే విధంగా చేస్తున్నాం. ఇందులో అందరి సహకారం ఉంది, వారి సహకారం లేదని చెప్పడం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ప్రణాళిక ప్రకారం, ఎప్పటికప్పుడు గైడ్‌లైన్స్ ఇస్తూ చేస్తున్నారు. ఈరోజు జాబ్‌కార్డ్స్ ఇచ్చాం. 2021 సంవత్సరంలో 57.15లక్షల జాబ్‌కార్డులను అందజేసి, రూ.1.23కోట్ల పనులు చేయించాం. 28.03 లక్షల కుటుంబాలతో రూ.47.03లక్షల కూలీ పనులు చేయించడం జరిగింది.

బ్రతుకుదెరువు కొరకు పట్టణాలకు వెళ్లి కరోనా సమయంలో గ్రామాలకు వచ్చిన వారికి కూడా జాబ్‌కార్డులు అందజేయడం జరిగింది. మాకు ఒకటే బాధ ఏమిటంటే, ప్రస్తుత బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.25,000కోట్ల నిధులు తగ్గించడం జరిగింది. ఈ అంశాన్ని ఎవరూ ప్రస్తావించరు. కేంద్ర ప్రభుత్వం ఎంత కుట్ర పన్నిందంటే, మన తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద మంచి పనులు చేయడం జరుగుతుందని, వారికి అంత నిధులు ఎందుకు కేటాయించాలనే కుట్రతోనే ఈ నిధులు తగ్గించారని నేను భావిస్తున్నాను. గ్రామాల్లో మిర్చీ ఏరడానికి గానీ, పత్తి ఏరడానికి గానీ కూలీలు దొరకక అనేక ఇబ్బందులు పడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈ ఉపాధి హామీ పథకం నిధుల్లో 50 శాతం నిధులు రైతులకు అనుసంధానం చేయాలని తాను అనేకమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఎన్నిసార్లు చెప్పినా మంచిది, చేస్తాను అని చెప్పి కేంద్ర ప్రభుత్వం వారు మోసం చేశారు. ఈ ఉపాధి హామీ పథకాన్ని గనుక వ్యవసాయానికి అనుసంధానం చేస్తే ఈ పనులన్నీ సులభతరమయ్యేవని తెలియజేస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ హయాంలో 3.58 కోట్ల పని దినాలు ఉపాధి హామీ పథకం కింద చేపిస్తే, మేము 11.78 కోట్ల పని దినాల ఉపాధి హామీ పథకాన్ని చేయించడం జరిగింది. అంటే, ఎంత ముందుకు పోతున్నామో వారు అవగాహన చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అది 2020-21 సంవత్సరానికి 15 కోట్ల పనిదినాలకు పోయింది. మొత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో ఐదు కోట్ల పనిదినాలు కూడా దాటలేదు.

అదేవిధంగా, గౌరవ ముఖ్యమంత్రి గారు సిద్దిపేట శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఇంటింటికి నీరు అందించాలని ఈ మిషన్ భగీరథ కార్యక్రమ ఆలోచనకు పునాది వేశారు. అప్పుడు నేను కూడా అక్కడికి వెళ్లి చూసి వచ్చాను. అప్పుడు దానికి కొంత నిధులు కేంద్రం నుండి, కొంత నిధులు రాష్ట్రం నుండి తీసుకువచ్చి ఖర్చు చేయడం జరిగింది. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా ప్రజలందరికీ ఇంటింటికి నీరు అందజేయాలని వారి మనసులో పడ్డది. గతంలో బోర్లు, బావుల నీరు తాగితే బోధకాలు గానీ, రోగాలు గానీ వస్తుండేవి. ప్రజలు అలాంటి రోగాల భారిన పడకూడదని గౌరవ ముఖ్యమంత్రి గారు మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఇంటింటికి నీరందించి అందరినీ ఆరోగ్యవంతులుగా చేయాలని ఆలోచించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏమైనా నిధులు కేటాయిస్తారో అని గజ్వేల్ నియోజకవర్గం పరిధిలో తొమ్మిది మాసాల్లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లు అందించే కార్యక్రమాన్ని గౌరవ ప్రధాన మంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అప్పుడు ప్రధాన మంత్రి గారు బాగా చేశారని చాలా పొగిడారు, కానీ అడ్రస్ లేకుండా పోయారు, నిధులు లేవు, ఏమీలేవు. ఇప్పుడు ఆ నల్గొండ జిల్లా శాసనసభ్యులు ఉండేదుండే. అక్కడ ఫ్లోరైడ్ లేకుండా చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమని గర్వంగా తెలియజేస్తున్నాను. ఇటువంటి మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాల వారు కూడా కాపీ కొట్టారు.

గౌరవ భట్టి విక్రమార్క గారు అనేకమార్లు శాసనసభ్యులుగా ఎన్నికవుతూ వచ్చారు. నేను కూడా ఎమ్మెల్యేగా, ఎంపిగా కూడా పని చేశాను. సాధారణంగా మనం

గ్రామాల్లో పర్యటించినప్పుడు ప్రజలు మనల్ని ఏమి అడిగేవారు అధ్యక్షా. మనం గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు అక్కా, చెల్లెళ్లు వాళ్ల గ్రామాలకు మంచినీరు కావాలని ఖాళీ బిందెలు, కుండలు పట్టుకొని వచ్చి మన కార్లకు అడ్డంగా నిలబడేవారు. కనీసం రోడ్లు గానీ, ఇతరత్రా ఏమీ అడిగేవారు కాదు. ఖాళీ మంచినీరు కావాలని మనకు ఎదురుగా వచ్చేవారు. దాంతో ఎమ్మెల్యే, ఎంపీ నిధులన్నీ ఆయా ప్రాంతాల్లో బోర్లు వేయడానికే ఖర్చు చేసేది. కానీ, ఈరోజు ఆ నిధులు ఖర్చు పెట్టే బాధ తప్పింది కదా. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంచినీళ్లు కావాలని శాసనసభ సమావేశాల సమయంలో బిజెపి పార్టీ వారు, అప్పుడు మేము తెలుగుదేశం పార్టీలో ఉండేవాళ్లం మేము ఇలా అందరం అసెంబ్లీ ఎదురుగా ఖాళీ బిందెలతో ధర్నాలు చేసేవాళ్లం. విద్యుత్ లేదని లాంతర్లు పట్టుకొని వచ్చేవాళ్లం. ఎండిపోయిన వడ్లు పట్టుకొని వచ్చేవాళ్లం. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయంటే అదో లొల్లి. వాయిదా తీర్మానం ఇచ్చే వాళ్లం. అప్పుడు భట్టిగారే డెప్యూటీ స్పీకర్‌గా అక్కడ కూర్చునేవారు. కానీ, ఈరోజు ఆ బాధ తప్పించింది గౌరవ ముఖ్యమంత్రి గారు కాదా అని నేను అడుగుతున్నాను. గౌరవ సభ్యులు వాస్తవాలు ఆలోచించాలని కోరుతున్నాను. పార్టీలకు అతీతంగా కొన్ని, కొన్ని మాట్లాడాలి. అటువంటి పథకం గురించి కొంత మంచి చెబితే ఏమయ్యేది?

5.40 సా. అంత మంచి చేసిన దానిని పొగిడితే ఏమైనా అయిందా, పార్టీలకు అతీతంగా కొన్ని కొన్ని మాట్లాడాలి. రాజకీయంగా విమర్శించినా వాస్తవాలు కూడా మాట్లాడుకోవాలి. ఫ్లోరైడ్ లేని రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి ప్రకటించడం జరిగింది. ఇవన్నీ కూడా వాస్తవం. మన మిషన్ భగీరథ లాంటి పథకం ద్వారా వేరే రాష్ట్రలలో ఇంటింటికి 50 లీటర్ల నీరు మాత్రమే సరఫరా చేస్తారు. కానీ మన రాష్ట్రంలో గ్రామాలలో వంద లీటర్లు, మున్సిపాలిటీలో 135 లీటర్లు, కార్పోరేషన్‌లో 150 లీటర్ల నీరు సరఫరా చేస్తున్నాము. 94 టీయంసీల నీళ్లు తీసుకువచ్చి సరఫరా చేస్తున్నాము. 46 వేల కోట్ల రూపాయలకు అంచనా వేశాము. ప్రతిదానికి ఏమవుతుందంటే మొదలు ఎస్టిమేషన్ వేసిన దానికి, తరువాత సిమెంటు, స్టీలు ఇతరత్రాల ధరలు పెరగడం వల్ల ఎస్టిమేషన్ కాస్టు పెరుగుతుంది. స్వయంగా ముఖ్యమంత్రిగారి పర్యవేక్షణలో 46వేల కోట్ల రూపాయలు ఉన్న దానిని రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేసి 8వేల కోట్ల రూపాయలు తగ్గించారు. మిషన్ భగీరథ నీళ్ళ, స్కూల్స్‌కు, అంగన్‌వాడీ భవనాలకు, వైకుంఠధామాలు, చర్చిలకు, దేవాలయాలకు, మసీదులకు ఇలా ప్రతిదానికి కనెక్షన్ ఇచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు ఆదేశించడం జరిగింది. మెయింటెనెన్స్ బాధ్యత కాంట్రాక్టర్లదే. 18వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఎక్కడ మరమత్తు కావాలన్నా మాకు సమాచారం అందిస్తే 24 గంటలలో పూర్తి చేస్తున్నాము. అధికారులు కూడా అదే పనిమీద ఉన్నారు. అవగాహన కోసం ఆ నీళ్లను తాగండి, బ్రాండెడ్ బాటిల్ వాటర్ కంటే మంచివి. మేము ఇండ్లల్లో మిషన్ భగీరథ నీళ్లనే తాగుతున్నాము. గ్రామ గ్రామాల్లో టెస్టులు చేయిస్తున్నాము. అవగాహన కల్పిస్తున్నాము. చాలా మంది తెలియక వేరే నీళ్లు తాగుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు ఆరోగ్యానికి మంచిది. మూడుసార్లు హడ్కో అవార్డులు వచ్చాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీగారు మిషన్ భగీరథ కార్యక్రమం పేరు మార్చి మనల్ని ఆదర్శంగా తీసుకుని దేశ స్థాయిలో అమలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మీటింగ్ పెడితే అన్ని రాష్ట్రాల మంత్రులం పోయాము. తెలంగాణ రాష్ట్రాన్ని చూసి దేశం అంతా అమలు చేస్తున్నామని, దాని పేరు జల్ జీవన్ మిషన్ అని పేరు పెడుతున్నామని కేంద్ర మంత్రి చెప్పారు. నాకు చాలా సంతోషం అనిపించింది. శాలువ కూడా కప్పారు. మొన్న బెంగళూరులో కూడా జరిగింది, మా అధికారులంతా పోయారు. జలశక్తి మిషన్ గజేంద్రసింగ్ గారు వంద శాతం పూర్తి చేసింది తెలంగాణ రాష్ట్రమని సర్వే రిపోర్టు తెప్పించుకుని ప్రకటించారు. మన రాష్ట్రాన్ని అభినందించారు. చిన్న చిన్న లోపాలు ఉండవచ్చు నేను కాదని అనడం లేదు. గౌరవ సభ్యులు రాజగోపాల్‌రెడ్డిగారు మొన్న పోయిన అసెంబ్లీలో మాకు నీళ్లు రావడం లేదని కొంత అభ్యంతరం వ్యక్తం చేసినారు. గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే మీతోపాటు

అధికారులను తీసుకెళ్లి మునుగోడులో మీటింగ్ ఏర్పాటు చేయమని అదేశించడం వల్ల నల్లగొండ జిల్లాలో ఒక రోజంతా రివ్యూ చేశాము, ఆ కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డిగారు, స్థానిక శాసన సభ్యులు కూడా వచ్చారు. గౌరవ సభ్యులు టక్కున మాయమైపోయారు. కాంట్రాక్టరు వల్ల చిన్న తప్పు జరిగింది. వారిని తొలగించి వేరే కాంట్రాక్టరుకు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కూడా మనలను ఆదర్శంగా తీసుకున్నది.

దీనిలో ఎన్ని లోపాలు ఉన్నాయంటే మనం గోదావరి, కృష్ణా నదుల నుంచి నీళ్లు తీసుకువస్తున్నాము, కానీ వారు అక్కడనే బోరు వేసి ట్యాంక్ నిర్మిస్తున్నారు. అది మన పాత సిస్టమే, దానితో పెద్దగా లాభం కూడా జరగదు. మనం చేసింది వేరు, వారు చేసేది వేరు. మనల్ని చూసి పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తమిళనాడు వివిధ రాష్ట్రాలు చేస్తున్నాయి. కేంద్రప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ కార్యక్రమం కింద కొంత నిధులు రెండు సంవత్సరాల కింద కేటాయించారు. అయితే ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి పదివేల 875 కోట్ల రూపాయలు కేటాయిస్తే, రెండు కోట్ల రూపాయలు అలాట్ చేశారు. కర్ణాటక రాష్ట్రానికి అయిదు కోట్ల రూపాయలు కేటాయిస్తే, వెయ్యి కోట్లు అలాట్ చేశారు. గుజరాత్‌లో మూడువేల కోట్ల రూపాయలు కేటాయిస్తే, రెండు కోట్లు అలాట్ చేశారు, పనంతా పది సంవత్సరాల కిందనే పూర్తయ్యింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 790 కోట్ల రూపాయలు ఇచ్చింది, తెలంగాణ రాష్ట్రానికి రూపాయి కూడా ఇవ్వలేదు. బీజేపీ వారు ఏం మాట్లాడుతున్నారు, వారికి మాట్లాడడానికి సిగ్గు కూడా అనిపించడం లేదు. తెలంగాణ కోసం ఒక రూపాయి అయిన తీసుకురమ్మని, మేము ఏమి కోరడం లేదు వారు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అదే గుజరాత్‌కు పూర్తయ్యేవరకు మూడువేల కోట్లు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీ రాష్ట్రాలలో ఇచ్చారు, వారికి అనుకూలమైన రాష్ట్రాలలో ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రానికే కక్షగట్టి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ములుగు నియోజకవర్గంలోని వంద ఇళ్లున్న గ్రామం పదికిలోమీటర్ల దూరంలో ఉంటుంది అక్కడి పైపులైను వేయించి ట్యాంక్ కట్టి మిషన్ భగీరథ నీళ్లు అందించాము. చిన్న గూడెమును కూడా వదిలిపెట్టలేదు, నాలుగు ఇళ్లున్న దగ్గర కూడా ట్యాంక్ కట్టి మిషన్ భగీరథ నీళ్లు అందించాము. ప్రతి గూడెముకు, ప్రతి తండాకు ఇచ్చాము. దీనిని ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రంలోపల అక్కచెల్లెళ్లు నీళ్ల బిందెలు పట్టుకుని రోడ్డుపై రాకూడదనే ఆలోచనతో చేయడం జరిగింది.

స్త్రీనిధి ఇతరత్రా సంస్థల ద్వారా పదివేల కోట్లు వడ్డీలేని రుణాలు ఇచ్చాము. 2021-2022 ఆర్థిక సంవత్సరంలో కూడా రూ.12వేల కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నాము. అయిన రూ.12.62కోట్లకు ఇప్పటికే 100శాతం పూర్తి అయ్యింది . మొన్ననే కేంద్ర ప్రభుత్వం మనకు అవార్డులు కూడా ఇచ్చింది.

(స్వయం సహాయక బృందాలకు ఇచ్చే లోన్స్ పెండింగ్ ఎంత ఉందని గౌరవ సభ్యులు భట్టివిక్రమార్క మైక్‌లేకుండా అడిగారు)

వడ్డీ రుణం ఇచ్చేటట్లుగా మొన్న మీటింగ్ పెట్టి ఆదేశించడం జరిగింది. మీ నియోజకవర్గంలో కూడా మీటింగ్ ఏర్పాటు చేసినట్లైతే పదిరోజులలో చెక్కు ఇస్తాము. ఈ బడ్జెట్‌లో పెట్టాము, అవి కూడా ఏర్పాటు చేసే విధంగా చూస్తాము. కేంద్ర ప్రభుత్వం ఆదర్శ మండలాలకు, మహిళా గ్రూపులకు బాగా చేస్తున్నారని మన రాష్ట్రం నుంచి రెండు మండలాలను సెలెక్ట్ చేయడం జరిగింది ఒకటి వరంగల్ జిల్లాలో అచ్చంపేట మండలం గౌరవ సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిగారి నియోజకవర్గం, నందిగామ మండలం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలలో చేయడం జరిగింది. స్త్రీనిధి నుంచి కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు మంచి ఆలోచన ఇచ్చి మమ్ములను ప్రోత్సహించారు. దాని నుంచి రూ.2,052కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది. మహిళలకు బీమా సంస్థను కూడా ఏర్పాటు చేశాము. స్త్రీనిధి కొత్తగా సురక్షా బీమా పథకాన్ని అమలు చేస్తున్నాం. గౌరవ సభ్యులందరూ కూడా తెలుసుకోవాలి. స్త్రీనిధిద్వారా రుణాలు పెద్దమొత్తంలో ఇవ్వడం జరుగుతోంది. ఒక్కొక్క మహిళకు బీమా ఇచే జీవిత బీమా కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

5.50 సా. ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ఒక మహిళ 3లక్షల రూపాయల అప్పు తీసుకున్న తరువాత ఒకవేళ ఆ మహిళ ఏదైనా కారణం చేత గనుక చనిపోతే ఆ తీసుకున్న రుణాన్ని వెంటనే మాఫీ చేసే ఏర్పాట్లు కూడా చేశాము. ఒకవేళ సదరు మహిళ ఒక లక్షా యాభై వేల రూపాయలు చెల్లించిన తరువాత చనిపోతే గనుక ఆ లక్షా యాభై వేల రూపాయలను తిరిగి వారి ఇంటికి వెళ్లి వాపస్ ఇచ్చే విధంగా స్త్రీనిధి ద్వారా ఏర్పాట్లు చేయడం జరిగింది. వీరి కోసం కంప్యూటర్లను కూడా ఏర్పాటు చేశాము. అదే కాకుండా నిన్ననే హరీష్‌రావు గారు మీటింగు పెట్టి మనం గతంలో రూ.500 పెన్షన్ ఇస్తామంటే అభయహస్తంలో వాళ్లు డిపాజిట్ చేశారు. కానీ ప్రభుత్వమే రూ.2016 పెన్షన్‌ను ఇస్తున్నది. కాబట్టి దానిని తీసేసి ఆ అభయహస్తంలో డిపాజిట్ చేసిన డబ్బును ఇంట్రస్టుతో కలిపి ఆ మహిళలందరికీ ఇచ్చే ఏర్పాట్లు చేయబోతున్నామని తెలియజేస్తున్నాను. గౌరవ ఎమ్మెల్యేలందరూ వారి వారి నియోజకవర్గాలలో ఎవరి డబ్బులు వారికి తిరిగి ఇచ్చే ఏర్పాట్లు చూసుకోవాలని కోరుతున్నాను.

పంచాయతీరాజ్ వ్యవస్థలో కూడా మనం బాగా చేశాం, రోడ్లు కూడా బాగా మెరుగుపర్చుకున్నాం, 2004 నుంచి 2014 వరకు 17వేలా 896 కిలోమీటర్లు, 184 బ్రిడ్జీలు నిర్మించడానికి 4వేలా 360 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వం గడచిన ఏడున్నర సంవత్సరాల లోపల 16వేల 974 కోట్ల 17 లక్షల రూపాయలు మేం ఖర్చు చేశామంటే గత పాలకుల పాలనకు మా ప్రభుత్వ పాలనకు ఎంత తేడా ఉందనేది తెలుసుకోవాలని కోరుతున్నాను.

ఇంకొక విషయమేమంటే రాజగోపాల్‌రెడ్డి గారు ప్రస్తుతం సభలో లేరు గాని వారి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ట్రాక్టరు మీద విపరీతమైన ఆదాయం వచ్చింది. పూర్తి వివరాలను వారికి పంపిస్తాను, ఒకసారి చూసుకోవాలని కోరుతున్నాను. సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు కూడా పల్లె ప్రగతి కార్యక్రమంలో, మిషన్ భగీరథలో పనిచేస్తున్న వాళ్లు బాగా పనిచేస్తున్నారు కాబట్టి ఆ కార్మికులను రెగ్యులర్ చేయాలని చెప్పారు. కంప్యూటర్ వర్క్ చేసే వారి విషయంలో కూడా మేం పరిశీలిస్తాము. వారు మాట్లాడుతూ కొత్త పెన్షన్‌లను కూడా వీలైనంత తొందరగా ఇవ్వాలని కోరారు. తప్పనిసరిగా నెల రోజుల లోపల అన్ని రిపోర్టులను తెప్పించుకొని ఇవ్వడం జరుగుతుంది.

సభ్యులు మోయినుద్దీన్ గారు కూడా ఆసరా పెన్షన్‌ల దరఖాస్తులను పెంచమని అడిగారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన అని సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు కూడా చాలా విషయాలు చెప్పారు. వారు అడిగిన వాటన్నింటికి నేను ఇందాకనే సమాధానం చెప్పడం జరిగింది. నేను కోరేదేమంటే వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని వారిని కోరుతున్నాను. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు మిషన్ భగీరథ ద్వారా ఎలా బాగుపడ్డాయి, నరేగా పనులు కూడా ఎలా జరుగుతున్నాయనేది తెలుసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా సి.సి రోడ్ల గురించి కూడా చెప్పారు. ఇది ఎమ్మెల్యేలో లేదంటే ఇంకెవరో దరఖాస్తు ఇస్తే చేసింది కాదు. మునుగోడు నియోజకవర్గానికి కూడా ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేశాం, భట్టిగారి నియోజకవర్గానికి కూడా అయిదు కోట్ల రూపాయలు మంజూరు చేశాం, మంథని నియోజకవర్గానికి కూడా ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేశాం, ములుగు జిల్లా వెనుకబడిన ప్రాంతమని ఆలోచించి దాదాపు ఇరవై కోట్ల రూపాయలు మంజూరు చేశాం, సంగారెడ్డికి ఆరు కోట్ల రూపాయలు మంజూరు చేశామంటే ఇవన్నీ మీ నియోజకవర్గాలకు రావడమంటే వారికి గొప్పతనం కాదా అని అడుగుతున్నాను. ములుగు జిల్లాలలో అభివృద్ధి పనులు చాలా మంచిగా అయ్యాయి. మీ నియోజకవర్గాలకు నిధులొస్తే మీకు వచ్చినట్లు కాదా అని అడుగుతున్నాను. కాబట్టి దయచేసి దానిని రాజకీయం చేసే ప్రయత్నం చేయొద్దని సభ్యులను కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి, మిషన్ భగీరథ, ఆసరా పెన్షన్‌లు, గ్రామాల అభివృద్ధి వంటి వాటన్నింటి గురించి ఒకసారి విశ్లేషణ చేసుకోవాలి. తెలంగాణ

గ్రామాలలోని ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారంటే ఇవ్వాళ పట్టణాలు వదిలేసి గ్రామాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ గ్రామాలలో సొంతిళ్లు కట్టుకుంటున్నారంటే దానికి కారణం 24 గంటల నిరంతరాయమైన విద్యుత్తు వంటివి రావడమే. గతంలో విద్యుత్తు సరఫరా లేకుండా కరెంటు కోతలు విధించడం వలన ఎవరు గ్రామాలకు వెళ్లాలన్నా భయపడేవారు. నీటి సమస్య కూడా ఉండేది. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేవి కావు. కానీ ఇప్పుడు మా ప్రభుత్వ హయాంలో గ్రామాలను చక్కగా తీర్చిదిద్దినందుకు ప్రతిపక్ష సభ్యులుగా కొంచెం పొగిడితే బాగుంటుందనేది మా ఆవేదన. పొగడకపోయినా పరవాలేదు కనీసం మంచి చేశారని ఒక మాట సభలో చెప్పండి. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనతో ప్రణాళికలు రచించి గ్రామాలను బాగు చేశారు. ఇప్పుడు ప్రతి ఒక్కరు వారి వారి గ్రామాలకు వెళ్లి ఉన్న పాత ఇండ్లను కూలగొట్టి కొత్త ఇండ్లను కట్టుకుని గ్రామాలను చాలా అందంగా తయారు చేసుకుంటున్నారు. మా సీతక్క నియోజకవర్గంలో కూడా ఒక్కొక్క గ్రామం ఎంత అభివృద్ధి చెందిందనేది వారికి తెలుసు. వాస్తవాలను విశ్లేషణ చేసుకోండి.

"మన ఊరు - మన బడి" కార్యక్రమాన్ని ప్రారంభించిన తరువాత అసలు పట్టణాలలో చదివించే వారు కూడా ఉండరు. ఇప్పటివరకు గ్రామాలలో మంచి పాఠశాలలు లేనందున పట్టణాలకు కొంత మంది వచ్చి వారి పిల్లలను చదివించుకుంటున్నారు. "మన ఊరు - మన బడి" కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు ప్రారంభించిన తరువాత అసలు పట్టణాలకు వచ్చేవారే ఉండరు. ఎంత శ్రీమంతుడైనా వారి సొంత గ్రామంలోనే వారి పిల్లలను చదివించుకుంటాడు. కాబట్టి ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో వారు నాకిచ్చిన ఆదేశాల మేరకు సక్సెస్‌ఫుల్‌గా చేశామని కేంద్రం కూడా మెచ్చుకున్నది, ప్రతి ఒక్కరూ మెచ్చుకుంటున్నారు. ఒక్క కాంగ్రెస్, బీజెపి పార్టీలకు ఇబ్బంది అయితే కావచ్చు గాని ప్రజలు మాత్రం సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేస్తూ ముగిస్తున్నాను.

MR. PANEL SPEAKER (SRI HANUMANTH SHINDE) :- Now, I request the Minister for Finance on behalf of Chief Minister to give reply to the Demands for Grants of Irrigation & Command Area Development, Governor & Council of Ministers and also the Demands of General Administration & Elections.

శ్రీ టి. హరీష్‌రావు(సిద్ధిపేట) :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు, పెద్ది సుదర్శన్‌రెడ్డి గారు మరియు చాలా మంది సభ్యులు ఇరిగేషన్ పద్దుపైన మాట్లాడటం జరిగింది. సాగునీటి రంగం గురించి శాసనసభలో మనం మాట్లాడుకుంటున్నాం, ప్రజలు కూడా వింటున్నారు. ప్రతిపక్షాలు విమర్శించాలి కాబట్టి అదొక పనిగా పెట్టుకొని విమర్శ చేస్తున్నారు. కానీ మా హయంలో సాగునీటి రంగం ద్వారా వచ్చిన అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్న రైతులు ప్రత్యక్షంగా వాటిని చూస్తున్నారు. అద్భుతమైన పంటలే వాటికి సాక్ష్యం. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు వలసలు, ఆకలి చావులు, రైతు ఆత్మహత్యలు, నీళ్ల బాధలు, కరెంటు బాధలు ఉండేవి. కానీ ఇవ్వాళ ఎక్కడా అలాంటి బాధలు లేవు. తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా సాగునీటి రంగంలో పురోగమిస్తున్న విషయం సభ్యులందరికీ తెలుసు. యావత్ దేశమే ఆశ్చర్యపోయేలా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో సాగునీటి రంగంలో ప్రాజెక్టుల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇవ్వాళ చిన్న నీటి పారుదల గాని, లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ గాని, వాగులు, నదులపైన చెక్ డ్యాములు గాని, లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం గాని, పెండింగు ప్రాజెక్టులు పూర్తి కావడం చూస్తుంటే సమూలంగా గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క కృషి స్పష్టంగా కనబడుతున్నది.

6.00 సా.

అధ్యక్షా, ఎంతమంది అధ్యక్షా, రాష్ట్రానికి వచ్చిన సిడబ్ల్యూసి ఛైర్మన్లు కావచ్చు, కేంద్ర మంత్రులు కావచ్చు, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ కావచ్చు. నీతి ఆయోగ్ సభ్యులు కావచ్చు, ఇతర రాష్ట్రాలకు చెందినటువంటి రైతులు, ఇంజనీర్లు ఈ రాష్ట్రానికి వచ్చి ముక్కున వేలు వేసుకొని అబ్బురపడి, ఉబ్బి తబ్బిబ్బైపోయి తన్మయత్వంతో అభినందించి వారి ద్వారా అభినందన వెల్లువలు వస్తున్నాయి. ఇది నిజం. దీనిని జీర్ణించుకోలేక, మింగలేక, కక్కలేక,

వాస్తవాలను ఒప్పుకోలేక ప్రతిపక్షాలది ఏదో ఒక బురద జల్లాలనే ప్రయత్నం తప్ప, వాళ్ల మాటల్లో వీసమెత్తు కూడా నిజం లేదు. గతంలో కూడా ఇదే సభలో స్పష్టంగా రెండు, మూడుసార్లు చెప్పడం జరిగింది. కానీ, కాంగ్రెస్, బిజెపిల పరిస్థితి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు అయింది. కానీ, అయినా వీరి గ్లోబెల్స్ ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంగా మామీద ఉంది. నిజాలు ప్రజలకు వెల్లడించాల్సిన బాధ్యత మామీద ఉంది. ఎందుకంటే, ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందనే రీతిలో ఈరోజు కాంగ్రెస్, బీజెపి పార్టీల యొక్క వ్యవహార శైలి ఉంది. కనుక, వాస్తవాలను సభ ద్వారా గౌరవ సభ్యులకు రాష్ట్ర ప్రజానీకానికి కూడా చెప్పేటువంటి బాధ్యత మామీద ఉంది.

ఇంత అద్భుతమైనటువంటి కార్యక్రమాలు నిజానికి ఏ చైనా లాంటి దేశాల్లో సాధ్యం అవుతాయి. ఒక ప్రాజెక్టును ఇంత వేగంగా నిర్మించడమంటే ఒక చైనాలోనే రాత్రికి రాత్రి ఊర్లు ఖాళీ చేయించి బలవంతంగా ప్రాజెక్టులు నిర్మిస్తారనేటువంటి మాటలు మనం గతంలో విన్నాం, పత్రికల్లో చూడడం జరిగింది. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్వాసిత కుటుంబాలను ఒప్పించి, మెప్పించి తగిన పరిహారాన్ని అందించి, నిరంతరం తానే ఒక ఇంజనీరుగా, తానే ఒక కోఆర్డినేటర్‌గా, అన్నీ తానై ప్రతి రోజు కూడా తన ఐపాడ్‌ల ద్వారా, లైవ్ కెమెరాల ద్వారా పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఈ దేశం మనను౦చి నేర్చుకునేంత గొప్పగా సాగునీటి రంగంలో పనులు చేసి ఈ రాష్ట్ర ప్రజలకు సాగునీటి, త్రాగునీటి అవసరాలను తీర్చినటువంటి మహా నాయకుడు మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారు. అధ్యక్షా, 50, 60 ఏండ్లలో గత కాంగ్రెస్, తెలుగుదేశం పరిపాలనలో ఈ రాష్ట్రమంతా కూడా కరువు కాటకాలతో, బీడు భూములతో ఒక శ్మశాన తెలంగాణగా వారు ఆవిష్కరిస్తే, ఆరు సంవత్సరాల్లో సస్యశ్యామల తెలంగాణగా ఆవిష్కరించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది.

రెండు నదులు, కృష్ణా-గోదావరి నదులు అతి ఎక్కువ పరివాహక ప్రాంతం కలిగిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఆనాటి ట్రైబ్యునల్స్ ఇచ్చినటువంటి తీర్పు ప్రకారంగా 1300టిఎంసిల నీటిని వాడుకునే హక్కు కలిగిన రాష్ట్రం. Of-course, కృష్ణా నదిలో మనకు ఈ నిమిషానికి నీళ్లు తక్కువ ఉన్నాయి. వాటిని పెంచాలని కొట్లాడుతున్నాం, ట్రైబ్యునల్‌లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఇంకా పెంచుకుంటాం. కానీ, ఈ నిమిషానికి కూడా 1300 టిఎంసిల నీటి లభ్యత ఉంటే, సమైక్య రాష్ట్రంలో ఇదే భట్టి విక్రమార్క గారు, శ్రీధర్ బాబు గారే సాక్ష్యం. ఆనాటి సమైఖ్య పాలకుల పుణ్యమా అని కేవలం 400 టిఎంసిల నీటిని కూడా తెలంగాణ వాడుకోలేకపోయింది. 1300 టిఎంసిల నీటి కేటాయింపులున్నా, 400 టిఎంసిల నీరు కూడా ఈ తెలంగాణ ప్రజలకు దక్కలేదంటే ఆనాటి సమైక్య పాలకులు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్, తెలుగుదేశం పాలకుల పుణ్యమని ఈరోజు మనం చెప్పుకోక తప్పదు. తెలంగాణ ప్రాజెక్టులు కాగితాల మీదనే ఉంటుండేవి, నీళ్లు మాత్రం ఆంధ్రాకు జారుతూనే ఉంటుండేది ఆనాటి పరిస్థితి. ప్రాజెక్టులు చూస్తే మంజూరు చేసినవిగా ఉంటాయి. కానీ, పనులు మాత్రం జరగని పరిస్థితి ఆనాటి సమైక్య రాష్ట్రంలో ఉండేది.

మొత్తానికి వాళ్లు సామెతనే మార్చారు. నీళ్లు పల్లమెరుగు-నిజం దేవుడెరుగు అనే సామెతను సమైక్య రాష్ట్రంలో, కాంగ్రెస్ పరిపాలనలో నీరు కోస్తానెరుగు-నిజం సమైక్య పాలకులెరుగు అనేవిధంగా సామెతను కూడా మార్చినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది. అధ్యక్షా, గోదావరి నదీ తెలంగాణలో ప్రవేశించిన తరువాత సముద్రంలో కలిసేంత వరకు దాదాపు 750 కిలోమీటర్లు ప్రవహిస్తూ ఉంటుంది. కానీ, గోదావరి ప్రవేశించిన తరువాత పైన ఒకే ఒక్క శ్రీరాంసాగర్ ప్రాజెక్టును నిర్మించారు తప్ప, కింద ఒక్క ప్రాజెక్టు కూడా రూపకల్పన చేయక, నీళ్లంతా కూడా సముద్రంలో కలిసినటువంటి పరిస్థితి. ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు అన్ని అనుమతులు వచ్చాయి. అంతర్రాష్ట్ర ఒప్పందాలు జరిగినా కూడా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దానిని సమైక్య రాష్ట్రంలో ముందుకు తీసుకుపోనటువంటి పరిస్థితి. ఆరోజుల్లో కట్టాలంటే నిజానికి చాలా సులువు. ఇప్పుడున్నటువంటి పరిస్థితులు లేవు. ఇప్పుడేమో అంతర్రాష్ట్ర

వివాదాలు. పర్యావరణ అనుమతులు, అటవీ అనుమతులు, రకరకాల ఇబ్బందులున్నాయి. కానీ, ఆరోజుల్లో ఒకవేళ ప్రాజెక్టులు నిర్మించి ఉండి ఉంటే, ఈరోజు తెలంగాణ ఎంత అద్భుతంగా ఉండేదో ఒక్కసారి ఊహించుకోవచ్చు.

ఈరోజు ఎట్లాంటి పరిస్థితి అంటే అధ్యక్షా. చివరికి సమైక్య రాష్ట్రంలో వలసల జిల్లాగా పొట్టచేత పట్టుకొని దేశంలోనే అతి ఎక్కువ వలసలు పోయే జిల్లా ఏది అంటే పాలమూరు జిల్లా. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఘనత ఏమంటే, దేశంలో అతి ఎక్కువమంది వలసలు పోయే జిల్లాగా పాలమూరు మారింది. దేశంలో ఎక్కడైనా ప్రాజెక్టులు నిర్మాణం చేసినా, రోడ్లు వేసినా, భారీ ప్రాజెక్టులు నిర్మించినా అక్కడ కనబడేది పాలమూరు కూలీలు అది కాంగ్రెస్ పార్టీ ఘనత. చివరకు ఎంత దూరం పోయిందంటే, సమైక్య రాష్ట్రంలో కృష్ణా నదీ మహబూబ్‌నగర్ జిల్లాను ఒడిసిపట్టుకొని పారుతున్నా, నీళ్లు కావాలి మహబూబ్‌నగర్‌కు, నీటి కేటాయింపులు చేయాలని ఒక్క మాట కూడా ఆనాటి ప్రభుత్వాలు అడగలేదు. చివరికీ తనకుతాను స్పందించి ట్రైబ్యునల్ 17టిఎంసిల నీటిని మహబూబ్‌నగర్ జిల్లాకేవాడాలని తన తీర్పులో చెప్పితే వచ్చిన ప్రాజెక్టు జూరాల ప్రాజెక్ట్. అంటే, ఎంత వివక్ష ఉండేది. ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు. ఆనాడు కొద్దిగైనా సోయి తెచ్చుకొని, కొద్దిగైనా తెలంగాణ సోయితోని ఆనాటి పాలకులను ప్రశ్నించి ఉంటే తెలంగాణకు ఈ పరిస్థితి ఉండి ఉండేది కాదు.

నందికొండ దగ్గర నిర్మించాల్సిన నాగార్జున ప్రాజెక్టును నాగార్జున సాగర్ వద్దకు మార్చేశారు. ఇంత ఉన్న ఎడమ కాలువ అలైన్‌మెంట్‌ను కూడా మార్చి ఆ 142టిఎంసిలు కూడా మనకు దక్కకుండా ఇందులోనుంచి కూడా కొన్ని నీళ్లను ఆంధ్రాకు మళ్లిస్తే ఆనాటి తెలంగాణ ప్రాంత నాయకులు ఒక్కరు కూడా మాట్లాడినటువంటి పరిస్థితి లేదు. ఈ అన్ని అన్యాయాలకు, ఘోరాలకు, ఎంతసేపు సమైక్య పాలకులు అని అంటున్నాం. కానీ, మనదగ్గర ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు పెదవులు మూశారు గనుక, వారు ప్రశ్నించ లేదు గనుక, వారి పుణ్యామే ఈ తెలంగాణకు జరిగిన అన్యాయాలకు, ఘోరాలకు వారి పుణ్యమే అని చెప్పుకోక తప్పదు.

అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో మనందరం విన్నాం, మనందరం కూడా పాడుకున్నాం. ఉద్యమంలో ఏమొచ్చాయి అధ్యక్షా. అంటే, ప్రొఫెసర్ జయశంకర్ గారు ఒక మాట అన్నారు. ఈ దఫా ఉద్యమం నీళ్లల్లో పుట్టిన నిప్పు అని జయశంకర్ సార్ చెబుతుండేడి వారు. ఆ నీళ్లల్లో నుండి పుట్టిన నిప్పులోంచే ఉద్యమం పుట్టింది. సమైక్య పాలనను దహించింది. తెలంగాణగా అవతరించింది అని తెలియజేస్తున్నాను. నీళ్ల గురించి ఏం పాటలు పాడుకున్నాం అధ్యక్షా. తలాపున పారుతుంది గోదావరి, నీ చేను నీ చెలక ఎడారి.. అనేటువంటి పాటలు పాడుకున్నాం. అదే మహబూబ్‌నగర్ జిల్లానుండి గౌరవ ఎమ్మెల్సీగా మన చట్ట సభల్లోకి వచ్చిన మన గోరటి వెంకన్న పాటలు పాడారు. పల్లె పల్లెనా పల్లేరు మొలిచెను పాలమూరులోన.. అనేటువంటి పాటలు మన హృదయాలను ద్రవించి ఎంతో బాధ కలిగించిన పరిస్థితులు వచ్చాయంటే ఆనాటి సమైక్య రాష్ట్రపాలకుల వల్ల.

ఈరోజు మన అదృష్టం, 14 ఏళ్లు ఉద్యమంలో పోరాడి తెలంగాణను సాధించిన నాయకుడే ఈరోజు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం నిజంగా ఇది తెలంగాణ ప్రజల అదృష్టం. తెలంగాణలోని ప్రతి ఇంచుమీద, ఒక్కొక్క గ్రామం మీద, ఒక్కొక్క మండలం మీద, ఒక్కొక్క జిల్లా మీద, ఈ ప్రాంతం మీద సంపూర్ణమైన అవగాహన కలిగినటువంటి నాయకుడు గనుక ఇవ్వాళ ఈ సాగునీటి రంగాన్ని ఒక తపస్సు లాగా, ఒక పవిత్ర యజ్ఞం లాగా గౌరవ ముఖ్యమంత్రి గారు అరున్నర, ఏడేండ్లు నిరంతరం శ్రమించడం వల్ల తెలంగాణలో సాగునీటి కష్టాలు తీరినాయి, ఇంకా కూడా తీరబోతున్నాయి. అంటే, ఒక దూరదృష్టితో, నిజంగా రాజకీయాలే కావాలనుకుంటే, నిజంగా ఓట్లే కావాలనుకుంటే, ఏదో ఇంత లిఫ్టు పెట్టి మేము కూడా కాంగ్రెస్ పార్టీ వారు చేసినట్లుగా ఇంత నీళ్లు పోయించేవాళ్లం. కానీ, తెలంగాణ సోయితో, తెలంగాణ కోణంలో, భవిష్యత్తులో మళ్లీ, మళ్లీ ప్రాజెక్టులు నిర్మించలేమని, మళ్లీ మళ్లీ లిఫ్టు ఇరిగేషన్లు తేలేం, రేపు రాబోయే రోజుల్లో నీటి యుద్ధాలు వచ్చేటువంటి పరిస్థితి దేశాల మధ్య, రాష్ట్రాల మధ్య ఉంటుందని మన హక్కులు మన రాష్ట్రం పొంది తీరాలంటే మనం ప్రాజెక్టులు నిర్మించుకోవాల్సిందే, నీటి

కేటాయింపులు సాధించుకోవాల్సిందే అనేటువంటి కోణంలో తెలంగాణ ప్రాజెక్టులను గౌరవ ముఖ్యమంత్రి గారు రూపకల్పన చేయడం జరిగింది. రీడిజైన్ చేసి మన రిజర్వాయర్ల సామర్థ్యాన్ని పెంచడం జరిగింది. రేపటికి ఏమౌతుంది? మన దేశంలో ఉన్నటువంటి ప్రాక్టీస్ ఏమిటి? ఒక ప్రాజెక్టు నిర్మాణం చేసిన తరువాత, ఒక రిజర్వాయర్ నిర్మించిన తరువాత expenditure ఇప్పటికే పూర్తయింది గనుక, ఆటోమేటిక్‌గా ట్రైబ్యునల్స్ national interest తో నీటి కేటాయింపులు చేయాల్సిన పరిస్థితి మన దేశంలో ఉన్నది. ఆ హక్కును క్రియేట్ చేశారు గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు.

నిజంగా మాకు రాజకీయం కావాలంటే ఏముంది నాలుగు లిఫ్టులు పెడుదువు, ఆ యాభై టిఎంసిల మల్లన్నసాగర్ కట్టేకాడ ఏ 1.5టిఎంసిల నీటిని పెట్టి నీళ్లు పోయించి ఓట్లు వేసుకోరాకపోవునా. కానీ, రేపు మళ్లీ కట్టలేం. ఈరోజు నదీ, వాగు లేని చోట ఈ దేశంలోనే అతి పెద్ద రిజర్వాయరు మల్లన్నసాగర్ నిర్మించారంటే అది పది జిల్లాలకు వరప్రదాయిని మల్లన్నసాగర్.

6.10 సా. హైదరాబాద్ సిటీ రోజురోజుకు పెరుగుతున్నది. హైదరాబాద్ తెలంగాణ ప్రజల గుండెకాయ. ఈ మహానగరం మరింత విస్తరించాలంటే భవిష్యత్తులో హైదరాబాద్‌కు తాగునీటి ఇబ్బందులు రాకూడదు. పారిశ్రామికంగా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే హైదరాబాద్ చుట్టూ అవసరమైనంత నీరు ఉంటేనే పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందుతుంది. వాటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని, తాగునీటి అవసరాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని, నీళ్ళలో మన హక్కును శాశ్వతంగా పొందే విధంగా ఈ ప్రాజెక్టులను రీ-డిజైన్ చేసి, రీ-ఇంజనీరింగ్ చేసినటువంటి ఘనత ఇవ్వాళ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికి దక్కుతుంది. కొంతమంది మాట్లాడుతుంటారు- కమీషన్ల కోసమని, ఇంకొకటని. అది ఏమిటంటే పచ్చ కళ్లద్దాలు పెట్టుకున్నోడికి లోకమంతా పచ్చగా కనపడినట్లు, ఆ బుద్ధి మీకున్నది. ఆ ప్రయత్నాలు మీరు చేసినారు. మా సోయి తెలంగాణ, మా పోరాటం తెలంగాణ. మా అంతిమ లక్ష్యం ఈ ప్రజల సంక్షేమం. ఈ తెలంగాణ భవిష్యత్తే గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క ఆలోచన.

మీ చరిత్ర తెలవనిది కాదు. రాజగోపాల్‌రెడ్డి గారు ఉంటే బాగుండు. ఎందుకంటే ఒక నిజాన్ని కూడా చెప్పవలసిన అవసరం ఉంది ఇక్కడ. ఎంత దుర్మార్గంగా, బట్టకాల్చి మీద వేసే విధంగా వాళ్లు మాట్లాడుతున్నారు. మీరేదో కమీషన్ల కోసం చేస్నిను, డబ్బుల కోసం చేస్నిను అంటున్నారు. ఇప్పుడే నేను చెప్పిన. పచ్చ కళ్లద్దాలు పెట్టుకున్నోడికి లోకమంతా పచ్చగా ఉన్నట్టు, అవినీతి మురికి కూపంలో మునిగిపోయిన మీకు, ఆ అవినీతి తప్ప ఇంకేది కనబడదు. ఎందుకా మాట చెప్పాల్సి వస్తుందంటే ఆరోజు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభించినప్పుడు ఏం జరిగిందో అందరికీ తెలుసు. నేను విషయం కొంచెం లోతుగా, డీటెయిల్డ్‌గా రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన అవసరముంది. మీ ద్వారా గౌరవ సభ్యులకు కూడా తెలవాల్సిన అవసరం ఉంది అధ్యక్షా.

ఇవ్వాళ నీళ్ల రెండు,మూడు విషయాలు చెబుతున్నారు. నేను పక్కనే భోజనం చేస్తూ, వాళ్లు మాటాడుతుంటే వింటున్నాను. అందులో మొదటి విషయం గ్రావిటీ ద్వారా తమ్మిడిహట్టి నుండి ఎల్లంపల్లికి నీళ్లు వస్తుండే, గ్రావిటీ ద్వారా వచ్చేదానిని కాదని లిఫ్టు పెట్టిండ్రు అన్నారు. వారి యొక్క అవగాహనా రాహిత్యానికి నేను బాధపడుతున్నాను. చింతిస్తా ఉన్నా. మినిమం అవగాహన లేదు. నేనే కాంట్రాక్టర్‌నని గొప్పగా చెప్పుకుంటాడు. కాంట్రాక్టర్‌ని కనుక నాకు నాలెడ్జి బాగా ఉందని, అందుకనే నేను మాట్లాడుతున్నా అన్నాడు. ఆయన నాలెడ్జి ఏ పాటిది అంటే అసలు తమ్మిడిహట్టి నుండి ఎల్లంపల్లికి గ్రావిటీ ద్వారా నీళ్లు రావు. మధ్యలో ఒక 38 మీటర్ల లిఫ్టు ఉన్నదనే అవగాహన లేకుండా ఆయన మాట్లాడి, సభను పక్కదోవ పట్టించడమనేది దుర్మార్గమయినటువంటిది. అందుకని సభ రికార్డుని రెక్టిఫై చేయాలని స్పీకర్‌గారిని నేను కోరుతున్నాను. ఎందుకంటే what he spoke is totally wrong. ఆయన గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయని చెప్పారు. అక్కడ లిఫ్టు ఉన్నది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో 38 మీటర్ల నీళ్లు ఎత్తిపోస్తేనే ఎల్లంపల్లికి నీళ్లు వస్తాయనే విషయాన్ని మరిచి, సభను

తప్పుదోవ పట్టించే విధంగా గౌరవ సభ్యులు మాట్లాడ్డం మొదటి తప్పు.

రెండవ విషయం అధ్యక్షా. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఇదంతా వేస్టు, ఇందులో అవినీతి జరిగింది అన్నారు. ఇక్కడ అసలు విషయం చెప్పాలి. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో 2006–07లో వీళ్లు ఆ ప్రాజెక్టుకి రూపకల్పన చేసి, ఎన్నికల ముందు ఒక ప్రాజెక్టుకి మరొక దగ్గర కొబ్బరికాయలు కొడతారు. వీళ్లఘనత ఏంటంటే ఆదిలాబాద్‌లో కొబ్బరికాయ కొట్టారు, కరీంనగర్‌లో కొట్టారు, మెదక్‌లో కొట్టారు, చేవెళ్లలో కూడా కొట్టారు. ఒకటే ప్రాజెక్టుకి నాలుగు జిల్లాల్లో కొబ్బరికాయలు కొట్టి, శంకుస్థాపనలు చేసి, రంగురంగుల బ్రోచెర్లు ప్రింట్ చేయించి, టీవీల్లో ప్రకటనలు ఇప్పించి వీళ్లు చేసిన ఘనకార్యం ఏదైనా ఉంది అంటే 2009 ఎన్నికలలో, మూడేళ్లలో వీళ్లు చేసిన కార్యక్రమం ఏమిటంటే మొబిలైజేషన్ అడ్వాన్సులు, ఇన్వెస్టిగేషన్‌ల పేరు మీద అడ్వాన్సులు తీసుకుని, కమీషన్లు మాత్రం దంచుకున్నారు. ఎంత? ఒక్కసారి మీరు గమనిస్తే అధ్యక్షా, ఇన్వెస్టిగేషన్ మీద ఒక్కపైసా పని చేయకుండా తీసుకున్న డబ్బు రూ.908 కోట్లు. మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరు మీద రూ.651 కోట్లు. అంటే సర్వే పేరు మీద, మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరు మీద రూ.1559 కోట్లతో జేబులు నింపుకున్నారు.

ఫిజికల్‌గా జరిగిన పని ఎంత? రూ.152 కోట్లు. చేసిన పని రూ.152 కోట్లు, సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరు మీద జేబులు నింపుకున్నది రూ.1559 కోట్లు. ఇదిగో ఇదీ వీళ్లకున్న నిజాయితీ. ఇగ వీళ్లు అవినీతి గురించి మాట్లాడుతారు? ఇంతకంటే సిగ్గుమాలిన, నిస్సిగ్గుగా మాట్లాడిన సందర్భం ఇంకేదన్నా ఉంటుందా? అసలు మీకు మాట్లాడే అర్హత ఉందా, నైతికత ఉందా? ఏదో సామెత అన్నారు– చారాణా కోడికి బారాణా మసాలా లాగా చేసిన పని రూ.152 కోట్లు, అడ్వాన్సుల పేరు మీద బిల్లులు తీసుకుంది రూ.1559 కోట్లు. ఎన్నికలకి మూడేళ్ల ముందు నాలుగు జిల్లాల్లో శంకుస్థాపనలు చేసి, మీరు చేసిన పని రూ.152 కోట్లు. ఇదిగో ఇది మీ చరిత్ర.

ఇవ్వాళ ప్రాజెక్టుల అంచనాలు పెంచారని మాట్లాడుతున్నారు. మేము అలా పెంచడానికి కారణం కూడా చెబుతాను. కాని అసలు మీరెందుకు పెంచారు? ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు 2007 మే నెలలో మొట్టమొదటి జీ.ఓ. ఇచ్చారు. రూ.17,875 కోట్లకి. జీ.ఓ. నెం.124, తేదీ 16.5.2007. మరి ఏం పనులు స్టార్ట్ చెయ్యకుండానే 19 నెలల్లోనే ఆ జీ.ఓ.ను మార్చి, రూ.38,580 కోట్లకు పెంచారు. డబుల్ చేశారు. ఎట్లా పెరిగింది మరి? 19 నెలల కాలంలోనే మళ్లీ రెండవ జీ.ఓ. ఇచ్చారు. జీ.ఓ. నెంబర్ 238, తేదీ 17.12.2008 రూ.38,500 కోట్లకు పెంచారు. ఎందుకు పెరిగింది అంటే మొదటి దాంట్లో 12 లక్షలుంటే, ఇప్పుడు 16 లక్షలకు చేశామన్నారు. మరి 4 లక్షల ఎకరాలకే డబుల్ అయిందా? అదే విధంగా ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ కేంద్ర ప్రభుత్వానికి, సిడబ్ల్యుసీకి వీళ్లు ప్రతిపాదనలు పంపినప్పుడు రూ.40,300 కోట్లు ప్రాజెక్టు కాస్ట్ అని చెప్పి, పంపారు. అంటే మీరు పది పైసల పని చేయకుండానే, రూ.17,875 కోట్ల నుండి రూ.40,300 కోట్లకి మీ కాంగ్రెస్ హయాంలోనే ప్రాజెక్టు కాస్ట్‌ని పెంచి, కేంద్ర ప్రభుత్వానికి మీరు ప్రతిపాదనలు పంపించారు.

ఇది మీ చరిత్ర. అంటే ఏం చెప్పదలచుకున్నారు మీరు? మీరు చెప్పిన అబద్ధాలను, మీరు చేసిన అవినీతిని, మీరు చేసిన తప్పులను మేము సరిదిద్దడం తప్పా? మీరు ఎక్కడ కట్టాలనుకున్నారు? మీరు కట్టాలనుకున్న తుమ్మిడిహట్టి దగ్గర నీళ్లు లేవు అని సెంట్రల్ వాటర్ కమిషన్ చెప్పింది. మీరు కట్టాలనుకున్న తుమ్మిడిహట్టి దగ్గర అక్కడ శాప్రాల్ అనే వైల్డ్ లైఫ్ శాంక్చురీ ఉంది. వైల్డ్ లైఫ్ శాంక్చురీ అనుమతి కావాలంటే కేంద్ర ప్రభుత్వమూ, సుప్రీం కోర్టు ఒప్పుకుంటే తప్ప రాదు, అది ఇప్పట్లో అయ్యే పని కానే కాదు. అంతర్ రాష్ట్ర కిరికిరిలో ఇరికించారు. వైల్డ్ లైఫ్‌లో ఇరికించారు. నీళ్లు లేని చోట ప్రాజెక్టు కట్టే ప్రయత్నం చేశారు. మీ తప్పులను ఇవ్వాళ సరిదిద్దింది గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. మీరు వృథా చేసినటువంటి డబ్బును సద్వినియోగం చేయడం కోసమే ఇవ్వాళ రీ–ఇంజనీరింగ్ చేయడం జరిగిందని మీ ద్వారా

గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నేనేదో ఉపన్యాసం చెబుతున్నా అని కాదు. వాస్తవాలు కూడా మీ ద్వారా సభముందు ఉంచవలసి ఉంది.

ఇప్పుడు నీళ్లు లేవు అని మేము చెప్పలేదు. సెంట్రల్ వాటర్ కమీషన్ చెప్పింది. కేంద్రం నుండి మన దేశంలో హయ్యస్ట్ అథారిటీ, ప్రాజెక్టులకు, సాగునీటి రంగానికి హయ్యెస్ట్ అథారిటీ ఏమిటి అంటే- సెంట్రల్ వాటర్ కమీషన్. ఆ సెంట్రల్ వాటర్ కమీషనే చెప్పింది. ఎప్పుడు? కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చెప్పింది. వారు మొత్తం మూడు విషయాలు చెప్పారు. ఒకటేమో రీ-ఇంజనీరింగ్ చేసుకోమని చెప్పారు. ఎందుకు రీ-ఇంజనీరింగ్ చేసుకోమన్నారో చదివి వినిపిస్తాను.

ఇది 13 ఫిబ్రవరి, 2008లో సెంట్రల్ వాటర్ కమీషన్ మన రాష్ట్రానికి రాసిన లేఖ.

There are 23 major online tanks and 1096 minor tanks within the vicinity. Besides these tanks, there is also requirement of artificial reservoirs and that can be done within and around the project area either by increasing the capacity of existing reservoirs/tanks or by creating artificial tanks. ఎంత స్పష్టంగా చెప్పారంటే మీరు పారించాలన్న 16 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలంటే మీరు పెట్టిన రిజర్వాయర్ల సామర్థ్యం సరిపోదు. మీరు మరికొన్ని రిజర్వాయర్లు కట్టండి. ఉన్న రిజర్వాయర్ల సామర్థ్యం పెంచండి. ఆర్టిఫిషియల్ రిజర్వాయర్లను ఏర్పాటుచేసుకోండి అని కేంద్రంలో ఉండే సిడబ్ల్యుసి స్పష్టంగా చెప్పడం జరిగింది.

ఇక రెండవ విషయం అధ్యక్షా. 18 ఫిబ్రవరి 2015న సెంట్రల్‌వాటర్ కమిషన్ మన రాష్ట్రానికి రాసిన లేఖ.

75% dependable year is being advocated to be released under such circumstances, the proposed diversion of 160 TMC water may not be available for utilization. The strategy to meet out planned utilization under such circumstances may be clearly brought out.

స్పష్టంగా చెప్పింది. తమ్మిడిహట్టి దగ్గర మీరు బ్యారేజి కడితే మీరు అనుకున్న 160 టిఎంసీల నీళ్లు మీరు అక్కడినుంచి తీసుకుపోలేరు. అంత నీటి లభ్యత అక్కడ లేదు. మీరు పునరాలోచించుకోండి. స్పష్టత ఇవ్వండి అని చెప్పి సెంట్రల్ వాటర్ కమిషన్ 18 ఫిబ్రవరి,2015న మన రాష్ట్రానికి అధికారికంగా లేఖ రాయడం జరిగింది.

6.20 సా. మరో లేఖ అధ్యక్షా. ఇది మార్చి 4వ తేదీ, 2015న రాశారు. సెంట్రల్ వాటర్ కమీషన్ ఇందులో ఏం చెప్పింది?

As evident from the detailed water availability studies carried out by the Project Authorities and this Office in the last two years, the net water availability at the barrage location is about 165 TMC at 75% dependability, which includes perceived surpluses from the share of upper straits assuming the utilization of straits limited to 75% availability of 63 TMC.

పై రాష్ట్రాలు తమ వాటా 63 టిఎంసీలు వాడుకుంటే మీకు ఇక్కడ ఉండే నీళ్లు 102 టిఎంసీలు మాత్రమే అని పై లేఖలో చెప్పారు. కాని మనం ప్రతిపాదించింది 165లో 63 పోతే ఉండేది ఎంత? 63 టిఎంసీలు పై రాష్ట్రాలు వాడుకుంటే, మీకు అనుకున్నంత నీళ్లు ఉండవు అని చెప్పింది. ఆ 63 టిఎంసీల్లో పై రాష్ట్రాలకు వాటా ఉంది, హక్కు ఉంది, వాళ్లు ప్రస్తుతం వాడటం లేదు. రేపు భవిష్యత్తులో వాళ్ల ప్రాజెక్టులు కట్టుకుంటే, మీకు ఉండేది 102 టిఎంసీలు మాత్రమే. అంటే దీన్ని బట్టి ఏమర్థమయింది? 160కి మనం ప్రతిపాదించినం. ఆడ ఉన్నదే 102. మరి 102లో నువ్వు ఏడకెల్లి తెస్తవు? అంటే ఒకటి నీళ్లు లేవు. రెండు అక్కడ శాప్రాల్ వైల్డ్ లైఫ్ శాంక్చురీ ఉంది. మూడవది అక్కడ మహారాష్ట్ర ప్రభుత్వం మేము ఇక్కడ ప్రాజెక్టు కట్టనే కట్టనియ్యము అని చెప్పింది.

ఢిల్లీలో కాంగ్రెస్ గవర్నమెంట్, మహారాష్ట్రలో కాంగ్రెస్ గవర్నమెంట్, తెలంగాణలో, అంటే అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ గవర్నమెంట్. మరి మూడు చోట్ల కాంగ్రెస్ ఉంటే ఎనిమిదేళ్లలో మహారాష్ట్రని ఎందుకు ఒప్పించలేదు? ఎందుకు మహారాష్ట్రతో అగ్రిమెంట్ చెయ్యలేదు? ఎందుకు తమ్మిడిహట్టి బ్యారేజి దగ్గర తట్టెడు మట్టి తవ్వలేదు మీరు? అసలు నీళ్లు నిలిచే చోట అక్కడ తమ్మిడిహట్టి దగ్గర తట్టెడు

మట్టి తవ్వలేదు కాని, ఎక్కడెక్కడో కాలువలకు పొక్కలు తవ్వారు, సొరంగాలు తవ్వారు. అంటే మీ లక్ష్యం ఏంది? అసలు మీకు సోయి ఉందా? ఢిల్లీలో కాంగ్రెస్ ఉండి, మహరాష్ట్రలో కాంగ్రెస్ ఉండి, ఇక్కడ కాంగ్రెస్ ఉండి మహరాష్ట్రను ఒప్పించడం కూడా మీకు చేతకాలేదు. అసలు పని మీరు మరిచిపోయిండ్రు. ప్రాజెక్టుకి మీరు ఒక్క అనుమతి తీసుకురాలేదు. పక్క రాష్ట్రాన్ని ఒప్పించలేదు మీరు. బ్యారేజీ దగ్గర తట్టెడు మట్టి తవ్వలేదు మీరు. మీరా మా గురించి మాట్లాడేది? ఇవ్వాళ అక్కడ నీళ్లు లేవు. అంతర్ రాష్ట్ర కిరికిరి, వైల్డ్ లైఫ్, ఇన్ని సమస్యల వలయంలో మీరు ప్రాణహిత చేవెళ్ల ఇరికిస్తే, తెలంగాణ రాష్ట్రం సాధించిన నాయకుడిగా, తెలంగాణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు నీళ్లుండే చోటకు మేడిగడ్డకు ఈ ప్రాజెక్టును మార్చి, మీరు పెట్టిన ఖర్చును దుర్వినియోగం కాకుండా, సద్వినియోగం చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

ఇంకో విషయం అధ్యక్షా. తమ్మిడిహట్టి దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతామని నీళ్ల ప్రతిపాదించారు. మహరాష్ట్ర ముఖ్యమంత్రి అప్పుడు మనకు లేఖ రాశారు. ఏమని రాసిన్రు? మీరు పెట్టే ఖర్చు నీళ్లలో పోసినట్లే, నీళ్లలో పోసిన పన్నీరే, పైసలు ఖరాబు, మేము ఒప్పుకునే సవాలే లేదని అప్పటి ముఖ్యమంత్రి పృథ్విరాజ్ చౌహన్‌గారు మనకు రాస్తే కూడా మీకు సోయి లేకపాయె. మీరు వారిని ఒప్పించలేకపోతిరి. మేము 148 కంటే ఒక్క ఇంచు కూడా పెంచడానికి ఒప్పుకోం అన్నారు. మరి 148 దగ్గర పరిస్థితి ఏమిటి? ఒకవేళ 148 మీటర్ల ఎత్తులో తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజి కడితే ఆ బ్యారేజిలో నిలిచే నీళ్లు కేవలం 1.8 టిఎంసీలు మాత్రమే. రోజుకు రెండు టిఎంసీలకేమో ప్రాజెక్టులకు రూపకల్పన జరిగింది. అక్కడ ఉండేది 1.8 టిఎంసీలయితే, రోజుకు రెండు టిఎంసీలు ఎట్ల గుంజుతవ్? అంటే it is impractical. ఆచరణ సాధ్యం కానటువంటిది. ఆచరణ సాధ్యం కాని చోట, వైల్డ్ లైఫ్ ఉన్నచోట, నీళ్లు లేని చోట, అంతర్ రాష్ట్ర కిరికిరీలో ప్రాజెక్టును ఇరికించిన ఘనత మీది. దాన్ని బయటకు తెచ్చి, ఇవ్వాళ దానికి అద్భుతంగా రూపకల్పన చేసి, కళ్లముందు నీళ్లు కనబడుతుంటే కూడా, కళ్లులేని కబోదుల్లాగా మీరు మాట్లాడితే ఇంతకంటే దుర్మార్గం, ఇంతకంటే పాపం ఇంకోటి ఉండదు. సరే, మీకు నచ్చకపోతే, మంచి పని మీరు చూడలేకపోతే, చప్పుడు చేయకుండా ఉండండి కాని, చేసిన పని మీద బురద చల్లి, లబ్ధి పొందాలని చూస్తే ఇది చాలా అన్యాయమైనటువంటి విషయం అధ్యక్షా.

ఇవ్వాళ ప్రాజెక్టులు ఎంత బాగా చేశాము అధ్యక్షా. మీరు ఆరోజు కేవలం 16 టిఎంసీల సామర్థ్యం మాత్రమే ఉండేది ప్రాణహిత చేవెళ్లలో. నేడు ఈ రిజర్వాయర్ల సామర్థ్యాన్ని 16 నుండి 141 టిఎంసీలకు పెంచిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది. ఆరోజు కేవలం 16 లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చేది ఉండే. కాని నేడు స్థిరీకరణను కలుపుకొని 37 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే విధంగా ఈ ప్రాజెక్టును మనం పెంచుకోవడం జరిగింది. ఇవ్వాళ గోదావరి నదిని జీవనదిగా మార్చినం. దాదాపు 300 కి.మీ. మేరకు 365 రోజుల పాటు నీళ్లు ఉండే విధంగా జీవనదిలాగా మార్చినం. అసలు ప్రాజెక్టు కాస్ట్‌లో మీరు చేసింది ఏమిటి? అటవీశాఖకు డబ్బులు చెల్లించలేదు. సబ్‌స్టేషన్లకు డబ్బులు పెట్టలేదు. 8 వేల ఎకరాల అటవీ భూమిని తీసుకోవడానికి అటవీ శాఖకే రూ.722 కోట్లు చెల్లించాము. విద్యుత్తు శాఖకు సబ్ స్టేషన్ల నిర్మాణం కొరకు రూ.6 వేల కోట్లను వారికి ఇవ్వడం జరిగింది. ప్రాజెక్టు కాస్టు ఎందుకు పెరుగుతుంది అధ్యక్షా? మీరు ఎకరానికి లక్షా, యాభై వేల రూపాయలు ఇస్తే, మేము రైతాంగానికి ఆరు నుండి పదహారు లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాము. మీరు కేవలం భూసేకరణ చట్టంలో ఐఏవై ఇళ్లు, లక్షా ఇరవై వేల రూపాయల ఇళ్లు మాత్రమే నిర్వాసితులకు ఇవ్వాలని ప్రతిపాదిస్తే, మేము ఆరు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలతో నిర్వాసితులకు ఇళ్లు కట్టించినం. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చినం. మీరు ఒక్క రూం ఇల్లు ఇవ్వమంటే, మేము నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చినం. అలాగే పరిహారం కూడా నిర్వాసితులకు నాలుగింతలు ఇచ్చాము. అటవీ శాఖకు చెల్లింపులు చేశాము. విద్యుత్తు శాఖకు చెల్లింపులు చేశాము. రిజర్వాయర్ల సామర్థ్యాన్ని 16 నుండి 141 టిఎంసీలకు పెంచినం. మీరు 16 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చేది ఉంటే, మేము 37 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే

ప్రయత్నం చేశాము. ఎస్సారెస్పీ చరిత్రలో ఎన్నడూ కూడా 14 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వలేదు. మీ హయాంలో ఎస్సారెస్పీ కాలువల్లో సర్కారు తుమ్మ చెట్లు మొలిచినయి.

మా రెడ్యానాయక్ సాబ్ అయితే, నేను అప్పట్లో నీళ్ల మంత్రిగా ఉన్నప్పుడు నా జీవితాశయం మా డోర్నకల్‌కు గోదావరి నీళ్లు రావాలి, నీళ్లే నాకు ప్రధానం, నీళ్లను చూస్తే నా జన్మ ధన్యమయితది అని పదేపదే అంటుండేవారు. ఇవ్వాళ ఎంత అద్భుతంగా ఉంది? ఎప్పుడన్నా పారిందా ఎస్సారెస్పీ కాలువ? ఇవ్వాళ కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క తొలి ఫలితం వరంగల్ జిల్లాకు, నల్గొండ జిల్లాకు, సూర్యాపేట జిల్లాకు అందిందా లేదా? ఎస్సారెస్పీ కాలువల్లో 14 లక్షల ఎకరాలకు నీళ్లు పారుతున్నాయంటే అది కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యం. ఏనాడూ కూడా ఎస్సారెస్పీ ప్రాజెక్టు 8,9 లక్షల ఎకరాలకు కూడా పారలేదు. వరదలు వచ్చి, కొట్టుకుపోయిన నాడు పారితే ఎప్పుడన్నా 8,9 లక్షలు పారింది. కాని ఈరోజు కాలమైనా, కాకపోయినా, వాన పడ్డా, పడకపోయినా 14 లక్షల ఎకరాలకు, రెండు పంటలకు నీళ్లిచ్చిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. ఇవ్వాళ మీ కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట, డోర్నకల్, మహబూబాబాదు, మంథని, పెద్దపల్లి వరకు చిట్టచివరి భూములకు నీళ్లు అందుతున్నాయంటే అది కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల, ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి వల్ల అనేటటువంటి నిజాన్ని ఎవరైనా కాదనగలుగుతారా అని నేను అడుగుతున్నాను. గుండె మీద చెయ్యేసుకుని చెప్పండి. పోదామా కోదాడకు? పోదామా మహబూబాబాదుకు? పోదామా తుంగతుర్తికి? తెలంగాణ రాకముందు తుంగతుర్తిలో ఎన్నడన్నా ఒక్క పంటకు నీళ్లిచ్చారా మీరు? ఇవ్వాళ తుంగతుర్తిలో పరిస్థితి ఎలా ఉందంటే, అన్నా ఇక నీళ్లు చాలే, బంద్ చెయ్యండి, మిషన్ దిగబడుతుంది అంటున్నారు. వరికోత మిషన్లు దిగుతలేవు. నీళ్లు బంద్ చెయ్యండి అనే పరిస్థితి తెచ్చినాం. మీ హయాంలో పల్లేరు చెట్లు, సర్కారు తుమ్మలు మొలిస్తే, మా హయాంలో ఇవ్వాళ బంగారు రాశుల్లాంటి పంటలు పండించినటువంటి చరిత్ర టిఆర్ఎస్ పార్టీది, కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యం. ఈ నిజాన్ని మీరు ఒప్పుకోవలసిన అవసరం ఉంది.

ఇవ్వాళ ఒక్కటుని కాదు. మిషన్ కాకతీయ. ఈసారి ఎన్ని వర్షాలు పడ్డాయి? ఇంత వర్షాలు పడితే ఒక్క చెరువు తెగిందా? మీ హయంలో ఎప్పుడన్నా వానలు బాగా పడితే, పొద్దుగాల పేపరు చూస్తే నలభై చెరువులు గండ్లు పడ్డాయి, 20 వంది కొట్టుకుపోయారు, వంద పశువులు కొట్టుకుపోయినయి, ఇదే ఉంటుండె. ఇవ్వాళ మిషన్ కాకతీయ ఫలితాలు అద్భుతంగా, పది లక్షల ఎకరాల ఆయకట్టుని స్థిరీకరించినం. పాడి పెరిగింది. పంట పెరిగింది. నీళ్ల సామర్థ్యం పెరిగింది. అంతేకాదు, భూగర్భ జలాలు పెరిగినయి. ఇవ్వాళ బోర్లలో, బావులల్లో ఊటలు పెరిగి అద్భుతమైన పంటలతో పాటు, చేపలు కూడా పెరిగినయి. మా జగదీశన్న చేపలంటే నాకు గుర్తొచ్చింది.

ఈ మధ్య చేపలు మాట్లాడుకుంటున్నాయట అధ్యక్షా. కాంగ్రెస్ వాళ్లు, బీజేపి వాళ్లు బ్రహ్మాండంగా పనులు జరుగుతున్నాయి, నీళ్లొచ్చినయి, వీళ్లలో ఏమన్నా అవినీతి దొరకకపోతుందా అని ఈ మిషన్ కాకతీయను కమీషన్ కాకతీయ అని ఒకరు, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మరొకరు ఇలా కాంగ్రెసోళ్లు, బీజేపి వాళ్లు చెరువుల వెంట, ప్రాజెక్టుల చుట్టూ తిరుగుడు మొదలుపెట్టారు. నీళ్లు ఇలా తిరుగుతూ ఉంటే, లోపల ఉండే చేపలు మాట్లాడుకుంటున్నాయట. ఎందుకంటే కాళేశ్వరం నీళ్లలో, గోదావరి నీళ్లలో చేపలు ఫుల్లు పెరుగుతున్నయి. తల్లి చేపను, పిల్ల చేప అడిగిందట- అమ్మా, అమ్మా మనం ఫిష్‌లం కదా, ఈ గట్ల మీద తిరుగుతున్నరు. వీళ్లెవరు? అని.

అందుకు ఆ తల్లి చేప అన్నదట, బిడ్డా మనం పిష్‌లము, వీళంతా సెల్ఫిష్‌లు అన్నదట. ఇదిగో ఇది కాంగ్రెస్, బీజేపి వాళ్ల కథ. సెల్ఫిష్ కథ. కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు ఏదన్నా కట్టమీద ఇంత గీత పడితే అవినీతి జరిగింది, ఇంకా ఏమో జరిగింది అనేటటువంటి ఒక సెల్ఫిష్ నాయకత్వం ఈ రాష్ట్రంలో ఉండడం నిజంగా చాలా బాధాకరం, చాలా దురదృష్టకరం. మంచిని మంచి అనండి, లేదా మంచి అనాలని మీ మనసుకు రాకపోతే ఏం మాట్లాడకపోతే మీ గౌరవం పెరుగుతది.

6.30 సా. చేపలు కూడా మిమ్మల్ని సెల్ఫిష్ అనే పరిస్థితికి మీ కథ వచ్చింది. రాష్ట్రంలో ఎన్ని పనులు చేసినా నీళ్ల వ్యతిరేకంగానే మాట్లాడుతారు. జోకు ఏమంటే గతంలో మేము తొంభై శాతం పనిని పూర్తి చేశామంటారు. తొంబై శాతం పూర్తి చేస్తే తొంభై శాతం నీళ్లు ఇవ్వాలి కదా. మా మంత్రి నిరంజన్ అన్న కష్టాన్ని చూసి ఆ ప్రాంత ప్రజలు నిరంజన్ అన్న ఇంటి పేరు మార్చి నీళ్ల నిరంజన్ అన్న అని పెట్టుకున్నారు. ఆ అన్న ఎంత కష్టపడ్డారో మాకు తెలుసు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఈ ప్రాజెక్టులు వాళ్ల హయాంలో పూర్తి అయ్యాయా? చంద్రబాబునాయుడుగారు కొబ్బరికాయలు కొడితే కాంగ్రెస్ వాళ్లు మొక్కలు పెట్టేవారు, కాంగ్రెస్ వాళ్లు కొబ్బరికాయలు కొడితే చంద్రబాబునాయుడుగారు మొక్కలు పెట్టేవారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉంటే కాంగ్రెస్ వాళ్లు పాదయాత్ర, కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే తెలుగుదేశం వాళ్లు పాదయాత్ర చేసేవారు. పాదయాత్రలు, మొక్కలుపెట్టడం, విమర్శలు, చర్చలు తప్ప పాలమూరు పొలాల్లో ఎన్నడూ నీళ్లు పారిన చరిత్ర లేదు. గతంలో 90శాతం పూర్తి చేసింటే 50శాతం అయినా నీళ్లు పారాలి కదా. ఎందుకు నీళ్లు పారలేదు. వాళ్లు కేవలం మోటార్లు తెచ్చి గడ్డల మీద పెట్టి కమీషన్లతో జేబులు నింపుకున్నారు. పంప్‌హౌస్, కెనాల్, రిజర్వాయర్ ఏది కూడా పూర్తి కాలేదు. పూర్తి అయింది నలభై పైసల పని, బిల్లులు మాత్రం బారానాగా తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇపిసి పద్ధతి ద్వారా నిలదొక్కునే ప్రయత్నం చేయడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్‌లను పూర్తి చేస్తే పాలమూరు జిల్లాలో పదిలక్షల ఎకరాలు అద్భుతంగా నీరు పారుతున్నది. వలసల జిల్లాలో వలసలు వాపసు వచ్చినాయనే వార్తలను పత్రికల్లో చూస్తున్నాము. ఆంధ్రజ్యోతి దినపత్రికలో వలసలు వాపస్ వచ్చాయనే వార్తను ఒకరోజు చూశాను. ఇంతకు ముందు పత్రికల్లో బొంబాయి బస్సు ఎక్కుతున్న ఫోటోలను చూశాము. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి బొంబాయి బస్సు ఎక్కేటప్పుడు ఆ తల్లి పడుతున్న వేదనను టివిలల్లో కానీ, మనం ప్రత్యక్షంగా చూస్తే కండ్లల్లో నీళ్లు తిరిగేవి. మహబూబ్‌నగర్‌లో బొంబాయి బస్సులు బంద్ అయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లాకు రాయచూర్, కర్నూలు వంటి పక్కరాష్ట్రాల నుంచి పని చేసుకోవడానికి వలస కూలీలు వచ్చే విధంగా సీన్ రివర్స్ చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదా, కాదా అని నేను అడుగుతున్నారు.

ముఖ్యమంత్రిగారు అంతటితో సంతోషపడ్డారా, రాబోయే రోజుల్లో క్రిష్ణానదిలో మన వాటా పుట్టించాలని మన రైట్ ఎస్టాబ్లిష్ చేయాలని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. రిజర్వాయర్ల సామర్థ్యం పెట్టారు. ఎందుకంటే ఆనాటిపాలకులు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్‌లో ఒక రిజర్వాయర్ కూడా పెద్దగా పెట్టలేదు. పాలమూరు జిల్లా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రేపటి కోసం పాలమూరు ఇబ్బందిపడవద్దు, ఫ్లడ్స్ వచ్చినప్పుడు నీళ్లు నింపిపెట్టుకోవాలని రెండు టిఎమ్‌సిలు ప్రతిరోజు సామర్థ్యంతో పెద్ద ఎత్తున రిజర్వాయర్లను ఏర్పాటు చేసి పాలమూరురంగారెడ్డి జిల్లా పనులను అద్భుతంగా ముఖ్యమంత్రిగారు ముందుకు తీసుకెళుతున్నారు. గతంలో ప్రభుత్వాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కేసుల మీద కేసులు వేసి ఇరికించి ఎన్నిరకాలుగా ఇబ్బందిపెడుతున్నా ఒకపట్టుబట్టిపట్టువదలని విక్రమార్కుడు లాగా ముఖ్యమంత్రిగారు ఆ ప్రాజెక్టులను చక్కగా ముందుకు తీసుకొనిపోతున్నారు.

తప్పకుండా ఆ దేవుడి దయ ఉంటుంది. దేవుడి దయ అంటే గుర్తొచ్చింది. అయ్యా, మా రాజీవ్‌సాగర్ పేరు మార్చారని భట్టి విక్రమార్కగారు ఒకటే బాధపడుతున్నారు. ఆ పేరు మార్చి మా పేరు ఏమైనా పెట్టుకున్నామా భట్టి అన్నా, మేము దేవుళ్ల పేర్లు పెట్టాము. ఆ ప్రాజెక్టుకి మాత్రమే పెట్టామా అంటే ఈ రాష్ట్రంలో ఏ ప్రాజెక్టునైనా మీరు చూడండి. కాళేశ్వరం ప్రాజెక్టు, లక్ష్మి బ్యారేజ్, పార్వతీ బ్యారేజ్, సరస్వతీ బ్యారేజ్, నందిమేడారం పంపుహౌస్, గాయత్రీ పంపుహౌస్ , రాజరాజేశ్వరీ జలాశయం, రంగనాయకసాగర్, కొమరవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, లక్ష్మీనరసింహస్వామి ఎత్తిపోతల పథకం, శారదాదేవి ఎత్తిపోతల పథకం, సమ్మక్క-సారక్క బ్యారేజ్, సీతారామసాగర్ ప్రాజెక్టు,

సీతమ్మసాగర్, అనంతగిరి జలాశయం, నీరాంజనేయ జలాశయం, వెంకటాద్రి జలాశయం, కురువమూర్తి జలాశయం, వనదుర్గా ప్రాజెక్టు, నాగమడుగు ఎత్తిపోతల పథకం, నృసింహసాగర్ ఈ రకంగా ఈ మధ్యనే జహీరాబాద్ ప్రాంతంలో కొబ్బరికాయలు కొట్టిన ప్రాజెక్టులు సంగమేశ్వర ప్రాజెక్టు, బసవేశ్వర ప్రాజెక్టు మేము ఆ దేవున్ని నమ్ముతాము కనుక, భగవంతుని మీద విశ్వాసం కలిగిన నాయకుడు కేసీఆర్ కనుక ప్రతిపక్షాలవారు మా కాళ్లల్లో ఎన్ని కట్టెలు పెట్టినా, కోర్టుల్లో ఎన్ని కేసులు వేసినా ఆ దేవుని కృప ఉంది కనుక అద్భుతంగా ప్రాజెక్టులు పూర్తి చేసి ఈ రాష్ట్ర ప్రజలకు నీళ్లు అందిస్తున్నాము.

గత పాలకులు జనం వద్దకు వెళ్లి రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఇంకా ఎక్కువ నష్టపరిహారం ఇవ్వాలి. భూములు ఇవ్వకండని కేసులు వేశారు. నేను ఇదే శాసనసభలో ఆధారాలతో సహా చూపించాను. వాళ్లను రికార్డులో చూడవచ్చునండి. చనిపోయిన వాళ్ల పేరు మీద దొంగసంతకాలు, వేలిముద్రలు పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు హైకోర్టులో కేసులు వేసి, స్టేలు తీసుకొచ్చారు. వారి పేర్లను కూడా చెప్పాను. ఆ వ్యక్తి ఎప్పుడు చనిపోయాడు, ఆయన పేరు, ఊరు ఏమిటి, ఎప్పుడు కేసు వేశారో ఆధారాలతో సహా ఇదే శాసనసభలో చెప్పాను. ప్రాజెక్టులు అడ్డుపెట్టి కిరికిరి చేశారు. ముఖ్యమంత్రిగారు భగవంతున్ని నమ్ముతాడు కనుక ఆ భగవంతుని మీద విశ్వాసం ఉన్న నాయకుడు కనుక ఆ దేవుళ్ల పేర్లు పెట్టుకుంటే మీకెందుకు అంత కష్టం. రాముడు పేరు , కొమరవెల్లి మల్లన్న పేరుపెడితే మీకు ఇబ్బందా? కొమరవెల్లి మల్లన్న ప్రాజెక్టు అంటే నాకు గుర్తొచ్చింది. ఆ మల్లన్న దయతో ప్రాజెక్టు మూడేళ్లల్లో పూర్తి అయింది. మల్లన్న సాగర్ చాలా పెద్ద ప్రాజెక్టు. నదిలేని చోట ఈ దేశంలోనే అతిపెద్ద మల్లన్నసాగర్ రిజర్వాయర్‌ను ఏర్పాటు చేసుకున్నాము. ఆనాడు మల్లన్నసాగర్ మొదలుపెట్టినప్పుడు కాంగ్రెస్ నాయకులు ఏమి మాట్లాడారో టీవి చర్చలు, పేపర్ కటింగ్‌లు నాదగ్గర ఉన్నాయి. తెమ్మంటే తెచ్చి చూపిస్తాను. ఈ ప్రాజెక్టు పూర్తి కానే కాదని అన్నారు. నీళ్లు రాలే రావని అన్నారు. బ్రతికుండగా ఈ ప్రాజెక్టును చూస్తామా అని అన్నారు. ఇది రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు అన్నారు. ఇది కమీషన్ల కోసం చేస్తున్న ప్రాజెక్టు, ఇది అయ్యేది కానే కాదని మాట్లాడారు. నేడు బ్రహ్మాండంగా గోదావరి జలాలు దుంకుతూ పరవళ్లు అయి పారుతున్నాయి. ఒకసారి భట్టిగారూ మీరు ఎప్పుడైనా టైమ్ ఇస్తే నేనే దగ్గరుండి మల్లన్నసాగర్‌కు తీసుకెళుతాను. మల్లన్నసాగర్‌లో నిండిన 15టిఎమ్‌సిల నీళ్లు చూస్తే కడుపునిండిపోతుంది. మల్లన్నసాగరం ఒక సముద్రం వలే కనపడుతున్నది. మల్లన్నసాగర్ చిట్టచివరిదాక కట్ట కనపడనంత గొప్పగా ఈ ఎండ్‌కు నిలబడితే ఆ ఎండ్‌కు నీళ్లు తప్ప కట్టకనపడనంత గొప్పగా మల్లన్నసాగర్ ఒక సముద్రంలాగా కనపడుతున్నది. నిజాలు ఈ రకంగా ఉంటే తిమ్మిని బమ్మి చేస్తాము, బమ్మిని తిమ్మి చేస్తామని , కోడిగుడ్డుమీద ఈకలు పీకుతామని అసత్యాలు మాట్లాడితే చూస్తూ ఊరుకోము. గట్టిగా సమాధానం చెబుతాము. వారి నోర్లు మూయిస్తాము. సభ సాక్షిగా ఒప్పించి తీరుతామని నేను మనవి చేస్తున్నాను.

ప్రాజెక్టులను ఇంత అద్భుతంగా రీడిజైన్ చేయడం జరిగింది. భట్టిగారూ కాంగ్రెస్ పార్టీని అంటున్నానని ఏమి అనుకోకు. బీజేపి పార్టీ కూడా అతీతం కాదు. ఎంత ఘోరమంటే తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకం వాళ్లది. ఇంత దుర్మార్గమా? ఈ రాష్ట్రంలో పుట్టి ఈ రాష్ట్ర ప్రజల పుణ్యమా అని ఎంపీగా గెలిచిన వాళ్లు కేంద్రప్రభుత్వానికి లేఖలు రాస్తారు. కేంద్రానికి వెళ్లి కేంద్ర పర్యావరణ శాఖ మంత్రిని కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వద్దని అంటారు. మరో బీజేపీ నాయకులు శేఖర్‌రావుగారు మీరు వెంటనే థర్డ్ టిఎమ్‌సి పనులు నిలిపివేయండని అంటారు. ఈ మట్టిమీద పుట్టి, ఈ మట్టిలో కలిసిపోయేవారు ఎవరైనా ఈ మట్టికి ద్రోహం చేస్తారా? ఈ ప్రాంతానికి ద్రోహం చేస్తారా? తల్లికి ద్రోహం చేసినా, పుట్టిన నేలకు ద్రోహం చేసినా ఒక్కటే కదా. ఈ తల్లి పాలుతాగి రొమ్ము గుద్దే విధంగా మాట్లాడే నాయకులను ఏమనాలో నాకైతే నోటికి మాటలు రావడం లేదు. ఇంతకంటే దుర్మార్గం, ఇంతకంటే అన్యాయం ఉంటుందా, ఈ రాష్ట్రానికి రావాల్సిన హక్కుల కోసం కొట్లాడాలి, పనులు త్వరగా చేయమని అడగాలి, ప్రభుత్వాన్ని పనులు వేగంగా చేయమని

ప్రశ్నించాలి. కానీ పనులు చేయవద్దు, పనులు ఆపండి, అనుమతులు ఆపండని మాట్లాడే ప్రతిపక్షాలు ఈ రాష్ట్రంలో ఉండడం నిజంగా చాలా బాధాకరం, జుగుప్సాకరం. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో తెలంగాణకు పట్టిన ఒక్కొక్క దరిద్రాన్ని తొలగించుకుంటూ వస్తున్నాము.

నేడు తెలంగాణకు పట్టిన అన్ని దరిద్రాలు ఒక్కొక్కటిగా దూరమవుతున్నాయి. వ్యవసాయ రంగానికి పట్టిన దరిద్రం పోయింది. కరెంటు కోతలకు, సాగునీటిరంగానికి పట్టిన దరిద్రం దూరమైంది. కానీ ఒక్కటి మాత్రం పోవడం లేదు. అది కాంగ్రెస్, బిజేపీ పార్టీలకు పట్టిన భావ దరిద్రం మాత్రం పోవడం లేదు. అన్ని దరిద్రాలు పోతున్నాయి. వాళ్ల భావ దరిద్రం మాత్రం పోవడం లేదు. ఇంత దుర్మార్గమా? కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆనాడు రైతుల కండ్లల్లో కన్నీరు పారిస్తే టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల పొలాల్లో నీళ్లు పారించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. ఈ విషయాన్ని ఎవరైనా కాదనగలుగుతారా? ఆనాడు మహాకవి దాశరధిగారు నా తెలంగాణ కోటి ఎకరాల వీణ అని అంటే ఈనాడు మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణిగా మార్చి చూపారు. దీన్ని ఎవరైనా కాదనగలుగుతారా? 2004లో నేను కూడా ఎమ్మెల్యేగా ఉండేవాడిని. నాకు బాగా గుర్తు. చిన్నగుండవెల్లి అనే ఒక గ్రామానికి నేను వెళ్లినప్పుడు జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్ కూడా ఆ ఊరికి వచ్చింది. జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్ కూడా తన పర్యటనలో భాగంగా చిన్నగుండవెల్లి గ్రామానికి వచ్చి ఎందుకు తెలంగాణ రాష్ట్రం కావాలని ప్రజల అభిప్రాయాన్ని స్వీకరించింది. నాకు ఎందుకు గుర్తు వచ్చిదంటే, 2005-2006 సంవత్సరంలో బాగా కరువు వచ్చింది. ఆ రోజు గ్రామంలో ఆ గ్రామ సర్పంచుగారు నాతో మాట్లాడారు. అన్నా ఈరోజు మా ఊర్లో శివాలయంలో నీళ్లు పోస్తున్నాము. కప్పతల్లి ఆట ఉన్నది. కాలం కాలేదు. పంటలు ఎండిపోతున్నాయి. మీరు కూడా వచ్చి మా శివాలయంలో బిందెడు నీళ్లు పోయండి అని ఊరు ఊరంతా వర్షాలు పడాలని ఆ దేవుణ్ని ప్రార్థిస్తూ ఊరిలోని శివాలయంలో వెయ్యి నూట పదహారు బిందెలతో నీళ్లు పోస్తున్నాము. ఎమ్మెల్యేగారు మీరు కూడా వచ్చి నీళ్లు పోయండని అన్నారు.

6.40 సా. నేను కూడా అక్కడికి వెళ్లడం జరిగింది. మంచిగా కాలం కావాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ నేను కూడా ఆ శివాలయంలోని లింగానికి బిందెడు నీళ్లు పోయడం జరిగింది. ఆరోజుల్లో వర్షాలు పడాలంటే కప్పతల్లి ఆట ఆడుడు, బోనాలు తీసుడు, హనుమాండ్లకి నీళ్లు పోసుడు, శివలింగానికి అభిషేకాలు చేసుడు ఉండేటివి. కానీ, ఈరోజు తెలంగాణ ప్రజలకు ఆ రంధి లేదు. ఎందుకు లేదంటే, తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నది, కేసీఆర్ గారు ఉన్నారనే ధీమాతో ఇవ్వాళ తెలంగాణ ప్రజలున్నారు. రంధి పోయింది, ధీమా మిగిలింది. ఎందుకు మిగిలింది అధ్యక్షా? సమైక్య రాష్ట్రంలో అరవై ఏండ్లలో కానటువంటి దానిని ఆరేండ్లలో మేము చేసి చూపించింది వాస్తవం కాదా అని చెప్పి మీద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నాను. అధ్యక్షా, ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా చాలా విషయాలున్నాయి.

కేంద్ర ప్రభుత్వం కూడా ఏ మాత్రం సహకరించడం లేదు. కృష్ణా నదిలో నీటి కేటాయింపుల కోసం ప్రభుత్వం వచ్చిన ఒక నెల రోజుల్లోనే, ఇంకా అప్పటికి మన ఉద్యోగులు లేరు. ఐఏఎస్ అధికారుల విభజన జరగలేదు. ఎక్కడ కూర్చోవాలో తెలియదు. అయినా కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికి ఎంత కన్సర్న్ అంటే, మొదటి నెలలోనే ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లి అప్పటి కేంద్ర మంత్రి వర్యులైన శ్రీమతి ఉమా భారతి గారిని కలిసి సెక్షన్-3 కింద కృష్ణా నదిలో మా నీళ్ల వాటా ఏమిటో చెప్పండని కోరడం జరిగింది. వాస్తవానికి చట్టం ఏమి చెబుతుంది అధ్యక్షా? సెక్షన్-3 కింద ఏ రాష్ట్రమైనా వాళ్ల నీటి హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వానికి చెబితే యాడాదిలోగా దానిని పరిష్కరించాలి లేదా వెంటనే ట్రిబ్యునల్‌కి సిఫారసు చేయాలి. కానీ, కేంద్ర ప్రభుత్వం దాని పంచాయతీ తెంపదు, ట్రిబ్యునల్‌కి రెఫర్ చేయదు, వాళ్లు మాట్లాడరు. చూసీ, చూసీ సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగింది. మొన్న 2nd Apex Committee కి ముఖ్యమంత్రి గారు పోతే, కొత్తగా ఎంపికైన నీళ్ల మంత్రి గారు మాట్లాడుతూ, మీరు సుప్రీంకోర్టులో కేసు విత్‌డ్రా చేయండి కేసును ట్రిబ్యునల్‌కు రెఫర్ చేస్తా అని అన్నారు. వారి మాటలు నమ్మి,

వారిని గౌరవించి సుప్రీంకోర్టులో కేసు విత్‌డ్రా చేసుకొని మనం మళ్లీ సెక్షన్–3 కింద కంప్లైంట్ చేశాం. ఇప్పటికే ఆరు మాసాలు దాటిపోయింది. ఇంతవరకు అతీ, గతీ లేదు. ఈరకంగా కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదీ జలాల్లో మన వాటా అయితే తేల్చడం లేదు గానీ, మన ప్రాజెక్టులన్నీ కృష్ణా బోర్డు పరిధిలోకి తీసుకు వస్తున్నారు. అటు గోదావరి ప్రాజెక్టులను గోదావరి బోర్డు పరిధిలోకి తీసుకువస్తూ ఇలా మన హక్కుల్ని కాలరాసే విధంగా చేస్తున్నారు. అంటే, తెలంగాణకు అనుకూలమైనదేమో చేయరు. తెలంగాణకు వ్యతిరేకం అయిందేదో మాత్రం చేసేటువంటి పరిస్థితిగా కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉంది.

ఒక జాతీయ ప్రాజెక్టు కావాలని అడిగాం. ఇచ్చారా అధ్యక్షా? స్వయంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రి గారిని, కేంద్ర జల వనరుల మంత్రి గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో మా ఎంపీలు గట్టిగా అడిగారు. పార్లమెంట్‌లో మా ఎంపీలు అడిగితే, అప్పుడు కేంద్ర జల వనరుల మంత్రి గారైన శ్రీ నితిన్ గడ్కరీ గారు ఒక మాట చెప్పారు. అప్పుడు శ్రీ బాల్క సుమన్ గారు కూడా ఎంపీగా ఉండేవారు. వారేమన్నారంటే మేము ఒక పోలవరం తప్ప, ఈ దేశంలో ఎక్కడా జాతీయ ప్రాజెక్టు ఇవ్వడం లేదన్నారు. అది మా పాలసీలోనే లేదన్నారు. కానీ, ఇప్పుడు ఏమౌతుంది అధ్యక్షా. మొన్న బుందేల్‌ఖండ్ ప్రాంతంలో Ken-Betwa Project ను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడం జరిగింది. కర్ణాటకలోని అప్పర్ భద్రా ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేస్తున్నారు. మరి తెలంగాణకు ఎందుకు ఇవ్వరు అధ్యక్షా? నలుగురు ఎంపీలుండీ ఏం ప్రయోజనం అధ్యక్షా? వారు ఢిల్లీ పోయి కూర్చోవాలి. నిజంగా ఈ రాష్ట్రం మీద ప్రేమ ఉంటే, ఇక్కడి ప్రజల మీద వారికి ప్రేమ ఉంటే మా పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ ప్రాజెక్టు హోదా తీసుకురావాలని ఈ సభ నుండి వారిని డిమాండ్ చేస్తున్నాను. అదీ చేయరు.

మిషన్ కాకతీయకు రూ.5,000 కోట్లు ఇవ్వమని, మిషన్ భగీరథకు రూ.24,000కోట్లు ఇవ్వమని నీతి ఆయోగ్ సిఫార్సు చేస్తే మనకు ఇరవై నాలుగు పైసలు ఇచ్చే పరిస్థితి ఉండదు. కేంద్ర ఆర్థిక మంత్రి వర్యులు శ్రీమతి నిర్మలా సీతారాం గారికి గౌరవ ముఖ్యమంత్రి గారు లేఖ రాసారు. నేను కూడా కలిసి విజ్ఞప్తి చేశాను. అమ్మా, ఈ కొత్త బడ్జెట్‌లో నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు మా మిషన్ కాకతీయకు రూ.5,000 కోట్లు ఇవ్వమని, మిషన్ భగీరథకు రూ.24,000కోట్లు నిధులు కేటాయించామని చెబితే ఐదు పైసలు కూడా పెట్టినటువంటి పరిస్థితి లేదు. ఇదీ ఈరోజు కేంద్రంలో ఉండేటువంటి బిజెపి పరిస్థితి. ఏందంటే, రాష్ట్ర బిజెపి ఏమో తమాషా చేస్తది, కేంద్ర బిజెపి ఏమో తమాషా చూస్తది. అంతకు మించి ఏమీ చేయరు. నీళ్లు పంచరు, పంచాయితీ తెంపరు. పరిష్కారం చేయరు, జాతీయ ప్రాజెక్టు ఇవ్వరు, నిధులు అంతకంటే కేటాయించరు. ఇదీ ఈరోజు కేంద్ర ప్రభుత్వం యొక్క వైఖరి. చివరికి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ గారు 2nd Apex Committee లో స్వయంగా వారు మాట ఇచ్చారు. మీరు సుప్రీంకోర్టులో కేసు విత్‌డ్రా చేసుకోండి తప్పకుండా మీకు న్యాయం చేస్తాం అని చెప్పడంతో వారి మాట మీద గౌరవం ఉంచి, నమ్మకం ఉంచి కేసు విత్‌డ్రా చేసి మళ్లీ సెక్షన్–3 కింద కంప్లైంట్ చేస్తే ఆరు మాసాలైనా కూడా ఆ పంచాయతీ తెంపరు నీటికేటాయింపులు చేయరు, పోనీ ట్రిబునల్‌కైనా రెఫర్ చేయనటువంటి పరిస్థితి కేంద్ర ప్రభుత్వానిది.

అలాగే, మొన్న కేంద్ర బడ్జెట్‌లో భాగంగా గోదావరిని తీసుకొని పోయి కావేరికి లింక్ చేస్తామని చెప్పారు. ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా. ఆరోజు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు కట్టారు. కానీ, అనుమతులు తీసుకోలేదు. కానీ, ఈరోజు మనం గోదావరి ప్రాజెక్టు మీద ఇప్పటికే నిర్మించిన ప్రాజెక్టులకు అనుమతులివ్వమని మేము అప్పీల్ చేయడం జరిగింది. నేను ఏమంటున్నానంటే అధ్యక్షా. గోదావరిలో నీళ్లు ఉన్నాయని వారే అంటారు. నీళ్లు ఉన్నప్పుడు ప్రాజెక్టులకు ఎందుకు అనుమతులివ్వరు? ఆరు నెలలు అయిపోయింది, ఇంతవరకు గోదావరి మీద కట్టినటువంటి ప్రాజెక్టులకు అనుమతులివ్వలేదు. అందుకే మన ఇంజనీర్లు ఢిల్లీలోనే ఉండి గోదావరి ప్రాజెక్టుల అనుమతుల కొరకు ప్రయత్నం చేస్తున్నారు. అందుకే నేను కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్

చేస్తున్నాను. ముందు మా నీటి కేటాయింపులు తేల్చేదాకా, సంపూర్ణంగా మా ప్రాజెక్టులన్నింటికీ అనుమతులు ఇచ్చేదాకా, మా ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తి చేసేదాకా ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం గోదావరి-పెన్నా లింకును ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. గోదావరి-కావేరి లింకును మేము ఒప్పుకోం గాక ఒప్పుకోం. మా హక్కులు మాకు తేలాలి. నీళ్లు ఉంటాయని వారే అంటారు. నీళ్లు ఉన్నప్పుడు అనుమతులు ఇవ్వడానికి ఎందుకు ఆలస్యం? గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకుండా ఎందుకు కిరికిరి పెడుతున్నారు? ఎక్సెస్ వాటర్ ఉంటేనే కదా గోదావరి నీటిని కావేరికి తీసుకుపోతామంటున్నారు. ఎక్సెస్ వాటర్ ఉన్నప్పుడు గోదావరి మీద ఉన్నటువంటి ప్రాజెక్టులకు ఎందుకు అనుమతులివ్వరని చెప్పి నేను కేంద్ర ప్రభుత్వాన్ని మీద్వారా అడుగుతున్నాను. గోదావరి ప్రాజెక్టులకు తక్షణమే అనుమతులివ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను. అధ్యక్షా, ఇంకా చాలా విషయాలు మాట్లాడేవి ఉన్నాయి. కానీ, ఇంకా చాలామంది గౌరవ మంత్రులు సమాధానాలు చెప్పాలి. అందువల్ల నేను ఒకటే కోరుతున్నాను.

మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో కూడా చెప్పారు. మాకు ఇతర రాజకీయ పార్టీల లాగా రాజకీయం అంటే ఓట్లు - రాజకీయం అంటే అధికారం కాదు. మాకు రాజకీయం అనేది ఒక టాస్క్. మాకు మా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తీర్చడమే ఒక టాస్క్. అందుకే ఈరోజు ఏ కార్యక్రమం చేపట్టినా, విద్యుత్ రంగంలో ఇరవై నాలుగు గంటలు వెలుగు-జిలుగులు. తాగునీటి రంగంలో ప్రతి ఇంటికి త్రాగునీరు. సంక్షేమంలో ప్రతి రైతుకు రైతు బంధు కింద రూ.10,000/-. సాగునీటి రంగంలో కూడా ఈ రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాణిగా మార్చే ప్రయత్నం చేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ భట్టి విక్రమార్క గారు మాట్లాడారు. వారు కూడా సత్య దూరమైనటువంటి మాటలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ గురించి వారు ఈ సభలో ప్రస్తావించడం జరిగింది. అసలైతే రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌లో ఏమైపోయిందంటే, మొత్తం అంతర్రాష్ట్ర వివాదాల్లోకి వెళ్లిపోయింది. పక్క రాష్ట్రం ఆయకట్టు కూడా ఇందులో ఉన్నది. నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టు అచ్చంగా తెలంగాణది కాదు. వారి కాంట్రిబ్యూషన్ ఇవ్వాలి. అసలు నీళ్లు తీసుకునే హెడ్ వర్క్స్ అది ఆంధ్రాలో పోయినటువంటి పరిస్థితి. అది పోలవరంలో మునిగిపోయేటువంటి పరిస్థితి. అటువంటప్పుడు అచ్చంగా మన రాష్ట్రంలో, మన కంట్రోల్‌లో ఉండాలి. తెలంగాణ వచ్చినప్పుడు తెలంగాణ సోయితో ఆలోచించాలి. ఖమ్మం జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలైన తిరుమలాయ పాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ముదిగొండ లాంటి మండలాలకు ఆనాటి రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌లో అవకాశం లేదు. ఖమ్మంలోని ప్రతి ఎకరానికి నీళ్లు రావాలి. కృష్ణాలో నీళ్లు రానప్పుడు, కృష్ణాలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు నాగార్జునసాగర్ ఎడమ కాలువలో భాగంగా ఉన్న ఖమ్మం జిల్లా చివరి ఆయకట్టుకు నీళ్లు రావడం లేదని ఆలోచించి గౌరవ ముఖ్యమంత్రి గారు మన కంట్రోల్ ఉండాలని చెప్పి, సీతమ్మ సాగర్ ప్రాజెక్టు, సీతమ్మసాగర్ బ్యారేజీని నిర్మించి ఇటు నాగార్జునసాగర్ ఎడమ కాలువను స్థిరీకరించడంతోపాటు, ఖమ్మం జిల్లాలోని కరవు ప్రాంతాలైన కూసుమంచి, తిరుమలాయ పాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ముదిగొండ లాంటి మండలాలకు సాగునీరు అందించడంతోపాటు ఖమ్మం జిల్లా పూర్తి అవసరాలు తీర్చేవిధంగా, ఖమ్మం జిల్లాలోని పాలేరును కూడా దీంతో లింక్ చేసే విధంగా ఆ జిల్లాలో రెండు పంటలను సస్యశ్యామలం చేసేవిధంగా ఈ ప్రాజెక్టును రీ-ఇంజనీరింగ్ చేసుకోవడం జరిగింది. అప్పుడు వారు పది పంపింగ్ స్టేషన్స్ పెట్టారు. పది చోట్ల మోటర్లు నడిస్తేనే నీళ్లు వచ్చే పరిస్థితి. సాంకేతికంగా ఇబ్బందులుంటాయి, నీళ్లు పారవు. అందుకే అందులో నాలుగు పంపింగ్ కేంద్రాలకు కూడా మనం తగ్గించుకోవడం జరిగింది. అందులో ఇంకొక ముఖ్యమైన పాయింట్ ఏమిటంటే, భట్టిగారు మంచిగా వినాలి. కిన్నెరసాని ప్రాజెక్టు అభయారణ్యం కోర్ జోన్‌లో ఉండేది. అభయారణ్యం కోర్ జోన్‌లో ఉంటే ఏమౌతుందంటే, అక్కడ పనులు చేయడానికి అంత సులభంగా అనుమతులు లభించవు.

6.50 సా. అభయారణ్యం కోర్ జోన్‌లో ఉంటే సుప్రీంకోర్టు అనుమతులు ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుని, కేంద్ర కేబినెట్ ఒప్పుకుని, సుప్రీంకోర్టు ఒప్పుకుంటేనే అక్కడ పనులు జరుగుతాయి. అది మొత్తంగా ఫారెస్టులో కిరికిరిలో ఇరుక్కుపోయింది కనుక, అభయారణ్యం కోర్ జోన్ నుంచి తప్పించి ఈరోజు సీతారామ ప్రాజెక్టుకు రీ-డిజైన్ చేసుకోవడం జరిగింది. నీటి కేటాయింపులు పెంచుకున్నాము, ఆరోజు 33 టీయంసీలు ఉంటే 72 టీయంసీలకు పెంచాము. దాదాపు ఆరు లక్షల ఎకరాలకుపైగా సాగునీటితోపాటు ఖమ్మం జిల్లాలో పారిశ్రామిక అవసరాలను, త్రాగునీటి అవసరాలను తీర్చే విధంగా, రెండు పంటలకు నీళ్లు ఇచ్చే విధంగా సీతారామ సాగర్ ప్రాజెక్టును మనం రూపకల్పన చేసుకోవడం జరిగింది. 33 నుంచి 70 TMC లకు అదేవిధంగా అడవి అభయారణ్యం కోర్ జోన్ నుంచి తప్పించే విధంగా మనం చేసుకున్నాము. మిగిలిపోయిన కరువు ప్రాంతాలను కవర్ చేసుకున్నాము. అదేవిధంగా ఎడమకాలువ ఆయకట్టుకు కూడా దీనిని లింకు చేసి కృష్ణాలో నీళ్లు లేకపోయినా రెండు పంటలకు నీళ్లు ఇచ్చే విధంగా, చిట్టచివరి భూములకు కూడా సరిపోయేంత నీళ్లు ఇచ్చే విధంగా దీనిని రూపకల్పన చేసుకున్నాము. ఈ విషయాలను వారు గమనించాలి. అప్పుడు 77 కిలోమీటర్ల పైపులైను ఉండేది. ఇప్పుడు కేవలం పైపులైనును ఎనిమిదన్నర కిలోమీటర్లకు తగ్గించుకోవడం జరిగింది. ఈ విధంగా ప్రాజెక్టును చక్కగా ఖమ్మం జిల్లా అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేయడం జరిగింది. మన కంట్రోల్ ఉండాలి, ఆంధ్రప్రదేశ్ ఎంత కిరికిరి పెడుతుందో చూస్తూనే ఉన్నాము. కాళ్లకు పెడితే మెడకు, మెడకు పెడితే కాళ్లకు పెట్టుకుంటూ రకరకాల చిక్కులను సృష్టిస్తోంది. అందువల్ల శాశ్వతంగా పంచాయతీలు ఉండకూడదు, ఖమ్మం జిల్లా ప్రజలు ఇబ్బంది పడకూడదు, ఖమ్మం జిల్లా శాశ్వత అవసరాలు తీరాలనే ఉద్దేశంతో టీఆర్‌యస్ ప్రభుత్వం రీ-డిజైనింగ్ చేసి ముందుకు తీసుకుపోయిందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ ఎంఐయం శాసనసభ్యులు ఏసీబీ కేసుల గురించి అడిగారు. 2019వ సంవత్సరంలో 194 కేసులు, 2020వ సంవత్సరంలో 94 కేసులు, 2021 వ సంవత్సరంలో 91 కేసులు, అసలు మొత్తము ఎన్ని కేసులైనాయి, ఎలాంటి చర్యలు ప్రభుత్వం తీసుకుందని అడిగారు. గత ఏడు సంవత్సరాలలో 1110 కేసులు నమోదైనాయి, వాటిలో 684 కేసుల్లో చార్జిషీటు వేయడం జరిగింది. 140 మంది దోషులుగా తేల్చింది. అదేవిధంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంటు 766 కోట్ల రూపాయల ట్యాక్స్ ఎవేజన్‌ను గుర్తించడం జరిగింది. ఇప్పటికే 467 కోట్ల రూపాయలు రికవరీ కూడా చేయడం జరిగిందని తమరి ద్వారా గౌరవ ఎంఐయం సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిగారు చెక్‌డ్యామ్ కమ్ బ్రిడ్జీలు నిర్మించాలని పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్లతో కో-ఆర్డినేట్ చేయాలని చెప్పారు. ఇప్పటికే ఆ కార్యక్రమం జరుగుతోంది. తప్పకుండా రాబోయే రోజుల్లో కూడా దానిని దృష్టిలో పెట్టుకుని చేస్తామని, అదేవిధంగా వరంగల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గురించి కూడా సభ దృష్టికి తీసుకువచ్చారు, ఈ విషయాన్ని నేను గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతానని తమరి ద్వారా సుదర్శన్‌రెడ్డిగారికి తెలియజేస్తూ, గౌరవ సభ్యులు ఇంత సవివరంగా వివరాలు చెప్పిన తరువాత కట్‌మోషన్స్ అన్ని కూడా విత్‌డ్రా చేసుకుని ఈ పద్దులను ఆమోదించాలని తమరి ద్వారా వారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER:- I request the Minister for Roads & Buildings, Legislative Affairs to give reply to the Demands for Grants.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, మనందరికి తెలుసు మంచి రోడ్డు అనేది ప్రగతికి చిహ్నం ఏ ప్రాంతంలోనైతే మంచి రోడ్ నెట్‌వర్కు ఉంటుందో ఆ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా ఆ ప్రాంతంలోని ప్రజల్లో నాగరికత కూడా పెరుగుతుందని మనకు తెలుసు. అందుకే గౌరవ

ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రోడ్ నెట్‌వర్క్ యొక్క పాలసీని తెలంగాణ రాష్ట్రానికి ఆపాదించుకుని, తెలంగాణ ప్రాంతంలోని ప్రతి గ్రామం నుండి మండలానికి తారు రోడ్డు ఉండాలని, ప్రతీ మండలం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ లైన్ తారు రోడ్డు ఉండాలని, ప్రతి జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు నాలుగు లైన్ల రహదారి ఉండాలని పాలసీగా పెట్టుకుని గత ఏడు సంవత్సరాలుగా రోడ్ల అభివృద్ధికోసం, వాటి నిర్వహణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రోడ్లు రెండు రకాలు ఒకటి స్టేట్ రోడ్డు, రెండవది జాతీయ రహదారి. తెలంగాణ రాష్ట్రంలో స్టేట్‌రోడ్డు 27,461 కి.మీలు ఉన్నది. ముప్పై జాతీయ రహదారులు ఉన్నాయి, వాటి పొడవు 4,983 కి.మీలు ఆ విధంగా మొత్తం రాష్ట్రంలో రోడ్లు విస్తరణ 32,444 కి.మీలు. నేను చెప్పిన స్టేట్‌రోడ్డు 27,461 కి.మీలు పొడవుల్లో, నాలుగు లైన్ల రోడ్ల పొడవు 1,029 కి.మీలు. అలాగే రెండు లైన్ల రోడ్లు 12,921 కి.మీలు, సింగిల్ లైను రోడ్లు 13,511 కి.మీలు. దయచేసి సభ్యులు గమనించాలని తమరి ద్వారా కోరుతున్నాను. ప్రస్తుతం ఉన్న 1,029 కి.మీలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గత 60 సంవత్సరాలుగా వేసిన నాలుగు లైన రోడ్ల పొడవు 669 కి.మీలు. కేవలం ఏడు సంవత్సరాల కాలంలో మనం 360 కి.మీలు నాలుగులైన్ల రహదారిని నిర్మించుకున్నాము. కేవలం ఏడు సంవత్సరాల కాలంలో దాదాపు 60 సంవత్సరాల కాలంలో వేసిన దానిలో యాభైశాతం రోడ్లు నిర్మించుకోవడం జరిగింది. రెండు లైన్ల రోడ్డు 12,921 కి.మీలు పొడవు ఉన్న దానిలో తెలంగాణ ఏర్పడక ముందు 60 సంవత్సరాల కాలంలో వేసిన మొత్తం రెండు లైన్ల పొడవు 6,712 కి.మీలు. తెలంగాణ వచ్చిన తరువాత కేవలం ఏడు సంవత్సరాల కాలంలో 6019 కి.మీల రెండు లైన్ల రోడ్డును నిర్మించుకున్నాము. అంటే 60 సంవత్సరాల కాలంలో ఎంతైతే వేయబడ్డాయో కేవలం ఏడు సంవత్సరాల కాలంలో అంతే సమానంగా రెండు లైన్ల రహదారిని నిర్మించుకున్నాము. దీనికి అదనంగా మనం జాతీయ రహదారికి ఇచ్చిన 2,525 కి.మీలు డబుల్ లైన్లనే ఇచ్చాము. అవి కూడా కలుపుకుంటే కేవలం ఏడు సంవత్సరాల కాలంలో 8,584 కి.మీలు రెండు లైన్ల రహదారులు గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రంలో నిర్మించారని తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. 60 సంవత్సరాల కాలంలో కేవలం 6712 కి.మీల రెండు లైన్ల రోడ్డు ఉంటే, ఏడు సంవత్సరాల కాలంలో 8,584 కి.మీలు రెండు లైన్ల రోడ్లు నిర్మించుకున్నాము. అయినా మా గౌరవ శాసన సభ్యులు మాపై ఇంకా డబుల్ లైన్ రోడ్లు కావాలని ప్రెజర్ పెడుతున్నారు. దయచేసి ఈ సంఖ్యను గమనించాలని సభ్యులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఈ ఏడు సంవత్సరాల కాలంలో మొత్తంగా రెండు లైన్లు, నాలుగు లైన్ల రోడ్లు కొత్త రోడ్ల నిర్మాణం కోసం రూ.13,030కోట్లతో 7360 కి.మీ.ల రోడ్లు వేసుకోవాలని మంజూరు చేసుకున్నాము. ఇప్పటికే 7,360 కి.మీటర్లలో 6319 కి.మీటర్ల డబుల్ లైన్ల రోడ్లు వేసుకున్నాము, మరొక 1346 కి.మీటర్ల రోడ్లు వేసుకోవాల్సి ఉంది. అలాగే బ్రిడ్జిలు కూడా చాలా విస్తృతంగా తీసుకోవడం జరిగింది. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు, అటురోడ్డు, ఇటురోడ్డు బాగానే వేస్తాము మధ్యలో బ్రిడ్జి బాగోలేకపోతే ఏదైన వరదలు వచ్చినప్పుడు ఆరోడ్డు కనెక్టివిటీ అంతా పోతుంది కాబట్టి బ్రిడ్జి ప్రధాన పాత్ర పోషిస్తుందని చెబుతుంటారు. అలాగే రూ.2,650 కోట్లతో 519 బ్రిడ్జిలు నిర్మించుకోవాలని మంజూరు చేసుకోవడం జరిగింది. దానిలో భాగంగా 391 బ్రిడ్జిలను పూర్తి చేసుకున్నాము. మరొక 125 వంతెనలు మిగిలి ఉన్నాయి. అవి పురోగతిలో ఉన్నాయి. పనులు జరుగుతున్నాయి. అలాగే 4,118 కోట్ల రూపాయలతో 13740 కి.మీటర్లు రెన్యూవల్ చేసుకోవాలని ఈరోజు వరకు నిర్ణయం తీసుకున్నాము. దాదాపు సగం బీటీ రోడ్లను రెన్యూవల్ చేసుకోవాలని దానిలో భాగంగా ఇప్పటికి 8,621 కి.మీటర్ల రెన్యూవల్ పనులు జరిగిపోయాయి.

7.00 రా. ఇరవై ఏడు వేల ఆర్ అండ్ బి రోడ్లలో మన ప్రభుత్వం వచ్చిన తరువాత 8వేలా 621 కిలోమీటర్ల లెంగ్త్ రోడ్లను రెన్యువల్ చేసుకున్నాము. అట్లాగే ఆర్‌ఓబి,

ఆర్‌యుబి, రైల్వే లైన్స్ విషయానికొస్తే 34 ఆర్‌ఓబి, ఆర్‌యుబిలను మంజూరు చేసుకొని 21 ఆర్‌ఓబి, ఆర్‌యుబి పనులు పూర్తి చేసుకున్నాము. ఇంకొక 13 ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. అలాగే సిఆర్‌ఎఫ్ పద్దు కింద 3వేలా 314 కోట్ల రూపాయలతో 2వేలా 998 కిలోమీటర్ల రోడ్లు వేసుకోవాలని, దాంట్లో 1969 కిలోమీటర్ల రోడ్లు వేసుకున్నాము, వీటికి 2వేలా 31 కోట్ల రూపాయలు ఖర్చయితే ఈ 1968 కిలోమీటర్లకోసం మనకు 1750 కోట్ల రూపాయలు మాత్రమే కేంద్రం నుంచి మనకు వచ్చాయి. మొత్తం 2వేలా 31 కోట్ల రూపాయల కాంట్రాక్టర్ల బిల్లులను చెల్లించడం జరిగింది. మనకు సిఆర్‌ఎఫ్ కింద కేంద్రం నుంచి మళ్లీ రీయింబర్స్ అవుతుంది. కానీ ఇప్పటివరకు మనకు కేంద్రం 1750 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చింది. ఇంకా మిగిలిన 280 కోట్ల రూపాయలు అంటే మనం కాంట్రాక్టర్లకు చెల్లించిన డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు రావాల్సి ఉన్నాయి. దీనికే సిఆర్‌ఎఫ్ మా స్కీం అని మన బిజెపి నాయకులు చెప్పుకుంటారు. ఇది వాళ్ల స్కీం కాదు, మనమే వేయిస్తాం, మనమే డబ్బులిస్తాం, మన రాష్ట్రం నుంచి పెట్రోల్, డీజిల్ మీద వచ్చిన సెస్‌ల మీద వాళ్లు మన రాష్ట్రానికి రీయింబర్స్ చేస్తారు. అన్ని రాష్ట్రాలకు చేసినట్లుగా మనకు కూడా చెయ్యాల్సి ఉన్నప్పటికీ దాంట్లో కూడా మొత్తం రీయింబర్స్ కాలేదు. ఇక్కడ కూడా రెండు, మూడు ముఖ్యమైన ఫిగర్స్‌ను గమనించాలి.

బ్రిడ్జీల గురించి నేను ఇందాక చెప్పినట్లుగా మన రాష్ట్రంలో నాలుగైదు మేజర్ రివర్స్ అంటే మానేరు, గోదావరి, ప్రాణహిత, మంజీర, క్రిష్ణా వంటివి ఉన్నాయి. అరవై సంవత్సరాల సమైక్య పాలనలో ఈ పెద్ద నదులపై మొత్తం పన్నెండు బ్రిడ్జీలు మాత్రమే ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గడచిన ఏడున్నర సంవత్సరాల కాలంలో మనం ఈ పెద్ద నదులపై మరొక పన్నెండు బ్రిడ్జీలను కట్టుకున్నామని సంతోషంగా సభకు తెలియజేస్తున్నాను.

అలాగే అరవై సంవత్సరాల సమైక్య పాలనలో మొత్తం 32 ఆర్‌ఓబి, ఆర్‌యుబిలు కట్టారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గడచిన ఏడున్నర సంవత్సరాల కాలంలో 34 ఆర్‌ఓబి, ఆర్‌యుబిలను మంజూరు చేసి పనులు కూడా జరుగుతున్నాయి. దాంట్లో ఇప్పటికే 21 పూర్తవగా ఇంకా పదమూడు ఆర్‌ఓబి, ఆర్‌యుబిలకు పనులు జరుగుతున్నాయి.

అట్లాగే రైల్వే లైన్స్‌కు సంబంధించి సహజంగా రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే డిపార్ట్‌మెంటుకు డబ్బులు ఇవ్వవు.కానీ మన తెలంగాణ రాష్ట్రానికి రెండు రైల్వేలైన్‌లు కావాలని అడిగితే వారికి వయబిలిటీ కాదని చెబితే అప్పుడు మన రాష్ట్రం నుంచి కాంట్రిబ్యూట్ చేస్తాం, పనులు చెయ్యమని చెప్పి అక్కన్నపేట – మెదక్ రైల్వేలైన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 563 కోట్ల రూపాయలను రైల్వే డిపార్ట్‌మెంటుకు ఇచ్చింది. జనరల్‌గా ఏ రాష్ట్రప్రభుత్వాలు రైల్వేలైన్‌ల కోసం రైల్వే డిపార్టుమెంటుకు డబ్బులివ్వరు. వారికి వయబిలిటీ లేదు కాబట్టి సదరు లైన్‌లను వెయ్యడానికి వీలుపడదని చెబితే గౌరవ ముఖ్యమంత్రి గారు మనకు చాలా ముఖ్యమైన రైల్వేలైన్ అవుతుంది కాబట్టి మన డబ్బులు పోయినా పరవాలేదు చేయించుకుందామని చెబితే మన డబ్బులిచ్చి ఆ లైన్‌లను వేయించుకుంటున్నాం, సదరు పనులు ఆల్‌మోస్ట్ పూర్తయ్యాయి.

అలాగే కొత్తగూడెం - సత్తుపల్లి రైల్వేలైన్‌కు సంబంధించి కూడా వారు వయబిలిటీ లేదని చెబితే ఏ సంస్థలోనైతే 51శాతం రాష్ట్రప్రభుత్వం వాటా ఉన్నదో ఆ సంస్థను ఒప్పించి సింగరేణి కాలరీస్ నుంచి 618 కోట్ల రూపాయలను రైల్వే డిపార్ట్‌మెంటుకు ఇచ్చి కొత్తగూడెం - సత్తుపల్లి రైల్వేలైన్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారు చేపిస్తున్నారని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం చెయ్యాల్సిన పనులు చెయ్యకపోగా, వాళ్ల కంట్రోల్‌లో ఉన్న రైల్వేలైన్‌లు వారు చెయ్యకపోగా ఉల్టా మన రాష్ట్రప్రభుత్వంతో డబ్బులు తీసుకున్న దుర్గతి కేంద్ర ప్రభుత్వం చర్యల వల్ల మనకు పట్టిందని బాధతో ఈ సభకు తెలియజేస్తున్నాను.

గడచిన ఏడున్నర సంవత్సరాల కాలంలో రోడ్లు, బ్రిడ్జీలు, ఆర్‌ఓబి, ఆర్‌యుబిలు, రూరల్ రోడ్లు మరియు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో రోడ్లు, బ్రిడ్జీల కోసం మొత్తం కలిపి ఎల్‌డబ్ల్యూలో కూడా 1370 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ఈ విధంగా మొత్తం కలిపి 16వేలా 68

కోట్ల రూపాయలు కేవలం రోడ్ల కోసం గడచిన ఏడున్నర సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఖర్చు చేశామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే నా డిపార్టుమెంటులో బిల్డింగ్ వింగ్ కూడా ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆలోచనల ప్రకారం వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో, వారి నిరంతర పర్యవేక్షణలో ఆర్ అండ్ బి డిపార్టుమెంటు గడచిన ఏడున్నర సంవత్సరాల కాలంలో అనేక కొత్త ఐకానిక్ బిల్డింగ్స్‌ను టేకప్ చేయగా దాంట్లో 70శాతం పనులు పూర్తయ్యాయి, అందులో ముఖ్యమైనవి మనందరికీ రోజూ కనిపించేవే ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో గౌరవ ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గాలలో క్యాంప్ ఆఫీసు కమ్ రెసిడెన్స్ ఉండాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకొని గౌరవ ఎమ్మెల్యేల ఐడెంటిటీని గుర్తించే విధంగా ఆ ఎమ్మెల్యే ఇన్‌స్టిట్యూషన్ విలువ పెంచడానికి ఒక ఇన్నోవేటివ్ డెసిషన్‌ను ముఖ్యమంత్రిగారు తీసుకొని 119 నియోజకవర్గాలలో అంటే హైదరాబాదు సిటీ కాకుండా 104 నియోజకవర్గాలలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులను కట్టుకోవాలని మొత్తం సుమారు అయిదు వేల స్క్వేర్ ఫీట్ల స్థలంలో ఒక్కొక్క ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులకు గాను 119 కోట్ల రూపాయలను మంజూరు చేసుకొని అన్నీ కలుపుకుంటే 7లక్షలా స్క్వేర్‌ఫీట్లు వస్తుంది. 104 నియోజకవర్గాలకు గాను 93 నియోజకవర్గాలలోని క్యాంపు ఆఫీసులు ఇప్పటికే పూర్తయ్యాయి.

అలాగే ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసు కాంప్లెక్సులు అంటే మనం కలెక్టరేట్‌లు అంటున్నాము. పది జిల్లాల తెలంగాణను కొత్తగా 33 జిల్లాలకు పెంచుకొని ప్రతి జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నాము.

7.10 రా. ఎందుకంటే, జిల్లా కేంద్రాలుగా చేసుకున్నాం. చిన్న జిల్లాలను చేసుకున్నాం. ప్రజల ముంగిటే పాలన ఉండాలనే ఉద్దేశ్యంతో చేసుకున్నాం. జిల్లా ప్రజలు జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కి వస్తే ప్రతి విభాగం ఎక్కడెక్కడో ఉంటే పని కోసం వచ్చిన వారు అన్ని విభాగాలకు తిరగాల్సి వస్తుందని చెప్పి ఈ రాష్ట్రప్రభుత్వంలో ఉన్న 35 విభాగాలు అన్ని కూడా ఒకటే గొడుగు కింద ఉండి, ప్రజలకు అన్ని విభాగాలు ఒకటే దగ్గర అందుబాటులో ఉండటానికి చాలా సౌకర్యవంతమైన Integrated District Office Complexes (IDOC) గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్మిస్తున్నారు.

ఇది Janagoan Integrated District Office Complex అట్లాగే నిజామాబాద్ కలెక్టర్ కాంప్లెక్స్ (వాటి చిత్రాలు సభలో చూపించడం జరిగింది). అట్లాగే ఎమ్మెల్యే క్వార్టర్స్ కూడా నిర్మించుకోవడం జరిగింది. ఈ ఐడిఒసి కాంప్లెక్స్‌లో అధికారులకు క్వార్టర్స్ కూడా నిర్మించడం జరిగింది. వాటిని కూడా నాలుగున్నర లక్షల చదరపు అడుగుల్లో నిర్మించుకున్నాం. అందులో రెండు లక్షల చదరపు అడుగుల నిర్మాణం పూర్తయింది. అట్లాగే రూ.57కోట్లతో లక్షన్నర చదరపు అడుగులతో నిర్మించడం జరుగుతోంది. అట్లాగే 22 Inspection Bungalows కూడా నిర్మించడం జరుగుతోంది. అందులో కూడా సగం పూర్తయ్యాయి.

అట్లాగే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనల మేరకు మా డిపార్ట్‌మెంట్ ద్వారా రాష్ట్రసచివాలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇది ఒక గొప్ప నిర్మాణం. అది ఏదో ఊరికే భవన నిర్మాణం జరుగుతోంది అన్నట్లు కాదు. ఇందులో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏమిటంటే, గతంలో సచివాలయ భవనాలు ఒకటే ప్రాంతంలో ఉన్నా కూడా వివిధ వేరు, వేరు భవనాలుగా ఉండేటివి. సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలంటే, అధికారులందరూ అంత తొందరగా కోఆర్డినేట్‌అయ్యేవారు కాదు. కాబట్టి, ఒకటే దగ్గర ఉండాలని చేస్తున్నాం. ఇంకో కొత్త innovative ఆలోచన ఏమిటంటే, ఎక్కడైతే మంత్రుల కార్యాలయం ఉంటుందో, ఆ మంత్రుల కార్యాలయాన్ని ఆనుకొని ఆ డిపార్ట్‌మెంట్ యొక్క కార్యదర్శి గారు ఉండాలి. ఆ కార్యదర్శి గారి కార్యాలయాన్ని ఆనుకొనే వారికి సంబంధించిన సచివాలయ సిబ్బంది ఉండాలి. అంటే, డిపార్ట్‌మెంట్, డిపార్ట్‌మెంట్ అంతా ఒకే దగ్గర ఉంటే పనులు సులభంగా చేసుకోవచ్చనే ముఖ్యమంత్రి గారి ఆలోచన ప్రకారంగా పనులు జరుగుతున్నాయి. ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం యొక్క ఆత్మ గౌరవానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది. అందులో అనుమానం ఏమీ లేదు. చాలా సౌకర్యవంతమైన అన్ని అధునాతనమైన

సౌకర్యాలతో మన రాష్ట్ర సచివాలయం నిర్మించబడుతోంది. దానికి సంబంధించిన structure work నిన్నటికే పూర్తయిపోయింది. ఆ డూమ్స్ ఒకటి కాకుండా మొత్తం ఎనిమిది స్లాబుల పనులు పూర్తయ్యాయి. దీని elevations, materials అన్నీ గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంపిక చేసినవే. ఈ భవనం మొత్తం ఏడు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడుతోంది. దీనిని కూడా తొందరలోనే పూర్తి చేసుకుంటాం. అట్లాగే గౌరవ శాసనసభ్యులు నివసించేటువంటి ఎమ్మెల్యే క్వార్టర్స్ ఎనిమిది లక్షల చదరపు అడుగుల్లో రూ.166 కోట్లతో నిర్మించాం.

అలాగే Centre for Dalit Studies అని చెప్పి ఒక భవనాన్ని నిర్మిస్తున్నాం. అది కూడా పూర్తయింది. దళిత బిడ్డల వికాసానికి, ఒక మంచి విద్యా కేంద్రం ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావించి శ్రీ మల్లెపల్లి లక్ష్మయ్య గారి ఆధ్వర్యంలో నిర్మించబడుతోంది. దీనిని composite structures తో నిర్మించాం. హైదరాబాద్‌లో దీనికి కూడా ఒక మంచి పేరు వస్తుంది. దీనిని కూడా రూ.26కోట్లతో, 67,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించడం జరిగింది.

అధ్యక్షా, అలాగే మనందరికీ తెలుసు, ముఖ్యమంత్రి గారు ఆనాటి ఉద్యమ కారుడు కేసీఆర్ గారి ఆధ్వర్యంలో జరిగిన 14 సంవత్సరాల నిరంతర పోరాటంలో రాష్ట్రం సాధించుకునే క్రమంలో కొందరు యువకులు ఆత్మ బలిదానం చేసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వారు సోపానాలుగా మారారు. అందుకే, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన ప్రకారం వారి బలిదానాల స్ఫూర్తి నిరంతరం హైదరాబాద్ నడిబొడ్డులో ఒక జ్వాలా లాగా ఎప్పుడూ వెలుగుతూనే ఉండాలనే ఉద్దేశ్యంతో బ్రహ్మాండమైన అమరవీరులు స్మారక చిహ్నం నిర్మించాలని వారు దానికి కూడా శ్రీకారం చుట్టారు. దీనిని కూడా ఇంకొక నాలుగైదు మాసాల్లో పూర్తి చేస్తాం. అమరవీరుల స్థూపాన్ని జ్వలించే దీపం ఆకారంలో (జ్వలించే దీపం ఆకారం చిత్రాలు చూపించడం జరిగింది) లుంబిని పార్క్ పక్కనే నిర్మిస్తున్నాం. దీనిని దాదాపు రూ.177 కోట్లతో, 2,80,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించడం జరుగుతోంది. ఇది కూడా మన రాష్ట్రానికి ఒక ఐకానిక్ బిల్డింగ్ అవుతుంది. ఇటువంటి భవనాలు ప్రపంచంలో రెండే రెండు ఉన్నాయి. ఒకటి అమెరికాలో, మరొకటి దుబాయ్‌లో ఉంది. మూడో భవనం మన హైదరాబాద్‌లో తయారవుతుంది. ఈ భవనంలో వాడుతున్న మెటీరియల్ అంతా కూడా జర్మన్ దేశానిది. ఇక్కడి ఇండియాలో ఏ కంపెనీ కూడా దీనిని చేయజాలదు. ఇందులో ఎక్కడా జాయింట్ లేకుండా మొత్తం స్టెయిన్‌లెస్ స్టీల్‌తో దీపం ఆకారంలో చుట్టబడుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యం ప్రకారం ఎవరైనా బయటి దేశాల ప్రముఖులెవరైనా గానీ, మన దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రముఖులెవరైనా గానీ మన రాష్ట్రాన్ని సందర్శించడానికి వచ్చినప్పుడు వారు రాగానే మొదలు తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించి తదుపరి వారి కార్యక్రమాలు చేసుకునే విధంగా ఉండాలని వారు ఆలోచిస్తున్నారు. మన దేశానికి ఇతర దేశాల ప్రముఖులు ఎవరైనా వచ్చినప్పుడు ఢిల్లీలోని బాపుఘాట్‌కు ఎలాగైతే వెళుతారో అలా ఉండాలని, కొంత సమయం తీసుకున్నా సరే, చాలా గొప్పగా నిర్మించాలని మాకు ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చారు. ఎక్కడా కూడా రాజీ పడకుండా, నాణ్యతా లోపాలు లేకుండా ఒకటికి నాలుగుసార్లు ఆలోచన చేసి, ఎక్స్‌ప్లోర్ చేసి నేనే స్వయంగా దగ్గరుండి ప్రతిదీ కూడా చూసుకొంటూ రూపుదిద్దుతున్నామని సవినయంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అలాగే రూ.15కోట్లతో, 30,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక ప్రెస్ అకాడమీ భవన నిర్మాణాన్ని కూడా చేపడుతున్నాం. రోడ్లు మరియు భవనాల శాఖనే కాకుండా మేము ఇతర శాఖలకు కూడా పని చేస్తున్నాం. దాంట్లో భాగంగా హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన Police Command Control Building ని నిర్మిస్తున్నాము. పాశ్చాత్య అభివృద్ధి చెందిన దేశాల్లో ఎలాగైతే ఆ రాష్ట్రం మొత్తాన్ని ఒకే దగ్గర పరిశీలించవచ్చో అటువంటి సాంకేతికతతో కూడిన ఒక ఐకానిక్ బిల్డింగ్‌ను నిర్మించాలని ఈ భవన నిర్మాణాన్ని ప్రారంభించాం.

7.20 రా. దేశంలో ఎక్కడా కూడా ఇటువంటి పోలీస్ కమాండ్ కంట్రోల్ భవనం లేదు. దాదాపు 6,00,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, రూ.585కోట్లతో రూపుదిద్దుకుంటుంది. దుబాయ్‌లోని బుర్జు ఖలీఫాలో ఎలా అయితే పైన అంతస్తులో నిల్చొని చూస్తే దుబాయ్ అంతా కనిపిస్తుందో, పారిస్‌లోని ఈఫిల్ టవర్ ఎలా అయితే ఉంటుందో అలా ఈ కమాండ్ కంట్రోల్ భవనం ఉంటుందని అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. దీని పైనుంచి చూస్తే హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ అంతా కనిపిస్తుంది. విపత్తు నిర్వహణ (Disaster Management)ను మరియు శాంతి–భద్రతలను కూడా మొత్తం ఇక్కడినుండే పరిశీలించే విధంగా ఈ భవనం రూపుదిద్దుకుంటుంది. అలాగే కొన్ని కోర్టు భవనాలను కూడా మా రోడ్లు, భవనాల శాఖ నిర్మిస్తుంది. నెక్లెస్ రోడ్డు ప్రాంతంలో డా.బి.ఆర్. అంబేద్కర్ గౌరవార్థం, 125 అడుగుల ఎత్తులో అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించుకుంటున్నాం. దీని పనులు కూడా చాలా వేగంగా నడుస్తున్నాయి. ఈ విగ్రహానికి ఒకవైపు రాష్ట్ర సచివాలయం మరోవైపు లుంబినీ పార్క్ ఉంటుంది. దీని పనులు కూడా తొందరలోనే పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

అట్లాగే ఓల్డ్ సిటీలో జావేద్ నిజామియా ఆడిటోరియం నిర్మాణం కూడా పూర్తి అయిపోయింది, ప్రారంభోత్సవానికిసిద్ధంగా ఉంది. దీనిని రూ.14.65కోట్లతో నిర్మిస్తున్నాం. దాదాపు 500 మంది కెపాసిటీతో ఉంటుంది ఈ ఆడిటోరియం. దీనిని తొందరలోనే గౌరవ ముఖ్యమంత్రి గారితో ప్రారంభించుకోవడం జరుగుతుంది. అనీసుల్‌గుర్బా అని ఒక అనాథ శరణాలయాన్ని పునర్ నిర్మిస్తున్నాం. దీనిని కూడా తొందరలోనే పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇటువంటి ఐకానిక్ భవనాలే కాకుండా యాదాద్రి దేవాలయం నిర్మాణంలో కూడా రోడ్లు, భవనాల శాఖ పనిచేస్తుంది. అక్కడ నిర్మిస్తున్నటువంటి టెంపుల్ సిటీ గానీ, ప్రెసిడెన్షియల్ సూట్స్ గానీ, కళ్యాణకట్ట, పుష్కరిణీ అలాగే దానికి అనుగుణంగా నిర్మిస్తున్నటువంటి భవనాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ రోడ్లు, భవనాల శాఖనే నిర్మిస్తుంది.

అలాగే 5 నర్సింగ్ కళాశాలలు, 8 మెడికల్ కళాశాలలు, నాలుగు సూపర్ స్పెషాలటీ ఆసుపత్రులు అలాగే వరంగల్‌లో నిర్మిస్తున్నటువంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వీటన్నింటిని కూడా రోడ్లు, భవనాల శాఖనే నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశాలిచ్చారు. వీటన్నింటి నిర్మాణ స్థలం దాదాపు కోటి చదరపు అడుగులు ఉంటుంది. ఇప్పటికే ఈ 7 సంవత్సరాల కాలంలో రూ.1500 కోట్లు కేవలం భవనాల నిర్మాణం కోసమే ఖర్చు చేయడం జరిగింది. ఇంత పెద్ద నిధులు భవన నిర్మాణాల కోసం గతంలో ఎప్పుడూ ఖర్చు చేయలేదు. తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం Non-Residential – 11.73 Lakh Sq. ft. area, Residential – 18.7 Lakh Sq. ft. area, Total is 30,43,000 Sq. ft. area గల భవనాలు రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ఉండేవి. అట్లాగే, తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఈ 7 సంవత్సరాల కాలంలో 80 Lakh Sq. ft. విస్తీర్ణం గల భవనాలను, ఇప్పుడు నేను వివరించినటువంటివి నిర్మించుకోవడం జరిగింది. తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం దాదాపు మొత్తం 30 Lakh Sq. ft. విస్తీర్ణం గల భవనాలు ఉంటే, తెలంగాణ ఆవిర్భావం అనంతరం కేవలం ఏడు సంవత్సరాల కాలంలో 80 Lakh Sq. ft. విస్తీర్ణం గల భవనాలను నిర్మించుకోవడం జరిగింది. ఈ 80 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం గల భవనాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇంకా నిర్మాణంలో ఉన్నవి నేను చెప్పలేదు. పూర్తయినవే చెబుతున్నాను. కొన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాలు, సచివాలయ భవనం ఇవన్నీ ఇంకా ఇందులో కలపలేదు. ఇలా, పాతవి మరియు మేము నిర్మించినటువంటివి మొత్తం కలిపితే 1.12 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణం గల భవనాలు రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ఉన్నాయని చెప్పి మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మరో ఆరు మాసాల కాలంలో ఈ ఫిగర్ కోటి యాభై లక్షలకు చేరవచ్చని అంచనా. ఈ సందర్భంగా మా రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి గారిని, ఈఎన్‌సి శ్రీ గణపతి రెడ్డి గారిని మరియు వారి సిబ్బందిని అందరినీ నేను సవినయంగా అభినందిస్తున్నాను. ఏడు సంవత్సరాల కాలంలో కోటి యాభై లక్షల చదరపు అడుగుల

విస్తీర్ణాన్ని ఒక ప్రభుత్వ శాఖ నిర్మించడమంటే మామూలు విషయం కాదు. I really congratulate them. ఇంత పెద్ద నిర్మాణాలు ప్రభుత్వం చేయగలదా అని ఒకానొక సందర్భంలో మేము భయపడితే గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ధైర్యం చెప్పి ఎందుకు చేయలేమని వారే అన్నింటి డిజైన్స్ ఫైనల్ చేసి మమ్మల్ని ప్రోత్సహించడంతో ఇంత పెద్ద నిర్మాణాలు కట్టగలిగామని చెప్పడంలో నాకు ఏమాత్రం సంశయం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం తెలంగాణ ప్రాంతంలో జాతీయ రహదారుల పొడవు 2,511కిలోమీటర్లు. ఇందులో డెన్సిటీ అని ఉంటుంది. ఇలా తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం ఈ 2,511కిలోమీటర్లు ఉన్నప్పుడు National Average Density is 3.6 Kilo Meters per 100 Sq. Meters. అలాగే State Average is 2.2 Kilo Meters per 100 Sq. Meters. అంటే, 3.6 నేషనల్ యావరేజ్ ఉంటే, మన యావరేజ్ 2.2 యావరేజ్ రేటు మాత్రమే ఉండేది. గౌరవ ముఖ్యమంత్రి గారు అది గమనించి, వారు ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా ఈ జాతీయ రహదారుల విస్తీర్ణం మనదగ్గర పెంచుకోవాలని అక్కడున్నటువంటి కేంద్ర మంత్రులను కలిసేవారు. అప్పుడు మన దగ్గర ఉన్నటువంటి రోడ్లు, భవనాల శాఖ మంత్రి అలాగే ఇప్పుడు నేను మరియు మా రోడ్లు, భవనాల శాఖ సిబ్బంది, ఖచ్చితంగా జాతీయ రహదారుల యావరేజ్ పెంచుకోవాలని ఒక ప్రత్యేక శ్రద్ధ కనబరచడం జరిగింది. ఇందులో కేంద్ర మంత్రి వర్యులు శ్రీ నితిన్ గడ్కరీ గారు కూడా చాలా పాజిటీవ్‌గా రెస్పాండ్ అయినందుకు ఈ సభనుండి నేను వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారు కూడా చాలా పాజిటీవ్‌గా స్పందించి, గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రతి మాటను గౌరవించి ఎప్పుడు కూడా ఆయన గౌరవ ముఖ్యమంత్రి గారిని ఖాళీ చేతులతో పంపలేదు. 3.6 జాతీయ యావరేజ్‌లో, మా రాష్ట్ర యావరేజ్ 2.2 మాత్రమే ఉంది. ఇలా ఉంటే మా రాష్ట్రం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందని, మా రాష్ట్ర యావరేజ్ కూడా జాతీయ యావరేజ్‌తో సమానంగా ఉండాలని కేంద్ర మంత్రివర్యులను ఒప్పించడం జరిగింది. నాకు తెలిసి ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర మంత్రి వర్యులు గడ్కరీ గారిని దాదాపు ఒక 15సార్లు కలిసి ఈరోజు 2511 కిలోమీటర్లు ఉన్న మన తెలంగాణ నేషనల్ హైవేల పొడవును 4,983 కిలోమీటర్లు చేసుకోగలిగాము. ఈ ఏడు సంవత్సరాల కాలంలో అదనంగా 2472 నేషనల్ హై వేలను మనము నోటిఫై చేసుకోగలిగాము.

7.30 రా. ఇదొక మంచి శుభ పరిణామం. ఇదొక అభివృద్ధి చిహ్నంగా నేను భావిస్తున్నాను. డెఫినెట్‌గా ఈ క్రెడిట్ మొత్తం గౌరవ కేసీఆర్‌గారికే ఇవ్వాలి. తరువాత కేంద్ర మంత్రి గడ్కరీగారికి. ఇంత మంచిగా మనం నేషనల్ హైవేస్‌ను సాధించుకున్నాము. అయితే ఇప్పుడు 4983 కి.మీటర్ల నేషనల్ హైవే లెంత్‌లో, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు 2,720 కి.మీటర్లు చూస్తుంది. మన స్టేట్ ఆర్ అండ్ బి డిపార్టుమెంటు 2,2,63 కి.మీటర్లు నేషనల్ హైవేస్‌ను నిర్వహించడం జరుగుతుంది. ఇలా రోడ్ల విషయంలో మనం ముందుకుపోతున్నాము. రోడ్లు, బిల్డింగులు ఏతావాతా మా ఆర్ అండ్ బి డిపార్టుమెంటు కలిపి మొత్తం రూ.17,500 కోట్లు ఈ ఏడు సంవత్సరాల కాలంలో ఖర్చుపెట్టుకోగలిగామని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.

గత సంవత్సరం నుండి కొద్దిగా తక్కువ ఖర్చు పెడుతున్నాము. కరోనా వల్ల మనకు కొంత ఎఫెక్టు వచ్చింది. గౌరవ సభ్యులు కూడా దానిని అర్థం చేసుకున్నారు. ఇప్పుడు కూడా మా పరిస్థితిని కొంచెం అర్థం చేసుకోండి. గత సంవత్సరం కంటే కొంత బెటర్‌గా ఉంటావని అనుకుంటున్నాను.

అయితే ఇక బడ్జెట్‌లోకి వెళితే, ఈ సంవత్సరం రూ.7,810.18 కోట్లు కేటాయించుకున్నాము. దీనిలో నాన్–ప్లాన్ క్రింద రూ. 2,449.52 కోట్లు, అంటే ఇందులో ఎస్టాబ్లిష్‌మెంటు, శాలరీస్, రీపేమెంట్ ఆఫ్ లోన్స్, బిల్డింగ్ మెయిన్‌టెనెన్స్, రోడ్ మెయిన్‌టెనెన్స్ వంటి అంశాలు ఉంటాయి. ఇందులో రూ.1584 కోట్లు స్టేట్ రోడ్ మెయిన్‌టెనెన్స్ క్రింద గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చారు.

రోడ్ మెయిన్‌టెనెన్స్ మరియు రెన్యువల్స్‌కి ఇబ్బంది ఏమీ లేదు అధ్యక్షా. బాగానే ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు పోయినసారి కంటే ఎక్కువనే ఇచ్చారు.

ప్లాన్ క్రింద చూసినట్లయితే రూ.5,365.58 కోట్లు పెట్టుకున్నాము. దీనిలో స్టేట్ రోడ్లకు వచ్చి రూ.2,012 కోట్లు, బిల్డింగ్స్‌కి రూ.2,015 కోట్లు. ఈ బిల్డింగ్స్‌లో మళ్లీ రూ.400 కోట్లు సెక్రటేరియట్ నిర్మాణం కొరకు, రూ.500 కోట్లు జరుగుతున్న కలెక్టరేట్లు మరియు కొత్త కలెక్టరేట్ల నిర్మాణం కొరకు, రూ.100 కోట్లు కళాభారతి, అమరవీరుల స్మారక స్థూపం కొరకు, రూ.100 కోట్లు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులు, గెస్ట్‌హౌసెస్, ఇంకా ఏమైనా మిగిలి ఉంటే వాటికి, రూ.500 కోట్లు రీజినల్ రింగ్ రోడ్లకు, భూ సేకరణకు ప్రొవిజన్ పెట్టుకున్నాము. రూ.525 కోట్లు రైల్వేస్, ఆర్ఓబీలు, ఆర్‌యుబీలు, రూ.500 కోట్లు ఎల్.డబ్ల్యు.కి, రూ.200 కోట్లు రూరల్ రోడ్లకి, రూ.100 కోట్లు పీపీపి ప్రాజెక్టులకు ఇట్లా ఈ రకంగా మొత్తంగా రూ.7,810.18 కోట్ల బడ్జెట్ పెట్టుకున్నాం అధ్యక్షా.

ఇంతకుముందు నేను చెప్పినట్లు రూ.17,568 కోట్ల రూపాయలు గత ఏడు, ఏడున్నర సంవత్సరాల కాలంలో మన ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ నుండి రోడ్లకి, బిల్డింగ్స్‌కి అన్నిటికీ కలిపి ఖర్చుపెట్టాము. బిల్లుల చెల్లింపులు కూడా జరిగిపోయాయి, We have spent. Expenditure book అయిపోయింది. కాగా ఇప్పుడు బిల్స్ పెండింగ్ ఉన్నది కేవలం రూ.600 కోట్లు మాత్రమే. అంటే మేము ఇచ్చిన దానికంటే, బిల్స్ పెండింగ్ ఉన్నది లెక్క తీస్తే కేవలం మూడు పర్సెంటే మన బిల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. ఇందాక రాజగోపాల్‌రెడ్డిగారు ఒక మాట అన్నారు కాబట్టి నేను ఇదంతా చెప్పాల్సి వస్తున్నది.

ఆర్ అండ్ బి పద్దు లోనే డబుల్ బెడ్రూం ఇళ్ల పథకం కలిసి ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు పేదల కోసం తీసుకున్న ఇంకొక సాహసోపేతమైన కార్యక్రమం ఈ డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకం. పేదలు కూడా గౌరవంగా జీవనం కొనసాగించడానికి, వారికి రెండు పడకగదులతో, ఒక కిచెన్, హాలు, టాయ్‌లెట్‌తో కూడిన ఇంట్లో ఉండాలి, ఇల్లు, జాగా లేని కడు పేదలకు ఇటువంటి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని చెప్పి ఒక నోబుల్ కాజ్ తీసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 560 ఎస్ఎఫ్‌టీతో కట్టాలని ఈ ప్రాజెక్టుని చేపట్టాము. గ్రామాలలో అయితే దీని వ్యయం రూ.5.04 లక్షలు, మున్సిపాలిటీల్లో అయితే రూ.5.30 లక్షలు, జీహెచ్ఎంసీలో అయితే రూ.7 లక్షల నుండి 7.90 లక్షల వరకు ఒక్కొక్క ఇంటి మీద ఖర్చు పెట్టాలని నిర్ణయం తీసుకుని మొత్తం 2,91,057 ఇళ్ల నిర్మాణం కొరకు రూ.19,126 కోట్లు మంజూరు చేసుకున్నాము. మంజూరు చేసుకున్న ఇళ్లలో ఇప్పటికి 2,29,529 ఇళ్లు ఇప్పటికే మొదలు పెట్టుకున్నాము. దీనిలో 1,09,589 ఇళ్లు వంద శాతం నిర్మాణం పూర్తయింది. 69,766 ఇళ్లు తొంభై శాతం పూర్తయినాయి. 49,174 ఇళ్ల నిర్మాణం పురోగతిలో ఉన్నాయి.

62,528 ఇళ్లు ఇంకా స్టార్ట్ కాలేదు. ఇప్పటికి స్టార్ట్ అయినటువంటి 2,29,529 ఇళ్లకు గాను ఖర్చుపెట్టిన మొత్తం రూ. 10,773 కోట్లు. అంటే కాంట్రాక్టర్లకు బిల్స్ ఇచ్చేశాము. ఇందులో ఇంకొక్క విషయం మనందరికి తెలవాలి. కేంద్ర ప్రభుత్వం కూడా పేదలకు ఇళ్ల నిర్మాణం కొరకు సంకల్పం చేయడం జరిగింది. ప్రైమ్ మినిస్టర్ ఆవాస్ యోజన, రోజ్‌గార్ అని పిఎంఏవై, ఇందులో రూరల్ అండ్ అర్బన్ పిఎంఏవై పేరు మీద టేకప్ చేసింది. మనమేమో ఐదు లక్షల నాలుగువేల రూపాయలతో కట్టాలని నిర్ణయం చేసుకున్నాం, రూరల్‌లో. వాళ్లు ఒక ఇంటికి డెబ్బై రెండు వేల రూపాయల ఖర్చుతో అన్ని రాష్ట్రాల్లో కడుతున్నారు. అయితే మనం కూడా ఈ డెబ్బై రెండు వేల రూపాయలను, ఐదు లక్షల నాలుగు వేల రూపాయలతో ఇంటిగ్రేట్ చేసుకుని, ఈ స్కీంని కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నాము.

అట్లనే పిఎంఏవై అర్బన్ క్రింద పట్టణాల్లో వాళ్లు లక్షన్నర రూపాయలు ఇస్తున్నారు. మనం అయితే రూ. 5.30 లక్షలు, ఏడు లక్షలు, ఏడు లక్షల డెబ్బై వేల రూపాయలు, ఏడు లక్షల తొంభై వేల రూపాయలతో మనం ఒక ఇల్లు కడుతున్నాము. దానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న లక్షా, యాభై వేల రూపాయలను ఇంటిగ్రేట్ చేసుకుంటున్నాము. అంటే

కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది ఎంత? ఐదు లక్షల నాలుగు వేలల్లో డెబ్బై వేల రూపాయలు, ఐదు లక్షల ముప్పైవేలు, జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చే ఏడు లక్షల ముప్పై వేల రూపాయల ఇళ్లలో వాళ్లు ఇచ్చేది లక్షా యాభై వేల రూపాయలు. దాన్ని మన దానితో ఇంటిగ్రేట్ చేసుకుని, కట్టుకుందాం అని ఆలోచన చేసినాము. కొంత బిగినయింది.

అయితే, ఈ సందర్భంగా కొన్ని వాస్తవాలు మనకు తెలవాలి. సభ ద్వారా సభ్యులకు, అలాగే రాష్ట్ర ప్రజలకు. ఇప్పుడు మొత్తం స్టార్ట్ అయిన ఇళ్లు 2.28 లక్షలు. అందులో రూరల్‌లో 70,866 ఇళ్లు స్టార్ట్ అయినాయి. అంటే ఈ 70,866 ఇళ్లకు మనకు రూ.72 వేల చొప్పున మనకు కేంద్ర ప్రభుత్వం నుండి రావాలి. అంటే మొత్తం రూ.510 కోట్లు మనకు కేంద్రం నుండి రావాలి. రూరల్‌లో కట్టే ఇళ్లకు. మనం స్టార్ట్ చేసిన ఇళ్లకే. స్టార్ట్ కాని ఇళ్లకు అడగడం లేదు. ఇప్పటికి మనకు కేంద్రం నుండి వచ్చింది రూ.190 కోట్లు మాత్రమే అధ్యక్షా. రూ.510 కోట్లు రావలసి ఉండగా, ఏదీ ఇంటికి ఆ రూ.72 వేల చొప్పున ఇచ్చేదానికే. కాని వాళ్లిచ్చింది రూ.190 కోట్లే ఇప్పటికి.

అట్లనే అర్బన్‌లో వాళ్లు ఒక్కొక్క ఇంటికి లక్షా, యాభై వేల రూపాయల చొప్పున ఇవ్వాలి. మనం అర్బన్‌లో 1,57,669 ఇళ్లు స్టార్ట్ చేశాము. అంటే వాళ్లు ఈ ఇళ్లకు లక్షన్నర రూపాయల చొప్పున ఇస్తే, మనకు ఇవ్వాల్సింది రూ.2,365 కోట్లు.

7.40 రా. రూ.1,120కోట్లు వాళ్లు ఇచ్చారు. వాళ్లు మనకు ఇచ్చే 15శాతం కాంట్రిబ్యూషన్ కూడా సగం కంటే తక్కువగానే ఉన్నది. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం సతాయిస్తున్నది. మనం ఖర్చు చేసిన దాంట్లో వాళ్లు ఎంత ఇచ్చారనే ఒక లెక్క చూస్తే మనం ఇప్పటికీ రూ.10773కోట్లు కాంట్రాక్టర్లకు బిల్స్ పే చేశాము. నేను ఇప్పుడు రెండు లెక్కలు చెప్పానుకదా, దాంట్లో కేంద్రప్రభుత్వం మొత్తం రూ.1311కోట్లు ఇచ్చింది. అంటే మనం ఖర్చు చేసినదాంట్లో వాళ్లు 12శాతం ఇచ్చారు. కేంద్రప్రభుత్వం ప్రైమ్‌మినిస్టర్ ఆవాస్ యోజన మొత్తం మనకేమి ఇవ్వలేదు. దేశం మొత్తం ఆ స్కీమ్ పెట్టారు. దాన్ని ఇంటిగ్రేట్ చేసుకున్నాము. అందులో భాగంగా మనకు 12శాతం మాత్రమే వచ్చింది. దీనికే వాళ్లు ఇండ్లు మేము కట్టిస్తున్నాము. లేదా మేము డబ్బులు పంపిస్తున్నామని, కేసీఆర్ ఇండ్ల పైసలు దేనికో వాడుతున్నారని అంటారు. వాళ్లు రూ.1300 కోట్లు పంపించారు. మనం పెట్టింది రూ.10773కోట్లు. ఎవరు కట్టిస్తున్నారు, ఎవరు పైసలు పంపించారు దయచేసి ఆలోచన చేయాలి. ఈ విధంగా మనం రూ.10773కోట్లు ఖర్చుపెడితే కేంద్ర ప్రభుత్వం నుంచి పిఎమ్ఏవై రూరల్, పిఎమ్ఏవై అర్బన్ క్రింద వాళ్లు కేవలం పదమూడు వందల పదకొండు కోట్లు మాత్రమే ఇస్తున్నారు. అంటే మనం పెట్టిన ఖర్చులో అది 12శాతం మాత్రమే అని గౌరవ సభ్యులకు, రాష్ట్రప్రజలకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఈ ప్రోగ్రామ్‌లో ఇతర రాష్ట్రాలకు సుమారు లక్షా యాభై వేల కోట్లు ఇవ్వాల్సిందే మనకే ఇవ్వడం లేదు. డిండిగల్‌లో ఒకే చోట 3996 ఇండ్లు, కొల్లూరులో 2052ఇండ్లు పూర్తి చేసుకొన్నాము. మరొకటి పెద్దది కొల్లూరులో 15600 ఇండ్లకు సంబంధించి త్వరలోనే ముఖ్యమంత్రిగారు ఇనాగరేట్ చేస్తారు. అప్పుడు స్వయంగా భట్టిగారిని, శ్రీధర్‌బాబుగారిని, సీతక్కని అందరిని తీసుకెళుతాము. మోస్తేకానీ ఆ బరువు ఎంత ఉంటుందో తెలియదు. అంత పెద్ద ప్రాజెక్టు భుజాల మీద వేసుకుని ఎన్ని కష్టాలు వచ్చినా వెనుకకు పోకుండా అన్న మాట నిలబెట్టుకున్నాము. మన రాష్ట్రంలో కట్టే ఒక ఇండ్లు గతంలో వారు కట్టిన ఏడు ఇండ్లతో సమానం. మేము రెండు లక్షల ఇండ్లు కట్టామంటే వాళ్ల సమయంలో పధ్నాలుగు ఇండ్లు కట్టినట్లు లెక్క. బాలాపూర్ రంగారెడ్డిలో ఆక్యుపై అయ్యాయి. తమరి దగ్గర కూడా చాలా ఆక్యుపై అయ్యాయి. మీరు మా అందరికి ఐకాన్. రాష్ట్రంలోనే ఎక్కువగా రెండు పడకల గది ఇండ్లను మీ బాన్సువాడ నియోజకవర్గంలోనే కట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో కంటే మీ నియోజకవర్గంలోనే ఎక్కువగా కట్టారు. ఇంత మాసివ్‌గా పేదల కోసం క్వాలిటీగా కడుతున్నాము. హ్యాజ్ నెంబర్స్‌లో వందశాతం సబ్సిడితో, పేదల మీద రూపాయి ఖర్చు లేకుండా కడుతున్నాము. మన రాష్ట్రానికి అవార్డులు కూడా వస్తున్నాయి. ఈ అవార్డులు కూడా ఎవరో ఇవ్వలేదు.

రాష్ట్రానికి ఫండింగ్ ఏజెన్సీ అయిన హడ్కో నుంచి లోన్ తీసుకుంటున్నాము. మాకు లోన్ ఇచ్చిన వాళ్లే మీరు చాలా బాగా కడుతున్నారని, మన రాష్ట్రప్రభుత్వానికి హడ్కో వాళ్లు మూడు అవార్డులు ఇచ్చారు.

ప్రైమ్‌మినిస్టర్ ఆవాస్ యోజన వాళ్లు కూడా మీరు చాలాబాగా కడుతున్నారని ఒక అవార్డు ఇచ్చారు. అవార్డులు ఇస్తున్నారు కానీ నిధులు మాత్రం ఇవ్వడం లేదు. కేంద్రప్రభుత్వ సంస్థలు మనం మంచిగా చేస్తున్నామని మెచ్చుకుంటున్నారు. భుజం తడుతున్నారు. అన్ని చేస్తున్నారు కానీ నిధులు మాత్రం ఇవ్వడం లేదు. ఈ విషయాన్ని తమరి ద్వారా రాష్ట్రప్రజలకు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో నలుగురు ఎంపిలు, కేంద్ర మంత్రి ఉన్నారు. ఏదో డబ్బాలో రాళ్లు వేసినట్లు గడగడ అని అరవడం తప్పితే రాష్ట్రానికి పనికివచ్చే పనులు చేయాల్సిందిగా మీ ద్వారా వాళ్లకు తెలియజేస్తున్నాను. హౌసింగ్ ప్రోగామ్‌లో మనం చేస్తున్న దాని వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. మన ప్రభుత్వం లక్షా డెబ్బై తొమ్మిది వేల ఇండ్లు ఆల్‌మోస్ట్ పూర్తి చేయబోతున్నది. రెండు లక్షల ఇరవై ఎనిమిది వేల ఇండ్లు మొదలుపెట్టాము. రెండు లక్షల ఇరవై ఎనిమిది వేల ఇండ్లు అంటే సుమారు పది నుంచి పన్నెండు కోట్ల చదరపు అడుగులు ఉంటుంది. హైదరాబాద్ నగరంలో ప్రైవేటు బిల్డర్లు మొత్తం అందరూ కలిపి ఎంత చదరపు అడుగుల్లో అయితే ఎన్ని ఇండ్లు కడుతున్నారో దానికి సరిసమానంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం కడుతున్నదని తెలియజేస్తున్నాను. రెండు లక్షల ఇండ్లు ఈ ప్రభుత్వం కడుతున్నదో, అది ప్రైవేటు బిల్డర్లు హైదరాబాద్‌లో కడుతున్న ఇండ్లకంటే ఎక్కువగా ఉండవు. మనం పన్నెండు కోట్ల చదరపు అడుగుల్లో కడుతున్నాము. ఇది చాలా పెద్ద హ్యూజ్ ప్రాజెక్టు. ఊహిస్తేనే భయం అయ్యే ప్రాజెక్టు ఇది. అయినా ముఖ్యమంత్రిగారు ధైర్యం కోల్పోకుండా దీన్ని గొప్పగా ముందుకు తీసుకెళుతున్నారు. సుమారు రెండు లక్షల మందికి డైరెక్ట్ ఎంప్లాయిమెంట్ ఈ డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల స్కీమ్ వల్ల వస్తున్నది. సిమెంటు, స్టీల్, బ్రిక్ ఇండస్ట్రీ ఈ విధంగా అన్నింటిలో పరోక్షంగా ఈ డబ్బు రొటేట్ అవుతున్నది. తద్వారా తెలంగాణ జిఎస్‌డిపికి కూడా ఈ స్కీమ్ దోహదపడుతున్నది.

I congratulate my team. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టే విషయంలో మా సెక్రటరీగారు, ఇంజనీర్లు మా టీమ్‌లో ఉన్నవారందరికి శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ఇంతకు ముందు చెప్పినట్లు కొల్లూరులో 15600 ఇండ్లు ఒకే క్యాంపస్‌లో సుమారు 110 ఎకరాలో ఏసియాలోనే అత్యంత పెద్ద కాంప్లెక్స్ అది. అది మొత్తం ఏసియాలో అతిపెద్ద టౌన్‌షిప్ అవుతుంది. త్వరలోనే ఇనాగరేషన్ కూడా చేస్తాము. ఈ స్కీమ్ ఈ విధంగా నడుస్తూనే అంటే జాగ లేని కడు నిరుపేదల కోసం ప్రభుత్వ భూమిలోనే ప్రభుత్వమే వందశాతం సబ్సిడీతో ఇండ్లు కట్టిస్తూ ఇవ్వాలన్నది ఈ స్కీమ్ ఉద్దేశం. ఈ స్కీమ్ నడుస్తున్నది. ఎక్కడైతే జాగాలకు ఇబ్బంది ఉన్నదో జాగా ఉన్న వారు మేము ఇండ్లు కట్టుకుంటాము. మేము కూడా పేదవాళ్లమే కానీ మాకు జాగా ఉన్నది మేము కట్టుకుంటాము మాకు ఆర్థిక సహాయం చేయండని చాలా ప్రాంతాల్లో మా శాసనసభ్యులని అడుగుతున్నారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళితే ముఖ్యమంత్రిగారు ఇప్పుడున్న డబుల్ బెడ్‌రూమ్ స్కీమ్ నడుస్తూనే ఉంటుంది. ప్రభుత్వ జాగాల్లో కడుతూనే ఉంటాము. దీన్ని కొనసాగిస్తూనే స్వంత జాగా కలిగిన పేదవారు ఎవరైతే ఉంటారో వాళ్లు ఇండ్లు కట్టుకుంటే వాళ్లకు మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని బడ్జెట్‌లో పెట్టుకున్నాము. ఈ సంవత్సరం నుంచి ఈ నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్నారని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులందరూ దయచేసి ఈ విషయాన్ని వినాలి. ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గానికి ఈ సంవత్సరం మూడు వేల ఇండ్లు ముఖ్యమంత్రిగారు కేటాయించారు. ఒక్క ఇంటికి మూడు లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నాము. ఆ విధంగా ఈ ఆర్థిక సంవత్సరం నాలుగు లక్షలు అంటే జాగా ఉండి ఇండ్లు కట్టుకునేవారికి సహాయం చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారని నేను సంతోషంగా మనవి చేస్తున్నాను. బడ్జెట్ విషయానికి వస్తే

ఎస్టాబ్లిస్‌మెంట్, లోన్‌రీపేమెంట్ కోసం రూ.1439 కోట్లు, స్కీమ్ ఎక్స్‌పెండీచర్ కోసం స్వంత ప్లాట్లు ఉన్నవారికి ఆర్థిక సహాయం కోసం ఈ బడ్జెట్‌లో రూ. 7350 కోట్లు కేటాయించబడిందని తెలియజేస్తున్నాను. ఆన్‌గోయింగ్ రెండు పడకల గది స్కీమ్ కోసం వెయ్యి కోట్ల రూపాయలు ఒకపద్దు, ఎస్‌సి ఎస్‌డిఎఫ్‌లో రూ.1950 కోట్లు, ఎస్‌టి ఎస్‌డిఎఫ్‌లో రూ.1700 కోట్లు ఆ విధంగా మొత్తం బడ్జెట్‌లో రెండు పడకల గది స్కీమ్ కోసం రూ.13439 కోట్లు కేటాయించడం జరిగింది. అందులో ఎస్టాబ్లిస్‌మెంట్, లోన్‌రీపేమెంట్ కోసం రూ.1439 కోట్లు, రూ.4650 కోట్లు ఆన్‌గోయింగ్ రెండు పడకల గది స్కీమ్ కోసం ఇప్పుడు జరుగుతున్న ఇండ్ల నిర్మాణం కోసం రూ. 7350 కోట్లు స్వంత జాగాలో ఇండ్లు కట్టుకునే వారికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వడం కోసం బడ్జెట్‌లో కేటాయించబడ్డాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

7.50 రా. పద్మాదేవేందర్ రెడ్డి గారు రామాయణంపేట్ బైపాస్ రోడ్డు గురించి, అలాగే బ్రిడ్జిలకు చెక్ డ్యామ్‌లను నిర్మిస్తే బాగుంటుందని అన్నారు. బైపాస్ రోడ్డు విషయాన్ని తొందరలోనే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు తీసుకునేందుకు ప్రయత్నం చేస్తాము. అలాగే బ్రిడ్జిలు/చెక్ డ్యామ్‌లకు సంబంధించి 184 బ్రిడ్జిలు/చెక్ డ్యామ్‌లు కట్టాలనే ఒక పథకాన్ని తీసుకున్నాము. వీటి నిర్మాణం పనులు ఇప్పటికే రాష్ట్రంలో మొదలై 130 బ్రిడ్జిలు/చెక్ డ్యామ్‌లు పూర్తయ్యాయని వారికి మనవి చేస్తున్నాను. మెదక్ కలెక్టరేట్ పనులు తొందరగా పూర్తి చేయాలని వారు చెప్పారు. ఆ కలెక్టరేట్ పనులను మొదలుపెట్టడంలో కొంత జాప్యం జరిగింది. స్థలం కేటాయింపు సమస్య కూడా కొంత ఉండేది. దీనిని జూన్ నెలలోపు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా సభ్యురాలికి మనవి చేస్తున్నాను. కలెక్టరేట్ కొరకు రూ.50 కోట్లు, క్వార్టర్ల కోసం రూ.8 కోట్లు మంజూరు చేశాము. జూన్ లోపల పూర్తి చేస్తాము. మెదక్ పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. హైద్రాబాదు, మెదక్, రుద్రూర్, బోధన్, బాసర, బైంసా బైపాస్ రోడ్డు కొరకు రూ.426 కోట్లు, మెదక్, ఎల్లారెడ్డి బైపాస్ రోడ్డుకు రూ.364 కోట్లు, ఎల్లారెడ్డి, రుద్రూర్‌కు రూ.481 కోట్లు, బోధన్, బాసర, బైంసాకి రూ.644 కోట్లు మంజూరు అయినాయి, ప్రస్తుతం అవి టెండరు దశలో ఉన్నాయి. మెదక్ పట్టణంలోపల రోడ్ల పనులు పూర్తి అయ్యాయి. బైపాస్ రోడ్ల విషయాన్ని తప్పకుండా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి, నేషనల్ హైవే అథారిటీస్ అధికారులతో మాట్లాడి బైపాస్ రోడ్డు కొరకు ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ, చౌటుప్పల్–నారాయణ్‌పూర్ రోడ్డు దెబ్బతిన్నాయని అన్నారు. ఈ రోడ్డు దాదాపు 4.6 కిలోమీటర్ల మేరకు దెబ్బతిన్నది. దీనిలో 2.2 కిలోమీటర్ల పని పూర్తయింది. ఇంకా మిగిలిన 2.4 కిలోమీటర్ల పనులు జరుగుతున్నాయి. అవి కూడా తొందరలోనే పూర్తి చేస్తాము. ఇందులో జాప్యానికి కారణం ఏంటంటే చౌటుప్పల్ టౌనులో భూమి ఆక్రమణలతో సమస్య అవుతుంది. రోడ్లను విస్తరించడానికి వాళ్ళు ఒప్పుకోవడం లేదు. వారిని ఒప్పించి ఈ పనులు చేయాల్సి వస్తుంది. అలాగే మునుగోడు – నల్గొండ రోడ్లు గుంతలు ఉన్నాయని అన్నారు. రూ.7.27 కోట్లతో ఈ రోడ్డు రిపేరు, రెన్యువల్ కొరకు మంజూరు చేశాము. తొందరలోనే టెండర్లను పిలిచి పనులు మొదలుపెడతాము. మునుగోడు పట్టణంలో డ్రైయినేజ్‌ల నిర్మాణం గురించి అడిగారు. మునుగోడు పట్టణంలో 1200 మీటర్ల డ్రైయిన్ల పనులు తీసుకున్నాము. 800 మీటర్ల డ్రైయిన్ల పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన పనులు కూడా జరుగుతున్నాయి. తొందరలోనే పూర్తవుతాయి.

చండూరు పట్టణంలో రోడ్ల పనులకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల పనులు జాప్యం అవుతున్నాయని అన్నారు. అది తప్పు. రూ.70 లక్షలకు సంబంధించిన వెట్ మిక్స్ పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. ఈ 70 లక్షల రూపాయలను కాంట్రాక్టరుకు చెల్లించడం కూడా జరిగింది. ఇంకా బిటి పని చేయాల్సి ఉంది. తొందరలోనే ఆ పనిని కూడా పూర్తి చేస్తాము.

గౌరవ సభ్యులు కౌసర్ మొహియుద్దీన్‌గారు మాట్లాడుతూ, రెండు పడకల ఇళ్ళను పూర్తి చేశారు కానీ

వాటిని ఇంకా లబ్ధిదారులకు కేటాయించలేదు, వాటిని లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో 16522 లబ్ధిదారులకు ఇళ్ళను కేటాయించాము. మిగతావి కూడా తొందరలోనే కేటాయిస్తాము. దురదృష్టవశాత్తూ మనకు ఎలక్షన్లు రెగ్యులర్‌గా రావడం, ఎలక్షన్ కోడ్ ఉండటం వలన కొన్ని జిల్లాలలో ఇబ్బంది వచ్చింది. ఎన్నికల కోడ్ ఉండటం వలన గ్రామ సభలను నిర్వహించలేకపోయారు. దీనితోపాటూ కరోనా ఎఫెక్టు కూడా పడింది. దీనివల్ల కూడా మేము చేయలేకపోయాము. వాస్తవమే. కానీ రాబోయే రెండు, మూడు నెలలలోనే పూర్తయిన ఇళ్ళను లబ్ధిదారులకు అందజేసేందుకు కలెక్టర్లకు ఆదేశాలిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మూడులక్షల ఇళ్ళ పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారని అడిగారు. మొన్ననే ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. బడ్జెట్‌లో నిధులను కూడా కేటాయించాము. దీనికి సంబంధించిన విధివిధానాలు తొందరలోనే పూర్తి చేసుకుని ఈ కార్యక్రమాన్ని కూడా తొందరలోనే మొదలుపెడతాము.

పద్మాదేవేందర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, రెండు పడకల ఇళ్ళకు మౌలిక సదుపాయాలను మంజూరు చేయాలని అడిగారు. మొత్తం మంజూరైన 2 లక్షల 91 వేల ఇళ్ళలో రూ.11 కోట్లతో 1 లక్ష 44 వేల ఇళ్ళకు మౌలిక సదుపాయాలను కల్పించాము. మిగతా ఇళ్ళకు కూడా మౌలికసదుపాయాలను మంజూరు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ పద్దులో ఆర్ అండ్ బి, రెండుపడకల ఇళ్ళు, శాసనసభ వ్యవహారాలకు సంబంధించిన అంశాలు ఉన్నాయి అధ్యక్షా. తమరి ఆధ్వర్యంలో వారి సహకారంతో శాసన సభ బ్రహ్మాండంగా జరుగుతుందని నేను భావిస్తున్నాను. ప్రజలకు ఉపయోగపడేవిధంగా మంచి చర్చలు జరుగుతున్నాయి. కాబట్టి ఈ అన్ని పద్దులమీద ఏమన్న కట్‌మోషన్లు ఉంటే వాటిని విత్‌డ్రా చేసుకుని ఈ పద్దును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- కాన్‌స్టిట్యూషన్ క్లబ్ గురించి కూడా చెప్పండి?

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- కాన్‌స్టిట్యూషన్ క్లబ్ గురించి కూడా ప్రస్తుతం వర్క్ చేస్తున్నాం. కరోన వల్ల, ధైర్యం చేయలేక, కొంత ముందుకు పోలేకపోయాం. ఇప్పుడు కొద్దిగా కుదురుకుంటున్నాం. మళ్లీ త్వరలోనే టేకప్ చేస్తాం. ముఖ్యమంత్రి గారు ఆల్‌రెడీ మాకు చెప్పి ఉన్నారు. స్పీకర్ గారి ఆధ్వర్యంలో ఫ్లోర్ లీడర్స్ అంతా కలిసి ఒకసారి వెళ్లి చూసి రండని చెప్పడం జరిగింది. కాని ఈలోపు వారికి కరోన వచ్చింది. కరోన వల్ల ఆర్థిక పరిస్థితి కూడా కొద్దిగా దెబ్బతిన్నది. వీటిన్నిటి వల్ల కొద్దిగా ఆలస్యం జరిగింది. ఇప్పుడు మళ్లీ దానిని టేకప్ చేస్తాం. ఈ సబ్జెక్ట్ మీద ముఖ్యమంత్రి గారు చాలా శ్రద్ధ చూపిస్తున్నారు. మన ఎమ్మెల్యేలు ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలతో నాలెడ్జ్ పంచుకోవాలి, మనం డెవలప్ కావాలి, మన ఐ.క్యూ. కూడా పెరగాలి అని వారు తరచూ అంటుంటారు. ఖచ్చితంగా అది కూడా ప్రయత్నం చేస్తాం.

అన్ని విషయాలు వివరంగా చెప్పినందుకు ఈ ఆర్ అండ్ బి పద్దుని మరియు లెజిస్లేచర్ పద్దుల మీద కట్ మోషన్స్ ఉపసంహరించుకొని, పాస్ చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR SPEAKER :- I request the Minister for Energy to give reply to the Demands for Grants Energy.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు కౌసర్ మొహియుద్దీన్ గారు, సండ్ర వెంకటవీరయ్య గారు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు, పద్మాదేవేందర్ రెడ్డి గారు, పెద్ది సుదర్శన్ రెడ్డి గార్లు చర్చలో పాల్గొని పద్దులపైన వివిధ సలహాలు, సూచనలు అలాగే కొన్ని ప్రశ్నలను వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్‌శాఖ విజయాలను గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. జగమెరిగిన బ్రాహ్మణుడికి జంజమేల అన్నట్టు, అందరికీ తెలిసిందే కాబట్టి ప్రత్యేకంగా దాని గురించి చెప్పే అక్కర లేకున్నప్పటికీ కూడా ఒకటి రెండు విషయాలను ప్రస్తావిస్తాను.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారూ, మీ అందరి సమాధానాలు అయ్యాక ఇంకా మూడు బిల్లులు ఉన్నాయి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి(సూర్యాపేట):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం చిమ్మ చీకట్లతో ప్రారంభమై ఈరోజు బ్రహ్మాండమైన వెలుగు, జిలుగులతో ముందుకుపోతోంది. 2014 సంవత్సరానికి ముందు మన రాజధాని హైదరాబాద్ నగరమే చీకటిలో ఉండేది. కానీ ఈరోజు ఏ గోండు గూడెం చూసినా, గిరిజన తండాలు చూసినా, ఏ గ్రామం చూసినా, ఏ పల్లె చూసినా సాయంత్రం పూట రోడ్లపైకి వెళితే అద్భుతంగా ప్రతిరోజూ వెన్నలే ఉన్నట్టుగా, అంతకుమించి అందంగా కనిపిస్తున్న వీధి దీపాలు, ఎక్కడ చూసినా నిమిషం కూడా ఆగకుండా నడుస్తున్న రైతుల మోటార్లు, 24 గంటలూ మూడు షిఫ్టుల్లో నడుస్తున్న పరిశ్రమలు ఈరోజు తెలంగాణ ప్రగతికి నిచ్చెనలుగా కనపడుతున్నాయి. దాని వెనుకాల విద్యుత్తు ఉందనే విషయం మనందరికీ కూడా తెలుసు.

8.00 రా. ఈవాళ ఒక్కమాటలో చెప్పాలంటే విద్యుత్తు మనిషి జీవితంలో భాగమైంది. అటువంటి విద్యుత్తు కొరకు భారతదేశంలోని అనేక రాష్ట్రాలు, భారతదేశంలోని అనేక నగరాలు, పట్టణాలు కూడా విద్యుత్తు కోతలు విధించుకుంటున్న సందర్భంలో దేశ రాజధానితో సహా, దేశంలోని అనేక రాష్ట్రాల రాజధానులు కూడా విద్యుత్తు కోతలతో సతమతమవుతున్నాయి. రెండు నెలల క్రితం దేశం అంతా కూడా విద్యుత్తు సంక్షోభం వచ్చి అనేక రాష్ట్రాలల్లో గంటల తరబడి కోతలు విధించుకుని చీకటిలోకి పోయాయి. అటువంటి సందర్భంలో కూడా ఒక్క నిమిషం కూడా విద్యుత్తు కోతలు లేకుండా నిలిచిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో. కేసీఆర్‌గారి దూరదృష్టితో, దార్శనికతతో తెలంగాణ విద్యుత్తు సంస్థలు అద్భుతమైన విజయాన్ని సాధించాయి. భారతదేశంలో తలసరి విద్యుత్తు వినియోగంలో కూడా తెలంగాణ రాష్ట్రమే ముందంజలో ఉంది. 2012 యూనిట్ల విద్యుత్తు వినియోగంతో దేశ సగటు 1160తో పోల్చితే 73శాతం దేశ సగటు కంటే కూడా మన తలసరి విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉన్న విషయం మనందరికీ తెలుసు. అంతేకాకుండా భారతదేశం మొత్తంలో గత మూడు సంవత్సరాలుగా నిరంతరాయంగా 24 గంటలు రైతులకు ఉచితంగా విద్యుత్తు అందిస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఉంది. ఇప్పటికీ ఏ రాష్ట్రం కూడా అంత సాహసం చేయలేకపోతోంది. దురదృష్టం ఏమంటే వనరులన్నా వినియోగించుకోలేని పరిస్థితి ఈ దేశానికి ఉందని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాలలో ప్రస్తావిస్తుంటారు.

ఈదేశ అవసరాలకు సరిపడా విద్యుత్తు ఉన్నప్పటికి కుడా ఆ విద్యుత్తును వినియోగించుకోలేక, నాలుగు లక్షల మెగావాట్ల విద్యుత్తు ఈ దేశంలో తయారయ్యేది ఉంటే రెండున్నర లక్షల మెగావాట్ల విద్యుత్తు మాత్రమే వినియోగించగలుగుతున్నారు. దేశంలోని మిగతా రాష్ట్రాల్లో కూడా ఏదో ఒక రంగానికి విద్యుత్తు కోత విధిస్తునే ఉన్నారు. వ్యవసాయ రంగానికి కూడా ఇప్పటికీ చాలా రాష్ట్రాలలో ఏడు గంటల నుంచి తొమ్మిది గంటలు మాత్రమే అందిస్తున్నాయి. రైతాంగం పైసలు పెట్టి కొనుక్కుంటామన్నా ఒక్క నిమిషం కూడా అదనంగా ఇచ్చే పరిస్థితుల్లో లేరు. ఇది ఈ దేశం యొక్క పరిస్థితి. కానీ కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే అద్భుతమైన విజయాలను గౌరవ ముఖ్యమంత్రిగారి పరిపాలన దక్షత. గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో దాదాపు 34వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక కొత్త లైన్లు, కొత్త సబ్‌స్టేషన్లు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేసుకున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు కేవలం 10వేల మెగావాట్ల విద్యుత్తు సరఫరా చేసే విధంగా ఉన్న ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను ఈరోజు 20వేల మెగావాట్ల విద్యుత్తునైనా సరఫరా చేసే స్థితికి తీసుకురావడం జరిగింది. ఆనాడు కేవలం ఏడున్నర వేల కాంట్రాక్టు కెపాసిటి ఉన్న విద్యుత్తు ఉత్పత్తి, ఈరోజు పదిహేడున్నరకు పైగా తీసుకువచ్చి అనేక రకమైన సంస్కరణలతో అతి తక్కువ ధరలతో విద్యుత్తును కొనుగోలు చేస్తూ, ఎక్స్ఛేంజ్‌లో కొనుగోలు, తాత్కాలిక ఒప్పందాలు, మధ్యకాలిక ఒప్పందాలు, దీర్ఘకాలిక ఒప్పందాలతో విద్యుత్తును అతి తక్కువ ధరలతో కొనుగోలు చేయడమే కాకుండా మనకున్న జల విద్యుత్తును కూడా గత రెండు సంవత్సరాలుగా ప్రకృతి అనుకులించి వస్తున్న వర్షాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నాగార్జునసాగర్, శ్రీశైలం నుండి రివర్సిబుల్ ప్యావర్ ద్వారా పీక్ స్టేజ్‌లో ఒక యూనిట్‌కు రూ.15, 20 లకు

కొనాల్సిన పరిస్థితి ఉంటుందో అటువంటి సందర్భంలో అతితక్కువ ఒక్కరూపాయి ఖర్చుతో విద్యుత్తును తయారు చేస్తూ వీలైనంత మేరకు ఖర్చు తగ్గిస్తూ వినియోగదారులపై భారాన్ని తగ్గిస్తూ, అన్ని రంగాల విద్యుత్తు వినియోగదారులకు అతి నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్న సంస్థలుగా మన తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు సంస్థలు రికార్డులు నెలకొల్పుతున్నాయి. నష్టాల్లో కూడా జాతీయ సగటు కంటే అతి తక్కువ సగటుతో అంతర్గతంగా ఆదా చేసుకుని విద్యుత్తు రంగం తనదైన పద్ధతుల్లో ముందుకు పోతోంది.

కేంద్ర ప్రభుత్వంతో ఎటువంటి సహకారం లేకపోగా అనేక ఆటంకాలు సృష్టిస్తున్నప్పటికీ కూడా వాటన్నింటిని అధిగమించి మనం నిర్మించబోతున్న పవర్ ప్రాజెక్టుల విషయంలో అనేక అడ్డంకులు సృష్టిస్తూ, మనకు ఫైనాన్స్ ఇస్తున్న సంస్థలకు అనేక ఇబ్బందులు పెడుతున్నా వాటన్నింటిని అధిగమించి తెలంగాణ రాష్ట్రం మిగులు విద్యుత్తు ఉత్పత్తి చేసే రాష్ట్రంగా ముందుకు పోతోంది. త్వరలోనే ఆ దశకు చేరుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, గౌరవ సభ్యులు కౌసర్ మొయినుద్దీన్‌గారు పాతబస్తీకి సంబంధించి పవర్ కట్స్ ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తండాల్లో, గూడాల్లో నుంచి మొదలుపెడితే హైదరాదాబాదు వరకు ఎక్కడా కుడా పవర్ కట్స్ లేవు. నగరం విస్తరిస్తోంది, ప్రతి వినియోగదారునికి విద్యుత్తును అందిస్తున్నాం, ఇండ్ల నిర్మాణాలు కూడా హైదరాబాదులో బాగా జరుగుతున్నాయి. కొత్త లైన్లు వేసుకోవాల్సిన అవసరం ఉంది, కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు, కొత్త కనెక్షన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంది కాబట్టి, పాత పోల్స్ తీసేసి కొత్తవి వేసే అవసరం ఉంది. ఇటువంటి పనులన్నింటి కొరకు మధ్యలో విద్యుత్తును ఆపాల్సి వస్తోంది. అది చెప్పకుండా ఎప్పుడూ కూడా చేయడం లేదు. ఏరోజు ఏ ప్రాంతంలో ఎన్ని నిమిషాలకు పవర్ కట్ చేస్తున్నాం, ఎన్ని నిమిషాలలో తిరిగి ఇస్తున్నాం అనే విషయాలను స్పష్టంగా పత్రికలలో ప్రకటిస్తూనే ఉన్నాము. ఒకవైపు మీడియా ద్వారా మరొకవైపు మొబైల్ నెంబరు రిజిస్ట్రేషన్ చేసుకున్న వినియోగదారులకు విషయాన్ని తెలియజేస్తున్నాము. గ్రామీణ ప్రాంతాల్లో కూడా అదే పద్ధతిని అవలంభిస్తున్నాము. రంజాన్ పండుగ సందర్భంగా కొంత జాగ్రత్త తీసుకోవాలని వారు కోరారు, తప్పకుండా అధికారులకు ఇప్పటికే ఆదేశాలిచ్చి ఉన్నాము, రంజాన్ మాసంలో వారు ఉపవాసాలు చేసి, ఎక్కువ ప్రార్థనలు చేస్తుంటారు, ఆ సందర్భంలో వీలైనంత వరకు అక్కడ మెయింటెనెన్స్ కూడా తగ్గించుకుని ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే విద్యుత్తు సరఫరా నిలిపివేయాల్సి వస్తే అర్ధగంటలోపు పూర్తి చేసుకునే విధంగా, వీలైతే మిగతా ప్రాంతానికి ప్రత్యామ్నాయంగా విద్యుత్తు సరఫరా చేసే విషయంలో చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిస్తాము. ఆ విషయంలో సభ్యుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని తగిన ఏర్పాట్లు చేస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. వారు చాంద్రాయణగుట్ట, బహదూర్‌పుర, యాకుత్‌పుర, గోషామహల్, కార్వాన్ ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల గురించి అడిగారు, ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 13 నూతన సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేశాము. ఆ ప్రాంతాల్లో దాదాపుగా ట్రాన్స్‌కో ద్వారా ఇప్పటికే రూ.879కోట్లు ఖర్చు చేసి 220KV, 133KV సబ్‌స్టేషన్లు ఆరు సబ్‌స్టేషన్లకుపైగా నిర్మాణం చేయడం జరిగింది.

8.10 రా. ఫ్యాబ్ సిటీ, మామిడిపల్లి, ఇమ్లీబన్, మైలార్‌దేవ్‌పల్లి మరియు చంచల్‌గూడ ప్రాంతాలలో సబ్‌స్టేషన్‌లను మనం ఏర్పాటు చేసుకుంటున్నాం. ఇంకా రెండు సబ్‌స్టేషన్‌లు నిర్మాణంలో ఉన్నాయి. ఇంకా అవసరమనుకుంటే చేయడానికి మాకెలాంటి ఇబ్బంది లేదు. తప్పనిసరిగా కోరుకున్న ప్రతి వినియోగదారునికి సరైన సమయంలో వెంటనే విద్యుత్తును అందించాలన్నదే మా యొక్క ఆలోచన.

అలాగే 3ఫేజ్ లైన్స్, ఇంటర్ పోల్స్, బంచ్డ్ కేబుల్ గురించి కూడా వారు అడిగారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత 1617 కిలోమీటర్లు యుజి కేబుల్స్ ,బంచ్డ్ కేబుల్స్ వేయడం జరిగింది. అదే విధంగా ఫ్లడ్ డ్యామేజెస్ గురించి కూడా సభ్యులు అడిగారు. ఫ్లడ్ డ్యామేజెస్ గురించి 350 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అన్నింటిని పునరుద్ధరించడం

జరిగింది. ఫెయిల్ అయిన డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను కూడా కేవలం మూడు గంటలలోపే తిరిగి అమర్చే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. ఎక్కడైనా డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్ అయితే తాత్కాలికంగా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను కూడా ఏర్పాటుచేసి ఎంత తక్కువ సమయం వీలైతే అంత తక్కువ సమయంలోనే విద్యుత్తును పునరుద్ధరిస్తున్నామని తెలియజేస్తున్నాను.

సభ్యులు ఓవర్‌లోడ్ గురించి కూడా చెప్పారు. ఓవర్‌లోడ్ ఉన్న చోట మా టెక్నికల్ టీం వెంటనే రిపోర్టు ఇస్తున్నది. కాబట్టి దానికి కావలసిన పద్ధతుల్లో ఉన్న డిటిఆర్స్‌ను పెంచుకోవడం, అదనపు శక్తితో ఉండే డిటిఆర్స్ ఏర్పాటు గురించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. చార్మినార్, ఫలక్‌నుమా జోన్‌లను బైఫర్‌కేషన్ చేయాలని వారు అడిగారు. తప్పకుండా దానిని కూడా పరిశీలించి ఒక్కొక ఏ.ఇ పరిధిలో ఎన్ని కనెక్షన్‌లు ఉండాలి, ఒక్కొక్క జె.ఇ పరిధిలో ఎన్ని కనెక్షన్‌లు ఉండాలి అనే దాని గురించి శాస్త్రీయమైన పద్ధతుల్లో తప్పకుండా చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా విద్యుత్తు చౌర్యానికి సంబంధించి సభ్యులు అడిగారు. దీని గురించి తప్పనిసరిగా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ఎందుకంటే విద్యుత్తు చౌర్యం విషయంలో మనం జాగ్రత్తలు తీసుకొని చౌర్యాన్ని అరికట్టకపోతే సంస్థను సరైన పద్ధతిలో నడపడం కష్టమవుతుంది కాబట్టి దయచేసి గౌరవ శాసనసభ్యులు కూడా ఈ విషయంలో సహకరించాలని కోరుతున్నాను. ఎందుకంటే విద్యుత్తు చౌర్యం చేయని అమాయకుల మీద వట్టిగనే కేసులు పెట్టరు, వారి ఇండ్లలోకి కూడా వెళ్లరు, అది సాధ్యం కూడా కాదు. విద్యుత్తు చౌర్యాన్ని అరికట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులందరి మీద ఉన్నది.

సరైన రీతిలో నాణ్యమైన విద్యుత్తును అవసరాల మేరకు అందించాలని ఏ విధంగానైతే కోరుకుంటున్నారో బిల్లుల చెల్లింపు విషయంలో కూడా మనందరం అంతే బాధ్యతాయుతంగా ఉండాలి. కేసుల విషయంలో ఎక్కువ ఫైన్ అంటే యాభై నుంచి అరవై వేల రూపాయల వరకు ఫైన్ వేస్తున్నారని చెబుతున్నారు. వాళ్లు ఎంత విద్యుత్తును వినియోగించుకున్నారనే దానికి ఒక శాస్త్రీయమైన పద్ధతి ఉంటుంది, ఆ ప్రకారమే ఫైన్ వేయాల్సి ఉంటుంది. కాబట్టి ఎవరైనా సదరు ఫైన్ తగ్గించమని గౌరవ సభ్యుల దగ్గరకు వచ్చినట్లైతే అటువంటి సందర్భంలో మీటరు పెట్టుకోకుండా విద్యుత్తును వినియోగించుకోవడం కరెక్టు కాదనే సలహా ఇవ్వండి. కొందరికి మీటరు ఉన్నప్పటికీ ఇతర పద్ధతుల్లో విద్యుత్తును చౌర్యం చేయడం సరైన పద్ధతి కాదనే సలహా ఇవ్వాలని కోరుతున్నాను. అయినప్పటికీ గౌరవ సభ్యులు కోరినట్లుగా విద్యుత్తు చౌర్యం చేసిన వారికి విధిస్తున్న ఫైన్ విషయంలో కొంత మానవీయ దృక్పథంతో ఆలోచించి వాటిని పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను.

టారిఫ్‌కు సంబంధించి సంస్థ ప్రమేయం ఉండదు. ప్రతి సంవత్సరం విద్యుత్తు సంస్థలు ఏఆర్ఆర్‌ను ఈఆర్‌సికి సమర్పిస్తాయి. ఆ ఏఆర్ఆర్‌లో ఉన్న గ్యాపును బట్టి ఈఆర్‌సి స్టేక్‌హోల్డర్స్‌తో సమావేశాలు ఏర్పాటుచేసి వారందరి వాదనలు విన్న తరువాత ఉన్న ధర సరిపోయేటట్లు ఉన్నదా, తగ్గించాలా, పెంచాలా అనేది ఈఆర్‌సి నిర్ణయిస్తుంది తప్ప అందులో ప్రభుత్వానికి గాని విద్యుత్తు సంస్థలకు గాని ఏ మాత్రం ప్రమేయం ఉండదు. ఈఆర్‌సి అనేది ఇండిపెండెంటు కాబట్టి అందులో ప్రభుత్వ ప్రమేయం ఉండదని తెలియజేస్తున్నాను.

అదే విధంగా డిస్కంలు లాసెస్‌లో ఉన్నందున ఈ ప్రభుత్వం ఫెయిల్ అయిందని అన్నారు, అలాంటిదేమీ లేదు. ఇంత పెద్దఎత్తున విద్యుత్తును సరఫరా చేస్తున్నప్పుడు తప్పకుండా అప్పులు ఉంటాయి, అవి లేకుండా ఏ కార్పోరేషన్ గాని, ఏ సంస్థ గాని ఉండదు. పనులు చేయాలన్నప్పుడు అప్పులు తీసుకొని పనులు చేసి ఆ తరువాత చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఈ భారతదేశంలోనే అప్పుల విషయంలో చాలా క్లీన్‌గా ఉన్న సంస్థలు మన తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు సంస్థలు మాత్రమే అని సభ్యులకు తెలియజేస్తున్నాను. మన విద్యుత్తు సంస్థలకు రుణాలు కావాలని ప్రపంచంలోని ఏ ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్స్‌కు వెళ్లినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి కాబట్టే మన విద్యుత్తు సంస్థలు అంత ఆరోగ్యకరమైన పద్ధతుల్లో రుణాల చెల్లింపులో ముందుంటాయి కాబట్టే రుణాలు ఇచ్చేవారు కూడా ఇస్తున్నారు.

ప్రభుత్వం ఇప్పటికేసంస్థల రిస్కుల్లోకి వెళ్లి గత సంవత్సరం కూడా 10వేలా 500 కోట్ల రూపాయలను సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం కూడా 9వేలా 701కోట్ల రూపాయలకు పైగా ప్రభుత్వం ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇప్పటికే 25వేల కోట్ల రూపాయలకు పైగా ప్రభుత్వం వివిధ పద్ధతుల్లో సబ్సిడీల రూపంలో విద్యుత్తు సంస్థలకిస్తూ సదరు సంస్థలను ఆదుకోవడం జరిగింది. విద్యుత్తు సంస్థలకు ఉన్న అప్పుల విషయంలో కూడా 9వేలా 161 కోట్ల రూపాయలకు సంబంధించి ప్రభుత్వమే బాధ్యత తీసుకున్నది.

''ఉదయ్ పథకం''లో కూడా 7వేలా 723 కోట్ల రూపాయలకు ప్రభుత్వమే గ్యారంటీ తీసుకొని సంస్థల అప్పులను కూడా ప్రభుత్వమే వాల్చుకొని తిరిగి చెల్లించడానికి ముందుకొచ్చి మన సంస్థలను ప్రోత్సహించి ముందుకు తీసుకుపోతున్నది. ఈ భారతదేంలో అత్యంత తక్కువ కాలంలో అతి ఎక్కువ విజయాలను సాధించి ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో పురోగమించడంలో ముందున్నది. ఇరిగేషన్, తాగునీరు, ఇండస్ట్రీలను పెంచుకోవడం వంటి అన్ని రంగాలలో ఈ రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి ప్రధానమైన తోడ్పాటు విద్యుత్తు శాఖ నుంచే ఉన్నందున ఇంత పెద్దఎత్తున కృషిచేసిన విద్యుత్తు సంస్థలను మన శాసనసభ కూడా అభినందించాల్సిన అవసరం ఉన్నందున అందులో పనిచేసే కార్మికుల దగ్గరి నుంచి సిఎండిల వరకు ప్రతి ఒక్కరినీ మనం అభినందించే పద్ధతుల్లో మన శాసనసభ ఉండాలని కోరుకుంటూ గౌరవ సభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకొని పద్దును ఆమోదించవలసిందిగా సభకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: I request the Minister for Law to give reply to the Demands for Grants – Administration of Justice.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్):- అధ్యక్షా, న్యాయశాఖ పరంగా చర్చలో కొంత మంది గౌరవసభ్యులు పాల్గొని కొన్ని సలహాలు, సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పారదర్శకమైన, కచ్చితమైన, సత్వర న్యాయం అందించేందుకు మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆధ్వర్యంలో న్యాయశాఖ నిబద్ధతతో పనిచేస్తున్నది. తెలంగాణ రాష్ట్రఆవిర్భావం, హైకోర్టు విభజన తరువాత రాష్ట్రంలో కొత్త కోర్టుల ఏర్పాటుకు కోర్టు భవనాలలో మౌలిక సదుపాయాల వసతుల కల్పన, పోస్టుల మంజూరుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నది. న్యాయశాఖలో సాంకేతిక పద్ధతిపై సత్వర న్యాయం అందించేందుకు ప్రభుత్వం తమ వంతు సహకారాన్ని అందిస్తున్నది. ఈ మధ్యనే ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ అనే ఒక ప్రతిష్టాత్మకమైనటువంటి సెంటరును ఏర్పాటు చేయడమనేది భారతదేశంలోనే మొట్టమొదటిదని తెలియజేస్తున్నాను. బయటి దేశాలైన సింగపూర్, దుబాయ్ మరియు ఇతర దేశాలలో ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్‌లు ఉన్నాయి గాని మన దేశంలో మాత్రం మొట్టమొదటగా ఈ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ సెంటర్‌ను దేశంలోనే మొదటిసారిగా అది కూడా హైదరాబాదులో ఏర్పాటు చేసుకుంటున్నామని సభాముఖంగా తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

8.20 రా.

అధ్యక్షా, 18 డిసెంబర్, 2021న నానక్‌రాంగూడాలో International Arbitration and Mediation Centre(IAMC)ని ప్రారంభించుకున్నాం. మొన్ననే రాయదుర్గంలో 3.7 ఎకరాల స్థలంలో 12 మార్చ్, 2022 నాడు Arbitration Mediation Centre శాశ్వత భవన నిర్మాణానికి శంఖుస్థాపన జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు దీనికి అతి తొందరగా స్థలం కేటాయించి, నిధులు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం. సత్వర న్యాయం జరగడానికి ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా పరిశ్రమల మంత్రి గారైన కె.టి. రామారావు గారు కూడా ఈయొక్క మీడియేషన్ సెంటర్‌కి స్థలం సేకరణలో గానీ, ఇతర సౌకర్యాలు కల్పించడంలో వారు ఎంతో తోడ్పాటును అందించారు. వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో IAMC అందుబాటులోకి రావడంతో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇక్కడకు వస్తాయి. అన్ని రకాల వివాదాల పరిష్కారానికి ఐఎఎంసి, హైదరాబాద్ గొప్ప కేంద్రంగా

నిలుస్తుంది. ప్రపంచంలోని ముఖ్యమైన ఆర్బిట్రేషన్ సెంటర్ చిత్ర పటంలో హైదరాబాద్ చేరటం మన రాష్ట్రానికి గర్వకారణమని తెలియజెప్పడానికి సంతోషిస్తున్నాను.

అదేవిధంగా రాష్ట్రంలో కొత్త కోర్టుల ఏర్పాటు, రెసిడెన్షియల్ క్వార్టర్స్, మౌలిక వసతుల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుంది. వరంగల్ పట్టణంలో నూతన కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభించడం జరిగింది. సికింద్రాబాద్‌లో సిటీ సివిల్ కోర్టు సముదాయంలో ఫేజ్-2 భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. నల్లగొండ, ఆదిలాబాద్, బెల్లంపల్లిలోని న్యాయస్థాన భవన నిర్మాణాలు, రెసిడెన్షియల్ క్వార్టర్స్ గోదావరిఖని, గద్వాల్, దేవరకొండ, నల్లగొండ జిల్లాలో మరియు ఎల్లారెడ్డి, కోరుట్లలో నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. నల్సార్ విశ్వవిద్యాలయంలో స్థానికులకు రిజర్వేషన్లను పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. స్థానికులకు గతంలో 20శాతం రిజర్వేషన్ ఉండగా, దానిని 25శాతానికి పెంచుతూ ప్రభుత్వం చట్ట సవరణలు తీసుకువచ్చింది. స్థానిక విద్యార్థులకు రిజర్వేషన్లు పెంచడంతోపాటు సీట్లలో బిసి, ఓబిసి విద్యార్థులకు కూడా రిజర్వేషన్లు అమలు చేయడానికి చట్ట సవరణలు చేసిన విషయం గౌరవ సభ్యులకు తెలిసినదే. నల్సార్‌లో మౌలిక వసతుల కల్పన, న్యాయ శాస్త్ర అధ్యయానికి మరియు పరిశోధనల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నల్సార్ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తెలంగాణ కృషి చేస్తుంది. ఈ విశ్వవిద్యాలయంలో ప్రపంచస్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థుల ప్రయోజనార్థం ఈ-రీసోర్స్ సదుపాయం, అకాడమిక్ బ్లాక్ విస్తరణ, ఆన్‌లైన్, మల్టీమీడియా స్టూడియో, ఆరోగ్య కేంద్రం, సిబ్బందికి వసతి గృహాలు, ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వంటి వసతుల కల్పనకు న్యాయశాఖ కృషి చేస్తుంది. పేదలు, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి రాష్ట్రన్యాయ సేవా సాధికారిత సంస్థను ఏర్పాటు చేసుకున్నాం. ఈ సంస్థ అద్భుతంగా పని చేస్తుంది. తగిన విధంగా న్యాయ సహాయం అందిస్తుంది. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడానికి 28,217 Legal Literacy Camps నిర్వహించడం జరిగింది.

PAN India Legal Awareness Campaign కింద రాష్ట్రవ్యాప్తంగా 12,474 గ్రామాల్లో అక్టోబర్ 2 నుండి 14 నవంబర్ వరకు 2021 మధ్యలో 21,630 Legal Awareness Camps ఏర్పాటు చేసి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. Legal Services Authority ఆధ్వర్యంలో 2021-22లో నాలుగు National Lok Adalats రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కోర్టుల్లో 2,794 రెగ్యులర్ లోక్ అదాలత్‌లు నిర్వహించింది. మూడు లక్షలకు పైగా కేసులు పరిష్కరించడమైనది. అదేవిధంగా లోక్ అదాలత్‌ల ద్వారా కేసుల పరిష్కారం ఆహ్వానించదగ్గ పరిణామం. దీనివల్ల కక్షిదారుల సమయమే కాకుండా న్యాయస్థానాలపై భారం తగ్గుతుంది. దీనికొరకు న్యాయవాదులు, న్యాయమూర్తులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ, రాష్ట్ర న్యాయ సేవా సాధికార సంస్థ చొరవ తీసుకొని లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. 12-03-2022 నాడు నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజులో 3.35లక్షల కేసులు పరిష్కరించారు. దీనికోసం కృషి చేసిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులకు ప్రభుత్వం మరియు మనందరం అభినందనలు తెలియజేయడం జరుగుతుంది. అదేవిధంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిల్లలపై లైంగిక దాడి కేసుల సత్వర విచారణకు తెలంగాణ ప్రభుత్వం 36 ప్రత్యేక Fast track POCSO కోర్టులను ఏర్పాటు చేసింది. ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుతో పోక్సో కేసుల విచారణలను వేగవంతం చేయడంతోపాటు చిన్నారులపై అగాయిత్యాలకు పాల్పడే నిందితులకు తక్షణ శిక్షలను అమలు చేసేందుకు వీలవుతుంది. కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయవాదులకు, న్యాయమూర్తులకు, కక్షిదారులకు సౌలభ్యంగా ఉండే వివిధ హైకోర్టుల్లో ఇ-ఫైలింగ్, వర్చువల్ కోర్టు కేసు information portal ను ఏర్పాటు చేశాం. ease of doing లో భాగంగా commercial courts లో IT enabled services like

online filing అదేవిధంగా issuing of summons, court fee payment సేవలను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ శాఖలు, సాధారణ ప్రజల సమాచారం కోసం నవీకరించిన రాష్ట్ర చట్టాలను న్యాయశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది.

తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర మరువలేనిది. తెలంగాణ ఉద్యమంలో కేసులు ఎదుర్కొంటున్న ఉద్యమకారుల నుండి ఫీజులు తీసుకోకుండా న్యాయవాదులు వాదించిన విషయం మనందరికీ తెలిసిందే. న్యాయవాదుల పోరాట స్ఫూర్తిని గుర్తించిన మన ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు దేశంలో ఎక్కడా లేని విధంగా న్యాయవాదుల సంక్షేమం కోసం నూరు కోట్ల రూపాయలతో తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. పలుమార్లు ఈ ట్రస్ట్ భేటీ అయి న్యాయవాదుల సంక్షేమం కోసం ఏమి చేస్తే బాగుంటుందని ఆలోచించి, సమగ్రంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. న్యాయవాదుల సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. అదేవిధంగా Group Mediclaim Policy ద్వారా న్యాయవాది అతను/ఆమె కుటుంబ సభ్యులకు, న్యాయవాది అతను/ఆమె భాగస్వామి ఇద్దరు పిల్లలకు రూ.2,00,000/- మేరకు ఆరోగ్య బీమా పథకం వర్తింపచేయడం జరుగుతుంది. గత నాలుగేండ్లుగా 80,863 మంది న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులు 2.8లక్షల మందికి ఈ పాలసీని వర్తింపజేశారు. ఆగస్టు 2021 సంవత్సరం వరకు 4,477 మంది న్యాయవాదులు లేదా వారి కుటుంబ సభ్యులు ఈ పాలసీని వినియోగించుకుంటున్నారు. ప్రమాదంలో ఎవరైనా న్యాయవాది మరణిస్తే ఆ న్యాయవాది కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా కింద రూ.10,00,000/-లు చెల్లించడం జరుగుతుంది. ఈ పాలసీ పరిధిలో 21,338 మంది న్యాయవాదులు ఉన్నారు. ఇప్పటివరకు ఎనిమిది మంది న్యాయవాద కుటుంబాలకు ఈ పాలసీ ద్వారా లబ్ధి జరిగింది. తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు ఇప్పటివరకు మొత్తం రూ.43.48కోట్లు వెచ్చించగా అందులో రూ.41.98కోట్లు insurance కోసం వెచ్చించింది. సంక్షేమ ట్రస్టు కోసం ప్రభుత్వం 2015వ సంవత్సరంలో నూరు కోట్లు కేటాయించగా ఇప్పటివరకు వాటికి వచ్చిన వడ్డీ రూపాయలు రూ.44.48కోట్లు.

కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న న్యాయవాదులను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు రూ.25.00కోట్లు న్యాయ శాఖ ద్వారా తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ ట్రుస్టుకు మంజూరు చేయడం జరిగింది. గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారి సలహా, సూచనల మేరకు ట్రస్టు ఛైర్మన్ అడ్వకేట్ జనరల్ గారు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సహకారంతో 14,886 మంది న్యాయవాదులకు ఒక్కొక్కరికి రూ.16,000/- చొప్పున ఇవ్వడం జరిగింది. 1,054 న్యాయవాదుల గుమస్తాలకు ఒక్కొక్కరికి రూ.8,000/- చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. దీనికోసం ఇప్పటివరకు రూ.24.71లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఈ న్యాయవాదుల విషయంలో, న్యాయ స్థానాల విషయంలో ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ పేదవారికి అందుబాటులో ఉండేవిధంగా అన్ని రకాలుగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. సభ్యులు తామిచ్చిన కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకొని న్యాయ శాఖ పనితీరును దృష్టిలో పెట్టుకొని న్యాయ పరిపాలన పద్దును ఆమోదించవలసిందిగా మీద్వారా సభ్యులను కోరుతున్నాను.

8.30 రా. **MR.SPEAKER** :- I request the Minister for Finance to give reply to the Demands for Grants relating to Fiscal Administration, Planning, Surveys and Statistics.

శ్రీ టి.హరీష్ రావు :- అధ్యక్షా, జీతాలు, పెన్షన్లు, ఉద్యోగస్థుల యొక్క జీతభత్యాలు, పెన్షన్ల మీదనే ప్రధానంగా ఆర్థిక శాఖ పనిచేయడం జరుగుతుంది. ఇందులో సెక్రటేరియట్‌లో పనిచేసే ఫైనాన్స్ డిపార్టుమెంట్, మా దగ్గర ఉండే HODs, Director of Treasuries & Accounts, Director State Audit, ఉద్యోగుల ఇన్స్యూరెన్సుకు

సంబంధించిన Telangana Government Life Insurance, Pay & Accounts Office, Director of Works & Accounts, Planning Department, Economics & Statistics Departments ద్వారా ఆర్థిక శాఖ నిధులను ఖర్చు చేయడం జరుగుతుంది. పెన్షన్లు, రిటైర్‌మెంటు బెనిఫిట్స్ మీద రూ.11,349.8 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుంది. ఈ శాఖ ద్వారా Brahman Welfare Fund Rs.23 crores, గౌరవ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులకు ఎం.ఎల్.ఎ,ఎం.ఎల్.సి నిధులను రూ.800 కోట్లు ఈ బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. కలెక్టర్లకు గౌరవ ముఖ్యమంత్రిగారు crucial balance క్రింద కలెక్టర్ల సమావేశం జరిగినపుడు కలెక్టర్లకు అప్పుడపుడు ఒక కోటి రూపాయలను గ్రాంటుగా ఇవ్వడం జరుగుతుంది. దానికి సంబంధించిన నిధులను కూడా బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. మొత్తం కలిసి Demand No.IX (9), Fiscal Administration, Planning, Surveys and Statistics Department ద్వారా రూ.45,532/- కోట్లు ఈరోజు ప్రతిపాదించడం జరుగుతుంది.

ముఖ్యమంత్రిగారు ఇచ్చే SDF నిధులు, Planning Department ద్వారా ఎం.ఎల్.ఎలకు ఎం.ఎల్.సిలకు ఇచ్చే ACDP నిధులు, ఉద్యోగస్తుల జీతభత్యాలు ఇందులో ఉంటాయి. అదేవిధంగా రాష్ట్రం తరపున కట్టే అప్పులు, మిత్తీలను Finance Department చెల్లించడం జరుగుతుంది. గౌరవ సభ్యులు దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని మీద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER :- Now clarifications.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN):اسپیکر صاحب!میں آپ کے ذریعہ پنچایت راج منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ ابھی ڈیمانڈس میں میں نے بتایا تھا کہ زونل ٹرانسفرس کے تحت 390 پنچایت سکریٹریز کو dismiss کیا گیا۔ان390ملازمین کودوبارہ بحال کرنے کی ضرورت ہے۔

دوسری بات میں آپ کے ذریعہ PWDاور R&Bمنسٹر صاحب سے یہ معلوم کرنا چاہتا ہوں کہ ابھی منسٹر صاحب نے تمام جگہوں کی تفصیلات بتائیں۔خاص طور سے سکریٹریٹ کی جونئی عمارت تعمیر کی جارہی ہے،وہاں پر دو مساجد کا کام رکا ہوا ہے۔تقریباً دو مہینے پہلے سنگِ بنیاد رکھا گیا تھا۔ان مساجد کو جلد سے جلد تعمیر کرنے کی ضرورت ہے۔کوکہ پیٹ کے پاس اسلامک سنٹر کے لئے حکومت کی جانب سے زمین الاٹ کی گئی تھی،مگر آج تک اس کا سنگِ بنیاد نہیں رکھا گیا۔پچھلے چار سال سے ہماری پارٹی کے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب اس سلسلہ میں مسلسل مطالبہ کررہے ہیں۔میں اس تعلق سے بھی معلوم کرنا چاہ رہا ہوں۔

میں آپ کے ذریعہ انرجی منسٹر سے کہنا چاہتا ہوں کہ میں نے ڈیمانڈس میں بتایا تھا کہ برقی کے 33کے وی لائنس اور 11کے وی لائنس کئی مکانات کے اوپر سے گزررہے ہیں۔ان لائنس کو منتقل کرنے کی ضرورت ہے۔مکانات کی تعمیر کے وقت برقی شاک لگنے سے کئی لیبرس اور سنٹرنگ والوں کا انتقال ہوا۔

میں یہ بھی بتانا چاہتا ہوں کہ آنے والا مہینہ رمضان کا مہینہ ہے۔ہرزون اور ہر ڈیوژن میں موبائل ٹرانسفارمرس کی ضرورت ہے۔اوورلوڈ ہونے کی وجہ سے نماز تراویح اور دیگر نمازوں میں مصلیوں کو کافی تکلیفوں کا سامنا کرنا پڑتا ہے۔

میں آپ کے ذریعہ وزیر آبپاشی کو یہ بتانا چاہتا ہوں کہ ریاست تلنگانہ میں 2014ء کے بعد تالابوں کی صفائی کے لئے مشن کاکتیہ اسکیم لائی گئی تھی۔حیدرآباد میں بھی بڑے بڑے تالاب ہیں۔ان تالابوں کو بھی صاف رکھنے کی ضرورت ہے۔آپ نے دیکھا ہوگا کہ 2020ء میں شدید بارش کی وجہ سے کئی تالابوں میں شگاف آیا تھا جس کی وجہ سے کافی نقصان کا سامنا کرنا پڑا تھا۔میں آپ کے ذریعہ وزیر آبپاشی سے یہ بھی کہنا چاہتا ہوں کہ 2017-18کے دوران قانون ساز کونسل کے تمام ممبروں کو لے جاکر ملنا ساگر اور کالیشورم پراجیکٹ کا معائنہ کروایا گیا تھا،مگر قانون ساز اسمبلی کے اراکین کو وہاں نہیں لے جایا گیا۔ایم ایل ایز کو بھی وہاں پر لے جاکر معائنہ کروانے کی ضرورت ہے۔شکریہ۔

శ్రీమతి డి.అనసూయ (ములుగు) :- ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలాలు, జిల్లాలు, గ్రామపంచాయితీలను ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉంది. అయితే ఈ నూతనంగా ఏర్పడిన మండలాలలో పరిపాలనా భవనాలు లేక అధికారులు, ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యంగా మా దగ్గర కన్నాయిగూడ, గంగారం మండలాలలో కనీసం సొంత భవనాలు లేకపోవడంతో మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో పరిపాలన అందించడానికి అధికారులు రాలేకపోతున్నారు. అవి చాలా మారుమూల ప్రాంతాలు కాబట్టి ఆ ప్రాంతాలలో అద్దె భవనాలు కూడా దొరకడం లేదు. గ్రామపంచాయితీలు కార్యకలాపాలను నిర్వర్తించడానికి భవనాలు కూడాలేని పరిస్థితి. మా ములుగు జిల్లాలోని కలెక్టరు భవనానికి ఇంకా పునాది కూడా పడలేదు. వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా లింకురోడ్లు లేక ఒక గ్రామపంచాయితీ నుంచి ఇంకొక గ్రామపంచాయితీకి లేదా ఇతర గ్రామాలకు రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అలాంటి గ్రామాలకు కూడా పంచాయితీ రాజ్ శాఖ నుంచి వెంటనే లింకురోడ్లు ఇవ్వాలని కోరుతున్నాను.

ఈ మధ్య కాలంలో చాలా నూతన మండలాలను ప్రకటిస్తున్నారు. ఆ క్రమంలోనే గతంలో ముఖ్యమంత్రిగారు ములుగు జిల్లాకు వచ్చినపుడు మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ప్రకటించకపోవడంతో అక్కడ పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తున్నారు. కాబట్టి కచ్చితంగా మల్లంపల్లిని మండలంగా చేయాలని కోరుతున్నాను. మహబూబాబాద్‌లో 12,000 జనాభాఉన్నటువంటి ఇనుగుర్తి గ్రామాన్ని మండలంగా ప్రకటించి మళ్ళీ వెనక్కు తీసుకున్నారని ఆ గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. మల్లంపల్లి, ఇనుగుర్తి ఈ రెండు గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

పంచాయితీరాజ్ శాఖలో నియామకాల కొరకు రిక్రూట్‌మెంట్ పరీక్ష రాసి మెరిట్ లిస్టు ద్వారా సెలక్టు అయిన 300 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందిని, ఈ మధ్యకాలంలో వచ్చిన 310 జి.ఒ ద్వారా అర్ధాంతరంగా విధుల్లోనుంచి తొలగించారు. వారందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఏజెన్సీ గ్రామాలలో కరెంటు 3rd Phase పనులను ప్రారంభించలేదు. మొన్నటికి మొన్న మా దగ్గర కన్నాయిగూడెం మండలంలోని ఐలాపురం గ్రామంలో కరెంటు పనులు చేస్తుంటే ఫారెస్టు డిపార్టుమెంటువారు అడ్డుకున్నారు. ఒక ప్రక్క ప్రభుత్వం ఇస్తుంటే – దేవుడు వరం ఇచ్చినా పూజారి వరమియ్యనట్లు, ఇట్లాంటి పరిస్థితులు ఉన్నాయి. ఇదొక్క గ్రామమనే కాదు సార్. అన్నీ గ్రామాలలో పొలాలకు, చేలలో కరెంటు వైర్లు వేస్తుంటే అడ్డుకునే పరిస్థితులు ఉన్నాయి. భద్రాద్రి పవర్ ప్లాంటుకు రైల్వే మార్గం వేసే క్రమంలో అక్కడ రామానుజారం గ్రామస్థులు భూములు కోల్పోతున్నారు. వారికి నష్టపరిహారంగా గుంటకు రూ.10 వేలు ఇస్తామన్నారు. ఆ పదివేలు కూడా ఇంకా ఇవ్వలేదు. దాని ప్రక్కనే ఉన్న గుంటకు లక్షరూపాయలు ధర పలుకుతుంది. Bhadradri Power Plant కి సంబంధించి ప్యాకేజీలో ఎవరైతే భూనిర్వాసితులు ఉన్నారో, వారందరి గురించి ఆలోచించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

హరీష్‌రావుగారు గోదావరి జలాల గురించి చాలా చెప్పారు. మాకైతే ఇంతవరకు నీళ్ళు వస్తలేవు. మేము చాలా సార్లు ఈ విషయాన్ని చెప్పాము. అక్కడ దాదాపు వందకిలోమీటర్ల గోదావరి పరివాహకం ఉంది. కనీసం లిఫ్టుల ద్వారాగానీ, గ్రావిటీల ద్వారా కానీ నీళ్ళు రావట్లేదు, నీళ్ళను తీసుకువచ్చే ప్రయత్నమూ చేయడంలేదు. మా దగ్గర కాకతీయులు లక్నవరం, రామప్ప, మల్లూరు లాంటి పెద్ద పెద్ద చెరువులు ఉన్నాయి. కెనాల్స్ అక్కడక్కడ పాడైపోయాయి. అవి గుంటలు పడి రైతులకు నీళ్ళు వచ్చే పరిస్థితి లేదు. ఆయకట్టుకు పోవడానికి రోడ్ల నిర్మాణం కూడా జరగాలి, కాబట్టి ఆయకట్టుకు రోడ్లను నిర్మించాలని కోరుతున్నాను.

అర్ అండ్ బి శాఖ – డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో చాలా వరకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్ధాంతరంగా ఆగిపోయాయి. దయచేసి ఆ బిల్లులను క్లియర్ చేసి, సత్వరమే అర్హులకు ఆ ఇండ్లు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

తెలంగాణ ఉద్యమంలో అడ్వకేట్లు క్రియాశీలక పాత్రను పోషించారు. రాష్ట్రంలో చాలా మంది పేద జూనియర్ అడ్వకేట్లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం అడ్వకేట్ల సంక్షేమం కోసం, వారికి నిధులను కేటాయించడంపై ప్రత్యేకంగా ఆలోచించాలని ఈ సందర్భంగా కోరుతూ నాకీ అవకాశం ఇచ్చిన ధన్యవాదాలు.

8.40 రా. **శ్రీ బాల్క సుమన్ (చెన్నూరు)** :- ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఇరిగేషన్ పద్దులకు సంబంధించి మంత్రిగారు హరీష్‌రావుగారు చాలా విషయాలు వివరించారు. చాలా అనుమానాలు ఉండె. వాటన్నిటినీ వారు చాలా చక్కగా నివృత్తి చేసినారు. ముఖ్యంగా గోదావరి-కావేరి లింక్‌కి సంబంధించి ఆరు వేల కోట్ల రూపాయల పై చిలుకు నిధులు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పెట్టింది. మన వాటాను మనం సమర్థవంతంగా వాడుకోకుండానే గోదావరి జలాలను తరలించే కుట్ర కేంద్రం ఏమన్నా చేస్తున్నదా అనే ఒక అనుమానం ఉండె. ఎట్టి పరిస్థితుల్లో దానిని ఒప్పుకునే సమస్యే లేదని వారు చాలా గట్టిగా చెప్పారు. సంతోషం. అదే విధంగా

రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచే కృష్ణా జలాల్లో మన వాటాకు సంబంధించి జరుగుతున్న పోరాటంగాని, గోదావరి నదులపైన మనం కడుతున్న ప్రాజెక్టుల అనుమతుల కొరకు డీపీఆర్‌లు పంపి, మనం సాధించుకున్న అనుమతుల విషయంలోగాని చాలా విషయాలు ఎంతో స్పష్టంగా చెప్పినారు. తమరి ద్వారా నేను మంత్రిగారిని అడుగుతున్నది ఏమిటంటే తెలంగాణ నుండి ఒక కేంద్ర మంత్రి ఉన్నారు. వారి పార్టీకి చెందిన మరో ముగ్గురు పార్లమెంటు సభ్యులు ఉన్నారు. ఆ ముగ్గురు పార్లమెంటు సభ్యులు కూడా ఒకరు కరీంనగర్, ఒకరు నిజామాబాద్, మరొకరు ఆదిలాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంలో వారు భాగస్వాములు. వాళ్ల పార్టీకి చెందిన వారు. మరి కాళేశ్వరం ప్రాజెక్టు, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని రీ-డిజైన్ చేసిన తరువాత, ఎక్కువగా లబ్ధి పొందుతున్న ప్రాంతం ఉత్తర తెలంగాణ జిల్లాలు.

మరి పైన పేర్కొన్న ఎంపీలు ముగ్గురూ కూడా అక్కడి నుంచే ఉన్నారు. కేంద్ర మంత్రిగారు కూడా మన రాష్ట్రం నుండి ఉన్నారు. మరి ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టుకి మనం పెట్టిన ఖర్చు ఎంత, అందులో కేంద్ర ప్రభుత్వం చేసిన సహాయం ఎంత అనేది మంత్రిగారి నుండి తెలుసుకోవాలని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే వాళ్లు మాట్లాడే ప్రతి మాటలో, మరుగుదొడ్ల నిర్మాణంలో కూడా మా వాటా ఉందంటారు, ఇంకెందులోనో మా వాటా ఉందంటారు. ఇంత పెద్ద ప్రాజెక్టు, 37 లక్షల పై చిలుకు ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు, హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చే ప్రాజెక్టు, తెలంగాణలో దాదాపు 70,80 శాతం పారిశ్రామిక అవసరాలు తీర్చే ప్రాజెక్టు, కాబట్టి ఇంత పెద్ద ప్రాజెక్టుకి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు ఎన్ని అనేది తమరి ద్వారా తెలుసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా ఇప్పటికే మంత్రిగారు చెప్పారు అధ్యక్షా. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాజెక్టులకి సంబంధించి ముఖ్యమంత్రిగారు దృష్టి పెట్టి ఉన్నారు. వార్ధా నది మీద బ్యారేజి నిర్మాణం గాని, అదే విధంగా కుర్తి రిజర్వాయర్‌గాని, కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మా చెన్నూరు నియోజకవర్గంలో దాదాపు లక్షల ఎకరాలకు నీరు అందించే విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. మేము త్వరలో టెండర్లు పిలిచి, పనులు ప్రారంభిస్తామని మంత్రిగారు చెప్పినారు. తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే మా చెన్నూరు నియోజకవర్గం మొత్తం అటు ప్రాణహిత ఇటు గోదావరి ఒరుసుకుని, పారుతుంటాయి. చుట్టూ కాళేశ్వరం నీళ్లు కనబడతున్నాయి. వీలైనంత తొందరలో చెన్నూరు లక్ష ఎకరాలక నీళ్లిచ్చే ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి, త్వరితగతిన దానిని పూర్తి చేయాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

అదే విధంగా ఆర్ అండ్ బి మినిస్టర్‌గారికి రెండు అంశాలకి సంబంధించి క్లారిఫికేషన్ అధ్యక్షా. ఈ రాజీవ్ రహదారి గురించి. నా నియోజకవర్గం ఇక్కడి నుండి 280 నుండి 300 కి.మీ. దూరం ఉంటుంది. మేము ప్రయాణం చేసేది అంతా ఈ రాజీవ్ రహదారి మీదగానే. అటు వైపు ఉండే ఎమ్మెల్యేలమంతా ఆ మార్గం మీదుగానే ప్రయాణిస్తుంటాము. ఈ రాజీవ్ రహదారి చాలా ఇబ్బందికరంగా ఉంది. మా కళ్లముందు యాక్సిడెంట్లవుతున్నాయి. మాకూ రెండు,మూడుసార్లు యాక్సిడెంట్లయినాయి. చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. దానిని కొంచెం సెట్ చేసుకోవాలని ప్రజల నుండి కూడా విజ్ఞప్తి వస్తున్నది. మేము కూడా అందరం అడుగుతున్నాము.

రాజీవ్ రహదారి గురించి ఒకసారి సమీక్ష చేయాలి అధ్యక్షా. చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. రీసెంట్‌గా లాస్ట్ 15 డేస్ క్రితం నాకు కూడా ఒక యాక్సిడెంట్ అయింది. ఉన్నట్లుండి అడవి పందులు రోడ్డు మీదికి ఉరికొచ్చినయి, సిద్దిపేట దాటిన తరువాత, ఫారెస్ట్ ఏరియాలో. మా కారు కూడా కొంత అదుపు తప్పింది. సో ఇటువంటివి నిత్యం జరుగుతున్నాయి. వారంలో రెండు,మూడు యాక్సిడెంట్లు అవుతున్నాయి. రాజీవ్ రహదారి అంటేనే రక్తం మరకలతో నిండిపోతున్నటువంటి పరిస్థితి. దానికి సంబంధించి, ఇక్కడి నుండి మా నియోజకవర్గం వరకు దానిని ఏం చేయాలో ఒకసారి రెవ్యూ చేయాలని కోరుతున్నాను.

రెండవది ఈ రాజీవ్ రహదారి మీద టోల్ వసూలు చేస్తున్నారు. కాని రహదారి పనుల విషయంలోగాని, పూర్తి చేయవలసిన పనులు, కల్పించవలసిన వసతులు, సౌకర్యాల

విషయంలో వాళ్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కాబట్టి దాని మీద కూడా ఒకసారి సమీక్ష చేయాలి. ఎందుకంటే గోదావరి బ్రిడ్జి దాటిన తరువాత, రామగుండం నియోజకవర్గం తరువాత, చెన్నూరు నియోజకవర్గం స్టార్టయి, ఇన్నారం గ్రామం దగ్గర ముగుస్తుంది. కాని అక్కడ సర్వీసు రోడ్లు లేవు, ఆ గ్రామంలో సెంట్రల్ లైటింగ్ లేదు. కనీస సౌకర్యాలు కూడా పాటించడం లేదు. దానికి సంబంధించి మంత్రిగారు ఒకసారి సమీక్ష చేసి, ఆ పనులన్నీ కూడా అయిపోయేటట్లు చూడాలని కోరుతున్నాను.

నేను పార్లమెంటు సభ్యునిగా ఉన్నప్పుడు NH.63 అది నిజామాబాద్ టు జగదల్‌పూర్. గతంలో శాంక్షన్ అయినటువంటి దానికి, నేను పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు ఇన్నారం క్రాస్ రోడ్ నుండి అర్జున్‌గుట్ట వరకు 42.40 కిలో మీటర్ల వరకు రూ.248 కోట్లు గతంలో మేము శాంక్షన్ చేయించాము. గణపతి రెడ్డిగారు, మేమందరం వెళ్లి, కొబ్బరికాయ కొట్టి పనులు మొదలుపెట్టాము. వాస్తవానికి ఆ పనులు 2019 వరకే పూర్తి కావాలి. But extension of time రెండుసార్లు అడిగారు. రెండుసార్లు ఇచ్చారు. ఇప్పటికి కూడా చక్కగా పనులు జరగడం లేదు. ఫారెస్టు అనుమతులు రాకుండా పనులు మూడు చోట్ల ఆగిపోతున్నాయి. జైపూరు మండల కేంద్రంలోగాని, బీమారం మండల కేంద్రంలోగాని చేయాల్సిన పనులు చేయడం లేదు. ఏజెన్సీ వాళ్లని, అధికారులను పిలిచి, ఎన్నిసార్లు రెవ్యూ చేసినా, వాళ్లు లేబర్‌ని పెంచడం లేదు, మిషనరీ పెంచడం లేదు, చాలా నిర్లక్ష్యపూరితమైన వైఖరితో వాళ్లు వ్యవహరిస్తున్నారు. దానివల్ల చాలా ఇబ్బంది అవుతున్నది. తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

ఇట్లా ఈ ఒక్కటే కాదు అధ్యక్షా. మనకు తెలిసి కొన్ని నేషనల్ హైవేలు ఉన్నాయి. ఒకసారి అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నేషనల్ మరియు స్టేట్ హైవేల గురించి, ఎక్కడెక్కడ పనులు కావాలి, ఎక్కడ కావడం లేదు అనే విషయాల గురించి నియోజకవర్గాల వారీగా మంత్రిగారు ఒక సమీక్ష పెట్టి, ఏజెన్సీలను పిలిచి, అధికారులను పిలిచి చర్చించాలని కోరుతున్నాను. ఎందుకంటే మనకు మే వరకే సమయం ఉంది. జూన్‌లో వర్షాలు మొదలైతే ఒక మూడు,నాలుగు నెలలు మనం పనులు చేసుకోలేము. కాబట్టి తొందర్లో సమీక్ష పెట్టి, ఈ పనులన్నిటినీ వేగవంతం చేయించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, పద్దుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇంతమంది మంత్రులతో, ఇన్ని పద్దులు పెట్టిన తరువాత అన్నిటినీ కలిపి ఒకటేసారి మాట్లాడమంటే ఎలా అధ్యక్షా? అందుకు సమయం చాలా కావలసి ఉంటుంది. సభలో బడ్జెట్ మీద ప్రసంగం లాగా లేదు అధ్యక్షా వారు మాట్లాడింది. ఒక పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడతారే, అలా ఉంది.

దయాకర్‌రావు గారిని నేను అడుగుతున్నాను. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు అన్నీ కూడా బ్రహ్మాండంగా అయిపోయినాయి, అంతకుముందు అసలేం లేదు అన్నట్లు మాట్లాడుతున్నారు. మేము చేసిన పనులు ఏవీ కనబడటం లేదా అని వారు అడుగుతున్నారు. నేను వారిని తమరి ద్వారా అడుగుతున్నాను. ఇవ్వాళ కొత్తగా గ్రామ పంచాయతీలు అయినటువంటి వాటిలో ఎన్ని గ్రామ పంచాయతీలు బిల్డింగులు లేకుండా ఖాళీగా ఉన్నాయి? చెప్పండి. పూర్తయినాయా?కాలేదు కదండీ. నేను ఉదాహరణ చెబుతాను. మొన్న నా నియోజకవర్గంలో ఒక ఊరికి పోతే, ఆ ఊళ్లో ఉన్న సర్పంచ్‌తోపాటు, అందరూ బాయ్‌కట్ చేశారు. ఏందయ్యా అని అంటే, కొత్త గ్రామ పంచాయతీ, బిల్డింగ్ లేదు, ఏం లేదు, తిరిగి తిరిగి అలసిపోతున్నాము, ఈ ప్రభుత్వం చెయ్యడం లేదు. ఎమ్మెల్యేగా మీరేం చేస్తున్నారని అడిగారు. ఇటువంటివి ఎన్ని గ్రామాలు అధ్యక్షా, ఈ రాష్ట్రంలో? అన్నీ అయిపోయినాయని మీరు చెబుతున్నారు.

సెక్రటరీల విషయానికి వస్తే, నేను ఒక ఊరికి వెళ్లినప్పుడు చెప్పారు- కరువు పనులు కూడా మాతోనే చేయిస్తున్నారని. అసలు పొద్దున లేస్తే, సాయంత్రం దాకా చేస్తే, మాకు ఇచ్చేది తక్కువ శాలరీ. దాని కోసమే ఉదయం నుండి సాయంత్రం దాకా కష్టపడుతున్నాం. గ్రామ పంచాయతీ పనులు వదిలిపెట్టి, చివరికి ఉపాధి పనులు కూడా

మాతోనే చేయిస్తున్నారు. పొద్దున ఆరుగంటలకు లేచి, వస్తే ఆ పనీ చేయలేక, ఈ పనీ చేయలేక ఇబ్బందిపడుతున్నామని చెబుతున్నారు. ఇది నిజమా, కాదా? మంత్రిగారు మీరు చెప్పాలి?

అధ్యక్షా, ఉపాధిహామీ పనుల గురించి వారేం చెబుతున్నారు? గ్రామ పంచాయతీల్లో వచ్చిన నందనవనాలుగాని, స్మశాన వాటికలుగాని, లేదా బిల్డింగులు గాని ఇతరత్రా జరిగే అభివృద్ధి కార్యక్రమాలన్నిటి గురించి ఏకరువు పెట్టి, బ్రహ్మాండంగా చేస్తున్నామని చెబుతున్నారు. నేను వారిని అడుగుతా ఉన్నాను. అసలు మీరు చేసే ఈ పనులన్నింటికీ మూలం ఎవరండీ? EGS కదా? అసలు ఆ EGS ఇచ్చిందే మేమండీ. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ అనేది సోనియా గాంధీగారు యుపిఎ ఛైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడు తీసుకువచ్చిన చట్టంతో వచ్చే నిధులతో మీరు సోకులు చేస్తూ, మొత్తం మేమే చేస్తున్నాము, మీ టైంలో ఏమీ జరగలేదు అంటే ఎట్లా అధ్యక్షా? సార్ ఇది వాస్తవమే కదా?

ఫీల్డ్ అసిస్టెంట్ల విషయం గురించి తమరి ద్వారా వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వాళ్లు ఎవరు సార్? పాపం అమాయకులు. పేదవాళ్లు. ఎస్సీలు, ఎస్టీలు, బలహీన వర్గాలకు చెందిన వాళ్లు. సమాజం బ్రహ్మాండంగా ఉంది,అందరికీ ఉద్యోగాలు వచ్చాయని అంటున్నారు. కాని వేల మంది ఇవ్వాళ రోడ్డు మీద పడ్డారు. మంత్రిగారు ఆలోచన చెయ్యండి. మీరన్నారే, అన్నీ నీళ్లొచ్చేసినయి, ప్రజలు బ్రహ్మాండంగా నీళ్లు తాగుతున్నారని. సార్ నేను ఇవ్వాళ పొద్దున్నే సర్వోదయ మూవ్‌మెంట్ భూదాన్ పోచంపల్లి గ్రామానికి వెళ్లాను. పాదయాత్ర ప్రారంభోత్సవానికి అక్కడికి వెళ్లాను. అది హైదరాబాద్‌కి దగ్గరలోనే, నల్గొండ జిల్లాలో ఉంది. ఆ గ్రామంలో ప్రజలు చెబుతున్నారు- సార్, మా దగ్గర మంచినీళ్లు రావడం లేదు, అందరూ మిషన్ భగీరథ నీళ్లు, నీళ్లు అంటున్నారు. కాని మాకు నీళ్లు రావడం లేదు. దీని గురించి అసెంబ్లీలో మాట్లాడండి అన్నారు. మీరేమో అన్ని ఊర్లకి బ్రహ్మాండంగా కొబ్బరి నీళ్లు వస్తున్నాయి, అవి తాగితే అసలు ఇక తిరుగులేదు అంటున్నారు. ఊళ్లలో చెబుతున్నారు నీళ్లు తాగితే చీదర పుడుతున్నదని.

మిస్టర్ స్పీకర్: భట్టిగారూ, త్వరగా ముగించండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: సార్, ఇప్పటిదాకా వాళ్లు మమ్మల్ని మామూలుగా తిట్టలేదండీ. వినీవినీ చెవులు పోయినయి. మిషన్ భగీరథ విషయంలో నా నియోజకవర్గంలోనే ఒక ఉదాహరణ చెబుతున్నాను అధ్యక్షా. మీరు మిషన్ భగీరథ నడుపుతున్నారు. కాని ఉన్న ప్రాజెక్టులకి తాళాలు వేసి, ఉంచకూడదు కదా అధ్యక్షా?

8.50 రా. సంపదను మనం చంపేయకూడదు కదా. మనం సృష్టించిన ఆస్తులను నిరర్థకం చేయకూడదు. గతంలో సృష్టించి ఉన్న ఆస్తులన్నింటిని కూడా మీరు వాడకంలో పెట్టాలి. అవి వాడకంలో పెడితే కాంగ్రెస్ వాళ్ల పేర్లు వస్తాయి కాబట్టి వాటికి తాళాలు వేసి మీ నీళ్లే ఇస్తామంటే అది కరెక్టు కాదు. వాటిని కూడా మీరు వాడకంలో పెట్టండని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కాదంటే నేను అక్కడకి తీసుకెళ్లి కూడా చూపిస్తాను. మంత్రిగారు వస్తానంటే నా నియోజకవర్గానికి ఆహ్వానించి మేము ఎంత బాగా చేశామో తీసుకెళ్లి చూపిస్తాము. వడ్డీలేని రుణాలు అన్ని ఇచ్చేశాము. బ్రహ్మాండంగా అయిపోయిందని అన్నారు. ఎక్కడ ఇచ్చారు, పావలా వడ్డీ రుణాలు ఇస్తున్నారా, వడ్డీలేని రుణాలు ఇస్తున్నారా, మహిళలు ఏడ్తున్నారు. పేద మహిళలు చాలా ఇబ్బందిపడుతున్నారు. అభయహస్తం...........

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారూ, ఇది క్లారిఫికేషన్ సమయం త్వరగా పూర్తి చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, చాలా శాఖల గురించి అడగాలి. వారు చెప్పేది చెబుతున్నారు. ఇది కరెక్ట్ కాదండీ.

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారూ I am sorry ,మీరు ప్రతిదానికి ఈ విధంగా మాట్లాడితే నేను ఏమి చేయలేను. How much time I can allot you? మీ మీద గౌరవంతో నేను చెబుతున్నాను. నేను అధ్యక్షస్థానంలో ఉన్నాను. ఈ సీటు బాధ్యత ఏ విధంగా ఉంటుందో మీకు కూడా తెలుసు. తమరికి తెలియంది కాదు కదా. క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, నేను మీకు నమస్కరిస్తున్నాను. నేను డీవియేట్ కావడం లేదు. నేను

అందుకే ఇందాక చెప్పాను. ఒక్కొక్కశాఖ మంత్రి సమాధానం ఇచ్చిన వెంటనే క్లారిఫికేషన్ అడుగుతామంటే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు అన్ని అంశాలపైన సమాధానాలు చెప్పిన తర్వాత మాట్లాడండి అంటే సరే అన్నాము. ఈ రోజు వారి పుట్టిన రోజు కాబట్టి వారికి అభినందనలు తెలుపుతూ వారిని ఇబ్బందిపెట్టకూడదనే ఆలోచనతో వారు చెప్పినట్లు వినుకుంటూ కూర్చున్నాము. మీ ద్వారా సభలో వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెబుతున్నాను. వారికి మంచి జరగాలి. నిండు నూరేళ్ళు ఇటువంటి పుట్టినరోజులు చేసుకోవాలని కోరుతున్నాను.

ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేస్తున్నది. అలాగని గతంలో ఎవరూ చేయలేదని మాట్లాడుతూ, మమ్మల్ని అదే పనిగా మాటలు అంటూ అసలు కాంగ్రెస్ పార్టీ వల్లనే మొత్తం నాశనం అయిపోయినట్లు మాట్లాడితే ఎలా? కాంగ్రెస్ వాళ్లు భావ దరిద్రులమని అంటున్నారు, ఎవరు భావ దరిద్రులు? అసలు కాంగ్రెస్ పార్టీ అనేదే లేకపోతే ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించేది కాదు. మీరు, నేను మనం ఈ రకంగా కూర్చొని మాట్లాడుకునేవాళ్లం కాదు. కాంగ్రెస్ పార్టీకి భావజాలం, ఆ ఆలోచన ఉన్నది కాబట్టే ఈరోజు రాష్ట్ర ఆవిర్భావం జరిగింది. ఈ విషయాన్ని హరీష్‌రావుగారు మాట్లాడారు. వారి గురించి చెప్పాలి. ఆర్థికశాఖామంత్రి గతంలో శాసనసభవ్యవహారాల శాఖ మంత్రిగా చేశారు. ఇప్పుడు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగా కూడా ఉన్నారు. గతంలో జలవనరులశాఖ మంత్రిగా కూడా చేశారు. మంత్రిగా సమాధానం చెప్పే సమయంలో చక్కగా వివరించాలి కదా, ఇదిగో మేము ఇలా చేస్తున్నాము, ఈ బడ్జెట్‌లో ఇంత పెట్టాము, రాబోయే రోజుల్లో ఇది జరగబోతుంది, మీకు ఏమైనా సందేహాలు ఉంటే చెప్పండని చెప్పాలి కానీ, పబ్లిక్ మీటింగులో సమావేశం పెట్టుకున్నట్లు సమాధానం చెప్పడానికి లేచిన దగ్గర నుంచి ప్రతిపక్ష పార్టీలను గంట సేపు తిడుతూనే ఉన్నారు. వారు ఆ మాట అన్నందుకు చాలా బాధతో చెబుతున్నాను. స్మశాన తెలంగాణాని ఆవిష్కరించారు. మేము అధికారంలోకి వచ్చాక బ్రహ్మాండంగా చేస్తున్నామని అన్నారు. స్మశాన తెలంగాణాని కాంగ్రెస్ ఆవిష్కరించడం ఏమిటి? ఆ పదం ఏమిటి సార్, ఆ విధంగా మాట్లాడడం తప్పు కదా. మేము ఏమీ చేయలేదు. గోదావరిలో ప్రాజెక్టులేమి కట్టలేదు, అన్ని మేమే కట్టామని చెప్పారు. ఎస్ఆర్ఎస్‌పి ఎవరు కట్టారు? కాంగ్రెస్ కాలంలో కట్టిందే. శ్రీపాద ఎల్లంపల్లి ఎవరు కట్టారు? కాంగ్రెస్ హయాంలో కట్టిందే. దేవాదుల ఎవరు కట్టారు? కాంగ్రెస్ కట్టిందే. కంతన్‌పల్లి ఎవరు డిజైన్ చేశారు? కాంగ్రెస్ డిజైన్ చేసిందే. రాజీవ్ సాగర్‌ను కాంగ్రెస్ హయాంలోనే కట్టించారు. మీరు ఏమి కట్టలేదు, మీరు అన్యాయం చేశారంటే అది కరెక్టు కాదు.

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి. మీరు చేసింది చెప్పారు కాబట్టి మేము చేసింది కూడా చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారూ, ఒక్కనిమిషం వినండి. మీరు సభ్యుల సంఖ్యను బట్టి ఆలోచన చేయండి. సోదరీమణి అనసూయగారికి కూడా సమయం ఇచ్చాను. మీరు కూడా గంటల తరబడి మాట్లాడితే ఎలా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, మీరు చెప్పిన విషయానికి నేను ఏకీభవిస్తాను. మనందరి ఇంట్రస్ట్ ఏమంటే చర్చ జరగాలి, రాష్ట్రానికి ప్రయోజనాలు జరగాలి. జులై15వతేది, 2021కేంద్రప్రభుత్వం ఒక గెజిట్ రిలీజ్ చేసింది. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులు పెట్టేశాము పాత రోజుల్లో క్యాశుల్కంలో ఒక డైలాగు ఉన్నది. మేము తాంబూలాలు ఇచ్చాము తన్నుకు చావండి అన్నట్లు మేము రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులు పెట్టేశాము, దీనికి కండీషన్లు పెడుతున్నాము ongoing unapproved projects ఏవైనా ఉంటే మూసేయాలి. ఆరునెలల్లో అప్రూవ్డ్ ప్రాజెక్టుకు పర్మిషన్ తీసుకోకుంటే అవి కూడా మూసేయాలి. మీ ఉద్యోగ వ్యవస్థ అంతా మా కంట్రోల్‌లోకే వస్తుంది. మొత్తం వాటర్ మ్యానేజ్‌మెంట్ అంతా ప్రాజెక్ట్‌లన్నీ మాకు హ్యాండోవర్ చేయండని మేమే నడుపుతామని వారు ఆరు నెలల క్రితం గెజిట్ ఇష్యూ చేస్తే హరీష్‌రావుగారూ...... ఆరు నెలలు నుంచి ఏమి చేస్తున్నారు.

రాష్ట్ర ప్రయోజనాలన్నీ కేంద్రం చేతుల్లోకి తీసుకొని నలిపేస్తుంటే ఈ నీళ్లకోసమే కదా మనం రాష్ట్రం తెచ్చుకున్నది. ఆరు నెలలు నుంచి ఏమి చేస్తున్నారు? వీళ్లు ఎందుకు మాట్లాడలేదు?

MR.SPEAKER :- Again you are going on discussing, please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఇది చాలా అవసరమైన విషయం. నేను ఈ విషయంలో వారిని అడుగుతున్నాను. అసలు మన స్టాండ్ ఏమిటి? We are all stakeholders. ఈ రాష్ట్రానికి, ప్రజలకు తెలియాలి. కేంద్రం ఏమి అడుగుతున్నది, మీరు ఏమి సమాధానం చెబుతున్నారు. ఆరు నెలల నుంచి మీరు ఎందుకు మాట్లాడలేదు. ఏమి జరుగుతుందో తెలియాలి కదా. ఎందుకంటే లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి ఈ ప్రాజెక్టులు మొదలుపెట్టి కడుతున్నాము. కొన్నిపనులు సగంలో ఉన్నాయి. వాటిని రాబోయేరోజుల్లో వాటిని ఆపితే ఆ అప్పును ఎవరు తీర్చాలి? ప్రాజెక్టు ఎలా పూర్తి కావాలి. తమ్మిడిహాట్ దగ్గర భట్టిగారూ మీకేంటి అంత కోపం మేము దేవుళ్ల పేర్లు పెడితే మీకు కోపమా అని అన్నారు. మాకు ఎందుకు కోపం , గోదావరి మీద ఎస్ఆర్ఎస్పి పేరు శ్రీరామసాగర్ పేరు పెట్టింది మేము కాదా. మేము ఏమి చెప్పాము. ఇందిరాసాగర్ అనే ప్రాజెక్టును దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన ప్రధానమంత్రిగా పనిచేసిన నాయకురాలు ఇందిరాగాంధీగారు. ఆమెపేరు మార్చినందుకు మేము ఏమి అనడం లేదు. మీరు ఆ ప్రాజెక్ట్‌ను డెడ్ చేసినందుకు అంటున్నాము. ఆ ప్రాజెక్టు కంటిన్యూ చేసుంటే ఈరోజు శబరి నీళ్లు కూడా మనం నిరంతరాయంగా ఖమ్మం జిల్లాకు వాడుకునేవాళ్లం. ఈ రోజు నది మొత్తాన్ని కోల్పోయే పరిస్థితి తీసుకొచ్చారు.

MR.SPEAKER:- Minister for Panchayat Raj. How much time Sir (Addressing Sri Bhatti Vikramarka). Is there no limit? No, I am very sorry. This is just clarification, మీరు దాన్ని ఉపన్యాసంగా మార్చుకొని చెబితే నేను ఏమి చేయాలి. Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, నాగార్జునసాగర్ ఆయకట్టు సెకండ్ జోన్ లెఫ్ట్ కెనాల్ పక్కన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్‌ఇరిగేషన్ అని సంగమేశ్వర్ దగ్గర లిఫ్ట్‌లు పెట్టుకొని ముందుకుపోతున్నారు. పర్ డే 11టిఎంసి వాళ్లు డైవర్ట్ చేయడం కోసం ప్లాన్ చేసుకొని ముందుకుపోతున్నారు. అదే జరిగితే మనకు నీళ్లు రావడానికి చాలా ఇబ్బందవుతుంది. శ్రీశైలంలోకి నీళ్లేరావు. ఆ ప్రాజెక్టు కంప్లీట్ అయిపోతే కల్వకుర్తికి, పాలమూరు రంగారెడ్డికి, డిండి, హైదరాబాద్‌కు మంచినీళ్లకోసం ప్రాబ్లమ్ అవుతుంది. క్రింద ఉన్న నాగార్జునసాగర్ నిండదు. అది నిండకపోతే నల్గొండ జోన్-1కు, ఖమ్మం జోన్-2 నీళ్లు రావు. ఇది జరుగుతున్నదని హరీష్‌రావుగారికి నేను మీ ద్వారా అడుగుతున్నాను. ఒక సంవత్సరమైంది, రాష్ట్రప్రయోజనాల కోసం కాపాడాలని తెలంగాణను తెచ్చుకుంటే వీళ్లు ఏమి చేస్తున్నారు.

9.00 రా. సాగర్ ఆయకట్ట క్రింద మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలలో రెండవ జోన్‌లో ఉన్న కొన్ని మండలాలు రాష్ట్రం విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లోని మూడవ జోన్‌లోకి వెళ్ళాయి. వాటిని రెండవ జోన్‌లోకి తీసుకురావాలని కోరుతున్నాను. రెండవ జోన్‌లో సత్తుపల్లికి, మధిరకి నీళ్ళు వచ్చే వ్యవస్థ ఉండేది. అవి మూడవ జోన్‌లోకి వెళ్ళకుండా తెలంగాణాలో ఉన్న మండలాలన్నీ రెండవ జోన్‌లోనే ఉండేవిధంగా ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము.

దాని మీద సర్వే జరిపి ఆ మండలాలను రెండవ జోన్‌లోనే ఉంచాలని నిర్ణయించి ఇప్పటికి దాదాపు ఎనిమిది సంవత్సరాలు అవుతుంది. కానీ ఆ మండలాలు రెండవ జోన్‌లో కలవలేదు. దీనివల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. దీనిమీద దృష్టిసారించాలని నేను హరీష్‌రావు గారిని కోరుతున్నాను. మూడవ జోన్ ఆంధ్రా ప్రాంతానికి సంబంధించింది కాబట్టి ఆ జోన్‌లో ఉన్న తెలంగాణ మండలాలని రెండవ జోన్‌లోకి తీసుకురావాలి.

సార్ ఇందాక మీరు (స్పీకర్) సభలో లేరు, అప్పుడు హరీష్‌రావుగారు మాట్లాడుతూ, కాంగ్రెసు వాళ్ళు డాక్టర్

బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు మొదలుపెట్టి నాలుగు చోట్ల కొబ్బరికాయలు కొట్టారు అని అన్నారు. మీరు కాళేశ్వరం ప్రాజెక్టు మొదలుపెట్టి అన్నారం దగ్గర కొట్టలేదా, మేడి దగ్గర కొట్టలేదా? లేకపోతే మల్లన్న సాగర్ దగ్గర కొట్టలేదా కొబ్బరికాయ? మీరైతే పదిచోట్ల కొట్టొచ్చు, మేము నాలుగుచోట్ల కొడితే మాత్రం చాలా నష్టం చేసినట్టు. ఎట్లండి? కొబ్బరికాయ కొట్టారట, నీళ్ళు వచ్చాయట, పారుతున్నాయట. నేను అడుగుతున్నాను - కాళేశ్వరం ద్వారా అదనంగా మీరు ఇచ్చిన ఆయకట్టు ఎంత? ఇప్పటివరకు కాళేశ్వరం నుంచి వచ్చే నీళ్ళు శ్రీపాదఎల్లంపల్లి నీళ్ళతో కాకతీయ కెనాల్‌తో సాగులోకి వచ్చి అక్కడ స్థిరీకరణ జరుగుతుంది. అదనంగా కాళేశ్వరం నుంచి ఒక్క ఎకరానికైనా మీరు నీళ్ళు ఇచ్చారా? (మైక్ కట్) - సార్ ఒక్క నిమిషం, లాస్ట్ పాయింట్.

మిస్టర్ స్పీకర్ :- మీరు లాస్ట్, లాస్ట్ అనుకుంట అన్నీ లాస్ట్ పాయింట్లే అవుతున్నాయి. No, I am sorry Batti garu, you have told me somany times, this is last chance.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సార్, నేను కంక్లూడ్ చేస్తాను. వారికి ఏమి చెప్తున్నానంటే దయచేసి ఈ సారి ఎప్పుడైనా డిమాండ్స్ మీద చర్చ ఉన్నప్పుడు సంబంధిత మంత్రిగారి సమాధానం అయిన తరువాత క్లారిఫికేషన్లు అడిగితే ఇబ్బంది ఉండదు. కానీ అందరినీ కలిపి అడగడం వల్ల మాకు సమయం సరిపోవడం లేదు. శాసనసభా వ్యవహారాల మంత్రిగారు పేదలకు మూడులక్షల ఇళ్ళు ఇస్తామని చెప్పారు. అవి ఎప్పటి నుంచి ఇస్తారు? ఒకవేళ అవసరం అయితే ఆ ఇళ్ళను పెంచే అవకాశం ఉందా? ఎందుకంటే ఆ ఇళ్ళు సరిపోవు కాబట్టి వాటిని పెంచమని పేదవారి తరఫున నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. థాంక్యూ.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, క్లారిఫికేషన్లలో..

(సభ్యులు శ్రీధర్‌బాబు గారి నుండి అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- ఏంటి సార్ ఇది. వాళ్ళు అధికార పక్షం, మేము ప్రతిపక్షం అయినట్టు ఉంది. మేము మాట్లాడటానికి లేస్తేనే వాళ్ళు మమ్మల్ని డిక్టేట్ చేస్తున్నారు. మేము ఏం మాట్లాడాలో వాళ్ళే డిక్టేట్ చేస్తే ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్ :- శ్రీధర్‌బాబుగారు అప్పట్లో శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు కదా.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి(బాల్కొండ):- అప్పటి అలవాటు ఇంకా పోతలేదా సార్. శ్రీధర్‌బాబు గారికి అప్పటి అలవాటు పోతలేదు ఇంకా! మమ్మల్ని అట్లా మీరు డిక్టేట్ చేయొద్దు. కౌసర్ గారు మాట్లాడుతూ, సెక్రటేరియట్‌లో ఉన్న రెండు మసీదుల నిర్మాణాల గురించి అడిగారు. వాటికి సంబంధించిన పనులు మొదలయ్యాయి. సెక్రటేరియట్ నిర్మాణం పూర్తయ్యేలోపే ఆ మసీదుల నిర్మాణం కూడా పూర్తి చేస్తాము. దానితోపాటూ అక్కడ ఒక మందిరం, చర్చి కూడా ఉంది. సెక్రటేరియట్ నిర్మాణం పూర్తయ్యేలోపే వీటన్నిటినీ పూర్తి చేస్తాము. దానిలో ఎలాంటి అనుమానమూ లేదు. అలాగే ఇస్లామిక్ సెంటరు గురించి అడిగారు. దీనికొరకు కోకాపేటలో పది ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఇచ్చింది. తొందరలోనే foundation stone వేసి దాని పనులు కూడా మొదలుపెడతాము.

అలాగే సీతక్క గారు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటుచేసిన మండలాలలో కార్యాలయాల కొరకు భవనాల గురించి అడిగారు. కరోనా వల్ల నిధులకు కొంత ఇబ్బంది ఏర్పడి ఆ భవనాలను మొదలుపెట్టలేక పోయాము. ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి ఈ సంవత్సరమే కొత్త మండలాలకు phase - wise గా భవనాలను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తాము. అలాగే కలెక్టరేటు బిల్డింగు గురించి అడిగారు. ముఖ్యమంత్రిగారు ఇప్పటికే దీనికి సంబంధించిన నిధులను మంజూరు చేశారు. తొందరలోనే కలెక్టరేట్ బిల్డింగ్ మొదలుపెట్టి పూర్తి చేయిస్తాము. నారాయణ్‌పేట్ కలెక్టరేట్‌ని కూడా పూర్తి చేయిస్తాము. దాదాపు నాలుగు కలెక్టరేట్ల నిర్మాణానికి సంబంధించి ప్రక్రియ మొదలు పెట్టాము. తొందరలోనే పూర్తి చేస్తాము. అలాగే మల్లంపల్లి, ఇనుగుర్తి గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని అడిగారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్తాము. ముఖ్యమంత్రిగారు

మండలాలుగా ప్రకటిస్తామని మాట ఇచ్చారని సీతక్క గారు అన్నారు. నాకు ఆ విషయం తెలియదు. కానీ తప్పకుండా ఈ రెండు మండలాల ఏర్పాటు విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్తాను. ఎవరెవరికి కొత్తమండలాల సమస్య ఉన్నా, కొత్త మండలాలన్నిటినీ ఒకసారి రివ్యూ చేస్తాము.

ములుగు నియోజకవర్గంలో రెండుపడకల ఇళ్ళ నిర్మాణానికి సంబంధించిన బిల్లులు అందక వాటి పనులు ఆగిపోతున్నాయన్నారు. సీతక్కగారి పర్యవేక్షణలో వారి నియోజకవర్గంలో రెండుపడకల ఇళ్ళ నిర్మాణం చాలా బాగా జరుగుతున్నది. అక్కడ 1398 ఇళ్ళు మంజూరు అయితే, 1347 ఇళ్ళ నిర్మాణం ప్రారంభమై 514 ఇళ్ళు పూర్తయ్యాయి. 519 ఇళ్ళు దాదాపు పూర్తి కావచ్చాయి. 314 ఇళ్ళకు సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయి. మీ నియోజకవర్గంలో ఇంత బ్రహ్మాండంగా ఈ పనులు జరుగుతున్నాయి. నాకు చాలా సంతోషంగా వుంది. తమరిద్వారా నేను వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అయితే, బిల్లులకు సంబంధించి ఇప్పటివరకు రూ.47 కోట్ల 24 లక్షలు చెల్లించాము. ప్రస్తుతం మాదగ్గర రూ. 1,22,00,000/-ల బిల్లులు మాత్రమే పెండింగులో ఉన్నాయి. తొందరలోనే వాటిని కూడా చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తాము. 90 శాతము బిల్లులు చెల్లించాము. ఒకవేళ మీకేమైనా తప్పుడు సమాచారం ఇచ్చారేమో ఒకసారి కాంట్రాక్టర్లతో రివ్యూ చేయండి. పనులు చేయమంటే బిల్లులు రాలేదని వంక ఏదైనా చెప్పారేమో. నాకున్న సమాచారం మేరకు కేవలం రూ. 1,22,00,000/-ల బిల్లులు మాత్రమే పెండింగులో ఉన్నాయి. ఆ ఒక్క నియోజకవర్గానికే రూ.47 కోట్ల 24 లక్షలు చెల్లించాము. రాష్ట్రం మొత్తంలో రెండుపడకల ఇళ్ళ నిర్మాణానికి రూ.10,700 కోట్లు ఖర్చు పెట్టాము. ప్రస్తుతం జి.హెచ్.ఎం.సితో కలిపి దాదాపు 614 కోట్ల రూపాయలు మాత్రమే పెండింగు ఉన్నాయి. ఈ మధ్యకాలంలో రూ.1500 కోట్లను చెల్లించాము. మిగతావి కూడా తొందరలోనే చెల్లించి ఆ ఇళ్ళ కార్యక్రమం సజావుగా జరిగేందుకు ప్రయత్నం చేస్తాము.

బాల్క సుమన్ గారు మాట్లాడుతూ, రాజీవ్ రహదారుల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అక్కడ సౌకర్యాలు సరిగా కల్పించడంలేదని అన్నారు. తప్పకుండా సంబంధిత అధికారులను, National Highway Authorities, Toll Gate Officialsను పిలిపించి ఈ రెండు అంశాలపై సమీక్ష చేస్తాము. ఇంద్రారం టౌనులో సర్వీసురోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులు చేయడంలేదని అన్నారు. తప్పకుండా వారిని, నేషనల్ హైవే అథారిటీ, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులను, పిపిపి ఏజెన్సీ వారితో సమీక్ష చేసి ఇంద్రారం టౌనులో జరగవలసిన పనులను తొందరలోనే పూర్తిచేసే ఏర్పాటు చేస్తాము. వారు ఎంపిగా ఉన్నప్పుడు NH-63 నిజామాబాద్ నుంచి జగదల్‌పూర్ రోడ్డులో ఇంద్రారం ఎక్స్‌రోడ్డు నుంచి అర్జున్‌గుట్టకు రూ.240 కోట్లు మంజూరు చేశారు. అది వాస్తవమే. వారి కృషి వల్లనే అది మంజూరయింది. అయితే అక్కడ పనులు అనుకున్నంతగా జరగడం లేదన్నారు.

9.10 రా. అక్కడ కొన్ని ఫారెస్ట్ సమస్యలు ఉన్నాయి. ఫారెస్టు సమస్యలను పరిష్కరించుకుంటూ, ఎక్కడైతే ఫారెస్టు సమస్య లేకుండా ఫ్రంట్ ఉందో అక్కడ పనులు త్వరగా చేయాలని ఏజెన్సీని ఆదేశిస్తాము. దీని విషయంలో కూడా గౌరవ సభ్యులు బాల్క సుమన్‌గారిని పిలుచుకుని కన్సర్న్ స్టేక్‌హోల్డర్స్‌తో మాట్లాడి సమీక్ష చేసి తప్పకుండా ఈ పనులు జరిగేటట్లు చేస్తాము. అలాగే గౌరవ సభ్యులు మాట్లాడుతూ, మూడు లక్షల గృహ నిర్మాణాలకు సంబంధించిన స్కీమ్ ఎప్పటి నుంచి మొదలు పెడతారని అన్నారు, త్వరలోనే విధివిధానాలు ఖరారు చేసి, ఎందుకంటే మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు కాబట్టి, ఈ బడ్జెట్ సంవత్సరంలో మూడువేల గృహాలకు ఆర్థిక సహాయం చేసే విధంగా ప్లాన్ చేసుకుని కార్యక్రమాన్ని మొదలుపెడతాము. బడ్జెట్‌లో దానికి తగినట్లుగానే కేటాయించుకున్నాము. ఒక్కొక్క నియోజకవర్గానికి మూడువేల గృహాలు మొత్తం నాలుగు లక్షల గృహాలు ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఆర్థిక సహాయం చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయించడం జరిగింది. మొత్తం 119 నియోజకవర్గాలకి మూడు లక్షల

అర్హులై వేల పై చిలుకు అవుతుంది, మరొక నలభైవేల గృహాలు గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఉంటాయి. ఎక్కడైనా విపత్తు కారణంగా ఇల్లు కోల్పోయిన వారికి, రోడ్డు విస్తరణలో పోయిన వారికి, వరదలలో ఇల్లు కోల్పోయిన వారికి, భూ సేకరణలో ఇల్లు కోల్పోయిన వారికి ఇవ్వడానికి నలభై వేల గృహాలు గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గర ఉంటాయి. ప్రస్తుతానికి ఈ ఆర్థిక సంవత్సరంలో ఇదే నెంబర్ ఉంటుందని భట్టిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు :- అధ్యక్షా, సభ్యులు మొయినుద్దీన్, సీతక్క, భట్టి విక్రమార్కగారు మాట్లాడుతూ, మూడు వందల మంది పంచాయతీ కార్యదర్శులను తొలగించడం జరిగిందని అన్నారు. వారు తెలిసి అడుగుతున్నారో, తెలియక అడుగుతున్నారో నాకైతే అర్థం కావడంలేదు.

(తొలగించారని తాము అనలేదని సభ్యులన్నారు)

ఇక్కడ వారు గమనించాల్సిన అంశం ఏమిటంటే, గతంలో 3,396 మంది గ్రామ కార్యదర్శులు ఉండేవారు. ముఖ్యమంత్రిగారు నూతనంగా కొన్ని గ్రామపంచాయితీలను ఏర్పాటు చేసిన తరువాత, కొత్తగా 9,355 మందిని నియమించారు.

సీతక్కగారు మరియు ఇతరులు వాళ్ల తరఫున ఏదో మాట్లాడి సింపతీ సంపాదించడం కోసం, గ్రామ కార్యదర్శులకు పనిభారం పెరిగిందని అంటున్నారు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అభ్యంతరం)

గతంలో ఒక్కో కార్యదర్శి పది ఊర్లకు, ఐదు ఊర్లకు ఇన్‌చార్జిగా ఉండేవారు. అప్పుడు పని భారం పడలేదట! ఇప్పుడు వంద ఇండ్లు ఉన్న గ్రామానికి ఒక కార్యదర్శి ఉంటే పనిభారం బాగా పడుతుందని భట్టిగారు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక్కొక్క చిన్న గ్రామానికి కూడా కార్యదర్శి ఉన్నారు. దయచేసి సభ్యులు వినాలి, ప్లీజ్, వినాలన్నా, మీరు చెప్పినవన్నీ అబద్ధాలేమేము వినలేదా, కార్యదర్శుల వేతనాలు పెంచి వారికి అన్ని తీరులా లాభం చేకూర్చి, అన్ని తీరులా వసతులు కల్పించాము. చాలా మంది మహిళా కార్యదర్శులైనారు. వారు ప్రసవ సమయంలో ఐదారు నెలలు సెలవు పెడతారు. ఆ సెలవు పెట్టిన సమయంలో వెయిటింగ్ లిస్టులోని సీనియారిటీ ప్రకారం తీసుకున్నాము. మరలా వారు తిరిగి విధుల్లో చేరిన తరువాత వారిని తొలగించడం జరుగుతుంది. దానిపై సభ్యురాలు సీతక్కగారు మరియు ఇతర సభ్యులు ఎందుకు వారిని తొలగించారని మాట్లాడారు. ఒక్క గ్రామ కార్యదర్శి పోస్టు కూడా ఖాళీ లేకుండా నెలా రెండు నెలలు ఎవరైనా కార్యదర్శులు సెలవు పెట్టినా వెయిటింగ్ లిస్టు ప్రకారం వారిని తీసుకుంటున్నాము. తిరిగి వారు జాయిన్ అయ్యాక తీసివేయడం జరుగుతున్నది అది ఒప్పందం.

గిరిజన తండాలను కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలి, మా గూడెం మా రాజ్యం కావాలని మీ ప్రభుత్వంలో కొట్లాడి కొట్లాడి, విసుగెత్తిపోయారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెసు పార్టీ పెట్టి చేయలేదు. ములుగు నియోజకవర్గంలో చాలా వరకు వంద ఇండ్లు ఉన్న కూడా గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయబడింది. ఆ గ్రామాలన్ని బాగు చేశాము. సంవత్సరానికి వారి జనాభా లెక్కల ప్రకారం రెండు లక్షల రూపాయలు కూడా రావు. అలాంటిది చిన్న గ్రామ పంచాయతీకి ఐదు లక్షల రూపాయలు ఇచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది. దాని గురించి సభ్యులు చెప్పలేదు. గ్రామానికి ఒక ట్రాక్టరు వచ్చింది, పరిశుభ్రంగా తయారైంది, ట్రాక్టరు ద్వారా ఆదాయం వస్తున్నది, అప్పుడు చదివి వినిపించాను, గౌరవ సభ్యురాలు సీతక్క గారు లేరు. ట్రాక్టరు వల్ల 20లక్షల రూపాయలు సంపాదించిన గ్రామ పంచాయతీ కూడా ఉన్నది. హరితహారం కార్యక్రమంలో చెట్లకు నీరు అందించడానికి ట్యాంకర్ ద్వారా ట్రిప్పుకు ఆరువందల రూపాయల చొప్పున ఒక్కొక్క గ్రామం 20 లక్షల రూపాయలు సంపాదించింది. ఆ విధంగా సంపాధించుకుని గ్రామాలు అభివృద్ధి చెందాయి. పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ కార్యదర్శి వల్ల గ్రామాలకు అందం వచ్చింది. 70 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన వాటికే గ్రామపంచాయతీ భవనాలకే దిక్కులేదు. ఈరోజు గౌరవ సభ్యులు భట్టిగారు గ్రామపంచాయతీలని ఉపన్యాసాలు ఇస్తున్నారు. అడగడంలో తప్పులేదు. వాస్తవాలను కూడా అర్థం చేసుకోవాలి. కొత్త

గ్రామ పంచాయతీలకు గిరిజన తండాలకు గూడాల కోసం ప్రతి గ్రామ పంచాయతీ బిల్డింగ్ పెట్టాలని, ప్రణాళిక తయారు చేశాము, నిన్న నేను, గౌరవ ఆర్థిక మంత్రి హరీష్‌రావుగారు కూర్చోని ఆ మ్యాప్‌ను డిసైడ్ చేసి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి రూ.25లక్షలు ఖర్చు చేసే ఏర్పాటు చేయబోతున్నాము. ఆల్రెడి గౌరవ ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌లో ప్రకటించారు. ముఖ్యమంత్రిగారి స్పీచ్‌లో కూడా చెప్పారు. అన్ని గ్రామ పంచాయతీలకు బిల్డింగ్స్ రాబోతున్నాయి. గిరిజన తండాలకు రోడ్లు, ఎస్సీ కాలనీలకు రోడ్లు మొదలైన వాటి గురించి ప్రణాళిక ప్రకారం బడ్జెట్‌లో పెట్టాము. దానిని మెచ్చుకోండి, త్రీ ఫేజు కరెంటు మొదలైనవన్నీ ఇస్తున్నాము.

గౌరవ సభ్యురాలు సీతక్కగారిని ఒక్కటే అడగదలచుకున్నా, ఇదివరకు ములుగు నియోజకవర్గంలో గిరిజన గూడెంలో, తండాల్లో, ఆదివాసి గూడెంలో ఎక్కడైనా విద్యుత్తు సరఫరా ఉందా, త్రాగేందుకు మంచి నీటి సౌకర్యం ఉందా, ఈరోజు ఎంత దూరమైన మిషన్ భగీరథ ద్వారా ట్యాంక్ కట్టించి మంచి నీరు సరఫరా చేస్తున్న మహానుభావుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కాదా? కరెంటు లేకపోతే మొన్న రూ.330 కోట్లు ఖర్చు చేసి ప్రతి తండాకు, ప్రతి గూడానికి, ప్రతి ఆదివాసి తండాకు కరెంటు ఇచ్చిన మహానుభావుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు.

9.20 రా. నేను ఇంకొక విషయం చెబుతున్నాను. సీతక్కగారు మళ్లీ ఒక ప్రశ్న అడిగింది. ఇనుగుర్తి మండలం, మల్లంపల్లి మండలం గురించి ముఖ్యమంత్రిగారు సానుకూలంగా ఉన్నారు. సంబంధిత కలెక్టరు గారి ద్వారా రిపోర్టు తెప్పించుకున్న తరువాత ఆ మండలానికి చెందిన వారే ఫలానా గ్రామాన్ని ఇనుగుర్తి, మల్లంపల్లి మండలంలో కలపొద్దని రిప్రజెంటేషన్ ఇచ్చినందువలనే ప్రాసెస్ ఆగిపోయింది. సీతక్కగారు అడిగినట్లుగా చేయడానికి ముఖ్యమంత్రిగారు సానుకూలంగా ఉన్నారు. ఇదే అంశం గురించి సభ్యులు శంకర్ నాయక్‌గారు, సత్యవతి రాథోడ్‌గారు, కవితగారు, సంబంధిత జిల్లా పరిషత్తు ఛైర్మన్ గార్లు కూడా అడుగుతున్నారు కానీ ఆ గ్రామస్థులు సహకరించడం లేదు. కేవలం ఒక గ్రామాన్ని అయితే మండలం చేయలేము, మండలం చేయాలంటే కనీస జనాభా ఉండాలి. కాబట్టి ఆ విధంగా సదరు గ్రామాల ప్రజలను ఒప్పించి లేఖ తీసుకొస్తే ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉన్నదని తెలియజేస్తున్నాను. అయినప్పటికీ ఏదో ఒక రకంగా చేద్దామని అనుకుంటున్నాం, మీరే సదరు గ్రామాల ప్రజలను ఒప్పించి లేఖ తీసుకొచ్చి నట్లైతే ప్రాసెస్ ఇంకా సులభతరమవుతుందని తెలియజేస్తున్నాను.

వడ్డీ లేని రుణాల గురించి సభ్యులు మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాల కింద కేవలం నాలుగు వేల కోట్ల రూపాయలే ఇవ్వడం జరిగింది. కానీ కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు 12వేల కోట్ల రూపాయలు ఇస్తున్నాము. అయినప్పటికీ ఒక్కసారి కూడా మా సోదరులు మెచ్చుకోలేదు. అదే విధంగా 230 కోట్ల రూపాయలను నిన్ననే ఆర్థిక శాఖ మంత్రిగారు రిలీజ్ చేయడం జరిగింది.

మార్చి, 8వ తారీఖునాడు మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామం, ప్రతి మండలం నుంచి ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలిపారనే సంగతి మర్చిపోయారా అని అడుగుతున్నాను. మా ప్రభుత్వంలో మహిళలకు అమలు చేస్తున్న పథకాల గురించి వారు వింటానంటే మా హరీష్‌రావు గారు చాలా చక్కగా చెబుతారు. వారు చెప్పింది వింటే మళ్లీ ఇదే ప్రతిపక్ష సభ్యులు చప్పట్లు కొడతారు. అంతే కాకుండా మిషన్ భగీరథ గురించి సభ్యులు మాట్లాడుతూ ఒక పక్కన నీళ్లు వస్తున్నాయి గాని ఇంకొక పక్కన రావడం లేదని చెప్పారు. పాత స్కీము కరెక్టుగా లేదు.

(శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారూ మీరు కాంగ్రెస్ సభ్యులవైపు చూసి చెప్పొద్దని అందుకే చెబుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, నేను మీవైపు చూసే చెబుతున్నాను. గతంలో రాజగోపాల్‌రెడ్డి గారు వారి నియోజకవర్గంలో మిషన్ భగీరథ ద్వారా నీళ్లు రావడం లేదని ఇదే సభలో చెబితే వెంటనే ముఖ్యమంత్రిగారు మాతో మాట్లాడి సదరు సమస్యను పరిష్కరించాలని ఆదేశిస్తే నేను, జగదీష్‌రెడ్డి

గారు వెళ్లి అక్కడ రెవ్యూ మీటింగు పెట్టగా రాజగోపాల్‌రెడ్డి గారు అడ్రస్సే లేరు. ఇప్పుడు కూడా భట్టి గారికి చెబుతున్నదేమంటే వారి నియోజకవర్గానికి వెళ్లి రెవ్యూ మీటింగు పెట్టుకొని మాట్లాడితే అక్కడ మీడియా వాళ్లు కూడా ఉంటారు, కాబట్టి మీటింగులో చర్చించి, సమస్యను పరిష్కరించుకుందాం. కానీ అసలు నీళ్లే రావడం లేదని చెప్పడం మాత్రం కరెక్టు కాదని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

جناب ٹی۔ ہریش راؤ (JANAB T. HARISH RAO): اسپیکر صاحب! ہمارے کوثر محی الدین صاحب نے کہا کہ مشن کاکتیہ پروگرام بہت اچھا چل رہا ہے۔ اسی طریقہ سے وہ شہر حیدرآباد میں تالابوں کے بارے میں بھی بول رہے تھے۔ Already وزیر بلدیہ محکمہ آبپاشی کے ساتھ مل کر حیدرآباد کے بہت سارے تالابوں کو ترقی دے رہے ہیں۔ اور بھی کوئی تالاب باقی رہ جائیں تو آپ منسٹر صاحب کو ایک لیٹر دے دیجئے۔ مزید تالابوں کا اگر کام کروانا ہو تو ہم کروائیں گے۔

గౌరవనీయులు సీతక్కగారు చెరువుల గురించి చిన్నగనే చెప్పారు, ఎక్కువ అడగలేదు కానీ రామప్ప, లక్నవరం కెనాల్స్‌ను మెయింటెనెన్స్ చేయాలని చెప్పారు. ఇప్పటికే కొంత చేయడం జరుగుతున్నది, ఇంకా ఏవైనా మేజర్ రిపేర్లు ఉంటే కూడా అధికారులను ఆదేశించి తప్పకుండా ఆ కెనాల్స్ మెయింటెనెన్స్‌ను పూర్తి స్థాయిలో జరుపుతామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు బాల్కసుమన్‌గారు రెండు, మూడు ప్రశ్నలు వేశారు. గోదావరిని, కావేరికి కలిపే విషయంలో సుమన్‌గారు ప్రశ్న అడిగారు. దీని గురించి ఇంతకు ముందే చాలా స్పష్టంగా చెప్పాము. అసలు గోదావరి బేసిన్‌లో తెలంగాణ ప్రాజెక్టులను క్లియర్ చేయకుండా గోదావరి నీటిని క్రిష్ణా బేసిన్‌కు, క్రిష్ణా నుంచి పెన్నాకు, పెన్నా నుంచి కావేరికి తీసుకెళ్లడమనేది ఒక పెద్ద జోక్. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు పూర్తిగా తీరకుండా తెలంగాణ ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీళ్లు కేటాయించకుండా ఎట్టి పరిస్థితులలో తెలంగాణ ప్రభుత్వం దీనిని అంగీకరించదు. ఇందాక మాట్లాడుతుంటే భట్టిగారు కూడా ఏ ప్రాజెక్టులు అని అడిగారు. ఎందుకంటే ఉమ్మడి రాష్ట్రంలోనే ఆ ప్రాజెక్టులకు రూపకల్పన చేసి కొంత వరకు ఎగ్జిక్యూట్ చేశారు గాని అప్పుడు వారు నిర్లక్ష్యం చేశారు. ఆ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, క్లియరెన్సులు తీసుకోకపోవడం వలన ఇప్పుడు GRMB, KRMB వచ్చినప్పుడు తప్పకుండా వాటి క్లియరెన్సులు తీసుకోవాల్సి వస్తున్నది. అలాంటివి సీతారామ ప్రాజెక్టు, సమ్మక్కసాగర్ ప్రాజెక్టు, మోడికుంట వాగు, చిన్న కాళేశ్వరం, చనాకా -కొరాట, చౌటుపల్లి హన్మంతురెడ్డి స్కీము, గూడెం లిఫ్టు ఇరిగేషన్ వంటి ఏడు ప్రాజెక్టుల డీపీఆర్‌లన్నీ మేం GRMBకి సబ్‌మిట్ చేశాము. వాస్తవానికి ఆరు నెలల్లోపు వాటికి క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వలేదు. వాటి గురించి మేం ఇంకా సీరియస్‌గా పర్స్యూ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ అధికారులను, GRMB అధికారులను రెగ్యులర్‌గా డిపార్ట్‌మెంటు పర్స్యూ చేస్తున్నది. ముఖ్యమంత్రిగారు స్వయంగా కేంద్ర మంత్రిగారిని కలిసి వీటికి క్లియరెన్సులు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మేం కూడా ఈ ఏడు ప్రాజెక్టులకు ఎందుకు క్లియరెన్సులు ఇవ్వడం లేదని అడుగుతున్నాము. నీళ్లు ఉన్నాయని వారే చెబుతున్నారు. తీసుకెళ్లి నీళ్లు లేని పెన్నా బేసిన్‌కో లేదంటే కావేరి బేసిన్‌కో నీళ్లు తీసుకుపోతామని అంటున్నారు. నీళ్లు సమృద్ధిగా ఉంటే తక్షణమే ఈ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఈ సభ ద్వారా GRMBని, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా కోరుతున్నాము.

గౌరవ సభ్యులు సుమన్ గారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టారు, దీంట్లో కేంద్ర ప్రభుత్వ వాటా ఏమైనా ఉన్నదా అని వారు అడిగారు. ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు 77వేలా 857 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం నుంచి నయా పైసా సహకారం లేదని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం కేవలం అభినందలు మాత్రం ఇచ్చింది. సిడబ్ల్యూసి ఛైర్మన్ గారు మన దగ్గరికి వచ్చినప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు ఒక మహా అద్భుతమని, తెలంగాణ రాష్ట్రం నుంచి మేం నేర్చుకొని పోతున్నామని సిడబ్ల్యూసిలో దేశవ్యాప్తంగా పనిచేస్తున్న ఇంజనీర్లను మన తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ఇక్కడ నేర్చుకొని వెళ్లి అభినందనలు మాత్రం ఇచ్చారు తప్ప నిధులు మాత్రం నయా పైసా ఇవ్వలేదు.

అదే విధంగా సుమన్ గారికి వారి జిల్లా అంటే చాలా ప్రేమ. ఇదే ప్రశ్నను ఇదే సభలో నన్ను మూడు సార్లు అడిగారు. వారు పట్టు వదలని విక్రమార్కుడి మాదిరిగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా చెన్నూరు లిఫ్టు ఇరిగేషన్ స్కీం, కుట్టి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, వార్ధా ప్రాజెక్టు గురించి వారు అడిగారు. ఈ ప్రాజెక్టు మీద గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా కీన్‌గా ఉన్నారు కాబట్టి త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి, పనులు ప్రారంభిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ హయాంలో స్మశాన తెలంగాణ చేశారని నేను చెబితే మా భట్టి అన్నకు చాలా కోపం వచ్చింది. ఉన్నది అంటే అంత కోపానికి రావద్దన్నా. సమైక్య రాష్ట్రంలో ఏముందన్నా? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిననాడు తెలంగాణ రాష్ట్రంలో ఆకలి చావులు, ఆత్మహత్యలు, వలసలు, ఎండిపోయే పంటలు, బొంబాయి, దుబాయి, బొగ్గుబాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇచ్చిందేమైనా ఉన్నదా అని అడుగుతున్నాను. నేను అన్నదాంట్లో తప్పేమున్నది. ఇదే మా మెదక్ జిల్లాలోని దుబ్బాక ప్రాంతంలో, మిర్దొడ్డి ప్రాంతంలో, దౌల్తాబాద్ ప్రాంతంలో, గజ్వేల్ ప్రాంతంలో పరిస్థితులు ఎలా ఉండేవో నాకు తెలుసు. నేను ఎమ్మెల్యేగా ఉన్నాను కాబట్టి నాకు తెలుసు. ఎండా కాలం వచ్చిందంటే గంజి కేంద్రాలు పెట్టి ప్రజలను బ్రతికించుకునే ప్రయత్నం చేసేవారు. ఎందుకంటే పిల్లలందరూ పొట్టచేత పట్టుకొని బొంబాయి, దుబాయికి వెళితే ముసలి తల్లిదండ్రులకు అన్నం పెట్టేవారు లేకపోతే స్వచ్ఛంద సంస్థలు గంజి కేంద్రాలను పెట్టి ప్రజలను బ్రతికించుకునేటటువంటి రోజులు నేను ఎమ్మెల్యే అయిన తరువాత చూశాను.

9.30 రా. అధ్యక్షా, ఉన్న విషయాన్ని మేము అన్నాం. ఈరోజు ఆ పరిస్థితి ఉందా? ఈవాళ్ల పది రాష్ట్రాల ప్రజలు మన రాష్ట్రంలో బ్రతకడానికి వస్తున్నారు. అది ఎక్కడినుండి ఎక్కడికి పోయిందో ఒక్కసారి వారు ఆలోచించాలని కోరుతున్నాను. అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారికి చాలా కోపం వచ్చింది. వారు మాట్లాడుతూ, ఎస్ఆర్ఎస్పి కట్టలేదా, ఎల్లంపల్లి కట్టలేదా, దేవాదుల కట్టలేదా అని అన్నారు. వాస్తవమే, నేను భట్టిగారిని అడుగుతున్నాను. ఎస్ఆర్ఎస్పిని కట్టి ఎన్నేండ్లు అయింది అధ్యక్షా. నాలుగు దశాబ్దాలు వారు అధికారంలో ఉంటే, ఏనాడైనా ఎస్ఆర్ఎస్పి చిట్టచివరి ఆయకట్టుకు నీళ్లిచ్చారా అధ్యక్షా. ఎక్కడనైనా చెప్పండి. అంత దూరం ఎందుకు అధ్యక్షా. వారి జిల్లాను పరిశీలించినా కోదాడకు రాలేదు, తుంగతుర్తికి రాలేదు, సూర్యాపేటకు రాలేదు. మంథనిలో కష్టాల గురించి శ్రీధర్‌బాబు గారికి తెలుసు. అట్లా చెప్పుకొంటూ పోతే చాలా ఉన్నాయి. తొర్రూరుకు రాలేదు. డోర్నకల్‌కు రాలేదు, మహబూబాబాద్‌కు రాలేదు. నేను వారి జిల్లా గురించే చెబుతున్నాను. ఖమ్మం జిల్లాలో ఎస్ఆర్ఎస్పి డి-60 కెనాల్ 58,000 ఎకరాలకు నీళ్లిస్తుంది. కూసుమంచి, తిరుమలాయ పాలెం. నేలకొండపల్లి ఈ మూడు మండలాలకు నీళ్లిచ్చే ఎస్ఆర్ఎస్పి డి-60 నుండి వారి హయాంలో ఎన్నడైనా ఒకసారైనా నీళ్లు వచ్చాయా. ఈరోజు మా కమిట్‌మెంట్ ఏమంటే, ఆరోజుల్లో అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా Late Ram Reddy Venkat Reddy గారు ఎమ్మెల్యేగా ఉండే, ఆయన అడిగారు ఆ ప్రాంతానికి నీళ్లు వస్తలేవని.

గౌరవ ముఖ్యమంత్రి గారు భక్తరామదాసు ప్రాజెక్టును మంజూరు చేసి భారతదేశంలో ఎక్కడా లేని విధంగా 11 నెలల్లోనే భక్త రామదాసు ప్రాజెక్టును పూర్తి చేసి ఎస్ఆర్ఎస్పి టెయిలెండ్ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకుంటే దాని తొలి ఫలితం ఎస్ఆర్ఎస్పికి దక్కింది. కాళేశ్వరం ప్రాజెక్టు రాకముందు ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు కాలువల్లో తుమ్మలు మొలిచాయి. ఈరోజు ఎస్ఆర్ఎస్పి కాలువల్లో నిండుగా నీళ్లు ప్రవహిస్తూ చిట్టచివరి ఆయకట్టు వరకు మొట్టమొదటి సారిగా 14,40,000 ఎకరాలకు నీరందించామంటే అది టిఆర్ఎస్ ప్రభుత్వం, అది కాళేశ్వరం ప్రాజెక్ట్, అది గౌరవ ముఖ్యమంత్రి గారి కృషి అని బల్లగుద్ది చెప్పక తప్పదు. నాలుగు దశాబ్దాలు ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు కట్టినా ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2కు నీళ్లు ఇవ్వలేకపోయారు వారు. నాలుగు దశాబ్దాల్లో ఎస్ఆర్ఎస్పి స్టేజ్-1 ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోయారు. నాలుగేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి పూర్తిస్థాయిలో నీళ్లు అందించడం జరిగింది.

అదేవిధంగా దేవాదుల ప్రాజెక్టు గురించి మాట్లాడారు. అయ్యా మీరు కట్టిన దేవాదుల ఏడాదికి వంద రోజులు కూడా నడిచే పరిస్థితి లేకుండేది. అరవై, డెబ్బై రోజులు నీళ్లు వచ్చినా, అరవై ఎకరాలకు కూడా నీళ్లు అందకపోతుండేవి. గౌరవ ముఖ్యమంత్రి గారు అద్భుతంగా ఆలోచించి సమ్మక్క బ్యారేజీని పూర్తి చేయడం వల్ల దేవాదుల ప్రాజెక్టు 365 రోజులు వరంగల్ జిల్లా ప్రజల అవసరాలు తీరుస్తుంది. వారిదంతా అసమగ్రం, అసంపూర్తి, కాంట్రాక్టర్ల కోసం చేసిన పని వారిదైతే ,దానిని పూర్తిస్థాయిలో పరిష్కారం చేసి ప్రజలకు నీళ్లు అందించే విధంగా చేశాం. ఈరోజు ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు చిట్టచివరి ఆయకట్టుకు నీళ్లు అందించడం జరుగుతోంది. దేవాదులను 365 రోజులు నడిపిస్తున్నాం. అదేవిధంగా మేము వచ్చిన తరువాతనే ఎల్లంపల్లిలో నీళ్లు నిలపడం జరిగింది. అప్పటిదాకా అందులో కూడా వారు నీళ్లు నిలపలేకపోయారు. ఆర్ అండ్ ఆర్ డబ్బులు కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఇచ్చి నీళ్లు నిలిపాం.

ఇంకా వారు మాట్లాడుతూ, బోర్డులు పెట్టారు అని మాట్లాడారు. బోర్డులు ఎవరు పెట్టారు అధ్యక్షా, ఈ ఘనత వారిదే. Godavari River Management Board (GRMB) పెట్టాలి, Krishna River Management Board(KRMB) పెట్టాలని ఆరోజు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో చేర్చి తెలంగాణ మెడకు ఉరితాడు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది. దానిమీద ఇబ్బంది పెడుతున్న ఘనత బీజెపి పార్టీది. ఆరోజు GRMB, KRMB లు అనే కథ వారు పెట్టి ఉండకపోతే ఈ ఇబ్బంది తెలంగాణకు ఉండునా. మొన్ననే మా మంత్రి గారు చెప్పారు. హైదరాబాద్‌ను యు.టి. చేసినా ఫరవాలేదు అని మాట్లాడిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. ఈరోజు GRMB, KRMB లు అనే సమస్యను సృష్టించింది కాంగ్రెస్ పార్టీ, ఇబ్బంది పెడుతున్నది కేంద్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ.

ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టుకు 240టిఎంసిల నీటి కేటాయింపులు మేము సాధించాం అధ్యక్షా. వారు అధికారంలో ఉండి, ఢిల్లీలో వారి పార్టీ అధికారంలో ఉంటే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు నీటి అనుమతులే రాలేదు. ఆరోజు వారు పెట్టింది 160టిఎంసిలు. 160 కాదుకదా 100 టిఎంసిలు కూడా రాలేదు, అసలు క్లియరెన్స్‌లే రాలేదు. ఆ 160 టిఎంసిలను 240 టిఎంసిలకు పెంచి, కాళేశ్వరం ప్రాజెక్టుకు 240 టిఎంసిల నీటి కేటాయింపులతోపాటు అన్ని అనుమతులు సాధించిన ఒకే ఒక్క ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఖచ్చితంగా బోర్డులతో పోరాటం చేస్తున్నాం. బోర్డులమీద ఒత్తిడి పెంచుతాం, అన్ని అనుమతులు తీసుకువస్తాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుతాం. వారు ఓ మాటన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా నీళ్లు వస్తాయో, రావో తెలియదు, ఆందోళన కలుగుతుందని వారు అన్నారు. ఆ ఘనత ఎవరిది అధ్యక్షా. ఆరోజు పోతిరెడ్డిపాడును బార్లా తెరిచింది వారి ఘనతే. ఇక్కడనే ఇదే పోడియం దగ్గర ప్రతి బడ్జెట్ సమావేశాల్లో 30, 30 రోజులు పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ఆపాలని మేము ధర్నాలు చేస్తే, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇక్కడ కూర్చోని నవ్వుకున్నారు తప్ప, ఏనాడు మాతో కలిసి రాలేదు. 44,000 క్యూసెక్కులకు పోతిరెడ్డిపాడును పెంచి, పోతిరెడ్డిపాడు ద్వారా ఈరోజు ఇంత అన్యాయం జరగడానికి కాంగ్రెస్ పార్టీనే కారణం.

నాకు బాగా గుర్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఢిల్లీ నుండి ఆదేశాలిచ్చారు. శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి క్యాబినెట్‌లో మనం ఉండకూడదు, వాళ్లు అన్యాయంగా పులిచింతల, పోతిరెడ్డిపాడు కడుతున్నారని చెబితే ఆనాడు ఆరుగురం మంత్రులం ఒక్క క్షణంలో రాజీనామా చేసి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పదవులు వదులుకున్న చరిత్ర టిఆర్ఎస్ పార్టీది. ఆరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్కరు కూడా స్పందించలేదు. మేము క్యాబినెట్ మంత్రి పదవులకు రాజీనామా చేసి ఇదే సభ నుండి బయటకు వెళ్లిపోయాం, ప్రభుత్వం నుండి వైదొలిగాం, ఎమ్మెల్యే పదవులకు రాజీనామ చేశాం. బడ్జెట్ సమావేశాల్లో రోజుల తరబడి ఇక్కడ ప్లకార్డులు పట్టుకొని గొంతు మూగపోయేదాకా తెలంగాణ ప్రజల పక్షాన ఆరోజు పోరాటం చేశాం.

భట్టి గారికి ఇప్పుడు కూడా చెబుతున్నాం. ఆరోజు పోరాటం చేశాం, ఈరోజు కూడా పోరాటం చేస్తున్నాం.

ఈరోజు ప్రభుత్వంలో ఉన్నాం గనుక లీగల్ బ్యాటిల్ చేశాం. రాయలసీమ ఎత్తిపోతల పథకం మీద స్టే తీసుకువచ్చింది తెలంగాణ ప్రభుత్వం అని నేను మనవి చేస్తున్నాను. ఇంకా కొట్లాడుతాం. రాయలసీమ ఎత్తిపోతల పనులను నిలిపివేసే విధంగా మంచి న్యాయవాదులను పెట్టి, ముఖ్యమంత్రి గారే స్వయంగా సమీక్షించడం ద్వారా పనులు నిలిపి వేయించగలిగామని మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మాకు బాధ్యత ఉంది. ఉద్యమంలో ఉన్నా పోరాడాము. ప్రభుత్వంలో ఉన్నా రాష్ట్రప్రయోజనాల కోసం చట్టబద్ధంగా కొట్లాడుతున్నాం.

అదేవిధంగా భట్టి గారు మాట్లాడుతూ, తమ్మిడిహట్టి ప్రాజెక్టును డెడ్ చేశారని అన్నారు. అధ్యక్షా, మేము డెడ్ చేయలేదు, దానిని రివైజ్ చేశాం. నీళ్లు లేని చోట, wild life forest లో, అంతర్ రాష్ట్ర వివాదాల్లో వారు ఇరికిస్తే, దానిని రివైవ్ చేసి నీళ్లు తెచ్చి చూపించామని మీద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పటికి కూడా డా.బి.ఆర్. అంబేద్కర్ వార్ధా ప్రాజెక్టును యధావిధిగా కొనసాగిస్తుంది ప్రభుత్వం. అంబేద్కర్ గారి పేరు మీద వారు ఎక్కడైతే తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టును ప్రతిపాదిస్తే ఆ వైల్డ్‌లైఫ్‌ను తప్పిస్తూ, వార్ధామీద బ్యారేజ్‌ను కట్టి ఆదిలాబాద్ జిల్లాలో మిగిలిపోయిన ప్రాంతాలకు నీళ్లు ఇచ్చే విధంగా యధావిధిగా డా.బి.ఆర్. అంబేద్కర్ వార్ధా ప్రాజెక్టును ప్రభుత్వం కొనసాగిస్తుంది.

అధ్యక్షా, నాగార్జున సాగర్ జోన్-2, జోన్-3 సమస్య గురించి వారు ప్రస్తావించారు. దానిమీద ప్రభుత్వం కూడా ఆలోచిస్తుంది. చిన్నపాటి లిఫ్టులు ఏదైనా పెట్టి ఆ సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం తెచ్చే విషయంలో ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఏదిఏమైనా ఒక బాధ్యతగా ఈ ప్రభుత్వం పని చేస్తుంది. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం సహించదు. ఎందుకంటే, పోరాటం చేసి రాష్ట్రం సాధించిన పార్టీ అధికారంలో ఉంది గనుక మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం. రాజకీయాలకంటే కూడా ఈ రాష్ట్రప్రజల హక్కులు కాపాడటమే మాకు ముఖ్యం. గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు అదే నేర్పారు. వారి డైరెక్షన్‌లో ఈ రాష్ట్రప్రయోజనాల కోసం తప్పకుండా చివరిదాకా ప్రయత్నం చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు కౌసర్ మొయినుద్దీన్ గారు 33కెవి, 11కెవి లైన్స్ షిఫ్టింగ్ గురించి అడిగారు. తప్పకుండా వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తామని వారికి తెలియజేస్తున్నాను. రంజాన్ పండుగ సందర్భంగా మొబైల్ ట్రాన్స్‌ఫారమ్స్ కావాలని అడిగారు. వాటిని కూడా తప్పకుండా ఏర్పాటు చేస్తాం. అట్లాగే గౌరవ సభ్యురాలు డి. అనసూయ గారు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో 30 కనెక్షన్స్ ఏవో ఆగి ఉన్నాయని చెప్పారు. వాటి విషయంలో అటవీ అధికారులు objections raise చేస్తున్నారు. వాటి పరిష్కారానికి అటవీ అధికారులతో తొందరలోనే ఒకటి కో-ఆర్డినేషన్ మీటింగ్ పెట్టి ఆ సమస్యను కూడా పరిష్కరిస్తాం. అట్లాగే భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్‌లో భాగంగా భూములు కోల్పోయిన వారికి కాంపెన్‌జేషన్ ఇవ్వాలని అడిగారు. రూల్స్ ప్రకారం ఏ పద్ధతిలో ఇవ్వాలో ఆ పద్ధతిలో ఇచ్చేస్తాం.

9.40 రా. **శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి** :- అధ్యక్షా శ్రీమతి అనసూయ గారు Advocate Welfare Fund నుంచి జూనియర్ అడ్వకేట్లకు అదనంగా నిధులను కేటాయించాలని కోరారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణాలో అడ్వకేట్ల ఫండుకు ముఖ్యమంత్రిగారు 100 కోట్ల రూపాయలు ఇచ్చారు. జూనియర్ అడ్వకేట్లకు నిధులు కావాలన్నారు, తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, గోదావరి జలాలకు సంబంధించి రివర్ బోర్డ్స్ పెట్టారు. ఇది మీ పుణ్యామే అని హరీష్‌రావుగారు అన్నారు. మేము బైఫర్‌కేషన్‌లో పెట్టిన అంశాలన్నీ ఈ రాష్ట్రప్రయోజనాలకోసం పెట్టినవే. అవి సరిగా వాడుకోవడం మీకు చేతకావడంలేదు. ఈ ఇరిగేషన్ టెక్నాలజీలు అన్నీ కూడా late 90's లో వచ్చాయి. ఆ టెక్నాలజీలు ఎప్పుడైతే అందుబాటులోకి వచ్చేంతవరకు అక్కడ డ్యాంలు కట్టడానికి గానీ, వాటర్ ని లిఫ్ట్ చేయడానికి కానీ అవకాశం లేదు. 2004 సం.లో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టులన్నిటినీ డిజైన్ చేసింది. ఆ చేసినదాన్నే మీరు మళ్ళీ రీ-డిజైన్ చేసి అక్కడ కట్టి, ఇక్కడ

కట్టి, అటు కట్టి, ఇటు కట్టి ఏమీలేకుండా చేశారు. ఇందాక మంత్రిగారు మాట్లాడుతూ మేము మల్లన్నసాగర్‌ను బ్రహ్మాండంగా చేశాము. మీరొచ్చి చూడండి అన్నారు. ఒక్క మల్లన్న సాగరే కాదు, నేను పాదయాత్ర చేస్తూ నా నియోజకవర్గంలో ప్రాజెక్టులన్నీ చూస్తాను. వారు మల్లన్నసాగర్ రమ్మన్నారు కదా, ఒక్క మల్లన్న సాగరే కాదు నేను అన్నీ ప్రాజెక్టుల దగ్గరకు వస్తాను. తెలంగాణ ప్రయోజనాల కొరకు ఆనాడు మేము మొదలుపెట్టినవి ఏంటి? మీరు చేస్తున్నదేంటి? ఈ రాష్ట్రానికి ఎవరిద్వారా ప్రయోజనం జరుగుతుందో చూపిద్దాం. మీ ఆహ్వానాన్ని మేము మన్నిస్తాం. మేము వస్తాం, మీరుకూడా రావాలి.

శ్రీ టి.హరీష్‌రావు :- అధ్యక్షా, భట్టిగారేమో రాజకీయ ఉపన్యాసం చేస్తారు, మమ్మల్నేమో చేయొద్దు అంటారు. అసలు మీరు (కాంగ్రెస్) ఏం చేశారు. ఈ బోర్డులు పెట్టాల్సిన అవసరం ఏంటి. మేము అదిచేశాం, ఇది చేశాం అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చారు. తెలంగాణకు మొండిచేయి చూపించారు. ఇది కూడా కాంగ్రెస్ పార్టీ వాళ్ళ పుణ్యమే. నిజంగా మీకు సోయి ఉంటే పోలవరంతోపాటూ, తెలంగాణలోని ప్రాణహిత - చేవెళ్ళ ప్రాజెక్టులకు కూడా జాతీయ హోదా ఇచ్చి ఉంటే ఈరోజు తెలంగాణా బాగుపడకపోవునా. ఎందుకుచేయలేదు ఆపని. ఏడేండ్లు ఢిల్లీలో అధికారంలో ఉన్నారు. ఈ రాష్ట్రంలో కూడా అధికారంలో ఉన్నారు. ఎందుకు ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా తీసుకురాలేక పోయారు. ఎందుకు తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజీ కట్టలేకపోయారు. ఇందాక లెక్కలు కూడా చెప్పాను. సర్వేల పేరుమీద, మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరుమీద రూ. 2000 వేల కోట్లు జేబులో వేసుకున్న ఘనత మీదే. తెలంగాణ రాష్ట్రానికి కనీసం రూ. 200 కోట్ల రూపాయల పని కూడా చేయకుండా అన్యాయం చేశారు. ఆరోజు మీలాంటి వారు మాట్లాడకపోవడం వల్లనే ఈరోజు ఈ సమస్య వచ్చింది. అధ్యక్షా, నేను చెప్పాలంటే ఇంకా చాలా చెప్తా. నేను అన్నీ ప్రాజెక్టులు తిరుగుతా అంటుండు. తిరగండి సంతోషంగా. మల్లన్నసాగర్‌కు, కొండపోచమ్మ సాగర్‌కు, రంగనాయకసాగర్‌కు రండి. ఆడికొచ్చి ఆ గోదావరి నీళ్ళను నెత్తిన ఇంత జల్లుకోండి. మీరు చేసిన పాపాలు ఏమైనా ఉంటే కొన్ని పోతాయి. ఆ నీళ్ళు చల్లుకుంటే అట్లనైనా చేసిన పాపాలు కొన్ని పోతాయని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER :- Replies on Demands for Grants are over. Now, voting on Demands for Grants.

The question is:

DEMAND NO. XXXI - PANCHAYAT RAJ

130. MR. SPEAKER :- The question is :
To reduce the allotment of Rs. 12,811,92,11,000/- for Panchayat Raj by

Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించనందుకు.

131. To reduce the allotment of Rs. 12,811,92,11,000/- for Panchayat Raj by

Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయతీలలో రహదారుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైనప్పటికి చర్యలను తీసుకోనందుకు.

132. To reduce the allotment of Rs. 12,811,92,11,000/- for Panchayat Raj by

Rs. 100/-

అనేక పంచాయితీల్లో కల్వర్టుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నందుకు.

133. To reduce the allotment of Rs. 12,811,92,11,000/- for Panchayat Raj by

Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నందుకు.

134. To reduce the allotment of Rs. 12,811,92,11,000/- for Panchayat Raj by

Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీల్లో గ్రంథాలయాల స్థాపనను చేయనందుకు.

DEMAND NO. XXXII- RURAL DEVELOPMENT

135. To reduce the allotment of Rs. 12,286,63,44,000/- for Rural Development by

Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో రహదారులు అస్తవ్యస్తంగా అయినప్పటికి చర్యలను తీసుకోనందుకు.

136. To reduce the allotment of Rs. 12,286,63,44,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైనప్పటికీ సరైన చర్యలు తీసుకోనందుకు.

137. To reduce the allotment of Rs. 12,286,63,44,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో సురక్షిత త్రాగునీరు సరఫరా చేయలేకపోతున్నందుకు.

138. To reduce the allotment of Rs. 12,286,63,44,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు లేనందుకు.

139. To reduce the allotment of Rs. 12,286,63,44,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో గ్రామ పరిపాలనా కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించనందుకు.

DEMAND NO. XI- ROADS AND BUILDINGS

140. To reduce the allotment of Rs. 17,599,11,05,000/- for Roads and Buildings by Rs. 100/-

Several accidents are occouring on National Highways and State Highways. No proper measures taken by the Government.

141. To reduce the allotment of Rs. 17,599,11,05,000/- for Roads and Buildings by Rs. 100/-

Widening of the several State Highways are not taken up causing great hardships to the general public.

142. To reduce the allotment of Rs. 17,599,11,05,000/- for Roads and Buildings by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక చోట్ల జిల్లా కేంద్రాలకు గ్రామీణ ప్రాంతాల నుండి రహదారి సౌకర్యాలను విస్తరించనందుకు.

143. To reduce the allotment of Rs. 17,599,11,05,000/- for Roads and Buildings by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నప్పటికి చర్యలను తీసుకోనందుకు.

144. To reduce the allotment of Rs. 17,599,11,05,000/- for Roads and Buildings by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక మారుమూల గిరిజన గ్రామాలకు సరైన రహదారి సౌకర్యాలను కల్పించనందుకు.

DEMAND NO. XXXIII- IRRIGATION AND COMMAND AREA DEVELOPMENT

145. To reduce the allotment of Rs. 22,637,82,35,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-.

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ముంపు ప్రాంతాలను పరిరక్షించలేక పోతున్నందుకు.

146. To reduce the allotment of Rs. 22,637,82,35,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-.

శ్రీరాంసాగర్, జగన్నాథపూర్, మత్తడి వాగు, భీమా ప్రాజెక్టులకు తగినన్ని నిధులు కేటాయించనందుకు.

147. To reduce the allotment of Rs. 22,637,82,35,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-.

రాష్ట్రంలోని పట్టు చిన్న నీటి తరహా ప్రాజెక్టుల నిర్మాణం నత్తనడకన సాగుతున్నందుకు.

148. To reduce the allotment of Rs. 22,637,82,35,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-.

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నందుకు.

149. To reduce the allotment of Rs. 22,637,82,35,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-.

రాష్ట్రంలో అనేక చోట్ల కరకట్టల పటిష్టతకు చర్యలు తీసుకోనందుకు.

DEMAND NO. XXXV- ENERGY

150. To reduce the allotment of Rs. 9,374,86,29,000/- for Energy by Rs. 100/-.

Regarding State Government is contemplating to increase the power tariff of Domestic users.

151. To reduce the allotment of Rs. 9,374,86,29,000/- for Energy by Rs. 100/-.

State Discoms are in huge Debts and are put in losses. The Government failed to protect the Discoms.

152. To reduce the allotment of Rs. 9,374,86,29,000/- for Energy by Rs. 100/-.

Compensation is not being paid to the family members of the Line Men who lost their lives on poles.

153. To reduce the allotment of Rs. 9,374,86,29,000/- for Energy by Rs. 100/-.

Government failed to sanction the subsidy to TRANSCO & DISCOMS, causing huge burden on them.

DEMANDS NO. III- ADMINISTRATION OF JUSTSICE

154. To reduce the allotment of Rs. 1,186,14,33,000/- for Administration of Justice by Rs. 100/-.

రాష్ట్రంలోని వివిధ స్థాయి కోర్టులలో లక్షలాది కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలను తీసుకోనందుకు.

155. To reduce the allotment of Rs. 1,186,14,33,000/- for Administration of Justice by Rs. 100/-.

డిమాండ్ మేరకు వివిధ కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయుటలో విఫలం అవుతున్నందుకు.

156. To reduce the allotment of Rs. 1,186,14,33,000/- for Administration of Justice by Rs. 100/-.

రాష్ట్రంలోని ఫీడర్ గుమస్తా కుటుంబాలకు గృహ, వైద్య వసతులను కల్పించడంలో నిర్లక్ష్యం చూపుతున్నందుకు.

157. To reduce the allotment of Rs. 1,186,14,33,000/- for Administration of Justice by Rs. 100/-.

రాష్ట్రంలో అన్ని చోట్ల గ్రామ న్యాయాలయాల ఏర్పాటుకై నిర్లక్ష్య ధోరణిని చూపుతున్నందుకు.

158. To reduce the allotment of Rs. 1,186,14,33,000/- for Administration of Justice by Rs. 100/-.

రాష్ట్రంలోని వివిధ స్థాయిలలో ఉన్న న్యాయ స్థానాలలో మాతృ బాషలోనే వాద ప్రతిపాదనలకు సరైన చర్యలను తీసుకొనందుకు.

DEMAND NO. 000- GENERAL ADMINISTRATION AND ELECTIONS

159. To reduce the allotment of Rs. 287,31,74,000/- for General Administration and Elections by Rs. 100/-.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుకై వినతులు వస్తున్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు.

160. To reduce the allotment of Rs. 287,31,74,000/- for General Administration and Elections by Rs. 100/-.

కీలకమైన పలు కమీషనర్ స్థాయి పోస్టులలో Non-IAS కేడర్ వారిని నియమిస్తున్నందుకు.

161. To reduce the allotment of Rs. 287,31,74,000/- for General Administration and Elections by Rs. 100/-.

సచివాలయ భవన నిర్మాణ విషయంలో పర్యావరణ నిబంధనలను పాటించనందుకు.

162. To reduce the allotment of Rs. 287,31,74,000/- for General Administration and Elections by Rs. 100/-.

రాష్ట్రప్రభుత్వ వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలను వెల్లడించడంలో జరుగుతున్న జాప్యానికి.

163. To reduce the allotment of Rs. 287,31,74,000/- for General Administration and Elections by Rs. 100/-.

వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు విషయంలో ప్రతిపక్షాలకు చెందిన ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ నిబంధనలు వర్తింపు విషయంలో విపక్షతను చూపుతున్నందుకు.

DEMAND NO. IX - FISCAL ADMINISTRATION, PLANNING, SURVEYS AND STATISTICS

164. To reduce the allotment of Rs. 14,918,96,80,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by Rs. 100/-.

రాష్ట్ర ఖజానాపై ఋణ భారం పెరుగుతున్నందుకు.

165. To reduce the allotment of Rs. 14,918,96,80,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by Rs. 100/-.

వివిధ ప్రభుత్వ శాఖలకు నిధుల కేటాయింపు, ఖర్చు విషయంలో వ్యత్యాసాలు చోటు చేసుకుంటున్నందుకు.

166. To reduce the allotment of Rs. 14,918,96,80,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by Rs. 100/-.

రాష్ట్రఆదాయంలో ఎక్కువ మొత్తం మిత్తీలు కట్టేందుకే ఖర్చవుతునందుకు.

167. To reduce the allotment of Rs. 14,918,96,80,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక కార్పోరేషన్లను అప్పులమయం చేస్తున్నందుకు.

168. To reduce the allotment of Rs. 14,918,96,80,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics by Rs. 100/-.

C.P.S. స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించనందుకు.

"That the Cut Motion Nos.130-168 are before the House".

(PAUSE)

The Motion was negatived and the Cut Motions were lost.

MR. SPEAKER :- I shall now put the Demands for Grants for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs.22,637,82,35,000 /- under Demand No.XXXIII (33) – Irrigation and Command Area Development."

"That the Government be granted a sum not exceeding Rs.27,56,03,000/- under Demand No.II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.287,31,74,000/- under Demand No.IV (4) – General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs.12,811,92,11,000/- under Demand No.XXXI (31) – Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs.12,286,63,44,000/- under Demand No.XXXII (32) – Rural Development."

"That the Government be granted a sum not exceeding Rs.17,599,11,05,000/- under Demand No.XI (11) Roads and Buildings."

"That the Government be granted a sum not exceeding Rs.151,30,03,000/- under Demand No.I (1) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.9,374,86,29,000/- under Demand No.XXXV (35) – Energy."

"That the Government be granted a sum not exceeding Rs.1,186,14,33,000/- under Demand No.III (3) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs.14,918,96,80,000/- under Demand No.IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

(PAUSE)

MR. SPEAKER:- The Motion was carried and the Demands were granted.

SUPPLEMENTARY ESTIMATE OF EXPENDITURE FOR 2021-2022:

MR. SPEAKER :- Now, I request the Minister for Finance to move the Motion for Supplementary Estimates of Expenditure for 2021-2022.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE, MEDICAL, HEALTH AND FAMILY WELFARE):- Mr. Speaker, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 23,734,87,66,000/- for further expenditure in the year 2021-2022 as per the Heads of Demands shown in the Notice dated 14th March, 2022".

MR. SPEAKER:- Motion moved. Any discussions, shall I move.

SRI T. HARISH RAO:- Yes, please move sir.

MR. SPEAKER :- Motion moved. The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 23,734,87,66,000/- for further expenditure in the year 2021-2022 as per the Heads of Demands shown in the Notice dated 14th March, 2022.

(PAUSE)

The Motion was carried and the Supplementary Estimates of Expenditure for 2021-2022 are granted.

ప్రభుత్వ బిల్లులు

The Telangana Fiscal Responsibility and Management (Amendment) Bill, 2022.

(L.A. BILL No. 1 of 2022)

MR. SPEAKER:- I request the Minister for Finance to move the motion for taking into consideration of the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill 2022.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE, MEDICAL, HEALTH AND FAMILY WELFARE) :- Speaker Sir, I beg to move for taking into consideration of The Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill 2022.

MR. SPEAKER :- Motion moved I request the Minister for Finance, Medical, Health and Family Welfare to explain the aims and objects and Salient Features of the Bill.

9.50 రా. **శ్రీ టి. హరీష్ రావు** :- అధ్యక్షా, ఇది కేంద్ర ప్రభుత్వం యొక్క సూచన మేరకు 2021-22 సంవత్సరానికి మనం 4 శాతం FRBMకు, అదే విధంగా 2022-23వ సంవత్సరానికి కూడా ఇలాగే, ప్రతి సంవత్సరమూ చేయవలసి వస్తున్నది కనుక, 5 శాతం FRBM పరిమితులను అనుమతించడం కోసం మనం ఈ చట్టాన్ని తీసుకురావడం జరుగుతున్నది. ముఖ్యంగా కరోనా నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకున్నది. రాష్ట్రాలకు ఎకానమీని ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశంతో, గత సంవత్సరం మీరు చూసినట్లయితే 2 శాతం FRBM అదనంగా అనుమతిస్తూ, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చెయ్యాలని చెప్పి చెప్పడం జరిగింది. అంతకుముందు సంవత్సరం కూడా, అంటే 2019-20వ సంవత్సరంలో కూడా రాష్ట్రానికి డెవల్యూషన్ ద్వారా రావలసిన డబ్బులను మీరు అప్పుగా తీసుకోండి, మీకు స్పెషల్ రిలాక్సేషన్ ఇస్తున్నామని చెప్పి, కేంద్ర ప్రభుత్వం రూ.1,435 కోట్లు 2019-20వ సంవత్సరంలో ఇవ్వడం జరిగింది. సో అప్పుడు కూడా ఈ రూ.1,435 కోట్లు తీసుకోవడం కోసం FRBM చట్టంలో సవరణ 2019-20లో ఇదే సభలో చేయడం జరిగింది అధ్యక్షా. 2020-21లో కూడా మనకు 2 శాతం FRBM కొన్ని షరతులతో కూడిన లిమిట్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఇస్తే, గత సంవత్సరం 5 శాతం FRBMను మనం తీసుకోవడం జరిగింది.

ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు మనం 4 శాతానికి పోయినాం. అంటే అధ్యక్షా, ఒకటి-మూడున్నర శాతం debt to GSDP Rate, విషయంలో ఈ సంవత్సరం మూడున్నర శాతం FRBMను

అనుమతించారు. అంతే కాకుండా ఒక లక్షకోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మీద ఖర్చుపెట్టడం కోసం, కేంద్రప్రభుత్వ బడ్జెట్‌లో పొందుపరిచినారు. అది లాంగ్ టర్మ్, దీర్ఘ కాలిక స్వల్ప రుణాలు, అంటే తక్కువ వడ్డీతో ఇచ్చే రుణాల క్రింద పొందుపరచినారు. దానిలో కూడా మనకు కొంత డబ్బు వస్తుంది కనుక altogether 4% FRBM కొరకు ఈ సంవత్సరం మనం ప్రతిపాదించాం.

అదే విధంగా వచ్చే సంవత్సరానికి 5 శాతం ఎందుకు పెంచామంటే ఇది ప్రతి సంవత్సరం కూడా మనం ఒక ప్రహసనం లాగా, every year ఇది పెంచుకుంటున్నాము కనుక once for all, ఒకసారి పెట్టి ఉంచుకుంటాం తప్ప, ఒక్క పైసా కూడా మనం తీసుకోవడానికి అవకాశం ఉండదు. మనం ఒక రూపాయి కూడా open marketలో అప్పు తెచ్చుకోవాలంటే దానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి, Reserve Bank of India యొక్క అనుమతి లేకుండా జరగదు. ఏ అప్పు తీసుకున్నా కూడా మన రాష్ట్రానికి ఉండే పరిమితులకు లోబడి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా మాత్రమే తీసుకునేటటువంటి అవకాశం ఉంటుంది. అందుకోసం 4 శాతం ఈ సంవత్సరానికి, వచ్చే సంవత్సరం 5 శాతానికి ప్రతిపాదించడం జరిగింది. గౌరవ సభ్యులు అందరు కూడా దీనిని ఏకగ్రీవంగా ఆమెదించాలని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, సార్, ఈ FRBM limit అనేది సహజంగా రాష్ట్ర స్వంత రెవెన్యూస్ లేనప్పుడు, అప్పులు తెచ్చుకోవడానికి పెట్టుకున్నది, నాకు తెలిసినంత వరకు. గతంలో ఇది మూడు శాతం ఉండేది. తరువాత 3.5 శాతం. తరువాత కరోనా పేరు మీద మనం 5 శాతానికి పెంచుకున్నాము. ఈ సంవత్సరం నాలుగు శాతం, వచ్చే సంవత్సరం ఐదు శాతం అంటున్నాము. అంటే దాదాపు సంవత్సరానికి 50 వేల కోట్ల రూపాయలకు పైబడి అప్పు తెచ్చుకోవడానికి వెసులుబాటు చేసుకునే విధంగా మనం ఈ బిల్లు పెట్టుకున్నాం. ఇదంత మంచిది కాదు సార్. ఇప్పటికే విపరీతంగా అప్పులు చేసి, ఇప్పటికే, నాకు తెలిసి నాలుగు, నాలుగున్నర లక్షల కోట్ల వరకు చేరి ఉండొచ్చు. నా దగ్గర బడ్జెట్ బుక్ లేదిప్పుడు. ఆ వివరాలన్నీ రేపు చెబుతాను. ఇది అంత మంచిది కాదనేది మా అభిప్రాయం. FRBM limit ఈ రకంగా పెంచుకుంటూ పోతే అంతిమంగా రాష్ట్రం మీద విపరీతమైన భారం పడుతుంది. ఇబ్బంది పడతారు.

అట్లాగే తెచ్చిన అప్పు కూడా క్యాపిటల్ ఇన్వెస్టిమెంట్ కొరకు ఖర్చుపెడుతున్నామని మొన్న మంత్రిగారు సభలో చెప్పడం జరిగింది. కాని బుక్కులో చూస్తే 90 శాతం క్యాపిటల్ ఇన్వెస్టిమెంట్ చేస్తున్నట్లు లేదు. ఇది అంత healthy budgetకి దారితీయదు కాబట్టి, ఒకసారి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! ابھی جو بل نمبرون پیش کیا گیا ہے جو Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2022 ہے ہماری پارٹی کی جانب سے ہم اس بل کی تائید کرتے ہیں۔

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ భట్టిగారు ఈ మాటలు జాగ్రత్తగా వినాలి. ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతి తక్కువ అప్పులు తీసుకునే రాష్ట్రాల్లో క్రింది నుండి నాలుగవ స్థానంలో ఉన్నాం. ఆ విషయం వారొకసారి గమనించాలి. దేశంలోనే తక్కువ అప్పు తీసుకునే రాష్ట్రాలలో క్రింది నుండి 4వ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నది. అంటే మన కంటే 23 రాష్ట్రాలు debt to GSDP ratioలో మనకంటే ఎక్కువ అప్పులు తీసుకున్నాయి. మనకంటే తక్కువ అప్పులు తీసుకున్న రాష్ట్రాలు కేవలం నాలుగు ఉన్నాయి.

భట్టిగారికి ఇంకా బాగా అర్థం కావాలంటే దేశంలో మొన్నటిదాకా మూడుచోట్ల కాంగ్రెస్ అధికారంలో ఉండె. నిన్న పంజాబ్ పోయింది. ఇప్పుడు ఆ మూడు రాష్ట్రాల పరిస్థితి చూస్తే పంజాబ్‌లో debt to GSDP ratio 53.3 శాతం. ఇప్పుడు కరెంట్ ఇయర్‌కి చూస్తే పంజాబ్ debt to GSDP ratio 49.1 per cent.

రెండవది అధ్యక్షా, కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఛత్తీస్‌ఘడ్ 28.6 శాతం.రాజస్తాన్ 42.6 శాతం. Whereas తెలంగాణకి వస్తే, కేవలం 27 శాతంతో ఉన్నాం. మనం 27 ఉంటే, రాజస్తాన్ 42, పంజాబ్ 49, అంటే దాదాపు మనకంటే రెట్టింపు అప్పులు చేసినాయి ఇవ్వాళ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు. Debt to GSDP Ratioలో మనకంటే వాళ్లు రెట్టింపులో ఉన్నారు. అయితే వాస్తవాలు ఒక తీరుగా ఉంటే, భట్టిగారు రాష్ట్రం అప్పులు చేసింది, ఏదో చెయ్యకూడని పని చేసింది అనే విధంగా వారు మాట్లాడుతున్నారు. అంటే భారత ప్రభుత్వం యొక్క Debt to GSDP Ratio చూస్తే 62.2 శాతం ఉంది అధ్యక్షా. తెలంగాణలో 27 శాతం Debt to GSDP Ratio ఉందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

ఇంకొకటి అధ్యక్షా. మేమేమన్నా అప్పు చేసి పప్పు కూడు తింటున్నామా? మేము ప్రతి రూపాయి కూడా ఈ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం మీద, ముఖ్యంగా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మీద, రేపటి భావి తరాల అవసరాల కోసం, రేపటి పిల్లల కోసం ఇవ్వాళ ఈ ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మిస్తా ఉంది. పెద్ద ఎత్తున మిషన్ భగీరథగాని, ఇరిగేషన్ ప్రాజెక్టులుగాని, రోడ్ సెక్టార్లుగాని అనేక రంగాల్లో ఈ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మీదనే ఈ ప్రభుత్వం ఖర్చుపెడుతూ వస్తున్నది. ఇవ్వాళ మనం కాదు అధ్యక్షా, ప్రపంచానికే ఆదర్శంగా ఉండే అభివృద్ధి చెందిన దేశాలు U.S.A. గాని, Japanగాని వాళ్ల Debt to GSDP Ratio చూస్తే అధ్యక్షా, అమెరికాది 108 శాతం, జపాన్‌దైతే 200 శాతం. కాని మనం ఎక్కడున్నాం తెలంగాణ? 27 శాతంలో ఉన్నాం. కాని వాస్తవాలు వక్రీకరించే దిశగా, ప్రజలను తప్పుదోవ పట్టించే దిశగా భట్టిగారు మాట్లాడ్డం బాధాకరం. మా ఎంఐఎం శాసన సభ్యులు దీనికి సంపూర్ణమైన మద్దతు ఇచ్చినందుకు ఎంఐఎం వారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇవ్వాళ మన రాష్ట్రం దేశంలో తక్కువ అప్పు తీసుకున్న రాష్ట్రాల్లో క్రింది నుండి నాలుగవ స్థానంలో ఉన్నాము. మనకంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు రెట్టింపు అప్పులు తీసుకున్నాయి. ఈ వాస్తవాలను గమనించిన తరువాత గౌరవనీయులైన భట్టి గారు వారి వ్యాఖ్యలు ఉపసంహరించుకొని, ఏకగ్రీవంగా మద్దతు తెలపాలని కోరుతున్నాను.

MR. SPEAKER:- Reply by the Minister is over. Now, the question is **:**

"That the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2022, be taken into consideration".

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

MR. SPEAKER :- I shall now put the Clauses to vote.

CLAUSE 2 , CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER:- There are no amendments to Clause 2, Clause 1 Enacting Formula and Long Title and they are before the House. The question is that:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER :- Now I shall request the Minister for Finance to move the Motion for passing the Bill.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE, MEDICAL, HEALTH AND FAMILY WELFARE) :- Speaker Sir, I beg to move,

"That theTelangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2022 be passed".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2022 be passed".

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

The Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022.

L.A. BILL NO.2 OF 2022

MR. SPEAKER :- I request the Minister for Agriculture, Co-operation And Marketing to

move the Motion for taking into consideration of the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022.

SRI SINGIREDDY NIRANJAN REDDY (MINISTER FOR AGRICULTURE, CO-OPERATION AND MARKETING) :- Speaker Sir, I beg to move for taking into consideration of the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022.

MR. SPEAKER :- Motion moved. I request the Minister for Agriculture, Co-operation and Marketing to explain the Aims and Objects and Salient Features of the Bill.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి (వనపర్తి) :- గౌరవనీయ అధ్యక్షా, ఈ బిల్లు ద్వారా రెండు చిన్న సవరణలని ప్రతిపాదిస్తూ, నూతన చట్టం తీసుకురావడానికి ప్రతిపాదించడం జరిగింది. ఒకటి– మార్కెట్ కమిటీల్లో ఉండే సభ్యుల సంఖ్య ప్రస్తుతం 14 ఉంది. దానిని 18కి పెంచుతూ ఒకటి. ఇప్పుడు ఉండేటటువంటి మార్కెట్ కమిటీల కాలపరిమితి ఒక సంవత్సరము, ఆ తదుపరి ఆరు మాసాలు, ఆరు మాసాలు. దానిని రెండు సంవత్సరాలు, ఆరు మాసాలు,ఆరు మాసాలుగా పెంచుతూ, సభ్యుల సంఖ్యను 14 నుండి 18కి పెంచడం. ఇంతే అధ్యక్షా.

MR. SPEAKER :- Reply by the Minister is over. Now, the question is **:**

"That the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022 be taken into consideration".

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

MR. SPEAKER :- I shall now put the Clauses to vote.

<u>CLAUSE 2 , CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:</u>

MR. SPEAKER :- There are no amendments to Clause 2, Clause 1 Enacting Formula and Long Title and they are before the House. The question is that:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER :- Now I shall request the Minister for Agriculture to move the Motion for passing the Bill.

SRI SINGIREDDY NIRANJAN REDDY (MINISTER FOR AGRICULTURE, CO-OPERATION AND MARKETING) :- Speaker Sir, I beg to move,

"That the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022 be passed".

MR.SPEAKER :- Motion moved. The question is:

"That the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022 be passed".

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

MR.SPEAKER:- Now the House is adjourned to meet again at 10.00 AM on Tuesday the 15th March, 2022.

(The House then adjourned at 9.58 P.M. to meet again at 10.A.M. on Tuesday, the 15th March, 2022).

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."